Ramalingiah;

తయారగుచున్న గ్రంథములు.

గ్రంథము.	కర్త.
1. ఆంధ్రులచరిత్రము (రెండవభాగము)	చిలుకూరి - వీరభద్రరావుగారు.
2. వ్యవసాయశాస్త్రము	గోటేటి - జోగిరాజుపంతులుగారు.
3. చంద్రగుప్తచక్రవర్తి	శ్రీ పరమహంస విద్యానందస్వామిగారు, బి. ఎ.
4. అర్థశాస్త్రము (Political Economy)	సి - రామలింగారెడ్డిగారు, ఎం. ఏ.
5. మహారాష్ట్రవిజృంభణము	కే, వి - లక్ష్మణరావుగారు, ఎం. ఏ.
6. జంతుశాస్త్రము (Zoology)	ఆచంట - లక్ష్మీపతిగారు బి. ఏ. ఎం. బి. సి. ఎం.
7. సద్వర్తనము (Character)	కే. వి. లక్ష్మణరావుగారు ఎం. ఏ.
8. కళింగదేశచరిత్ర	గురుజాడ - అప్పారావుగారు బి, ఏ.
9. గ్లాడుస్టన్‌జీవితము	అ - కాళేశ్వరరావుగారు, బి. ఎ. బి. ఎల్.

నవలలు.

రాణీసంయుక్త.

జగద్విఖ్యాతమై, నాలుగునాటకరచనలకుమార్గదర్శకమై, శైలియందును, వర్ణనలయందును, కథాచమత్కారమునందును నిరుపమానమై, పండితుల చేతను, పామరులచేతను, పత్రికాధిపతులచేతను పొగడ్తగన్న ఈ అద్భుత నవలనుగురించి ఎంతవ్రాసినను తనివిదీరదు. పాఠకులే దీనిం జదివి యిందలి సారస్యమును గ్రహింతురుగాక!

మా చందా దారులకు అంచె కూలితో 0-9-0 ఇతరులకు పోస్టేజికాక 0-12-0

శ్రీయుత, వేలూల - సుబ్బారావుగారిచే రచియింపఁబడినది.

క్రొత్తనవల! అత్యద్భుతమైననవల!! రంగుపటములుగలది!!

విమలాదేవి.

ఇది రాజపుత్రస్థాన చరిత్రవిషయిక నవల. క్రొగ్గ స్పర్ధయైన రాజసింహుని యొక్కయు, అతని భార్యయు. ఒవి యొక్కయు శౌర్యము, ధైర్యము, మతాభిమానము మొదలయిన విందు జక్కగ బ్రదర్శింపఁబడినవి. ఇందిరాదుర్గాదాసుల రాజభక్తియు, దేశభక్తియు, ధర్మాసక్తియు, గోలకొండలోని యక్కన్న మాదన్న గారివైభవమును, ఆబూపర్వతమునిమీఁది యచలేశ్వరమందిరమున్న వైకుంఠయోగి చేసిన యద్భుతకృత్యములును మిక్కిలి వర్ణింపఁబడినవి. కథా సందర్భము (Plot) అత్యద్భుతము వర్ణనలు అత్యద్భుతములు, 320 పుటలు. ఇట్టి సర్వాంగసుందరమైన నవల యిదివరకు తెలుగులో ప్రకటింపఁబడలేదని చెప్పవచ్చును.

చందాదారులకు అంచెకూలితో 0-13-0 ఇతరులకు పోస్టేజిగాక రూ. 1-2-0

గ్రంథకర్త: శ్రీ బోలకవి భోగరాజు నారాయణమూర్తి.

మా నవచంద్రిక; చింతాద్రిపేట.

AOUA 10 1B111

THE

AUTO-BIOGRAPHY

OF

Rao Bahadur
KANDUKURI VIRESALINGAM PANTULU.

SRI VENKATESWAR
ARYAN BOOK DEPOT (REGD)
House No. 5/356 Oil Street.
RAJAHMUNDRY. (ANDHRA)

PRINTED BY DOWDEN & Co.,
MADRAS.

1911.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
12273

923.694827
VEE

ALL RIGHTS RESERVED.



విజ్ఞానచంద్రికా గ్రంథమాల. 15.

సంపాదకుఁడు,

కే. వి. లక్ష్మణరావు, ఎం. ఏ.

స్వీయ చరిత్రము.

ప్రథమ భాగము.

ఇది

రావుబహదూరు కందుకూరి - వీరేశలింగముగారిచే

రచియింపఁబడినది.

డొడ్డకంపెనివారి "పియర్ లెస్"

ముద్రాక్షరశాలయందు ముద్రితంబయ్యె.

చెన్నపురి.

1911.

కాపీరైటు రిజస్టర్డు]

[వెల రు. [redacted]

రా జ పో ష కు లు.

శ్రీ ఆనరబిల్ బొబ్బిలి మహారాజాగారు కె. సి. ఐ. ఇ.

శ్రీ పి ఠా పు ర ము రా జా గా రు.

శ్రీ ము న గా ల రా జా గా రు.

బి యస్.

నేను చేసిన సమస్తసత్ప్రయత్నములలోను
భాయువే నాతోడ నుండి నన్ను
ప్రోత్సాహపరచుచు,
ధర్మమార్గమున సరణియనుసాతోడ నగూడ
సకలకష్టములను సంతోషపూర్వకముగా
సహించుచు,
సత్సంగమైన సవాధర్మచారిణీయయి,
తల్లిబిడ్డకువలె నవ్యానురాగము తోడ
సహాస్రవాస్తవములతోసదా నాకు
సంరక్షణము చేయుచు,
ఏబది సంవత్సరములకాలము
నాప్రాణమునకు ప్రాణమలయుండిన
నాయుర్భాగలక్ష్మి యైనరాజ్యలక్ష్మికి
దీనిని నే నంకితము చేయుచున్నాడను.

సంపాదకీయసూచన.

ఈస్వీయ చరిత్రము రెండు భాగములుగాఁ బ్రకటింపఁ బడును; అందు నిది ప్రథమభాగము.

జగత్ప్రసిద్ధిఁగాంచిన రావుబహదూరు కందుకూరి వీరేశలింగము పంతులుగారే దీని గ్రంథకర్తలయి యుండఁగా నీ గ్రంథరచననుగూర్చి మేము వేఱుగ వ్రాయనక్కఱలేదు.

శ్రీ పంతులవారు తమ స్వీయచరిత్రమును ఈగ్రంథమాలలోఁ బ్రకటింప నంగీకరించి మామండలివారిని గౌరవించినందులకు మేము వారికెంతయు కృతజ్ఞులము.

ఇట్లు,

సంపాదకుఁడు.

అవతారిక.

పనిచేసి చూపవలయునన్న చింతయేకాని నన్నుగూర్చి నేను చెప్పుకోవలయునన్న యభిలాషము మొదటినుండియు నాకంతగా లేకుండెను. 1888-వ సంవత్సరమున వేసవికాలపు సెలవులకు ముందు నాప్రాణమిత్రులయి యుండిన బసవరాజు గవర్రాజుగా రొకనాఁడు నాయొద్దకువచ్చి యింగ్లీషుభాషలో నాజీవితమును తాను వ్రాయ నుద్దేశించుకొన్నట్టు చెప్పి దానికిఁ గావలసిన సాధన సముదాయమును తన కియ్యవలసిన దని నన్నడిగిరి. నేనాయన యుద్యమమును బ్రోత్సాహపఱు పక శ్వాసకాసాది రోగపీడలచే దుర్బల శరీరుఁడయి యున్న నేను చిరకాలము జీవింపననియు, దృఢగాత్రులయి యున్న మీరు చిరకాలము జీవింతురు గనుక నా మరణానంతరమున నాజీవితచరిత్రము వ్రాయఁదగినదిగాతోఁచినపక్షమున నప్పుడు వ్రాయవచ్చుననియు, చెప్పి, నామిత్రుని నప్పటి ప్రయత్నమునుండి మరలించితిని. ఈశ్వరచిత్త మెవ్వరికిని దుర్లభగాహ్యమైనది. ఏమి మాయయోకాని వ్యాధి బాధితమగు చున్న దుర్బలకాయముగల నేనిప్పటికి నీప్రకారముగానే యుండఁగా, దృఢకాయముగల యాతఁడే యల్పకాలములో నాకస్మికముగా నకాలమరణము పాలగుటచే నాతనిజీవచరిత్ర మును నేనే వ్రాయవలసిన యవస్థ నాలుగుమాసముల లోప లనే తటస్థమయ్యెను. తరువాత కొన్ని సంవత్సరములకు

మాముద్రాశాలలో కార్యనిర్వాహకుఁడుగానుండిన తోలేటి వేంకటసుబ్బారావుగారు నాకు తెలుపకయే నాచరిత్రము నొకదానినిద్రవాసి వేసవికాలపు సెలవులలో నేను చెన్నపురికిఁ బోయి యుండినప్పుడు 1894-వ సంవత్సరమునందు మాముద్రాశాలలోనే దానిని ముద్రింపించెను. అటుతరువాత కొన్ని సంవత్సరములకు నేను చెన్నపురినివాసముగా నేర్పఱుచుకొని యచ్చటనున్న కాలములో నామిత్రు లనేకులు స్వీయచరిత్రమును ద్రాయవలసినదని నన్ను నిర్బంధపఱుపఁ జొచ్చిరి. వారి నిర్బంధమును మానుపుకోఁజాలక నాకంతగా నిష్టములేక పోయినను 1903.వ సంవత్సరమునందు స్వీయచరిత్రమును ద్రాయ నారంభించి ద్రాసినదాని నెప్పటికప్పుడే 112 పుటలు మాచింతామణి ముద్రా యంత్రములోనే ముద్రింపించితిని ఇంతలో నన్ను ప్రోత్సాహపఱుచుచునిర్బంధపఱుచుచువచ్చిన వారిలో ముఖ్యులయిన నామిత్రులు సీ. వై. చింతామణిశాస్త్రి గారు చెన్నపురిని విడుచుట తటస్థించినందున వారిపోకతోనే నేనును నాపూనిన పనినప్పటికి విడిచితిని. అయినను ముద్రిత మయిన పుస్తకభాగమును నామిత్రులనేకులు చూచుట తటస్థించెను. వారు గ్రంథమును ముగింపవలసినదని పలుమాఱు నన్ను కోరుచువచ్చిరికాని యప్పటికాలాగుననేయసి వారితో చెప్పి తప్పించికొనుచు వచ్చినను పనికిమాత్రము పూనక స్వాభావిక మాంద్యముచేత నశ్రద్ధచేయుచు వచ్చితిని. ఇట్లుం

డంగా నా స్వీయచరిత్ర భాగమును చదివినమిత్రులలో నొక్కరగు కే. వి. లక్ష్మణరావుగారు నా స్వీయచరిత్రమును తమ విజ్ఞానచంద్రికా గ్రంథమాలలో ప్రచురముచేసికొనుట కనుజ్ఞ యియ్యవలసినదని నన్నడిగిరి. ఆలాగుననే చేసికొనవచ్చు నని నేను నాసమ్మతిని దెలిపితిని. అంతట వారు వెంటనే తాము ప్రచురింపఁబోయెడు పుస్తకముల పట్టికలో నీపుస్తకమునుగూడ చేర్చి ప్రకటించిరి. అదిచూచి యిట్లుల త్వరపడి ప్రకటించితిరని నేను వారినడుగఁగా నిట్లుచేసి తొందర పెట్టినంగాని మీరు పుస్తకమును వ్రాయఁబూనరని యట్లు ప్రకటించితిమని వారు సమాధానముచెప్పిరి. అందుచేత నిప్పుడు ప్రకటింపఁబడినదానిలో విశేషభాగమును కడచినవేసవికాలములో నేను బెంగుళూరిలో వ్రాయవలసినవాఁడనైతిని. కొంతవఱకువ్రాసి విడిచిన పుస్తకమును నాచేత మరల వ్రాయించుటకు కారకులయినందున వారియెడల నేనెంతయు కృతజ్ఞత గలవాఁడనయి యున్నాను. ఈగ్రంథమును నేను ప్రత్యేకముగా నాగ్రంథ సంపుటములలో నొకదానినిగా ప్రకటింపఁదలఁచియున్నవాఁడ నగుటచేత దీనిని పునర్ముద్రణము గావించుకొను స్వాతంత్ర్యమును విజ్ఞానచంద్రికా మండలివారి కియ్యక నాకే యుంచుకొన్నాఁడను. అందుచేత నీసారి తమ చందాదారుల కియ్యవలసిన పుస్తకముల నచ్చొత్తించుకొనెడి యీకూర్పునకుఁ దక్కవారికి వేఱుస్వాతంత్ర్యమేదియు లేదు. అయినను పూర్వ

నాగరికుల కంతగా రుచింపని నా స్వీయచరిత్రమును రెండవ సారి ముద్రింపవలసిన యావశ్యకముండునో లేదో చదువరుల యాదరణమునుబట్టి ముందు చూడవలసియున్నది.

తెలుఁగుభాషలో స్వీయచరిత్రమును వ్రాయఁబూనుకొను టకిదియే ప్రథమ ప్రయత్నము. ఇట్టి స్వచరిత్రమును వ్రాయు టలో నితరగ్రంథరచనములోనున్న వానికంటె నెక్కువకష్ట ములు కానవచ్చుచున్నవి. తన్నుఁగూర్చి తాను వ్రాసికొను నప్పుడీశ్వర ముఖమునుజూచి సత్యమునే చెప్పఁబూనినను సమ కాలపువారది యా త్తస్తుతి గానో పరనింద గానో చేకొని యన్యథా భావింపవచ్చును. ఒకానొకప్పుడు పరులనుగూర్చి యప్రియములగు సత్యములను బయలుపఱుపవలసివచ్చినప్పుడు వారికిని వారిమిత్రులకును బంధువులకును మనస్తాపము కలుగ వచ్చును. అయినను సాధ్యమైనంత వఱకన్యుల మనస్సులకు నొప్పి కలిగించెడు విషయముల ననావశ్యకముగా నిందుఁ జొప్పింపమానితిని గాని కొందఱినిగూర్చి మనస్సున కింపుగాని విషయములనని వార్యముగా వ్రాయవలసివచ్చినందున కెం తయు చింతిల్లుచున్నాఁడను. సహృదయులు నాయెడల సదయ హృదయులయి యిందుసొడకట్టు భ్రమప్రమాదజనిత దోషము లనుసుహృద్భావముతో నుపేక్షించి నన్ను మన్నింతురుగాక!

రాజమహేంద్రవరము.
15-వ డిసెంబరు 1910.

కందుకూరి-వీరేశలింగము.

విషయసూచిక.

పుట.

1. ఈశ్వర ప్రార్థనము ... ... 1.

2. మొదటిప్రకరణము—బాల్యదశ ... ... 2.

(క్రీస్తుశకము 1848 మొదలు 1860 వఱకు.)

3. రెండవప్రకరణము—విద్యార్థిదశ ... ... 21.

(1860 మొదలు 1870 వఱకు.)

4. మూడవప్రకరణము—ఉపాధ్యాయత్వపత్రికా విలేఖకత్వ ప్రథమదశ. } 60.

(1870 మొదలు 1880 వఱకు)

5. నాలుగవప్రకరణము—స్త్రీపునర్వివాహ సంస్కార ప్రయాసదశ. } 127.

(1880 మొదలు 1890 వఱకు.)

శ్రీపరబ్రహ్మణేనమః.

ఈశ్వర ప్రార్థనము.

ఓ పరమేశ్వరా! ఓ దయాసత్యధర్మస్వరూప! ఓ సుజనహృదయప్రమోద సంధాయకా! నీకు నమస్కారము. మిత్రు లనేకుల ప్రోత్సాహముచేత నే నిప్పు డొక్కదుష్కరకార్యమును బైని వేసికొని, ఏతత్కార్యసమంజస నిర్వహణశక్తికొఱకు నిన్ను హృదయమునందు నిలుపుకొని వినయపూర్వక ముగా నొక్కప్రార్థనమును జేయుచున్నాను. దీనుఁడ నైననాయెడలఁ గరు ణించి నాయభీష్టసిద్ధిని గావింపుము. లోకములో నెవ్వని దైన నొకచరిత్ర మును వ్రాయఁబూనుకొనుటయే యెంతోకష్టము. ఆవ్రాయఁబూనుకొన్న దన్యులది గాక స్వీయచరిత్ర మయినచో నప్పటికష్ట మింతంత యనిచెప్పుటకు శక్యముకాదు. మొట్టమొదట నెవ్వఁడైనఁ దనచరిత్రమును జెప్పుకొనుట కుపక్ర మింపఁగానే లోకు లాతనిని గర్వియనియు నాత్మశ్లాఘాప్రియుఁడనియుఁ బ్రఖ్యాతికాముఁడనియు నానావిధముల భావింతురు. ఈ చరిత్రమును వ్రాయఁ బూనుకొనుటలో నాయంతరంగమునం దిట్టి నీచోద్దేశము లేవియుఁ జొర కుండునుగాక! ఓ భక్తవరదా! ఆత్మశ్లాఘాపరత్వమును నామనస్సునుండి దూరము చేయుము. నాహృదయమునందు సదా సత్యమును వినయమును నెల కొలుపుము. భవత్ప్రీత్యర్థమ యిపరమార్థచింతతోఁ దప్పఁ బ్రసిద్ధికయి నే నేపనిని జేయకుండునట్లు నా చిత్తమును శాసింపుము. దేహవిద్యాబుద్ధులయం దత్యంతదుర్బలుఁడ నైన నాజీవనచరితము బహుజనాదర పాత్రమయి వి శే షోపయుక్తమగునది కాకపోయినను, ఘనుల మహాకార్యప్రకటనమువలెనే సామాన్యుల యల్పకార్యప్రకాశనము కూడ నభివృద్ధికి సహకారియగు నన్న యార్యోక్తి నిజమయ్యెనేని యీయవిశ్రుతచరితము సహితము కొందటికిఁ గొంత ప్రయోజనకర మగును గాక!

స్వీయ చరిత్రము

మొదటి ప్రకరణము — బాల్యదశ.

క్రీస్తుశకము 1848 మొదలుకొని 1860-వ సంవత్సరమువఱకు.

భరతఖండమునందలి పురాతనము లయినపట్టణములలో నొక్కటియయి, రాజరాజనరేంద్రాదిచాళుక్యచక్రవర్తులకు రాజధాని యయి, ఆంధ్రకవితాకల్పలత కాలవాలమయి, నన్నయభట్టారకాది కవిగ్రామణులకు వాసభూమి యయి, గోదావరీతీరమునందు సర్వవిధములఁ బ్రసిద్ధికెక్కియున్న రాజమహేంద్రవరమునందలి యస్మత్పితామహార్జితమైన స్వగృహమునందు కీలకనామ సంవత్సర చైత్రశుద్ధత్రయోదశీ భానువారమునాడు (అనఁగా క్రీస్తుశకము 1848-వ సంవత్సరము ఏప్రిల్ నెల 16-వ తేదిని) సూర్యోదయానంతరమున మూడుగడియలకు నేను జననమొందితిని. మాయిల్లు రాజమహేంద్రవరములోనున్న పెద్దయిండ్లలో నొకటి. దానితో సమాన మయిన యిండ్లాపట్టణములో రెంటిమూటికంటె నధికముగా లేకుండెను. నా పెదతండ్రిగారును నేనును సమభాగములుగాఁ బంచుకొన్నను, నాపాలికి వచ్చిన యర్థభాగమే రాజమహేంద్రవరములోని బహుగృహములకంటె మిక్కిలి పెద్దదిగానున్నది. నేను జన్మించినగది నాపాలికి వచ్చిన మేడయింటిలోనే యుండి నాయధీనములోనే యున్నది. ఆగదికిని మాగృహములోని యొకచావడికిని నడుమఁ గల గోడను దీసివేసి యేకముగా నొక విశాల భోజనశాలనుగా మార్చి మే మిప్పుడు దానిని భోజనగృహముగా వాడుకొనుచున్నాము. నారాజశేఖరచరిత్రమునందలి రాజశేఖరుఁడుగారి గృహవర్ణన మించుమించుగా మాగృహవర్ణనమే. పూర్వార్జితమైన యంత విశాలభవనమును గలిగియుండుటయే కొంతవఱకు మాపూర్వులున్నతస్థితిలోనున్నవారని తెలుప వచ్చును. ఆగృహరాజమును గట్టించినమాతాతగారు మహాసుప్రసిద్ధులయి కొంతకాలము సంస్థానాధిపతుల


యొద్ద దివానుగా నుండిరి. మాపూర్వులు సహితము సంస్థానాధిపతులును "దేశపాండ్యా" లును నయి పెక్కు కావ్యములను ముఖ్యముగా శైవగ్రంథము
ములను గృతుల నందినవారయి యుండిరి. స్వయోగ్యత లేకయే పూర్వుల గొప్పతనమును బట్టి తమకు గౌరవము కలుగ వలయునని భావించెడు మనీషికోటిలోనివాఁడను గాకపోవుటచేత వారియుత్కృష్టతను వర్ణించు టకు నే నిందుఁ బ్రయత్నింపను. మాతాతగా రగు వీరేశలింగముగారు మిగుల ధర్మాత్ములనియు, భూదానాదులు చేసి కీర్తివడసినవారనియు, చెప్పుట మాత్ర మిప్పటి కథాంశమునకుఁ జాలియుండును. అయినను నాబుద్ధిచాపల మేమోకాని మాతాతగారి ఖ్యాతినిగూర్చి స్వానుభవమువలన నే నెఱిఁగిన యొకచిన్నయంశము నిచ్చట సంక్షేపరూపమున నైనను జెప్ప మానఁజాల కున్నాను. ఇరువదియైదుసంవత్సరములప్రాయమప్పుడు నేను ధవళేశ్వరములో నాంగ్లోదేశభాషాపాఠశాలకుఁ బ్రధానోపాధ్యాయుఁడనుగా నుండి మండు వేసవికాలములో నాసహపాఠియు బాల్యసఖుఁడును నగు నొక మిత్రునిఁ జూచుటకయి కాకినాడకుఁ బోయి యచ్చటినుండి పడవలో నెక్కి మరల వచ్చుచుంటిని. అప్పుడు కాకినాడకాలువలోఁ దగినంతనీరులేదు. పడవవాం డ్రెంతో ప్రయాసపడి మోకాలిలోఁతు నీటిలో పడవ నీడ్చుచుండిరి. ఇట్లు పడవ మెల్లఁగా నొకగ్రామసమీపమునకు వచ్చినప్పటికి మిట్టమధ్యాహ్న మయ్యెను; దుస్సహమయిన యెండవేఁడిమిచేత నిప్పులు చెరుగుచు వడగా డ్పులు వెచ్చగా నొకచెవినుండి యొకచెవికిఁ గొట్టుచుండెను; తీక్ష్ణాతపా పముచేతఁ బడవలోనున్నవారికి తడియాటి నోళ్ళెండుచుండెను; ఆఁకలికిఁ దాళఁజాలక మలమలమాడుచు శిశువులు విలపింపఁజొచ్చిరి; సాయంకాల మగునప్పటికిఁగాని పడవ ధవళేశ్వరము చేరునట్లు కనఁబడలేదు. ఇట్టిస్థితిలోఁ బడవవాండ్రను బతిమాలుకోఁగా వాండ్రు గ్రామములోనికిఁ బోయి భోజనము చేసి వచ్చువఱకును పడవ నక్కడ కట్టిపెట్టి యుంచుట కొప్పుకొనిరి. మా వారు నన్ను గారాబముతోఁ బెంచి మొదటినుండియు పని చేయనీయకుండు టచే వ్యర్థుఁడనైనవాఁడ నగుటచేత వంట చేసికొనుట యైనను నాకుఁ జేత

కాకుండెను. భోజనము పెట్టినచో దాను వంట చేసిపెట్టెద నని పడవలోని బ్రాహ్మణుడొకడు నాతో జెప్పెను. నే నాబ్రాహ్మణుని వెంటబెట్టుకొని నిప్పులు గురియుచున్న యాయెండలో పావుక్రోసుదూరములోనున్న యా యూరికి నడచి కరణముయొక్క యిల్లుచేరితిని. ఆయూరిపే రిప్పుడు నాకు జ్ఞప్తికి రాలేదు. ఆయూర నొక్కకరణముయొక్క యిల్లుదక్క వేఱు బ్రాహ్మణగృహము లేదఁట. ఆ యెండలో నెట్లో యాగృహమునకు దేహములు చేరవైచి, రామాయణపారాయణము చేయుచున్న గృహపతిని జూచి భోజ నార్థమై వచ్చితిమని చెప్పితిమి. వారియింట నింకను భోజనములు కాక పోయినను తాము డబ్బు పుచ్చుకొని యన్నము పెట్టువారము కామనియు, ఊరక పెట్టుటకు వలనుపడ దనియు, ధనముగైకొని భోజనము పెట్టు పూట కూటియిల్లు తమగ్రామమున లేదనియు, చెప్పి శీఘ్రముగా నింకొకయూరికిఁ బొండని మాకాయన హితోపదేశము చేసెను. కోమటియింటికిఁ బోయి బియ్యము మొదలయినవి కొనితెచ్చుకొనెద మనియు, కొంచెము తావుచూపి పాకముచేసికొనుటకు పాత్రసామగ్రియైన నియ్యవలసినదనియు, మేమాగృహ స్థుని వేఁడుకొంటిమి. అతఁడు వలసినచో మృణ్మయపాత్రములను దెచ్చుకొని యొకపంచను వంట చేసికొనవచ్చునని యనుజ్ఞ యిచ్చెను. అప్పుడేమి చేయుటకును తోఁచక యాలోచించుచున్ననన్నుఁ జూచి, కుండలములు వేసికొని యొకపీటమీఁదఁ గూరుచుండి వాల్మీకిరామాయణమున కర్థము చెప్పుచున్న యొకవృద్ధబ్రాహ్మణుఁడు "మీయింటిపే రేమి?" అని యడిగెను. "కందుకూరివాతు" అని నేను బదులు చెప్పితిని. "మీపే రెవరు?" అని యాయన మరల ప్రశ్న వేసెను. నాపేరు చెప్పితిని. అప్పుడాయన మాతాత గారిపేరు చెప్పి "మీకాయన బంధువులా?" అని యడిగెను. "ఆయన మా తాతగారే" యని చుట్టరికమును దెలిపితిని. ఆమాట వినఁగానే యాయన పీటమీఁదనుండి లేచి నాకు పీట వేసి, యంతవఱకును నిలువఁబడియున్న వన్నుఁ గూర్చుండ వేఁడికొని, గౌరవముచూపి, మాతాతగారిని బహువిధముల

శ్లాఘించి తనకాయన మాన్య మిచ్చి సత్కరించినవార్తను కరణముగారితోఁ జెప్పెను. ఆయన తాను పారాయణముచేయుచుండిన రామాయణమును పీటపైఁ బెట్టి తత్క్షణమే లోపలికిఁబోయి యేమేమోయేర్పాటుచేసి యయిదాఱు నిమిషములలో మరలవచ్చి, నాయెడల నతిమాత్రాదరమును జూపుచుఁ దా నెఱుఁగక చేసిన యవజ్ఞను క్షమింపుమని నన్ను వేఁడుకొనెను. ఈ సంభాషణమునకు ఫలముగా మాకు గంటలోపలనె కమ్మని యావునేతితోను గట్టి పెరుగుతోను రెండుకూరలతోను పిండివంటతోను సుఖభోజనము లభించెను. భోజనానంతరమున నే నాగృహపతికిని ముసలిబ్రాహ్మణునకును నమస్కారములుచేసి నాకృతజ్ఞతను దెలిపి సెలవు గైకొనిపోయి పడవ యెక్కి సాయంకాలమునకు ధవళేశ్వరముచేరి గృహము ప్రవేశించితిని. నేను పుట్టుట కొక్క సంవత్సరము పూర్వమే లోకాంతరగతులగుటచేత నాతాతగారిని నే నెఱుఁగకపోయినను, అటువంటి పితామహునకుఁ బౌత్రుఁడ నన్న గర్వ మీవృత్తాంతము స్మరణకు వచ్చినప్పు డెల్ల నిప్పటికిని నామనస్సులోఁ గలుగుచుండును.

నావివాహము మొదలైన శుభకార్యములకుముం దెల్లను నాపెదతండ్రిగారు నాజన్మపత్రమును జ్యోతిష్కుల కెల్లఁ జూపుచు సుముహూర్తములు పెట్టించుచు వచ్చినను, జ్యోతిశ్శాస్త్రములోని ముహూర్తజాతకభాగముల యందలి నమ్మకము నాకు చిరకాలము క్రిందటనే చెడినందున నేను స్వతంత్రుఁడ నయినతరువాత నాజన్మపత్రమును జూచుటకయినను నేనెన్నఁడును ప్రయత్నము చేసియుండలేదు. నాజన్మపత్రిక నాయొద్దనున్నదనికూడ నే నెఱుఁగకుంటిని. కొన్ని సంవత్సరముల క్రిందట నొకపనికయి మాయింటనున్న ప్రాఁతకాగితములను వెదకుచుండఁగా నాపెదతండ్రిగారి మామగారయిన బుద్ధిరాజు కనకరాజుగారిచేత వ్రాయఁబడిన నాజన్మపత్రిక యొకటి యాకస్మికముగా నాకంటఁ బడెను. దానిఫలవిషయమయి నాకెంతమాత్రమును విశ్వాసము లేకపోయినను సత్యాన్వేషుల విమర్శకయి యుపయోగపడవచ్చునని నా జాతకచక్రము నిందుఁ బొందుపఱుచుచున్నాను—

నే నారంభదశలో జ్యోతిశ్శాస్త్రమునం దత్యంతవిశ్వాసము కలవాఁడనే యైనను, 1జన్మపత్రికలలో దీర్ఘాయుష్మంతులగుదురని చెప్పఁబడినవార నేకు




లల్పాయుష్కులగు చుండుటయు, మహాధనాఢ్యు లగుదురని చెప్పఁబడిన వార నేకులు దరిద్రులగుచుండుటయు, సంతానవంతు లగుదురన్న వార నేకులు సంతానహీను లగుచుండుటయు, చిరకాలసువాసిను లగుదురన్న కాంతలు పలువురు బాలవితంతువు లగుచుండుటయు, సుముహూర్తములు పెట్టుకొని చేసిన కార్యములు పెక్కులు భగ్నము లగుచుండుటయు, చూచుచు వచ్చిన కొలఁదిని నా కీజ్యోతిషవిషయమయి యంతకంతకు నమ్మకము తగ్గి లోకానుభవ మధికమయినతరువాత పూర్ణముగా నశించెను. నా నమ్మకము చెడుటకుఁ గల కారణములను వివరించుట కిది సమయము కాదు. స్థూలముగా నొక్కాంశమును విచారింపుఁడు. మనదేశములో వివాహములకు మంచి ముహూర్తములు పెట్టుకొనని వారెవ్వరుందురు? వధూవరులజాతకములను బరీక్షించి చూచుకొనక లగ్ననిశ్చయము చేయువారెవ్వరుందురు? సుముహూర్తములను పెట్టుకొని జన్మపత్రములనుబట్టి దీర్ఘాయుష్మంతులయినవరుల నేర్పఱుచు

కొని వివాహకార్యములు నడపునప్పుడు వివాహితలలో లక్షులకొలఁది బాలవి
తంతువులేల కావలెను? అట్టిచోట్ల నెల్ల జాతకబల మేమగును? ముహూర్త
బల మేమగును? జ్యోతిశ్శాస్త్రవిశ్వాసము లేని పశ్చిమఖండ వాసులలోని
వివాహములకంటె జ్యోతిశ్శాస్త్రమర్యాద నతిక్రమింపక చేయఁబడు మన
లోని వివాహము లేవిషయమున నధికసుఖప్రదములుగా నున్నవి? జన్మపత్ర
ములలో వ్రాయఁబడిన ఫలములలోఁ గొన్ని కాకతాళీయములుగాఁ గలుగుట
తటస్థించినను, గొన్నియైనను దప్పిపోవుచుండుటచేత నట్టిశాస్త్రము విశ్వాస
యోగ్యమైనది కాదని నాదృఢనిశ్చయము.

పూర్వోదాహృతమయిన మత్పితామహుని నామధేయమునుబట్టియు నా
పేరునుబట్టియు మాపూర్వులు శైవులైన ట్టూహింపఁ దగియున్నదిగదా?
అస్మత్పితామహునివఱకును మాపూర్వులందఱు లింగధారులయి వీరశైవు
లయియే యుండిరి. కేవలవీరశైవులగుటయేకాక మాపూర్వులలోనిశైవమతో
న్మాదు లయినవారు కొంద అధికారప్రాబల్యమునుబట్టి స్మార్తుల కనేకులకు
బలవంతముగా లింగములు గట్టి వారిని శైవమతప్రవిష్టులనుజేసిరి. మాపూర్వులు
శైవబ్రాహ్మణులలోని యాఱువేల నియోగిశాఖలోఁ జేరినవారు. అందుచేత
వారు స్మార్తు లయిననియోగులతో సంబంధబాంధవ్యములను జేసికొనుచుం
డిరి. నాముత్తాతగారయిన చంద్రమౌళిగారికి స్మార్తులలోని శ్రీచూర్ణధారుల
(నిలువుబొట్టువారి) కన్య నిచ్చుట తటస్థమైనది. ఆదంపతుల కుదయించిన
మత్పితామహులగు వీరేశలింగముగారు వైష్ణవమతాభిమాను లైన మేనమామల
ప్రోత్సాహముచేతనో మఱి యే హేతువుచేతనో తాము లింగధారణమును
మానివేసి సంస్కారమునకు మొదట దారి తీసిరి. పితామహాగత మగుటచేతఁ
గాఁబోలును వారిపేరింటివాఁడ నగు నాకును బాల్యమునుండియుఁ దత్సం
స్కారవాసన యించుక సోఁకినది. మాతాతగారి జన్మభూమి యేలూరు.
అక్కడనే వారికిఁ బూర్వార్జితము లయినభూములును గృహములును నుండెను.
మాయింటిపేరునుబట్టి మాపూర్వు లాదియందు నెల్లూరుమండలములోని కం

దుకూరుపుగనివాసులయి యుండినట్లును, అటుతరువాత మహమ్మదీయుల కాలములో నుద్యోగధర్మమునుబట్టి యేలూరునకు వచ్చినట్లును, దెలియవచ్చు చున్నది. మహమ్మదీయప్రభుత్వముయొక్క క్షీణదశతోనే మాపూర్వులయధి కారప్రాబల్యము సహితము క్షీణించినది. తరువాతఁ బ్రభుత్వమునకు వచ్చిన యింగ్లీషుదొరతనమువారు మహమ్మదీయుల కాలములో సంపాదించి మా పూ ర్వులనుభవించుచుండిన చిన్న జాగీరులను గైకొనివారికిఁ గొన్ని తరములవఱ కును నుపకారవేతనముల నిచ్చుచు వచ్చిరి. ఇట్లుపకారవేతనము లనుభవించిన వారిలోని కడపటియతఁడు నేను పెద్దవాఁడ నయినతరువాతనే కాలధర్మము నొందెను. మావారిలోఁ గొందఱప్పటికిని గొన్నిగ్రామములను గలవారయి యున్నారుగాని యప్పులపాలయి యుండుటచేత వారి ప్రస్తుతస్థితి యంత బాగుండలేదు. మా సన్నిహితజ్ఞాతు లింకొకరు గంజాముమండలములో సం స్థానాధిపతులుగ నున్నారుగాని యా సంస్థానము వంశపరంపరాగత మయినది గాక యిటీవల సంపాదింపఁబడిన దని వినుచున్నాను.

ఆకాలమునందు కాలువలయాధారము లేనందున మాన్యక్షేత్రములు వాన లనుకూలముగా కురిసినసంవత్సరము పండువలసినవిగాను, కురియని సంవత్సర మెండవలసినవిగాను, ఉండెను. ఆకాలమునందు భూములపైని దొరతనము వారికిఁ గట్టవలసిన పన్నులు చెల్లుటయే దుర్ఘటముగా నుండుచు వచ్చెను. అందుచేత భూములయాదాయమును నమ్మికొని స్వస్థలమునందే యుండుట కవకాశము లేక మాతాతగారు రాజాశ్రయమును బొంది స్వగ్రామమును విడిచి రాజమహేంద్రవరమునకు వచ్చి కొంతకాలమున కక్కడ మిక్కిలి ప్రబలు లయి విశేషధనార్జనము చేసి రాజభవన మనఁదగినంత మహాసౌధమును గట్టి యచ్చటనే స్థిరనివాస మేర్పఱుచుకొనిరి. ఆయిల్లు వ్యాపించినంత మేరలో దాని కెదుటి శ్రేణిలో నుత్తరదిక్కున నాఱిండ్లును దూర్పువైపున నైదిండ్లును గలిగియుండుట తద్గృహవైశాల్యాధిక్యమును దెలుపును. ఆయిల్లేఁబండ్రు సుఖ



ಶ್ರೀಮಂತರ ಮನೆಯ ಸಭಾಭವನ.

వాసము చేయుటకయినను జాలినదైనను మాతాతగా రత్యుచ్చదశలో నున్న ప్పుడది చాలక యింకను వృద్ధిచేయవలెనని కలపఁ దెప్పించి నిలువఁ జేసిరఁట! బెల్లమున్న చోట నీఁగలు ముసురునట్లు తమవాఁ డొకఁడు మంచిదశలో నున్న ప్పు డెక్క-డెక్క-డివో తరములనాటి బంధుత్వములు తెలుపుకొనుచు వచ్చి బంధువులాతని నాశ్రయింతురు. అట్టి చుట్టములతో మాతాతగారియిల్లు సదా నిండియుండెడిదఁట! ఇట్లు మహోన్నతదశలో నున్న కాలమునం దాయన పూర్వార్జితము లయినభూములను జ్ఞాతులకుఁ గొన్నిటిని విడిచిపెట్టి తక్కిన వానిని విద్వాంసులకు దానము చేసెను. ఎల్లకాలమును దినము లేకరీతిగా నుండవు. వెన్నెలదినము లయినతరువాత చీఁకటిదినములు రాకుండునా? ఆకాలమునందు రాజకీయనియోగులలోఁ బరోత్కర్షాసహిష్ణుత సర్వసామాన్య మయియుండెను. చూచువారికన్నులు కుట్టునట్లుగా నంత గొప్పయిల్లు కట్టుట చూచి యోర్వలేక యసూయాపరులగు తోడినియుక్తులు కొందఱు కుతంత్రములు పన్ని కొండెములు చెప్పి తమ కపటప్రయోగనైపుణిచేత మాతాతగారిని పనినుండి తొలఁగించునట్లు చేసిరఁట! అప్పుడాయన యాశ్రిత భరణమును స్వకుటుంబభరణమును పూర్వార్జితవిత్తముతోనే చేయవలసివచ్చెను. ఆయన తా నార్జించినధనమును విశేషముగా నిలువచేసికొనలేదు. బంధుపోషణము నిమిత్తమును దానధర్మములనిమిత్తమును సంపాదించిన విత్తములో విశేషభాగము నెప్పటిదప్పుడే యాయన వెచ్చపెట్టుచుండెను. అంతేకాక తన పెద్దకొమారుని ప్రథమవివాహమును మహావైభవముతో నడపి యన్నప్రదానములు భూరిదానములు మొదలయినవానికయి ధనవ్యయ మత్యధికముగాఁ జేసెను. రొక్కమధికముగాఁ జేర్వఁ గలుగుట కాయన మొదటినుండియు పెద్దపనులనే చేసినవాఁడు కాఁడు. చిన్నపనితోనే యారంభించి స్వసామర్థ్యము చేతఁ గ్రమక్రమముగా వృద్ధినొంది కడపట గొప్పపనికి వచ్చెను. ఆకాలమునందలి యల్పసంస్థానాధిపతులయొద్ద నున్న గొప్ప యధికారులకు నూటి రూపాయల జీత మిచ్చుట యిప్పుడు పదివేలిచ్చుట కంటెను గొప్ప. అది

యట్లుండఁగా వారుధనకాములు గాక కీర్తికాములయి పండితుల నాదరించియు దానధర్మములు చేసియు విశేషయశోధనమును సంపాదించినవారు. ఆయన యొద్ద బురాణము చెప్పెడు శాస్త్రులయొద్దనే నేను గాళిదాసత్రయమును జదివినాఁడను. ఆయన యాంధ్రభాషాభిమానము గలవారయి యింట భోజనము పెట్టి జీతము లిచ్చి సమర్థ లయినవారిని నిలిపి వారిచేత భారతభాగవత రామాయణములను గొన్ని పురాణములను గొన్నిప్రబంధములను వ్రాయించిరి. ఆతాటాకులపుస్తకములు కొన్ని నాకాలములోనే శిథిలములయినవి; అచ్చు పడినతరువాతఁ గొన్నిటిని నేనే యితరులకు దానము చేసితిని. ఆపదలు రా సారంభించినప్పు డొక్కదానితోఁ బరిసమాప్తి కాదు. ఆయన పని పోయి యార్జనము లేక యున్నకాలములోనే పూర్వ మంతవైభవముతో వివాహము చేసిన ప్రథమకుమారునికి కళత్రవియోగము తటస్థించెను. కుమారునకు మరల వివాహము చేయవలె ననుప్రయత్నములో నుండఁగానే యొకనాఁటిరాత్రి భోజనము చేసి శయనించినతరువాత గుండెలలో నొప్పి వచ్చి తెల్లవారు నప్పటికి మాతాతగా రాకస్మికముగా స్వర్గస్థు లయిరి. మరణకాలమునం దాయనకు జనిష్టయైన యక్కమ్మగారును, భార్యయైన కామమ్మగారును, జ్యేష్ఠపుత్రుఁడు వేంకటరత్నముగారును, ద్వితీయపుత్రుఁడు సుబ్బారాయఁడు గారును, ఉండిరి. నేను ద్వితీయపుత్రునిపుత్రుఁడను. నా పెదతండ్రిగారికి వయస్సప్పుడిరువదియైదేండ్లు; తమ్ముఁడన్న గారికంటె మూడునాలుగు సంవత్స రములు చిన్నవాఁడు. సిరి చచ్చినను చిన్నెలు చావవన్న లోకోక్తి యున్న దేకదా! విత్త మంతగా లేక పోయినను సాధారణముగా గొప్పయింటఁ బుట్టినవారి కుండెడుగర్వమును మేము పనినిమిత్త మితరుల నాశ్రయింతుమా యన్న దురభిమానమును మాత్రము మా తండ్రులను విడిచినవికావు. మా పెద తండ్రిగారి ద్వితీయవివాహముతో మున్నున్న విత్తము కొంతయు నంతరించి నది. తరువాత గృహవ్యయములనిమిత్తమయి మా తండ్రులు మొట్టమొదట మాతాతగా రిల్లు పెంపు చేయుటకొఱకు నిలువయుంచిన కలపను విక్రయించి

వేసిరి; పిమ్మట దొడ్డిలో పడమటివైపుది కొంతభాగ మమ్మివేసిరి; అటుపైని వెండిబంగారపువస్తువులను విక్రయముచేయసాగిరి. ధనదేవత పలాయనమయిన తరువాత దానిని విడిచి గర్వ మొంటిగా చిరకాలము నిలిచియుండనేగదు. గర్వము తమ్ము విడిచి తొలగగగానే తాము దురభిమానమును విడిచి మా తండ్రు లుద్యోగములనిమిత్తము కృషిచేయ నారంభించిరి. అన్నదమ్ము లిరువు రును సంస్కృతమునఁ బంచకావ్యములను ముగించిరి; తెలుఁగునందు మంచి సాహిత్యము కలవారయి యొకవిషయమునుగూర్చి చక్కఁగా వ్రాయుటకును చిక్కువ్రాత నైన నసర్గళముగాఁ జదువుటకును సమర్థులయి యుండిరి; ఇం గ్లీషుభాషయందును గొంతజ్ఞానము కలవారయి చదువుటకును వ్రాయుటకును మాటాడుటకును నేర్చియుండిరి. వా రుభయులలో మా పెదతండ్రి గారు కోపస్వభావము గలవారు; మా తండ్రిగారు శాంతస్వభావము గలవారు. మొట్టమొదట మాతండ్రిగారికి కాకినాడలోని మండలకర్గ్రాహికార్యస్థానము నందు పితాపురసంస్థానసంబంధమున స్థిరమైన లేఖకోద్యోగము దొరకినది. మా పెదతండ్రిగారి కప్పుడప్పుడు పత్రికావహన కార్యస్థానమునందును యంత్ర కారశాఖయందును నల్పకాలికము లయినపను లగుచుండెను.

చిన్నతనములోనే మాతండ్రిగారికి మేనత్తకూఁతురిత నిచ్చి వివాహము చేసిరి. మాతాతగారిచెల్లెలు స్త్రీ శిశువును గని కాలము చేసినందున, పున్నమ్మ యనెడి యాచిన్న దానిని ముత్తవ యగు నక్కమ్మగారును మేనమామ యగు మాతాతగారును పెంచి పెద్దదానినిఁ జేసిరి. ఈడు తగ దనియు నెదురు మేనఱికము కూడదనియు కొందఱు కొన్ని యాక్షేపణలు చేసినను పాటింపక పెంచినప్రేమచేత విడిచి యుండలేకయు జననియొక్క యాజ్ఞను ద్రోసివేయ లేకయు వయస్సునం దొక్కయేఁడుమాత్రమే చిన్నదయినను మాతాతగా రాచిన్న దానిని తమద్వితీయపుత్రుఁ డయిన మాతండ్రిగారికే యిచ్చి పెండ్లి చేసిరి.

ఈదంపతులే నాకు జననీజనకులు. ఆకాలమునం దెల్లవారికిని దయ్యముల యందలివిశ్వాసమత్యధికము. స్త్రీలలో నొకప్పుడును దయ్యముపట్టనివారెక్కడనోకాని లేకయుండిరి. ఎవ్వరికేవ్యాధి వచ్చిననువైద్యునియింటికిమాఱుగా ముందుగా భూతవైద్యుని యింటికో సోడెచెప్పువాని యింటికో పరుగెత్తుచుండిరి. ఏయింట నేపురుషుఁడు మరణము నొందినను, ఏతరుణి మరణము నొందినను, దయ్యమయి తిరుగుచుండు నని స్త్రీపురుషసామాన్యముగా నెల్లవారును నమ్ముచుండిరి. అందులోను మాతల్లి కిట్టిపిచ్చినమ్మక మమితమయినందునఁ దఱుచుగా నామె తన్నేదో దయ్య మావహించి పీడించుచున్నదని భ్రాంతి నొంది నిద్రాహారములు సరిగాలేక శుష్కించి బాధపడుచుండెనఁట! మాతాతగా రెండవయందఱనో భూతవైద్యులను మంత్రశాస్త్రిసోత్తెలను రప్పించి చికిత్స లెన్ని చేయించినను మారణహోమము లెన్ని చేయించినను ప్రాఁత భూతము విడువఁగానే క్రొత్తభూత మొకటి యావేశించుచు వచ్చుటచేత నామె కృశించుచునే యుండెను గాని భూతము లామె నెప్పుడును బూర్ణముగా విడిచిపోలేదఁట! ఇటువంటి దుర్బలయువతిగర్భమున జనించినవాఁడ నగుటచేత శిశుదశలోసహితము నేను దుర్బలుఁడనుగానే యుంటినఁట! అట్టి నాస్వాభావికదేహదౌర్బల్యమునకుఁ దోడు పురిటిలోనే దగ్గొకటి పట్టుకొని యప్పటినుండి యిప్పటివఱకును నన్ను విడువక బాధించుచున్నది. పురిటి దినములలోఁ దాను జేసిన యపథ్యదోషము నాదగ్గునకుఁ గారణమని నాతల్లి నాతో నెన్నియోసారులు చెప్పి నేను కాసబాధచేశ్రమపడుచున్నప్పుడు నన్నుఁగూర్చి పరితపించుచుండెను. ఈ దగ్గిట్లుండఁగా నాఱు నెలలప్రాయ మప్పుడు నాకు స్ఫోటకము వచ్చినది. ఏఁబదిసంవత్సరములకు మునుపు వచ్చిన పోటకపుమచ్చలు కొన్ని యిప్పటికిని స్పష్టముగా నాముఖముమీఁదఁ గనఁబడుచున్నవి. అప్పు డాపాటెంత యుగ్రమయినదిగా నుండెనో చెప్పనక్కఱలేకయే దీనినిబట్టి యెల్లవారికిని విశదము కావచ్చును. అప్పు డెల్లవారును నాజీవితముపై నిరాశ చేసికొనిరఁట! కన్నులు మూఁతపడఁగా నొక

దినమెల్ల నేను కాలుచేయిసహిత మాడింపక నిర్జీవప్రతిమవలె నుంటినఁట! చచ్చితి ననుకొన్న నే నెట్లు మరల బ్రతుకఁ గలిగితినో తనకే యాశ్చర్యము కలిగించెనని పలుకుచు నాజనని తా నప్పుడు నానిమిత్తమయి పడినమనోవేద నయు ప్రమొక్కుకొన్నప్రమొక్కులును మనూరిరోగము వచ్చినవారిని గూర్చిన ప్రసంగము వచ్చినప్పుడు తోడివారితోఁ జెప్పి నన్ను వారికిఁ జూపుచు వచ్చెను. ఇటువంటి పనికిమాలిన దుర్బలమానవునిచేతఁ గూడ గొంతపని చేయింపవచ్చునని చూపుటకుఁ గాఁబోలును బరమకృపాళుఁ డైనపరమేశ్వరుఁ డామెప్రార్థనల నాలకించి నన్ను భూమిమీఁద నిలుప ననుగ్రహించెను. నాలుగైదుసంవత్సరములప్రాయము వచ్చువఱకును నన్నుఁగూర్చి చెప్పుకో వలసిన దేదియు నాకు స్ఫురణకు రాలేదు. అన్న మెంతయెక్కువగాఁ దిన్న నంతబలియుదురన్న నమ్మకము కలదయి యజ్ఞానముచేత నాప్రియమాత నన్ను శీఘ్రముగా బలిపింపవలెనన్న యుత్కంఠతోను సచ్చింతతోను నాకన్న మెక్కువగాఁ బెట్టి నోటిలోనిముద్దను మ్రింగకున్న ప్పుడు మిరెపుకాయలగుండ నానాలుకకు రాచుమండుటయు నోటిలోనిముద్ద మ్రింగి కారముచే నే నేడ్చి నప్పుడు నెత్తివీఁద మొట్టుచుండుటయు నెందుచేతనోకాని నేఁడు జరిగి నట్లుగా నామనస్సున దృఢముగా నాటుకొని యిప్పటికిని మఱపునకు రా కున్నవి. బిడ్డలయందలి యతిప్రేమచేతఁ దల్లు లెప్పుడు నిట్టియవివేకకార్య ములను జేయకుండుదురు గాక!

నాకు నాలుగేండ్లప్రాయమప్పుడు మాతండ్రిగా రపాయస్థలమునందు కురుపువేసి కాకినాడలో పరమపదించుట సంభవించినది. అప్పుడు నాకు మరణ మనఁగా నేమో తెలియదు. మాతండ్రిగారి శవమునుగాని శవమును ప్రేతభూమికిఁ గొనిపోవుటగాని నన్ను చూడనియ్యక స్నానవాటికనుండి మా పెదతండ్రిగారు మఱల వచ్చువఱకును మావారు నన్ను మటియొకరియింటికిఁ బంపివేసిరి. నే నింటికి వచ్చినప్పుడు నన్నుఁజూచి మాయింట నున్నవా

రేడ్వఁదొడఁగుట చూచి మొగము చిన్న చేసికొని వారితో నేనును నేడ్చితినే కాని వా రేల యేడ్చెదరో నే నేల యేడ్వవలయునో నే నప్పుడేమియు నెఱుఁగను. వీడుపు చాలించినతరువాత నేల యేడ్చితి రని మావారి నడిగి వారిని మరల నేడిపించుటయేకాని వారివలన నాప్రశ్నమున కుత్తరమును గానక యీవలకు వచ్చి మావారేల యేడ్చెదరని యచ్చట నున్న వారి నడిగితిని. మీనాన్న గారు పోయినారని యొకరు చెప్పఁగా "ఎక్కడకుఁబోయినారు? మరల నెప్పుడువత్తురు?" అని నే నెఱుఁగనిప్రశ్నలు వేయఁ దొడఁగితిని. మాతండ్రిగారిని "నాన్న" యనియు, పెదతండ్రిగారిని "బాబాయి" యనియు పిలుచుట నాకు వాడుక. నాకు నాతండ్రిగారికంటె పెదతండ్రి గారివద్దనే చన వెక్కువ. అందుచేత నాకప్పుడు పితృవియోగ దుఃఖము మనసున నాటలేదు. నా పెదతండ్రిగారు న న్నెప్పుడును క్రింద దింపక యెత్తుకొని తా నెక్కడకుఁ బోయినను వెంటఁ గొనిపోవుచు, అంగళ్ళవా డకుఁ గొనిపోయి నాకు చిఱుతిండి కొనిపెట్టుచుండెడివారు. ఆయన యొక్క దినము కంటఁ బడకపోయినపక్షమున నేను బెంగపెట్టుకొని యీయననిమిత్త మేడ్చుచుండెడివాఁడను. మాతండ్రిగారి యుత్తరక్రియ లయినతరువాత మే మందఱమును కాకినాడ విడిచి వచ్చి రాజమహేంద్రవరము చేరితిమి.

ఆకాలమునందు గోదావరికాలువలు క్రొత్తగా త్రవ్వుచుండిరి. అప్పుడు కాలువలపనిపై నధికారము వహించియుండిన యొకదొరవద్ద నా పెదతండ్రి గారికి లేఖకోద్యోగము దొరకినది. ఆయన మొట్టమొదట నొంటిగాఁ బోయి కొన్నిమాసము లున్నమీఁదట కుటుంబమును దనయొద్దకు రప్పించుకొనుట కయి మనుష్యులను బంపెను. మాతాతగారితల్లి నట్టింటఁ బడి కాలు విఱుగఁ గొట్టుకొన్నందున, ఆమెయుపచారార్థముగా కోడ లామెవద్ద నుండవలసిన దయ్యెను. అందుచేత మాతాతతల్లిని మాతండ్రితల్లిని గృహమున నట్టియుంచి, మానిమిత్తము వచ్చిన మనుష్యులవెంట బైలుదేఱి యయిదేండ్లవాఁడ నయిన నేనును నాతల్లియు పెదతల్లియు నొకపల్లకిలోఁ గూరుచుండి పోవుచుంటిమి.

మాతల్లులు తమయిరువురి నడుమను నన్నుఁ బరుండఁబెట్టుకొనిరి. ఇట్లు కొంత దూరము ప్రయాణము సాగినతరువాత మార్గమధ్యమునం దొకకాలువ దాఁటి వలసి వచ్చెను. అప్పు డాకాలువలో మొమ్ములలోఁతు నీరు పాఱుచుండెను. లోపలివారికి నీరు సోఁకకుండునట్లుగా బోయలు పల్లకిని చేతులపై నెత్తుకొని నీటిలో దిగి నడచుచుండిరి. ఆసమయమునం దెట్లో నేను నాతల్లిపైనుండి దాఁటి కాలువలోఁబడి ప్రవాహవేగమునఁ గొట్టుకొనిపోవుచుంటిని. పల్లకిలో నున్నవారు నేను నీటిలోఁ బడుట కనిపెట్టనే లేదు. పల్లకిని మోయుచున్న బోయవాఁ డొకఁడు చూచి పల్లకిని విడిచి పరుగత్తి, యొక్కమునుకవేసి కొంచెము నీరు త్రాగియున్న నన్నుఁ బట్టుకొని పైకిఁదీసి పల్లకిలోని నా తల్లులకొప్పగించెను. మృత్యుముఖమునఁ బడి వెలువడినది యీజలగండముతో నిది మూఁడవసారి. ఇట్లిన్ని సారులు పరమేశ్వరుఁడు తననిర్హేతుకజాయమాన కటాక్షముచేత నన్నకాలమృత్యువునుండి రక్షింప ననుగ్రహించుటను నేను బొత్తిగా వ్యర్థము చేయలేదని దీనిం జదువువారు భావింపఁగలిగెదుపక్షమున నన్ను నేను ధన్యతమునిగాఁ బరిగణించుకొనెదను.

కొంతకాలము నాపెదతండ్రిగారగు వేంకటరత్నముగారు రాజమహేంద్ర వరములోనే పనిలోనుండిరి. అక్షరాభ్యాసమైన తరువాత నేను మొట్ట మొదట మాయింటికిన్నాఱుగజముల దూరములోనున్న గోపాలస్వామి యా లయములో నుండిన యొక చదువులబడికిఁ బంపఁబడితిని. ఆబడిపంతులయిన పులిపాక అమ్మిరాజుగారు తొట్టికోటివాఁ డగుటచేత నాతఁడు ముక్కుతో మాటాడెడివాఁడు. ఆయనయొద్ద నేమి నేర్చుకొంటినో నే నిప్పుడు చెప్ప లేనుగాని గురుఁడెట్టివాఁడో శిష్యుఁ డట్టివాఁ డగునన్న న్యాయముచేత గురువుగారి ముక్కుమాటలు నేర్చుకొన్నానని మాత్రము నేను నిశ్చయముగాఁ జెప్పఁగలను. ఆయనమాటలను జూచి వెక్కిరించుచు వచ్చుటచేత నా కట్టి

దురభ్యాసము పట్టుపడియుండును. ముక్కుతో మాటాడుట మానివేయవలసినదని తరువాత నా పెదతండ్రిగారు రనేకపర్యాయములు నాముక్కు నలుపుచు వచ్చుట నాకెప్పటికిని మఱపునకు రాదు. చిన్ననాటి యీముక్కు మాటలు నాకు మటికొన్ని సంవత్సరములకుగాని పూర్ణముగా బోలేదు. ఏ దురభ్యాస మయినను మొదట వచ్చుట సులభముగాని తరువాతఁ బోవుట యంత సులభము కాదు. ఆలోచన లేని బాల్యదశయందు దురభ్యాసము లవలీలగా నలవడును. కాఁబట్టి బాలురు తామేదురభ్యాసములను జేసికొనక మిగుల జాగరూకులయి యుండవలెను. ఆరంభదశలో నత్యల్పమయిన దనుకొన్న దురభ్యాసమే కాలక్రమమున బలపడి కొంతకాలమునకు స్వభావమయి కడపట మార్చుకొనుట కెంతోకష్టసాధ్య మగును. బాలురు తోడివా రేమి చేయుదురో దానిని దామును జేయఁ జూతురు. పొడుమును పొగచుట్టయు నలవాటగుట యీవిధముగానే. ఈయనబడిలో నే నక్షరములును, గుణిత మును, ఏక్కములును నేర్చుకొని పుస్తకము పట్టియుందును. అల్పకాలములోనే యీయయ్యవా రిహలోకయాత్రను విడిచినందున, తదనంతరము మా యింటికిసమీపమున తిరుమెల్లవారిపల్లెలో నున్న సోమరాజుగారి బడికి మావారు నన్నుఁ బంపిరి. గూనివాఁడగుటచేత నీయనను గూని సోమరాజుగారని సాధారణముగాఁ బిలిచెడివారు. ఈయన మొదటిపంతులవలెఁ గాక తెలుఁగు వందుఁ గొంత పాండిత్యము గలవాఁడయి పిల్లలచేత పెద్దపుస్తకము (పురాణము) నుగూడఁ జదివించి యర్థము చెప్పుచు వచ్చెను. నాచేతఁ బ్రథమమున నర్థసహితముగా బాలరామాయణమును నమరనిఘంటువును చదివించిరిగాని యాసంస్కృతగ్రంథపఠనమువలన నా కప్పు డంతగా లాభము కలుగ లేదు. అటుతరువాత వాచకమును వ్రాఁతయుఁ గాక రుక్మిణీకల్యాణమును, సుమతి శతకమును, కృష్ణశతకమును, ఆంధ్రనామసంగ్రహమును, నాచేత రోఁకటి పాటగా వల్లెవేయించిరి. నేను వీధిబడులలో నేర్చుకొన్నదంతయు నింతే. ఇంతటితోఁ దెలుఁగుచదువు పూర్తియైనదని మావారు నన్ను బడి మానిపించి

రాజకీయోద్యోగమునకుఁ గావలసిన పనిని నేర్చుకొనుటకయి తాలూకా కచే
రీలో గుమాస్తాగా నున్న మాబంధువులగు పోతరాజు రఘురామయ్యగారి
యొద్దనన్నొ ప్పగించిరి. నేను ప్రతిదినమును మధ్యాహ్నమున మావీధి చివరనే
యున్న తాలూకా కచేరికిఁ బోయి యాయన చెప్పినపని చేయుచుంటిని. ఈ
ప్రకారముగా సంవత్సరమో రెండుసంవత్సరములో వ్యర్థము లయినవి.
ఈకాలములో దూరి సోమయాజులుగారు ప్రాతఃకాలమునందు మాయింటికి
వచ్చి నాకు రఘువంశమును జెప్పుచుండిరి; సాయంకాలమునందు మా పెద
తండ్రిగారే నాకింగ్లీషుక్షరములను, గుణితమును, మాటలను నేర్పుచుండిరి.
ఆకాలమునందుఁ బరీక్షలు లేనందున, దొరతనమువారికొలువు నపేక్షించు
వారు రాజకీయకార్యస్థానములకుఁ బోయి పని నేర్చుకొనుచు నధికారుల
ననుసరించి తిరుగుచుండెడువారు. ఇంతలోహిందూదేశరాజ్యనిర్వహణభార
మును తూర్పిండియా సంఘమువారినుండి తప్పించి శ్రీమహారాజ్ఞిగారే
స్వయముగా వహించినతరువాత దేశభాషలలోను నింగ్లీషుభాషలోను సామాన్య
పరీక్షలును విశేషపరీక్షలును గొన్ని యేర్పఱుపఁబడినవి. అటుతరువాత నల్ప
కాలములోనే 1860-వ సంవత్సరమున మావారు నన్ను దొరతనమువారి మండల
పాఠశాల కింగ్లీషు నేర్చుకొనుటకయి పంపిరి.

నే నింగ్లీషుపాఠశాలలోఁ బ్రవేశించునప్పటి కయినను దేహము దృఢపడి
కండపుష్టిఁగలవాఁడనై యుండక పెద్దగాలివేసిన నెగిరిపోవునట్లు సన్నముగా
పూచికిపుడకవలె నుండెడివాఁడను. ఇట్లుండుటకుఁ గొంతవఱకు మావారికి
నాపయిఁ గల యతిప్రేమయే కారణమని చెప్పవచ్చును. అతిదయచేతనే
నాతల్లియుఁ బెదతండ్రియు నాకన్నమును చిఱుతిండియు నధికముగాఁ బెట్టి
నాజీర్ణాశయమును గొంతవఱకు దుర్బలపఱిచినారు; అతిదయచేతనే
నాపితామహియు ప్రపితామహియు నన్ను గడప దాఁటనీయక చదువు
విషయమున నాతల్లి యొకతిట్టు తిట్టినను నా పెదతండ్రి యొక దెబ్బకొట్టినను
జగడమాడి యెత్తుకొని మోచి నాశరీరమును దుర్బలపఱిచినారు. అందుచేత

కాకప్ప డజీర్ణవ్యాధిచిహ్నములు పొడచూపుటయేకాక పీనసరోగ మొకటి క్రొత్తగాన న్నాశ్రయించినది. పడిసెముచేత దినమునకు వేయితుమ్ములు తుమ్ముచుండెడివాఁడను. ఈపీనసపిశాచి ప్రియతముఁడనైన నన్నీవార్ధకదశ యందును విడిచి పోఁజాలకున్నది. మొత్తమునిండ మావారందిఱును స్వభావ దుర్బలమగు నాశరీర మెండ సోఁకినఁ గందిపోవు ననియు, ఆటలాడిన నలసి పోవుననియు, పనిచేసిన బడలిచిక్కి పోవుననియుఁ దలఁచి, దేహపరిశ్రమమున కవకాశమియ్యక యాటలకయినను విడువక సదా యిల్లు కదలనీయక యేదో వ్రాయుమనియో చదువుమనియో పనిచెప్పి యొకచోట నన్నుఁగూరుచుండఁ బెట్టుచు వచ్చిరి. నిర్బంధించి చేయించుపనియం దెప్పుడును శ్రద్ధానురాగము లుండవు గనుకను, విరామము లేక సదా యొక్కపనినే చేయుచుండుట విసుఁగును బుట్టించును గనుకను, నాకు నియమింపఁబడిన పనియందు నేను శ్రద్ధాళువునుగాక యుపేక్షాపరుఁడనై యుత్సాహశూన్యుఁడనై సర్వదా పని చేయుచున్నట్లే నటించుచు నెట్లో ముగించెడివాఁడను. చదువ నియమించిన పాఠము రెండుమూఁడుసారులు చదువునప్పటికే వచ్చినను, వ్రాయ నియ మించినకాగితములు గంటలోనే ముగింపఁ గలిగినను, దినమంతయు చదువు చున్నట్టును వ్రాయుచున్నట్టును నటించుచు, చేతిలో పుస్తకమునో తొడమీఁద కాగితములనో పెట్టుకొని మాటల కారంభించెడివాఁడను. నాతో మాటాడువా రెవ్వ రందుఁ బేమో వినుఁడు. యథేచ్ఛముగా మాటాడుకొనుటకు బాలురకు బాలురేకావలసియుందురుకదా? మాయింట నితరబాలురులేరు. అందుచేతఁ బ్రథమ బాల్యావస్థలో నున్న నేను వార్ధక్య మనెడు ద్వితీయబాల్యావస్థలో నున్న నాప్రపితామహి పరుండుగదిగుమ్ముమువద్దఁ జేరి మెల్లఁగా నామెతో నేవో మాటలు వేయుచుండెడివాఁడను. కాలువిటీఁగి సదా మంచముమీఁదనే పరుండి యుండెడి యామెయు కాలము జరగక నాతో నేదో పుక్కిటి పురాణము వేసి ప్రొద్దు పుచ్చుకొను చుండెడిది. ఈప్రసంగమధ్యమున మఁయమ్మ యక్కడకు వచ్చి మేము కథలు చెప్పుకొనుచుండఁగాఁ జూచిన

పత్నిమున, పాఠము నుపేక్షించుచున్నందునకు నన్నొ దిట్టి మాటలు పెట్టి నందునకు ముత్తవమీఁద కోపపడి, పోవుచుండును. ఆమె దాఁటిపోఁగానే మరల మేము మాలోకాభిరామాయణమును మొదలుపెట్టెడివారము. నే వింగ్లీషు నారంభించుటకు ముందే సంభవించిన యామె కైలాసప్రాప్తితో మా బాలవృద్ధకథాకాలక్షేపములు పరిసమాప్తి నొందినవి. బ్రాహ్మణాచారాను సారముగా గర్భాష్టమునం దనఁగా నేడవయేటనే వాకుపనయనము జరగినది. నేను బ్రహ్మోపదేశమును బొందినది మొదలుకొని త్రికాలములయందును యుక్తసమయము నందు సంధ్యావందనము చేయుచు గాయత్రి నెంతో శ్రద్ధతో శతవారములు ప్రతిదినమును జపించుచుంటిని. సహస్రగాయత్రి చేసినదినములును గొన్ని కలవు. అప్పుడప్పుడు సాయంకాలముల గోదావరికిఁ బోయి యస్తమించుచున్న సమయములో సూర్యున కర్ఘ్యప్రదానము చేసి సంధ్యవార్చి ప్రదోషకాలమున మార్కండేయస్వామి యాలయమునకును వెనుక వేణుగోపాలస్వామియాలయమునకును బోయి వచ్చుచుందును. త్రిశేఖలుదీర్చి దట్టముగా ముఖమువీఁదను తొమ్మువీఁదను భుజములవీఁదను విభూతిపెండెకట్లు సవరించి, శుద్ధశ్రోత్రియునివలె బిళ్ళగోచి పెట్టి బట్ట గట్టుచుందును. ఒక్కప్రొద్దులును నుపవాసములును నుండలేకపోయినను, ఏకాదశినాఁటిరాత్రి ప్రొద్దుపోయినదాఁక మేలుకొనుటయేకాక యొక సంవత్సరము శివరాత్రినాఁడు జాగారముసహితము చేసితిని. ఏవానకాలపు చదువో యింట రఘువంశములో నైదుసర్గములు చగివియుండుటచేతను గూని సోమరాజుగారి బడిలో నాంధ్రనామసంగ్రహమును జదివి పురాణముల యర్థమును వినుచువచ్చుటచేతను గొంచె మగ్రజ్ఞానము కలవాఁడనయి, మాయింట నున్న ప్రాఁతతాటాకుల పుస్తకములను దీసి చదువ నారంభించితిని. ఆకాలమునందు యుద్ధములను గూర్చియు తపస్సులను గూర్చియు చదువుట నాకెక్కువ యిష్టముగా నుండెను. ఋషులయొక్కమహిమలనుగూర్చి చదువు నప్పుడు వారివలెఁ దపస్సు చేసి మహిమలు సంపాదింపవలెనని పలుమాఱు

నాకు బుద్ధి పుట్టుచుండును. భారతములో నాకత్యంతప్రియము లగు భాగ ములు విరాటపర్వములోని యుత్తరగోగ్రహణమును భీష్మద్రోణకర్ణ శల్య పర్వములును. శ్రీమద్భాగవతములోని సప్తమస్కంధమును దశమస్కంధమును నాకుఁ బ్రియతమము లయినవి. మా పెదతండ్రిగారికి మనసబుకోర్టులో స్థిర మయినపనియయి యాయన గ్రామాంతరములయం దుండుచు వచ్చుటచేత నింట నొంటిగా నున్న నా కీగ్రంథపఠనాదుల కవకాశము కలిగినది. కాఁబట్టి నే నింగ్లీషారంభించుటకుముందే నాకు ఛాందసవృత్తి బలీయ మారంభించినది. నేను భక్తుఁడ నగుచున్నాఁడనని సంతోషించి నాతల్లి మొదలయినవారు నన్ను నిష్ఠాపరత్వమునుండి మరల్పఁ జూడక ప్రోత్సాహపఱుచుచు వచ్చిరి. ఎవ్వనికైన నొకవిషయమున నొకన్యూనత యున్న పక్షమున నింకొకవిషయమున నాధిక్యమును గలిగించి యీశ్వరుఁ డాలోపమును పూరించునని విద్వాంసులు చెప్పుదురు. ఈసత్యమును నాదృష్టాంతముచేఁ గొంతవఱకు స్థాపింపవచ్చును. ఆకాలమునందు నాకు దేహబల మెంత తక్కువగా నుండెనో బుద్ధిబల మంత యెక్కువగా నుండెనని చెప్పవచ్చును. నా కాపిన్న వయస్సునఁ గల గ్రహణ ధారణశక్తులసాధారణము లయినవి. అయినను నాకు వానివలన విశేషలాభము కలుగుటకు మాఱుగాఁ గొంతవఱకు నష్టియే కలిగినదని చెప్పవచ్చును.

రెండవ ప్రకరణము—విద్యార్థిదశ.

క్రీస్తుశకము 1860 మొదలుకొని 1870 వ సంవత్సరమువఱకు.

వేసవికాలపు సెలవు లయినతరువాత రెండవ యర్థసంవత్సరమునందే పాఠశాలలో నేను ప్రవేశించినను సంవత్సరాంతమునఁ బరీక్ష జరగునప్పటికి తోడి బాలుర నందఱిని మించి చక్కఁగాఁ బరీక్షయందుఁ దేఱి మాతరగతిలో మొదటిబహుమానమును బొందితిని. ఆసంవత్సర మాకస్మికముగా మాపాఠశాలామందిరము పరశురామప్రీతి యయిపోయినందున నాయగ్రబహుమాన పుస్తకముసహిత మగ్నిహోత్రునకే యర్పిత మయిపోయినది. అప్పటినుండి కడవఱకును పాఠశాలలో నేను బహుమతి పొందనితరగతి లేదు. పాఠశాల కాలిపోయినతరువాత నూతనభవనము నిర్మింపఁబడువఱకును గొంతకాలము పాఠశాల చిత్రవస్తుప్రదర్శనశాలలోఁ బెట్టఁబడినది. అక్కడ నేను రెండవ తరగతిలోఁ జదువఁ జొచ్చితిని. అప్పటికే నాకుఁ దెలుఁగుపుస్తకములయం దభిలాషము హెచ్చినది. అందుచేతఁ బాఠశాలకుఁ బోయియుండిన కాలము నందుఁ దప్ప మిగిలిన కాలమునం దంతటను మాయింటఁ గల తాటాకుపుస్తకము లనే చదువుచుండసాఁగితిని. ఇట్లు తాటాకులపుస్తకములను మరఁగి యింగ్లీషు పుస్తకముల నుపేక్షించుచుండుటచూచి పెక్కుతడవలు నాతల్లియు ముత్తవ తల్లియు నన్ను నయమున భయమున మందలించి కార్యముగానక మాయింటికి సమీపమునందే వాసము చేయుచుండిన కానుకొలను రామచంద్రుఁడుగారను పేరుగల మా యుపాధ్యాయునియొద్దకుఁ బోయి నే నింటఁ నింగ్లీషుపుస్తకము లను ముట్టుచుండుటయే లేదనియు నన్ను శిక్షింపవలసినదనియు నొకనాఁడా యనను వేఁడుకొనిరి. నే నింగ్లీషుపాఠ మొప్పగింపనిదిన మొక్కటియు లేద నియు, నేను నాతరగతిలోఁ బ్రతిపాఠమునందును మొదటివాఁడనుగానో రెండవవాఁడనుగానో యుందు ననియు, చక్కఁగాఁ జదువుచు నల్లరి

యెట్టిదో యెఱుఁగనివాని నెట్లుదండింతు ననియు, అయినను మీవాని మీఁద నిఁకముం దొకకన్ను వేసి చూచుచుండెదననియు చెప్పి యాయన వారిని బంపివేసెను. ఆయన చెప్పినట్లు నే నల్లరిచేయక, అయోగ్యముగాఁ బ్రవర్తింపక, పాఠశాలలో నుపాధ్యాయులకెల్లఁ బరమవిధేయుఁడ నయియే యుండెడివాఁడను. అది పోనిండు. పయియ ట్లుభయులలో నెవ్వరు చెప్పినదియు నసత్యము కాదు. నే నింటికడ నింగ్లీషుపాఠములను జదువకుండుటయు సత్యమే; పాఠశాలలోఁ బాఠములఁ జక్కఁగా నొప్పగించుచుండుటయు సత్యమే; ఏకసంధాద్విసంధాగ్రాహుల కుండుబుద్ధివిశేషము కొంత కలవాఁడ నగుటచేత నే నింటినుండి పాఠశాలకుఁబోవుచు నొకసారియో రెండుసారులో దారిలోఁ బాఠమును జూచినంతమాత్రమున నే నా కది ముఖస్థమయి యప్పటికి తప్పులులేక యప్పగింప శక్తుఁడ నగుచుంటిని. ఇట్లు నా ప్రతిభావిశేషమే నా కశ్రద్ధను సోమరితనమును నేర్పి, యీవఱకు సూచించినట్లు కొంతవఱకు నన్నుఁ జెఱచినది. నే నప్పుడు చదివిన పాఠము నప్పటి కప్పగింపశక్తుఁడ నగు చుండినను, చదివినచదువు దృఢముగా మనసునఁ బట్టక కొన్నిదినము లగునప్పటికిఁ జదువనట్టే యుండి మరల మొదటికి వచ్చుచుండెడివాఁడను. ఏకరీతిని స్థిరముగాఁ బాటుపడక సోమరిగానుండు నూక్ష్మబుద్ధికంటె నిరంతరము నేకరీతిని బాటుపడుచు, అనలసుఁడుగా నుండు మందబుద్ధియే లోకమునకును దనకును నెక్కువమేలును జేయఁగలవాఁడగును. లోకమునకు మహోపకర్తలయి ప్రసిద్ధికెక్కినమహాపురుషులందఱును నిరంతరకర్మశూరు లయిన సామాన్యధీశాలులుగాని కేవల ప్రతిభామాత్రమాన్యు లయినవారుగారు. బుద్ధిసూక్ష్మత కుద్యోగశీలత తోడుపడినపక్షమున నత్యధికప్రయోజనకరము కావచ్చును. నేను గొన్నిసమయములయందు దారి నడచునప్పుడు పాఠములు చదువలేకపోయినను, వానంతు మొట్టమొదటనే రాక యొకరిద్ద ఱొప్పగించినతరువాత వచ్చినపక్షమునఁ బాఠమును నిర్దుష్టముగా నొప్పగింపఁ గలిగెడివాఁడిను. చదువనినాఁ

డెప్పుడైన నుపాధ్యాయుఁడు మొదటనే నన్నప్పగింపు మనినయెడల నేను వెంటనే పుస్తకము చేతఁబుచ్చుకొని దిగువకుఁ బోయి చదివి యైదునిమిషములలోపలఁ దప్పులులేక యొప్పగింపఁ గలిగెడివాఁడను.

ఈకాలములో నాకుఁ బురాణములు చదువుపిచ్చి యంతికంతకు ముదురఁ జొచ్చినది. విశ్వామిత్రుఁడు బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టి చేసినట్టును, అగస్త్యుఁడు సముద్ర మాపోశనము గొన్నట్టును, కపిలుఁడు దృష్టిమాత్రన సగరపుత్రులఁ బనువదివేవుర భస్మరాసులఁ జేసినట్టును, తపోమహత్త్వములనుగూర్చి చదువు చున్నప్పుడెల్లను నాకుఁ జిత్తోద్రేకము గలిగి నే నెప్పుడు తపస్సునకుఁ బూనుదునా యెప్పు డామహిమలను మించినమహిమలను బొందుదునా యని తహతహపడుచుందును. చెట్టు లేని దేశములో నాముదపుచెట్టై మహావృక్షమునఁ బరఁగినట్టు మూఢులయిన నా యీడుబాలురలో నేనేమో తెలిసినవాఁడ నయినట్టు పరిగణింపఁబడుచుంటిని. అందుచేత నావెట్టియూహలఁ గొన్నిటి నితరబాలురతలలకుసహిత మెక్కింపఁ గలిగితిని. పిన్నలలోను పెద్దలలోనుగూడ నేవెట్టికిఁ దగిన యావెట్టివా రేకాలమునందును నుండక మానరు. ఈతపోవర్ణన లన్నియు దివాస్వప్నము లనుకోక సత్యములని నమ్మి నేను భ్రమపడి యితరులను నాభ్రమలోఁ బడవేయఁ దొడఁగితిని. నాభ్రమలో ననాయాసముగాఁ బడినవారు నాసహపాఠులయిన రాచగ్ల వెంకటరామయ్య గారును కనపర్తి లక్ష్మయ్యగారును హోతా వీరభద్రయ్యగారును. వారు ముగ్గురును వయస్సుచేత నాకంటెఁ బెద్దవారు. తపోమహిమయొక్క ప్రాశస్త్యమును వారికి బోధించి,హిమవత్పర్వతముమీఁదఁ దపస్సు చేయునట్లు పథక మేర్పఱిచి, వారిని ముగ్గురిని ప్రయాణము చేసితిని. వీరిలోఁ గడపటి యతఁడు హిమగిరియందలి సంజీవనౌషధములను సువర్ణకరణమూలికలను మహితము సంపాదింపవలయునని యుపదేశించెను. మానసక్షేత్రములయందు నేను నాటిన భ్రాంతిబీజము లంకురించి తీఁగలు సాగి యల్లుకొని తలకెక్కి వెట్టులను జేయఁగా, వారల్పకాలములోనే యుత్సాహమునందు నన్ను మించినవారయి

యచిరతపోమహిమాధ్యులు కాఁ గోరి, ప్రయాణ మెప్పుడెప్పు డని కాల విలంబాసహిష్ణులయి నన్నే త్వరపెట్టి మొదలుపెట్టిరి. దేహదౌర్బల్యమునుబట్టి దూరదేశయాత్రకు సాహసము చేయలేక హృదయ మిట్టట్టు లూఁగ నే నిదిగో వదిగో యని జాగు చేయసాగితిని. ఒకనాఁటి సాయంకాలము వారిలో నిరువురు నాయొద్దకు వచ్చి రేపే ప్రయాణమని చెప్పిరి. నేను వారివెంట రాఁజాలనంటిని. అంతట వారు నాతో మరల మాటాడక, యింటివద్దఁ బాఠశాలకుఁ బోయెదమని చెప్పి భోజనములు చేసి పుస్తకములు పట్టుకొని పాఠశాలదారినే తపోగమన ప్రారంభులయి యుత్తరాభిముఖముగా వెడలిరి. సాయంకాలము వేళకు వారిండ్లకు రాకపోఁగా బంధువులు వెదక నారంభించి మూడవయతనిని పిఠాపురమువద్దనే పట్టుకొని యింటికిఁ గొనివచ్చిరి. విజయనగరము వఱకును బోయినతరువాత రెండవయతఁడు మొదటియాతనితోఁ దగవులాడి మురుగులస్తుకొని వెనుకమరలెను. మొదటియతఁడు కొంతదృఢమనస్కుఁడయి ముందుకుసాగి దారిబత్తెమునకయి వెండిమొలత్రాడమ్ముకొని జగన్నాథమువఱకును బోయి యాత్రచేసికొని పోయినదారినే మరలి వచ్చెను. ఈ ప్రకారముగా నామానసికయాత్రతోను మిత్రులదేహయాత్రతోను మాత పోయాత్రావ్రత ముద్యాపన మయినది. అంతటితోనాకుఁ దపశ్శక్తియందలి విశ్వాసము చెడలేదుగాని తపోవనగమనోత్సాహము మాత్రము భగ్నమయినది.

నాకావఱకే వివాహమునకుఁ గన్యనిచ్చెదమని వచ్చి పలువురు గృహస్థులు తిరిగిపోవ నారంభించిరి. అనేకకన్యలను జూచి తుదకు నాతల్లియు పెదతండ్రిగారును గలిసి యాలోచించి మాపట్టణమునకు రెండుమైళ్ళదూరములోనున్న కాతేరను గ్రామమునందున్న యద్దంకివారి పడుచును నాకు వివాహము చేయుటకయి యేర్పాటుచేసిరి. వరుఁడు వధువును వధువు వరునిఁ జూచి తమయిష్టము వచ్చినవారి నేర్పఱుచుకొనక తమయావజ్జీవసుఖదుఃఖములతో సంబంధించినపెండ్లియేర్పాటును పూర్ణముగా నితరుల కేల విడువ వలయునని పిందూదేశ బ్రాహ్మణాచారప్రభావ మెఱుఁగనివారికి సందేహము తోఁచ

వచ్చును. ఏమీ! స్వయంవరణభాగ్యమా! అట్టి మహాభాగ్యము హిందూదేశము లోని బ్రాహ్మణులకు స్వప్నావస్థయందును లేదు. ఒకవేళ ముం దెన్నడైనఁ గలుగవచ్చునేమోకాని యిప్పటికి లేదు. మాలోని విద్యావిభూషితులగు మహానుభావులు వివేకదీపమువంకనైనఁ జూడ నొల్లక కన్నులు మూసికొని పూర్వాచారమహాభూతమునకే సేవ చేయుచు వచ్చుచున్నంతవఱకు మనదేశ మున కట్టిపుణ్యము ముందును గలుగదు. పండితపామరభేదము లేక మావా రెల్ల రును నాచారమునకు దాసులు. ఆచారపిశాచ మావేశించినచో వారికి దయయు ధర్మమును సత్యమును సత్కర్మమును సర్వమును పరిత్యాజ్యములు. భార్యా లాదియందు బాల్యవివాహ మన్న పేరే యెఱిఁగియుండరు. వేదములయం దతి బాల్యవివాహమన్నమాటయే మృగ్యము. అస్వాభావికమైన యీ యతిబాల్య వివాహపీడ యాచారపిశాచావేశబలముచేత వచ్చినదేకాని విధివిహితమయినది కామ. మావారు వివాహనిశ్చయము చేయునప్పటికిఁ బండ్రెండేండ్లవాఁడనైన నాకు వివాహోద్దేశ మేమిన్నఁగాఁదెలియదు. నాకంటెను నాలుగేండ్లు చిన్న దయిన నా భార్యకు మొదలే తెలిసియుండదని వేఱుగఁ జెప్పవలయునా? నాకుఁ బదుమూఁడవయేటను నాసహధర్మచారిణికిఁ దొమ్మిదవయేటను బొమ్మల పెండ్లివలె మావివాహమహోత్సవము నడచినది. పిండివంటలు తినుటయు వాద్య ములు వినుటయు వేశ్యలనృత్యమును గనుటయు మాకప్పు డాహ్లాదకరములు గానే యుండియుండును. సర్వానర్థమూలకమయిన బాల్యవివాహమువలన మాకుమాత్ర మనర్థము లంతగాఁ గలుగక యీశ్వరానుగ్రహమువలన మాదాం పత్యము సంతోషదాయకమే యయినది. వివాహ మయిన సంవత్సరము లోపలనే నాభార్యకు స్ఫోటకము వచ్చెనుగాని యాచెడురోగమువలన నంగవైకల్యముగాని తిరుగంటి కులి యాడించినట్లు మొగమునిండ గుంటలు పడుటగాని కలుగలేదు; వివాహమయిన రెండుసంవత్సరములకే నాకును బ్రాణము పోవలసినంతవ్యాధి వచ్చెనుగాని ప్రాణాపాయము కలుగలేదు. మాయిరువురకు నిట్టియాపదలు తప్పుట భగవత్కటాక్షమువలనఁగాని బాల్య

వివాహాఖ్యమహాశక్తియొక్క శుభవీక్షణముచేత గాదు. నా పెండ్లిలో మావా రేవ్యయములను తగ్గించినను బోగము మేళమున కగు వ్యర్థవ్యయమును మాత్ర ము చేయక మానినవారు కారు. వేశ్యలు లేకున్న వివాహమునకు శోభయే లేదటట! గృహస్థులగౌరవమునకు భంగము కలుగునటట! నలుగురిలో తల వంపులటట! మాహ్యజన్యములయిన యిట్టివిపరీతాభిప్రాయములకు మేరయెక్క డిది? విత్తమిచ్చి వేడుకకయి వేశ్యలను గొనివచ్చి పవిత్రములయిన యట్టిశుభ కార్యములను కులటాసాంగత్యముచే నపవిత్రము చేసెడి యీదురాచారము రూపుమాసెడు భాగ్యము భరతఖండమున కెప్పుడు కలుగునో! సంతతసత్ఫల దాయకమయిన పాతివ్రత్యకల్పతరుప్రపృద్ధికి మూలమయిన వివాహబంధ మెక్కడ? పాతివ్రత్యదివ్యసౌరభమూలచ్ఛేదమునకు వేరుపురుగు లనదగిన వేశ్యాంగనలసంబంధ మెక్కడ? నా పెండ్లి కొక్కటికాదు మూడా రొకటి యు మాయత్తవాయొకటియు రెండు బోగము మేళములను బెట్టిరి. నాభార్య యద్దంకి పట్టాభిరామయ్యగారి కొమారిత. తల్లి చిన్నతనములోనే కాలముచే సినందున మేనమామయు కాతేరికరణమునగు వెన్నేటి వేంకటరత్నము గారే యాచిన్న దానిని బెంచినాకిచ్చివివాహము చేసిరి. సంతానము లేనివార యినందునఁ దమ మేనకోడలియుం దాయనయు భార్యయుఁ దమ కడుపునఁ బుట్టినసంతానమునం దుండుదానికంటెను నెక్కువప్రేమ గలవారయి పెంచిన మోహముచేత పెట్టుపోఁతలయం దేమోపమును గలుగనీయక దయ చూపు చుండిరి. ఆచిన్నది పల్లెలలోనే పుట్టి పెరిఁగినదయినను మేనమామగారు బడికిఁ బంపుచుండుటచేతఁ బెండ్లినాటికే తెలుఁగు కొంత చదివినది. వివాహ దినములలో వేడుకకయి మాయిరువుర నొక్కచోటఁ గూరుచుండఁబెట్టి మాచేత రుక్మిణీకళ్యాణములోని పద్యములను జదివించుట నాకిప్పటికిని స్మరణకు వచ్చుచున్నది. వివాహానుమిత్తమయి క్రొత్తనగలుకొన్ని చేయించి నను నాతల్లి నాలుగైదువందల రూపాయలు వెలగల తన నగలను కోడలికిఁ బెట్టినది. నాభార్యకు జననీజనకులు పెట్టినపేరు బాపమ్మ యయినను వివాహ మ

యినతరువాత మాతల్లి యా పేరుమార్చి రాజ్యలక్ష్మియని తనతల్లిపేరు పెట్టినది. ఈ ప్రకారముగా ద్వాదశవర్షపూర్తి యయినతరువాత నేను బ్రహ్మచర్యాశ్రమమును విడిచి 1861 వ సంవత్సరమునందు గృహస్థాశ్రమమునందుఁ బ్రవేశించితిని.

నా పెండ్లి యయినతరువాత నా పెదతండ్రిగారి భార్యకును నాతల్లికిని తగవులాట లారంభమయినవి. ఇరువురకును మనస్తాపము లావఱకే యుండినను నావివాహానంతరమునఁగాని యవి రగులుకొని ప్రజ్వరిల్లి ప్రకాశము కాలేదు. ఒకయింట నూఱు జుట్లిముమనుగాని రెండుకొప్పు లిముడవన్న సామెత యందఱు నెఱిఁగినదే కదా. ఇద్దఱాడువా రొక్కచోటఁ జేరినచోఁ బనిలేని పాటగా నేదోయొకవిషయమున శుష్కకలహాములు పొడచూపక మానవు. ఇప్పటి మనదేశపుస్త్రీలలోఁ గానఁబడుచున్న యీకలహప్రియత్వమునకుఁ బ్రధానకారణము స్వప్రయోజనపరత్వముచేత దూరాలోచన మట్టుపడినవారు తమతరుణీమణులను విద్యాగంధవిహీనురాండ్రనుగాఁ జేయుటవలన వారి నాశ్రయించియున్న మౌఢ్యభూతావేశదోషమేకాని సహజకోమలమైన స్త్రీస్వభావము కాదు. స్త్రీలహృదయము లజ్ఞానాంధకారబంధురములయి మౌఢ్య మహారాక్షసదుష్పరిపాలనమునకు లోఁబడి యున్నంతవఱకు నానావగుణపిశాచములచ్చటనుండి తొలఁగిపోవు. గృహము మహారణ్యసదృశముగాక భూతలస్వర్గమువలె నుండఁగోరినయెడల పురుషులు గృహిణులను విద్యావతులనుగాఁజేసి జ్ఞానదీపప్రభావముచేత నజ్ఞానతిమిరముతొలఁగించి దుర్గుణదురాచార సర్పశార్దూలసంచారములకు వారిహృదయకుహరములయందుఁ జోటులేకుండఁ జేయవలెను.

ఈగృహచ్ఛిద్రములకు మూలకారణ మెవ్వరని యడిగినచో వీఁడేయని నిర్ధారణము చేయుట సుసాధ్యము కాకపోయినను మొత్తముమీఁద నాతల్లిదే యెక్కువ తప్పిదమనిచెప్పవచ్చును. గడనలేనివారిని వారిబిడ్డలను తమభర్తలు పోషించుచున్నప్పుడు వారియెడల భర్తలెంత యనురాగము గలవారయినను భార్యలుకొంత యసూయగలవారయి యట్టి యనుపోష్యులయెడ ననాదరము

చూపుటయు వారినిజూచి విసుగుకొనుటయు నెంత మంచివారిలోనైనఁగొంత వఱకు సహజముగా నుండును. నాపెద్దతల్లి యిట్టియసహనచిహ్నముల నేమాత్రము కనఁబఱిచినను నాతల్లి యోర్చుకొని యూరకుండునది కాకుండెను. తనకుమారుఁడు పెద్దవాఁడయి విద్యాబుద్ధులఁ బడసి సంపాదించి పెట్టఁ శక్తుఁడగువఱకును కష్టముల కోర్చుకొని యడఁగి యుండి నెమ్మదిగా కాలము గడపుకోవలె నన్నదూరాలోచనయు శాంతస్వభావమును లేనిదయి మత్సరమే ప్రధానముగాఁగైకొని నాతల్లి యితరులు తన్నొక్కమాట యన్నతోడనే తా నితరులను పదిమాటలని కలహమును బెంచుచు స్వతంత్రప్రకృతిని జూపుచదిగా నుండెను. నాతల్లి కోపస్వభావమును స్వతంత్రబుద్ధియు వాక్పారుష్యమును గలదయినను, దయార్ద్రహృదయమును పరోపకారచింతయు సత్యశీలతయు ధైర్యశాలిత్వమును పూనిన కార్యమునందలి స్థిరప్రవృత్తియు నామె కలంకారములుగా నుండెను. అందుచేత నామె దీర్ఘక్రోధము కలదిగాక యొక వేళ నెవ్వరిమీఁద నైనను దురాగ్రహపడి తిట్టినను, అచిరకాలములోనే యా కోపమును మఱచి వారిని పలుకరించి వారితో మరల మంచిమాట లాడుచుండును; తనకు విరోధులుగా నుండినవారికైనను కష్టము వచ్చిన యెడల పిలువకయే పోయి తోడుపడుచుండెను; తనకడుపు కట్టుకొనియైనను తనకున్నదానిలోనే యన్నాతురులయి వచ్చిన బీదలకుఁ బెట్టుచుండెను. తల్లిగుణములు బిడ్డలకు వచ్చునని పెద్దలు చెప్పినమాట యసత్యము కాదుగదా. ఆమె గుణములలోఁగొన్ని నాకును బట్టుపడినవి. ప్రకృతిచేత నేనును కోపస్వభావము గలవాఁడనే; సాధారణముగా నేనెంత శాంతచిత్తుఁడనుగాఁ గానఁబడినను నాకు కోప మతిశీఘ్రముగా వచ్చును; ఒరులు చెడుపని చేసినప్పుడు నాకు కోప మాగదు; నేనప్పుడు పరుషభాషణములు సహితము పలుకుదును. నేనెన్ని యో సారులు పశ్చాత్తాపపడి యీదుర్గుణమును మాన్పుమని యీశ్వరుని ప్రార్థించినను మానవలెనని ప్రయత్నించినను నన్నీయవగుణము నేటికిని విడిచిపెట్టకున్నది. వయస్సెంత వచ్చినను బుద్ధి యెంత హెచ్చినను స్వభావము మాఱదు

కాఁబోలును! కాఁబట్టియే బాహ్యశత్రువులను వేవురనైనను నిరాయాసముగా జయింపవచ్చును గాని యొక్కయంతశ్శత్రువును నిర్జించుట యతిప్రయాసము మీఁదఁగాని శక్యము కాదని బుద్ధిమంతు లనేకులు చెప్పియున్నారు.

నీవు కార్యార్థినివిగాన మాటకు మాఱుమాటాడక మౌనము వహించి కలహమును జంపివేయవలసినదని యెవ్వ రెన్నివిధముల హితము చెప్పినను నాజనని హితులమాటలు చెవిని బెట్టక తన పట్టినపట్టును విడువక "కుటుంబద్రవ్యములో నర్ధభాగమునకు కర్తయయిన కొమారుఁడు నాకుండఁగా నొరులచేత రోఁతమాటలు పడుచు వారికి దోసిలియొగ్గి దైన్యము వహించి యస్వతంత్రజీవనము చేయవలసినగతి నాకేమిపట్టినది?" అని వీరాలాపములు పలుకుచు ఖడ్గవాదిని యయి పోరాటమునకు వెనుకంజ వేయకుండెను. ఆహా! మూఢతాపిశాచావేశ పరవశులయి యుండువారికి వివేకముండదుగదా? ఇట్లు కొంతకాలమువఱకు నా పెదతండ్రిగారు తమయుద్యోగకార్య నిర్వహణానంతరము సాయంకాలమింటికి రాఁగానే యాయన చెవిని బడునవి తఱచుగా మన స్తాపకరములైన గృహ కలహవార్తలు తప్ప మఱి యేవియు లేకుండెను. ఆయన కారణములేని యాశుష్కకలహములను వారించుటకయి నయమున భయమున సర్వవిధములఁ బ్రయత్నముచేసి చూచెనుగాని దేనివలనను కార్యము లేకపోయెను. భార్యపైని కోపపడిన భార్యకు కోపము; మఱదలిపైని కోపపడిన మఱదలికి కోపము. ఈయుభయకోపములకు నడుమ నాయనకు మనస్తాపము. ఇటువంటి విషమసంధిలో కార్యనిర్వాకులైన గృహయజమానులకుఁ గలుగు మనోవైకల్యమింతయంతయని చెప్ప శక్యము కాదు. తగవులాడెడి యిరువురును తమదే న్యాయపక్షమనియు తప్పిదమంతయు నెదుటివారిదే యనియు భావింతురు. అందుచేత వారెవ్వ రెంతచెప్పినను వినక పురుషుఁడింటనున్నంతవఱకును లోలోపల రాఁజుచున్న క్రోధాగ్నిని పైకి వెడలనీయక మ్రింగి పునఃకలహకరణోపాయము నాలోచించుచు నిశ్శబ్దముగా నున్నను, పురుషుఁడిల్లు వెడలఁగానే వెడలఁగ్రక్కు యేదో కారణాభాసమును కల్పించుకొని వెనుకటి కల

హకథలనెల్ల మరల ద్రవ్వుకొని ద్విగుణముగా వాక్కులహామునకు డీకొని
నోరు నొప్పియెత్తువఱకును పోరాడి యలసి రాత్రి గృహాయజమానునకు నిదే
దింపవలసిన క్రమమును యోచించుచు నప్పటి కూరకుందురు. ఇట్టి గృహచ్ఛిద్ర
ములు నిత్యకృత్యములయి గృహమరణ్యసదృశమయినప్పుడు గృహపతికి మన
శ్శాంతి యెక్కడిది? గాఢనిద్ర యెక్కడిది? సుఖ మెక్కడిది? నా పెదతం
డ్రిగారికి నాయందుఁ గల ప్రేమమునకు పరిమితి లేదు. అందుచేత నన్ను వేఱు
పెట్టి యసహాయస్థితిలో నుంచుటకాయన కణుమాత్రము నిష్టము లేకుండెను.
ఆయన నన్ను ఱంజూచి యెన్ని యోసారులు కన్నుల నీరు పెట్టుకొని దుఃఖింపఁ
జొచ్చెను. ఎంత దుఃఖించిన నేమికార్యము? కుటుంబకలహామును మాన్పి
పెమ్మదిని గలిగించుటకు చరస్థిరరూపమైన ద్రవ్యమును విభజించి యిచ్చి నన్ను
వేఱు పెట్టుటకంటె నుపాయాంతర మేదియు నాయన మనస్సునకు గోచరము
కాలేదు. నాజననియు సొత్తు పంచియిచ్చి తమ్ము వేఱు పెట్టవలసినదనియే
కోరుచుండెను. అదియే యప్పటి కాయనకును యుక్తమని తోఁచెను. నా
పెదతండ్రిగారొకసారి భాగములు పంచుటకు వస్తువులపట్టికను వ్రాయవలెనని
కూరుచుండి, చేతులాడక కంట తడిపెట్టుకొనుచు కాగితమును కలమును
క్రిందఁ బడవైచి గదిలోనికిఁ బోయి మంచమునిమీఁదఁ బరుండి దుఃఖింపఁ
దొడఁగెను. ఈదుఃఖపాటంతయు నాయనకు నామీఁదఁ గలయవ్యాజాను
రాగముచేత నేకాని స్వాధీనమయి యున్న సొమ్ము పంచియియ్యవలసి వచ్చునన్న
విచారముచేత లేశమునుగాదు. సొత్తు పంచియియ్యక కలహాము లడఁగుజాడ
కనఁబడలేదు. అందుచేత మరలఁ గొన్ని దినముల కాయన 1862-వ సంవత్సరము
ఆగష్టునెలలో నొకనాఁడు నాభార్య మేనమామను మఱియొక బంధువును
మాత్రము పిలిపించి వారి నొద్ద నుంచుకొని భాగములపట్టికను వ్రాసి నాసగ
పాలు నాకిచ్చివేసెను. నావంతుకు మేడగల పెద్దయిల్లొకటియు, మున్నూఱు
రూపాయల వెలగలపాత్రసామగ్రియు, నాలుగైదువందల రూపాయల వెండి
బంగారపునగలును, ఏఁబదిహైదు రూపాయల ఋణమును వచ్చెను. అటుతరు

వాత నాపాలికి వచ్చిన గృహములోనే నాజనని నాకు వేఱుగ వంట చేసిపెట్ట వారంభించెను. ఇట్లు పృథగ్భాండాశనము చేయుచున్నను, నా పెదతండ్రిగారు మాకు సర్వవిధముల సాయము చేయుచునే యుండిరి. ఎట్లు చేయకుండఁ గలు గుదురు? కన్నప్రేమకంటె పెంచినప్రేమ యెక్కువగదా! మేము వేఱుపడి నట్లు సహిత మితరులకు తెలియకుండవలెననియే యాయన యభిమతము. గృహ కలహములచేత తల్లిని బిడ్డను గొంతకాలము వేఱుగ నుంచవలసి వచ్చినదని యాయన యడిగినవారితోఁ జెప్పుచువచ్చెను. ఒక కాగితమునిండ వస్తువులపట్టి కనువ్రాసిసంతకములుచేయించుటయే కాని దానిని ముద్రకాగితమునిండవ్రాయ వేలేదు. దాయవిభాగమునకావశ్యకమైన విభాగపత్రమును వ్రాయలేదు. ఆపట్టి కను నా పెదతండ్రిగారు తనయొద్దనే యుంచుకొనిరి. ఈవిభాగము లయినతరు వాత కొలఁదికాలములోనే నా పెదతండ్రిగారు తమయుద్యోగధర్మమునుబట్టి గ్రామాంతరమునకుఁ బోవలసినవారయిరి. అంతటితో తొంటికుటుంబకలహము లన్నియు నంతరించినవి; కుటుంబయజమానునకును తదితరకుటుంబస్థులకును గూడ మనశ్శాంతియు నైసర్గికప్రేమానుబంధదృఢత్వమును మరలదినదినక్రమ మున వర్ధిల్లఁజొచ్చినవి. అవిభక్తకుటుంబములలో నంతఃకలహము లుద్భవిల్లి యైకమత్యము చెడి సుఖభంగము గలిగినప్పుడు కుటుంబస్నేహమును మరల వెలకొల్పుటకు వేఱుపడుటయే యుత్తమసాధనము. వేఱువేఱుగా దూరమున నుండుటచేత నొండొరులతోడ తగవులాడుట కవకాశముండదు. తగవులాట లెప్పుడుండవో యప్పుడే యావజ్జీవశిష్టమయి యుండిన స్వాభావికస్నేహలత నిరర్గళముగాక పునరుజ్జీవనమునొంది యల్పకాలము లోనే తలయెత్తి కాలక్రమమున కొనలుసాగి వర్ధిల్లి ఫలప్రదమగును. కలిసి యుండినప్పు డైకమత్యమును బరస్పరానురాగమును లేనివారనేకులు విభక్తు లయినతరువాత బహుకుటుంబములలో మరల ననోన్యమైత్రిని బడసినవారయి పరస్పరసహాయులయి సుఖించుచున్నారు. నాభాగమునకు వచ్చినయిల్లు చెన్న పురివంటి స్థలములో నుండెనేని నెలకు నలువది యేఁబది రూపాయలయద్దె

రాదగిన దైనను, రాజమహేంద్రవరములో సహిత మిప్పు డాయింటిమీద మాసమునకు పదునేనురూపాయలు వచ్చుచున్నను, ఆకాలమందు నాలుగు రూపాయలుమాత్రమే వచ్చుచుండెను. అప్పుడు నాలుగురూపాయలతోనే బీదకుటుంబములు సుఖజీవనము చేయవచ్చును. ఆకాలమునందు భోజనపదార్థము లన్నియు మిక్కిలి చౌక; ఒక్కరూపాయ యిచ్చిన నిప్పుడు వచ్చువాని కంటె నాలుగురెట్లెక్కువగా వచ్చుచుండెను. నాపాలికివచ్చిన యక్కజము మాలిన వస్తువు లేవేవో యమ్మివేసి నాతల్లి మాయప్పల నప్పుడే తీర్చివేసెను. ఆమె యటుతరువాత సహితము పదిరూపాయలైనను బుణ మెప్పుడును జేయ లేదు. ఆమె గృహకృత్యనిర్వహణమునందు మిక్కిలి సమర్థురాలు; ఒక్క రాగి కాసైనను వ్యర్థముగా నెవ్వడును వ్యయపెట్టలేదు; సమస్త విషయము లలోను సుఖలోపము కలుగకుండ మితవ్యయము చేయుచుండెను. తన కడుపు కట్టుకొనియైనను నాక్లేశోపమును గలుగకుండ నన్నవస్త్రాదులకు జరపుచుం డెను. నాతల్లిమిక్కిలి యభిమాన వంతురాలగుటచేత సాయము చేయుఁడని యెప్పుడు నెవ్వరి నడుగ నొల్లకుండెను. మాయం దత్యంతప్రేమము గలిగి మేన మామకుమారుఁడైన తనబావగారిని సహితము తోడుపడుమని యామె యడుగ లేదు. అయినను మాపెదతండ్రిగారు తమ వంతుగృహముమీఁద వచ్చిన యద్దె ను గూడ పుస్తకములనిమిత్తమును విద్యనిమిత్తమును నాకే యిచ్చుచుండిరి; ఇది గాక యప్పుడప్పుడు మాకు కొంత ధనసాహాయ్యమును సహితము చేయు చువచ్చిరి.

ఈకాలమునందు నేను జేసినయకార్య మొకటికలదు. అది నామనస్సు నెంతోకాలము బాధించుచుండెను; నాతల్లిని మోసపుచ్చి నేనుజేసిన నా చిన్నప్పటి మోసకార్యమునకై నేను పలుమా అనుతాపపడితిని. దీనిని జదువు బాలురు నాదుశ్చేష్టవలన బుద్ధితెచ్చుకొని తా మట్టివంచనము నెప్పుడును జేయక జాగరూకులయి యుండ నేర్చుకొనుట కనుకూలపడు నన్నతలంపుతో దాని నిక్కడ వ్రాయుచున్నాను. నాకాంధ్రభాషాకావ్యపఠనమునం దత్యా

శక్తి కలిగియుండెనని యీవఱకే చెప్పియున్నాను. బ్రహ్మశ్రీ - ఓగిరాల-జగన్నాథముగా రప్పుడు నూతనముగా రచించినసుమనోమనోరంజన ప్రబంధమునంతను మూఁడవతరగతిలోఁ జదువుకొనుచుండినప్పుడే కాగితములమీఁద వ్రాసికొంటినని నాచదువరులు విన్నప్పుడు నాకుఁ దెలుఁగునందుఁ గల యభిలాషాధిక్యమును వేఱుగఁ జెప్ప నక్కఱలేకయే తెలిసికోఁగలరు. ఆంధ్రకావ్యములలో నెల్లను వసుచరిత్ర ముత్తమ మైనదని పలువురు చెప్పుచు వచ్చిరి. అందుచేత దాని నేలాగున నైనఁ జదువవలెనని నామనస్సువిభ్రాంతిఁ జొచ్చెను. మాయింటఁ గల తాటాకుల పుస్తకములనెల్లను విప్పిచూచితినిగాని వసుచరిత్రమందుఁ గానరాలేదు. అప్పుడేమి చేయుటకును తోఁచనివాఁడనయి, నాతల్లి నడుగుదునా మానుదునా యన్న సందేహముచే డోలాందోళనమానసుఁడనయి కొన్నిదినములు నాలో నేను తలపోసి, తుదకు సాహసముచేసి యొకనాఁడు మెల్లగా నామెను డాయఁబోయి వసుచరిత్రమును కొనిపెట్టుమని దీనముగా వేఁడితిని. అది నాపాతపుస్తకము కావని యెఱిఁగినదయి యామె నాకోరికను చెల్లింపక నిరాకరించెను. ఇట్లాశాభంగము నొందినవాఁడనైనను, అంతటితో నిరాశచెంది యూరకుండక యేలాగుననైనను వసుచరిత్రమును గొని చదువవలెనని నిశ్చయించుకొంటిని. ఎట్లు కొనఁగలుగుదును? అప్పుడాపుస్తకము వెల నాలుగురూపాయల యెనిమిదణాలు; నాచేత నెనిమిదణాలకంటె నెక్కువగాలేవు; నాతల్లి నడిగిన నేమియు నిచ్చుజాడ కనఁబడలేదు; న్యాయమార్గమున నంతవిత్తము నార్జించుటకును నాకప్పుడాధారము కనఁబడలేదు. అందుచేత నాయొద్ద నున్న యెనిమిదణాలును తోడనే పుస్తకవిక్రేతచేతిలోఁ బెట్టి, తరువాత నెల కెనిమిదేసి యణాలచొప్పున ప్రతిమాసము నిచ్చుచుండు పద్ధతిమీఁద పుస్తకమునుకొని చదువవలెనని, నాకప్పు డొక్కదురాలోచన తోఁచినది. నెలనెలకు నెనిమిదేసి యణాలచొప్పున నిచ్చుచుండుటకు సహితము నాకప్పుడు శక్తిలేదు. కాఁబట్టి ప్రతిదినమును వేళకు భోజనముచేసి పాఠశాలకుఁ బోవుచున్నట్లు నటించుచు నెక్కడనో కూరుచుండి సాయం

కాల మింటికి వచ్చుచుండుటకును, పాఠశాలజీతమునిమిత్తమిచ్చెడి యెనిమిదణాలును పుస్తకము నిమిత్తము వ్యయపెట్టుచుండుటకును, నిశ్చయించితిని. ఇటు చేయుట పాపకార్యమని నాయంతరాత్మ నన్ను దూషింపఁ జొచ్చెను గాని పుస్తకపఠనాశామహాభూత మింతలో నడ్డపడి నాకు సహాయమయి యుద్రేకించి, తనసమ్మోహనశక్తిచేత నప్పటికి దాని నోరడఁచి నిద్రపుచ్చి నా దుర్బుద్ధిని ప్రోత్సాహపఱిచినది. పుస్తకపఠనాభిలాషము నన్ను వివేకిని జేయఁగా నేను వెంటనే పుస్తకవిక్రేతయగు పందిరి మహాదేవుఁడను వైశ్యునికడకుఁ బోయి, నావాంఛను దెలిపితిని. నాయతిలాలసత్వమును జూచి కనికరించి, పుస్తకము వెల పూర్ణముగా తీఱువఱకును తన పుస్తకవిక్రయశాలలోనే నేను కూరుచుండి దానిని చదువుకొనుచుండునట్లు సమయ మేర్పఱచి, ఆయా పణికుఁడు నాప్రార్థన మంగీకరించెను. ఆవఱకు నాయొద్దనున్న యెనిమిదణాలును నాకప్పుడు నెలజీతముకొఱకిచ్చిన యెనిమిదణాలును జేర్చి యొకరూపాయ పుస్తకవిక్రయికున కిచ్చి యాతనియంగడిలోనే కూరుచుండి యతికుతూహలముతో పుస్తకమును జదువ నారంభించితిని. నేను పాఠశాలకుఁ బోకుండుట రెండవనెలలోనే నాసహపాఠులవలన నాతల్లికిఁ దెలిసినది. వంచనము బయలఁబడక చిరకాల మెప్పుడును దాఁగియుండ నేరదు. అప్పుడామె నన్ను మందలించి, అడిగినతోడనే సత్యము చెప్పినందునకును జీతమును గొని పోయి మధురాహారములకయి వెచ్చపెట్టక పుస్తకక్రయమునకు వ్యయపెట్టి నందునకును గొంత సంతోషించి, మిగత సొమ్మిచ్చి నా కాపుస్తకమును గొని పెట్టి, నన్ను మరలఁ బాఠశాలకుఁ బంపెను. దుర్బుద్ధి పొడమినప్పుడు వేగిర పడి యిటువంటి దురాచరణములయందుఁ బ్రవేశింపకుండ వారించుటకయి బాలుర కిది యొక మహోపదేశ మగునుగాక! ఈ యపరాధమునకయి నా ప్రియజనని పుత్రవాత్సల్యముచేత నన్ను మన్నించి యూరకున్నను, కొంతకాలము నిద్రించియుండి మరల మేలుకొన్న నాయంతరాత్మమాత్ర మట్లు చేయక నిర్దయమయి నన్ను నిందింపఁ జొచ్చెను.

• •

నాయంతరాత్మవలనిబాధచేతనే యని చెప్పలేనుగాని యేహేతువుచేతనో యీపని జరిగిన శీఘ్రకాలములోనే చేసిన నేరమునకు దండనమో యనునట్లు నాకు వ్యాధి యారంభ మయినది. ఒక్కసారి భగవన్నామస్మరణము చేసిన మాత్రముననే యీజన్మమునఁ జేసినవేగాక బహుజన్మసంచితములయిన సమస్త పాపములును నిర్మూలములగునన్న యప్పటి నావిశ్వాసమువలన నిత్యమును దేవతాసందర్శన సంస్మరణములు చేయుచుండెడి నా కాయల్పదుష్కృతదోష మప్పుడే పోయెననియే నమ్మకము కలిగెను. అందుచేత నంతరాత్మ నన్ను బాధించుట మానివేసినది. అటునను నా వ్యాధిమాత్రము తగ్గక యంతకంతకు వృద్ధినొంద సాగినది. నాకు శైశవమునుండియు నుండిన దగ్గునకు తోడుగా నజీర్ణాతిసారరోగములుకూడ నన్నాశ్రయించినవి. ఇంగ్లీషువైద్యులను తెలుఁగువైద్యులనుకూడ బహుమాసములు నా కనేకౌషధము లిచ్చిరిగాని యెవరి మందువలనను రోగ మించుకయు నివారణముకాలేదు. శరీరములోని రక్త మాంసములుహరించిపోయి శల్యావశిష్టుఁడనై నేను పూచికిపుడకవలెనయితిని. వ్యాధి యసాధ్యమైనదని భావించి, నాజీవితాశలేనివారయి తామే మాట దక్కించుకొనుట కిష్టములేక చికిత్సమానుకొని యొకరితరువాత నొకరుగా వైద్యులంపఱు నన్ను చేయివిడిచిరి. నాబంధువులు మొదలగు నెల్లవారును నాబ్రతుకునందు నిస్పృహులయి యిఁక మనుష్య ప్రయత్నమువలనఁ గార్యము లేదని దైవపరులయి యుండిరి. ఈప్రకారముగా 1863-వ సంవత్సరాంతము నుండి 1864-వ సంవత్సరాంతమువఱకును నేను మరణజీవితములమధ్య నూఁగు లాడుచుంటిని. ప్రతినిమిషమును మృత్యుదేవత నన్ను నోరవేసికొని పోవఁ జూచుచుండియు నే నొక్కొక్కకబళమునకయినను జాలనని యేమో విడిచి పెట్టుచుండెను. నే నప్పుడు మృత్యుముఖమునుండి వెలువడి మరల భూమిపై నడుగుపెట్టిఁ గలుగుట నిర్హేతుకజాయమానమైన యీశ్వరానుగ్రహవిశేషము వలననే కాని యౌషధప్రభావముచేతఁ గాదని చెప్పవచ్చును. ఘనవైద్యులు నన్ను విడిచిపెట్టినతరువాత మాయింటి సమీపముననే వాసము చేయుచుండి

నట్టియు మొదటినుండియు నాకు మందు లిచ్చుచుండినట్టియు గంద్రాపు వెం కన్నగా రనెడు వైద్యశిఖామణి నాకు కూరగాయవైద్యము చేయుచువచ్చెను. వీడైననేమి? వ్యాధిని కుదిర్చినదే దివ్యౌషధము. తుద కాయన వైద్యము వలననే దేహస్వాస్థ్యము కలిగినది. నే నప్పుడు జీవించుట యతిమానుష మైన పరమాద్భుతకృ మని యాయన యే పలుమాఱు నాతో ననుచు వచ్చెను. 1855-వ సంవత్సరారంభమున నాకు వ్యాధి నిమ్మళించినను, తరు వాతఁ గొన్ని నెలలకుఁ గాని జవసత్త్వములు గలిగి పాఠశాలకుఁ బోవ శక్తుఁ డను గాకుంటిని. ఆసంవత్సరము వేసవికాలపు సెలవు లయినతరువాత దొరత నము వారిమండలపాఠశాలయం దావఱకు విడిచి పెట్టిన మూఁడవతరగతిలోనే నేను మరలఁ బ్రవేశించితిని. నా కప్పుడు గల మేధావిశేషమునుగూర్చి యీ వఱకే సూచన చేసియున్నాను. నే నాఱుమాసములే యాతరగతిలోఁ జదివి నను సంవత్సరాంతమునందు జరగినపరీక్షలో నేనే మొదటివాఁడ నైతిని. సంవత్సరపరీక్షలో నాకు వచ్చినసంఖ్య నాతరువాతివానికి వచ్చినదానికంటె నూఱు హెచ్చుగా నుండెను. ఇందులకుఁ గారణము పాఠపుస్తకమును నే నొక్కసారి చదువఁగానే యందలివిషయము లన్నియు నాకు ముఖస్థములయి తత్కాలమునకు స్మరణకు వచ్చుచుండుటయే. సంవత్సరపరీక్షయందాతరగతి కేర్పఱుపఁబడిన పరమసంఖ్య 360. ఈసంఖ్యలో మూడవవంతుకు తక్కువ కానిసంఖ్యను దెచ్చుకొన్న విద్యార్థుల నందఱిని పరీక్షాసిద్ధులనుగా పరిగణించి మైతరగతికిఁ బంపి, బాలురు తెచ్చుకోవలసినదానిలో నల్పిష్ఠసంఖ్యమైన మూడవవంతును (120) తెచ్చుకోనివారి నందఱిని మరలఁ బూర్వపు తరగతి లోనే యుంచుచుండెడివారు. ప్రతిబాలునకును తనతరగతిలో సంవత్సరము పొడుగునను వచ్చెడిసంఖ్య నంతను మొత్తముచేసి, అందఱిలో నధికసంఖ్యను దెచ్చుకొన్న బాలుని సంఖ్యను సంవత్సరపరీక్షాపరమసంఖ్యతో (360) సమాన ముగాఁ జేసి, తక్కినవారిసంఖ్యలను యథాభాగములుగా తగ్గించుచుందురు. ఇట్లు చేసినప్పుడు నావి యాఱునెలల సంఖ్యలే యగుటచేతను తక్కినవారివి

సంవత్సరసంఖ్య లగుటచేతను నేను నాతరగతిలో తొమ్మిదవవాఁడ నైతిని. ఈసంవత్సరార్జితసంఖ్యయు సంవత్సరాంతపరీక్షాసంఖ్యయు నొకటిగాఁ జేర్చి యెక్కువసంఖ్య వచ్చిన మొదటి ముగ్గురికిని బహూమానము లిచ్చుచుండిరి. ఇట్లు చేర్చినసంఖ్యనుబట్టి యీసంవత్సరము నాతరగతిలో నేనే ప్రథముఁడ నైతిని. అందుచేత నాకోరికప్రకారముగా పయిసంవత్సర మంతయు నాకు జీతము లేకుండ విద్య చెప్పిన క్లేర్వాటు చేసిరి. పుస్తకరూపబహూమానము కావలెనో విద్యావేతనరాహిత్యరూప బహూమానము కావలెనో కోరుకొనెడి స్వాతంత్ర్యము ప్రథముఁడుగాఁ గృతార్థుఁ డయినవాని కుండెను. ఆసంవత్సరము మొదలుకొని పాఠశాలలోఁ జదువుకొన్నంతకాలమును నేను చదువునిమిత్తము జీత మియ్యవలసిన యావశ్యక మే లేకపోయెను.

నాలవతరగతిలోఁ జదువుకొనుచున్న కాలములో నన్నుఁగూర్చి నేను విశేషముగాఁ జెప్పుకొనవలసినదేదియు లేదు. తెలివిగలవాఁడననియు, పాప భీతియు దైవభక్తియుఁ గలవాఁడననియు, ఆడినమాట తప్పనివాఁడననియు, సాధువర్తనుఁడగలవాఁడననియు, సత్యము పలుకువాఁడననియు, భావించి పాఠశాలయందలి చాలురందఱు నాయందతిమాత్రగౌరవము కలవారయి యుండిరి. తోడిబాలురకు నాయెడలఁగల యవ్యాజసౌహార్దమునకు నిదర్శనముగా నొక వృత్తాంతము నిందుఁ బొందుపఱుచు చున్నాను. ఒకనాఁడు మధ్యాహ్నకాల మున మామండలన్యాయాధిపతియైన హెన్రీ మారీసుదొరగారు పాఠశాలను జూచుటకయి యాకస్మికముగా వచ్చిరి. ప్రధానోపాధ్యాయుఁ డాయనను వెంటఁ బెట్టుకొనిపోయి యన్నితరగతులనుజూపి వచ్చినతరువాత దొరగారు పాఠశాలలోని బాలురలో నెల్ల సత్ప్రవర్తనముగలవా రెవ్వరో వారిపేరు వ్రాయవలసినదని విద్యార్థుల కందఱికిని కాగితపుముక్కలు నిప్పించిరి. ఎవ్వరి పేరు వ్రాయుదమని యితరులతో నాలోచించుటకు వారి కప్పు డవకాశము లేదు. అందుచేత బాలురందఱును నెవరికిఁ దోఁచినపేరులు వారు వ్రాసి యియ్యఁగా, ఆకాగితపుముక్కలు నన్నిటిని పోగుచేసి యందువ్రాయఁబడిన నామ

ధేయములనుజదివినప్పు డధికసంఖ్యగల బాలురు నాపేరు వ్రాసినట్లేర్పడెను. ఎవ్వరి పేరైనను వ్రాయుమని కోరినప్పుడు బాలురు సాధారణముగా నున్నత వర్గములోని వారిపే రొకటి వ్రాయుట స్వాభావికము. అట్టి స్థితిలో పై తర గతిలోని వారి నందఱిచి విడిచిపెట్టి విద్యార్థులు దిగువ తరగతిలోనున్న నన్ను పేరొక్కనుట వారికి నాయెడలఁగల సదభిప్రాయమును సూచించుచున్నది. సద్వర్తనముకొఱకై యొక బహుమానము నియ్యఁ దలఁచుకొని దొరగారి పిల్లు పేరులువ్రాయించిరి. ఆబహుమానము నాకేవచ్చినదని చెప్పనక్కఱయుండదు. అప్రయత్నముగా వచ్చిన దగుటచేతను సత్ప్రవర్తనమును గూర్చినదగుట చేతను నా కాబహుమాన మిప్పటికిని నధికప్రీతికరమై యున్నది. ఆదొర గారు పదిరూపాయల విలువగల పుస్తకములు నన్నుఁ గోరుకొమ్మన్నప్పుడు పై తరగతికిఁ గావలసిన పుస్తకములను నిఘంటువు నొకదానిని నేను గోరుకొంటిని. ఆనిఘంటువుపై దొరగారు స్వహస్తముతో వ్రాసిన వ్రాతను జూచుకొన్న ప్పుడెల్లను నాకు సంతోషము కలుగుచుండును. అందుచేతనే నాకు బహు మానములుగా వచ్చిన యితర పుస్తకముల నన్నిటిని బోఁగొట్టుకొన్నను సద్వ ర్తనము నిమిత్తమయి బహుమానముగా నియ్యఁబడిన యా నిఘంటువునుమాత్ర మిప్పటికిని పదిలముగా భద్రపఱిచియున్నాను. ఈ దొరగారి రింగ్లండుదేశ చరిత్రమును హిందూదేశచరిత్రమును రచియించి, ఉపకారవేతనమునొంది యిం గ్లండునకుఁ బోయినతరువాత హిందూదేశమునందుండిన ఘనులవృత్తాంతములు మొదలైనవి వ్రాసి యిప్పటికిని సజీవులయియున్న ప్రసిద్ధపురుషులు. ఈ దొర గారు మా గోదావరీమండలములో న్యాయాధిపతులుగా నుండినంతకాలమును సద్వర్తనమునకై ప్రతిసంవత్సరమును విద్యార్థులకు బహుమానము లిచ్చుచు వచ్చిరి. కాని తరువాతతరువాత ధనికులుగాను ప్రబలులుగాను నుండిన యనర్హులు సహితము విద్యార్థులను ప్రార్థించియు పీడించియు తమపేరులు వ్రాయించు కొనుచు వచ్చుటచేత నట్టిబహుమానములయందలి గౌరవ మంతకంతకు తగ్గిపోవు చువచ్చినది. విద్యార్థులు నాయం దిట్లు సదభిప్రాయముగలవారైయుండినను

ఆకాలమునందు నే నసత్యము నెన్నఁడును బలుక లేదని చెప్పఁజాలను. అప్పుడు నే నాడిన యొక యసత్యమునుగూర్చి యిందు వ్రాయక విడుచుట న్యాయము కాదు. ఆకాలమునం దిరువదిరూపాయలకు మించిన దొరతనమువారి యుద్యోగముల కర్హులనుగాఁ జేసెడిది సామాన్యపరీక్షయని యొకటియుండెను. అది యింగ్లీషును, తెలుఁగును, రెండు వేఱు వేఱు శాఖలు కలదిగానుండెను. విద్యార్థి లింగ్లీషులోఁగాని, దేశభాషలోఁగాని, ఉభయభాషలలోనుగాని పరీక్షకుఁ బోవచ్చును. ఈ పరీక్షయందుఁగాని సర్వకలాశాలాప్రవేశపరీక్షయందుఁగాని కృతార్థ లైనంగాని యెవ్వరును విశేషపరీక్షలకు పోఁగూడదు. సామాన్య పరీక్షాప్రశ్నపత్రములను జూచినవ్వాడు నాకవి సులభములుగా కనఁబడినందున నాకాపరీక్షకుఁ బోవలెనని యత్యంతకుతూహలము కలిగెను. అయినను నా యుద్యమమున కొక్క- ప్రతిబంధ మప్పు డనివార్యమై యడ్డుపడెను. పదునెని మిది సంవత్సరములు దాటినవారుగాని యాపరీక్షకు పోఁగూడదు. నా కప్పటికి పదునెమిది సంవత్సరములు నిండలేదు. అప్పుడు నాకు నాజన్మసం వత్సర మేదో తెలియకపోయినను, నాజన్మపత్రమును నే నెన్నఁడును జూచి యుండకపోయినను, నాకు పదునెనిమిదేండ్లు దాఁటలేదనిమాత్రము నే నెఱుఁగనివాఁడను గాను. అయినను శీఘ్రముగాఁ బరీక్షాసిద్ధుఁడను గావలెనన్న బాల్య చాపలముచేత నేను పరీక్షకు పోవుట మానక నావయస్సు పందొమ్మిది సంవ త్సరములని కాఁబోలును ప్రార్థనాపత్రమునందు వ్రాసి పంపితిని. ఇంగ్లీషువై ద్యుఁడు సహితము నేను స్ఫోటకపడితి ననియు నావయస్సు పందొమ్మిది సంవ త్సరము లనియు నిర్ణయపత్ర మిచ్చెనుగాని యంతమాత్రముచేత నేను దోషిని గాకపోను. ఆసంవత్సరమే నే నుభయభాషలలోను పరీక్షాసిద్ధుఁడనై, ఉత్తర సర్కారులలో కృతార్థులైనవారిలో రెండవవాఁడనై నిలిచితిని. ఇట్లు పరీక్ష యందు చరితార్థత నొందుటగాని వైద్యపట్టము నందిన రాజకీయోద్యోగి పరీ క్షించి పందొమ్మిది సంవత్సరములని నిర్ణయించుటగాని నన్నన్యాయదోషము మండి రక్షింపనేరదు. ఆకాలమునందు బుద్ధిపూర్వకముగా నాడిన యసత్య

మిదియొక్కటియేయని నానమ్మకము. ఈయసత్య దోషమునకై నే నిటీవల పెక్కుతడవలు పశ్చాత్తాపపడితిని. ఇప్పటివలెఁ గాక కొన్ని విషయములలోఁ నబద్ధమాడ వచ్చుననియు, అన్నతదురితము గాయత్రీమంత్రజపాదులవలనఁ బోవుననియు, బహువారపురాణపఠనదూషితమై యుండిన నాహృదయమున కప్పుడు సిద్ధాంతమైయుండెను. ఇట్టి దురాచరణములు పెద్దలవే యయినను పిన్నవారు వానిని ఆత్మానందవినాశకములైన మహావిషములనువలెఁ బరిత్యజించి, యసత్యము నెప్పుడును జిహ్వాగ్రమునకు రానీయక, సత్యమునే ప్రాణాధికముగా గ్రహించి, సదా సత్కారాదరముగలవారై మెలఁగవలయును. "నానృతా త్పాతకంపర"మని పెద్దలు ఘోషించియున్నారుగదా!

నాయందు మంచియభిప్రాయము గలవారు నాసహపాఠులైన విద్యార్థులుమాత్రమేకారు; ఉపాధ్యాయులకును నాయం దట్టిసదభిప్రాయమే. ఉపాధ్యాయులలోఁ గొందఱు నాయం దతిదయయు పక్షపాతమును గలవారై యుండిరి. మామండలపాఠశాలలోని యప్పటి తెలుఁగు పండితులైన పులిపాక గురుమూర్తిశాస్త్రిగారు రాంధ్రమునం దంతపాండిత్యము గలిగినవారుకారు. ఆయినకంటె నాకే తెలుఁగునం దెక్కువజ్ఞానము కలదని యప్పటిబాలుర యభిప్రాయము. ఆయాంధ్రోపాధ్యాయుఁడు మా తరగతిలోని బాలురకు పాఠములు నాచేతనే చెప్పించి యెప్పుడునున్న స్థానమునందుఁ గూర్చుండఁబెట్టెడివాఁడు. ఎప్పుడేని బడికి పోక మానినప్పుడామఱునాఁడు నే నధమస్థానమునందుఁ గూర్చుండవలసినవాఁడనైనను, ఏదోప్రశ్న వేసి యాయుపాధ్యాయుఁడొక్కసారిగా నన్ను కడనుండి మొదటికిఁ బంపుచుండెడివాఁడు; ఒకవేళ నడుమనుండిన బాలురలో నెవ్వఁడైన సరియైన యుత్తరము చెప్పినను వినిపించుకోక యతఁడట్లేచేసెడివాఁడు; అటువంటిసమయములలోఁ నేను లేచి యాబాలుఁడు సరియైన యుత్తరము చెప్పి యుండుటచే నాస్థాన మునకతఁడే యర్హుఁడని చెప్పినను మాశాస్త్రిగారియొద్దఁ గార్యము లేకుండెను. మా పాఠశాలాప్రధానోపాధ్యాయులకును వానడతను బట్టియు తెలివినిబట్టి

యు నాయం దపరిమితాదరము కలిగియుండెను. మాకుఁ గొంతకాలము వైయా
పురి మొదల్యారిగారు ప్రధానోపాధ్యాయులుగానుండిరి; ఆయనకు గణితశాస్త్ర
పరిజ్ఞానము విశేషముగా నుండినను భాషాజ్ఞానముమాత్ర మల్పమై యుండెను;
ఇంగ్లీషుపద్యకావ్యములయం దాయన కర్థముకాని భాగములకుఁ గొన్ని సమయ
ములయందు నేను సరియైన యర్థము చేయుచుండఁ గలుగుట చూచి యింగ్లీషు
నందు నేను గట్టివాఁడనని యాయన యెల్లరతోను జెప్పుచుండెడివాఁడు.
ఆయన తరువాత మాకు శ్రీ చెంగల్వ కుప్పుస్వామిశాస్త్రులవారు ప్రధానోపా
ధ్యాయులుగా వచ్చిరి; వారి కింగ్లీషునందు మంచిపాండిత్య మున్నను గణిత
శాస్త్రపాండిత్య మల్పమైయుండెను; ఆయన చేయ లేని లెక్కలను నేను
జేయఁ గలుగుచుండుట చూచి గణితశాస్త్రమునందు నేను గట్టివాఁడనని యా
యన యెల్లరతోను జెప్పి నన్ను మెచ్చుకొనుచుండెడివారు నిజముచేత నేను
తెలుఁగునందుఁగాని యింగ్లీషునందుగాని లెక్కలయందుగాఁని భూగోళశా
స్త్రదేశచరిత్రాదులయందుఁగాని దేనియందును న్యూనత లేనివాఁడనయి యుం
టిని. దేశపటములను వ్రాయుటయందు తక్కిన బాలురకంటె నా కెక్కువ
నైపుణి కలిగియుండెను. నా కప్పుడు గ్రహణ ధారణ శక్తులును బుద్ధిసూక్ష్మ
తయు నసాధారణములుగా నుండినను వానివలన ఫలము లేకుండఁ జేయుటకై
యలసభావమును నిరంతరకృషిరాహిత్యమును గూడ నన్నాశ్రయించి పీడించు
చుండెను. అప్పటి నాధారణాశక్తి కొక్కదృష్టాంతమును వినుఁడు. నేను
రెండవతరగతిలో నో మూడవతరగతిలోనో చదువుకొనుచుండినకాలములో నా
పెదతండ్రిగారును ములుకుట్ల గంగన్నగారును గలిసి మా యింట రాత్రులు
ప్రొద్వివాక (డిక్టేషను నసబు) పరీక్షకుఁ జదువుకొనుచుండెడివారు. నేను
పరుండెడు మంచము వారు చదువుకొనెడు స్థలమునకు సమీపమునసే వేయఁ
బడియుండెను. అందుచేత వారు చదివెడిది నేను పరుండి వినుచుండెడివాఁ
డను. వారు మఱునాఁడు చదువుట కారంభించునప్పుడు పుస్తకమును క్రిందఁ
బెట్టి ముందుగా గతదినము చదివినదాని చింతనము చేయుచుండెడివారు. అటు

చేయునప్పుడు రాజశాసనప్రకరణభాగములలో నేదియైనను వారికి స్మరణకు రాకపోయెనేని నే నందుకొని మంచముమీఁదనుండి చెప్పుచుండెడివాఁడను. నా ధారణాశక్తికి వా రాశ్చర్యపడుచుండెడివారు. ఆ సంవత్సరమునఁ వా రిరువురును తత్పరీక్షాసిద్ధులైరి. ఈపరీక్షలో ధన్యతఁ బడసినతరువాత నా పెద తండ్రిగారికి ప్రౌఢ్వీకాక సభలో ప్రధానవిలేఖకోద్యోగ మైనది. అందుచేత రాజమహేంద్రవరమును విడిచి కొంతకాల మాయన పెద్దాపురములోను, అమలాపురములోను, ఏలూరిలోను, ఉండుచు వచ్చిరి. ఆకాలమునందు నేనును నాతల్లియు వేసవికాలపు సెలవులలోను శీతకాలపు సెలవులలోను బోయి వారియొద్దనే యుండుచుండెడివారము. అప్పుడు నా పెదతల్లియు తల్లియు నొండొరులతో మాటాడుచు లోపల మనస్పర్ధ యొకవేళ నడఁగియున్నను పైకి స్నేహ కలిగియే యుండెడివారు. అందుచేత మే మవిభక్తకుటుంబమువలెనే యుండెడివారముగాని విభక్తకుటుంబమువలె నుండుచుండలేదు. నాలవతర గతిలోను సంవత్సరాంతపరీక్షలో నేనే మొదటివాఁడనైతిని. పరీక్షాప్రశ్నముల కేర్పఱుపఁబడిన పరమసంఖ్య 480లో నాకు వచ్చినసంఖ్య 420. అప్పటి పాఠశాలాపరీక్షకు లైన బవర్సుదొరగారు నా తెలివికద్భుతపడి నన్ను ప్రత్యేకముగా తమగదిలోనికిఁ బిలిపించి చేయవను గూర్చుండఁబెట్టుకొని, ఆదరముతో నా వీపుమీఁద తట్టి, యిచ్చటఁ బ్రవేశపరీక్షుం డేతెంచినతరువాత చెన్నపురికిఁ బోయి పట్టపరీక్షువఱకును తప్పక చదువవలసినదని హితబోధచేసిరి. పరీక్షయందు వయసుగా రెండుసంవత్సరములు ప్రథఁముఁడుగాఁ దేఱినవానికి పుస్తక బహుమాన మిచ్చుటయే కాక సంవత్సరకాలము జీతము లేకుండ చదువుకొన నిచ్చుచుండిరి. ఆసంవత్సర బహుమానసమయమునందు సద్వర్తనము నిమిత్తమయి యిచ్చిన పుస్తకములును పరీక్షయందగ్రపదమును బడసినందున కిచ్చిన పుస్తకములునుగలిపి నేను మోయలే నన్ని యాయెను. ప్రవేశపరీక్షుతరగతిలోఁ జదువునప్పుడు నేను పాఠశాలలో జీత మియ్యవలసిన పని లేకపోయెను.

1867-వ సంవత్సరమునందు నే నయిదవతరగతిలో ననఁగా ప్రవేశపరీక్షతరగతియందు చదువుచుండినను నా కాసంవత్సరము చదువు సాగనేలేదు. మాపెదతండ్రిగారు రోగపడి యేలూరినుండి యౌషధసేవనిమిత్తమయి రాజమహేంద్రవరమునకు వచ్చి కొన్నిమాసములు వ్యాధిబాధితులయి యుండి లోకాంతరగతు లయిరి. ఆయన రోగపీడితులయి యున్న కాలములో మందుల కొఱకును వైద్యులకొఱకును తిరుగుచుండుటచేతను, ఆయనవ్యాధివలన నాకుఁ గలిగిన మనోవ్యాధిచేతను, నేను పాఠశాలకు సరిగా పోవుచుంటయు పాఠములు చదువుటయు తటస్థింపలేదు. నాపిత్రవ్య మరణానంతరమున పాఠశాలను విడిచి పనిలోఁ బ్రవేశింపుమని మాబంధువులనేకులు నన్ను ప్రేరేపించిరి; వా రావిధముగా నాతల్లితోఁజెప్పి యామెచేతను నాకుఁ జెప్పించిరి. నాకు చదువు మానుటయం దెంతమాత్రము నిష్టము లేకపోయినను నాతల్లియొక్కయు బంధువులయొక్కయు ప్రేరణమువలన నాపూనికను విడిచి పనిలోఁబ్రవేశించుట కొడఁబడి, నాకు బహుమాన మిచ్చి నాయం దాదరము చూపుచుండిన మండలన్యాయాధిపతి యగు మారీసుదొరగారిని పనినిమిత్తమయి పోయి చూచితిని. నేను సామాన్యపరీక్షయందుఁ జేటియున్న వాఁడ నగుటచేత రాజకీయోద్యోగమునకు యోగ్యుఁడ నయియే యుంటిని. ఆకాలమునం దాపరీక్షయందుఁ గృతార్థులయినవారు దొరకుటయు దుర్లభముగానే యుండెను. మారీసుదొరగారు నాకు బహుమాన మిచ్చినప్పటినుండియు నప్పుడప్పుడుపోయి యాయనను జూచుచుండెడివాఁడను. ఆయనయు నావిద్యాక్షేమములనుగూర్చి యడిగి నన్నాదరించు చుండెడివాఁడు. మాపెదతండ్రిగారు లోకాంతరగతులయినతరువాత నేను బోయి దర్శనము చేసినప్పుడు దొరగారాయనమృతికి విచారించి మంచిమాటలతో ననూఱడించి, ఆయేర్పాటులో కడపటిదానిని నా కిచ్చెదనని వాగ్దానము చేసిరి. అప్పుడు మండలన్యాయసభలో సిరస్తాదారుగా నుండిన నెప్పల్లె లక్ష్మీనారాయనప్పగారు మాశాఖవాఁడును మాకుటుంబమునకు పరమాప్తుఁడునునయి యుండెను. ఆయన యాపని తప్పక నాకే యి

ప్పించెదనని చెప్పెను. ఇట్లుండఁగా రెండుమూడుదినముల కాపని పరీక్షాసి ద్ధుఁడు కాని మఱియొకని కియ్యఁబడినట్లు నాకుఁ దెలిసినది. ఇది యెట్లయ్యెనా యని విచారింపఁగా సిరస్తాదారుగారు నూఱు రూపాయలు పారితోషికముగా స్వీకరించి యాపని యాతనికి వేయించినట్లు తెలియవచ్చినది. రూపాయలగాలి సోఁకినప్పుడు వానిముందఱి బంధుత్వమును మిత్రత్వమును సమస్తమును తృణ కణములవలె నెగిరిపోవలసినవే గదా! నేను మరలఁ బోయి దొరగారిని జూచి నప్పుడు నీకింత చిన్న తనములోఁ బని యేల యనియు, చదివి గొప్పపరీక్ష లిచ్చి నతరువాతఁ దామే గొప్పపని నిచ్చెద మనియు, చెప్పి నన్నుఁ బంపివేసిరి. ఆ పనియే నా కప్పుడయియుండినయెడల నెలకు పదిరూపాయలచొప్పున సద్యఃఫలము లభించియుండును. ఆపని నాకుఁ గాకుండుట యీశ్వరుఁడు వామంచికొఱకే చేసెననవచ్చును. ఆపనిలోనే యుండుట తటస్థించెనేని, శ్లేష్మములోఁ బడిన యీఁగవలె నేయింబగళ్ళు బండపనిలో మునిఁగి కొట్టుకొనుచు నిరంతర శరీరక్లేశపీడితుఁడనై పరోపకార చింత లేక నే నెట్టిదురవస్థలో నుండియుందునో! ఈశ్వరుఁ డీలోకములో సర్వమును మనమేలుకొఱకే చేయును. అట్లాశాభంగము కలుగుట కలుక పొడమినవాఁడ నయి, ముందెప్పుడును న్యాయసభలో లేఖకోద్యోగమునందుఁ బ్రవేశింపకుండునట్లు శపథముచేసికొని, మరలఁ బాఠశాలకుఁ బోవ నారంభించితిని. ఇది యిట్లుండఁగా నడుమ మఱియొక విచిత్రకథ సంభవించి నావిద్యకు వేఱువిఘ్నము నాపాదించెను. అప్పుడున్న ప్రధానోపాధ్యాయుఁడైన వైయాపురి మొదల్యారిగా రింగ్లీషుభాషయందు విశేష సాహిత్యము లేనివారగుటచేత, పరీక్షకు నిర్ణీతమైన యింగ్లీషు పద్యకావ్యమును చక్కఁగా బోధించుటకు సమర్థులుగాక యుండిరి. అట్టియసమర్థుఁ డాయున్నతి పదమునందుండుట క్రమము కాదని నాకుతోఁ చెను. ఎక్కడనేయక్రమము కనఁబడినను నాది సహించి యూరకుండెడి స్వభావము కాదు; ఆయక్రమమునకుఁ బ్రతిక్రియను జూచువఱకును నామనస్సున కూఱట కలుగదు. అంచేత విద్యార్థులలాభము నిమిత్తమాయన నక్కడ

నుండి పంపివేసి సమర్థుడైన మఱియొకరి నాయనస్థానమునకు రప్పించుట కర్తవ్యమని నాకు నిశ్చితాభిప్రాయము కలిగినది. నాసహపాఠులైన యితర బాలురతో నాలోచింపగా వారును నాయభిప్రాయముతో నేకీభవించిరి. వారికొక యభిప్రాయము పుట్టుటకును దానిని నెఱవేర్ప బూనుటకును నడుమ తడవు విశేషముగా నుండదు. అందుచేత తోడనే విద్యా విచారణాధికారి గారికిఁ బంపు నిమిత్త మింగ్లీషున నొక సంఘ విజ్ఞాపనము వ్రాసి దానిపైని మాతరగతిలోనివారిచేత వ్రాళ్లుచేయించి, తక్కిన తరగతిలోని బాలురచేత వ్రాళ్లు చేయించుటకై నాబాల్య సఖుఁడును మాక్రింది తరగతిలో చదువుకొను చున్నవాఁడును హీమవత్పర్వతమునిఁది తపశ్చరణమునకై వెడలిన ముప్పు రిలో నొకఁడునునైన కనపర్తి లక్ష్మయ్యగారిచేతికిచ్చి యొక భానువారము నాఁడా విజ్ఞాపనపత్రమును బంపితిని. ఈలోపల నేలాగుననో యీ విజ్ఞాపన పత్రవార్త మాప్రధానోపాధ్యాయునికిఁ దెలిసి, ఏదో మిషచేత దానినితెచ్చి తన కిమ్మని మాతరగతిలోనే చదువుకొనుచుండిన మొంగ్రేటి రామచంద్రుఁడను నాతనిని బ్రేరేచి యొడఁబఱిచెను. అతఁడు తా నందు వ్రాలుచేసి తెచ్చునట్లు నటించి, నామిత్రునిచేతిలోనుండి విజ్ఞాపనపత్రమును గైకొని తనయింటిలోనికిఁ దీసికొనిపోయి, దొడ్డిదారిని తిన్నఁగా నడిచి దానిని మాప్రధానోపాధ్యా యునకిచ్చెను. ఇట్లు మోసపోయి నామిత్రుఁడు దీన వదనముతో మాయింటి కివచ్చి జరిగిన కథను నాకు దెలిపెను. నే నంతటితో నిరుత్సాహుఁడనుగాక నామిత్రుని నేమియు ననక, నాయొద్దనున్న మాతృకనుజూచి మఱియొక ప్రతిని వ్రాసి సంతకములు చేయించి పంపవచ్చునని చెప్పి యాతని నింటికిఁ బంపివేసితిని. ఆమఱునాఁడు యథాప్రకారముగా పాఠశాలకుఁ పోయినప్పుడు మాప్రధానోపాధ్యాయుఁడు చేత బెత్తము పట్టుకొని నా లవ తరగతిలోనికిఁ బోయి నామిత్రుని గొడ్డును బాఁదినట్లు బాఁదెను. అది చూచినప్పుడు నామనస్సునకు సహించరాని నిర్వేదము కలిగెను. నా కెంత బాధ కలిగినను నేనోర్చుకొనియుండఁ గలుగుదునుగాని యితరులకు నిష్కార

ణముగా బాధ కలిగినప్పుడు సహించియుండఁజాలను. అందులోను నానిమిత్త మొరులకు బాధ కలిగినప్పుడు నామనస్సెట్లు పరితపించునో వివరించుటకు భాష చాలదు. స్వవిషయమున నే నెట్లు బాధ కోర్చుకొనఁ గలుగుదునో తెలుపుటకై నాచిన్ననాఁడు నడచిన యొకసంగతి నిచట సంక్షేపముగాఁ జెప్పెదను.

పది పండ్రెండేండ్లప్రాయమునం దొకప్రాతఃకాలమున మాదొడ్డిలోని పాదు నచిక్కుడుకాయలు కనఁబడఁగా వానిని గోయఁ జూచితినిగాని క్రిందినుండి నాకవియందలేదు. కాఁబట్టి నేను కాయలకయి పందిరిగుంజపయి కెక్కితిని. ప్రాఁతదగుటచేత నడిమికి విఱిగిపోయి యాగుంజ నేలప్రాలఁగా దానితో పయినుండి నేనును నేలఁ గూలితిని. అప్పు డాగుంజయొక్క విఱిగిన వాఁడియయినభాగము నాయఱికాలిలో గ్రుచ్చుకొని లోఁతుగా దిగి కాలినుండి నెత్తురుప్రవాహము కట్ట నారంభించినది. నేను వెంటనే లేచి కూరుచుండి యేడువక యెవ్వరిని బిలువక ధైర్యమవలంబించి నాపైబట్టతీసి గట్టిగా కాలికి చుట్టఁబెట్టి, మెల్లగా మామేడమీఁదికిఁబోయి తలుపులోపల వేసికొని కట్టువిప్పి, గాయములో విఱిగియున్న కఱ్ఱముక్కలను దీసివేసి, మరల కట్టు కట్టుకొని తలుపుతీసి యొక గదిలో మూలఁ బరుంటిని. నేను వేళకు భోజనమునకు రాకపోవుటచేత మావాండ్రు నన్ను వెదకి యొక్కడను గానక కడపట మేడమీఁదికివచ్చి నేను కట్టు విప్పినచోటను కాఁతియున్న రక్తమును జూచి భయపడి, నన్ను పిలిచియు బదులుగానక నేనున్న గదిలోనికి వచ్చి యొకమూల నొదిగిపరుండియున్న నన్నుఁజూచి, కారణమును దెలిసి చికిత్స చేయించిరి. అప్పటి గాయపుమచ్చ యిప్పటికిని నా యెడమపాదమున నంగుళము వెడల్పునఁ గనఁబడుచున్నది.

ప్రధానోపాధ్యాయుఁడట్లు నామిత్రుని గొట్టినప్పుడు దీనికిఁ బ్రతివిధాన మేమిచెయవలెనా యని యాలోచించుచు నేను పరధ్యానముతో నుండఁగా అతఁడు మాతరగతిలోనికి వచ్చి కోపమాపుకొనలేక నన్ను "బుద్ధిహీనుఁడా"

యని తిట్టెను. ఆమాటయనఁగానే చివాలున లేచి నేను తరగతిని విడిచి యావలికిఁబోయితిని. నా వెంబడినే నాతరగతిలోని బాలురందఱును తమస్థలమునువిడిచి వెలుపలికివచ్చి నాతోఁ గలిసి యిండ్లకుఁబోయిరి. ఆప్రధానోపాధ్యాయుఁ డాదినమువఱకును నన్నెప్పుడును చిన్న మెత్తుమాట యనక యెంతో గౌరవముతోఁ జూచుచుండెడివాఁడు. తెలివి గలవాఁడనని మాత్రమేకాక శాంతచిత్తుఁడ ననియు వినయపరుఁడ ననియు సాధువర్తనుఁడనని యుఁగూడ నాయం దాయనకు విశేషప్రేమము. ఆసంఘవిజ్ఞాపనములో నా వ్రాలు మొట్టమొదటిఁ జూచువఱకును తనప్రియశిష్యుఁడనైన నే నింతపని చేయుదునని యాతఁడు స్వప్నావస్థయందును దలఁచియుండలేదు. నేను సాధారణముగా శాంతస్వభావము గలవాఁడనే యయినను, న్యాయవిషయమున నాగ్రహకారణము కలిగినప్పుడు నాయుద్రేకమునకును పట్టుదలకును పరిమితి యుండదు. అప్పుడు నేను గురువనియు బంధువనియు స్నేహితుఁడనియు బలయుతుఁడనియుఁ జూడక ప్రానినకార్యమునందు దీక్షువహించి కడవఱకును పని చేయుదును. సంతకము లయిన విజ్ఞాపనపత్రము పోవుట, మిత్రునకు దండనము కలుగుట, నాకు నాతరగతిలోని హరిముందఱ నవమానము కలుగుట మొదలైనవిఘ్నము లనేకములు ప్రథమప్రయత్నములోనే కలిగినను నేను లేశమాత్రమును జంకక, ఆప్రధానోపాధ్యాయుని నక్కడనుండి పంపివేయువఱకును నిశ్శంకముగా పని చేయవలయునని నిశ్చయించుకొంటిని. నామాటలను వినునప్పుడు నాసహపాఠులకును సఖులకునుగూడ వీరావేశము కలుగుచుండును. ఈ విషయమున మాపాఠశాలలోని సహాయోపాధ్యాయులుకూడఁ గొందఱు మమ్మ ప్రోత్సాహపఱిచిరి. మేము కట్టుకట్టి మఱునాటినుండి పాఠశాలకుఁ బోవ మానితిమి. మఱుసటినాఁడు ప్రధానోపాధ్యాయుఁడు పాఠశాలకుఁ బోవునప్పటికి వట్టిబల్ల లేకాని పిల్లలు లేకుండిరి. అతఁ డది చూచి లోపల భయపడినను పయికి లేనిగాంభీర్యము పూని వెంటనే పాఠశాలకు రానియెడల పేరులు తీసివేసెద ననియు, రెండుదినములలోపల రానివారి నందఱిని కొట్టెద

ననియు, మొదట బెదరించి చూచెను; తరువాత మంచిమాటలాడుచు తో డనే వచ్చినవారిని తుమించి బహుమానము లిచ్చెదనని వర్తమానము పం పెను; అటుపిమ్మట బాలురను వేడుకొనియు వారిని మందలించి పంపుఁడని సంరక్షకులకు వ్రాసియు మరల బాలురను పాఠశాలకు రప్పించుటకయి బహు ప్రయత్నములు చేసెను. ఎంత చేసినను చేసినప్రయత్నము లన్నియు భగ్నము లయి భస్మములోని యాహుతు లయ్యెను. అంతట నతఁడు విఫలమనోరథుఁ డయి తొందరపడి చేసినపనికి సావకాశముగా పరితాపపడుచుండెను. మేము మఱునాఁడే సంఘవిజ్ఞాపనపత్రములను మరల సిద్ధముచేసి వానిమీఁద ప్రధానో పాధ్యాయునకును సంరక్షకులకును భయపడి కొందఱు వ్రాళ్ళు చేయకపో యినను, అధికసంఖ్యాకులచేత వ్రాళ్ళు చేయించి యొకప్రతిని విద్యావిచారణ కర్తకు చెన్నపురికిని, ఇంకొకప్రతిని పాఠశాలాపరీక్షకునకు విశాఖపట్టణమున కును, బంపితిమి. అంతేకాక యాదినమునసే విద్యావిచారణకర్తయగు కర్నల్ మడ్డానల్డుదొరగారికిని, పాఠశాలాపరీక్షకులగు గ్రిగ్గుదొరగారికిని, తంత్రీవార్త లనుగూడఁ బంపితిమి. వెంటనే రాజమహేంద్రవరమునకుఁ బోయి విచారణ చేయవలసినదని విద్యావిచారణకర్తగారు పాఠశాలాపరీక్షకునకు వ్రాసి, మా విజ్ఞాపనపత్రమును వారికిఁ బనిపిరి. గ్రిగ్గుదొరగారు కొన్నిదినములలో రాజమ హేంద్రవరమునకు వచ్చి మమ్మందఱిని పిలిపించి విచారణ చేసి, వైయాపురి మొదల్యారిగారిని వేఱొకచోటికిఁ బంపివేయవలసినదని పయికి వ్రాసిరి. అందుచేత విద్యావిచారణాధికారిగారు వైయాపురిమొదల్యారిగారిని నరసా పురమునకుఁ బంపి, అక్కడనుండి చెంగల్వకుప్పుస్వామి శాస్త్రులవారిని రాజ మహేంద్రవరమండల పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిఁగాఁ బంపిరి. అటు తరువాత మే మందఱమును మరల పాఠశాలకుఁ బోయి చేరితిమి. మొదటి విజ్ఞాపనపత్రము నెత్తుకొని పోయి ప్రధానోపాధ్యాయుని కిచ్చినవిద్యార్థి యితరవిద్యార్థులధాటికి తాళలేక రాజమహేంద్రవరములో నుండి చదువుట యసాధ్యమయినందున మాపాఠశాలను విడిచి విశాఖపట్టనమునకుఁ బోయి యచ్చటి ప్రభుత్వము వారిబోధనాభ్యసన పాఠశాలలోఁ జేరెను.

1868-వ సంవత్సరములో నేను మరల బాతశాలలోఁ జేరినను, నాకా సంవత్సరమునను చదువు జరగలేదు. మా పెత్తండ్రిగారి మరణానంతరమున చరరూపమైన సొత్తంతయు పట్టుకొని యాయనభార్య తనపుట్టినింటికిఁ బోయెను. అప్పు డామెకు సంతానము లేదు. మరణకాలమునకు మా పెదతండ్రిగారికి ఋణము లేమియు లేకపోవుటయేకాక కొంత రొక్కముకూడ నుండెను. మా పెదతండ్రిగారివంతునకు వచ్చినగృహభాగము మిక్కిలి విశాలమయి పట్టణ మధ్యమునం దుండెను. అందుచేత దాని నెట్లైన నపహరింపవలెనని ప్రముఖు లనేకులు దానిమీఁద కన్ను వేసియుండిరి. ఆయిల్లు మా పెత్తల్లియనంతరమున నాకు రావలసినదిగా నుండెను. ఆయింటి నపహరింపవలె నని కన్ను వేసియున్న వారిలో నొక రిద్ద ఱది విక్రయింపుమని నాపెదతల్లిని ప్రోత్సాహపఱిచిరి. ఆమె దానిని విక్రయించి చేరిన రొక్కమును దీసికొనిపోవలెనని ప్రయత్నిం చెను గాని విత్తంతువిక్రయమగుటచేతను, దాని కనంతరకర్తనైన నేను జీవించి యుండుటచేతను, క్రయము చెల్ల నేరదని శంకించి యెవ్వరును తగినవెల యిచ్చి కొనసాహసింపకుండిరి. అందుచేత నామె యెంతతక్కువ మొత్తమునకైనను విక్రయించి రొక్కము చేసికోవలెనని చూచుచుండఁగా, పాపభీతిలేని యొక గొప్పగృహస్థుఁ డాయిల్లామెవద్ద నతిహీనక్రయమునకు వ్రాయించుకొని, ఆయల్పధనమునైన నప్పు డామె కియ్యక భర్తయొక్క యుత్తరక్రియలనిమి త్తము ఋణములు చేసినట్టుగా నెవ్వరికిని దెలియకుండ నిష్టులైనవారిపేర దొంగపత్రములు వ్రాయించి, వారిచేత నామె పుట్టినింటివారి గ్రామమునకు చేరువనుండిన న్యాయస్థానములో వ్యాజ్యములు వేయించి తీర్పులను బడసెను. ఈసంగతి నాతల్లికిఁ దెలిసి నన్నుఁదీసికొని వృద్ధుఁడును బంధుఁడునైన యొక న్యాయవాదికడకుఁ బోయి, తదనంతరస్వామ్యమునిమిత్తము వ్యాజ్యము తెచ్చి గృహవిక్రయము నాపింప వలసినదని యాయనను వేఁడెను. మా గృహరహస్య ములను బూర్ణముగాఁ దెలిసినవాఁడైన యాన్యాయవాది కొంచెముసే పాలో చించి, 'యీవఱకు జరగినవిభాగము క్రమమయినది కాదనియు, విభాగపత్ర

ము పుట్టకపోవుటచేత నది చెల్లఁదగినదిగాక ధర్మశాస్త్రప్రకారము జరగనట్లే భావింపఁబడ వలసినదనియు, ఎమేమో హేతువులు చెప్పి యభియోగపత్ర మును వ్రాసి దానిపైని నాచేత వ్రాలు చేయించి, అనుగతన్యాయసభలో వ్యాజ్యము వేసెను. అప్పుడు నాకు వ్యవహార మేమో ధర్మశాస్త్ర మేమో తెలియనే తెలియదు. మాయింటితీర్పంతయు నా తల్లియే చక్కఁబెట్టుచుం డెను. న్యాయాధిపతి విచారణచేసి యావఱకు జరగినది క్రమమయినవిధాగమే యనియు, అభియోగము తేవలసినక్రమ మదికాదనియు, ప్రతివాది యనంతర మున గృహస్వామ్యమునిమిత్తము వ్యాజ్యము తెచ్చుకోవలసిన దనియు, అక్ర మముగా నామె తనపైని చేయించుకొన్న తీర్పులను రద్దు పఱుచుటకయి వేఱుగ వ్యాజ్యములు తెచ్చుకోవలసినదనియు, వ్రాసి మావ్యాజ్యమును కొట్టి వేసెను. అంతటితోనైన నూరకుండిక యాన్యాయవాదియే మండలన్యాయస భలో దానిపై నుపర్యభియోగము చేయించెను. మండలన్యాయాధిపతి దానిని సహితము కొట్టివేసి రెండు న్యాయసభలలోను ప్రతివాదికైన కర్చు లిచ్చుకో వలసినదని తీర్పుచెప్పెను. ప్రతివాది కిచ్చుకోవలసిన కర్చులక్రిందను న్యాయ వాది కిచ్చినవియు ముద్రకాగితములకైనవియు నైనవ్యయములక్రిందను నాభా ర్యకుండిన నాలుగైదువందల రూపాయల నగలను విక్రయింపవలసి వచ్చినది. తదనంతరక ర్తృత్వము నిమిత్తమును, అన్యాయముగా పొందిన తీర్పులను రద్దు పఱుచుకొను నిమిత్తమును, వ్యాజ్యములు తెమ్మని న్యాయవాదులుమాత్రమే కాక యితరులును నన్ను ప్రేరణచేసిరి. అప్పటికి నేను స్వతంత్రుఁడ నయి సంపాదింప నారంభించి యుండుటచేతను, వ్యవహారములకెక్కి వ్యర్థముగా ధనవ్యయము చేయఁటి నా కిష్టము లేకపోవుటచేతను, నాపక్షమే తీర్పు పుట్టినను నాజీవితకాలములో నా కాసొత్తువచ్చుట సందేహమగుట చేతను, నేను మరల వ్యాజ్యములలో దిగలేదు. స్థిరద్రవ్యము విషయమయి యక్రమ ముగా పొందిన తీర్పులను రద్దుచేసికొనుట కప్పటి న్యాయశాసనమునుబట్టి పండ్రెండేండ్లు గడువుండినందున, ఈలోపల నే నెప్పుడు వ్యాజ్యము తెత్తు

నోయను భీతిచేత నిల్లు తనపేర వ్రాయించుకొన్నతఁడు దానితోఁ జేరినస్థలము లో నింట్లు కట్టింపకయే మృతుఁడయ్యెను. పండ్రెండేండ్లు గడచినతరువాత నాతనిభార్య యందులో గృహములు కట్టించి యిప్పు డద్దెల కిచ్చినది. నా పెదతండ్రిగారిభార్య యిప్పటికిని సజీవురాలయి నాకంటె నెక్కువదార్ఢ్యము కలదయి యున్నది.

ఈకాలమునకే నేను తెలుఁగున కవిత్వము చెప్పుట కారంభించితిని. మత మునకు నీతిప్రధానమనియు, నీతిమాలినవాఁడు నిజమైనభగవద్భక్తుఁడు కాఁ జాలఁడనియు, చిత్తశుద్ధిగలిగి యీశ్వరానుగ్రహమును బడయుటకు నీతిపరుఁ డైయుండుట యావశ్యకమనియు, నేను మొదటినుండియు నమ్మియుండిన వాఁడనైనను, నే నేకేశ్వరోపాసకుఁడను గాక యప్పటివఱకు విగ్రహారాధ కుఁడనైయే యుంటిని. అప్పుడు నాకుపవాసములును వ్రతములును భగవ త్ప్రీతికరములనియే నమ్మకముండెను. ప్రత్యేకాదశినాఁడును గోపాలస్వామి యాలయములోనిభజనకుఁ బోయి రాత్రులు ప్రొద్దు పోయినదాఁక మేలుకొని యుండి యింటికి వచ్చుచుండెడివాఁడను; శివరాత్రినాఁడు ప్రాతఃకాలమున కోటిలింగక్షేత్రమునకుఁబోయి స్నానముచేసివచ్చి నిరాహారుఁడనై ప్రదోష సమయము మొదలుకొని రాత్రి యెంతో ప్రొద్దుపోయినదాఁక మార్కండేయ స్వామి యాలయములో కాలక్షేపముచేసి వచ్చెడివాఁడను; ఒక శివరాత్రి నాఁడు జాగారము సహితము చేసితిని. కవిత్వము చెప్పుట కారంభింపఁగానే మొట్టమొదట గోపాలస్వామిమీఁద నొకటియు, మార్కండేయస్వామిమీఁద నొకటియు, రెండు కందపద్యశతకములను జెప్పితిని. ఆరెండుశతకములును చిరకాలము క్రిందటనే యెట్లో నశించినవి. అవి యిప్పుడున్నను ప్రశస్తముగా నుండియుండవు గాని చిన్నప్పటికవిత్వ మెట్లుండెనో తెలిసికొనుటకుమాత్ర మాధారములైయుండును. వీనిలో మొదటిది మార్కండేయశతకము; దా నిలోఁ బ్రతిపద్యాంతమునందును "మార్కండేయా" యని యుండును. రెండ వది గోపాలశతకము; దానిలోఁ బ్రతిపద్యాంతపాదమును "శ్రీరాజమహేంద్ర

వరపురీ గోపాలా'' యనియుండును. ఈకడపటిశతకములోని యీక్రింది పద్యమొకటి మాత్ర మభాగ్యోపాఖ్యానములో మొదట వేయుటచేత నిప్పటికి నిలిచియున్నది.—

క. శీరమణీహృల్లోలా, కారుణ్యలతాలవాల కాంచనచేలా
ఘోరాహవజయశీలా, శ్రీరాజమహేంద్రవరపురీగోపాలా.

ఈశతకములు బాగుగలేవనియు, ఛందోవ్యాకరణదోష భూయిష్ఠములనియు, నే నుపేక్షించి యొకమూల బాఅవేయుటచేతనే నశించిపోయినవి. నే నప్పుడు శైవవైష్ణవ మతములలో దేనియందును విశేషపక్షపాతము లేనివాడనై, శివకేశవులు సమానులన్న విశ్వాసముతో నుభయుల నారాధించుచు, వేదాంతమునం దెక్కువ యభిరుచిగలవాడనై యుండెడివాడను. మంత్ర ప్రభావమునందును బరమవిశ్వాసముగలవాడనై వేలకొలది గాయత్రీజపము చేయుచు నుండుటయేకాక యాంజనేయమంత్రమును రామమంత్రమును ఉప దేశమునొంది బహువారములు పునశ్చరణముచేసితిని. మంత్రమహిమవలన దయ్యములు వదలిపోవునని నమ్మి, వానిని బ్రత్యక్షముగాఁ జూడవలెనన్న యభిలాషముతో దయ్యములు పట్టినవన్న వారియిండ్లకెల్లనుబోవుచు భూత వైద్యులు చేయు మంత్రతంత్రములనెల్లఁ జూచుచు మంత్రవేత్తల నాశ్ర యించుచుండెడివాఁడను. భూతవైద్యుల నెందఱినో యనుసరించి యొక్క భూతమునైనను జూపుఁడని యెన్నివిధముల వేఁడినను నా కొక్కరును జూపినవారుకారు. ఒక భూతవైద్యుఁడుమాత్రము నాకు దయ్యమును జూపెద ననిచెప్పి, ఒకనాటిరాత్రి నన్ను దూరముగా నూరివెలుపలి కొకమఱ్ఱిచెట్టు వద్దకుఁ గొనిపోయి, చూపక ''చూపినచో నీవు జడిసికొందువు'' అని చెప్పి తప్పించుకొనఁజూచెను. నేనెంతమాత్రము జంకక ''నేను జడిసికోను. నా యందనుగ్రహించి తప్పక చూపుము'' అని వేఁడి ధైర్యముతో నిలువఁబడితిని. అంతట నతఁడు ''నీవు భయపడక పోయినను ప్రభుత్వమువారివలన నాకు చిక్కు వచ్చును. నేను చూపను'' అని చెప్పి నాకాశాభంగము కలిగించి

వెడలిపోయెను. దయ్యములు స్మశానవాటికలయం దర్ధరాత్రసమయమున సం
చారము చేయుచుండునని యెల్లవారును జెప్పుచుండుటచేత వానిని జూడవలె
నన్న యుత్కంఠతో ననేకపర్యాయములు నిశాసమయమున పడకనుండి లేచి
యెవ్వరితోను జెప్పక మాపట్టణములో 'నెల్లూరాళ్ళ' సమీపమునన్న స్మశాన
భూమి కొంటిగాఁ బోయితిని. పామునకుచునో, తేలుకుట్టునో, దొంగలు
కొట్టుదురో, అనుభయము తక్క పిశాచభయమెంతమాత్రమును లేక వివుల
మనోరథుఁడనై తిరిగి వచ్చుచుండెడివాఁడను. ఈ సంగతి యితరులతోఁ
జెప్పఁగా వారు పిశాచగణములలోఁ బుట్టినవారికిఁగాని దయ్యములు కనఁబడ
వని నాకు సమాధానము చెప్పెడివారు. ఇప్పటివలెఁ గాక నాచిన్నతనము
నందు దయ్యములయందలి విశ్వాస మెల్లవారికి నత్యధికముగా నుండెను.
అప్పుడు దయ్యములేనియిల్లు లేనే లేదని చెప్పవచ్చును. ఎవ్వరు క్రొత్తగా
చచ్చినను వారు దయ్యములయి తిరుగుచుండిరని యెల్లవారును జెప్పుకొను
చుండిరి. దయ్యములను పాఱద్రోలుమంత్రగాండ్ర సంఖ్యయు నిప్పటికంటె
నప్పుడు శతగుణాధికముగా నుండెను. ఏదియైన వింతసంగతిని విన్నచో
శోధించి దానినిజమును గనుఁగొనవలె ననియు, విన్నదాని నెల్ల విశ్వసింపఁ
గూడదనియు, విశ్వసించినదాని ననుసరించి ప్రవర్తింపవలెనని యు, నాకు
మొదటినుండియు నైసర్గికాభిరతియై యుండెనుగాని యాలోచన లేక యొ
రులు చెప్పిన ట్లెల్లను నడుచు స్వభావ మెప్పుడును లేదు. అందుచేత నేను
గొన్ని సమయములయం దహంభావమును స్వచ్ఛందచారిత్వమును గలవాఁడ
నయి యితరులయభిప్రాయములయందు గౌరవముంచ కుండెడివాఁడను. నా
కాకాలమునందు విద్యార్థులుమాత్రమేకాక కొంద ఱుపాధ్యాయులును మిత్రు
లుగా నుండిరి. ఒకనాఁడు సాయంకాలము నేనును నామిత్రులగు కొంద
ఱుపాధ్యాయులును విద్యార్థులును గలిసి యూరిబైటికి సంచారార్థము పోయి
తిమి. అట్లు క్రోశమాత్రముపోయి సూర్యాస్తమయసమయమున వెనుక మరలి
మేము నడచెడుమార్గ్య రెండుశాఖ లయినచోటికి వచ్చి నిలిచితిమి. అం దొక

దారి యంగళ్లవాడనుండి పట్టణమునకుఁ బోవును; ఇంకొకదారి గోదావరి యొడ్డునుండి పట్టణమునకుఁ బోవును. ఇం దేదారిని బోవుదమని మాలోమాకు ప్రశ్నవచ్చినది. నే నొక్కఁడను నదీతీరవీధినుండి పోవుదమంటిని; తక్కిన వారందఱును విపణివీధినుండి పోవుదమనిరి. అప్పుడు నాతోడివారు విపణి మార్గమునుబట్టి, నేను వెంటవత్తునేమోయని తిరిగితిరిగి చూచుచు మెల్లఁగా నడవసాగిరి; నేను వారిమార్గము ననుసరింపక తిన్నఁగా గోదావరియొడ్డునుండి పోయి యిల్లుచేరితిని. వాడుకప్రకారము మఱునాఁడును మే మావైపునకే సంచారార్థము పోయి మరలి వచ్చునప్పు డేశాఖామార్గమున పట్టణమునకుఁ బోవలెనని మే మాస్థలమునఁనే మగుడ శంకించుకొంటిమి. గతదినమునందు వలెనే నాఁడును మా కభిప్రాయ భేదము కలుగఁగా నే నొక్కఁడను గోదావరిదారిని నడవఁ దొడఁగితిని. నామిత్రు లంతట తమపట్టు విడిచి నాకు లోఁబడినవారయి, నే నితరులు చెప్పినట్లు విననివాఁడనని పలుకుచు నామార్గము ననుసరించిరి. ఇట్టి పట్టుదలను ధర్మాచరణముతో సంబంధించిన ముఖ్యాంశము లలోఁ జూపుట యావశ్యకమును కర్తవ్యము నే యైనను, ధర్మభంగములేని యిటువంటి యల్పాంశములలోఁ జూపుట యనాదరణీయమును మూర్ఖత్వ మును నగును. నీతికిని సత్యమునకును ధర్మమునకును భంగము కలుగసి విషయ ములలో నెల్లను బహుజనవాక్యమును మాననీయముగా భావించి తదనుసార ముగా పెద్దలకు లోఁబడి నడచుట కర్తవ్యమని తెలుపుటకే దీని నిందుఁ జెప్పితినిగాని నేను జేసినపని మంచిదని చెప్పుటకయికాదు. దీనివలన సాధా రణముగా బాల్యమునుండియు నాది పట్టినపట్టు విడుచుస్వభావము కాదని తేటపడును. ఈకాలమునందే నాకు నాపూర్వవిశ్వాసములు కొన్ని మాఱుట కారంభించుటయు సంభవించెను. నామిత్రులగు చల్లపల్లి రంగయ్య పంతుల వారియొద్దనుండియో మఱియెవ్వరియొద్దనుండియో కేశవచంద్రసేనులవారి యుప న్యాసములు కొన్ని పుచ్చుకొని చదివితిని. ఆయుపన్యాసములు చదువుట వలన నే నావఱకు సత్యములని నమ్ముచుండిన కొన్ని విషయములనుగూర్చి సం

దేహము కలిగెను. ఆసమయమునం దాత్మూరి లక్ష్మీనరసింహముగారు బందరు నుండి మామండలపాఠశాలకు ద్వితీయోపాధ్యాయులుగా వచ్చిరి. వారు బ్రహ్మసమాజమతమునం దప్ప డభినివేశము గలవారు. అందుచేత వా రామత సిద్ధాంతములను విద్యార్థుల కప్పుడప్పుడు బోధించుచుండెడివారు. ఆయన ప్రోత్సాహమువలన మాలో మే ముపయుక్తము లయిన విషయములనుగూర్చి వారమునకొకసారి కూడి చర్చించుటకయి విద్యార్థులలో నొక సమాజము నేర్పఱచుకొంటిమి. నేనుగాక నామిత్రులగు కనపర్తి లక్ష్మయ్యగారును మతి యిద్దఱు ముగ్గురునుమాత్ర మాసమాజమునకు వచ్చుచుండిరి. మే మయిదాఱు గురమును లక్ష్మీనరసింహముగారి యింటివద్దఁగాని మాయింటివద్దఁగాని సమావేశ మగుచుంటిమి. ఆకాలమునందు నలుగు రొకచోటఁ గూడి సభ చేయుటయే గొప్ప తప్పిదముగా నుండెను. మేము వీధిలోనుండి పోవునప్పుడు మమ్మ్ల్లి వేలితోఁ జూపి "మీటింగువాళ్ళు వీళ్లేనర్రో" యని మూఢులు తమలోఁ దాము చెప్పుకొనుచు వచ్చిరి. అందుచేత మేము మాలోపల తలుపులు వేసి కొని కూరుచుండియే సభ చేసికొనెడివారము. ఆయేడును సంవత్సరాంత పరీక్షలో నాకు పుస్తక బహుమానము వచ్చెను. నే నాసంవత్సరము సర్వ కలాశాలాప్రవేశపరీక్షకుఁ బోయితినిగాని కృతార్థుఁడను గాలేదు.

1869-వ సంవత్సరమునందు నన్ను మరల రోగ మాశ్రయింప దగ్గను దౌర్బల్యమును హెచ్చయ్యెను. అందుచేత నేను చదువుటకుఁగాని పని చేయు టకుఁగాని యశక్తుఁడ నయి యుంటిని. నే నప్పుడు మంచ మెక్క లేదుగాని కొన్నిదినములు రోగపీడితుఁడనయి యుంటనే యుండుచు దేహము కొంచెము స్వస్థపడినప్పుడు పద్యములు చెప్పుచు నుంటిని. చిన్నప్పటినుండియు నా యూహ లెప్పుడును శక్యాశక్య విచారము లేక యున్నతపదమునకయి పా ఱుచుండెడివి. పురాణములను జదువునప్పుడం దభివర్ణింపఁబడిన మహర్షులవలె ఘోరతపస్సు చేసి తపోమహిమను బడయవలెనని వాంఛించుచుంటిని. కావ్య ములను జదువునప్పుడు మహాకవినయి యుత్తమకావ్యములను రచియింపవలె

నని కోరుచుంటిని. ఐనను నామనస్సైశ్వర్యాధికారములనిమిత్త మెప్పుడును ప్రాఁకులాడుచుండెడిది కాదు. అచ్చ తెనుఁగుకావ్యముల నొకరిద్ద ఱే రచియించిరని యెఱిఁగి యుంటిని; నిరోష్ఠ్యకావ్యము నొక్కకవియే రచియించెననివినియుంటిని; నిర్వచన కావ్యము నొక్కకవియే రచియించియుండెనని తెలిసికొనియుంటిని. అందుచేత సామాన్య కవులు పోయిన మార్గమునఁ బోవక యీమూడు లక్షణములు నొక్కకావ్యమునందే కూర్చి యసాధ్యమైన క్రొత్త త్రోవను త్రొక్కవలెనని నాకప్పుడు సంకల్పము జనియించెను. సాధారణముగా నాకు సంకల్ప ముదయించుటకును తదనుసారముగా కార్యారంభమున కుద్యమించుటకును చిరకాల మంతర ముండదు. ఇట్లు సంకల్పోదయము కాఁగానే లోకానుభవశూన్యుఁడను పాండిత్యవిరహితుఁడను నగునే నెక్కడ లోకానుభవశాలులైన విద్వాంసులకును దుస్సాధ్యమగు మహాకావ్యరచన యెక్కడనని శంకింపక, బాల్యచాపలముచే సాహసము చేసి "శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచనశ్లేషధ" మను పేర నలచరిత్రమును జేయఁబూనితిని. ఇది ప్రౌఢకావ్యము కాకపోయినను నాపూనినప్రతిజ్ఞ నెట్లో నిర్వహించి కృతకృత్యుఁడను కాఁగలిగితిని. ఈకాలమునందే "రసికజనమనోరంజన" మను పేర నొక మిశ్రప్రబంధమునుగూడఁజేయ నారంభించితిని.

ఆకాలమున చిత్రపు కామరాజుగారు మండలన్యాయసభలో దొరతన మువారి న్యాయవాదిగా నుండిరి. ఇతరవిషయములందు సమర్థులైనను, ఆయన యింగ్లీషు రానివారగుటచేత మండలకరగ్రాహితోను తదితరహూణాధికారులతోను నింగ్లీషున నుత్తర ప్రత్యుత్తరములను జరపుటకు సమర్థుఁడైన యొక లేఖకుఁ డాయనకుఁ గావలసి యుండెను. నెల కిరువదిరూపాయల జీత మిచ్చెదననియు, ప్రాతఃకాలమునమాత్రము మూఁడు గంటలసేపు తనయింటివద్ద పని చేయవలసిన దనియు, ఆయన నన్ను కోరెను. నేనంగీకరించి యాపనిలోఁ బ్రవేశించితిని. ఆయన వేశ్యల నుంచుకొనుట గౌరవావహమని భావించెడు పూర్వ నాగరికకోటిలోనివాఁడు; నేను క్రొత్తకొత్తగా మాఱుచు వేశ్యావిష

యమున భిన్నాభిప్రాయము చెందిన నవనాగరిక బృందములోనివాఁడను. అది గాక ఛాందసుఁడనుగా నున్న కాలములోసహితము దుర్నీతిపయి నాకు సహజ ద్వేషము; అప్పుడు సహితము దుర్నీతిపరులను చూచినప్పుడు నాతల కంటి గించుచుండెను. నే నాయనయింటివద్ద పని చూచుచున్న కాలములో సహిత ము కొన్ని సమయములయం దాయన యుంచుకొన్న వేశ్య నిశ్శంకముగా వచ్చి సరసను గూర్చుండి యాయనతో సరససల్లాపము లాడుచువచ్చెను. అది సరిప డక నామనస్సు నన్ను బాధించుచు వచ్చెను. అందుచేత మొదటి నెల జీత ము పుచ్చుకోఁగానే నే నాపని మానివేసితిని. వేశ్యాసంగమదోషము మాట యెట్లున్నను, కామరాజుగారు నావిషయమున సర్వవిధముల దయతోను గౌరవముతోను మెలఁగుచు వచ్చిరనియు నా కెప్పుడును కోపకారణము ణుమాత్రమును గలిగింపలేదనియు నే నిచ్చటఁ జెప్పవలసియున్నది. అటు తరువాత రాజమహేంద్రవరమండల పాఠశాలకు ప్రధానోపాధ్యాయులైన బారోదొరగారివద్దను, కారాగృహములపై నధికారియైన కెప్టెన్ హాల్లెట్టు దొరగారివద్దను, తెలుఁగుచెప్పుటకయి పని కుదిరితిని. వా రిరువురివలనను నాకు నెలకు ముప్పదియైదురూపాయలు వచ్చెడివి. 1869-వ సంవత్సరమున నేను పరీక్షకుపోలేదు. 1870-వ సంవత్సరమునందు బారోదొరవారు ప్రకటించు చుండిన 'గోదావరీ విద్యాప్రబోధిని' (Godavery Educationist) అను మాసపత్రికకు నేను తెనుఁగున వ్రాయుచుంటిని. నాశుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వ చనైషధ మాపత్రికయందే మొదట కొంచెముభాగము ప్రకటింపఁబడినది. నేను పాఠశాలలో చదువకయే 1870-వ సంవత్సరమున సర్వకలాశాలాప్రవేశ పరీక్షకుఁ బోయి కృతార్థుఁడ నయితిని.

ఈప్రకరణమును ముగింపకముందు దీనిం జదివెడు యువజనులకు మిత్ర సంగ్రహమునుగూర్చి కొంచెము హెచ్చరిక చేయవలసియున్నది. పదునాఱు సంవత్సరములు మొదలుకొని యిరువదిసంవత్సరములవఱకును మనకు సుగుణ ములుగాని దుర్గుణములుగాని పట్టుపడ నారంభించి తరువాత నవి స్థిరపడిపో

వును. స్థిరపడినతరువాత వానిని మార్చుకొనుట బహుతర ప్రయాససాధ్యము గాని సుసాధ్యము కాదు. సామాన్యముగా సుగుణదుర్గుణములు మనసహవాసు లైన మిత్రులనుబట్టి యలవడును. కాబట్టి యీకాలమునందు మిగుల జాగరూకులమయి శక్యమయినంతవఱకు సన్మిత్రసంపాదనమునకయి ప్రయత్నింప వలయును. ఈవిషయమయి స్వానుభవము నొక్కింత చెప్పెదను. మా బంధువులే యొకరు మాయింట కాపుర ముండెడివారు. ఆకుటుంబ యజమానున కించుమించుగా నాయీడే గల యొకకుమారుఁ డుండెను. ఇరువురమును పదు నెనిమిదేండ్ల ప్రాయము గలవార మగుటచేతను, ఏకగృహమునసే సర్వదా యుండెడివార మగుటచేతను, బంధుత్వసంబంధము గలవార మగుటచేతను, మే మొండొరులతో మైత్రి గల వారమయి యుంటిమి. వినోదమునకయి యప్పుడప్పుడు మే మిరువురమును చీట్లాడుచుండెడివారము. శైశవమునుండియు నేను దుర్బలశరీరుఁడ నగుటచేత దేహాయాస కరములయిన యాటలపొం తఁ బోవక, చీట్లు, దశావతారి, చదరంగము, మొదలయిన కాయకష్ట మక్కఱలేని యాటలతో విరామముగల యప్పుడు ప్రొద్దు పుచ్చుచుండెడివాఁడను. ఆయాటలయం దప్పుడు నేను గొంత నేర్పరి నయియు నుంటిని. నామిత్రుఁడును నేనును మొట్టమొదట పందెము లేకయే చీట్లాడుచుండినను, తరువాత ప్రపథమమున చింతగింజలును తదనంతరమున గవ్వలును బెట్టి యాడఁ జొచ్చితిమి. అప్పుడు పదునాఱుగవ్వలవెల యొకదమ్మిడీకి సమానముగా నుండెను; గవ్వలిచ్చి యప్పుడంగడిలో నేవస్తువునైనను గొనవచ్చును. ఏదుర్వ్యసనమైన నారంభము కాకయే యుండవలెనుగాని కొంచె మారంభమైనతరువాత ముందుకు సాగక యారంభించిన చోటనే నిలువదు. నామిత్రుని ప్రోత్సాహము చేత గవ్వలు దమ్మిడీలయినవి; దమ్మిడీలు డబ్బులయినవి. నేను సాధారణముగా నోడిపోయెడివాఁడను గాకపోయినను, వేడుక కొఱకే యారంభమయిన మాచీట్లాట కడపట జూదముక్రింద పరిణమించినది. ఈయాటలవలన నేను రెండుమూడురూపాయలను గెలిచితిని. ఈయాటకయి యతఁ డొకసారి

•

•

నన్ను మాయింటినుండి తనమిత్రుని యింటికిఁ గొనిపోయెను. ఆతనిమిత్రు లా తనివలెనే విద్యాగంధము లేని దుర్వ్యాపారులు. ఈసోమరిబృందముతోఁగలిసి నేను పెక్కుమాఱులు డబ్బు పెట్టి జూద మాడితిని. నామిత్రుఁడును మిత్రుని మిత్రులును గలిసి చీట్లాటకు మంచిస్థలము చూపెదము రమ్మని యొకబోగము వానియింటికి నన్నుఁ దీసికొనిపోయిరి. ఆదినమున నొకముసలిజూదరిమాత్రమే మాతోచీట్లాడెనుగాని మఱునటిదినమునందు వాఁడు తనకూఁతురయిన పడపు పడఁతినిగూడఁ గొని వచ్చి యాటకుఁ గూర్చుండఁబెట్టెను. ఇంకను గొంత కాల మీదారినేయనుసరించి యుండినయెడల నేను నీతిమాలిన నిర్భాగ్యుఁడనయి చెడియుందునుగాని యీశ్వరానుగ్రహమువలన నింతలోఁ దెలివి తెచ్చుకొని, కడచినదాని కనుతాపపడి వెంటనే నాదుర్వ్యాపారమునుండి మరలుకొని, నామిత్రునితోడి సాంగత్యమును విడిచిపెట్టితిని. పయిదానివలన సత్ప్రవర్తనమునకు సజ్జనసాంగత్య మావశ్యకమని ఫలితార్థము తేలుచున్నది. స్వభావముచేత నెంతమంచివాఁడయినను దుర్జనసాంగత్యములోఁ బడిపోయి దుర్వ్యసనములలోఁ దగులుకొన్న పక్షమునఁ దనవివేకమును గోలుపోయి తాను పూనిన వ్యాపారమే మంచి దనుకొనునంతటి దుస్థితిలోనికి వచ్చి మానహీనుఁడయిన దుష్టుఁడగును. ఇది మసస్సునం దుంచి బాగుపడఁ గోరువారు దుస్సంగమూరు లగుటకు సర్వవిధములఁ బాటు పడవలయును.

మూడవ ప్రకరణము.

ఉపాధ్యాయత్వ పత్రికావిలేఖకత్వప్రథమదశ.

క్రీస్తుశకము 1870 మొదలుకొని 1880 వ సంవత్సరమువఱకు.

బారోదొరగారు రోగపడి 1870వ సంవత్సరాంతమున రాజమహేంద్ర వరమునుండి తమ ప్రధానోపాధ్యాయత్వమును కల్లికోటయందలి రాజకీయ పాఠశాలకు మార్చుకొని వెడలిపోయిరి. 1871వ సంవత్సరారంభమున ప్రథమ శాస్త్రపరీక్షతరగతి పెట్టఁబడినందున నేనందుఁ జేరి నాలుగైదుదినములుం టినిగాని యింతలో బారోదొరగారికి బదులుగా కల్లికోటనుండి వచ్చుచుండిన దొరగారు దారిలో స్వర్గస్థు లగుటచేత రాజమహేంద్రవరమునఁ బ్రథమ శాస్త్రపరీక్షతరగతి యెత్తివేయఁబడెను. ప్రవేశపరీక్షయందుఁ గృతార్థుఁడ నైన కొన్ని నెలలలోనే 1871వ సంవత్సరము చైత్రమాసములో కాఁబోలును నేను రాజమహేంద్రవరమునందలి దొరతనమువారి మండలపాఠశాలలో నప్పటి ప్రధానోపాధ్యాయులయిన కుప్పుస్వామి శాస్త్రులవారి సాయమువలన నెల కిరువదిమైదురూపాయల జీతముమీఁద సహాయోపాధ్యాయుఁడనుగా నియ మింపఁబడితిని. అల్పకాలికమైన యీపని సంవత్సరకాల ముండి నిలిచిపోయి నది. పనిలో నున్నకాలములో నేను గొన్నితరగతుల కింగ్లీషును లెక్కలును హిందూదేశ చరిత్రమును చెప్పుచుండెడివాఁడను. ఆకాలమునందు సహితము నాయెడల విద్యార్థులకు భయభక్తులును సహోపాధ్యాయులకు గౌరవము నుండెను. నేను బాలురను నీతివర్తనమునందు ప్రోత్సాహపఱుచుచు, ఎవ్వరి విషయమునను పక్షపాతము చూపక, సమబుద్ధితో వర్తించుచుండెడివాఁడను. ఏలూరి లక్ష్మీనరసింహముగారు, దురిసేటి శేషగిరిరావు పంతులుగారు, వేపా కృష్ణమూర్తి పంతులుగారు మొదలయినవా రప్పుడు నాలవతరగతిలో నా వద్ద చదువుకొనుచుండెడివారు. ఇందలి కడపటివారి యన్నగారయిన వేపా రామమూర్తిపంతులుగా రాకాలములో మాపాఠశాలలో ద్వితీయోపా ధ్యా

యులుగా నుండిరి. అందుచేత తక్కినయుపాధ్యాయు లాయనతమ్ముఁ డొక వేళ తమతరగతిలో నల్లరి చేసినను చూచి చూడనట్లుపేక్షించి యూరకుం డెడివారు. ఒకనాఁడు కృష్ణమూర్తిపంతులుగారు నాలవతరగతి నాయొద్ద నున్నప్పు డేదో కొంచెమవిధేయతను గనఁబఱుపఁగా, నేనించుకయు సందే హింపక తత్క్షణమే యాయనను బల్లపై నెక్కించి నిలువఁబెట్టితిని. నాలుగైదు నిమిషములైనతరువాత నాతోడి యుపాధ్యాయుఁ డొకఁడు నావద్దకు వచ్చి, రహస్యమని చెప్పి నన్నావలికిఁ గొనిపోయి "యాచిన్న వాఁడు రామమూర్తి పంతులుగారి తమ్ముఁ"డని చెప్పెను. "అవును. నేనెఱుఁగుదును" అని చెప్పి యచట నిలువక నాతరగతిలోనికి వచ్చితిని. నామిత్రుఁ డూహించినట్లుగా రామమూర్తిపంతులుగారు నాపైని కోపపడక, సాయంకాల మైదుగంటలకు పాఠశాల విడిచిపెట్టఁగానే నాయొద్దకువచ్చి, తమతమ్ముఁడని మోమోటపడక స్వకృత్యమును నిర్వహించినందులకు నన్నభినందించి తమకృతజ్ఞతను దెలిపిరి. శిక్షితులైన కృష్ణమూర్తిపంతులుగారు సహితము నాపైని గినుకఫూనక యా దరమునే కలిగియుండిరనుటకు 1876వ సంవత్సరమునందు చెన్నపురి రాజకీయ శాస్త్రపాఠశాల(ప్రెసిడెన్సీకాలేజి)లో ప్రథమశాస్త్రపరీక్షతరగతిలో చదువు కొనుచు చిరకాలమునకు తమంత నాపేరవ్రాసిన లేఖలో "భగవత్కృపచేత మీ రక్షిభారము వేసిన యల్పజ్ఞానమువలననే నే నీసంవత్సరము ప్రథమశాస్త్ర పరీక్షలోఁ దేఱవచ్చును. నాజీవితకాలములో మిమ్మెప్పుడును గౌరవింపకుండఁ జాలను"* అనునర్థము వచ్చునట్లు వ్రాయుటయే సాక్ష్యముగానున్నది. ఈ వఱకుఁ జెప్పినట్లు న్యాయసభలలో కొలువు కుదురఁగూడదని నేను శపథము చేసికొన్నతరువాత, సేవకవృత్తిలేక స్వతంత్రుఁడనుగా నుండవచ్చునన్న యా

---

* "I am doing well in the College and may, by God's grace, expect to pass F.A. this year with the little bit of knowledge I have, of which the foundation stone was laid by you whom I cannot but honour ever in my life."—Letter dated 23rd June 1876, Madras.

శతో నాకు న్యాయవాదివై పనిచేయవలెనని కోరికయుండెడిది. అందుచేత నేను దానికిఁ గావలసిన పరీక్షలకుఁ జదువ యత్నించితిని. మండలపాఠశాలలో నాతో సహోపాధ్యాయుఁడును బాల్యములో నాసహాధ్యాయియు మా బంధువును నగు చల్లపల్లి బాపయ్యపంతులుగారు నాకు పరమమిత్రుఁడుగా నుండెను. పాఠశాలలో నుపాధ్యాయులుగానున్న కాలములో మేమిరువురమును గలిసి విశేషపరీక్షలకుఁ జదువ నారంభించితిమి. 1871వ సంవత్సరము శ్రావణమాసములో జరగిన దండశాసనోన్నతపదపరీక్ష (Criminal, Higher Grade) కు మేమిరువురమును బోయితిమి. మేమాపరీక్షలో లబ్ధవిజయులమైనట్లు మఱుసటి సంవత్సరమునం దనఁగా 1872వ సంవత్సరమున రాజకీయ వ్యవహారపత్రికయందుఁ బ్రకటింపఁబడినది.

ఈకాలమునాటికి నాపూర్వవిశ్వాసములు కొన్ని మార్పు చెందుచుండినట్లు చెప్పియుంటినిగదా. దయ్యములు పట్టినవన్న వారియిండ్లకుఁ దఱుచుగాఁబోయి వారిచేష్టలను నటనలను లక్షణములను పరీక్షించుచుండుటచేతను మంత్రవేత్తలమనువారు చేయుకుతంత్రములను మాయలను శోధించుచుండుటచేతను భూతావేశమునందు నాకు నమ్మకముపోయినది. ఈకాలమునందు జ్యోతిశ్శాస్త్రములోని ముహూర్తజాతకభాగములయందును, శకునములు మొదలైనవానియందునుగూడ నాకు విశ్వాసము పూర్ణముగా చెడినది. నమ్మకములేనివానిని పామరుల సంతుష్టికై నమ్మినట్లు నటించి యాచరించుచుండుట సాధారణముగా నాస్వభావమునకు సరిపడదు. విశ్వాసములేని దానియందు విశ్వాసములేనట్లు చెప్పుటయు, ఆవిశ్వాసరాహిత్యమును మాటలచేతనేగాక చేష్టలయందును జూపుటయు, నాకు స్వాభావికము. నాయవిశ్వాసమును లోకమునకుఁ జూపుటకును నాకవకాశము శీఘ్రముగానే కలిగినది. మాదొడ్డిలోనున్న యరఁటిచెట్టొకటి యేహేతువుచేతనో కొననుండివేయక నడుమనుండి చీల్చుకొని పువ్వుపైకివచ్చి గెలవేసినది. ఇట్లు చెట్టుమధ్యనుండి గెలవేయుట యరిష్టసూచకమనియు, వెంటనే చెట్టు కొట్టివేయవలసినదనియు, ఇరుగుపొరుగులవారును

వైవజ్ఞులును బంధువులునుగూడ నాతో బహువిధములఁ జెప్పిరి. ఎవ్వ రెన్ని విధములఁ జెప్పినను వారిమాటలు చెవినిబెట్టక యేమిజరగునో చూతమని యూచె ట్టట్టే యుంచితిని. ఆరంభదశలోఁ గొంతకాలము గుంపులుగుంపు లుగావచ్చి జను లావింతనుజూచి పోవుచువచ్చిరి. కొన్ని నెలలకు కాయ లెదిగి కూరకక్కఁబడువచ్చినతరువాత కాయలు కోసికొని దూటనిమిత్తము చెట్లు కొట్టివేయించితిని. ఆసమయమునందే మాయింటిమూలముయొక్క కొన నున్న తొట్టిలో తేనె పట్టుపట్టెను. ఇంటతేనెపట్టుపట్టఁగూడదనియు, అట్లు పట్టుట యశుభసూచకమనియు, దానిని తీసివేయించి దోషపరిహారార్థముగా బ్రాహ్మణులచేత శాంతికర్మ చేయింపవలసినదనియు, ఎల్లవారును వై యట్లే చెప్పిరి. వై యట్లే మొండొడ్డి యెల్లవారిహితబోధలను నిరాకరించి చలింపక చట్టువలె నిలిచితిని. నాతల్లియు ముత్తవయుఁగూడ నాతోఁ జెప్పిచూచిరి గాని యీబండవానితోఁ జెప్పినకార్యము లేదని తుదకు విసిగియూరకుండిరి.

మండలపాఠశాలలోని పని నిలిచిపోయినతరువాత నాకు 1872వ సంవత్సరము జ్యేష్ఠమాసములో కోరంగియను గ్రామమునందుఁ గల యింగ్లీషుపాఠశాలలో నెలకు ముప్పదిరూపాయల జీతముగల ప్రధానోపాధ్యాయత్వము లభించినది. ఆపనికిఁ బోవునప్పుడు మంచిదినముచూచి మంచి ముహూర్తము పెట్టుకొని పొమ్మని యితరులును మావారునుగూడ నన్ను బలాత్కారము చేసిరి. వారి నిర్బంధమును లక్ష్యము చేయక యమావాస్యనాఁడు బైలుదేఱిపోయి పనిలోఁ బ్రవేశించితిని. ఆపాఠశాలకుఁ గార్యనిర్వాహకులుగానున్న యిరువురిలో నొకరు మాతాతగారియొద్ద కొలువులోనుండిన యాతనికుమారుఁడును చుట్టమును సముద్రశుల్కపర్యవేక్షకుఁడును (Sea Custom Superintendent) అగు బలిజేపల్లి నారాయణమూర్తిగారు. పోఁగానే నేను వారియింటనే దిగితిని. అమావాస్యనాఁ డేల బైలుదేఱితివని నన్నాయన యడిగెను. ఈశ్వరుఁడు చేసిన దినములన్నియు సమానముగానే మంచివయినప్పు డేదినమున బైలుదేఱిన నేమని నేను బదులుచెప్పితిని. అందువైని జ్యోతిశ్శాస్త్రవిషయమున మా

యిరువురకును వాదమయ్యెను. ఇట్లీవిషయమునఁ గొన్ని దినములు వితర్కము జరగునప్పటి కాయన యేఁబదియేండ్లు దాఁటిన వృద్ధుఁడే యైనను, ఆయనకు సుముహూర్తాదులయందలి నమ్మకము ముక్కాలుముప్వీసము పోయినది.

1870వ సంవత్సరమునందే "గోదావరీవిద్యాప్రబోధిని" కి నేను వ్రాయుచుంటినని తెలిపియున్నాను. కోరంగికిఁ బోకపూర్వము నేను రాజమహేంద్రవరములో నుండినప్పుడే మచిలీ బందరునందలి పురుషార్థప్రదాయినికి గ్రంథములు వ్రాసి పంపనారంభించితిని. నాపద్యకావ్యముల ననేకులు శ్లాఘించి యాకాలమునందలి వార్తాపత్రికలలో వ్రాసియున్నారు. నేనప్పటికి శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనైషధమును, రసికజనమనోరంజనమును, ముగించి శుద్ధాంధ్రోత్తరరామాయణమును జేయ నారంభించియుంటిని. నా గ్రంథరచనమును గూర్చి యింకొక ప్రకరణమునందు వ్రాయఁదలఁచుకొంటినిగాన దాని నిందు విడిచిపెట్టెదను. కోరంగికిఁ బోయినతరువాతఁగూడఁ బురుషార్థప్రదాయినికి వ్రాయుచునే యుంటిని. నేను రచియింప మొదలుపెట్టిన యచ్చతెలుఁగు సభాపర్వములోని కొంతభాగము బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నముపంతుల వారిచేఁ జెన్నపట్టణములోఁ బ్రకటింపఁబడుచుండిన యాంధ్రభాషాసంజీవనిలోఁ బ్రచురింపఁబడినది. నేనక్కడనున్న కాలములో విశేషపరీక్షులలో నొకటియగు రెండవతరగతి భాషాంతరీకరణపరీక్ష (Translation, Lower Grade) కు 1872వ సంవత్సరము ఆశ్వయుజమాసములో ఇంగ్లీషు తెలుఁగు భాషలయందుఁ బోయి కృతార్థుఁడనైతిని. మొదటితరగతి భాషాంతరీకరణ పరీక్షకుఁ బోవువారు రెండుదేశభాషలను నేర్చియుండవలెను. ఒక్కయల్పాంశము తక్క నే నచ్చటనున్న కాలములో విశేషముగాఁ జెప్పవలసినదేదియు లేదు. నాతల్లికి పిశాచభ్రమ యుండుచువచ్చెనని మొదటిప్రకరణమునఁ జేసి చెప్పితిని. ఆమె కాభ్రమము పూర్ణముగాఁ బోవక మరణకాలమువఱకు నప్పుడప్పుడు కలుగుచునే యుండెడిది. కాని నేను దయ్యములవిషయమునఁ దఱుచుగా సంభాషించుచువచ్చుటచేత 1876వ సంవత్సరమునకుఁ దరువాతమాత్రము

కలుగలేదు. అట్టిభ్రమకలిగినప్పుడు తన్నివారణార్థమై భూతవైద్యుఁ డను వాని నెవ్వనినో పిలిపించి తత్కాలమున కేదో తంత్రము! చేయించుచు వచ్చినంగాని కార్యము లేకుండెను. కోరంగిలోనున్న కాలములో సహితము నామాత కట్టిభ్రమము కలుగుచు నేవచ్చెను. అక్కడివారు గొప్పభూతవైద్యుఁడని నాయొద్ద కొకయోగిని గొనివచ్చిరి. ఆ బ్రాహ్మణయోగి మిక్కిలి కండపుష్టి గలవాఁడు; పూటకు సేరుబియ్యపు అన్నమునకుఁ తక్కువ కాకుండ తినెడువాఁడు; గడ్డమును గోళ్ళను బెంచినవాఁడు; కాలికి కఱ్ఱుపావలు తొడిగి, చేత బెత్తమునుబట్టి, కాషాయవస్త్రములనుగట్టి, నొసట గొప్పకుంకుము బొట్టుపెట్టి, చూచుటకు మహాభయంకరముగా నుండెడివాఁడు; గంజాయి త్రాగెడువాఁడు; ముప్పదికిని నలువదికిని నడిమిప్రాయముగల యాపురుషుని నావద్దకుఁ గొనివచ్చినప్పుడు నాకు మంత్రములయందుఁగాని దయ్యములయందుఁగాని నమ్మకము లేకపోయినను, నే నాతని మాయింట నుంచుకొని భోజనము పెట్టుదుననియు, నాతల్లిదేహము స్వస్థపడినతరువాత మంచి బహుమానము చేసెదననియు, చెప్పితిని. ఆతఁడందున కొప్పుకొని మాయింటఁ బ్రవేశించెను. ప్రవేశించినది మొదలుకొని యతఁడు 'మే' మని స్వవిషయమున బహువచనప్రయోగము చేసికొనుచు, 'నీ' వని యితరులవిషయమున నేకవచనప్రయోగము చేయుచు, గర్వము చూపఁ దొడఁగెను. నేను దాని కోర్చుకొని యూతఁడడిగినదాని నెల్ల స్వల్పమగుటచేత నిచ్చుచువచ్చితిని. అందుపైని నేను దనకు లోఁబడితి ననుకొని యంతకంతె కత్యాశాపరుఁడయి యతఁడు పెక్కు మిషల మీఁద నావద్దనుండి ధనము లాగఁజూచెను. నాతల్లిశరీరము స్వస్థపడినపిమ్మటఁ గాని నేనేమియు నియ్యనని నిరాకరించితిని. అప్పుడతఁడు కన్ను లెఱ్ఱచేసి నావంక క్రూరదృష్టితోఁ జూచెను. నేను భయపడక యూతనియవివేకమును తలఁచినప్పుడు నవ్వు రాఁగా పకపకనవ్వితిని. అందుమీఁద నతఁడు మఱింత రోషము వచ్చినవాఁడయి కాఱులు ప్రేల నారంభించెను. అప్పుడు నేనును పట్టరాని కోపము గలవాఁడనయి చేరువనున్న మాపాఠశాలభటునిచేత మెడ

పట్టించి యాయోగీశ్వరుని వీధిలోనికి గెంటించితిని. అతఁడు దండతాడితభుజం గమువలె రోఁజుచు, నన్ను శపించుచు, ఏమి చేసెదనో చేప్పే వేళకు చూడు మని బెదరించుచు, వేఱొకచోటికిఁ బోయెను. అట్లు పోయి యతఁడొక యింట నొకగది పుచ్చుకొని యలికి ముగ్గు పెట్టి యం దేదోయంత్రము వేసి, ప్రయోగముచేసి నన్ను చంపెదనని పలుకుచు, స్నానముచేసి తలవిరియఁబోసి కొనివచ్చి యుపవాసముతోఁ గూర్చుండి నిష్ఠాపరుఁడై యేదోమంత్రజపము చేయనారంభించెను. అది చూచి నామిత్రులు భయపడి నాయొద్దకు వచ్చి, అట్టియభిచారవేత్తతో తగవులాడుట క్షేమకరము కాదనియు, తమమాట విని యాతనిపాదములమీఁదఁ బడి వేఁడికొని చేసిన యపచారమునకై క్షమార్పణము చేయవలసినదనియు, నాకు హితము చెప్పిరి. వా రెన్నివిధములఁ జెప్పినను వారిమాటలు వినక, ఆమూఢుఁడు నన్నేమి చేయఁగలఁడో చూతమని చెప్పి, వచ్చినవారిని వచ్చినట్లే పంపివేసితిని. ఆయోగి రాత్రివఱకును భోజనము లేక కొబ్బరికాయలనీళ్లు త్రాగి యట్లే యుండి యెంటిగా చీఁకటిలో "హ్రీం" "హ్రూం" అని కేకలు వేయుచుండెను. అతఁడర్ధరాత్రముదాఁక నట్లే యుండి యాహారము లేకపోవుటచేతనో నారికేళజలము పైత్యము చేయుటచేతనో నిద్రమత్తుచేతనో గంజాయిమైకముచేతనో మఱి యేహేతువుచేతనో తూలి క్రిందఁ బడిపోయి, తన్నెవ్వరో త్రోచిపడవేసినట్లు భ్రమించి జడిసికొనెను; భీతిచేత నాతనికి వెంటనే భయజ్వరము వచ్చెను. ఒకరిని జడిపింపఁబోయి తానే జడిసికొన్నట్లు మఱునాటి ప్రాతఃకాలమునఁ దన్నుఁ జూడవచ్చినవారితో నెల్లను నేను శరభసాళ్వమును దనమీఁదఁ బ్రయోగము చేసితినియు, ఆదేవత వచ్చి తాను బంపుచుండిన దేవతనెత్తి యడఁచి తన్నుఁ గ్రిందఁ బడవేసె ననియు, ఆదేవత తన్ను శీఘ్రముగానే చంపు ననియు, ఆ యోగి చెప్పసాగెను. నాకు మంత్రమహిమయందలి విశ్వాసము పోయినతరు వాతనే నాతల్లియొక్కభ్రమను నివారించునిమిత్తమయి నేను శరభసాళ్వ మంత్రము నుపదేశ మయితిని. ఆసంగతి నంతకుఁ బూర్వమే యాయోగి విని

యుండి యిట్లు ప్రమసియుండును. నేను రెండుదినము లుపేక్షించి యూర కుంటినిగాని యతఁ డంతకంతకు బలహీనుఁడయి సంధిలో నన్నే పలవరించు చుండినట్లు విని జాలినొంది, ఆతనిభ్రమ పోఁగొట్టుటకయి యాతనియొద్దకుఁ బోయి నే నేమియుఁ జేయలేదని నమ్మఁ బలికి ధైర్యము చెప్పి, ఆతనిని మా యింటికిఁ గొనివచ్చితిని. ఈ నాలుగుదినములలోనే యేనుఁగువంటి వాఁడు పేనుఁగువంటివాఁ డయి యా దయ్యాలపోతుబ్రాహ్మణుఁడు మాయింటికి వచ్చిననాఁ డరసోలెడుబియ్యపు అన్నము నైనను తినలేకపోయెను. క్రమక్రము ముగా నన్నహితము కలిగి యతఁడు యథాస్థితికి వచ్చుటకు నెలదినములు పట్టి నది. తమమంత్రములయందు పటిమ లేదని యెఱిఁగి ధనార్జనమునకయి మాయ వేషములు వేసి పరులను మోసపుచ్చుచుండువారు సహిత మితరులమంత్రముల యందు పాటవము కలదని నమ్మఁజుండురు. అతఁడు పూర్ణముగా స్వస్థపడిన తరువాత నాతని కొకక్రొత్తబట్ట కట్టఁబెట్టి యొకరూపాయ రొక్కమిచ్చి పంపివేసితిని. శరభసాళ్వమంత్రము నెఱుఁగ నపేక్షించువారు నారాజశేఖర చరిత్రమునందుఁ జూడవచ్చును.

1874-వ సంవత్సరమునం దాషాఢమాసమున నేను కోరంగిలోని పనిని విడిచి, నాస్వస్థలమగు రాజమహేంద్రవరమునకు నాలుగుమైళ్లదూరములో నున్న భవశేశ్వరమునందలి యాంగ్లోదేశభాషాపాఠశాలలో నెలకు రు 44-0-0 ల జీతము గల ప్రధానోపాధ్యాయత్వమునందుఁ బ్రవేశించితిని. ఇక్కడ నున్నకాలములో సహితము బ్రహ్మశ్రీ-కొకొక్కండ వేంకటరత్నము పంతుల వారును వారిపక్షమువారును స్త్రీవిద్యానిషేధవాదులయి, స్త్రీల విద్యకుఁ బ్రతికూలముగా నాంధ్రభాషాసంజీవనిలో వ్రాయుచుండఁగా, నేను వారికిఁ బ్రతిపక్షమును బూని స్త్రీవిద్యావిధాయకవాది నయి వారివాదమును ఖండిం చుచు స్త్రీలవిద్య కనుకూలముగాఁ బురుషార్థప్రదాయినికి వ్రాయుచుంటిని. ఈ వాదప్రతివాదములలో నాయుత్తరములను గొన్నిటిని పద్యరూపమునసహి తము వ్రాసితిని. అప్పటి నాపద్యము లెట్లుండునో తెలియుటకయి యొకలేఖ నుండి కొన్ని పద్యముల నిం దుదాహరించుచున్నాను.—

శా. శ్రీమార్తాండమరీచిరోచి యనఁ గాఁ జెన్నైదివాంధావళిం
బ్రామఁ గ్రాల్పుసుపార్థదాయినిపతీ ! పద్యాళి సంజీవనిఁ
శ్యామాలోకము కెల్ల విద్య వలదం చట్లావధానాహ్వయుల్
తా మిామాసము వెల్లడింపుటలు మోదం బొప్ప వీక్షించితే?

* * * *

చ. మునుపటివారు చెప్పినది మొక్కలపున్మది పూని సర్వముం
గొనఁ జనదంచు నామతముకూడ లవంబును గాదు, కాని యెం
దును మనబుద్ధికూడఁ గడుఁ దూరిచి యూరయుచుంట ముఖ్యమై
చనును హితాహితంబులపసల్ గని దుష్కృత ముజ్జగింపఁగఁ.

* * * *

మ. అయినఁ ముద్దియవిద్దియంగుటిచి యెంచైనం దగం దొంటియా
నయవేదుల్ తగదంచు వాదములు పూనం గంటిమే మీవలెఁ?
దయ మీఅంగను జెప్పఁ డయ్య యలసిద్ధాంతంబు లెంచైన మీ
నయనానందము చేసెనేమొ వినఁగఁ గౌతూహలం బయ్యెడుఁ.

* * * *

ఉ. వింతగ వాద మేల యవివేకులపోలిక? స్త్రీలవిద్య సి
ద్ధాంత మె చేసినారు మనతద్జ్ఞులు పూర్వులు; వేద మొక్కటే
యింతులు చూడఁ గూడ దని రింతె; పురాణచయంబు స్త్రీలకై
యెంతయుఁ జేయుటల్ స్మృతులు నెల్ల పురాణము లొత్తి చెప్పవే.

మనవారు సాధారణముగా యుక్తియుక్తముగాను సప్రమాణముగాను వాద ప్రతివాదములుచేయుటమాని నడుమ వక్తవ్యాంశమును విడిచి యన్యోన్యదూషణమునకు దిగుదురు. స్త్రీవిద్యానిషేధవాదులు స్వవాద దౌర్బల్యమునుబట్టి కాఁబోలును ముందుగాఁ బ్రతివాదిదూషణమున కారంభించిరి. అప్పుడు నేను మ సైరణ వహింపక స్వాభావికాగ్రహమునుబట్టియు యౌవనాహంకారమునుబట్టియు విజిగీషాద్ధురతిశయమునుబట్టియు ద్విగుణముగా దూషణమునకుఁ

ప్రతిదూషణముచేయఁ గడఁగితిని. పంతులవారు ప్రయోగించిన వ్రాక్ప్రహరణము మృదుత్వము కలదిగాక మోటయి పైని బండదెబ్బకొట్టునదిగా నుండెడిది; నాది కొంతమార్దవము కలదగుటచేత వాఁడియయి లోఁతుగాఁ దూటి మనస్సున కెక్కుచ నొప్పి కలిగించునదిగా నుండెడిది. ఆయన కృతివిమర్శనీ సమాజమని పేరుపెట్టి తామే మద్విరచితగ్రంథదోషాన్వేషణమునకు దిగఁగా, నేను గుణాగుణప్రదర్శనీసమాజ మని పేరుపెట్టి తద్విరచితగ్రంథదోషాన్వేషణములకుఁ గడఁగితిని. అప్పుడు క్రొత్తగా మిత్రులు గా నేర్పడిన బయపు నేడి వేంకటజోగయ్యగారు మొదలయినవారు కొందఱు నా కీవాదమువందు సహాయు లయియుండిరి. ఈవాగ్యుద్ధమునందు సహితము నేనే జయమొందితినని యప్పటివార నేకు లభిప్రాయపడినను, అప్పటి నా వ్రాఁతలు చూచిన నిప్పుడు నాకే సిగ్గగుచున్నది. నన్నెంద నెన్ని దూషణములు చేసినను, ఎన్ని పరిహాసములుచేసినను, ఈ కాలమునం దట్టివ్రాఁతలు వ్రాసియుండను. ఇరువురు తగవులాడుచుండఁగాఁ జూచుట పయివానికి వేడుకగానుండునుగాని, శుష్కకలహమును జంపివేయఁ జూడక యేదో పక్షముచేరి వివాదము పెంచుటకే పలువురు ప్రయత్నించుచువచ్చిరి. ఇట్లు ప్రతికామువునను ఘోరవాక్కలహము నడచుచున్నను, పంతులవారును నేనును మనస్సులలో పల ద్వేషము లేనివార మయి పరస్పరసుహృద్భావముతో నుత్తరప్రత్యుత్తరములను జరుపుకొనుచు నే యుండెడివార ము.

1875-వ సంవత్సరమునందు నేను సంక్షేపలేఖన (Precis writing) పరీక్షయం దింగ్లీషునఁ గృతార్థుఁడ నైతిని. ఈపరీక్షనిమిత్తము నేను రాజమహేంద్రవరమునకుఁ బోయి యుండినప్పుడే నా కచ్చటిరాజకీయ శాస్త్రపాఠశాలాధ్యక్షులగు మెట్కాఫుదొరగారితోడి ప్రథమపరిచయము కలిగినది. ఆకాలమునం దాయన తెలుఁగభ్యసించుచుండిరి. అప్పుడు వారి కేదో వాక్యార్థవిషయమున సందేహము కలుగఁగా, ఎవ్వరి నడిగినను తృప్తికరముగా తీర్పు లేకపోయిరఁట. నే నాసందేహమును తీర్పఁగలనని యావఱకు కుప్పస్వామి

శాస్త్రులవారు చెప్పియుండుటచేత, పాఠశాలాభవనములో నేను పరీక్షాప్రశ్నముల కుత్తరములు వ్రాయుచుండగా వారిరువురును గలిసి నాయొద్దకు వచ్చిరి. దొరగారు తమసందేహమును దెలిపినప్పుడు నాకు తోచినసమాధానము చెప్పగా, వారత్యంతసంతుష్టులయి వెడలిపోయిరి. వారి కప్పుడే నాయందు మంచియభిప్రాయము కలిగెను. సంక్షేపలేఖనపరీక్షయందుఁ గృతార్థుడ నగుటచేత నే ననుగతదండధాయి (Sub-Magistrate) పదమున కర్హుఁడనైతిని. రైవిన్యూసోన్నత పదపరీక్ష (Revenue, Higher Grade) కుఁ బోయి జయమొందినయెడల సహాయకరగ్రాహి (Deputy Collector) పదమున కర్హుఁడనయి యుందును. ఆపరీక్షకప్పుడు రెండేపుస్తకములైనను నే నాశాఖయందుఁ బ్రవేశింపఁదలఁచుకోనందున, ఆపరీక్షకుఁ బోలేదు. వ్యావహారికోన్నతపదపరీక్ష (Civil, Higher Grade) యందుఁ గృతార్థుడ నైనయెడల, మొదటితరగతి న్యాయవాదిత్వమునకును అనుగతన్యాయాధిపతి (Sub Judge) పదమునకునుగూడ నర్హుఁడనయి యుందును. న్యాయవాదిని గావలెనని తలంపు గొనియున్నప్పు డాపరీక్ష కొకసారి పోయినను, తరువాత నామిత్రులైన న్యాయవాదులు కొందఱు తమపనిలోను నిజమైన స్వతంత్రత లేదనియు, అందు న్యాయముగాఁ బ్రవర్తించి ధనార్జనము చేయుట యసాధ్యమనియు, తాము స్వయముగా సాక్షుల కసత్యము బోధింపకపోయినను సత్యము కానట్లు తెలిసియు సత్యమయినట్లు వాదింపవలసియుండుననియు, చెప్పినందున న్యాయవాదిపదమునందును బోఁత పుట్టి రెండవసారి యాపరీక్షకుఁ బోవమానుకొంటిని. ఏపనియు లేక స్వతంత్రజీవనము నైనను చేయవలెను, లేదా పాపకార్యముల కంతగా నవకాశము లేని యుపాధ్యాయత్వమునం దైనను ఉండవలెను, అని నే నప్పుడు నిశ్చయము చేసికొంటిని.

మొట్టమొదట స్త్రీవిద్యామండనవాదము నన్యపత్రికాముఖమున నే జరపుచు వచ్చినను, నాయూహలను లోకమునకు వెల్లడించుటకయి స్వకీయమైన వృత్తాంతపత్రికయొకటి యుండుట యుక్తమని భావించి, 1874-వ సం

వత్సరము ఆశ్వయుజమాసము నుండి "వివేకవర్ధని" అను నామముతో నాలుగు పెద్దపుటలు గలయొకచిన్న మాసపత్రికను తెలుఁగునఁ బ్రకటింప నారంభించితిని. ఆకాలమునందు మాగోదావరి మండలములో దొరతనమువారిది తక్కువేఱు ముద్రాయంత్రము లేకపోవుటచేత నాపత్రిక నప్పుడు చెన్నపురిలో బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులవారి సంజీవనీముద్రాక్షరశాలయందు ముద్రింపింప నారంభించి, అక్కడ యుక్తకాలమునందు పత్రిక వెలువడకపోవుటచేత మూడుమాసము లైనతరువాత శ్రీధరముద్రాక్షరశాలకు మార్చి పత్రికను ద్విగుణముచేసి 17 పుటలు గలపుస్తకరూపమునఁ బ్రకటింప మొదలు పెట్టితిని. మాపత్రికాముఖమునకు తిలకముగాను పత్రికానిర్వహణమునందు మాకు మార్గప్రదర్శకముగాను ఉండుటకయి,

క. ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తనమనంబునకగుఁ దా
నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మపదముల కెల్లన్.

అను భారతనీతివాక్యరత్నమును మేము మాకు మూలసూత్రమునుగాఁ గైకొంటిమి. మాపత్రికయొక్క నామధేయమువలనను మేము గైకొన్న పురస్కృత వాక్యమువలనను మా పత్రికోద్దేశ మెల్లరకుఁ దెల్లము కాఁదగి యున్నను, చతుర్థమాస పత్రికాదియందు నన్నుఁగూర్చియు నాపత్రికనుగూర్చియుఁ బ్రకటించుకొన్న పద్యములవలన మఱింత స్పష్టమగునని దాని నిందు క్రిందఁ బొందుపఱుచుచున్నాను.

సీ. బ్రాహ్మణుండను హూణభాష నేరిచి యందు
నేఁ బ్రవేశపరీక్ష నిచ్చినాఁడ।
నాంధ్రమున నొకింత యభిరుచిగలవాఁడ
దేశాభివృద్ధికి లేశమైనఁ।
బ్రాలుమాలక పాటుపడ నిచ్చఁగలవాఁడఁ
గవితాపటిమఁ గొంత గలుగువాఁడ।

నోపిక సర్వజనోపయుక్తములైన
విషయమ్ములును నీతివిషయములును।
సులభశైలి నందఱకును దెలియునట్లు
కఠినసంధులు లోనుగాఁగలవి విడిచి।
వ్రాయుదు నొకప్పు డన్యదేశీయములును
లోనుగాఁ గలవానినిఁ బూనికూర్తు

ఈప్రతికాప్రకటనమునందు నాయుద్దేశములు భాషాభివృద్ధియు దేశాభివృద్ధియు ముఖ్యముగా రెండు. నే నేర్పఱుచుకొన్న భాషాభివృద్ధి మార్గము తెలుఁగుభాషలో మృదువైన సులభశైలిని సలక్షణమైన వచనరచన చేయుట; దేశాభివృద్ధిమార్గము జనులలోఁగల దురాచారదుర్వర్తనములఁ బాపియు వృద్ధిపద్ధతులను జూపియు వారినధిక నీతిమంతులనుగాఁజేసి దేశము నున్నతస్థితికిఁ దెచ్చుటకయి శక్తివంచన లేక పాటుపడుట. దేశాభివృద్ధి కలుగుటకయి విద్యావిషయమునను, వ్యవహారవిషయమునను, కులాచార విషయమునను, నీతి విషయమునను, మతవిషయమునను నానాముఖములఁ గృషిచేయవలయుననియేకాని యొక్క రాజ్యాంగవిషయములయందే పనిచేయుట నాయుద్దేశము కాదు. మానవదేహములోని కరచరణాదిసమస్తావయవములును యథాప్రమాణముగా పెరుగుటయే వృద్ధికాని యొక్కతలయో కాలో యత్యధికముగా పెరుగుట వృద్ధికాక రోగమయినట్లే దేశవిషయములోఁగూడ జనులు నీతిమతకులాచారాదులైన సమస్తాంగములయందును సమానముగా నభ్యున్నతి నొందుటయే వృద్ధిగాని యితరాంగములకు భంగము కలుగునట్లుగా నొక్కరాజ్యాంగముల యందేగాని యొక్క బుద్ధిప్రచారమునందేగాని యుత్కృష్టము నొందుట క్షేమకరమైన దేశాభివృద్ధికాదని నాయభిప్రాయము రాజ్యాంగవిషయమున నెక్కడనో దూరమున నున్న పరిపాలకులను వారిశాసనములను దూషించుటకంటె సమీపముననుండి రాజశాసనములను నడుపువారి దోషములను వెల్లడిచేయుట యధికప్రయోజనకరమని నానమ్మకము. దొరతనమువారికిఁ జెల్లింపవలసిన నేల

పన్నుల మొత్తమునకంటె నీరిచ్చెడు రాజపురుషుల కియ్యవలసిన లంచముల మొత్త మెక్కువయినప్పుడు నేలపన్ను కొంచెము తగ్గింపఁబడిన మాత్రమున వే కాపుల కేమి మేలిమి కలుగఁబోవును? వ్యాజ్యపు మొత్తమునకంటె న్యా యాధిపతికి సమర్పింపవలసిన యుపాయనమే యధికమయినప్పుడు వాది యభి యోగపత్రమునకుఁ బెట్టవలసిన ముద్రకాగితముల మూల్యపరిమితి తగ్గింపఁబడిన మాత్రముననే గెలుపొందియు నతఁడేమి లాభ మనుభవింపఁ గలుగును? చేసిన యపరాధమునకయి శిక్షా స్మృతినిబట్టి కట్టవలసిన ధనదండనమునకంటె దోషిని దండింపక విడుచుటకును నిర్దోషిని దండించుటకును దండవిధాయి స్వీకరిం చెడు ముడుపే యెక్కువయినప్పుడు దండశాసనములయందు మంచిమార్పులు కలిగింపఁబడిన మాత్రముననే మానప్రాణరక్షణము కలవారయి ప్రజలెట్లు సుఖ మనుభవింపఁ గలుగుదురు? ఆకాలమునందు రాజకీయోద్యోగులలో లంచ ములు పుచ్చుకొనుట సర్వసాధారణము; పుచ్చుకొనకుండుట మృగ్యము. లంచము తప్పుగాక యుద్యోగధర్మమనియె యెల్లవారినమ్మకము. కాఁబట్టి రాజకీయోద్యోగులలోని యీ యక్రమమును మాన్పఁ బూనుట మా పత్రికో ద్దేశములలో నొకటి. లంచము లిచ్చెడు ప్రజలలోను పుచ్చుకొనెడి యధికా రులలోను నీతిగౌరవము వర్ధిల్లక లంచము లడఁగవు. కాఁబట్టి జనులలో నీతి మానమును వృద్ధిచేయుట యిం కొక యుద్దేశము. వేశ్యాగమవాదులు దురా చారము లని కులములో భావింపఁబడకుండునంతవఱకు నీతి యెట్లు తలయెత్తి వర్ధిల్లఁ గలుగును? కాఁబట్టి కులాచారములను చక్కఁబఱుపఁ బూనుట మఱి యొక యుద్దేశము. తులసీ రుద్రాక్షమాలాది బాహ్య చిహ్నధారణమునకంటె సత్ప్రవర్తనము మతమున కధికావశ్యకమని జనులలో విశ్వాసము కుదురువఱి కును మతము పరిశుద్ధమయి దురాచారనివారకము కానేరదు. కాఁబట్టి పరి శుద్ధమత సిద్ధాంతములను బోధించుట వేఱొక యుద్దేశము. ఇట్టిసదుద్దేశము లతో మావివేకవర్ధని మొదట వెలువడినది. ఆస్తిక్యము, వివేకము, సత్యము, ఆహింస, మొదలైనవియే మొదటిపత్రికలయందు వెలువడిన యుపన్యాసములు.

• •

నే నప్పటికే బహుదేవతారాధనమును విడిచి యేకేశ్వరోపాసనమును బూనిన వాఁడనై యుంటిని. వివేకవర్ధని మొదటి మూడు పత్రికలనుండియు వరుసగా వొక్కొక్కటిచొప్పునఁ గైకొనఁబడిన యీక్రిందిపద్యములవలన నాపరిశుద్ధాస్తికభావము తేటపడవచ్చును—

సీ. అక్ష్యాదిబాహ్యేంద్రియాగోచరుండయి
యాత్మస్వరూపుఁడై యలరువాఁడు।
సచరాచరంబైన సర్వసృష్టికి నాది
కారణుండయి చాలఁ గ్రాలువాఁడు।
చుట్టశిక్షణమును శిష్టరక్షణమును
నాత్మకృత్యములుగ నమరువాఁడు।
సర్వజ్ఞుఁడయియుండి జనులెందుఁ గావించు
సుకృతదుష్కృతములఁ జూచువాఁడు।
నిత్యుఁడీశ్వరుఁడభవుండు నిర్మలుండు
నాదుపత్రికారత్నంబు నాదరమునఁ।
బ్రబలఁగాఁ జేసి యెల్లెడ వాసి కెక్కి
నించు కంతదయ ననుగ్రహించుఁ గాత!॥

సీ. ఎవ్వనియిచ్చనై నెల్లజగమ్ములుఁ
గలుగుచు నెలయుచుఁ బొలియుచుండు।
నెవ్వనికట్టడి నేప్రొద్దు విడువక
విన్న న తీక్ష్ణలు ప్రేలుచుండు।
నెవ్వనిగొనముల నెంతవలంతులుఁ
గడముట్టఁ దెలియంగఁ గానకుందు।
నెవ్వనియానతి నించుకైనను మేర
మీఱిక సంద్రముల్ మించి నిలుచు!

నెవ్వఁ డాకసంబున నేల నెల్లనీళ్ల
మెలఁగు పులుఁగుల మెఁగముల మీలఁగములఁ।
దగినయోఁకెంబుఁ గలిగించి నెగడఁ జేయు
నట్టిదేవర మమ్ముఁ జేపట్టుఁ గాత!॥

సీ. తనకృపారసవృష్టి దాసుల తాపంబు
లణఁగించి నెగడించుఘనుఁ డెవండు।
తనదివ్యతేజంబునను భక్తజనతఘో
నిచయంబు మాయించునినుఁ డెవండు।
తనశీతలాలోకమునఁ గువలయమును
వెలయించుచల్లనివేలు పెవఁడు।
తనజగద్వ్యాపకత్వంబుమై లోకాళిఁ
బాలించునలజగత్పాణుఁ డెవఁడు।
అట్టిపరమేశ్వరుండు దయాసముద్రుఁ
డాదరాయత్తచిత్తుఁడై హృన్మెసఁగ।
మాదు విన్నప మాలించి మఱచిపోక
మమ్ము ననిశమ్మును భృశమ్ము మనుచుఁ గాత!।

లంచములు తగవన్న, రాజకీయోద్యోగులకుఁ గోపము; వేశ్యాంగనాసంగము నీతి గాదన్న, శృంగారనాయకులకుఁ గోపము; పూర్వాచారమును మార్చుకోవలెనన్న, పామరజనులకుఁ గోపము; నీతిమాలిన బాహ్యవేషములు మతవిరుద్ధములన్న, ఆచార్యపురుషులకుఁ గోపము. మాపత్రికోద్దేశమును నిష్కంకముగా నిర్వహింపవలసినచో నిన్ని కోపములను సరకు చేయకుండవలెను. తన మీఁదఁ బడినయీభారమును మావివేకవర్ధని కొంతవఱ కయినను నిర్వహింపఁ గలిగినదో లేదో ముందుముందు చెప్పఁబోయెడు దానినిబట్టి మాచదువరులే తమకుఁ దోఁచినయభిప్రాయముల నేర్పఱుచుకొందురు గాక!

స్త్రీవిద్యనుగూర్చి యాంధ్రభాషాసంజీవనిలోను పురుషార్థప్రదాయినిలోను వాదప్రతివాదములు నడచుచుండినట్లు ముందే చెప్పఁబడెనుగదా. స్త్రీ

విద్యా విషయక ఖండనవాద మాంధ్రభాషాసంజీవనిని విడిచిపెట్టక యుండే నెగడుచున్న ను మండనవాదము మాత్రము పురుషార్థప్రదాయినినుండి తరలివచ్చి వివేకవర్ధనిని జేరినది. పత్రికాముఖమున నిట్లు మాటలపోరాటము జరగుచుండఁగా దానివాసన ధవళేశ్వరమునందలి మహాజనులనుగూడ సోఁకి శీఘ్రముగానే యీవాదమును ఫలోన్ముఖమునకుఁ దెచ్చినది. నేను ధవళేశ్వరమునందు సభలు చేసి బాలికావిద్యాభ్యాసమువలని లాభములనుగూర్చి పలుమాఱు ప్రసంగించుచు వాఁగా, మొదట వృద్ధఘటములలోఁ గొంత ప్రాతికూల్యము పొడచూపినను క్రమక్రమముగా నడుగంటిపోయి కడకక్కడిప్రముఖుల కనేకులకు బాలికలకు విద్య యావశ్యక మన్ననిశ్చయము కలిగెను. కర్తవ్యతావిషయమున దృఢనిశ్చయము కలిగినతరువాత కార్యారంభమునకు తడవుపట్టదుగదా. అందుచేత నక్కడిప్రముఖు లందఱును తమలోఁ దాము చందాలు వేసికొని, 1874-వ సంవత్సరము సెప్టెంబరు నెలలో నొక బాలికాపాఠశాలను స్థాపించి దానికి బ్రహ్మశ్రీ మల్లాది అచ్చన్న శాస్త్రులవారిని ప్రధానోపాధ్యాయులనుగా నేర్పఱిచిరి. మ-రా-శ్రీ దాసరి రామన్న నాయఁడుగారు నెలకు నాలుగు రూపాయలచొప్పునను, ద్రోణంరాజుకృష్ణయ్యగారు రెండురూపాయలచొప్పునను, గాదిరాజు ప్రకాశరావుగారు మొదలయినవారు రూపాయలచొప్పునను చందాలువేసిరి. అప్పుడట్లు చందాలతో స్థాపింపఁబడిన యాబాలికాపాఠశాల తరువాత స్థానిక సంఘమువారి సంరక్షణమునకుఁ బాత్రమయి యిప్పటికిని నవిచ్ఛిన్నముగా జరగుచున్నది. పురుషులలో సహితము విద్య యత్యల్పముగా నుండిన యాకాలములో నొకచిన్నగ్రామములోనివారు చందాలు వేసికొని పాఠశాలను స్థాపించిగనుట కొంత వింతగానే తోఁచవచ్చుఁగాని సత్కృత్య ప్రభావమును దలఁచినప్పుడసాధ్య మేదియుఁ లేదు.

స్త్రీవిద్యయొక్క యావశ్యకమును గూర్చియు బాలికాపాఠశాలాస్థాపనమును గూర్చియు మొదట సమకూర్పఁబడిన యాసభలే తరువాత మతవిషయములును నీతివిషయములును దేశక్షేమాభివృద్ధులకు వలయు నితరవిషయము

లును మాటూడుచుండుటకై యొకస్థిరమయిన సమాజముగా నేర్పడి నే నక్కడ మన్నంతకాలమును ప్రతిభానువారమునాఁడును సభలు జరగుచు వచ్చినవి.

నే నప్పుడు పద్యములను వచనమువలెనే యాశుధారగాఁ జెప్పఁగలి గెడివాఁడను. అందుచేత ధవళేశ్వరములోని నామిత్రులు కొందఱు నన్ను ష్టా వధానము చేయవలసిన దని కోరిరి. వారికోరిక నంగీకరించి నేను కాపురమున్న వీణమువారిలోపల నొకదినమున కతిపయమిత్రబృందసమక్షమున అష్టావధా నము చేసితిని. నా కది ప్రథమప్రయత్న మే యైనను, మాచినమిత్రుల నద్భుత ప్రమోదములపాలు చేసినది. అష్టావధానవార్త [illegible] దంతట వ్యాపింపఁగా, ఆయూరనున్న యుద్యోగస్థులు మొదలయినవా రందఱును తమకుఁ దెలియనందునఁ దా మాదినమున [illegible] పరుపింప లేదనియు నింకొ కసారి యష్టావధానమును బహిరంగస్థలములో జేసి చూపవలసినదనియు, నన్నుఁ బ్రార్థించిరి. వారిమాట తీసివేయలేక మఱియొకదినమున మాస్వగృహమం దిరమునఁ జేసెదనని చెప్పితిని. ఆసంగతి యెట్లో రాజమహేంద్రవరమువఱ కును వ్యాపించి యప్పుడు (1874-వ సంవత్సరమున) నామిత్రులగు బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవశాస్త్రిగారిచేత నిట్లు త్తరము వ్రాయించినది.—

"గీ. రాజమాన్యులు మతి రాజపూజితగుణు। లాంధ్రగీర్వాణకవితావిహార కందు। కూరి వీరేశలింగముగారి కడకు। లీల ధవళేశ్వరంబున స్కూలులోన.

క. అష్టావధాన మేమో। తుష్టిని మీ రందుఁ జేయుదురటంచును నా యిష్టసఖునిచే వింటిని। స్పష్టము గాఁ దెలియఁజేయవలయుం జుండీ."

నేను సంస్కృతమునందుఁగూడ ననుష్టుప్శ్లోకములు చేయ నారంభించితిని గాని నా కాభాషయందలి పాండిత్య మత్యల్పమయిన దని భావించి తరు వాత మానివేసితిని. మొదటి మాయిరువురకును పద్యరూపమునసే యుత్తర ప్రత్యుత్తరములు నడచెడికాలములో నే నాయనకు వ్రాసిన యొక యుత్త రమునందు రెండుసంస్కృతశ్లోకములు చేసి వేసినందున పయిపద్యములోని భ్రమ యాయనకుఁ గలిగినది. నేను జేసిన సంస్కృతశ్లోకములు కొన్ని మధ్యే

రచితబ్రాహ్మవివాహమునం దున్నవి. చేసిన వాగ్దానప్రకారముగా నిర్ణయింపఁ బడినదినమున మాపాఠశాలామందిరమునం దష్టావధానమును మొదటిసారి కంటెఁ గొంచెము హెచ్చుగాఁ జేసితిని. అప్పుడు చేసిన యవధానములివి—

1. కవిత్వము, 2. వ్యస్తాక్షరి, 3. నిషేధాక్షరి, 4. సమస్యాపూరణము, 5. చతురంగవినోదము, 6. చీట్లాట, 7. సంభాషణము, 8. పుష్పపరిగణనము. కవిత్వము పదిమందికి వారువారు కోరినపద్యములో కోరినవిషయమునుగూర్చి యొక్కొక్కయక్షరము చొప్పున విడిచినయక్షరమును మరల నడుగకుండఁ జెప్పితిని. ఆంధ్రగీర్వాణభాషలలో ముప్పదిరెండేసి యక్షరములకు మించని పద్యభాగమును శ్లోకమును విడికాగితములమీఁద వ్రాయించి, అక్షరములపైని వరుసయంకెలు వేయించి, కత్తరించిన ముక్కలను కలిపివేసి కవిత్వము చెప్పునప్పుడు నడుమనడుమ నేదో యొకముక్క నిచ్చుచు రాఁగా కడపట నన్నిటిని జేర్చి మనసులో వరుసగా కూర్చుకొని వారిచ్చినవాక్యములను జదివి రెండు భాషలలో వ్యస్తాక్షరి చెప్పితిని. చరణమొకటికి రెండేసితావులలో వారు నిషేధించిన యక్షరములు విడుచుచు వచ్చి యొక్కొక్కయక్షరము చొప్పునఁ జెప్పి పద్యమును పూరించితిని. వారు సమస్యగా నిచ్చిన పద్యపాదమున కనుగుణముగా నర్థము వచ్చునట్లాలోచించి యష్టావధానమధ్యమున నొక్కొక్కచరణము చొప్పునఁ బద్యము చేసి సమాస్యాపూరణము గావించితిని. ఈనడుమనే యింకొకమిత్రునితో చతురంగ మాడు చుంటిని; నడుమ నడుమ బంటునో మంత్రినో గుఱ్ఱమునో యేనుఁగునో రాజునో శకటమునో త్రోయుచు నేదో యెత్తువేయుచుండుటతప్ప చతురంగక్రీడయందు నా కేది యు కష్ట మగపడలేదు. చీట్లాటయు నిట్టిదేగాని వచ్చినపట్లలోసిసంఖ్య లెక్కపెట్టుటలో నించుక కష్టమున్నది. నే నొక్కయాటలోను లెక్క తప్పఁబెట్ట లేదుగాని నాయెదుటిపక్షువారు వినోదము చూచుసందడిలో లెక్క మఱచిపోవుచువచ్చిరి. మధ్యమధ్య జరిగిన సంభాషణములో నెదు టివా రడిగినప్రశ్నలకు నేను సదుత్తరము లిచ్చుచు వచ్చితిని. ఈపను లన్ని

యుఁ జేయుచుండిన కాలములోనే నావెనుక నొకరు కూరుచుండి నావీఁపు మీఁద నప్పుడప్పు డొకపువ్వు వేయుచురాఁగా, ఆపుష్పములసంఖ్యయు సరిగానే చెప్పితిని. ఈపనియంతయు ముగియుటకు రెండుగంటల కాలము పట్టినది. అష్టావధానము చేయఁగలుగుట ధారణాశక్తిచేత ననుకోక సామాన్యజనులు మంత్రశక్తియని భ్రమించి, కాదని నామిత్రులు చెప్పినను నమ్మక, నాకుచ్ఛిష్టగణపతి యుపాసన యున్నదని నేను గోఁచి పెట్టుకొంటినో లేదోయని నావెనుకకువచ్చి కొందఱు చూడసాగిరి. ఇది జరిగినతరువాత రాజమహేంద్రవరములోని మిత్రులక్కడఁగూడఁ జేయవలసినదని నన్నడిగిరి. అందుచేత నే నొకభానువారమునాఁడు రాజమహేంద్రవరమున విశాలమయిన మాయింటిచావడిలోనే యష్టావధానము చేసితిని. నే నష్టావధానము చేయుదునన్న వృత్తాంతము పట్టణములోఁ దెలిసి జనులు గుంపుగుంపులుగా వచ్చి మూఁగఁ జొచ్చిరి. అప్పుడు తావు చాలక మావీధితలుపులు మూసివేయవలసి వచ్చినది. అష్టావధానము ముగిసినతరువాత తలనొప్పి వచ్చి యారాత్రి శేషమెంతో బాధపడితిని. ఊరక పామరుల వేముకకొఱకుఁ దక్క దీనివలన లోకమునకుఁ గాని నాకుఁగాని నిజమైనప్రయోజనము లేదని భావించి, తరువాత నెంద ఱెన్నివిధములఁ బ్రార్థించినను మేదస్సునకు వేదనాకరమైన యష్టావధానమును జేయ మానితిని.

మావివేకవర్ధని తన కాఱుమాసములు వచ్చినది మొదలు గొప్పవారిలోని దుర్నీతిని మాన్పుటకయి ప్రయత్నింప నారంభించినది. అప్పుడు మామండలన్యాయసభలో న్యాయవాదిగా నుండినవా రొక రొక వేశ్యకు కన్నెతికము చేయఁగా, వివేకవర్ధని దానిని ప్రకాశపటీచి యాఘమును సిగ్గుపడునట్లు చేసినది. ఆరసికపురుషుఁ డప్పటి కేమియుఁ జేయలేకపోయినను తన్నవమాన పటీచినందునకు మనస్సులో ద్వేషము వహించి పగ తీర్చుకొనుటకయి సమయముకొఱకు వేచియుండెను. అట్లు ప్రతీక్షించుచుండిన సమయము సహిత మాపయినెలలోనే తటస్థించెను. యోగినిగాను భక్తురాలుగాను నుండి యొక

సంపన్నగృహస్థునిచేత పూజింపఁబడుచుండిన యొకయామె తా నొక యేకా దశినాఁడు బొండెతో స్వర్గమునకుఁ బోయెదనని చెప్పి యానాటిరాత్రి యె వ్వరును జూడకుండఁ బోయి గోదావరిలోఁ బడఁబోయెను. మహానుభావులని పేరు పడయుటకయి కొంద ఱాత్మహత్యకయిన సాహసింతురుగదా. గోదా వరియొడ్డున పడవమీఁదఁ గూర్చున్న యతఁ డొకఁడు చూచి యామెను బట్టు కొని లోఁతునీటిలోనుండి దరి కీడ్చుకొని వచ్చి యింటికడఁ జేర్చెను. ఈసం గతి నుపవిలేఖకుఁ డొకఁడు వివేకవర్ధనికి వ్రాసెను. ఆలేఖ ప్రకటింపఁబడఁ గానేకన్నెటికముచేఁ బ్రసిద్ధికెక్కిన మాన్యాయవాదిగా రాయోగినియందు భక్తితాత్పర్యములుగల పూర్వోక్తసంపన్నగృహస్థునిపక్షమున తమకాయుప విలేఖకునిపేరు వెంటనే తెలుపవలసిన దనియు లేనియెడల మానసష్టమున కయి యభియోగము తేఁబడుననియు నాపేర వ్రాసిరి. ఉపవిలేఖకుని పేరు తెలుపుటకు వలనుపడదని బదులు వ్రాసి, అభియోగము తెచ్చెడుపక్షమున స్వసంరక్షణార్థమయి యావ్యవహారమును బుజువు పటుచుటకు వలయుసా క్ష్యమును సమకూర్చితిని. వ్యవహారమునకు దినమెడల సత్యము బయలఁబడు నని భయపడి ప్రతిపక్షులభియోగము తేక యూరకుండిరిగాని తన్మూలమున ధవ ళేశ్వరములో నున్న యాసంపన్నగృహస్థునిమిత్రులకును నాకును వైమనస్యము సంభవించెను.

నేను ధవళేశ్వరములో నున్న కాలమునం దనఁగా 1875వ సంవత్సరము జూలయి నెలలో బసవరాజు గవర్రాజుగారు రాజమహేంద్రవరమునుండి నాయొద్దకు వచ్చి తాము నూతనముగా స్థాపింపఁబోవుచున్న "రాజమహేం ద్రవర దేశాపాఠశాలాసమాజ" (Rajahmundry Provincial School Club) ప్రారంభదినమున నన్నక్కడకు రమ్మని యాహ్వానముచేసిరి. ఆయన రాజమహేంద్రవరములో మావీధినే నివసించువా రయినను, మాయిరువుర పెద్దలకును మైత్రియు బాంధవమును గలిగియున్నను, వీధిలో నొండొరులను జూచుచుండుటయేకాని మాకంతగా పరిచితిలేదు. ఆప్రథమసందర్శనదినము

మొదలుకొని మూయిరువురకును స్నేహ మారంభ మై దినదినాభివృద్ధి నొందుచు రాఁగా, ఆయన యావజ్జీవనమును నాతోడిబద్ధసఖ్యు గలవారయి నేను బూనిన సమస్తకార్యములయంచును నాకు సహాయులయి నాకుడిభుజమువలె నుండెడివారు. ఆయన యప్పటికి ప్రథమశాస్త్రపరీక్షయంచుఁ గృతార్థులయి యీనూతనసమాజమునకు కార్యదర్శిత్వము వహించిరి. ఆసామాజికులయొక్క ముఖ్యోద్దేశములు నీతివిషయములనుగూర్చి ప్రసంగించుటయు నుపన్యసించుటయు తా మాప్రకారముగా నడుచుకొనుటయు నితరుల నారీతిని నడిపించుటయు నయి యున్నవి. నే నాసమాజములో నొక సామాజికుఁడనుగాఁ జేరి, 1875-వ సంవత్సరము ఆగష్టునెల 15-వ తేదిని "ఐకమత్యము" నుగూర్చి యుపన్యసించితిని. నాఁడు మొదలుకొని తప్పక ప్రతిభానువారము నాఁడును మధ్యాహ్నము మూడుగంటలకు ధవళేశ్వరమునుండి నాలుగు మైళ్లు రాజమహేంద్రవరమునకు నడచిపోయి సాయంకాల మాఱుగంటలకు సభ ముగిసినతరువాత మరల నొంటిగా ధవళేశ్వరమునకు నడచిపోవుచుండెడివాఁడను. జనోపయుక్తములైన సభలన్న నాకప్పుడంత యుత్సాహజనకములుగా నుండెడివి.

లౌక్యాధికారధూర్వహులయి యున్న వారిదుష్ప్రవర్తనములను వెల్లడి చేయుచు వచ్చుటచేత నాకు విరోధు లంతకంత కెక్కువ కాఁజొచ్చిరి. ఆకాలమునందు వేశ్యాప్రియులసంఖ్య మేర మీఱి యుండెను. ఆవిషయమయి నేను పత్రికలో మొట్టమొదట పరుషము కాకుండ వ్రాసినదానిలోనికొన్ని పంక్తుల నిట నుదాహరించెదను జూడుఁడు—"ఈకాలముననో జారిణీసంభోగమే సత్కృత్యమని కొనియాడఁబడుచున్నది; కట్టుకొన్న యాలిని దుఃఖపెట్టి, పరాంగనలఁ గవియువారు గర్వాణీయులుగా నెన్నఁబడకున్నారు; మఱి లంజెలు లేనివారు పెట్టమనుష్యులే కారని గణింపఁ బడుచున్నారు; మీఁదు మిక్కిలి యేకభార్యావ్రతస్థులు పురుషులే కారనియు, నపుంసకులనియుఁ బరిహసింపఁబడుచున్నారు. ఎల్లరచే గొప్పవారని గౌరవింపఁబడుచున్న ధనికులయిన యధికారస్థులే వేశ్యలకింటిబంటు లయి, వారికి వశవర్తు లయి, యా

భోగముచానల నాశ్రయించినవారినే గారవించుచుండుటచేత నాధనికుల యను గ్రహము నపేక్షించి వారివలన బాగుపడఁ దలఁచి యాశ్రయించుచున్న వారందఱును ఆచెడుపడఁతుకలయడుగులకు మడుగు లొత్త వలసినవారు గానున్నారు"—ఈవ్రాత యిప్పుడు కొందఱి కతిశయోక్తిగా తోఁచవచ్చు నేమోకాని యప్పు డది మారాజమహేంద్రవర విషయమున స్వభావోక్తి యనుట కణుమాత్రమును సందేహము లేదు. అప్పటి వేశ్యావలంబులగు మహాపురుషుల నిచ్చటఁ బేర్కొనుట యనావశ్యకము. అప్పుడు న్యాయాధిపత్యము మొదలగు మహోన్నతపదములయం దున్న మనవారందఱు నించుమించుగా వేశ్యాదర పరాయణులయి యుండిరని చెప్పుటయే మనప్రస్తుతాంశమునకుఁ జాలియుండును. లౌక్యాధికారధురీణులయి యున్నవారితో పనిలేనివారెవ్వరోకాని యుండరు. ఆయధికారులయిండ్లకు స్వకార్యార్థము పోయినప్పుడు వేశ్యల నుంచుకొన్నవారి కెక్కువ గౌరవము; ఉంచుకోనివారికి తక్కువ గౌరవము. న్యాయసభలలో సహితము వారకాంతావల్లభులైన న్యాయవాదులవాదమునం దాదరము; కేవలకులకాంతావల్లభులైన న్యాయవాదుల వాదమునం దనాదరము. అందుచేత ప్రభుసమ్మానముచే ధనార్జనముచేయ నపేక్షించిన న్యాయవాదు లనేకులు వేశ్యలను జేరఁ దీయవలసినవారయిరి. కొన్ని సమయములయం దీయధికారులే శ్లాఘనపూర్వకముగా నొకొక్కవేశ్య నొకొక్కన్యాయవాది కనుగ్రహించుచు వచ్చిరి. అందుచేత మారాజమహేంద్రవరములోనున్న వేశ్యలు చాలకపోఁగా, పడపుపడఁతులకయి ప్రసిద్ధిపడసిన రామచంద్రపురము మొదలైనగ్రామములనుండి క్రొత్తవేశ్యలు రప్పింపఁబడిరి. ఆకాలమునందు రాజమహేంద్రవరములో పాఠశాల యనఁగా వేశ్యలచదువుకూట మనియే యర్థము. వేశ్యలన్నత్తగీతాదులకై పెట్టింపఁబడిన పాఠశాల లప్పు డాపురవరమునం దెన్నియోయుండెను. వేదపాఠశాలలకును శాస్త్రపాఠశాలలకును చిల్లిగవ్వ యియ్య నొల్లని శుద్ధశ్రోత్రియులు సహితమధికారుల మెప్పునకయి యీవేశ్యలపాఠశాలలకు నెల కయిదులు పదులు

రూపాయలు చందా లిచ్చుచుండిరి. ఈ బోగము మేళములు తమతమ పేరు లతో వ్యవహరింపఁబడక—నాయుఁడు గారి మేళము,—పంతులు గారి మేళము,—శాస్త్రి గారి మేళము, అని పిలువఁబడుచుండెను. ఎవ్వరి యింటనైన శుభకార్యము వచ్చినపట్టును, ఈప్రముఖులు తమతమ మేళములను బెట్టవలసినదని సందేశములను బంపుచుండిరి. పత్రికావిలేఖిత్వము వైని బడినందున, ఇట్టిబల వంతుల కప్రియముగా నీదుర్వ్యాపారమునుగూర్చి పలుమాఱు వ్రాయవలసి వచ్చినది. కొన్ని సమయములయం దాప్రముఖులు దురాగ్రహావేశపరవశు లయి పత్రికను గొనవలదని చందాదారులతోఁ జెప్పియు, దూషణోక్తులు పలికియు, నన్నేమో చేసెదమనియు చేయించెదమనియు బెదరించియు, నానావిధముల నన్ను నాపూనికనుండి మరలింపఁ జూచిరి గాని యీశ్వరానుగ్రహమువలన వారికోరికలు సఫలములయినవికావు. ఒక్కటితక్క వేశ్యలపాఠశాలలన్నియు నల్పకాలములోనే తీసివేయఁబడినవి. దురభిమానముచేత నిలుపఁబడిన యీ యొక్కపాఠశాలయు వేశ్యలమూలమునఁ దదభిమానికి సంభవించిన యాపద వలన నశించినది. పొరుగూళ్ళనుండి వచ్చినవేశ్యలు తమప్రవాసక్లేశమును విడిచి మరల స్వగ్రామములకుఁ బోయి సుఖింపవలసినవారయిరి. ఇట్లు దుర్బుద్ధినిచే నవలంబింపఁబడినదయ్యధర్మమే కడపట జయమునొందినను, వేశ్యావలంబులకు నాపయినిగలిగిన కోపము మాత్ర మంతశీఘ్రముగా పోలేదు. అప్పుడు నా కెవ్వరి కోపమును గణనచేయ నక్కఱలేని స్వతంత్రస్థితియం దుండవలె నన్నచింత దృఢముగాఁ గలిగెను. ఉపాధ్యాయత్వము సాధారణముగా స్వతంత్రత కలదే యయినను, స్వదేశస్థులు పాఠశాలాకార్యనిర్వాహకులై యున్నప్పుడదియుఁ బరతంత్రమైనదనియే నాకభిప్రాయము కలిగెను. అందుచేత నుపాధ్యాయత్వ మును సహితము విడిచి, పత్రికను నిర్వహించుచు గ్రంథకర్తనయి స్వతంత్రుఁడను గావలెనన్న బుద్ధి నాకప్పు డుదయించెను.

పత్రికాధిపత్యమువలన స్వతంత్రజీవనము చేయఁదగినంత ధనాగమము కలుగునని నాకెప్పుడును నమ్మకములేదు. నాగ్రంథములను పత్రికావిలేఖకులు

మొదలైనవారు శ్లాఘించుచు వచ్చుటచేతను, నేను రచించినపుస్తకములను బహుపాఠశాలలలో పాఠపుస్తకములనుగాఁ బెట్టుటచేతను, గ్రంథకర్తృత్వము వలన స్వతంత్రజీవనోపాయము కలుగు నన్నధైర్యము కలిగినది. నావ్యాకరణ మువలన రెండుమూడుమాసములలో నిన్నూఱు రూపాయలు వచ్చినవి; నా నీతిచంద్రిక విగ్రహతంత్రమువలన వేయిరూపాయలు వచ్చినవి. అయినను పత్రిక ను విడువ వలెనన్నబుద్ధి నా కెప్పుడును పుట్టలేదు. పత్రికాప్రకటనమున కును గ్రంథముద్రణమునకును వలయు ముద్రాయంత్రమును నెలకొల్పవలయు నన్న యభిలాషము నాకు విశేషముగానుండెను. నామిత్రులైన చల్లపల్లి బాపయ్యపంతులుగారును నేనును గలిసి నూఱురూపాయలచొప్పున భాగ ము లేర్పఱిచి ముద్రాయంత్రమును దెప్పింపవలె నని ప్రయత్నించి ప్రకటన పత్రికలను ముద్రింపించి ప్రచురించితిమికాని భాగస్థులు తగినంతమంది చేర లేదు. ధవళేశ్వరములో నుండఁగా మున్నూటయేఁబదేసి రూపాయలచొప్పున నాఱుభాగములు వేసికొని ముద్రాయంత్రమును రాజమహేంద్రవరమునఁ బ్రతిష్ఠింపవలెనని మరలఁ బ్రయత్నించితిమి. ఈప్రయత్నము నామిత్రులైన చల్ల పల్లి రంగయ్యపంతులవారి ప్రోత్సాహమువలన నెఱవేఱినది. అందులో నే నొక భాగస్థుఁడనయి నాసహపాఠియు మిత్రుఁడును లక్కవరపు సంస్థానాధిపతియు నైన శ్రీరాజామంత్రిప్రగడ దుర్గామల్లికార్జున ప్రసాదరావుబహదరు గారి నొకభాగస్థునిగాఁ జేర్చితిని. రంగయ్యపంతులుగారు తమయన్నగారైన రామబ్రహ్మముగారిని, సరిపల్లె గోపాలకృష్ణమ్మగారిని, నాళము కామరాజు గారిని, పందిరి మహాదేవుఁడుగారిని, భాగస్థులనుగాఁ జేర్చిరి. ఇట్లు భాగస్థు లేర్పడినతరువాత వేసవికాలపు సెలవులలో నేనొకసారి చెన్నపట్టణమునకుఁ బోయితిని. నేను నీతిచంద్రిక విగ్రహతంత్రమును రచించుటచేత మిక్కిలి సంతుష్టులైన శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారు మొదలైన పండితులు నన్ను మిక్కిలి యాదరించి, నాకయిన వ్యయముల నన్నిటిని దామే భరించి, ఒకనాఁడు సభచేసి నాఛాయాప్రతిమను దీయించి నా కొక

వెండిపాత్రమును బహుమానము చేసిరి. నే నిప్పుడు మంచినీరు త్రాగుటకుప యోగించునది యప్పుడు వారిచ్చిన రజతపాత్రమే. నేను చెన్న పురిలోనున్న కాలములో వారు నాయుపచారము నిమిత్తమయి బ్రహ్మశ్రీ మన్నవ బుచ్చ య్యపంతులుగారిని నాకప్పగించిరి. అప్పటినుండి నాకాయనతో డిమైత్రి కలిగి నానాటవర్ధిల్లినది. పచ్చప్పగారి శాస్త్రపాఠశాలలో తెలుఁగుపండితులుగా నున్న మ-బా-శ్రీ, కార్మంచి సుబ్బరాయలు నాయఁడుగారు నాకుఁ జెన్న పురిలోఁ గావలసినవన్నియుఁ గొనిపంపుచుండుటకు వాగ్దానము చేసిరి. నేను మరల ధవళేశ్వరమునకు వచ్చినతరువాత ముద్రాయంత్రమును ముద్రాక్షరము లను గొనుటలోను పనివాండ్రను కుదిర్చి పంపుటలోను నా కాయనే సర్వ విధములఁ దోడుపడెను. స్వతంత్రుఁడనుగా నుండవలెనన్న యభిలాషముచే తను, పాఠశాలాకార్యనిర్వాహకసభ్యులలో నొకరికిని నాకును వైమనస్యము కలుగుటచేతను, మఱి కొన్ని కారణములచేతను, నేను ధవళేశ్వరములోని యు పాధ్యాయత్వమును మానుకొని 1876-వ సంవత్సరారంభమున స్వస్థలమగు రాజమహేంద్రవరమునఁ బ్రవేశించితిని.

నేను రాజమహేంద్రవరమునకు రాకమునుపే ముద్రాయంత్రము వచ్చి యున్నను, అక్షరములు మొదలగునవి నేను వచ్చిన కొలఁదికాలమునకుఁగాని రాలేదు. అక్షరములు రాఁగానే యేప్రిల్ నెల మధ్యనుండి పని మొదలుపెట్టి మాయింటనే నెలకొల్పఁబడిన స్వీయముద్రాయంత్రమునందే వివేకవర్ధనిని ముద్రింపింప నారంభించితిమి. మాభాగస్వాము లొకొక్కరిచ్చిన మున్నూ టియేఁబదేసి రూపాయలును చాలకపోయినందున, ముద్రాయంత్రపరికరములు కొనుటకయి నే నియ్యవలసినదానికంటె నూఱు రూపాయలను మొదటనే హెచ్చుగానిచ్చితిని. ముద్రాయంత్రకార్యనిర్వాహకత్వమును నేను వహించి పనిచేయుటకును, నేను పడిన శ్రమనిమిత్తమయి వచ్చిన యాయములో నెని మిదవపాలు నేనుపుచ్చుకొనుటకును, వచ్చెడు చందాధనము వివేకవర్ధనీ పత్రి కావ్యయములకు చాలకపోయెడుపక్షమున శేషమును ముద్రాయంత్రాదాయ

మునుండి పెట్టుటకును, పనివాండ్రజీతములు మొదలైనవ్యయములు పోగా మిగిలినలాభమును భాగస్థులాఱుగురును సమముగా పంచుకొనుటకును, మొట్ట మొదట మాలో మే మేర్పాటు చేసికొంటిమి. అయినను మే మనుకొన్నట్లు గా ముద్రాయంత్రమువలన లాభము రాలేదు. వచ్చిన యాయమును వివేకవర్ధనికి వచ్చినచందాలమొత్తమును గలిపినను పనివాండ్రజీతములకే చాలిచాలక యుండెను. ఒక్కొక్కనెలలో మాచేతిసొమ్ము సహిత మిచ్చుకోవలసి వచ్చుచుండెను. అప్పుడు స్థలనిధిసంఘముల వారియొక్కయు ప్రరపారిశుద్ధ్యవిచారణసంఘముల వారియొక్కయు అచ్చుపను లన్నియు దొరతనమువారి ముద్రాయంత్రములోనే జరగవలసియుండుటచేత మాకాపని యేదియురాలేదు. ఇతరులును వివాహాదులయందు శుభలేఖలు వేయించుకొనుటతప్ప మాకు వేఱు పని యేదియు నియ్యలేదు. అయినను వివేకవర్ధనిని ముద్రించుకొనుట కాను కూల్యమధికముగాఁ గలిగినందున నాకదియే లాభముగానుండెను. ఆరంభదశలో భాగస్థులందఱునుగూడి రెండుసారులు లెక్కలు చూచుకొనిరిగాని లాభము లేక చేతిసొమ్మే తగులుచున్నట్లు కనఁబడినందున దామేమైన మరల నిచ్చుకోవలసివచ్చునని తరువాత వారుపేక్షించి యూరకుండుచు వచ్చిరి. నేను వివేకవర్ధనిని బ్రకటింపఁ జొచ్చినపిమ్మట నరసాపురములో నా మిత్రులగు మీర్ షుజాయతల్లీఖాఁ సాహేబుగారు 'విద్వన్మనోహారిణి' యను తెలుఁగు మాసపత్రికను బ్రకటింప నారంభించిరి. మాయిరువురకు 1874-వ సంవత్సరాంతమునుండి మైత్రియారంభమై యంతకంతకు వృద్ధినొందెను. శ్రీ వివేకవర్ధని నొకసంవత్సరము నడపినతరువాత విద్వన్మనోహారిణిని దానితోఁ గలిపివేసి వివేకవర్ధనిలో నింగ్లీషుకూడఁజేర్చి యింగ్లీషుభాగ మాయన వ్రాయుచుండుటకును తెలుఁగుభాగము నేను వ్రాయుచుండుటకును ఏర్పాటు చేసికొంటిమి.

1876-వ సంవత్సరమధ్యము (జూలయినెల)నుండి వివేకవర్ధనిని పక్షపత్రికనుజేసి నడపఁజొచ్చితిని. ఆనెలలోనే "హాస్యసంజీవని" యను పేర హాస్యరసప్రధానమైన యొకమాసపత్రికనుగూడ వివేకవర్ధని కనుబంధముగాఁ బ్రచు

చింప నారంభించితిని. బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులవారికిని నాకును వాగ్వివాదము ముదిరి యన్యోన్యదూషణముక్రింద దిగెనని యీవఱకే చెప్పితినిగదా. ఆయన పూర్వనాగరికుఁడును, నేను నవనాగరికుఁడను, అగుట తప్ప మాఱుమఱుగకును వివాదకారణము వేఱొదియులేదు. వివేకవర్ధని యంత కంతకు వృద్ధిపై దేశాభివృద్ధికి భంగకరములైన పూర్వాచారములను పూర్వ పక్షము చేయుచు, దేశాభివృద్ధికరములైన నూతనాచారములను సిద్ధాంతము చేయఁ గడఁగినది. ఆపని పూర్వాచార పరాయణులైన వారి కెవ్వరికిని దుస్స హముగా నుండకపోదు. అట్లయినప్పుడు పూర్వాచారస్థాపన దీక్షాదక్షులలో వెల్లనగ్రగణ్యులై యపూర్వపత్రికానిశితాసిపుత్రికను చేత ధరించియున్న పం తులవారికి నాపత్రికను రూపుమాపఁ దలంపు గలుగుట వింత కాదు. మా పట్టణములోని ప్రముఖులు ప్రయత్నించి విడిచిపెట్టిన యాపనిని పంతులవారు దూరమునుండి నిర్వహింపఁ బూని వివేకవర్ధనిని పరిహసించి తలకొట్లు కలిగిం చుటకై 'హాస్యవర్ధని' యను నామధేయముతో నొక మాసపత్రికను సంజీవని కనుబంధముగా 1875-వ సంవత్సరాంతమున వెలువఱిచి పంపిరి. ఆపత్రికాము ఖపత్రముపైని దంతిముఖుఁడై విఘ్నేశ్వరుఁ డిరుపార్శ్వములయందును మూ షకములు తన్ను సేవింప నిలుచుండి తాండవమాడుచుండెను. మా వివేకవర్ధని వారిసంజీవనికంటె వయస్సున చిన్నదగుటచేత బాల్యచాపల్యమును బూని సా హసముచేసి చలింపక తానును పౌరుషముమాప నుపక్రమించెను. అందుచేత 'హాస్యవర్ధని'తోఁ బ్రతిఘటించి పోరాడుటకొఱకయి యాంధ్రభాషాసంజీవ నికి విరోధముగా నప్పుడుదయించిన పత్రికాపుత్రికయే యీహాస్యసంజీవని. హాస్యసంజీవనిలో "కోదుభాషా సంజీవని" యను భాగమొకటికూడ నుండెను. కోదులనఁగా కొండలయందు వసించెడు భిల్లులవంటి యనాగరికులైన యొక జాతి కొండవాండ్రు. ఈపత్రికాముఖపత్రముపైని సింహముఖుఁడై విఘ్నేశ్వ రేశ్వరుఁ డిరుపార్శ్వములయందును మార్జాలములు తన్ను సేవింప నిలుచుండి తాండవమాడుచుండెను. ఆవిగ్రహముక్రిందఁ గూర్పఁబడినశ్లోక మిది.—

• •

"శ్లో. సింహవక్త్రం మహాకాయం, విఘ్నేశ్వరవరాధిపమ్
పశ్య సంజీవనీనాథం, మార్జాలయుగశోభితమ్."

నాబ్రాహ్మవివాహ మీపత్రికయందే ప్రథమమున వెలువడ నారంభించెను. అట్టి వ్రాతకదియే తెలుగుభాషయందు మొద లగుటచేత నాదినముల యం దెక్కడఁ జూచినను మూఁకలు గట్టి జనులు హాస్యసంజీవనిని ముఖ్యముగా నందులో బ్రాహ్మవివాహమును జదివి యానందించుచు వచ్చిరి. రెండేండ్లకుఁ దరువాత నే నొకసారి బందరుపురమునకుఁ బోయినప్పుడొక బ్రాహ్మణ బాలిక బ్రాహ్మవివాహమును మొదటినుండి తుదవఱకును నప్పగించి నాకాశ్చర్యము కలిగించినది. తనరెండవయేట హాస్యవర్ధని యదృశ్యముకాఁగా మా హాస్యసంజీవనియు పుస్తకరూపమున నదృశ్యమై వివేకవర్ధనిలో నంతర్భగముగాఁ బ్రవేశించి దురాచారదుర్నీతిభంజనమునం దెంతో పనిచేసినది. ఈయుపకారమునకు హేతుభూతులు శ్రీ పంతులవారేయైనందున నేను వారికిఁ గృతజ్ఞతా పూర్వకములైన యభివందనశతము లర్పించుచున్నాను. ఆంధ్రభాషాసంజీవనిలోని పూర్వాచార పోషకవ్యాసముల హేతుదౌర్బల్యమును ప్రకాశముచేయుట కనఁగా "స్త్రీలకు విద్యకూడదు" అను నిట్టివ్యాసము లాపత్రికయందు పొడచూపఁగానే తోడనే తత్ఖండనముగా నందలియుక్తులనే గైకొని "పురుషులకు విద్యకూడదు" అను నిట్టివ్యాసములను వ్రాసి మొదటి దాని యందలి హేత్వాభాసములను లోకమునకుఁ బ్రకాశముచేయుట కోదు భాషా సంజీవనియొక్కపనిగా నుండెను. స్త్రీలకు విద్యకూడదన్న దానికి ప్రతిగాఁ బ్రకటింపఁబడిన యొక చిన్నవ్యాసమును చూడుఁడు.—

"పురుషులకు విద్యకూడదు—పూర్వము లెప్పుడున్నా విద్య చదువుకోలేదు. కాఁబట్టి విద్యాభ్యాసము పూర్వాచారవిరుద్ధము. పూర్వాచారవిరుద్ధమైన పని యెన్నటికిన్ని చెయ్యరాదు. యుక్తిచేత చూచినా, విద్యనేర్చుకోవడంవల్ల చాలానష్టాలు కనఁబడుతూవున్నవి. ఇప్పుడు కోర్టులలోపుట్టే తప్పుదస్తావేజులున్నా దొంగపత్రములున్నా చదువు మూలంగానేకదా పుట్టుతూ

వున్నవి. ఎవరూ చదువుకోని పక్షమున తప్పుదస్తావేజు లేలాగుపుట్టునో బుద్ధిమంతుల కందఱకూ తెలుసును. కాఁబట్టి మేము యీవిషయములో విస్తరించి వ్రాయవలసినపనిలేదు. ఈవక్కదృష్టాంతమే పురుషులకు విద్య కూడ దనుటకు చాలినంతప్రబలయుక్తిగానున్నది. విద్య చదువుకోవడంవల్ల ప్రయోజనమేమి? పూర్వకాలపువారందఱూ విద్యచదువుకోక పోయినందుచేత చచ్చిపోయినారా? చదువుకోకపోతే జీవనంజరగదా? కాలిమీఁద కాలువేసుకొని కలిగిన మాత్రంతో సుఖంగా కాలక్షేపం చెయ్యలేక, తీరికూర్చుండి విద్యపేరు పెట్టుకుని వృథాగా శ్రమపడడం యెందుకు? దొరతనంవారు మనగ్రామాలలో బళ్ళుపెట్టించి పిల్లవాళ్ళను పామచేస్తూవుండగా దేశాభిమానంగల వారందఱూ చూస్తూ వూరుకోవడం న్యాయమా? దొరతనంవారికి అందరూచేరి మాకు విద్యవద్దని మహజరు అర్జీలను పంపించుకోరాదా? పెద్దలందఱూ సభచేరి, మనశిష్టాచారానికి విరోధంగా చదువుకొనేవారిని వెలివేస్తామని గట్టిగా కట్టుదిట్టములు యేర్పఱిచి విద్యమాన్పరాదా? ఇంగ్లీషువారు చదువుకొని బాగుపడలేదా అంటారేమో, వారు తెల్లనివారు; మనము నల్లనివాళ్ళము. మనకు విద్యయెందుకు? హిందువులందరూ చదువుకోవడంలేదా అంటే, వారికీ మనకూ చాలా భేదంవున్నది. వారు గ్రామాలలో వుండేవారు; మనము కొండలలో వుండేవాళ్ళము. కాఁబట్టి మనకు చదువుపనికిరాదు. పూర్వపువాళ్ళు యీమాత్రం యెరగకనే విద్యమానివేసినారా? వారికంటె యిప్పటివాళ్ళు మహాబుద్ధిమంతులా? ఇటువంటివిపరీతబుద్ధులు పుట్టుచున్నవిగనుకనే యీ కాలపువాళ్ళందరూ అల్పాయుష్మంతులుగా వుంటూవున్నారు."

నేను ధవళేశ్వరమును విడిచి వచ్చినతరువాత మరలఁ బనిలోఁ బ్రవేశింపవలెనన్న యుద్దేశము లేకపోయినను, 1876-వ సంవత్సరము నవంబరునెల మొదటితేదిని రాజమహేంద్రవరమునందలి రాజకీయశాస్త్రపాఠశాలలో నెలకిరువదిమైదు రూపాయల జీతముగల యాంధ్ర ద్వితీయోపాధ్యాయపదమునందుఁ గుదురవలసినవాఁడనైతిని. మొట్టమొదట నాకీపనిని దయచేసెద

మని మెట్కా-పురోహితగారు మ-రా-శ్రీ, ఫారసీ శ్రీనివాసరావు పంతులుగారి చేత వర్తమానము పంపినప్పుడు నాకక్కఱ లేదని నిరాకరించితిని. ఈసంగతి తెలిసి నాబంధువులును మిత్రులును నన్ను చీవాట్లుపెట్టి, స్వస్థలములోనున్న యాపని కొప్పుకొమ్మని బలవంత పెట్టిరి. తరువాత వారిహితబోధ యుక్తమయినదని భావించి, పని యిచ్చెదవస్నప్పుడు వలదని నిరాకరించినవేనే మరలఁబోయి యాపనిని నాకీయవలసినదని ప్రార్థించితిని. నాప్రార్థన యంగీకరింపఁబడినది. అప్పు డాపాఠశాలలో ప్రథమశాస్త్రపరీక్షతరగతి మాత్రమే యుండెను. నేను పనిలోఁ బ్రవేశించినతరువాత రెండుమాసములకు 1877-వ సంవత్సరారంభమునందు మాపాఠశాలలో పట్టపరీక్షతరగతికూడ పెట్టఁబడెను. నాయుపాధ్యాయత్వమునుగూర్చి నేను జెప్పుకొనవలసిన దేదియులేదు. నాకప్పుడు పలువురు క్రొత్తమిత్రు లయిరి. ఈవఱకున్న వారు గాక పత్రికా నిర్వాహణాదికమునందు నాకు నూతనముగా మిత్రులైన బుర్రా రాజలింగము శాస్త్రిగారును తోడుపడఁ దొడఁగిరి. నాబాల్యసఖులైన చల్లపల్లి బాపయ్య పంతులుగారును, ధవళేశ్వరములో నున్న కాలములో మిత్రులైన బసవరాజు గవర్రాజుగారును ధవళేశ్వరములోనున్నప్పుడు నాయొద్దకుఁ దఱచుగా వచ్చుచు నాతో మైత్రివాటించిన యేలూరి లక్ష్మీనరసింహముగారును, నాకాప్తులును పత్రికానిర్వాహణమునందు సహాయులు నగుచుండిరి. విశాఖపట్టణమండలమునుండి క్రొత్తగావచ్చి మామండలన్యాయసభలో న్యాయవాదు లైన చిర్రావూరి యజ్ఞన్న శాస్త్రిగారును నాకు మిత్రులయి పత్రిక కెప్పుడైన వ్రాయుచుచుండెడివారు. నాకు మిత్రు లనేకులున్నను, ఒక్క పాఠశాలలో నుండుటచేత నేనును బసవరాజు గవర్రాజుగారును బుర్రా రాజలింగముశాస్త్రి గారును ఏలూరి లక్ష్మీనరసింహముగారును సదా కలసిమెలసియుండి యత్యంత మైత్రిగలవారమయి పత్రికలో వ్రాయు విషయములను గూర్చియు మాస్పవలసిన దురాచారములనుగూర్చియు నాలోచించుకొనుచుండెడివారము. ఈనలుగురిలోను నేను నాయకుఁడను. వారిలో నిరువురు కొంతకాల ముపాధ్యా

యులుగా నుండినను, అప్పుడు తక్కిన మువ్వురను విద్యార్థులుగాను నే నొక్కడనే యుపాధ్యాయుఁడనుగాను ఉంటిమి. పత్రికలో మేము వ్రాసిన దానివలన మనసు నొచ్చినవా రందఱను మమ్మ దుష్టచతుష్టయమని పిలు చుచువచ్చిరి. ఆకాలమునందు మావిశేకవర్ధని చేసినపనుల నన్నిటిని వివరింపఁ బూనినచో బుస్తకములు నిండవలసియుండును. కాఁబట్టి వానినన్నిటిని విడిచి పెట్టి వానిలోని రెండుమూఁడు ముఖ్యాంశములను మాత్ర మిం దుదాహరించెదను.

వసూళ్లు వేయుట యనఁగా వివాహాదిశుభకార్యములయం దాహూతులయి చూడవచ్చిన పెద్దమనుష్యులందఱును బోగము మేళమునకు రూపాయకు తక్కువకాకుండ నొసఁగు లొసఁగెడియాచార మాకాలమునందు మాప్రాంతములలో సర్వసాధారణమైయుండెను. ఎవ్వరైనను తాంబూలములకు వచ్చిన వారు వేశ్యల కొసఁగులు వేఱుకుంటుట యెంతో యవమానకరముగా నుండు చుండెను. కాఁబట్టి పెద్దకుటుంబమును భరింపవలసినవాఁడయి రిక్తుఁడుగా నున్నవాఁడు సహితము మెంత తక్కువ జీతములోనున్నను చెంబో ముంతో తాకట్టు పెట్టి యప్పుచేసి తెచ్చియైనను రూపాయకు తక్కువకాకుండ బోగ ముమేళమునకు తప్పక ముడుపు చెల్లించి రావలెను. కొందఱో కానొకప్పుడు వేశ్యలకొసఁగులు సమర్పింపశక్తులుగాక యేవో సాకులు పెట్టి మిత్రబంధుబృంద ముల మందిరములకు శుభకార్యములకుఁ బోవక తప్పించుకోఁగలిగినను, అట్టి వారు సహితము తప్పించుకోశక్తులుగాక యధికారపిశాచావేశమత్తులయిన వారియిండ్లకు తప్పకపోయి వేశ్యలకు కట్నములను సమర్పించి రావలసినవారు గానుండిరి. పిలిచినప్పుడధికారులయిండ్లకుఁ బోనిపక్షమున నున్న గాండ్రకాబల వంతులముందఱ గ్రామములో కాపురముచేయుటయే దుర్ఘటముగా నుండెను. అది యెట్లందురేమో వినుఁడు. ఆకాలమునందు మాపట్టణమునందే యొకదండ విధాయి యుండెను. అతఁడే వేనోమిషలు కల్పించి నెలకు రెండుసారులైనను తనయింట బోగము మేళములు పెట్టి గానవినోదము ననుభవించుటకై యూర

నున్న వారి నందటి నాహ్వానము చేయకుండెడివాఁడు కాఁడు. ఆసభల కెవ్వరై నను పోకయుండిరా, మఱునాఁడు వారియింటిముందఱ పెంటయున్నదనియో ముఱికినీరు వీధిలోనికి వచ్చినదనియో యీమందభాగ్య లేదో యభియోగము లైనని సభలకీడ్వఁబడి కొన్నాళ్లు పనిచెసి తిరిగినమీఁదట వేశ్యల కియ్యవలసిన యొక్క రూపాయకు బదులుగా నాలుగురూపాయలు ధనదండన మిచ్చుకో వలసినవారగుచుండిరి. ఇటువంటి యధికారులు కొందఱు తమయింట వచ్చెడు వసూళ్లలో సగముమాత్రమే వేశ్యల కిచ్చుటకును తక్కిన సగమును తామే గైకొనుటకును వేశ్యలతో నేర్పాటుచేసికొని యీవిధముగా నెల కిన్నూఱో మున్నూఱో గడించుచుండిరి. పదిరూపాయలపనిలో నున్నవారు కొన్ని సమ యములయందొక్క నెలలో నాలుగో మైదో రూపాయ లధికారులయిండ్లలో వేశ్యలనిమిత్తమపాత్రనిర్బంధదానములుచేసి యా నెలలో భార్యాపుత్రాదులతో నింట సర్వభోజనముతోఁ దృప్తినొందవలసినవా రగుచుండిరి. ఈదుచారమును నివారించుటకయి సభలు చేయించి మావిచేకవర్గని యెంతో పనిచేసినది. ఆసభ లలో కడపటిదానినిగూర్చి 1878-వ సంవత్సరము జనవరిపత్రికలోఁ బ్రకటింపఁ బడినపర్యవసానము నిందుఁ బొందుపఱుప ననుజ్ఞ వేఁడుచున్నాను—

"కడపట నిఁక ముందు వివాహాదులయందుఁ దాంబూలములకు వచ్చు వారు వసూళ్లు వేయుదురాచారమును మాన్పించుట ముఖ్యకార్యమని నిశ్చ యింపఁబడినది. అప్పు డాసభకు వచ్చిన పెద్దమనుష్యు లందఱును తా మిఁక ముం దెక్కడకు తాంబూలములకు వెళ్లినను వసూళ్లు వేయమనియు, తమ యిండ్లలో శుభకార్యములు జరగినయెడల నితరులు వసూళ్లు వేయకుండు ప్రయత్నము జేయుదుమనియు, వాగ్దానము చేయుటయేకాక యీసమాజ ములోఁ జేరినవారెవ్వరును వసూళ్లు వేయఁగూడదనియు, ఎవ్వరైనను వేసిన యెడల వారిని తమయిండ్లకు తాంబూలములకుఁ బిలువఁగూడదనియు వారి యిండ్లకు తాము తాంబూలములకు వెళ్లఁగూడదనియు, ఎవ్వరైనను వెళ్లిన పక్షమునను పిలిచిన పక్షమునను ఆవెళ్లిన పిలిచినవారివిషయములోఁగూడ నా

ప్రకారమే జరిగించవలసినదనియు, అట్టివారిలో నెవ్వరైన బళ్ళాత్తప్పులయి మరల నీసమాజములోఁ జేర నిచ్చించినయెడల సామాజికులలోఁ బదిమందికి తక్కువ కాకుండఁ జేరినసభలో క్షమార్పణము చెప్పుకొనుదురేని మొదటి పర్యాయము సమాజములో మరలఁ జేర్చుకోఁబడవచ్చుననియు నిబంధనలను వ్రాసికొని దానిక్రిందఁ దమచేవ్రాళ్లను జేసి, ఈపద్ధతులను క్రమముగా నడిపించువిషయమైన శ్రద్ధను పుచ్చుకొనుటకును ఆయాసమయములయందు విశేష సభలు కూడవలసినయెడల సభికులకు యుక్తకాలమునఁ దెలిపి వారిని రప్పించుటకును, ఈ పత్రికాధిపతినే కార్యదర్శిఁగా నియమించిరి."

మవవారిలో ననేకులు వాగ్దానము నెంతశీఘ్రముగాఁ జేయుదురో యంతశీఘ్రముగానే చాని నతిక్రమింతురు. వసూళ్లవిషయమున మే మొడం బడిక చేసికొన్న కొన్ని దినములలోనే మాయూర నొక గొప్పగృహస్థుని యింట నుపనయనమహోత్సవము నడచినది. మాసమాఖ్యలో సంతకము చేసిన వారే యొక రాయుత్సవమునకుఁ బోయి యచ్చట బోగము మేళమునకు వసూలు చదివించి వచ్చిరి. నా కాసంగతి మాపాఠశాలలోని విద్యార్థులవలనఁ దెలిసినది. నేను సాయంకాల మైదుగంటల కింటికి రాఁగానే యాగృహస్థునకు నేను విన్నవార్తను దెలుపుచు, నేను విన్నదే నిజమైనయెడల మనయొడంబడికలోని దండననిబంధనలను ప్రవృత్తికిఁ దీసికొని రావలసియుండునని వ్రాసి పంపి సాయంతనవిహారమునకుఁ బోయితిని. మాకట్టుపాటును మీఱినయతఁడు దైవికముగా నగరపారిశుద్ధ్యవిచారణసంఘసభ్యులలో నొకరగు బెజగము సోమయ్యగారను పెద్దకోమటి యగుట తటస్థించినందున, నాప్రకటనపత్రిక వలనఁ గలుగవలసినసత్ఫలము తోడనే కలిగినది. నాపత్రికను జూడఁగానే యతఁడు భయపడి, నేను రాత్రి యేడుగంటల కింటికి మరల వచ్చునప్పటికి మావీధియరుగుమీఁదఁ గూరుచుండియుండెను. నన్నుఁ జూడఁగానే యతఁడరుఁగు దిగి నిలుచుండి దండము పెట్టి, తా నొడంబడికను బుద్ధిపూర్వకముగా నతిక్రమింపలేదనియు, అందలి నిబంధన లెప్పటినుండి వ్యవహారములోనికి

రావలయునో కాలనిర్ణయ మేర్పఱుపఁబడి యుండక పోవుటచేత నట్టి యేర్పాటు జరిగినదినమునుండి వసువులొసఁగుట మానవలెననుకొంటిననియు, సమాధానముచెప్పి తిమింప వేఁడుకొనెను. ఆరంభదశలో నెక్కువ తీవ్ర తను గనఁబఱచినయెడల నున్న బెట్టుకూడఁ జెడునని మనస్సులో నెంచుకొని, ఆతఁడుచెప్పిన సమాధానమును క్షమార్పణమును కాగితమునిండ వ్రాయించి పుచ్చుకొని, జరిగిన వృత్తాంతమంతయుఁ దరువాత సమావేశమైనసభలో సభ వారికి నివేదించితిని. మీటినయెడలఁ దమవిషయమునఁగూడ నిట్లే జరగునన్న భయముచేత మాయొడంబడికలో వ్రాలు చేసినవారెవ్వరును తరువాత నొసఁగ లియ్య లేదు. మాప్రతిపక్షులైన వేశ్యాప్రియులు వసూళ్లుండ వలసిన యా వశ్యకమునుగూర్చి మాసభలలో ప్రసంగించుటయేకాక యందు విఫలమనోరథు లైనతరువాతఁ దమలోఁ దాము వేఱుగ సభచేసి, మేముచెప్పిన యుక్తుల నాక్షేపించుచు నొకపత్రికను వ్రాసి, వసూళ్లు వేయుట కర్తవ్యమని సిద్ధాం తము చేసి, దానియందు సంతకములు చేయుటకయి తగుమనుష్యులకుఁ బంపిరి. ఈపనిలో మావివేకవృద్ధినికి హాస్యసంజీవని మోడయి ప్రతివాదుల యుక్త్యాభా సములను బరిహసించి, మాప్రతిపక్షులైన వేశ్యాజనాభిమాన మాననీయములను సిగ్గుపడునట్లు చేసెను. పలువుర వసూళ్ళు మాని ధనలాభము నొందుచున్న ప్పుడు కొందఱుమాత్రము వసూళ్ళు వేయుట గౌరవముగాఁ గాక కేవలవ్యర్థ వ్యయముగాఁ గనఁబడినందున, క్రమక్రమముగా మొదట మాలోఁ జేరనివారు సహితము సభలలో వేశ్యలకు వసువు లొసంగుట మానివేసిరి. ప్రతిపక్షుల యు క్తిరత్నములును మాహాస్యసంజీవని ప్రత్యుక్తులును గొంతవినోదకర ముగా నుండ వచ్చు నని మామండలన్యాయసభలోని యొక మొదటితరగతి న్యాయవాదిగారు చేసినప్రకటనలోని కొంతభాగము గల హాస్యసంజీవనీ వ్యా సము నొకదాని నిందుఁ జూపుచున్నాను.—

సదాచారప్రతిష్ఠాపనము.

ఈమధ్య వసూళ్ళు వేయుపద్ధతి పోయినందున వేశ్యలకు కలిగిననష్టము నుబట్టి జగత్ప్రళయము సంభవించుననిభయపడి, లోకోపకారార్థము దయార్ద్ర

హృదయులయిన వేశ్యాభిమానులగు పూజ్యులు కొందఱు పూర్వాచారమును మరల నుద్ధరించి శాశ్వతకీర్తిని సంపాదింపవలెనని, స్వవాదోపబలార్థముగా నేడుపుటలగ్రంథమును వ్రాసి దానిక్రింద తమపక్షువారిచేత సంతకములు చేయించుచున్నారు. ప్రశ్నోత్తర రూపముగా వారు వ్రాసిన గ్రంథము మహా సముద్రముంబోలె నున్నందున హాస్యసంజీవని సమగ్రముగా దాని నెల్లరకును జూపలేకపోయినను, దానియందలి హేతురత్నములఁ గొన్నిటి నేరి వారలంకరించిన మృదువచోభూషణములతోనే యెల్లవారల చూడ్కులను మిఱుమిట్లు గొలుప సెంచినది. ధీరులారా! జడిసికొనకుఁడు.—

పంచరత్నములు.

"బ్రాంహ్మడికి గాని పండితులకు గాని యిస్తేఫలంగాని బోగం వాళ్లకు యివ్వడం పుణ్యమా పురుషార్థమా అగత్యం వుంటే రహశ్యంగా యివ్వకూడదా"	"బ్రాంహ్మణులు వగయిరాలకు శుభాశుభకార్యములకు యేదయినా ఫలం దొరుకుతుంది. యీభోగం వాళ్ళకు శుభకార్యంకుమాత్రమే దొరుకుతుంది. యితర వర్ణములు వాళ్ళకూడా బోగంవాళ్ళకు వద్దు అనడం న్యాయం కాదు. గొప్ప ఘరానాగల మనిష్యిరహస్యంగా యివ్వడం యట్లా తటస్థమవుతుంది? కాదు"
"యీప్రకారం కొన్ని గ్రామాదులలో యట్లారద్దుఅయ్యింది"	"యేగ్రామం పద్ధతి ఆగ్రామంకు జర్గవలశ్నిది. వకరు జబ్బుపనిచేస్తే రెండోవారుకూడా జబ్బుపని శాయవలశ్నిదా. యిదిగ్కా వారు యేహేతువచ్చానయినా రద్దు పర్చినయెడల అందుక్కా తగిన ప్రతిఫలం కనపర్చి వుందురు."
"బోగంవాళ్ళు లేకపోతె కార్యములుకావా"	"భజింత్రీలు లేకపోయినా అవుతవి. బోగంవాళ్ళు లేకపోతె సంసార్లు చెడిపోతారు. గుడిశేటివాళ్ళు విస్తరిస్తారు. రేపుకెజులు యడల్ ట్రీకెజ్లు విస్తరించుతవి."

• •

"బోగంవాళ్ళయందు యింత అభిమానం యెందుకూ వుండవలశ్నిది. వక బ్రాహ్మడి యందువుండకూడదా. వీళ్ళకులవృత్తివల్ల విశేషంగా సంపాదించడమ్లు అవకాశంకల్గివుండడగా వస్తులు యిచ్చ్లు యివ్వవలశ్నిది."

"వీళ్ళకులవృత్తివల్ల వీళ్ళకు జీవనంజగ్గదు. మనలాగ సహా వక గ్రహస్తుకు యీనాంలున్న నవుఖరిన్ని వ్యవహారమున్న వున్నప్పటికి సాలు గకి రు 3।రచాలు యిటువంటి వస్తులు యివ్వడముకే యిబ్బంది అని ఆలోచిస్తూ వున్నాము. యిటువంటిసంగతిలో బోగం వాళ్ళకు విడోవృత్తి అనగా యీవస్తులవల్ల జరిగే ఆధారంపోతే యట్లా వాళ్లు జీవిస్తారు. వాళ్ళకుటుంబాలు యట్లా వృద్ధి అవుతవి. ఇదిగాక వాళ్ళకులవృత్తివల్ల వచ్చే ఖాయిలాలకె అటువంటిసొమ్ము చాలదు. పూర్వపుమామూల్కు వ్యతిరేకంవస్తుండేమో అని గాని వాళ్ళయందు భక్తివుండికాదు. యిదిగాక వుత్సవములు పడిపోకుండా వుండడమ్కున్న కారణం"

"బోగంవాళ్ళు లేకపోతె యేమినష్టం."

"అనేకఖర్చులు చేశే వక గొప్పగ్రహస్తు సాలు గకి వస్తులకింద రు 3।ర ఖర్చు చేస్తే యేమినష్టం. అట్లా నష్టంలేదు సరేకదా బంధువుల్కు విరోధములు వుండవు. క్షేమాపణలు వుండవు. బోగంవాళ్ళ విద్యలు వృద్ధిచేసినవారము అవుతాము. యిదిగాక గుడిశేటివాళ్ళు విస్తరించ్చరు. గన్కు బోగంవాళ్ళు వృద్ధికాకపోతె యిదేనష్టం."

ఈపయిని తీసికొన్న హేతువులే మంచివని మేమిందు గ్రహింపలేదు. వారు వ్రాసిన యిరువదినాలుగు హేతువులను ఒకదాని నొకటి మించియేయున్నవి. కాబట్టి వానిలో నేవి గైకొనవలెనో తోచక, అన్నిటిని గైకొనస్థలము చాలక ఈయయిదింటినిమాత్ర మిందు పొందుపరచినాము.—హాస్యసంజీవని 1878-వ సంll మార్చి.

వాతేస్‌దొరగారు మా కప్సుము మండలన్యాయాధిపతిగా నుండిరి. ఆరంభదశలో నొకరిద్దరు ప్రొడ్వాకులు తస్కూశ్రేయించియున్న వారికి గొం

దటికి న్యాయవాది పట్టాలనిమ్మనిప్రాసిరికాని పరీక్షాసిద్ధులుకారన్న కార
ణముచేత మామండలన్యాయాధిపతిగారు వారికిపట్టాలనియ్యలేదు. అయినను
మామండలన్యాయాధిపతిగా రటుతరువాత పరీక్షాసిద్ధులు కానివారికి కొంద
తికి పట్టాల ననుగ్రహించిరిగాని యొకప్రాడ్వివాకుఁడు ప్రాసినమీఁదట నిచ్చిన
పట్టాలను మరల లాగుకొనిరి. అంతట నొక క్రొత్త సిరస్తాదారు వచ్చెనా
ఈయనమంత్రిత్వకాలములో న్యాయవాదిపట్టా లెల్లవారికిని కొల్లలుగా నీయఁ
బడఁ జొచ్చెను. మొట్టమొదట న్యాయవాదులయొద్ది లేఖకులకు మాత్రమే
పట్టా లియ్యఁబడెను; తరువాత న్యాయవాదులయొద్దినుండి యోగ్యతాపత్రిక
లను దెచ్చుకొన్న వారి కందటికిని పట్టా లియ్యఁబడెను. ఇట్లు కొన్నిమాసము
లలో దాదాపుగా నెనుబదిమందికి పట్టాలను బడయుభాగ్యము లభించెను.
వీరిలో నొక్కరును పరీక్ష నిచ్చినపాపమునఁబోయినవారు లేరు; పెక్కండ్ర
కింగ్లీషు భాషావాసన యైనను లేదు. ఇట్లు పదిమందికి మండల న్యాయసభ
లోను, డెబ్బదిమందికి ప్రాడ్వివాక న్యాయసభలలోను పట్టాలు లభించినవి.
ఎక్కడనో యెవ్వరోకాని లోకములో సాధారణముగా లాభములేనిపనిలోఁ
బ్రవేశించువా రుండరు. అందుచేత మామండలన్యాయసభలోని న్యాయవా
దులు కొందఱు తా మావఱి కంతగా ధనార్జనము చేయఁగలిగినవారు కాక
పోయినను యోగ్యతాపత్రికాప్రదానమూలమున ధనసంపాదనము చేయఁగల
వా రైరి. దేవుఁడు వర మిచ్చినను పూజారి వర మియ్యఁడన్న సామెత సుప్ర
సిద్ధమే కదా! పైయట్లు చొక్కగా యోగ్యతాపత్రికలను సంపాదించుకొనిన
వారికిసహితము కొందఱకు పట్టాలు రాకుండెను. వారివిన్నపములు దొరగా
రిని జేరుటకయి మధ్య నింకొకముడుపు చెల్లింపవలసి యుండెను. ఈరెండవ
ముడుపును చెల్లింపనివారిపేరులు మండలన్యాయాధిపతిగారి సమక్షమునకుఁ
బోనే పోవు. ఈయక్రమమును సహింపక మావివేకవర్ధని పరీక్షాసిద్ధులు కాని
వారికి పట్టాల నిచ్చుట యన్యాయమని ఘోషింప నారంభించెను. దాని
మొఱ్ఱను విని 1878 వ సంవత్సరాంతమున నున్నతన్యాయసభవా రట్లు పట్టా

లేల యియ్యఁబడినవో తెలుపవలసినదని మామండలన్యాయాధిపతిగారి నడిగితిని. న్యాయవాదిపట్టాలవిషయమునఁ గొన్ని ముఖ్యాంశములను దెలుపుటకయి 1879 వ సంవత్సరము జనవరినెల 23 వ తేది మధ్యాహ్నము మూడుగంటలకు తమన్యాయసభకు రావలసినదని మామండలన్యాయాధిపతిగారు గతదినము మధ్యాహ్నమున నా కాజ్ఞాపత్రమును బంపిరి. పట్టాలవిషయమున నేమో చెప్పవలసియుండునని నా కాయాజ్ఞాపత్రికవలన బోధపడినను, ఉన్నతన్యాయసభవారి విషయమున మండలన్యాయాధిపతిగారి నడిగినవాఁగాని నేను జెప్పవలసినవిషయ మేమో యదిగాని నాకుఁ దెలియలేదు. అందుచేత నే నేమి చెప్పవలెనో యేమి చేయవలెనో నాకేమియుతోఁచలేదు. ఇంగ్లీషుభాగమునకు ముఖ్యముగా వ్రాయుచు నాకుఁ బ్రాణమిత్రులుగా నుండిన గవర్రాజుగారైనను నాకాలోచనచెప్పుట కప్పుడు పట్టణములో లేక పట్టపరీక్షు నిచ్చునిమిత్తమయి చెన్నపట్టణమునకుఁ బోయి యుండిరి. గవర్రాజుగారు గాక యింగ్లీషుభాగమున కేలూరి లక్ష్మీనరసింహముగారును, అప్పుడప్పుడు చిర్రావూరి యజ్ఞన్నశాస్త్రులుగారును వ్రాయుచుండిరి. నాకాజ్ఞాపత్రిక వచ్చిననంగతి యూరనంతటను ప్రకటనముకాఁగా నన్నుఁజూచుటకయి నా మిత్రులైన కన్నమరెడ్డి పార్థసారథినాయఁడుగారును ఏలూరి లక్ష్మీనరసింహముగారును మాయింటికి వచ్చిరి. మేము ముగ్గురమును గలసి యప్పుడు చిర్రావూరి యజ్ఞన్నశాస్త్రిగారి యింటికిఁబోయితిము. ఆజ్ఞాపత్రికను జూచి యాయనయు విస్మయపడెనే కాని నా కేమియు తగిన యాలోచన చెప్పలేకపోయెను. అప్పటికి సాయంకాలమైనది. పోఁతగట్టుమీఁద గోదావరియొడ్డున నడువవలెనని మేము నలుగురమును బైలుదేఱితిమి. తాత్కాలికముగా మండలన్యాయసభలో సిరస్తాదారుగా నుండినకాజ రామకృష్ణారావుగారు దారిలో మా కెదురుపడిరి. ఆవఱ కాయన నాకు పరమమిత్రుఁడుగానుండినందున, ఆయనవలన సర్వమును దెలియునన్న నమ్మకముతో నే నాయనను బలుకరించితిని. ఆయన నామాట వినిపించుకోక యజ్ఞన్నశాస్త్రిగారివంకఁజూచి "నే

నిప్పుడు మంత్రిస్థానమునందున్న యధికారినగుటచేత వీండ్రకడ నేమియుఁ బ్రచురము చేయఁగూడదు. ఇప్పుడు సర్వమును అగ్నిహోత్రముఖమునఁబడి మండుచున్నది. వీండ్రిప్పుడు మాయాలోచనను గోరవలసినదే" అని పలుకుచు నిలువక గర్వముతో నడచిపోయెను. ఆమధ్యాహ్నమున నాకుఁ బంపఁబడిన యాజ్ఞాపత్రికవ్రాత యీయయనదే. నాఁడు సూర్యగ్రహణమగుటచే న్యాయసభకు సెలవు. అందుచేత నీయనయే యాజ్ఞా పత్రికను దొరగారియింటివద్ద స్వయముగావ్రాసి సంతకము చేయించి నాకుఁ బంచివచ్చి యిట్లు సాయం కాలసంచారార్థము వెడలెను. ఈయన నాటిప్రాతఃకాలమువఱకు ప్రతిదిన మును తప్పక మాయింటికి వచ్చుచు, నాకుఁ బరమాప్తునివలె నటించి యన్ని సంగతులను నావలనఁ దెలిసికొనుచు, నాతోఁ గలసిమెలసి తిరుగుచుండెను. నేనే పత్రికాధిపతినని చెప్పి దొరగారికి కోపము తెప్పించి యాజ్ఞాపత్రికను వ్రాయించి పంచిన మహానుభావుఁడితఁడే. వివేకవర్ధనికి భయపడి వైకి మిత్రుల వలె నటించుచు లోపల ద్వేషించుచు సమయము వచ్చినప్పుడు నాకు చెఱుపు చేయఁగోరుచుండెడు కపటనాటకు లీయనవలెనే యనేకులుండెడివారు. నే నందఱిని నిజమయినమిత్రులనియే నమ్మెడివాఁడను. దండవిధాయులు న్యాయాధిపతులు మొదలయినవారిమీఁద వ్రాసిన నూరక పోవునా, ఎప్పుడో యొకప్పుడు చిక్కకా రాకుండునా, అని తమలోఁ దామనుకొనుచు నాకేదో యాపద వచ్చినట్లు భావించుచు నూర నెల్లవారును నాఁడును మఱునాఁడును ఈ విషయమునే సంభాషించుచుండిరి. సమస్తమునకును న్యాయాధిపతులకెల్లను న్యాయాధిపతివైన యాశ్వరునియందే భారమువైచి నే నారాత్రి నిర్విచారముగా నిద్రపోయి, మఱునాఁడు భోజనముచేసి యథాపూర్వముగాఁ బాఠశాలకుఁబోయిపనిచేసి, రెండుగంటలయినతరువాత సెలవు పుచ్చుకొని యక్కడి మండియే తిన్నగా మండలన్యాయసభకు నడచిపోయితిని. సరిగా మూడు గంటలకు దొరగారును సభకువచ్చిరి. పత్రికాధిపతి వచ్చెనని సిరస్తాదారుగారు దొరగారితో మనవిచేయఁగా, ఆయన నాకు కుర్చీయిచ్చి కూర్చుండఁజెట్టి

తమ పెట్టెలోనుండి వివేకవర్ధనీపత్రికను దీసి నాచేతి కిచ్చి, న్యాయవాది పట్టాలనుగూర్చిన వ్యాసమును జూపి, " ఇది మీరే వ్రాసితిరా? " అని యడిగెను. ఉన్నతన్యాయసభవారిముద్రతో నున్న యాపత్రికను జూడఁగానే యందలిత త్త్వమంతయు నా కవగత మయ్యెను. న్యాయసభాభవనమంతయు వేడుక చూడవచ్చిన పౌరులతోను క్రొత్తపట్టాల నొందిన న్యాయవాదుల తోను నిండియుండెను. వెంటనే కర్తవ్యము నాలోచించి లేచి నేను " మీ ప్రశ్న కుత్తరము చెప్పుటకు ముందు నా కీయాజ్ఞాపత్రిక యేరాజశాసనాను సారముగాఁ బంపఁబడినదో యెఱుఁగ వేఁడెదను " అని బదులు చెప్పితిని. న్యాయాధిపతి యేమియు తోఁచనివానివలె నించుక యాలోచించి తా నడిగినప్రశ్నమును నే నిచ్చినయుత్తరమును కాగితముమీఁద వ్రాసి, " ఈపత్రికను మీరే ప్రకటించెదరా? " అని మఱియొకప్రశ్న వేసెను. " నేనడిగినదాని కుత్తరము చెప్పరైతిరి. మీప్రశ్నల కుత్తరములు చెప్పుటకుఁ బూర్వము నేను బదులు చెప్పుటకు బద్ధుఁడనో కానో తెలియఁగోరెదను. " అని నేను మరలఁ బలికితిని. " మే మడిగినదాని కుత్తరము చెప్పుట మీకిష్టములేదు కాఁబోలును " అని దొరవారు నవ్వుచుఁ బలికిరి. " నేనుత్తరము చెప్పుటకు బద్ధుఁడ నైనపక్షమునఁ జెప్పుట కిష్టమున్నది. " అని నేనంటిని. " ఈదశలో మీరు బద్ధులైయున్నారని మేము చెప్పఁజాలము. మీకిష్టమున్నచోఁ జెప్పవచ్చును. " అని న్యాయాధిపతిగా రనిరి. " నేను బద్ధుఁడను గానిపక్షమున బదులు చెప్పుటకు నాకిష్టము లేదు. " అని నేను తెలియఁబలికితిని. ఈప్రశ్నోత్తరములు నన్నిటిని వ్రాసికొని " ఇఁక మిమ్మిష్టప్రకారంచుట నాకిష్టములేదు " అని దొరవారనిరి. " సంతోషము " అని చెప్పి నే నీవలికి వెడలివచ్చితిని. ఈకథయంతయు నైదునిమిషములలో ముగిసినది. రామకృష్ణారావుగారు లోపలికిఁ బోయి " న్యాయాధిపతి తెలివితక్కువవాఁడు గనుక సరిపోయినదిగాని యిటువంటియవినయోక్తులు పలికినందున కింకొకఁడైన సభాతిరస్కారముక్రిందఁదఁడించి యుండఁడా? " అని తనక్రిందియుద్యోగస్థులవద్ద కేకలువేసెను. వా

ధైర్యమునకు సంతోషించి, నా కావఱ కమిత్రుఁడుగా నుండినయొక న్యాయ వాది నాతో వెలుపలికి వచ్చి నన్నాలింగనము చేసికొని, మరల మిత్రభావము నుజూపెను. నేను మరలి యింటికిఁ బోవుచుండఁగా నే నాదినమున కారాగృ హామునకుఁ బంపఁబడుదునని నమ్మి వింత చూచుటకయి గుంపులుగుంపలు న్యాయస్థానమునకుఁ బోవుచున్న మూఢజనులు దారిపొడుగునను పడి నావంక నివ్వెఱఁగంది చూడఁ జొచ్చిరి. నేను సభవిడిచి వచ్చినతరువాత నామోఁద మానసస్టమున కయి యభియోగము తేవలసియున్నదని మాన్యా యాధిపతిగారు దండవిధాయికి వ్రాయఁగా, అతఁ డది వ్యావహారికవిషయ మయినందున ముందుగా దొరతనమువారియంగీకారము పొంది యభియోగము తేవలసియుండునని బదులు వ్రాసెను. అప్రతిష్ఠకలిగించినందునకయి నాపయి నభియోగము తెచ్చుటకు సెల వియ్యవలసిన దని దొరగారు దొరతనమువారికి వ్రాసికొనిరిగాని వా రంగీకరింపరైరి. ఈలోపల నున్నతన్యాయసభవారును దొరతనమువారును ఇచ్చినపట్టాల నెల్ల మరల నూడఁదీసికోవలసినదని మామం డలన్యాయాధిపతిగారి కుత్తురువు చేసిరి. ఆయన పైవారియుత్తరువును చెల్లిం పఁగా, క్రొత్తగా నంగీలు కుట్టించుకొని నాలుగునెలలభోగ మనుభవించిన నవీనన్యాయవాదులు తమధనమును పట్టాలునుగూడఁ గోలుపోయి కొంతకా లము నన్నును మావివేకవర్ధనిని శపించుచుండిరి.

ఆకాలమునందు వేశ్యనుంచుకోనివాఁ డరసికుఁ డనియు పౌరుషహీనుఁ డనియు భావింపఁబడుచుండినట్టే లంచములు పుచ్చుకోనివాఁ డప్రయోజకుఁ డనియు బుద్ధిహీనుఁడనియు పరిగణింపఁబడుచుండెను. అప్పుడు లంచములు స్వీకరింప నొల్లని ధర్మపరులయిన రాజకీయోద్యోగులు సహిత మందందుఁ గొందఱుండుచువచ్చిరిగాని యట్టివారిసంఖ్య యత్యల్పమయియుండెడు. లం చములు పైకొనుట యుద్యోగధర్మమని యెల్లవారును దలఁచియుండుటచేత నిచ్చువారుగాని పుచ్చుకొనువారుగాని దానిని తప్పుగాఁ దలఁపకుండిరి. ర హస్యమన్నది లేక బంటుమొదలుకొని మంత్రివఱకును రాజపురుషులందఱును

బహిరంగముగానే యుత్కోచస్వీకరణము చేయుచుండిరి. దొరలవద్ద క్రింది యుద్యోగములలో నున్నంతకాలమును లంచములు పుచ్చుకొనుచుండినవారే యైనను, తాము స్వతంత్రులయి ప్రాడ్వివాకపదము నొంది న్యాయకర్తలయిన తరువాత నసేకులు లంచములు మానుచుండిరి. 1878-వ సంవత్సరారంభమున పోలూరి శ్రీరాములుగారు రనునతఁడు కొంతకాలము రాజమహేంద్రవరమునకు ప్రాడ్వివాకుఁడు (డిస్ట్రిక్ట మునసబు)గావచ్చెను. ఆయనచెల్లెలిని మామండల న్యాయసభలో దొరతనమువారి న్యాయవాదిగా నుండిన చిత్రపు కామరాజు గారికుమారున కిచ్చివివాహముచేసినందున వారిరువురు నాప్తబంధులును పరమ మిత్రులునయి యుండిరి. క్రొత్తగా ప్రాడ్వివాకపదమునకు వచ్చినయాఘనుఁడు చిన్నతనమునుండియు చవిగొనుచుండి లంచములు మరగి యున్నవాఁడగుటచేత నిప్పు డొక్కవయవకాశము కలుగఁగానే తా నచ్చటనున్నకాలములోనే సాధ్యమైనంతయధికధనార్జనము చేయ నిశ్చయించుకొనెను. కాఁబట్టి యతఁడు వాది, ప్రతివాది, దరిద్రుఁడు, ధనికుఁడు, న్యాయము, అన్యాయము, అని చూడక సర్వభక్షకుఁడైన యగ్ని హోత్రునివలెఁ దన్నుఁజేరినవారి కడనెల్లను ద్రవ్యభక్షణము చేయఁబూనఁగా, ధనంజయునకు ప్రభంజనుఁడు తోడుపడునట్లుగా మహాబలుఁడైన చిత్రపు కామరాజుగారాయనకు సహాయులయి నిలిచిరి. అందుచేత నాబ్రాహ్మణప్రభువు నిర్భయుఁడయి, ధర్మదేవతను గోవునుగా మనపూర్వులు వర్ణించియుండుటచేత విపణివీధిలో గోవును విక్రయించునట్లే బహిరంగముగా న్యాయసభలోనే ధర్మమును పాటపాడించి విక్రయింపఁ దొచ్చెను. కాఁబట్టి యీయనకాలములో న్యాయ మెక్కువ పాట పాడినవారిసొమ్మే యగుచుండెను. అప్పుడీన్యాయవిక్రయమునకయి వ్యావహారికపరిభాష యొకటి క్రొత్తగా నేర్పడవలసివచ్చెను. ఈపారిభాషిక వ్యవహారశాసనమునుబట్టి న్యాయవాదులకు వాదిప్రతివాదులపక్షమున యుక్తులుచెప్పి వాదింపవలసిన శ్రమము తప్పిపోయి పని సులభమయ్యెను. వారు వేఱువాదముతో పనిలేక యీనూతనవ్యవహారశాసనమునొక్కప్రకరణసంఖ్య

ను పేరుకొనుటయే వారివాదమునకుఁ జాలియుండెను. న్యాయాధిపతిగారు వారుదాహరించినప్రకరణబలమును రహస్యమున విచారించి తామత్పృప్తిపొం దినపిమ్మట వ్యవహారము నేదో యొకపక్షమున తీర్చుచుండిరి. ఆనూతనశాసన ములో దశసంఖ్యలును తద్గుణితసంఖ్యలును గలప్రకరణములే కాని వానినడిమి యంకెలు గలప్రకరణములేవియు లేవు. వాదిపక్షమున వచ్చినన్యాయవాది "ఏలినవారు 100 వ ప్రకరణమును చిత్తగించి న్యాయము దయచేయింప వలెను" అని వేఁడఁగా, ప్రతివాదిపక్షమున వచ్చినన్యాయవాది " ఆప్రకరణము పనికి రాదు. ఏలినవారు 150 వ ప్రకరణమును చిత్తగించి న్యాయము దయచేయింప వలెను. " అని మనవి చేసికొనును. ఆపయి నొకరితరువాత నొకరుగా 160, 170, 180, 190, 200 అని యుభయపక్షముల న్యాయవాదులును నూతన న్యాయశాసనముయొక్క ప్రకరణముల నుదాహరించుచు రాఁగాఁ గడపటి నెక్కడనో యొకసంఖ్యకడ పాట నాటికి నిలిచిపోవును. " మంచిది. ఆలో చించెదము. ఆప్రకరణార్థము నీరాత్రి సావధానముగా చిత్తగించి రేపు సభలో తీర్పుచెప్పెదము." అని చెప్పియాప్రకరణసంఖ్యను వ్రాసికొని యా గ్రంథమునప్పటి కంతటితో ముగించి, మునసబుగారు మఱియొకగ్రంథమునకు దిగి యీప్రకారముగా దినమున కెన్నియోవ్యవహారములను విచారించి తీర్చు చుండిరి. పెద్దప్రకరణమును జూపి యొక్కవపాట పాడినన్యాయవాది యా రాత్రి యాన్యాయపరిపాలకునియింటికిఁ బోయి యాప్రకరణార్థమును కన్ను లకుఁ గట్టినట్లుగా దీపము వెలుతురున విశదముగాఁ జూపినపక్షమున మఱునాఁ డాపక్షమునమునసబుగారు న్యాయసభలోతీర్పువినిపించుచుందురు. నూఅవప్ర కరణమనఁగా నూఱురూపాయలనియు, నూటయేఁబదవ ప్రకరణమనఁగానూటి యేఁబదిరూపాయలనియు, ఆనూతనశాసనము యొక్కపారిభాషికప్రకరణము లన్నియు వాగ్రూపములుగాక ధనరూపము లయినవని నాకు వివరింపవలసిన శ్రమ యియ్యకయీవఱకే బుద్ధిమంతులయిన మాచదువరులు తమంతనే గ్రహించి యుందురు. ఇట్లధికారులకు లంచములిచ్చి తాములాభము పొందుచుండుటి

కాకాలపున్యాయవాదులలో నసేకు లలవాటుపడిన వారేయయినను, ఈయ పూర్వ న్యాయాధికారియొక్క వ్యవహారనిర్ణయప్రకారము వారికి సహితము దుర్భరమయ్యెను. ఇప్పుడు న్యాయాధిపతియే బోసినోటిపులి యయి సర్వమును దానే గుటుక్కున మ్రింగువాడయినందున, అధికారుల పేరులు చెప్పి యెక్కువ పుచ్చుకొని తక్కువ యిచ్చుచుండువారికి వీసమో పరకో గాని హెచ్చుమిగుల కుండెను. మామునసబుగారు గొప్పగొప్పమొత్తములను స్వీకరింప వలెనన్న యత్నాశచేత వరుస తప్పించి పెద్దమొత్తములుగల వ్యాజ్యములను ముందుగా విమర్శించి తీర్పు నారంభించిరి; అంతేకాక తామున్న యల్పకాలములోనే విశేష విత్తము సంపాదింపవలెనన్న దురాశచేత నేకకాలమునందే రెండుమూడు వ్యాజ్యములలో సాక్షులవిచారణ చేయుచు, తా మొక్కవ్యవహారములో సాక్షులవిమర్శచేయుచు నింకొకవ్యవహారములో సాక్షులవిమర్శ చేయుటకు గుమాస్తాల కప్పగించుచుండిరి; ఒక్కసారిగా నన్ని వ్యాజ్యముల గ్రంథమును సాక్షివాగ్మూలములను ప్రతిదినమును జదివి తీర్పులు వ్రాయుట యొక్కరికి దుర్భరముగానఁ దాము కొన్ని వ్యాజ్యముల గ్రంథమును జదివి స్వయముగా తీర్పులు వ్రాయుచు, మఱికొన్నిటిని తమచుట్టమైనచిత్రపు కామరాజుగారి కప్పగించి యాయనచేత చిత్తుతీర్పులు వ్రాయించి తాము వానికి శుద్ధప్రతులను వ్రాసికొనుచు యథేచ్ఛముగా విహరింపఁ జొచ్చిరి. ఇట్లాతఁడు విచ్చలవిడిగా లంచములు పుచ్చుకొని ప్రజలను దోఁచి యన్యాయము చేయుచుండినను, పయియధికారియైన మామండలన్యాయాధిపతిగా రాయన కేవలన్యాయమూర్తియనియే భావించుచుండిరి. న్యాయవాది పట్టాలసత్రమును వేసిన వాలేసుదొరగారే మాకప్పుడు మండలన్యాయాధిపతిగా నుండిరి.

అప్పు డీయధికారియొక్కదుర్నయము నేలాగుననయినఁదుదముట్టింప వలెనని నిశ్చయించుకొని మావివేకవర్ధని ధర్మస్థాపనదీక్షువహించి కార్యసిద్ధికలు సాక్ష్యాన్వేషణ ప్రయత్నములో నుండెను. ఇంతలో బాధ నొందిన ప్రజలును వారిపక్షమునఁ బనిచేయున్యాయవాదులు కొందఱును ప్రాడ్వివాక

శిఖామణియొక్క దౌర్జన్యములనుగూర్చి మొట్టమొదట్టుకొన నారంభించిరిగాని వారిలో నొక్కరును తాము లంచము లిచ్చినట్టుగాని మునసబు లంచములు పుచ్చుకొనుచున్నట్టుగాని బహిరంగముగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధపడినవారు కనఁబడలేదు. రాజకీయశాసనములనుబట్టి లంచము లిచ్చినవారును పుచ్చుకొన్నవారునుగూడ సమానముగానే దోషులయి దండనమునకుఁ బాత్రులగుచుండుటచేత నెవ్వరును మేము లంచ మిచ్చితిమని పైకి వచ్చుటకు సాహసింపకుండిరి. లంచములనుగూర్చి నాతోఁ బలుమాఱు చెప్పుచు వచ్చిన కొందఱు న్యాయవాదులు మాత్రము తాము లంచములిచ్చినట్టు ప్రత్యక్షముగాఁ జెప్పకపోయినను సమయమువచ్చినప్పుడు పయియుక్రమములు జరగుచున్నట్టు చెప్పి సాక్ష్యమిచ్చెదమని వాగ్దానముచేసిరి. నేను వెంటనే నామిత్రులైన చల్లపల్లి బాపయ్యపంతులుగారిని చిర్రాపూరి యజ్ఞన్న శాస్త్రిగారిని మాయింటికి రప్పించి, పయిన్యాయవాదు లావఱకు నాతోఁ జెప్పినదాని నెల్లను మరల వారియెదుటఁ జెప్పించి, వేము మువ్వురమును గలిసి మునసబు లంచములు పుచ్చుకొనుచున్నాఁడన్నయర్థము సూచన యగునట్లుగా చైత్రమాసపత్రిక కింగ్లీషున నొకవ్యాసమును వ్రాసితిమి. ఆవ్యాసము పత్రికలోఁ బ్రకటింపఁబడుటకుముందుగా లంచములు పుచ్చుకొను విషయమును మాత్రము విడిచి తక్కిన విషయముల నొకకాగితమునిండ వ్రాసి చేవ్రాళ్లుచేసి నాకిచ్చెద మని యాన్యాయవాదు లప్పుడొప్పుకొనిరి. ఆవ్రాఁతను బ్రచురపఱుపక నాయొద్దనే యుంచుకొనుటకును సమయము వచ్చినప్పు డాన్యాయవాదులు తద్విరుద్ధముగా సాక్ష్యమిచ్చినప్పుడుమాత్రమే నేను దాని నుపయోగించుటకును నే నొప్పుకొంటిని. నాతోఁజెప్పిన న్యాయవాదులలోఁ గొందఱప్పుడచ్చట లేనందునఁ దరువాత నందఱును జేరి వ్రాసి చేవ్రాళ్లు చేసికాకితమును నాయొద్దకుఁ బంపెద మనిచెప్పి వచ్చిన న్యాయవాదులు వెడలిపోయిరి. వ్రాసిన వ్యాస మచ్చుకూర్పఁబడి ప్రకటనమునకు సిద్ధమయ్యెనుగాని న్యాయవాదులు పంపెదమనివాగ్దానము చేసినలేఖమాత్రము నాకు చేరలేదు. మఱునాఁడు

పత్రిక ప్రకటింపఁబడు ననఁగా గతసాయంకాలమున నే నాన్యాయవాదుల కడకు వారిమిత్రునినొక్కనిని లేఖనిమిత్తము పంపితిని. వారులేఖను మఱునటి దినమునఁ బంపెదమని నాకు బదులు పంపి, తా మిావ్యవహారములోఁ దగులు కొనఁగూడదనియు పత్రికావిలే ఖకులు తగులుకొని చిక్కులు పడుచుండఁగాఁ దామువయినుండి వేడుక చూడవచ్చుననియు తమలోఁ దామాలోచించు కొనిరఁట. ఆవార్తతెచ్చినయతఁడు మాటలధోరణిని వారిరహస్యమును నాకడ వెలిఁబుచ్చెను. జగగినమోసమునకు నేనాశ్చర్యవిషాదముల నొందియు నణు త్రమును నిరుత్సాహుఁడనుగాక మనోవికారమేమియు ముఖచిహ్నములవలనఁ గానరానీకశాంతభావముతో, వారు వేఱుగ వ్రాసియియ్యవలసినయా వశ్యక మే లేదనియు, పెద్దమనుష్యుల యెదుటఁ జెప్పియుండుటచేత నాకాసంగతులను దెలిపినవారిపేరులుకూడ పత్రికలోనేసి ప్రకటించెదననియు, అతనితోఁ జెప్పి నట్లు గాఁజెప్పితిని. అతఁడప్పుడే నాయొద్దనుండి పోయి తనకాప్తుఁడయినయొక న్యాయవాదితో నే నన్నమాటలు చెప్పెను. ఆతఁడుతమపేరులు వెల్లడియగు నని భయపడి తక్కిన న్యాయవాదులకడ కాలోచనకుఁ బోయెను. రాత్రి భోజనములయినతరువాత వారు స్వగృహములయందు దొరకరు. వారి నప్పుడు సందర్శింపవలె నన్నపత్రమున వేశ్యాగృహములలోనె వెదకవలెను. తాము వేశ్యలయిండ్లనుండి శృంగారవేషములతో వచ్చుచుండఁగా నాకంటఁబడుట నాకవమానకరమని యెంచి, పగలు పదిగంటలకు నేను పాఠశాలకు నడచిపోవు చుండునప్పుడు నారాక వేచియుండి పాఁచిముఖములతో తాంబూలములు నమలుచు బోగముదానియింటినుండి రావలె నని పూర్వము నాకెదురుపడు చుండినమహానుభావులును వారిలోనొకరిద్దఱుండిరి. నాఁటిరాత్రివారెట్లో నిశా సమయమున కందఱునొక్కచోట సమావేశమయిరి. నడిరేయి రెండుజాముల వేళ నెవ్వరో మావీధితలుపులు గుద్దుచున్నట్టును నన్ను గట్టిగాఁ బిలుచుచున్న ట్టును సందడివినఁబడఁగా, నేను గాఢనిద్రలో నులికిపడి లేచి మేడదిగి వచ్చి తలుపు తీయునప్పటికి మాన్యాయవాదులందఱును నాకుఁబ్రత్యక్షమైరి. వారు

మహాసత్యసంఘులవలెను ధర్మమూర్తులవలెను నటించుచు నన్ను బూచి, నేనే మో తమనిషయమున నిష్కారణముగా సందేహపడినట్లు తెలియవచ్చెననియు పెద్దమనుష్యులకోటినుండి మాటవచ్చినతరువాత ప్రపంచ మట్టిట్టియినను తప్పి పోవుట యుండదనియు, ఏమేమో నీతివాక్యములు పలికి తాము వాగ్దానము చేసినలేఖ నప్పుడు వ్రాసి యిచ్చెదమని చెప్పిరి. వారావఱకు వ్రాసియిచ్చెద మన్న విషయములను మాత్రమే కాక నాతో వారు జెప్పినమటికొన్ని విషయ ములనుగూడ వారిచేత నప్పుడు వ్రాయించి పుచ్చుకొని వారి నిండ్లకుఁబంపివేసి తిని. మనలోని పెద్దమనుష్యులు, సహితము సమయము వచ్చినప్పుడు బొంకు టికును వంచించుటకును సంశయింపరని చూపుటకయి యింతకుఁ బూర్వము నడచిన యొకచిన్నవృత్తాంతము నీసందర్భమునఁ దెలిపెదను.

రాజమహేంద్రవరమున మావీధికి రెండవవీధిలోఁ గొంతచూపరియు జవ్వనియు నయినయొకవైశ్యకాంత యుండెను. భర్త కురూపియు వృద్ధుఁడు నయియుండుటచేత నాతరుణి కొంత పయిమాటల మరగినదయ్యెను. అందు చేత యువజను లనేకు లామెకు వశ్యులయి యుండిరి. ఆకోమటిజవరాలికిని పొరుగింటనే వసించియుండిన యొకబ్రాహ్మణయువతికిని జగడముతటస్థించి నప్పు డావైశ్యాంగన 'నిన్నేమి చేయించెదనో చూడు' మని యాబ్రాహ్మ ణాంగనను బెదరించెనఁట. ఆబ్రాహ్మణయువతి పదునాఱేండ్లప్రాయముగలది; అత్తవారియూరినుండి నవగాత్రములపండుగకు వితంతుమాత పిలుచుకొని రాఁగా పుట్టినింటికి వచ్చియుండినది. ఆతరుణు లిరువును తగవులాడిన మఱు నాఁడురాత్రి పదునొకండుగంట లయినతరువాత ముగ్గు రారక్షకభటులాబ్రా హ్మణగృహముకడకు వచ్చి తలుపు తట్టి కేకలువేసి యాచిన్నదానిని పేరు పెట్టిపిలిచిరి. నిద్రలో కేకలు విని యెవ్వరో తలుపువద్దఁ బిలుచుచున్నారని లేచి వచ్చి తలుపు తీసినయాపదుచును చేయిపట్టుకొని వాండ్రు వీధిలోనికి లాగి, 'నీవు ఆత్మహత్య చేసికొనఁబోవుచున్నావని మాకు సమాచారము తెలి సినది; ఆరక్షకస్థానమునకు నడువుము' అని బలాత్కారముగా నీడ్చుకొని

పోయి కొంతదూర మరిగినతరువాత దారిలో నొకయరుగుమీఁద నామెను గూర్చుండఁబెట్టి యామె నెందునకో నిర్బంధింపఁ జొచ్చిరఁట. అంతట నా చిన్నదానిభాగ్యముచేత నాత్రోవను బోవఁ దటస్థించిన యొక పెద్దమనుష్యుఁ డామెయేడుపువిని చేరరాఁగా భటులు భయపడి పడుచును విడిచిపాఱి పోయిరఁట. తచ్ఛాఖవాఁడైనయాబ్రాహ్మణగృహస్థుఁ డాయువతివలన జరిగిన వృత్తాంత మంతయు విని యామెను వెంటఁబెట్టుకొని యింటికిఁ గొనిపోయి కొమార్తెనిమిత్త మేడ్చుచున్న తల్లి కప్పగించి పోయెను. అట్లు విడిపించి యా తరుణిమానమును కాపాడినయా పెద్దమనుష్యుఁడు మఱునాఁడు ప్రాతఃకాలము ననే నాయొద్దకువచ్చి గతరాత్రిజిరగినయారక్కుకభటులదౌర్జన్యమును నాతోఁ జెప్పి పత్రికలోఁబ్రకటింపుమని కోరెను. నేనారెండుస్థలములకును బోయి విచారింపఁగా నేను విన్నదంతయు వాస్తవమయినట్లు స్పష్టపడెను. నే నాదుర్ఘ్యమును గూర్చి విశేకవర్ధనిలో వ్రాసిప్రకటించితిని. ఆరక్కుకమండలాధ్యక్షుఁడు పత్రికలో వ్రాయఁబడినవిషయమునుగూర్చి విచారణముచేయ నారంభింపఁగా, నేను విన్నకన్న సంగతులను సరిగాఁ జెప్పితిని; నాతోఁ జెప్పిన పెద్ద మనుష్యుఁడు తానావిషయమే యెఱుఁగననియు ,నాతో నేమియు జెప్పనే లేదనియు, సాక్ష్యమిచ్చెను; ఆచిన్నదానితల్లి తమయింట నేమియునల్లరిజరగ లేదనియు, తనకూఁతురారాత్రి తెల్లవాటినదాఁక తనయొద్దనే పరుండియుండె ననియు, తెలియఁజేసెను; పరిభవపఱుపఁబడినయాపడుచు తన్నెవ్వరును వీధిలోని కీడ్చుకొని పోలేదనియు, తానింటిసుఖముగా నిద్రించుచుంటి ననియు, చెప్పెను. అయినను, ఆరక్కుకభటాధ్యక్షుఁడు నామాటియందు విశ్వాసముకలవాఁడయి, ఆభటులపేరులు తరువాత నావలనఁ దెలిసికొని వారి ననారోగ్యకరమైన మన్నెపుప్రదేశమునకుఁ బంపి శిక్షించెను. పిమ్మట మొదట నాతోఁ జెప్పినపెద్దమనుష్యుఁడు మరల నాయొద్దకువచ్చి, నిజము చెప్పినయెడల స్త్రీలు కార్యస్థానములవెంటఁ దిరుగవలసివచ్చునని తానట్లు కల్ల లాడవలసివచ్చె ననియు, స్త్రీలవిషయమున జొంకిన నన్నతదోషము లేదనియు, చెప్పి క్షమా

ర్పణముచేసెను. లిఖితపూర్వకమయినసాక్ష్యము లేక పెద్దమనుష్యులమాట లను నమ్మి పని చేయఁ బూనుట యీదేశములో క్షేమకరము కాదని నా కప్పుడు మొట్టమొదట బోధపడినది.

ఇఁక మరల మనము మనమునబుగారి వ్యవహారమునకు వత్తము. నా ప్రాణమిత్రులైనబసవరాజుగవర్రాజుగారు పత్రికానిర్వహణాదులయందు నా కత్యంతసహాయులుగానుండినను, ఆయన కామరాజుగారితోడియల్లుఁడగుట చేత నేనే యాయన కీవ్యవహారములో నేమియు పని పెట్టకుంటిని. అయినను గవర్రాజుగారుమాత్రము బంధుత్వమును బట్టి కామరాజుగారిపక్షమే చేరవలసినవా రయినను న్యాయైకపక్షావలంబముచేతను స్నేహభావముచేతను నాపక్షమునే వహించి యుండి నేనొకవేళ కామరాజుగారికి విరోధముగా పని చేయ నియమించినను చేయుటకు సంసిద్ధులయియే యుండిరి. మేమాకాలమునందు ప్రజాక్షేమమునిమిత్తమయి పనిచేయవలసివచ్చినప్పుడు స్వజాతివాఁడనియు బంధువనియు మిత్రుఁడనియుఁ జూచెడివారముకాము. నేనొకనాఁడు ప్రొద్దువాకన్యాయస్థానమునకుఁ బోయి ప్రచ్ఛన్నముగా నొకమూలఁ గూరుచుండి యాఘనునివర్తన మంతయు సావకాశముగాఁ జూచి వచ్చితిని. నేను వచ్చితినని వినియు వివేకవర్ధనిలోఁ దనమీద వ్రాయఁబడినదానిని జదివియు మొదట నతఁడించుక సంచలించెనుగాని లంచములయం దాతఁడేటిన ధైర్యాలి యగుటచేతను పట్టణములో నత్యంతప్రబలుఁడుగా నుండిన చిత్రపు కామరాజు గారు తనకుమంత్రియయి సహాయుఁడయి యుండుటచేతను జంకక లంచములకుఁ గొంకక యెప్పటివలెనే వ్యవహారము నడపసాఁగెను. అంతేకాక వారివును తత్పక్షమువారును జేరి నాకు చెఱుపు చేయ యత్నించుచుండిరి. ఉద్యోగస్థులందఱును వారిపట్టగుటచేత నాకప్పుడు సహాయులుగానుండువారు న్యాయసభలలో నెవ్వరును లేరు. బంటుమొదలుకొని ప్రభువువఱకు నెల్లరును ప్రతిపక్షులకే సహాయులుగా నుండిరి. వివేకవర్ధనిని జదివియు మామండల న్యాయాధిపతిగా రెంతమాత్రమును విచారణ చేయక యుపేక్షించి యూర

కుండిరి. మంత్రాంగమును నడపెడిక్రిందియుద్యోగస్థులు ప్రొడ్వివాకు లగు పోలూరి శ్రీరాములుగారు కేవలధర్మమూర్తులనియు వారిపైని దోషారోపణము చేయు మాబోటు లీర్ష్యాపరు లగు నీతిమాలినదుష్టులనియు మామండల న్యాయాధిపతిగారికి దృఢవిశ్వాసము కలుగునట్లు చేసిరి. మండలన్యాయసభలోని యప్పటి రాజసేవకులలో పదిరూపాయల జీతముగల లేఖకుడైన బయ్యపు నేడి వేంకటజోగయ్యగారొక్కరుమాత్రము నాకుమిత్రులయి నాపక్షమవలంబించి యుండిరి. ఆయనవలననే నాకప్పుడు న్యాయస్థానమునందు జరగు కుతంత్రములు కొన్ని యప్పుడప్పుడు తెలియుచుండెను. ఈవిధముగా నధికారబలమును మనుష్యబలమును మాప్రతిపక్షులపక్షమునసే యున్నను సత్యబలమును దైవబలమునుమాత్రమే మాకు సహాయములయి యుత్సాహజనకములుగా నుండెను. దుర్బలపక్షమైన మాకపజయము తప్పక కలుగునని యెల్లవారును బ్రతీక్షించుచుండిన యాకాలములో నీశ్వరుఁడు మా కొక్కయాధారమును గనఁబఱిచెను. చిత్రపుకామరాజుగారు మునసబుగారినిమిత్తము వ్రాసినచిత్తుతీర్పు కాగితములను శుద్ధప్రతులు వ్రాయఁబడినతరువాత చించివేసి యాముక్కలను చింపివేయఁబడినయితరమైన కాగితపుముక్కలను గలిపి తమయింటి కెదురుగా నుండిన పాడుదొడ్డిలోని పెంటకుప్పలలోఁ బాఱవేయించుచుండిరి. అందులో తీర్పుముక్కలున్నవని మాకప్పుడు తెలియకపోయినను వారియింటి కెదుటింటిలోఁ గాపురమున్న యొకన్యాయవాది వచ్చి వారేవో కాగితపుముక్కలు పాఱవేయుచున్నారని నాతోఁజెప్పెను. అవియొందులకైనను బనికి రావచ్చునని తలఁచి వీధులు తుడుచుదాని కేమైనయిచ్చి యాముక్కలెత్తించి తీసికొని రావలసినదని నే నాన్యాయవాదితోఁ జెప్పితిని. అతఁడట్లుచేయించి రెండుబుట్టలతో ముక్కలను మాయింటికడఁ జేర్చెను. ఆముక్కలే మైనతికి చదువఁదగియుండునేమో యని యొకదానితోనొకటి చేర్చి ప్రయాసపడి యతికింపఁ జొచ్చితిని. శ్రమపడి యతికించినవానిలోఁ గొన్ని కర్ణగాహి మొదలైనవారికి వ్రాయఁబడిన యుత్తరములయి యెందునకుఁ బనికిరానివయి

పోయెను. ముక్కలు సంగ్రహించి తెచ్చినన్యాయవాది యతికించినవానిలో రెండుకాగితములు చేరి పూర్ణముగా నొకతీర్పయ్యెను. పడిన ప్రయాసము వ్యర్థమయిపోలేదని నా కప్పు డపరిమితసంతోషము కలిగినది. ఆవ్యాజ్యమును గోలుపోయినవా డొకమహమ్మదీయుఁడు. నాసహపాఠియు రెండవతరగతి న్యాయవాదియునైన దామరాజు నాగరాజుగారిచేత నామహమ్మదీయునిఁ బిలిపించి మాటాడఁగా, అతఁడు కామరాజుగారు లంచ మిమ్మని తన్నడిగినప్పు డీదవాఁడగుటచేతఁ దానియ్య లేకపోయితిననియు ప్రతివాదియొద్ద లంచముపుచ్చుకొని మునసబు వానిపక్షమున తీర్పుచేసెననియు చెప్పెను. ఆ సంగతులనే తెలుపుచు మహమ్మదీయునిసమ్మతితో మండలన్యాయాధిపతిపేర విన్నపమొకటి వ్రాయించి దానిలోవానిచేత వ్రాలు చేయించి, చిత్తుతీర్పు యొక్క సగముభాగము నందుతోఁ జేర్చికుట్టించి. మండలన్యాయసభలోఁ బెట్టించితిమి. నాగరాజుగారియొద్ద లేఖకుఁడుగానుండిన మిర్తిపాటి రామయ్యగా రావిన్నపములోఁ బేర్కొనఁబడిన సాక్షులలో నొకఁడు. ఈవిన్నపము సంగతి తెలియఁగానే మహాతాంత్రికుడైన కామరాజుగా రామహమ్మదీయుని రహస్యముగాఁ దనయింటికి రప్పించి, వానికి వాజ్యపు మొత్తమునకు ద్విగుణముగా ధనమిచ్చి వానియొద్దనున్న తీర్పుముక్కల నపహరించెను. అన్ని రూపాయలొక్కసారిగా చేతఁబడఁగానే యామహమ్మదీయుఁడు పట్టరాని సంతోషముతోఁ దనమిత్రులకు విందు చేసెను. ఈవిందువలన ముక్కలుపోయినట్టుమాకుఁ దెలిసినది. ఈలోపల మటిమూడునాలుగుతీర్పుల ముక్కలనుగూడ మేమతికి పూర్తిచేసితిమి. ముక్కలు పోయినసంగతి తెలియఁగానే సాక్షియైన మిర్తిపాటి రామయ్యగారిచేత మహమ్మదీయుఁడు చిత్రపుకామరాజు గారివద్దసొమ్మ పుచ్చుకొనితిరిగిపోయి ముక్కలిచ్చివేసెననియు, కామరాజుగారు మునసబుగారికి లంచములు కుదుర్చుచున్నట్టును దీర్పులువ్రాసియిచ్చుచున్నట్టును బుజువు చేయుటకు తనయొద్ద నాధారము లున్నవనియు, మహమ్మదీయునితీర్పుయొక్క సగముముక్క తనయొద్దనున్నదనియు, మండల

న్యాయసభలో నొకవిన్నపము పెట్టించితిమి. ఇంతలో కామరాజుగా రా మహమ్మదీయునిచేత తనవిన్నపములోనిసంగతు లేవియుఁ దానెఱుఁగననియు, ఒక న్యాయవాది (దామరాజు నాగరాజుగారు) మోసము చేసి తనచేత నందులో సంతకముచేయించెననియు, తనవిన్నపమును విమర్శింపనక్కఱలేద నియు, మఱియొకవిన్నపమును బెట్టించెను. అందుపైని మండలన్యాయాధిపతి గారా న్యాయవాదిని మహమ్మదీయునిని బిలిపించి వారు చెప్పినసంగతులను గ్రహించిరిగాని పిమ్మట నేమియుఁజేయక యూరకుండిరి. మిర్తిపాటి రామయ్యగారిచ్చిన విన్నపముపైని మామండలన్యాయాధిపతిగారు మహమ్మదీయునితీర్పుయొక్కసగముముక్కను బుచ్చుకొని, సాక్షుల పేరులను తక్కిన యాధారములను గ్రహింపవలసినదని యుత్తరువిచ్చిరి. నాయొద్ద నింకను తన గ్రాతఁతో నున్న ముక్కలున్నవని కనిపెట్టి నాయొద్దనున్న ముక్కలన్నిటిని నిచ్చివేసినపక్షమున నైదువేలరూపాయల నిచ్చెదమని చిత్రపు కామరాజు గారు నాకు సందేశమును బంపిరి. ఆసందేశము నప్పుడు నేను తిరస్కారభావముతో నిరాకరించితిని. ఇప్పటికైదుతీర్పులముక్కలను మేము పూర్ణముగా నతికింపఁగలిగితిమి. అతికింపఁబడినవానిలో నొక్కతీర్పునుమాత్రము నాయొద్ద నుంచుకొని తక్కిన నాలిగింటి ముక్కలను ఒక్కకాగితపుసంచిలోఁబెట్టి నా యుంగరముతోనే లక్కముద్రవేసి, మిర్తిపాటి రామయ్యగారిని నావెంట మండలన్యాయసభకుఁదీసికొనిపోయి, ఆముక్కలసంచిని విమర్శదినమువఱకును న్యాయాధిపతి సొంతపెట్టెలోనే యుంచుకొనునట్లు విన్నపము గ్రాయించి, వానిని దొరవారికిఁ బ్రదర్శింపించితిని. ఇంకను మేము క్రొత్తతీర్పుల నతికిం చుటకయి పాటుపడుచునే యుంటిమి. పనికిమాలినవని తీసివేసినముక్కలు పోఁగా నింకను బుట్టెడుముక్కలు నాయొద్ద మిగిలియుండినవి. వానిలోనేవైన సరిగా నతుకునేమో చూచుటకయి యీబుట్టను నేను దామరాజు నాగరాజు గారియొద్దనుంచితిని. ఆమఱునాడుఁదయమున జాముప్రొద్దెక్కిన తరువాత నొకరెండవతరగతిన్యాయవాది నాగరాజుగారి యింటి యొద్దినుండి మా

యింటిదారిని బోవుచు వీధిలోనిలువఁబడియున్న నాతో మాటాడుటలో మున సబుగారును కామరాజు గారును నాగరాజు గారియింటి కేదోపనిమీఁదఁదస్కఁ బంపినట్లు పొకపాటునఁ గొన్ని మాటలు జాఱవిడిచెను. నేనాయనను బంపివేసి వెంటనే నాగరాజు గారియింటికిఁబోయి యాముక్క-లబుట్టను దీసికొనివచ్చి నాపెట్టెలోఁబెట్టి తాళము వేసితిని. ముక్క-లనిచ్చినచోఁదనకేనూఱురూపా యలిచ్చెదమని సందేశము పంపిరనియుఁదాను నిరాకరించితిననియు నాగరాజు గారు తరువాతనాతోఁ జెప్పిరి. అటుపిమ్మట రెండుమూడుదినములలో నాకు మొదటిముక్క-లను దెచ్చియిచ్చినన్యాయవాది మాయింటికివచ్చి తనకాదిన మున న్యాయసభలో పనిలేదనియు బుట్టతీసికొనిపోయి తీర్పుల నతికించెద ననియుఁజెప్పెను. నే నామాటనమ్మి ముక్క-లబుట్ట నిచ్చివేసితిని. కామ రాజుగారేదో మాయోపాయము పన్ని ముక్క-లబుట్ట నపహరించిరని నాటిసా యంకాలమే పట్టణములో నొకప్రవాదము కలిగెను. కామరాజుగారు ధన కాములయినవారికి ధనమిచ్చియు స్త్రీకాములయినవారికి స్త్రీలను సంధిం చియు వివిధమాయోపాయములచేత స్వకార్యమును సాధించుకొనెడు పరమ సామర్థ్యముగలవారు. ముక్క-లబుట్ట ప్రతిపక్షులను జేరిన దన్న వార్తనాచెవిని బడఁగానే నేనాన్యాయవాదికడకుఁబోయి యడుగఁగానతఁడాబుట్టలో పనికి వచ్చుముక్క-లేవియు లేనందున వానిని కాల్చివేసితినని చెప్పెను. అంత టితోనన్ని ముక్క-లును పోయినవని యెల్లవారును దలఁచియుండిరేగాని నా యొద్ద నింకొక్క-తీర్పు మిగిలియున్నదని నామిత్రులు సహిత మెఱుఁగరు. కామరాజుగారు గూఢచారులనుబెట్టి నేనెక్క-డెక్క-డకుఁ బోవుచుందునో యెవ్వరెవ్వరితో మాటాడుచుందునో యేమేమిపనిచేయుచుందునో నాపత్ర నము సర్వమును గనిపెట్టుచుండెడివారు.

మిర్తిపాటి రామయ్యగారి విన్నపముపైని మండలన్యాయాధిపతిగారు విమర్శకు జూన్ నెల 26 వ తేది నిర్ణయించి, సాక్షులకాహ్వానములు పంపి, అయావ్యాజ్యముల గ్రంథములు పంపుమని ప్రొడ్వొకాసన కుత్తరువు చేసిరి.

విమర్శదినము రాకమునుపే యేలాగుననోకాని మండలన్యాయాధిపతి గారి పెట్టెలోని తీర్పులముక్కలు సిరస్తాదారుగారిచేతిలోనికి వెళ్ళినవి. అత్యంత శమర్థుఁడును పరమతాంత్రికుఁడును మాయోపాయవిశారదుఁడు నైన చిత్రపు కామరాజుగా రాముక్కల నేలాగునసైన నపహరింపవలెనని సర్వవిధములఁ బ్రయత్నించుచుండిరి. అప్పుడు మండలన్యాయసభలో సిరస్తాదారుగా నుండినరొజారియోదొరగాగివద్ద లంచములవ్యవహారములలో దండశాఖాలేఖ్యరక్షకుఁడైన (Criminal Record-keeper) బొల్లాప్రగడ వెంకన్నగారు మంత్రిగా నుండిరి. ఈమంత్రిమణిగారు నూఱురూపాయలు లంచము మాటాడినప్పుడు పాతికరూపాయలతోనే సిరస్తాదారుని తృప్తిపఱిచి తక్కిన ముప్పాతికరూపాయలును తనకష్టమునకై తానే స్వీకరించుచుండెడి శక్తియుక్తులు గలవాఁడని వాడుక. అనుదినమును సూర్యనమస్కారములు చేయుచు నిష్ఠాపరుఁడయి యుండెడి యీమంత్రిశిఖామణికి మున్నూఱురూపాయ లిచ్చి చిత్రపు కామరాజుగారు తీర్పులముక్కలను తీసివేయించుట కేర్పాటు చేసిరఁట. ఈమొత్తములో నిరువదిమైదురూపాయలును రెండుసారాబుడ్లును దక్క సిరస్తాదారుగారికి మఱేమియు దక్కలేదఁట. న్యాయసభలో మండలన్యాయాధిపతిగారిసమక్షమునఁ బ్రదర్శింపఁబడినముక్కలను దీసివేయుటయెట్లా యని గొప్పవిచారముపుట్టినది. ముక్కలను దొంగ లెత్తుకొనిపోయినట్లు కనఁబఱుపవలెనని హారు మొట్టమొదట నాలోచించి సరి యనుకొనిరి. అయాలోచననుబట్టి తెల్లవాటి విమర్శ యారంభ మగు ననఁగా 25వ తేది రాత్రి న్యాయసభాభవనముయొక్క గోదావరివైపున నున్నతలు పొకటి తెఱవఁబడి, సిరస్తాదారునియొక్కయు నొక లేఖకునియొక్కయు వ్రాత పెట్టెలు పగులఁగొట్టఁబడి, కాగితములు చిందరవందరగా నేలమీఁద చిమ్మివేయఁబడినవి. సొమ్ము పెట్టెసమీపమునసే యున్నను దాని నెవ్వరును ముట్టుకోనేలేదు. కామరాజుగారి వ్యవహారముతో సంబంధించిన కాగితములను న్యాయసభాభవనములో దొంగలుపడి యెత్తుకొనిపోయిరని పట్టణమున గొప్ప

ప్రవాదము పుట్టినది. నాఁడు విచారణదిన మగుటచేత సాక్షులును పౌరులును పగలు పదిగంటలు కాకమునుపే సభాభవనమునకుఁ బోయి యుండిరి. సాక్షినయి యుండుటచేత నేను మిత్రులతోడ సభామందిరమునకు ముందుగానే పోయియుంటిని. అప్పటికి సభాభవనములో నొక వింత నడుచుచున్నది. ఆవఱకే సిరస్తాదారుగారును క్రిమినల్ రికార్డుకీపరుగారును వచ్చి యొకగదిలో తలుపులు వేసికొని కూర్చుండి రహస్యముగా నేదో పనిచేయుచుండిరి. నేనును నామిత్రులును తాళముచెవి పెట్టుతలుపుసందులోనుండి యొకరొకరుగా లోపలఁ జూచితిమి. సిరస్తాదారుగారును బొల్లాప్రగడ వెంకన్నగారును ఒక చోటఁగూరుచుండి కాగితపుముక్కల నొకకాగితపుసంచిలో వేయుచుండిరి. వారిపార్శ్వమున దీపము వెలుఁగుచుండెను. ముద్రవేయుటకుఁ గాఁబోలును లక్కకణిక వెంకన్నగారిచేతిలో నుండెను. ఇంతలో న్యాయాధిపతిగారును సభకు విజయంచేసిరి. ఆయన స్వపీఠము నధిష్ఠింపఁగానే మిర్తిపాటి రామయ్య గారు వచ్చి తనచేత నర్పింపఁబడిన ముక్కలు మార్పఁబడుచున్న వనియు, వెంటనే తనముక్కలను దనకుఁ జూపవలసినదనియు, న్యాయాధిపతిగారి ముందఱ మొఱ్ఱపెట్టుకొనెను. కొంచెముసేపటికి సిరస్తాదారు వచ్చి యతికించి యుండనిముక్కలను గొన్నిటినిడెచ్చి న్యాయాధిపతిగారి బల్లమీఁదఁబెట్టెను. శోధించి చూచి యవితాను కాగితపుసంచిలోఁ బెట్టియిచ్చిన ముక్కలు కావనియు, సిరస్తాదారు ముక్కలను మార్చుచుండఁగా చూచినసాక్షులున్నారనియు వెంటనే విమర్శ చేయవలసినదనియు, మిర్తిపాటి రామయ్యగారు బహువిధముల న్యాయాధిపతిగారిని ప్రార్థించెను. ముక్కలు పోయినందుకుఁ దాముచేయవలసినపని లేదని న్యాయాధిపతిగారు సెలవిచ్చిరి. అంతేకాక మామండలన్యాయాధిపతిగారు మిర్తిపాటిరామయ్యగారినిపిలిచి,నీవపకారమునొందిన వాదిప్రతివాదులలోఁ జేరినవాఁడవు కావు గావున నీవిన్నపమును విమర్శింప వలనుపడదని చెప్పి పంపివేసిరి. మండల న్యాయసభలోని న్యాయవిచారణ నాటి కీవిధముగా ముగిసినది. ఆవఱకు కామరాజుగారును తత్పక్షా

వలంబులును నయమున భయమున బుజ్జగించియు బెదరించియు మిర్తిపాటి రామయ్యగారినే వశ్యుని జేసికొని తమపక్షమునకుఁ ద్రిప్పుకోవలెనని కృషి చేసిరికాని సఫలమనోరథులు కాలేకపోయిరి. "బలవంతులతో నేల విరోధ పడియెదవు? ఈపనివలన నీకు వచ్చెడులాభమేమి!" అని యడిగెడివారితో నెల్ల నతఁడు తా నావఱకుఁ బొందిన యుపదేశానుసారముగా ప్రజాక్షేమము (Public good) కొఱకని చెప్పుచు వచ్చెను. అందుచేత జను లతనిని గొంతకాలము "పబ్లిక్ గుడ్డుగాఁ" డను వినోదనామముతో కోడిగములకుఁ బిలుచుచుండిరి. ముక్కలు దొంగలెత్తుకొనిపోయిరని చెప్పుటకయి మొట్ట మొదట రాత్రివేళ తలుపు తెఱచి కాగితములను తాఱుమాఱుగా పాఱవైచి వను, కాగితములనిమిత్తమే దొంగలు పడిరన్నచో నేరము చిత్రపుకామరాజు గారినిఁదనో మునసబుగారినిఁదనో సిరస్తాదారుగారినిఁదనో మోపఁబడు నని భయపడి వారు తరువాత ముక్కలు పోలేదని పలుకుచు చిత్రపు కామ రాజుగారి వ్రాతలో నున్న పనికిమాలినముక్కలను దెప్పించి గదిలోఁ గూరు చుండి రహస్యముగా వానిని పూర్వపుముక్కలకు మాఱుగా నొకకాగితపు సంచిలోవేసి ముద్రవేసిరి. ముక్కలుపోలేదని సిరస్తాదారుగారు కడపట మండలన్యాయాధిపతిగారిముందు పెట్టి చూపినవి యీక్రొత్తముక్కలే. ఈ ప్రకారముగా ముక్కలుపోయినను వ్యవహార మంతటితో పోలేదు.

రాజమహేంద్రపురారక్షకపర్యవేక్షుఁడు (Police Inspector) ఈయన్యాయమునువిని విచారపడి నన్ను మండలారక్షకాధ్యక్షుని (District Police Superintendent) కడకుఁ గొనిపోయి మాటాడెను. ఆరక్షకా ధ్యక్షుఁడు జరగినదంతయువిని మనసు కరఁగినవాఁడయి యీ వ్యవహారములో తనచేతనైన పనియంతయుఁ జేసెదనని చెప్పి, న్యాయసభలో జరగిన చౌర్య విషయమయి విచారణ జరపుటకు సెలవియ్యవలసినదనియు, పోయినముక్కల విషయమయి సిరస్తాదారునియొక్క యాలోచనమీఁదనే యీపని జరగిన ట్టనుమానింపఁ దగియున్నదనియు మండలన్యాయాధిపతి కుత్తరమువ్రాసెను.

అట్టివిచారణ యావశ్యకము లేదనియు, వస్తువులేవియు పోలేదనియు, ముక్కాల దొంగతనమునుగూర్చి తనసిరస్తాదారువిషయమయి సందేహపడుట కవకాశము లేశము లేదనియునతఁడు బదులువ్రాసెను. అందుపైని మండలారక్షకాధ్యక్షుఁడు జరిగిన సంగతి యంతయు నాచేత వ్రాయించి పుచ్చుకొని నామిత్రుల నొక రిద్దటినిగూడ విచారించి తాను వెంటనే కాకినాడకుఁ బోయి మండలదండ విధాయితో నడచినకథయంతయు విన్నవించి, సిరస్తాదారుని క్రిమినల్ రికార్డు కేపరును పట్టుకొనుట కయి యాయనయొద్దనుండి యధికారపత్రములను (Warrants) గొనివచ్చెను. ఆమఱునాఁడు రొజారియోదొరవారును బొల్లా ప్రగడ వెంకన్న గారును భోజనములు చేసి న్యాయస్థానమునకుఁ బోవునిమి త్తము బట్టలు కట్టుకొనుచున్న సమయములో నారక్షకభటులు వారియిండ్లకుఁ బోయి వారినిరువురను బట్టుకొని యారక్షకస్థానమునకుఁ గొనిపోయి కొట్లలోఁ బెట్టిరి. ఈసంగతి తెలియఁగానే యూరంతయు నల్లకల్లోలమయ్యెను. ఎల్ల వారును పురమున నెక్కడఁ జూచినను ఈవిషయమునే ముచ్చటించుచుండిరి. ప్రతిపక్షులపక్షువారు తోడనే పరుగెత్తుకొనిపోయి యావైపరీత్యమును మండలన్యాయాధిపతిగారితో మనవిచేసిరి. ఆయన యద్భుతపడి సిరస్తాదారుని వెంటనే పట్టిపెట్టవలసినదనియు, అతఁడు నిర్దోషియనియు, అతఁడు లేకపోవుటచేత న్యాయస్థానకార్యముల కడ్డంకి కలుగుచున్నదనియు, ఆరక్షకాధ్యక్షునిపేర లేఖవ్రాసెను. ఆరక్షకశాఖవారు దానిని మన్నింపక యా సాయంకాలమే వారినిరువురను పడవ యెక్కించి కాకినాడ మండలదండ విధాయియొద్దకుఁ దీసికొనిపోయిరి. సాక్ష్యమిచ్చుటకు మేమును వారితోడనే పోయితిమి. మండలదండవిధాయిగారు ప్రథమవిచారణచేసి మావలన సాక్ష్యములను గైకొని, రాజమహేంద్రవరమునకు వచ్చి చౌర్యము జరిగినస్థలమును జూచి, మండలన్యాయాధిపతిగారివలన వాగ్మూలమును గైకొని, బొల్లాప్రగడ వెంకన్న గారిని విడిచిపెట్టి సిరస్తాదారుగారినిమాత్ర మంతిమవిచారణనిమిత్తము కుండలదండాధికారికార్యస్థానమునకుఁ బంపిరి. మామండలదండాధికారియు

న్యాయాధిపతియునయిన వాలేసుదొరగా రీవ్యవహారములో సాక్షియయి యుండినందున చెన్నపురి యున్నతన్యాయసభవారు విచారణనిమిత్త మీవ్యవహారమును కృష్ణామండలదండాధికారికార్యస్థానమునకుఁ బంపిరి. అక్టోబరు నెలలో నక్కడ విచారణజరగెను. ఈమూడుమాసములును మాసిరస్తాదారు గారు కారాగృహమునందే యుండవలసినవా రయిరి. మాసిరస్తాదారుగారిస్థితి మిక్కిలి శోచనీయమైనదిగా నుండెను. ఆయన యీవ్యవహారములోఁ బొందినలాభ మత్యల్పము. ఆయన కెనమండుగురో తొమ్మండుగురో బిడ్డలు. ఏనెలజీతమా నెలలోనే యన్నపానములక్రింద వ్యయపడుచుండుటచేత నింటపదిదినములగ్రాసమున కైననునిలువలేదు. ఆయనస్థితిని విచారించినచో విచారణచేసిన మండలదండాధికారిగారికిని ప్రతిపక్షులమై యున్నమాకునుగూడ పరితాపకరముగా నుండెను. విచారణ జరిగినవిూఁదట కృష్ణామండలదండాధికారిగా రగు కెల్సాలుదొరగారు సరియైనముక్కలు మండలన్యాయసభలో నర్పింపఁబడినందుకు లేశమైనను సందేహము లేదనియు, ఆముక్కలుపోయి వానిస్థానమున వేఱుముక్కలు వచ్చుట నిశ్చయమేయైనను సిరస్తాదారే వాని నపహరించినట్టు సాక్ష్యములేనందున నతఁడు నిర్దోషియనియు, వ్రాసి రొజా రియోదొరగారిని విడుదల చేసిరి.

ఈలోపల మావివేకవహ్నిలో వ్రాయఁబడినయంశమును జూచి చెన్నపురి దొరతమువా రున్నతన్యాయసభవారికి వ్రాయఁగా, వారు విమర్శ చేసి పర్యవసానము తమకుఁ దెలుపవలసినదని మామండలన్యాయాధిపతిగారికుత్తరు విచ్చిరి. అప్పుడు మండల న్యాయాధిపతిగారు మేలుకొని నన్నును మఱి కొందఱిని పిలిపించి విమర్శ కారంభించిరి. విచారణారంభదినమున మాప్రతిపక్షులైన చిత్రపు కామరాజుగారు మొదలగువారు మహోల్లాసముతో సభకు వచ్చి నవ్వుమొగములతో సావజ్ఞముగా నావంకసారెసారెకుఁ జూచుచు నాకెదురుగా కుర్చీల నలంకరించి కూరుచుండిరి. ఈవిచారణలో నేను తప్పక కారాగృహమునకుఁ బంపఁబడుదునని వారికిమాత్రమేకాక యెల్లవారికిని గట్టి

నమ్మకము కలిగి యుండెను. నాయొద్దనుండిన తీర్పులముక్క లన్నియు పరుల పాలయి భగ్నములైపోయినవి; వాని నన్యాక్రాంతము చేసిన సిరస్తాదారుగారు మండలసభలో నిర్దోషులుగా నెన్నఁబడి విముక్తులయిరి; విచారణకుఁ బూనిన మండలన్యాయాధిపతిగారు నాపైని సదభిప్రాయము లేనివారయి ప్రతిపక్షులపక్షము నవలంబించినవారుగా నుండిరి. ఇట్లు నిమిత్తములన్నియు పైకి నాకు ప్రతికూలములుగాఁ గనఁబడుచుండినను కడపట సత్యము జయింపకపోదని నాకుమాత్రము ధైర్యముండెను. నాయొద్ద నింకొకతీర్పుముక్క మిగిలియున్నదని నామిత్రులకుఁ గాని యమిత్రులకుఁగాని తెలియదు. అన్నిముక్కలట్లు విఫలములయి పోయినప్పుడు డీయొక్కముక్కమాత్రము సఫలమగునని యూహించుట కంత యవకాశము లేకపోయినను, ఇల్లు వెడలునప్పుడు నే నాతీర్పుకాగితమును చొక్కాసంచిలో వేసికొనియే న్యాయసభకుఁ బోయితిని. మండలన్యాయాధిపతిగారు తమప్రక్కనే క్రింద నా కొక్కకుర్చీని వేయించి కూర్చుండ నెలవిచ్చిరి. విచారణారంభమగుటకు ముందుగా నే నొకకాగితముపోఁద నావద్ద కామరాజుగారివ్రాతితో నున్న చిత్తుతీర్పింకొకటి యున్నదనియు, ఆవ్యాజ్యపుగ్రంథమును వెంటనే తెప్పించెడిపక్షమున దాని సంఖ్యను దెలిపెదననియు, వ్రాసి న్యాయాధిపతిగారిచేతి కిచ్చితిని. సంఖ్య చెప్పవలసిన దని నావ్రాఁతక్రిందనే వ్రాసి యాయన యా కాగితమును నా చేతి కిచ్చెను. దానియడుగున సంఖ్యను వ్రాసి కాగితమును మరల నేను దొరగారి కిచ్చితిని. ఆయన తత్క్షణమే యొకయుత్తరపు కాగితమునందుకొని దానిపై నేమోవ్రాసి యాలేఖ నొక కాగితపుసంచిలోవేసి జిగురంటించి చెంత నున్న భటుని బిలిచి పరుగెత్తుకొనిపోయి నీ విది ప్రౌడ్వివాకసభలోనిచ్చి వారిచ్చినది గొనిరమ్మని యాజ్ఞాపించెను. నాకును దొరగారికిని నడచినయుత్తరప్రత్యుత్తరము లేవో యితరుల కెవ్వరికిని దెలియలేదు. ప్రౌడ్వివాకసభ యా యావరణములోనే యుండినందున పోయినభటుఁ డరగంటిలోపలనే యా వ్యాజ్యపుగ్రంథమును గొనివచ్చి దొరవారిచేతి కిచ్చెను. అప్పుడు నాజేబు

లోనికాగితమును పైకిదీసి దొరగారిచేతి కిచ్చితిని. దొరతనమువారిన్యాయ
వాది యగుటచేత కామరాజుగారివ్రాత యందఅకుఁ దెలిసినదిగా నుండెను.
నే నిచ్చినచిత్తుకాగితములో హంసపాదములు తుడుపులు ననేకములున్నవి.
వ్యాజ్యపుగ్రంథములోనితీర్పు సరిగా దానికి శుద్ధప్రతిగా నున్నది. ఆరెంటిని
జూడఁగానే దొరగారికి మనుఘున్న యభిప్రాయమంతయు నొక్కసారిగా
మాటిపోయినది. ఆయన యాచిత్తుతీర్పునుదీసి కామరాజుగారిచేతి కిచ్చి యిది
నీవ్రాతయగునా కాదా యని యడిగెను. ఆకస్మికముగాఁ జూపఁబడుటచే
నాలోచించుకొనుట కవకాశములేక చేతులు వడఁక గద్గదస్వరముతో "నా
వ్రాతవలెనే యున్నది" అని యాయన బదులు చెప్పెను. "ఇది తప్పక నీ
వ్రాతయే. సత్యము నా కిప్పుడు బోధపడినది. (నన్నుఁజూపి) ఇతఁడు
న్యాయస్థుఁడు. సిరస్తాదారును మీరును గలిసి యీతనిపై నాకు దురభిప్రాయ
మును గలిగించితిరి. ఈవఱకు పోయిన ముక్కలన్నియు నిజమైనవే. ఆము
క్కలను సిరస్తారునకు లంచమిచ్చి మార్పించినవాఁడవునీవే. విమగ్నునిమిత్తము
తీపటిదినము నిన్ను దండవిధాయి యొద్దకుఁ బంపెదను. అని కోపముతోఁ
బలికి, మామండలన్యాయాధిపతిగారు కాగితమును కలమును గైకొని సిరస్తా
దారును క్రిమినల్ రికార్డు కీపరును పనిలోనుండి తొలఁగించినట్లు వ్రాసి
చదివి వినిపించెను. నాటికి సభముగిసినది. నవ్వుమొగములతో సభనుప్రవేశిం
చిన మాప్రతిపక్షులు తొంటియుత్సాహమును గోలుపోయి యేడుపు మొగము
లతో సభను విడిచిరి. సత్యము తెలిసినతరువాత సహితము తమపూర్వాభిప్రా
యమును మార్చుకోనొల్లని మనవారిలో నసేకులవలెఁ గాక యూరపియనులు
సాధారణముగా తాము పడినయభిప్రాయము తప్పని తెలియఁగానే దానిని
మార్చుకొందురు. కామరాజుగారు సభనుండి యింటికిఁ బోయి తా మవమా
నమునుండి తప్పించుకొనుట కిఁక మార్గములేదని విచారించి తనసొత్తువిష
మయి మరణశాసనమును వ్రాసి ముగించి యారాత్రియే విషముత్రాగి యాత్మ
హత్యచేసికొనిరి. నాఁడు తెల్లవారుజామున నాలుగుగంటలకు గవర్రాజుగారు

•

•

మాయింటికి వచ్చి నన్ను లేపి తన్మరణవార్తను దెలిపినప్పుడు నా కతివిస్మ
యమును విచారమును గలిగినవి. మండలన్యాయాధిపతిగారు రొజారియోగా
రిని బొల్లాప్రగడ వెంకన్న గారినికూడ పనిలోనుండి తొలగింపగా, వా
రున్నత న్యాయసభవారికిని దొరతనమువారికిని విజ్ఞాపనపత్రములను బంపుకొనిరి
గాని వానివలన గార్యము లేకపోయెను. సిరస్తాదారుగానుండిన రొజారి
యోగా రన్నవస్త్రములకు లేక బిడ్డలతో బాధపడుచు యాచించుటకయి నా
యొద్దకు సహితము వచ్చుచుండెడి వాడు. అల్పకాలములోనే యతడు మతి
చాంచల్యము నొంది కడపట పిచ్చివాండ్ర వైద్యశాలలో దుర్మరణము నొం
దెను. ఉన్నతన్యాయసభవారు పోలూరి శ్రీరాములుగారినికూడ లంచములు
పుచ్చుకొన్నందునకు విమర్శ చేయవలసినదని మండలన్యాయాధిపతి కుత్తరు
వియ్యగా, విమర్శమధ్యమునలే యాకస్మికముగా నతడును దేహావియో
గము నొంది యిహలోకదండనమును తప్పించుకొనెను. ఆయన మరణమున
కును గారణ మాత్మహత్యయే యని జను లప్పుడనుకొనుచు వచ్చిరి. ఆయన
లంచములమూలమున సంపాదించిన ధన మంతయు నీవ్యవహారములో వ్యయ
పడుటయేకాక మునుపున్నదికూడ పోయెనట. ఈశ్వరబలముముందఅను సత్య
బలముముందఅను మనుష్యబలమును ధనబలమును గవ్వకును కొఅగావు. ఈశ్వర
బల మున్నపక్షమున పూరిపుడకయు వజ్రాయుధ మగును; ఈశ్వరబలము
లేనిచో వజ్రాయుధము సహితము పూరికపుడక యగును. ఈశ్వరబలమును
సత్యబలమును ధర్మబలమును గలిగియుండబట్టియేకదా యెందునకును బనికిరాని
దని పెంటలో పాఱవేయబడిన చింపిరికాగితపుముక్కలు త్తమసాధనము
లయి సాక్ష్యమిచ్చి యిందఱిప్రాణములను మానములను ధనమును జీవనమును
గొనగలిగినవి! లోకములో సత్యబలమును ధర్మబలమునే బలములుగాని యవి
లేని యధికారబలమును విత్తబలమును బలములు కావు.

ఆకాలమునందు శరీరప్రయాసముగాక నాకును గొన్నికష్టములు వచ్చి
నవి. మూఢజనులు వానిని గొప్పవారితో వైరము పెట్టుకొన్న నాయవివేక

•

•

మున కారోపింపఁ దొడఁగిరి. నే నవలంబించినపక్షము న్యాయపక్ష మనియుఁ
నీశ్వరప్రీతికర మనియు నాదృఢనిశ్చయ మయినందున నామనశ్శాంతి కెప్పు
డును భంగము కలుగలేదు. ఇట్టిచిక్కులలోఁ జిక్కుకొని యున్న కాలము
లోనే సెప్టెంబరు నెల 8-వ తేదిని మేము మొట్టమొదట రాజమహేంద్ర
వరమున సంఘసంస్కారసమాజమును స్థాపించి పని చేయ నారంభించితిమి.
ఆసమాజములో మొదట నుపన్యాసము లియ్యవలసినభారము నామీఁదనే
పడెను. ప్రథమోపన్యాససమయమునకు నాప్రియమాతకు వ్యాధి ప్రబలి ప్రా
ణముమీఁదికి వచ్చినందున నే నాయుపన్యాసమును కడవఱకును వ్రాయలేక
పొంత వాగ్రూపమునఁ జెప్పవలసినవాఁడ నైతిని. 1878-వ సంవత్సరము
సెప్టెంబరు నెల 22-వ తేదిని నాపాలనే పడిన రెండవయుపన్యాసము నియ్య
వలసినవంతు వచ్చినప్పటికి నన్నుఁ బెంచి పెద్దవానిని జేసి విద్యాబుద్ధులు
చెప్పించి సమస్తవిధములఁ బ్రాణపదముగాఁ గాపాడిన ప్రాణాదికురా లయిన
నాప్రియజనని నన్ను విడనాడి లోకాంతరగతురాలయి నన్ను దుఃఖసముద్ర
ములో ముంచిపోయినది. ఆపెయుత్తరక్రియలు ముగిసినతోడనే యాదుఃఖ
ములోనే నేను రొజారియోగారివ్యవహారములో సాక్ష్యమిచ్చుటకు బందరు
పురమునకుఁ బోవలసినవాఁడ నైతిని. దుర్న్యాయపరులదుర్వ్యాపారములను మా
న్పుట కయి ప్రయత్నించుటచే నా కెందఱితోనో వైరములు సంభవించెను
గాని యాయల్పాంశము లన్నియు నిచ్చట వివరింపవలసినవి కావు. 1878-వ
సంవత్సరాంతమునఁ బ్రకటింపఁబడిన వివేకవర్ధనిలో నిట్లు వ్రాయఁగలిగితిని—
"మే మీపనిని (పత్రికాప్రకటనమును) పూనుకొనుట దేశముయొక్కయు ప్ర
జలయొక్కయు క్షేమలాభములఁగోరుటకేకాని ధనలాభమున కాశపడి కాదు.
లౌక్యాధికారధుర్వహులయి యున్న కొందఱిదుశ్చేష్టలను వెల్లడి చేయుట
వలన, అట్టివారు మాకు శత్రువులుగా నేర్పడిరి. అయినను ఒకరి యనుగ్రహ
మున కపేక్షపడిగాని, ఒకరినిగ్రహమునకు వెఱచిగాని పత్రికావిలేఖకత్వము
ననుసరించి మాకు విధిగా నేర్పడినకృత్యమునుండి తొలఁగకుండుట మాపూనిక

గాన, కొందఱితో విరోధపడి యైనను జనసంఘమునకు మేలుచేయుఁ గలిగితిమి గదా యని యానందించుచున్నాము."—దూరమున నున్న రాజధానీపరిపాలకులను రాజప్రతినిధిని హిందూదేశరాజ్యకార్యదర్శినిని తుదకు మహారాజచక్రవర్తిని తప్పు లెన్ని దూషించుట నిరపాయకర మయినపనిగాని తాను వసించుచున్న నుండు ననుగతదండవిధాయిపైని గాని యూరకుకభటునిపైని గాని తప్పెన్ని వ్రాయుట యనపాయకర మయిన పనికాదు. అయినను తప్పు చేసినప్పు డనుగతదండవిధాయినిగాని మండలదండవిధాయిని గాని యూరకుకభాధ్యక్షునిగాని ధర్మాధికారినిగాని మఱి యే యధికారినిగాని ఖండింపక మావివేకవర్ధని విడిచిపెట్టి యూరకుండలేదు. వివేకవర్ధనియొక్క యాక్షేపములకుఁ బాత్రులైన యధికారు లనేకు లనేకవిధముల దానిని రూపు మాపుటకయి ప్రారంభదశలోఁ బ్రయత్నములు చేసిరి గాని వారికృషి సఫలము కాలేదు. చిత్రపు కామరాజుగారి వ్యవహారమువంటి వ్యవహారములలో మహాప్రబలు లయినయధికారులే పరాభవము నొందవలసినవా రయినమీఁదట వివేకవర్ధనిపేరే భయంకర మయి దుష్టాధికారులకు గర్భనిర్భేదక మయ్యెను. అటు తరువాత దండవిధిచేత వివేకవర్ధనిని భంజింప విజృంభించినవారు కానరాలేదు. దండోపాయముచేత వివేకవర్ధనిని నిగ్రహించుట యసాధ్యమని తోఁచినతరువాత కొందఱు బుద్ధిమంతులు సామోపాయముచేత దానిని సాధింపఁ జూచిరి. నా కప్పుడు రాజమహేంద్రవర రాజకీయశాస్త్రపాఠశాలలో నెల కిరువదియైదురూపాయల జీతము. ఆరంభములోనే నెల కిరువదిపైదురూపాయల పనిని కర్ణగ్రాహికార్యస్థానములో నిచ్చునట్లు నేను కోరకయే నా కొకవాగ్దానము వచ్చెను. విమోహకరమైనయాపని నప్పు డంగీకరించియుండినయెడల నే నొకవేళ గొప్ప లౌక్యాధికారిపదము నొందియుందునేమోకాని నాస్వతంత్రభావమును పారమార్థికచింతను మనశ్శాంతిని తప్పక కోలుపోయి యుందును. నా కప్పు డుపకారము చేయఁ బూనినవారు సచ్చింతతోనే చేసియుండవచ్చునుగాని వారు వివేకవర్ధని నడఁచి వేయవలెనను తలంపుతోనే

నాయం దట్టినిశ్చైతుకప్రేమను బూనిరని యెందుచేతనో నాకప్పు డొకదు రూహతోఁచెను. ఆపని నంగీకరించినపక్షమున నే నెట్టివారిక్రింద కొలువు చేయవలెనో నేనెఱుఁగుదును. మాపాఠశాలయందుఁ బరీక్షాసిద్ధులయి నూ నూగుమీసములతోను శృంగారతిలకములతోను జాఱుగోఁచులు గలచలువవలు వలతోను స్వచ్ఛందవృత్తిని విహరింపమరగినవిద్యార్థు లట్టికొలువులలోఁ బ్రవే శించినయల్పకాలములోనే మీసములు నొటీగించుకొని ముఖమున విభూతి రేఖలు దీర్చి బిళ్లగోచులు పెట్టి నీరుకావిదోవతులు కట్టుకొని యూనవాలు పట్టరానిమాఱు వేషములతో చరించుచుండుట నేను దినదినమును జూచుచుం డెడివాఁడను. ధనాశచే నట్టిపని కొడఁబడినయెడల వారి యవస్థయే నాకును బట్టునని భయపడి నాహితులు చెప్పినబుద్ధి వినక యాపని నిరాకరించితిని. అప్పుడు కృష్ణామండలములో నుండిన చల్లపల్లి రంగయ్య పంతులుగారును గంజాముమండలములో నుండిన దివాకర్ల బహద్దూర్ వల్లూరి జగన్నాథరావు పంతులుగారునుకూడ నిర్వ్యాజమైన సదుద్దేశముతోడనే నా కాశాఖలో మంచిపనులు చెప్పించి నన్నున్నతదశకుఁ దేఁ జూచిరిగాని నేను మొదటినుం డియు నధికారమునందును ధనార్జనమునందును విశేషకాంక్ష గలవాఁడను గాకపోవుటచేత నే నావిషయమున నంతగా నాదరమును జూపలేదు.

ఆకాలమునందు జరగిన యొక ముఖ్యాంశమునుమాత్రము సంక్షేపించి చెప్పి యీప్రకరణమును ముగించుచున్నాను. నేనును నామిత్రులు కొంద ఱును గూడి యప్పుడప్పుడు భగవత్ప్రార్థనలు చేసికొనుచుండెడివారముగాని యావఱకు రాజమహేంద్రవరములో వారవారమును మానసికముగా నీశ్వరో పాసనము చేయు సమాజము లేకుండెను. అట్టిసమాజము నొకదానిని స్థాపింప వలసినదని నామిత్రులయిన బుర్రా రాజలింగముగారు నన్నడిగిరి. ముఖ్యముగా ఆయన ప్రార్థనమువిూఁదనే ప్రార్థనసమాజమును 1878వ సంవత్సరములో మొదట మాగృహమున స్థాపించితిమి. అప్పుడు నేనును, బుర్రా రాజలింగము గారును, బసవరాజు గవర్రాజుగారును, వీలూరి లక్ష్మీనరసింహముగారును,

బయపు నేడి వేంకటజోగయ్యగారును, కన్నముర్రెడ్డి పార్థసారథి నాయఁడు గారును, సమాజముగాఁ జేరితిమి. సమాజము పేరు విని పెద్దమనుష్యులు సహితము పరిహసించువా రగుటచేత మేము ప్రతివారమును ప్రాతఃకాలమున మామేడపైని తలుపులు వేసికొని కూరుచుండియే ప్రార్థనలు చేసికొనుచుండెడివారము. అప్పుడు పార్థసారథి నాయఁడుగారు కీర్తనలు పాడుచుండెడివారు; నేను చిన్న ధర్మోపదేశము వ్రాసి చదివెడివాఁడను. నేనప్పుడు చేసినధర్మోపదేశములు 1879-వ సం॥ పు వివేకవర్ధనిలోఁ బ్రకటింపఁబడినవి. కొన్ని నెలలైనతరువాత మామిత్రులను గొందఱను ప్రార్థనా సమయములయందు రానిచ్చెడువారము. సంవత్సరమైనతరువాత సమాజమును బహిరంగముగా విజయనగరము మహారాజుగారి బాలికాపాఠశాలకుఁ గొనిపోయితిమి. ఇప్పుడీప్రార్థనసమాజమునకు స్వకీయమైనమందిరమే యేర్పడియున్నది. ఈప్రార్థనసమాజమెన్నియో సత్కార్యములకును, ఎందఱోవర్తనమునో చక్కఁబఱుచుటకును, కారణమైనదని నిస్సందేహముగాఁ జెప్పవచ్చును. దీనివలన బాగుపడినవారిలో నొక్కరి నిందుఁ బేర్కొనెదను. మాపట్టణమున నండూరి జగ్గరాజుగారని నియోగిబ్రాహ్మణుఁ డొకఁ డుండెడివాఁడు. ఆయనకు విధవలతో సంబంధముండెననియు, తన్మూలమున ధనార్జనము చేయుచుండెననియు, చెడ్డపే రుండెను. ఆయన యొకనాఁ డొకమిత్రునితోఁగూడి ప్రార్థనసమాజమునకు వచ్చి మాప్రార్థనలను ధర్మోపన్యాసమును విని నాటినుండి క్రమముగా ప్రార్థనలకు వచ్చుచుండెను ; తన వెనుకటి దుర్వర్తనమును విడిచి సన్మార్గము నవలంబించెను. అది చూచి విగ్రహారాధకు లాతనితల్లియొద్దకుఁ బోయి దుస్సహావాసముచేత సమాజమునకుఁబోయి నీకొడుకు చెడిపోవుచున్నాఁడనిచెప్పిరి. సమాజమునకుఁ బోవలదని తల్లి యతనికి బుద్ధిచెప్పఁ జొచ్చెను. అతఁ డొకనాఁడు తనతల్లిని రహస్యముగా బాలికాపాఠశాలకుఁ గొనివచ్చి నేను ధర్మోపదేశము చేయుస్థానమునకు వెనుక తలుపుచాటునఁ గూర్చుండఁబెట్టెను. ఆమె నాటి యుపాసనమునుజూచి యానందించి ప్రతివారమును తన్నక్కడకుఁ గొనిపో

మ్మని కొడుకును బతిమాలఁ దొడఁగెను. ప్రార్థనాసమయమునందు వందలకొలఁది జనులువచ్చి ప్రతివారమును ప్రార్థనలు విని యానందించి పోవుచుండెడివారు. కొందఱు కోమటులు సహితము తమయంగళ్ళను కట్టిపెట్టి వచ్చి యాసక్తితో ప్రార్థనలను వినుచుండెడివారు. ఈసమాజమువలననే పూర్వాచారపరాయణులకు సహితము గుడ్డివాండ్రు కుంటివాండ్రు మొదలైన వికలాంగులకుఁ జేసినదే యుత్తమదాన మనుజ్ఞానము కలిగినది. ఈసమాజమూలమునను బీదలకు రాత్రిపాఠశాలలు మొదలైనవి మొదట స్థాపింపఁబడినవి.

నాలుగవ ప్రకరణము.

స్త్రీపునర్వివాహ సంస్కారప్రయాసదశ.

క్రీస్తుశకము 1880-వ సంవత్సరము మొదలుకొని 1890-వ సంవత్సరమువఱకు.

—:*:—

మావివేకవర్ధని సంఘసురాచారసంస్కారకరణమునిమిత్తము మొదటి నుండియు పాటుపడుచుండినట్లు మాచదువరు లీవఱకే తెలిసికొని యుండవచ్చును. అతిబాల్య వివాహములు, అతివృద్ధవివాహములు, కన్యాశుల్కము మొదయినవానివలనియనర్థములను బోధించుటకయి బ్రాహ్మవివాహము ప్రకటింపఁబడినది. అది చదువుకొనువారి యొక్కవేడుక కొఱకు మాత్రమే యుపయోగపడెను గాని యంతకంటె నెక్కువ ప్రయోజనము దానివలనఁ గలుగలేదు. ఒకరు తా నుపదేశించినదాని ననుష్ఠించి చూపినంగాని కేవలశుష్కోపన్యాసములవలనను పుస్తకప్రకటనమువలనను కార్యముండదు. సంస్కారకరణమునం దత్యంతాభినివేశముగల మే మిద్దఱముగ్గురము మొట్టమొదట చిన్న చిన్న సంస్కారముల నారంభించి పనిచేసి చూపవలెనని యుద్దేశించుకొంటిమి కాని దానికి మాకు మార్గము కనఁబడలేదు. బాల్యవివాహములను మాన్పవలె నందుమా మేముపనిచేసి చూపుటయెట్లు? మాలోఁ గొమార్తెలున్నవారొకవేళఁ దమకొమార్తెలకు పదిపండ్రెండేండ్ల ప్రాయమువఱకును పెండ్లిచేయకయట్లెయుంచినను, అది సంస్కారమెట్లగును? రెండుమూడు నాలుగేండ్లపిల్లలకు వివాహములు మాన్పుటకది మార్గదర్శక మెట్లగును? కన్యావిక్రయపరాయణులనేకు లెక్కువధనము వచ్చునని తమకూఁతులను పదుమూడు పదునాలుగేండ్లు వచ్చువఱకు నుంచుచుండ లేదా? రెండుమూడేండ్ల బాలికలకు వివాహము చేసినవారిని, శుల్కమును గ్రహించి తమకొమారితలను వృద్ధులకును వికలాంగులకును కట్టిపెట్టినవారిని, బహిష్కరించెదమని కులసువారు పనిపూనినం

గాని నిజమయిన సంస్కారముజరగదు. కులమువారికిఁగాని జగద్గురులమనియుఁ ధర్మస్థాపన కర్తలమనియుఁ జెప్పుకొనెడు పీఠాధిపతులకుఁగాని యంతటిమగతనము లేదు. రజస్వల లయినతరువాతనే బాలికలకు వివాహములు చేయుట నిజమయిన సంస్కారమును పరులకు మార్గప్రదర్శకము నగును. అప్పుడది చిన్నసంస్కారము గాక పెద్దసంస్కారమేయగును. నాపుత్రికకు రజస్వల యయినతరువాతనే వివాహము చేయుచున్నానని చెప్పి చేయువానిని సహించి యూరకుండక కులమువారు కులమునుండి వెలివేయుదురు. నామిత్రులైన బసవరాజు గవర్రాజుగారు తమకూఁతునకు పదునాఱేండ్లు నిండుటకుముందు పరిణయము చేయనని పలుకుచుండెడువారు గాని తమప్రతిజ్ఞను నెఱపి యితరులకు దారిచూపుటకు వారి కాయువు లేకపోయినది. ఆయనయే తగినంతకాలము జీవించియుండుట తటస్థించియుండినపక్షమున, చెప్పినంతపనియు తప్పక చేసితీ రెడువాఁడు. జాతినుండి బహిష్కారముండదుగనుక, శాఖాభేదములేక యొక్కొక్కవర్ణములోనివా రొండొరులతో వివాహసంబంధములు చేసికొనుటల్లు చేయుదమన్నను, మాకదియు నసాధ్యముగానే కనఁబడెను. అట్లు చేయుట కర్తవ్యమని యెల్లవారును జెప్పువారేకాని చేయ సాహసించువారు కానరాలేదు. చేసెదమనువారున్నప్పుడు చేసికొనెడువారు దొరకలేదు; చేసికొనెద మనువారున్నప్పుడు చేసెడివారు దొరకలేదు; ఉభయులును దొరకినప్పుడు కార్యము కాలేదు. నామిత్రుఁడును నియోగియునైన యొకసంస్కారప్రియుఁడు తనకొమారితలలో నొకతెను పాఠశాలలో విద్యాభ్యాసము చేయుచున్న యొకవైదికబాలున కిచ్చెదనని చెప్పెను; చదువునందు తెలివిగలవాఁడును బుద్ధిమంతుఁడు నైనయాబాలకునితండ్రియు తా నాచిన్నదానిని తనకుమారునకు చేసికొనెదనని చెప్పెను. ఇట్లు మాటలలో కొంతకాలము గడచినతరువాత నామిత్రుఁడు స్వశాఖబాలున కిచ్చియే యాచిన్నదానికి వివాహము చేసెను. ఇది యేమని యడుగఁగా నతఁడన్యశాఖవరున కిచ్చుట తన కిష్టమే యైనను తనభార్య కిష్టము లేకపోవుటచేత స్వశాఖవానికే యియ్యవలసి

వచ్చినదనియు, బీదవారిలో నెవ్వరయిన నొకశాఖవారితో నింకొకశాఖవారు వియ్యమందెడుపక్షమున తాను ధన సాహాయ్యమును జేసెదననియు, చెప్పెను. ఈప్రకారముగానే వివాహాదులయందు భూరిసంభవనలు మొదలయిన దుర్వ్యయముల నొకానొకడు సంస్కారప్రియత్వము చేతనే మానివేసినను జనులాతనిని లోభియనియే భావించి గేలి చేయుదురుగాని సంస్కారప్రియుఁడని యెంచి శ్లాఘనచేయరు. ఆకాలమునందు రాజమహేంద్రవరమునను తత్సీమలయందును వివాహాదిశుభకార్యములయందు బంధుమిత్రాదులను భోజనములకుఁ బిలుచునప్పు డందటిని యజమానుఁడు స్వయముగాఁ బోయి పిలిచి రావలెను. ఒక్కఁడు ప్రతిగ్రహమునకును బోవుట మిక్కిలికష్టముగా నుండుచువచ్చెను. స్వయముగాఁ బోయిపిలువక యెవ్వరినైనను బంపి పిలిపించినపక్షమున నెవ్వరును భోజనములకురారు. ఈకష్టమును వారించుటకయి మేము రెండు సభలుచేసి, భోజనములకుఁ బిలుచుటకయి స్వయముగాఁ బోవుటకుమాఱుగా నాహ్వానపత్రికలను బంచుట యుచితమనియు తన్మూలమున కాలహరణమును కష్టమును తొలఁగుటయే కాక యనేకవిధముల సౌలభ్యము కలుగుననియు బోధించితిమిగాని, అట్లు పూర్వాచారవిరుద్ధమైనపని చేసి చాకలవానిచేతను మంగలివానిచేతను చీట్లుపంచి దొరలవలె భోజనములకు పిలిపించిన యెడల బ్రాహ్మణజాతిగౌరవమే పోవు నని పూర్వనాగరికులు వాదించి మాప్రయత్నము సాగనీయక పోయిరి. ఇఁక నట్టివారితో వాదముచేసి యుక్తిబలముచేత వారి నొప్పించుట యసాధ్యమని యెంచి యీనూతనపద్ధతి కనుకూలముగా నున్న వాఱమందఱమును జేరి మాలోమేము పత్రికలమూలమునసే భోజనములకు పిలుచుకొనుట కేర్పాటు చేసికొని యట్లుచేయఁ జొచ్చితిమి.

మనదేశములో శవములను స్మశానములకుఁ గొనిపోయెడువిధమును, శవములను ఖననము చేసెడువిధమును, నాగరికులచే గర్హింపఁ దగినవిగానున్నవి. ఎంతగౌరవము కలవారినైనను, ఎంతధనముగలవారినైనను, మరణము కలుగఁగానే రెండు వెదురు కఱ్ఱలమీఁదవేసి కట్టి పిల్లలును స్త్రీలును జడిసికొను

నట్లుగా వీధులలోనుండి తల ల్లల నాడుచుండఁగాఁ గొనిపోవుటయు, మరణా
సమయములయందు బంధువులు తోడుపడి శవములను మోయుక ప్రేతపత్నుల
నగలఁ దెగనమ్మించి యైన డబ్బిచ్చి పనికిమాలిన యపవిత్రులచేత మోయించు
టయు, దహనముగాక ఖననముచేయువారిని తరువాత నక్కలును కుక్కలును
పైకీడ్చునట్లుగా కొంచెము లోఁతునఁ బాతి పైని మన్ను వేసి యూరకుండు
టయు, బ్రాహ్మణులలోని యవశ్యసంస్కరణీయములైన దురాచారములుం
పట్టణములో నెవ్వరియింటనైన మరణాపద తటస్థించినప్పుడు లౌక్యులు వైదికులు
నన్న భేదము లేక యెల్లవారును వెంటఁబోవుటకును ప్రేతమును రుద్రభూమికిఁ
గొనిపోయి తోడ్పడుటకును నియమము చేసికొనుటకయి కొన్ని సభలుచేసితిమి
మొదట సభకు విజయంచేసిన లౌక్యులలోఁ గొందఱు తమ కది గౌరవావహ
మయినపనికాదని కొంతయాక్షేపించి వ్యాఘాతము కలిగింపఁజూచిరిగాని మా
వాదము సావధానముగా విన్న మీఁదట ప్రాతికూల్యమునుమాని యట్లుచేయుట
కర్తవ్యమని సిద్ధాంతమొనర్చిరి. ఈపని నాచరణమునకుఁ దెచ్చి కొంతమార్పు
చేసియుందుముగాని యింతలో మేము వేఱొక గొప్పసంస్కారములోఁ దిగి
యుండుటచేత దీనిని సాధారణముగా వ్యవహారమునకుఁ దెచ్చుట కవకాశము
కలుగలేదు. ఈవిషయమయి 1888-వ సంవత్సరములో గవర్రాజుగారి మర
ణానంతరమున నేను సభలోఁ జెప్పిన యొకచిన్న యంశము నిందుదాహరించు
చున్నాను.—

"మనలో శవములను రుద్రభూమికిఁ దీసికొనిపోవు విధమునుగూర్చియు,
పూడ్చెదము విధమునుగూర్చియు, మాలో మే మనేకపర్యాయములు చర్చించి
యావిషయములో నేదైన మంచిమార్పు కలుగఁజేయుట కర్తవ్యమని మే మిద్ద
అమును నిశ్చయించుకొన్నాము. ఇట్లు జరగిన కొంతకాలమున కనఁగా 1881 వ
సంవత్సరము నవంబరు నెలలో, ఆయనకు ప్రథమమునఁ బుట్టిన పురుషశిశువు
మూడుమాసములు పెరిగి పోవుట సంభవించెను. అప్పు డందఱును మృతశిశు
వును వాడుకప్రకారముగా పీనుఁగులను మోచు బ్రాహ్మణునిచేతి కిచ్చిపంచి

గోదావరియొడ్డున నిసుకలో పాతిపెట్టింపఁ దలఁచిరి, కాని యట్లు పాతిపెట్టఁబడిన శిశువులను కుక్కలును నక్కలును పెల్లగించి పయికీడ్చి తినుచుండఁగా సాధారణముగా చూచుచుండుటచేతను, శవవహానాదుల విషయమయిన యాచారమును మార్చుట యుచితమని యావఱకే తలఁచి యుండుటచేతను, ఆశిశువువిషయమునఁ దే క్రొత్తమార్పును జేయవలెనని నిశ్చయించుకొని శిశువు పట్టఁబడిన కొయ్యపెట్టెను చేయించి శిశుకళేబరము నందుంచి మూఁతకు మేకులు బిగించి దానిని తీసికొనిపోవు నిమిత్తమయి బండికొఱకు పాఠశాలలో సహాధ్యాయుఁడుగా నున్న యొక మిత్రునకు చీటిప్రాయఁగా నతఁడు తనబండి నిచ్చుటకు వలనుపడదని రాత్రి చీఁకటి పడినతరువాత ప్రత్యుత్తరము పంపెను. అప్పు డద్దెబండి నొకదానిని కుదుర్చుకొని, రాత్రివేళ గవర్రాజుగారును నేనును మఱియిద్దఱుమిత్రులును గలిసి యాపెట్టెను బండిలో పెట్టుకొని పోయి వారితోటలోనే యొకచోటఁ బూడ్చివచ్చితిమి. ఆపనిని చేసినందున కాయన నప్పుడు బంధువు లెందఱో యెన్నివిధములనో దూషించిరి; మిత్రులనఁబడువారు సహితము కొందఱు పరిహసించిరి; బంధుకోటిలోఁ జేరిన యొకతగుమనుష్యుఁడు స్మశానవాటికగా నేర్పఱిచినస్థలమును దప్పించి మఱియొకచోట శవమును పూడ్చినందునకయి పారిశుద్ధ్యశాసనము ననుసరించి మనపురపారిశుద్ధ్యవిచారణసంఘము వారియుద్యోగస్థులచేత దండవిధాయకుని యొద్ద నభియోగమును తెప్పించుటకు సహితము పాటుపడెను. తాము కన్న శిశువును కాకులును గ్రద్దలును నక్కలును కుక్కలును పీకుచుండఁగా చూడలేక వానికి స్వాధీనము కాకుండునట్లు పాతిపెట్టించుకొన్నప్పుడు లోకులింతద్వేషమును వహించుటకు వారి దేమి పడిపోయినదో విచారింపుఁడు."

ఈ ప్రకారముగా చిన్నచిన్నమార్పులను జేయఁ బ్రయత్నించుచుఁ గ్రమక్రమముగా వితంతువివాహము మొదలైన గొప్పసంస్కారములకుఁ బూనవలెననియే నే నుద్దేశించియుంటిని గాని యింతలో నొకమిత్రుని ప్రోత్సాహమువలన ముందుగానే యత్యంతదుఃఖనివారకము నవశ్యాచరణీయమునైన

వితంతువివాహ సంస్కారభారమును వైని వేసికొనవలసినవాఁడనైతిని. 1874 వ సంవత్సరమునందు చెన్న పురిలోని ప్రముఖులు స్త్రీపునర్వివాహమును ప్రోత్సాహపఱుచుటకయి సమాజ మొకటి స్థాపించి పనిచేయ నారంభించి యన్ని మండలములకును ప్రకటనపత్రికలను బంపిరి. ఆసమాజమునకు శ్రీపల్లె చెంచల రావు పంతులుగారు కార్యదర్శి. నే నప్పుడు నలువదినాలుగు రూపాయల జీతముగల యుపాధ్యాయుఁడనయి యనామకుఁడనై యుండుటచేత వాని ప్రకటనపత్రికలు నావఱకును జేరలేదు. ఆసమాజము రెండుసంవత్సరములకాలము కోలాహలముచేసి విశ్రమించినతరువాత మరల దానిపేరే వినఁబడలేదు. అది సందడి చేయుచుండిన కాలములో విశాఖపట్టణములోని ప్రముఖులప్రార్థన ననుసరించి శ్రీమహామహోపాధ్యాయ పరవస్తు వేంకటరంగాచార్యుల వారు పునర్వివాహసంగ్రహ మనుపేరితో స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మత మని 1875-వ సంవత్సరమునం దొక చిన్న పుస్తకమును వ్రాసి ప్రకటించిరి. ఆపుస్తకము ప్రకటింపఁబడినప్పుడు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులవారు నాపేర నిట్లు వ్రాసిరి.—

"విశాఖపట్టణములో నుండెడు శ్రీపరవస్తు వేంకటరంగాచార్య లయ్య వారలుంగారు నవనాగరికాధీనులై వితంతువివాహము కర్తవ్యమని యొకచిన్న పొత్తము బ్రకటించిరిగదా. తద్విషయమున మనము మిన్నకుండవచ్చునా? తమకుఁ దోఁచినట్లు ఖండన వ్రాసిపంపుఁడీ. నేను నిందస్మృత్యభాసదులతోఁ దష్టుండనపరాయణుండనై యున్నాఁడను. నాస్తికతాహార్ష్యసోపాన నివిష్టపరులైనవారు దుష్టులుగాక శిష్టులగుదురా. మనవారి స్వాచారానాదరమును దురాచారనిషేధకరణోపేక్షయు నిట్టిదశకుఁదెచ్చె. మనము నిట్టియెడమాన మానుట మానుగాదు. నవనాగరికుల కున్న స్వాతంత్ర్యమిము మనకును గలదు. జంకనేల? తోఁచినధర్మము నిక్కముగా వక్కాణించుట కెల్లరును స్వతంత్రులు కాఁబట్టి తాము దురాచారమర్దనమునకు నడుగిడుఁడు. దైవము మనకుఁ దోడ్పడుఁగాక. మనము కించిజ్జులమని శంకింపంబని లేదు. సర్వజ్ఞుఁడు

భగవంతుఁడొక్కఁడే. కానఁ బ్రాచీనాచారదూషకులగు నవనాగరికులు మనకు జయ్యాలు గాఁ దగుదురు. ఎందువల్లననఁగా వారు స్వోక్తియుక్తి ప్రమాణవాదులు. మనమో ప్రాచీనమహానుభావనిష్టకార్యభారులము. కావున మన మన్యులచేతను జయ్యాలమైనను, పరాజయము మనకేనాఁడును గలుగనేరదు. ఒకవేళ మనకంటె విధవావివాహవాదులు బలవంతులైనను మనము భీష్మాను యాయుల మగుదుముగాక. మనప్రతిపక్షులు భాగ్యవప్రతిభు లగుదురుగాక. ధర్మమే జయము. చింతయేల? మన మంతఅము గూడుకొన్నఁ బ్రతివాదులు విత్తమత్తులైనను మత్తగజంబులు శృంఖలాబద్ధంబులై కందికుందు చందంబున నగుట సిద్ధము. "శ్లో. బహూనా మల్పసారాణాం సమవాయోదురత్యయః। తృణైర్వారచ్యతే రజ్జు ర్బధ్యంతే తేన దంతినః." అని యుండుట జగత్ప్రసిద్ధము గద. తమసదుత్తరము ప్రతిక్షణము ప్రతీక్ష్యమాణంబు."

ఈవిషయమున నటుతరువాత చెన్న పట్టణములో నద్దడఁగినను, బంద రులోఁ బ్రకటింపఁబడెడు పురుషార్థప్రదాయినీ పత్రికలో నెవ్వరో యప్పుడప్పుడు వ్రాయుచుండెడువారు. పురుషార్థప్రదాయినిలో సౌఖ్యార్థి యను నామముతో నెవ్వరో వితంతూద్వాహమునుగూర్చి వ్రాసినదానిని నేను వ్రాసినట్లు భ్రమపడి చిత్రనళీయాది బహునాటకకర్తలగు బ్రహ్మశ్రీ ధర్మవరపు రామకృష్ణమాచార్యులవారు యువనామ సంవత్సరములో బళ్లారినుండి నా కిట్లు వ్రాసిరి—

"మటియొకటి విన్నవించెద. డిసెంబరుమాసపు పురుషార్థప్రదాయినిలో నుండఁబోలు, "సౌఖ్యార్థి" యనుపేర విధవోద్వాహము సమంచిత కార్యమని వ్రాసినది మీరేయైయుందురని యూహించుచున్నాను. ఆవిధవోద్వాహము గుణవంతమెయైనను కాకున్నను, ఇప్పటికిని బహుజనులచే ననాదృతమైయున్నది. మీ రట్టిపని గుణవంతమని వాదింపఁ బూనుకొందురేని క్రియాసాధన మేమియు లేకున్నను కొందఅచే నేని నిందింపఁబడుటయొకటిప్రాప్తించు. జ్ఞానహీనులగువారు నిందించిన నేకొఅంతయు పాటి

ల్లదుగావున నేను వారినిందనమును సరకుఁగొన నందుకేమో మీరు, పోనిండు. అట్టినింద నేనిం బొంది మీరు సాధించునగ్గ మేమి? వలదు. "దేశాభివృద్ధికై లేశమయినఁ బ్రాలుమాలక పాటుపడ నిచ్చఁగలవాఁడు" ననియున్నారుగాన దానివలన మఁ తేమియు సాధించునది లేకున్నను మనము చేయునదియేమో చేయక మానఁగూడదందురా? జనసామాన్యము సమాధానముం బొందియేక దా మీరు దేశాభివృద్ధికిఁ బాటుపడుట. అది లేకున్న నది పాటులోన గణనచేయఁ దగినదియే కాదు. మీ రిట్టివాదమునకుం బూనుకొనుటవలన నందఱకుఁ గా కున్నఁ గొందఱకేని యనిష్టమయియుండునని మున్నె విన్నవించితిఁగదా. అట్లు కొందఱచేనైనను నిందింపఁబడి ఫలసిద్ధిం బొందలేనికార్యమున కేల పూనవలయునో యెఱుంగ. అవధరింపుఁడు. కొన్నాళ్ళకుముందు చెన్నపురి నుండి యెల్లెడలకు జాబులువచ్చి విధవోద్వాహమున కనుకూలురగు వారెవ్వరో వారి నందఱినిఁజేర్చి యొక సమాజమువలె నేర్పడఁజేసినది మీ రెఱుఁగుదురుకదా? దానిలోఁ జేరినవారి నందఱంగాంచితిరా? కొందఱినిమాత్రము విడిచిన మిగిలినయందఱును ధనికులును మహాధికారసమున్నతులును నగుదురు. అట్టిసమాజమేర్పడి దాదాపున రెండేండ్లగుచు వచ్చెఁగదా. ఏదీ యెందఱు బాలవిధవలు వారిచే వివాహితలైరి? ఈ హిందువు లెట్టివారోకాని ఎట్టి నూతనాచారమునకును నెడమీయరు. కావున నిప్పటి మీవాదముజ్జగించుట సమంచిత కార్యమని యెన్నుచున్నాను. మంచిది. స్త్రీవిద్యయు నిట్టిదేకదా. ఆ స్త్రీవిద్యకు వ్యతిరిక్తముగ వాదించినను గొందఱు దూరెదరుగదా, అట్టి దానికేల మీవు పూనుకొనియుంటివని యనియెదరేమో నన్ను మీరు? స్త్రీవిద్యకును విధవావివాహమునకును నెంతయంతరముండుటయు, అవి రెండింటిని నే యేవిధమున జనసామాన్య మెన్నుటయు నెఱింగినమీకు విశేషము విన్నవింపలేను."

వ్యభిచారభ్రూణహత్యాదుల కవకాశము లేక బాలవితంతువులు తమ ద్వితీయ వల్లభులతో నిరంతరసౌఖ్య మనుభవించుచుండఁగాఁ గన్నులపండువగాఁ గమఁగొనఁ గలిగెడుభాగ్య మెప్పుడు లభించునా యని హృదయము

లో నే నెంత యభిలషించుచుండినను, స్త్రీపునర్వివాహములు వ్యాపించుటకుఁ దగినకాల మింకను రాలేదని తలఁచి యుండుటచేత నింతటిగొప్పమార్పున కయి కృషి చేయుటకు నాకు సాహసము పుట్టలేదు. ఇట్లు కొంతకాలము వడివఁగా నొకనాఁడు నాసహపాఠియు దేశాభిమానియు నాప్రియమిత్రుఁడు నైన చల్లపల్లి బాపయ్య పంతులుగారు మనము స్త్రీ పునర్వివాహము విషయము కృషిచేయవలెనని నాతో నత్యంతాసక్తితోఁ జెప్పెను. వాయశక్తతను విచారించి నావంటివాఁడిట్టి మహాకార్యము తలపెట్టిన ప్రయోజనము లేదని యాశ్చర్యముతోఁచి, నేనాయన నంతగాఁ బ్రోత్సాహపఱుపక చూతమని చెప్పి యుపేక్షింపఁ జొచ్చితిని. ఆయన రెండుమూడు తడవలు మరలమరల నాతో నీవిషయమయి మాటాడి, ఒకసారి వైదికులను గొందఱను దనవెంటఁ గొనివచ్చి యీకార్యమునిమిత్తము ప్రయత్నము చేయఁ దగినకాలము వచ్చినదని వారిచేతఁ జెప్పించి, ప్రోత్సాహకరములయినమాటలు చెప్పి నన్నఁ బురికొల్పుచుండెను. ఇట్లు రెండుసారులు ప్రస్తావము జరగిన మీఁదట మూడవసారి నామిత్రునివంకఁ జూచి "నిన్న మీయన్నలు విడిచి పెట్టినను బంధువులు బాధపెట్టినను నన్ను విడువక కడవఱకును నాతోనుండి పనిచేసెదవా?" అని ధీరవృత్తితో నడిగితిని. అతఁడణుమాత్రమును సంశయింపక "ఎన్నికష్టములువచ్చినను తొలఁగక నిలిచి పనిచేసెదను" అని తత్క్షణమే యుత్తరముచెప్పెను. అప్పుడిది యీశ్వరప్రేరితమైన యాజ్ఞయని నామనస్సునకు పొడకట్టఁగా, ఇఁక నేను వేఱుమాటాడక "సభాహ్వాన పత్రికను వ్రాసితెమ్ము. నేను వ్రాలుచేసి ప్రకటించెదను" అని చెప్పిపంపితిని. అతఁడాహ్వానపత్రికను వ్రాసితీసికొనిరాఁగానే దానినిఁద సంతకము చేసి పట్టణములోని వారికందఱికిని బంపితిని. విశేషపాండిత్యమును విత్తమును లౌకికాధికారమును లేనివాఁడను దుర్బలశరీరుఁడను నగునే నీమహాకార్యమును నిర్వహింపఁ గలుగుదునని నేనిందులో నడుగిడలేదు. ఇది యీశ్వరప్రేరితమును నీశ్వరప్రీతికరమును నందుచే నాకుఁ బరమధర్మమును నన్నదృఢవిశ్వా

సముతోనే సాధ్యాసాధ్యవిచారమును తలపెట్టక నే నీపనిలోఁ బ్రవేశించి తిని. తనకు ధర్మమయినపనిలో శక్తివంచన లేక కృషిచేయుట యొక్కటి యే మనుష్యుని పని; దాని ఫలాఫలముల నియ్యవలసినవాఁ డీశ్వరుఁడు గాన తద్విచారము మనుష్యునిది కాదు. ఈశ్వర ప్రీతికరమయిన సత్కార్యమునం దు యథాశక్తిని గృషిచేసినను ఫలము గలుగకపోయిన పక్షమున మనుష్యుని లోప మేదియులేదు. మనుష్యుఁడు చేయవలసినపనిని జేసిన వాఁడగుటచేత నంతవఱకే యత్నుఁడు శ్లాఘ్యుఁడు. నా యూహ్యనపత్రిక వెలువడఁగానే మా పట్టణములోని వైదికవృత్తిలో నున్న పండితులందఱును నామోద ధ్వజ మెత్తి కత్తులు నూఱుట కారంభించిరి; పూర్వాచార పరాయణులయిన లౌకికశిఖామణులును వైదికోత్తములును వారికి సహాయులయి నామోద దాడివెడలిరి. అప్పుడు విధవావివాహ మన్నశబ్దమే కర్ణకఠోరమై దుస్సహ మై యెల్లవారికిని హృదయశూలముగా నుండెను. అప్పుడు నాకు స్త్రీ పునర్వి వాహవిషయమయి యేమేమి గ్రంథము లున్నవో తెలియవు. ఈశ్వరచంద్ర విద్యాసాగరులవారి గ్రంథమున్నట్టు తెలియునుగాని నా కప్పు డది లభించినది కాదు. మనుస్మృతియు, యాజ్ఞవల్క్యస్మృతియు, పరాశరస్మృతియుమాత్రము నాయొద్దనున్నవి. ఈవిషయమయి తత్త్వబోధినిలోఁ బ్రకటింపఁబడిన యుపన్యాస మొకటియు, పురుషార్థప్రదాయినిలోఁ బ్రకటింపఁబడిన యుపన్యాస మొకటియు, నాకు లభ్యములయినవి. ఈగ్రంథసాహాయ్యముతో నాబుద్ధికిఁ దోచినయుక్తులను శాస్త్రప్రమాణములను గూర్చి, యుపన్యాసము నిమిత్త మే ర్పఱుపఁబడిన దినము నాఁటికి నాశక్తికొలఁది నొక యుపన్యాసము వ్రాసి, శ్రీవిజయనగరపు మహారాజుగారి బాలికాపాఠశాలామందిరమున జరిగిన మ హాసభలో 1879-వ సంవత్సరము అగష్టునెల 3-వ తేదిని మొట్టమొదటఁ జది వితిని. బాలవితంతువుల దురవస్థనుగూర్చి జాలిపుట్టునట్టుగా వ్రాయఁబడిన నాయుపన్యాసభాగము బహుజనుల మనస్సులను కరఁగింపఁ గలిగినను, చిర కాలాభ్యాసబలము వేత శిలాకఠినహృదయులైన పండితులకోపాన్ని కది యా

జ్యధార యయి వారిని మఱింత మండిపడునట్లు చేసినది. ఆదినమున వాద మెట్లు జరగునో వినవలెననియు, పండితుల విజయమును చూడవలెననియు, బాలవితంతువుల దుర్దశానివారణమునకు గతి యేమైన నేర్పడెడియాశ కలుగు నేమో కనవలెననియు, వివిధాభిప్రాయములతో గుంపుగుంపులుగా వేడుక చూడవచ్చిన జనులతో నిండి యయిదాఱువందల జనులు పట్టఁదగిన సభా భవన మంతయు క్రిక్కిఱిసిపోయినది. నాయుపన్యాసము ముగియఁగానే వృషభమువిూఁదికిఁ గుప్పించు వ్యాఘ్రములవలె నామహాసభలోనుండి పండి తులనేకులు లేచి భయంకరారావములతో నన్నుఁగవిసిరి. వారిలో శ్రీశంక రాచార్యస్వాములవారియొద్ద పండితులుగాఁ గొంతకాల ముండిన యద్దేపల్లి కృష్ణశాస్త్రులుగారు మొదలయినవారు తమ పాండిత్య ప్రభావమును గనఁ బఱిచి నన్ను బహువిధముల దూషించి, నష్టేమృతేత్యాదిపరాశర స్మృతివచ నమున కనేక విపరీతార్థములు కల్పించి నాయర్థమును పరిహసించి, ప్రత్యుత్త రము చెప్పుటకు నాకవకాశ మియ్యక, పయివారము నాయుపన్యాసము విూఁద ఖండనోపన్యాసములు వ్రాసి చదివెదమని చెప్పి, నాటికి సభనుండి వెడలిపోయిరి. ఆదినము మొదలుకొని పట్టణములోని ప్రతిగృహమునందును స్త్రీపునర్వివాహవిషయమయిన చర్చలే జరగ నారంభించినవి; జనులేవీధిని జూచినను స్త్రీపునర్వివాహవిషయక ప్రసంగములనే చేయఁజొచ్చిరి. ఆవఱి కితరవిషయములయందు భూషించువారును నన్నీవిషయమునందు దూషింప వారంభించిరి; వామిత్రులు సహితము నన్ను నిరుత్సాహ పఱుపసాగిరి; వాదము నిమిత్తమయి నేనేగ్రంథము నడిగినను పండితులు నాకొక్కసారి యెరవియ్యక పోవుటయేకాక గ్రంథ నామములయినను నాకు తెలుపక మఱుఁగుపఱుచుచువచ్చిరి. నాపక్షమునఁ గొందఱు మిత్రులున్నను వారప్పు డు నాకుఁ జేయఁగలిగినసాయ మత్యల్పమయియుండెను. మొదటినుండియు నాకత్యంత ప్రోత్సాహకులుగా నుండి నన్నీ కార్యమునందుఁ ప్రవేశపెట్టి పురికొల్పుచున్న బాపయ్యపంతులుగారు మాత్రము సంస్కృతమునఁ గొంత

పాండిత్యము గలవా రగుటచేత నాకు బహు విధముల తోడుపాటుగా నుండిరి. నాకింతలో కాశీ పట్టణమునుండియు కాళీఘట్టము నుండియు బొం బయినుండియు కావలసిన పుస్తకములన్నియు వచ్చినవి. నేనప్పుడు ముప్పది స్నేహితులకంటె నెక్కువగా గొని తెప్పించినాఁడను. అవియన్నియు పూర్ణ ముగా చదువుటకు నా కప్పుడవకాశము లేక పోయినను, ఈశ్వరుఁడుమాత్ర ము నాకు సహాయుఁడయియుండుటచేత నే నక్కడక్కడఁ జూచిన భాగ ములలోనే నావాదమున కనుకూలములైన ప్రమాణవచనము లనేకము లప్రయ త్నముగా నాకు దొరకెను. ఈప్రకారముగా సత్యబలమును దైవబలమును నాపక్షమందుండినట్లు కనఁబడుటచేత ధైర్యము హెచ్చి నేనుత్సాహముతోఁ బనిచేయఁగా, పండితు లుపన్యాసములుచేసిన సభనాఁడు నాప్రతివాదమును విన్న మీఁదట వివేకులకందఱకును పండితులవాద మసార మైనదనియు స్త్రీ పునర్వివాహము శాస్త్రసమ్మతమనియు నభిప్రాయము కలిగెను. పండితులు నన్ను బహిరంగముగా సభలయం దోడింపలేక బహువిధమాయోపాయములు ప్రయోగింపఁ జొచ్చిరి. కొందఱంటింటికిని వీధివీధికిని దిరిగి శాస్త్రజ్ఞానము లేని పెద్దమనుష్యులయొద్దను మూఢ జనుల యొద్దను నేను జేసిన వపార్థములనియు శాస్త్రము స్త్రీపునర్వివాహ మంగీకరింపదనియు, "కలౌపంచసహస్రాణిజా యంతే వర్ణసంకరాః" అన్న యార్యోక్తినిబట్టి వర్ణసాంకర్యము కలిగి లోక ము చెడిపోవుననియు, చాట మొదలు పెట్టిరి. కొందఱు మంచిమాటలు చెప్పియు బహుజనద్వేష మశుభదాయక మని భయపెట్టియు నయమున భయమున నన్ను మరలింపఁజూచిరి. కొందఱు నన్నకస్మాత్తుగాఁ బిలిపించి వాదములో నోడించి శాస్త్రవిషయమున జనులకుఁ గలుగుచున్న యభిప్రాయ మును జెడఁగొట్టఁ బ్రయత్నించిరి. అక్కడిపండితులు తాము వాదమునందు నిగ్వహింపలేక యితరస్థలములనుండి పండితులను బిలిపించుటకయి ప్రయ త్నించి, ఆవిషయమునను లబ్ధమనోరథులుగాక విశాఖపట్టణ మండలమునుండి దంతులూరి నారాయణ గజపతి రాజుగారిచేత నొక ఖండన గ్రంథమును

వ్రాయించి తెప్పించి పండితులందఱును దానియందు తమకు తోఁచినవిషయ
ములనుగూడఁ జొప్పించి పుస్తకములోని సంగతులు మాపక్షమువారి కెవ్వరి
కిని దెలియకుండ రహస్యముగానుంచి, కాశ్యాది ప్రదేశములయందు చిరకాల
ము వాసముచేసి మంత్రశాస్త్రప్రవీణుఁడని ప్రసిద్ధినొంది మహాతంత్రజ్ఞుఁడైన
జోస్యుల పేరిచయనులగారిలోపల నొకసభచేసి, ఆసభకు స్త్రీపునర్వివాహా
ప్రతిపక్షులనుమాత్రమే యాహ్వానముచేసి యందఱునువచ్చి కూర్చున్న తరు
వాత నన్నచటి కాకస్మికముగా నొకపెద్దమనుష్యునిఁ బంపి పిలుచుకొని
పోయి, వైగ్రంథమును జదివి యందలియంశముల కాక్షణమునసే యుత్తరము
చెప్పవలయునని యడిగి నన్ను పరాజితునిఁ జేయఁజూచిరికాని యీశ్వరా
నుగ్రహమువలన నేను సమయోచితములైన ప్రత్యుత్తరములను జెప్ప నారం
భింపఁగా ప్రజలకు తమమాటలయందు విశ్వాసము చెడుననిభావించి యాపం
డితులు నాయుత్తరములను వినక కడుపునొప్పియని యొకఁడును కాలునొప్పి
యని యొకఁడును లేచి పోవఁదొడఁగిరి. అప్పు డాసభామధ్యముననుండి యొక
వైష్ణవుఁడు లేచి ముందుకువచ్చి తాను పూర్వాచార పరాయణుఁడయ్యును
దమపక్షమువారు చేయుచుండినయన్యాయమునుజూచి సహింపలేని వాఁడయి
"మీప్రతివాదమును వినియెదమని ప్రతిపక్షినిబిలిపించి చెప్పనారంభింపఁగానే
వినక కడుపునొప్పి యని కాలునొప్పి యని సాకులుచెప్పి తొలఁగఁజూచుట
యేమి న్యాయము? ఇదియేమిసభ?" యని యఱచుచు సభనుండి వెడలిపోయెను.
సభ్యులందఱు నంతర్ధానము నొందినతరువాత పరమతాంత్రికుఁడైన యాచయ
నులుగారు నమ్మెంటిగాఁబిలిచి నన్నును నాపూర్వులను స్తుతిపాఠములతో
శ్లాఘించి పూనినకార్యమునుండి నన్ను మరలింపఁ జూచెనుగాని యాపండిత
సత్తమునికోరిక సఫలముగాక, విధవావివాహవృక్షమును మూలచ్ఛేదము చేయు
టకయి దీక్షవహించినసభల కాలయమయి బ్రాహ్మణశ్రేణిలో శుద్ధశ్రోత్రి
యులయిండ్లనడుమ నున్న యీగృహమే తరువాత దైవికముగా విధవావివా
హప్రవర్తకసమాజమువారి యధీనమయి పునర్వివాహములు చేసికొన్ననూతన

దంపతులకాపురము కాలయమయి యిప్పటికి నట్లేయున్నది. నేను మొట్ట మొదట నిచ్చిన యుపన్యాసము ప్రకటింపఁబడఁగానే తెలుఁగుదేశమునం దంతటను స్త్రీపునర్వివాహవిషయమైన వాదములే ప్రబలి మండనవాదులు నాపుస్తకము నాధారపఱుచుకొని శాస్త్రమునూ యుక్తులను జెప్పఁబూనుటయు ఖండనవాదులు బహువిధములఁ బూర్వపక్షములుచేయఁ బూనుటయు కొంతకాలము జరిగెను. గుంటూరినుండి భువనగిరి పరదేశి సోమయాజులు గారును, బందరునుండి శ్రౌతము కోటీశ్వరశాస్త్రులుగారును, చెన్నపురినుండి కొక్కొండ వేంకటరత్నము పంతులుగారును వర్తమాన రత్నాకరవిలేఖకులును, కాకినాడనుండి మందారమంజరీ పత్రికాధిపతియైన యోగిరాల జగన్నాధముగారును, రాజమహేంద్రవరమునుండి వేదము వేంకటరాయశాస్త్రులుగారును, విశాఖపట్టణమునుండి దంతులూరి నారాయణ గజపతిరావుగారును, అల్లూరినుండి దాసు శ్రీరాములు పంతులుగారును, ఇంకను ననేకులును నాప్రథమోపన్యాసముమొద ఖండన గ్రంథములనువ్రాసిరి. ఈఖండన గ్రంథములయందలి ముఖ్యాంశములకును రాజమహేంద్రవరమునందలి పండితులు చెప్పిన యంశములకును సమాధానముగా శ్రీవిజయనగరమునమహారాజుగారిబాలికాపాఠశాలలో అక్టోబరు నెల 12-వ తేదిని జరిగినమహాసభలో నేను నాద్వితీయవిజ్ఞాపనమునుపన్యసించి ప్రకటించితిని. ఇదిగాక బహుస్థలములయం దీవిషయమయి వ్రాయుచువచ్చిన ప్రతివాదులవాదముల కెల్లను త్తరములను వివేకవర్ధనిలోఁ బ్రకటించుచు వచ్చితిని. తీతిక యున్నప్పుడితరస్థలములకుఁబోయి యుపన్యాసము లిచ్చుటకును బ్రయత్నించుచు వచ్చితిని. నేను మొట్టమొదటఁ గాకినాడ కొకభానువారమునాఁడుపోయి స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమని హిందూ శాస్త్ర పాఠశాలా భవనములో నొక యుపన్యాసముచేసితిని. నాటిసభకు వందలకొలఁది జనులు వచ్చి విని యానందించిరి. విధవావివాహమునకుఁ బ్రతిపక్షులుగా నున్న తత్పురవాసులగు పండితులు మొదలగువారు తమకు వారముదినములు గడువిచ్చినపక్షమునఁ దా

మాపయిభానువారమునాఁడు ఖండనోపన్యాసము నిచ్చెద మని తెలిపిచ్చిరి. వారు చేసెడు పూర్వపక్షములనువిని నాకు తోఁచిన సమాధానములను జెప్పి యొకయి యాయాదిత్యవారమునాఁడు రాజమహేంద్రవరమునుండి నేనక్కడ కుఁ బోయితిని. ఆహ్వానపత్రికల ననుసరించి స్త్రీపునర్వివాహ విధాయకపక్ష వాదులు యుక్తసమయమునకే పాఠశాలామందిరమునకుఁ బోయి యుండిరను, పండితులు మొదలగువారు తామక్కడకు రామనియు దేవాలయములో సభ చేసెడుపక్షమున వక్తమనియు వర్తమానము పంపినందున వారి యిష్టానుసార ముగా నేనును నాసహాయులును విష్ణ్వాలయమునకుఁ బోయితిమి. ఆహ్వాన పత్రిక ననుసరించి పలువురు పాఠశాలామందిరమునకుఁ బోయిరికాని యచ్చట సభలేనందున వారిలోఁ గొందఱుమాత్రమే యచ్చటనుండి మరల దేవాలయ మునకు రాఁగలిగిరి. అటుతరువాత మిక్కిలియాలస్యముగా సభయారంభింపఁ బడఁగా, విధవావివాహనిషేధవాదులు నేను జేసిన యుపన్యాసమునకు ఖండన మని నాచేఁ జెప్పఁబడనివియుఁ జెప్పఁబడినవియు నైన కొన్ని విషయములకుఁ బ్రత్యుత్తరముగా నొకగ్రంథమును జదువ నారంభించిరి. వేదార్థవిచారము ముగియునప్పటికే ప్రొద్దుగ్రుంకినందున స్మృతిభాగమును మఱునాఁడు ప్రాతఃకాలమునఁ జదువవచ్చునని నాఁటికి సభచాలింపఁబడినది. మఱునాటియుదయమునఁగూడ వారు మిక్కిలియాలస్యముగానే వచ్చినందున స్మృతిభాగము యొక్క యర్థమునుగూర్చి వారు గ్రంథమును ముగించుసప్పటికి పదిగడియల ప్రొద్దెక్కినది. నిషేధవాదము ముగిసినతరువాత విధాయక వాదులయుత్తర మును వినవలెనని మొదటనే నిశ్చయింపఁబడినను, విధవావివాహనిషేధ వాదులు తమ ఖండనగ్రంథముమీఁద విధాయకవాదు లేమియుఁ జెప్పఁగూడ దని వాదింప మొదలుపెట్టిరి. అప్పుడు సభలో వారిమాట చెల్లనందున తాము మధ్యాహ్నమున జరుగఁబోవు సభకురామని వారందఱును వెడలిపోయిరి. వారు మధ్యాహ్నము సభకు రామని నిరాకరించుటచేతనే వారివాదము దుర్బలమయినదని యచ్చటనున్న వారనేకు లభిప్రాయపడిరి. మరల మధ్యా

మ్నాము సభకూడినపిమ్మట స్త్రీపునర్వివాహవిధాయకవాదులు తమపక్షమును స్థాపించుకొనుటకయి యుపన్యసింపఁ బోవుచుండఁగా బ్రహ్మశ్రీమల్లాది అచ్చన్న శాస్త్రిగారను మహాపురుషు లక్కడము విజయంచేసి, తమన్యాయైక దృష్టి వెల్లడియగునట్లుగా సభాధ్యక్షులతో కొంత ధర్మోపన్యాసము చేసి, మధ్యవర్తి లేక వాదప్రతివాదములయొక్క బలాబలములు తేలి సిద్ధాంత మేర్పడదనియు నుభయపక్షములతోను జేరక భగవన్ముఖమునుజూచి నిష్పక్షపాతముగా న్యాయమును దెలుపుటకు సమర్థులయిన తాము మాధ్యస్థ్యము చేయుట కంగీకరించెదమనియు సభలో నున్న వారి కందఱికిని భ్రమపుట్టునట్లు కొన్ని తేనెమాటలను జెప్పిరి. నిషేధవాదులవాదము నీవఱకే వినియున్నారు గనుక విధాయకవాదులు చెప్పఁబోయెడియుత్తరముకూడ విని మీకు తోఁచిన యభిప్రాయము నియ్యవచ్చునని సభాసదులు పలుకఁగా, పూర్వోక్త మహాపండితులవారు ప్రతిపక్షులు లేకుండ తగవు చెప్పుటయనుచితము కాదనియు వారినిగూడ పిలిపింపవలయుననియు పట్టుదలతో సెలవిచ్చిరి. వారు సభకురామని నాటిప్రాతఃకాలమున స్పష్టముగాఁ జెప్పిపోయిరని సభాధ్యక్షులు శాస్త్రులవారితో మనవిచేయఁగా, వారిని పిలిపించుభారమును దాము వహించెదమనిచెప్పి శాస్త్రులవారు తమశిష్యుని నొక్కనిఁ బంచిరి. ఆశిష్యుఁడు వారందఱును బైలుదేఱివచ్చుచున్నారని పదినిమిషములలోనే తిరిగివచ్చి వర్తమానముచేసినను, ప్రతిపక్షులు మాత్రము గంటసేపలో రాలేదు. ఈలోపుగా విధాయకవాదుల యుపన్యాసమును వినవలెనని పలువురు తొందర పడుచు వచ్చిరి. ప్రతిషేధవాదులకు వర్తమానమంపి వారు వచ్చెదమని ప్రత్యుత్తరము పంపినమీఁదట వారి రాకయి నిరీక్షింపక తొందరపడి యుపన్యసింపఁ బూనుట యుచితము కాదని యచ్చన్న శాస్త్రులవారు బహుదూరము నొక్కచెప్పి వారువచ్చువఱకును నాయుపన్యాసము నాపిరి. వారు వచ్చినమీఁదట నేను శ్రుతిభాగముయొక్క యర్థవివరణము చేయఁగానే శాస్త్రులవారు నిష్పాక్షికమైన తమ యభిప్రాయము నిచ్చుటకయి వచ్చి

నప్పు డింటికడ వ్రాసి తెచ్చుకొన్న తమ యభిప్రాయము జదువుటకయి రొండిని బెట్టుకొని తెచ్చిన కాగితమును బయికిఁదీసి మడత విప్పి నిషేధ వాదుల కనుకూలముగా తమ యాశయమును జదువ నారంభించిరి. అంతట సభ్యుల కామధ్యస్థునియొక్క న్యాయపక్షావలంబమును సత్యశీలతయు యోగ్యతయుఁ దెలిసి యిఁక నభిప్రాయము నీయవలదని వారించిరి. మనలో పండితు లనఁబడువారే నీతిమాలి యెంతటి మోసములకును నన్యాయములకును లోఁబడుదురో! అప్పుడు ప్రతిపక్షులు తా మేమో చెప్పరాఁగా నుపన్యాసము ముగియువఱకును జెప్పఁగూడదని సభాధ్యక్షులు వారిని వారించిరి. అప్పుడు కప్పగంతుల రామశాస్త్రిగారు తాను సభలో నుండి విననని లేచిపోయెను; ఆయనవెంట నోగిరాల జగన్నాథముగారును మఱి యిద్దఱుముగ్గురును లేచివెళ్ళిరి. తాను జేసిన మోసముచేత సభలో నుండలేక యచ్చన్న శాస్త్రిగారును సంధ్యాసమయమయినదని మిషపెట్టి లేచిపోయెను. అంతట్ప్రతిపక్షులైన బ్రాహ్మణులు కొంద ఱల్లరిచేయవలెనన్న యుద్దేశముతో దేవాలయద్వారముకడ తోపులాట కారంభింపఁగా, కావలియున్న యారక్షక భటులు వారిని వారించిరి. ఇంతలోఁ జీఁకటిపడినందున మఱి కొందఱుఁగోపలఁ బ్రవేశించి యల్లరిచేయ నారంభించిరి. రాజమహేంద్రవరమునుండి కొందఱు విద్యార్థులు నాకంగరక్షకులుగా వచ్చియుండిరి. ప్రతిపక్షులు రాళ్ళురువ్వుట కారంభించి నన్ను మర్దింప యత్నించుచుండఁగా, నాతోడవచ్చిన విద్యార్థులు దొమ్ములాటకయి వచ్చినయల్లరిమూఁకతోఁ దలపడి వారికి నాయకుఁడై యుండిన బ్రాహ్మణుని దిట్టముగాఁ గొట్టుటచేతను తత్పట్టణారక్షక భటాధికారియు నామిత్రుఁడునైన గుమ్మడిదల మనోహరము పంతులుగారు వచ్చి యాయల్లరిమూఁకను కొట్టులోఁ బెట్టింపఁజూచుటచేతను వేగముగానే యాదుండగపుబాపనగుంపు చెదరి పలాయనమయ్యెను. ఈ యల్లరిచేత నాటి కుపన్యాసము ముగియకుండనే సభ చాలింపఁబడినది. ఎదుటివాదము వినకుండ నల్లరిచేసినందువలన వారిదౌష్ట్యము వెల్లడియగుటతప్ప వారిపక్షమునకు వేఱులా

భము కలుగలేదు. ఇట్లుదౌర్జన్యముచూపి ప్రతిపక్షులు నన్ను మర్దింప యత్నించుట యొక్కకాకినాడలోనే కాదు. నాస్వస్థల మయిన రాజమహేంద్రవరములోసహిత మట్టిప్రయత్న మొకసారి జరగినది. చెన్నపట్టణమువంటి రాజధానీనగరములోనే స్త్రీపునర్వివాహమునుగూర్చి చాకలిపేటలో నేనుపన్యాసమిచ్చుచున్న సమయమునం దచ్చటి వైష్ణవబ్రాహ్మణులు దొమ్మిచేసి నాపయిని బడబోగా రావుబహద్దూరు శ్రీపనప్పాకము అనంతాచార్యులవారు నన్ను తప్పించి తమబండిలో నెక్కించుకొని తీసికొనిరావలసి వచ్చినప్పుడు చిన్నపట్టణములలో మూఢు లిట్టి దౌర్జన్యమునకుఁ గడఁగుట యొకవింత గాదు.

మొట్టమొదట స్త్రీ పునర్వివాహసమాజ మని పేరు పెట్టుకొని పని చేయ నారంభించినవారము నేనును నామిత్రులగు చల్లపల్లి బాపయ్యపంతులుగారును బసవరాజు గవర్రాజుగారును ఏలూరి లక్ష్మీనరసింహముగారును బయపునేడి వేంకటజోగయ్యగారును కన్నమురెడ్డి పార్థసారథినాయఁడుగారును; చిర్రావూరి యజ్ఞన్న శాస్త్రిగారు కాజ రామకృష్ణారావుగారు కొమ్ము రామలింగశాస్త్రిగారు మొదలైనవారుకూడఁ గొందఱు మాలో నటుతరువాత జేరిరి. ఈవిషయమయి తఱుచుగా వాదప్రతివాదములు జరగుచు వచ్చుట చేత విధవావివాహ మన్నశబ్ద మారంభదశయందువలె శ్రుతికటువుగానుండక కొంతకాలములో జనుల కది పరిచితపదమయి సహ్యమయినది. అనేకులకు విధవావివాహములు శాస్త్రసమ్మతము లనియు, అవశ్యాచరణీయములనియు, అభిప్రాయము కలుగసాగెను. బాలవితంతువులసంరక్షకు లనేకులు తమవితంతుకన్యలకు పునర్వివాహములు చేయ నుద్దేశించుకొన మొదలుపెట్టిరి. వితంతు కన్యలు దొరకినపక్షమున తాము వివాహమాడెద మని నూశాస్త్రపాఠశాలలోని విద్యార్థు లనేకులు బైలుదేఱిరి. నేనును నామిత్రులగు బాపయ్యపంతులుగారును బోయి యింటింటికిని దిరిగియడుగఁగా లౌక్యులయిన బ్రాహ్మణగృహస్థులు ముప్పదిమందికంటె నెక్కువసంఖ్యగలవారు వివాహసమయమువందు తాము భోజనములకు వచ్చెదమని వాగ్దానములు చేసి సమాఖ్యపత్రము



పైడా రామకృష్ణయ్యగారు.

మోద వ్రాళ్ళు చేసిరి. ఇట్లు కాలక్రమమున శుభసూచకము లనేకములు కాన వచ్చినను, మే మీపని కారంభించినప్పుడు మాయొద్ద నొక కాసును నిధిగా లేదు; ఎవరైన పెద్దమొత్త మిత్తు రన్న యాశయు మాకపుడు లేదు. ఐనను గొన్ని వారములలోపలనే నాకు పరిచితులయిన శ్రీబారు రాజారావుపంతులు గారు శ్రీవైడా రామకృష్ణయ్యగారు రాజమహేంద్రవరమునకు వచ్చినప్పుడు నాకు వారితోడి మైత్రిని గలిగింపగా, వారప్పు డీపనినిమిత్తమయి ముప్పది వేలరూపాయల నిచ్చెదమని వాగ్దానము చేసిరి. ఈ వాగ్దానమునలన మాకు మఱింత యుత్సాహము గలిగి ద్విగుణోత్సాహముతోఁ బనికి పూనినను, రెండు సంవత్సరములకు పిమ్మట ప్రథమవితంతువివాహ మగువఱకును పట్టిన సమస్త వ్యయములను నే నే వహించినాఁడను. "నేను చేసినయుపన్యాసములను ముద్రింపించి కొన్నిప్రతులను విక్రయించినను విశేషభాగ మూరక పంచిపెట్టినాను; వాదమునిమిత్తమయి ముప్పదినలువదిస్మృతులను, ఇతరపుస్తకములను గొని కృషిచేసినాను; బహు స్థలములయందున్న వారితో నుత్తరప్రత్యుత్తరములను జరపుచు, వలసినప్పుడితర స్థలములకుఁ గూడఁబోయి యుపన్యసించుచు వచ్చినాను; వివాహములు చేసికొనెదమని వాగ్దానములు చేసినవిద్యార్థులకుఁ గొంపఱకు పాఠశాల జీతములకు సాహాయ్యముచేయుచు వచ్చినాను; బాలవితంతువు లున్నస్థలములను విచారించి సమాచారములు చెప్పుటకును కృషిచేయుటకును మనుష్యులకు సొమ్మిచ్చుచు వచ్చినాను; బాలవితంతువుల సంరక్షకులతో మాటాడుటకయి, అమలాపురము, మండపేట, తాళ్లపూడి, కాకినాడ, దొడ్డిపట్ల, విఘ్నేశ్వరము, రామచంద్రపురము, పాలకొల్లు మొదలైన స్థలములకు మనుష్యులను పంపుటయేకాక వీనిలో నొకటిరెండు స్థలములకు నేనును బోవుచు వచ్చినాను; ఈప్రయాణములలో నొకసారి యొకపల్లెలో శీతకాలపురాత్రియం దొకమిత్రుఁడును నేనును పశువులపాకలోనిపశువులతోఁ గలిసి రొచ్చుకంపులో పరుండి నిద్రింపవలసి వచ్చినది. ఈకృషిలో నాకిక్కడి రాజకీయపాఠశాలలోని విద్యార్థులు మొదటినుండియు ముఖ్య

సహాయులుగా నుండిరని చెప్పవలసి యున్నది. ఇప్పుడు వివాహములు చేసికొన్నవారిలో పులవర్తి శేషయ్యగారును నల్లగొండ కోదండరామయ్య గారును పైనిజెప్పిన గ్రామములలోఁ గొన్నిటికిఁబోయి కృషి చేసినందునకై నాకృతజ్ఞత నిక్కడఁ దెలుపుచున్నాను." *

మహారాజులు సహితము పూని నిర్వహింప లేకపోయిన యీమహా కార్యభారమును ధనవిద్యాధికారబలము లేని పిన్న వాండ్రము నలుగురైదు గురము పైని వ్రేసికొని శ్రమపడుచుండఁగా, ఇంతలో లోకానుభవమును విద్యా ధికారములను నెక్కువగాఁ గలవారయి యీవిషయమున నత్యంతాదరము గలవారు సాయపడి మాకు చేయూఁతయయి నిలిచిరి. రాజమహేంద్రవరము నకుఁ గ్రొత్తగా న్యాయవాదిగా వచ్చిన న్యాపతి సుబ్బారావుపంతులుగారు మాలోఁజేరిరి. కాకినాడకు సబుజడ్జిగావచ్చిన శ్రీ కంచికృష్ణస్వామిరావు పం తులుగారు వాక్సహాయమునుజూపి మాకత్యంతప్రోత్సాహము కలిగింపఁ జొ చ్చిరి; మొదటివివాహ మైదామాసములకు జరగుననఁగా ఆత్మూరి లక్ష్మీనర సింహముగారు రాజమహేంద్రవరమునకు డిస్ట్రిక్టుమునసబుగావచ్చి మాకనేక విధముల తోడుపడఁ దొడఁగిరి; చెన్నపట్టణమునకు చదువునిమిత్తమై పోయి యుండిన సోమంచి భీమశంకరముగారు మరలవచ్చి మమ్ముఁ జేరిరి. ఈప్రకా రముగా మేము కొంతబలపడి రెండుసంవత్సరములు వాదప్రతివాదరూపమైన వాగ్యుద్ధమును నడపినతరువాత క్రియలేని నిరర్థకవాదములవలనఁ బ్రయోజన ము లేదని తెలిసికొని, కష్టపడి యేలాగునసైనఁ గొన్ని వివాహములను జరప వలెనని నిశ్చయించుకొని, ఆత్మూరి లక్ష్మీ నరసింహముగారును న్యాపతి సుబ్బా రావు పంతులుగారును కొమ్మూరి రామలింగశాస్త్రిగారును బసవరాజు గవ రాజుగారును నేనును జేరి యైదుగుర మొకయాంతరంగికసమాజముగా నే ర్పడి, మాప్రయత్నముల నితరులతో మాప్రాణమిత్రులతో సైనను జెప్పకుండు

---

* స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమాన స్థితులు— జనేవరు 1887.

నట్లు మాలో మేము ప్రమాణములు చేసికొని, రహస్యముగా కార్యాలోచనము చేయుట కారంభించితిమి. మేమిట్లుప్రకారముగా కార్యములు జరపుటకు కృతనిశ్చయులమయి గూఢముగా పనిచేయుచుండుటయు, వివాహసమయమున భోజనముల కెవ్వరు వచ్చెదరో తాంబూలముల కెవ్వరు వచ్చెదరో ప్రతిపక్షము పూనక సహాయులుగా నెవ్వరుందురో తెలిసికొనుటకు లక్ష్మీనరసింహముగారిలోపల రెండు సభలు చేయుటయు, తెలిసికొని స్త్రీపునర్వివాహనిషేధపక్షమువారు భయపడి, మాప్రయత్నములు మాటలతోఁ బోక కార్యములకు వచ్చునట్లున్నవని సంచలించి తొందరపడి తమమాంద్యమును విడిచి చురుకుఁదనము వహించి తామును సభలుచేసి మాప్రయత్నములకు విఘ్నములు కలుగఁ జేయుటకయి యుపాయముల నాలోచింప మొదలు పెట్టిరి. ఒకదినమునఁ బూర్వాచారపరాయణులయిన లౌక్యులును వైదికులును మార్కండేయ స్వామియాలయములో సభచేరి నన్ను వర్ణమునుండి బహిష్కారము చేయుటకును విధవావివాహముల కేవిధమయిన తోడ్పాటు చూపెదమన్నను వారినందఱిని వెలివేసెదమని వెఱపించుటకును ముందే నిశ్చయించుకొని వచ్చి, తగుమనుష్యుని నొక్కనిఁ బంపి నన్నా దేవాలయమునకు రప్పించిరి. ఆసభానాయకుల యనుమతితో మూర్ఖులైన యాపక్షపు బ్రాహ్మణులు కొందఱు సభావసానమునఁ బోవునప్పుడు సందడిలో నన్నుఁ గొట్టవలెనని యుద్దేశించుకొని వచ్చిరఁట! ఈవార్త యెట్లో విద్యార్థులలో నొకరిద్దఱి చెవిసోఁకఁగానే సభ యారంభమయిన యరగంటలోపల దేవాలయమంతయు రెండువందల విద్యార్థులతో నిండిపోయినది. వారిలో ననేకులచేతులలో కట్టెలుండినవి. కొందఱు విద్యార్థులు ముందుకు తోసికొనివచ్చి పెద్దమనుష్యుల నీవలావలలకుఁ దోసి నడుమను నాచుట్టును గూర్చుండిరి. ప్రతిపక్షుల దురాలోచన నాకప్పుడు తెలిసియుండక పోవుటచేత విద్యార్థులప్రవర్తనము నాకప్పు డవినయముగా తోఁచినది. నావిషయమయి దౌర్జన్యము జరగింపఁ దలఁచుకొని వచ్చిన యాదుష్టవిప్రులు విద్యార్థుల సంఖ్యనుజూచి భయపడి

తమకేమి పరాభవము వచ్చునోయని ప్రొద్దుగ్రుంకకముందే మెల్లగా నావలికి జాటిరి. సభవారును మొదట నుద్దేశించుకొని వచ్చినపనిని జరపనేరక తమ యిండ్లకుఁ బోవలసినవా రయిరి. దేవాలయమున కెదురుగానుండిన పత్రికా వహనకార్యస్థానములో నుద్యోగములో నుండినవారును నామిత్రులును నగు కొచ్చెర్లకోట సుందరరామయ్యగారు మేడమీఁద నిలుచుండి దేవాలయ ములో నడచుచున్నదంతయుఁ జూచుచుండి, నేను వీధిలోనికి రాఁగానే మేడదిగి వచ్చి నన్నుఁ గలిసికొని బ్రాహ్మణులు నావిషయమయి చేయఁదలఁ చుకొన్న దుష్టప్రయత్నము తనకుఁ దెలియరాఁగా సమయము వచ్చినప్పుడు పంపి వారిని మర్దింపించుటకయి టపాలు మోచువారిని పదుగురను సిద్ధముగా నుంచియుంటినని నాతోఁ జెప్పిరి. ఆదినము మొదలుకొని పట్టణములో సం క్షోభమును కష్టాపేశములును మటింత ప్రబలసాగెను.

1880, 1881-వ సంవత్సరములలో మావివేకవర్ధనియు ప్రార్థనాసమా జమును విద్యార్థుల సంఘసంస్కరణసమాజమునుగూడ మహోత్సాహముతో మిక్కిలి చురుకుగాఁ బనిచేయుచుండెను. విరూపాక్షపీఠస్థులైన మాశంకరా చార్యస్వాములవారు విజయనగరమునుండి బైలుదేఱి దారిపొడుగునను భిక్షు లును పాదపూజలును గైకొనుచు మాగోదావరీమండలమునకు వచ్చుచుండిరిఁ ఇట్టి యాచార్యస్వాములవారు భిక్షులని పాదపూజలని పేరులు చెప్పి ధనా కర్షణము చేయుచుండుటయేకాని సాధారణముగా శిష్యులకు మతబోధ చేయ వలెనన్న చింతయే వారికుండదు. వారిలోఁ గొందఱికి మతగ్రంథముల పేరుల కంటె భక్ష్యముల పేరులే యెక్కువగాఁ దెలియును. ఇందునుగూర్చిన పూర్వ కథ యొకటిగలదు. ఒకస్వాములవారొకగృహస్థునియింటికి భిక్షుకు దయచేసి రఁట. భిక్షానంతరమున స్వాములవారు వేదాంతగ్రంథపారాయణము చేసి కొందురేమో యని తలఁచి యాయింటిగృహిణి యతీశ్వరునికడకు వచ్చి "స్వామీ! భగవద్గీతలు తెత్తునా?" యని యడిగెనఁట! ఆపే రాస్వాము లవారెన్నఁడును విన్నది కాకపోవుటచేతఁ గొంతసేపాలోచించి యదియే

నేమో భక్ష్యవిశేషమని భావించి"అమ్మా! ఇప్పుడు కడుపునిండుగానున్నది. మఱి రెండుగడియలసేపు తాళి తీసికొని రమ్మ్మ." అని యుత్తరము చెప్పె నఁట! యతీశ్వరులలో ననేకులకు మతవిషయకజ్ఞాన మిరీతిగానేయుండును. రాజమహేంద్రవరమున జరగుచున్న విధవావివాహప్రయత్నమునుగూర్చి తునియొద్ద నున్నప్పుడే మాస్వాములవారు విని తా మచ్చటకు విజయంచేసి నప్పు డాపనిలోఁ బ్రవేశించినవారి వందఱిని వెలివేసెదమని యానతిచ్చిరఁట! పీఠాధిపతుల యగ్నాకృత్యములనుగూర్చియు, వారు విత్తాపహరణమునిమిత్తము చేయుచున్న యకృత్యములనుగూర్చియు, వారిని స్వకృత్యమునకు మరల్చుటకు శిష్యులు చేయవలసిన కర్తవ్యమునుగూర్చియు, మా వివేకవర్ధని బహువిధముల వ్రాసి ప్రజలకన్నులు తెఱిపుట కారంభించినది. ఈస్వాములవారు మగనినివిడిచి తేచిపోయి బహిరంగముగా జగన్నాధపురములో వ్యభిచరించుచుండిన యొక బ్రాహ్మణకులటవలన ధనస్వీకారమునుజేసి యా యిల్లాలివలన భిక్షు గైకొని భార్యను విడిచిపెట్టినందునకయి దానిమగనికి బహిష్కారపత్రికను బంపి యాతనికి శుద్ధపత్రిక నిచ్చుటకయి యధికవిత్తమును లాగఁజూచిరి; రాజమహేంద్రవరమునందు మండలన్యాయసభలో క్రిమినల్ రికార్డుకీపరుగా నుండి యుద్యోగమును బోఁగొట్టుకొని యేఁబదియేండ్లు దాఁటియున్న బొల్లాప్రగడ వెంకన్న గారను వృద్ధగృహస్థు చిరకాలముక్రిందటనే ముప్పుడిగినయేఁబదియేండ్ల వృద్ధాంగనతో వ్యభిచరించినట్లు నేరము మోపి యాయనకు బహిష్కారపత్రికను బంపి విశేషవిత్తము నాకర్షించుటకయి ప్రయత్నించిరి, చిరకాలముక్రిందటనే కులము విడిచి లేచిపోయి తురకపేటలోఁ గాపురముండి బిడ్డలనుగన్న యొక బ్రాహ్మణకులటయొక్కపుత్రుని తమపీఠమువద్ద శిష్యునిగా స్వీకరించిరి. ఇవి యన్నియు వివేకవర్ధని వెల్లడించుటచేత రాజమహేంద్రపుర వాసులు స్వాములవారియెడ గౌరవము లేనివారయి మాపురమునకు వచ్చినప్పుడు వారికి భిక్షలు చేయకుండిరి. ఈప్రకారముగా నెవ్వరెవ్వరినో వెలివేసెదమని వేంచేసిన స్వాములవారు మాపురమున భిక్షులుగానక తామే వెలిపడవలసినవారయిరి.

•

•

నే నే మధ్యవర్తినిగానున్న సభలో జరపఁబడినయేర్పాటునుబట్టి స్వాములవారు కులటాపుత్రుఁడైన తమశిష్యునిఁ బీఠమునుండి పంపి వేసినతరువాత నే పట్టణములో వారికి భిక్షులుజరగినవి. స్త్రీపునర్వివాహవిషయమైన శాస్త్రమునుగూర్చి సిద్ధాంతనిర్ణయము చేయవలసినదని నేనును న్యాపతి సుబ్బారావు పంతులుగారును కాజ రామకృష్ణారావుగారును వ్రాళ్లు చేసి స్త్రీపునర్వివాహ ప్రవర్తక సమాజమువారి పక్షమునఁ బంపిన విజ్ఞాపనపత్రము ననుసరించి జరగినసభలో స్వాములవారిపక్షమున వచ్చినప్రతినిధి యయిన యద్దేపల్లి కృష్ణశాస్త్రులవారు "స్వాములవారు బహుజనులయిష్టానుసారముగా నడువవలసినవారుగనుక బహుజనులు చేసి స్త్రీపునర్వివాహము తమకిష్టమని సంఘవిజ్ఞాపనమును వ్రాసికొన్నచో వారాలోచింతురనియు, శాస్త్రమెట్లున్నను పూర్వకాలములయందు సహితము దేశకాలానుగుణముగా నిబంధనముల నేర్పఱుచుకొనుచుండుట గలదనియు, బహుజనాభిప్రాయమునుబట్టియు దేశమునఁ గలుగుచున్న నష్టములనుబట్టియు నాలోచించి ప్రస్తుతకాలమునకుఁ దగినట్లుగా నిప్పుడు క్రొత్త నిబంధనముల నేర్పఱుచుకొనుట కేయాక్షేపమును లేదనియు," చెప్పి యప్పటికి తప్పించుకొనవలసిన వారయిరి.

1880, 1881-వ సంవత్సరములలో మాప్రార్థనాసమాజముకూడ మహోచ్చదశయం దుండినది. నేనే దానికి నియతధర్మోపన్యాసకుఁడనుగా నుండెడివాఁడను. నాధర్మోపదేశములను వినుటకు వందలకొలఁదిజనులు వచ్చెదువారు. ఇతరసామాజికులును మహోత్సాహముతోఁ బనిచేసెదువారు. ఏలూరి లక్ష్మీనరసింహముగారు మాయందఱికంటెను నప్పు డధికోత్సాహమును శ్రద్ధాభక్తిని భక్తియుఁ గనఁబఱచెడివారు. అప్పటి యాయన వ్యగ్రతను జూచి యాయనవలన దేశమున కెంతో మేలు కలుగునని నే ననుకొనెడివాఁడను. పరిశుద్ధాస్తికమత వ్యాపనమునిమిత్తమయి యాయన యాస్తిక పాఠశాల యనుపేరితో నొకపాఠశాలను స్థాపించెను. పాఠశాలాస్థాపనమునందు మే మందఱమునకీభవించియే పనిచేసితిమికాని దానిని నడపువిషయమయి మాలో నభిప్రా

యభేదము కలిగినది. ఆస్తికపాఠశాలయని పేరు పెట్టినప్పుడు సొమ్మునిమిత్తము చూడక ప్రథమోద్దేశానుసారముగా దానిలో మొదటినుండియు పరిశుద్ధాస్తిక మతసిద్ధాంతములను బాలురకు నేర్పవలయునని నాయభిప్రాయము. మొదటినే యట్టిపనికిఁ బూనినయెడల పాఠశాలకు బాలురంతగా రారుగనుక పాఠశాల బలపడిన తరువాత క్రమక్రమముగా పరిశుద్ధాస్తిక మతసిద్ధాంతముల నందుఁ జొప్పింపవలయు నని లక్ష్మీనరసింహముగారి యభిప్రాయము. కొందఱు నాయభిప్రాయముతోను కొందఱాయన యభిప్రాయముతోను నేకీభవించిరి. ఆపాఠశాలాభవనములోనే విద్యార్థులకును తదితరులకును నుపయోగపడుటకయి యాస్తికమతపుస్తకములను జదివి బోధించుటకయి యొకతరగతి పెట్టఁబడినది. మా వితంతూద్వాహసమాజమును ప్రార్థనాసమాజమును ప్రబలముండుట చూచి పూర్వాచారపరాయణులయిన బాలికాపాఠశాలాకార్య నిర్వాహకులు మాసభలకు బాలికాపాఠశాలామందిరము నియ్యకపోవుటచేత ప్రార్థనాసమాజము నాయాస్తికపాఠశాలలోనే పెట్టితిమి. 1881-వ సంవత్సరము మార్చి నెలలో పండిత శివనాథశాస్త్రిగారు రాజమహేంద్రవరమునకు వచ్చి హృదయోత్తేజకములయిన యుపన్యాసముల నిచ్చిపోయిరి. ఆయుపన్యాసములవలన నింగ్లీషు చదువుకొన్నవారిలోను విద్యార్థులలోను సత్కార్యోత్సాహము హెచ్చినది. విద్యార్థులు తమలోఁ దాము ప్రత్యేకముగా ప్రార్థనాసమాజముల నేర్పఱుచుకొని యేకేశ్వరారాధనము చేయసాగిరి. విద్యార్థులు బీదల యుపయోగమునిమిత్తమయి రాత్రిపాఠశాలలను స్థాపించి వంతులు వేసికొని రాత్రులుపోయి పనివాండ్రకు పాఠములుచెప్పుచు వచ్చిరి. ఈపాఠశాలలవిషయమయి గబ్బాప్రగడ పాపయ్యగారు, తాయి సూర్యప్రకాశరావుగారు, పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు మొదలయిన విద్యార్థులనేకులు మహోత్సాహముతో పని చేయుచుండిరి. రాత్రిపాఠశాల విషయమయి విద్యార్థులకును మఱికొందఱు పెద్దమనుష్యులకును కొన్నితగవులువచ్చి విద్యార్థులు తాము క్రొత్తగా వేఱొకపాఠశాలను స్థాపింపవలసివచ్చి నను, తుదకు

విద్యార్థులపాఠశాలయొక్కటియే యిప్పటికిని నిలిచి నగరపారిశుధ్యవిచారణా సంఘమువారి పరిపాలనము లోనున్నది. తమమరణమువఱకును బసవరాజు గవ్వరాజుగా రాత్రిపాఠశాలకు కార్యనిర్వాహకులుగా నుండి యెంతో శ్రద్ధలోఁ బని చేయుచుండెడివారు. నేనును నామిత్రులును విద్యార్థుల నిట్టి సత్కార్యములకు పురికొల్పి ప్రోత్సాహపఱుచు చుండెడివారము. రబ్బి ప్రగడ పాపయ్యగారు, పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు మొదలైన విద్యార్థులు ప్రార్థనాసమాజ కార్యములలోను శ్రద్ధాభక్తులు కనఁబఱచి బీదలకన్నదానము చేయుట మొదలగు సమస్తసత్కార్యములలోను మిక్కిలి శ్రమపడుచుండెడి వారు. ఆస్తికపాఠశాలనుబట్టి ప్రార్థనాసమాజము రెండుశాఖలయినదిగాని యాక్రొత్తశాఖ యప్పుడే యంతరించి మాసమాజముమాత్రమే నేటికిని నిలిచి యున్నది. ఆస్తికపాఠశాల స్థాపింపఁ బడినయుద్దేశ మటుతరువాత సహిత మెప్పుడును నెఱవేఱనే లేదు.

మాశాస్త్రీపాఠశాలలోనివిద్యార్థులు ఇన్నీ సుపేటలో నొకబాలికాపాఠశాలను సహితము స్థాపింప నుద్దేశించిరి. అట్లుద్దేశించినవారిలో పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు మొదలయినవారు ముఖ్యులు. విద్యార్థులు పగలు బాలికాపాఠశాలలో పని చేయుటకు వలనుపడనందునను, ధనవ్యయముచేయుటకు శక్తులు కానందుననను, వారిపక్షమున నేనాపనికిఁ బూని మిత్రులచేత చందాలు వేయించి యిన్నీసుపేటలో 1881-వ సంవత్సరమున నొకబాలికాపాఠశాలను స్థాపించితిని. మాశాస్త్రీపాఠశాలాధ్యక్షులయిన మెట్కాఫుదొరగారు వ్రాయుటచేఁ గొంతకాలము శ్రీ పిఠాపురపురాజుగా రాబాలికాపాఠశాల నుం చుటకయి తమసత్రము నిచ్చిరి. నేను దానికిఁ గార్యనిర్వాహకుఁడనయి యుండి నేను నగరపారిశుధ్యవిచారణసంఘములో సభ్యుఁడ నగుటచేత మొదటిసంవత్సరము నెలకు పదేసిరూపాయలచొప్పునను, రెండవ సంవత్సరము పదునైదేసి రూపాయలచొప్పునను, మూడవసంవత్సరము మిరువదేసిరూపాయలచొప్పునను, సహాయద్రవ్యము నిప్పించుచు వచ్చితిని. దొరతనమువారును

వేఱుగ దానికి సహాయధనము నిచ్చుచుండిరి. దానికి విఘాతము కలిగించుట కయి యోర్వలేనివారు కొందఱు ప్రయత్నము చేసినను వారికృషి సఫలము గాక తరువాత నది దొరతనమువారిచేఁ గైకొనఁబడి స్థిరపడి బాలికా విద్యాభ్యాసమున కత్యంతోపయుక్తమై యున్నది.

కులాచారవిషయములలోను రాజకీయవ్యవహారములలోను గల యనేక దురాచారములను వినోదకరముగా సంభాషణరూపమున వెల్లడిచేసి తన్మూలమున దురాచారములను మాన్పుటకయి వివేకవర్ధని కంతర్భాగముగా హాస్యసంజీవని ప్రకటింపఁబడుచుండెను. ఇందుఁ బ్రకటింపఁబడినవానిలో నొకటి యగు వ్యవహారధర్మబోధినిని నామిత్రులు కొందఱును విద్యార్థులు కొందఱును జేరి 1880-వ సంవత్సరమున శ్రీవిజయనగరము మహారాజుగారి బాలికా పాఠశాలలో మొదటఁ బ్రయోగించిరి. అందు న్యాయాధికారుల యొక్కయు న్యాయవాదులయొక్కయుదుశ్చేష్టలు పరిహాసరూపమునఁ బ్రకటింపఁబడినవి. వానిని బ్రదర్శించుటవలన నం దభివ్యక్తంపఁబడిన దోషములు గలవారిమనస్సులకుఁ గొంత నొప్పి గలిగినను, ఇటువంటియుపకములను బ్రదర్శించుట కదియే మొదలయినందున నూఱులకొలఁదిజనులు వచ్చి చూచి యానందించిరి. ఇట్టినాటకప్రదర్శనములవలన జనులకు వినోదము కలుగుటయేకాక యక్రమములు చేయువారు సిగ్గుపడి తమప్రవర్తనమును దిద్దుకొనుటయు నందువలన వీలైనవఱ్ఱిటయుఁ గలుగునుగానఁ గ్రొత్తనాటకములను జేసి నాటకసమాజమొకదానిని స్థాపింపవలసినదని నామిత్రులనేకులు నన్నుఁ గోరిరి. వారికోరిక ననుసరించి 1881-వ సంవత్సరములో కడపటి భాగమున నొక నాటకసమాజమును స్థాపించి, ధార్వాడనాటకులు వచ్చి నాటకములాడి విడిచిపోయిన పాకలోనే "చమత్కారరత్నావళి" "రత్నావళి" యను రెండునాటకములు చేసి యాడించితిని. అట్టినాటకము లాడఁట కదియే ప్రథమప్రయత్నమైనను, మొత్తముమీఁద నవి జయప్రదముగానే జరిగినవని యెల్లవారు నభిప్రాయపడిరి. ఈనాటకప్రయోగమువలన సహితము పట్టణములో సంక్షోభము కలు

గకపోలేదు. ఆనాటకములయందలి పాత్రములు విస్తారముగా పాఠశాలలోని విద్యార్థులు. నాటకములలో వేషములు వేయుట గౌరవహానికర మని యనేకులయభిప్రాయ మగుటచేత విద్యార్థులసంరక్షకులు తమబాలురచేత వేషములు వేయించినందునకయి నామీఁద నభియోగము తెచ్చెదమని నన్ను బెదరించిరి. నాటకప్రదర్శనమువలన విశేషలాభము కలుగు ననియు నీతి వృద్ధి యగునని యు నేను దలఁచి యుండినను, విద్యార్థులు నాటకము లాడుటయందలి యుత్సాహముచేతఁ దమపాఠములయం దశ్రద్ధను జూపునట్లు కనఁబడినందున నాటకసమాజములయం దటుతరువాత నే నంతగా నాదరము చూపుచు రాలేదు.

1881-వ సంవత్సరమునందు మావిద్యార్థుల సంఘసంస్కరణసమాజము సహితము మిక్కిలి యుత్సాహముతోఁ బని చేయుచుండెను. నేను విద్యార్థిని గాకపోయినను సామాజికులలో నొకఁడనుగాఁ జేరి వారు చేసెడి ప్రతిసభకును బోయి ప్రోత్సాహపఱుచుచుండెడివాఁడను. ఈసమాజమునకుఁ గార్యదర్శి పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు. ఆయనయప్పుడు పట్టపరీక్షుతరగతిలోఁ జదువుకొనుచుండెడివారు. ఆసమాజములోఁ జేరినవారు తాము చుట్టలు త్రాగుట పొడుముపీల్చుట మొదలయిన దురాచారములు మానుటకును బోగమేళముల యాటపాటలకుఁబోవ కుండుటకును సమస్తసంఘసంస్కరణములయందును తోడుపడుటకును ప్రతిజ్ఞలను గైకొనిరి. వారితో నేను సహిత మాప్రతిజ్ఞలనుగైకొంటిని. అప్పుడు విద్యార్థులుగానుండి ప్రతిజ్ఞలు గైకొన్న పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు మొదలయినవారు క్రమక్రమముగా తామున్నతస్థితికివచ్చి లౌక్యాధికారధూర్వహులయినతరువాత సహితము బాల్యమునందుఁ జేకొన్నప్రతిజ్ఞల నతిక్రమింపక మరణపర్యంతమును పాలించుచువచ్చిరి. అట్లు ప్రతిజ్ఞాపాలనము చేయుచున్నవారిలో నేనొక్కఁడను. నేను బాల్యమునుండియు ప్రబలమైన దగ్గుచేత బాధపడుచున్నవాఁడను. చుట్ట

కాల్చుటవలన దగ్గుపోవునని యాశపెట్టి నామిత్రులును బంధువులును వైద్యులు కొందఱును నాచేత చుట్టలు కాల్పింపవలెనని బహువిధముల ప్రయత్నము చేసిరికాని యీశ్వరానుగ్రహమువలనను స్వాభావికమైన నా దృఢనిశ్చయత్వమువలనను వారిహిత బోధనలకు లోఁబడినవాఁడనుగాను.*

మార్కండేయస్వామి యాలయములో సభజరిగినదినము మొదలుకొని మాపట్టణములోని పూర్వాచారపరాయణులలో సంక్షోభము హెచ్చుటకు మఱికొన్ని కారణములు కూడ తటస్థించెను. నాయుపన్యాసములవలనను బోధనలవలనను కలిగిన యుత్సాహముచేత విద్యార్థులనేకులు తాము వితంతు కన్యలను వివాహమాడి లోకమునకు దారిచూపెదమని నిశ్శంకముగా ఘోషింపమొదలుపెట్టిరి; వితంతుకన్యలు సహితముకొందఱు తమడెందములలో నంకురించిన సుఖాశాబీజములు మొలకలెత్తి పయికిలేచి యుత్సాహపఱుపఁగా సంతోషచిహ్నములను కనఁబఱుపసాగిరి. ఈ సంబంధమున రాజమహేంద్రవరమున నడచినయొక చిన్నవృత్తాంతము నిందుదాహరించెదను. జ్యోతిశ్శాస్త్రవిదుఁడయి వైదికమార్గోపజీవియయిన యొకశిష్టబ్రాహ్మణగృహస్థుఁడుండెను. పినతండ్రి కూఁతురగు పదునాఱేండ్ల ప్రాయముగల యనాథబాలవితంతు వొకతె యాయనయొద్దనుండెను. పిన్నవయస్సుగలదగుటచే నాబాల వితంతువు చీరలు కట్టుచు, రవికలు తొడుగుచు, నగలు ధరించుచు బొట్టులేకపోవుటచేఁ దక్క నితరవిషయములయం దించుమించుగా సువాసినివలెనే యుండెను. అప్పటివితంతు వివాహప్రయత్నజనిత సంక్షోభభీతిచేత సంరక్షకులు బ్రహ్మచారి బాలురకు బలాత్కార వివాహమహోత్సవములు జరపవేగిరపడునట్లే బాలవితంతు బ్రహ్మచారిణులకు వస్త్రాలంకారములను తొలఁగించి కేశఖండనమహోత్సవములునడప త్వరపడుచుండిరి. ఈసందడిలో మనదైవజ్ఞశిఖామణి తనవిధవచెల్లెలికి చీరలుమాన్పి వితంతువులుకట్టెడి యంచులేనిముతుకబట్ట కట్టింపనించి యంగళ్లవాడకుఁబోయి యొకముతుకబట్ట కొని

---

*ఇంతవఱకును చెన్నపురిలో 1902 వ సంవత్సరమునందు వ్రాయఁబడెను.

తెచ్చి "అమ్మాయీ! నీనిమిత్త మీబట్ట తెచ్చితి" నని చెల్లెలిచేతికీయఁ బోయెను. ఆవితంతుబాల దానిని గైకొనక "అన్నయ్యా! నా కిప్పుడు చీరలున్నవి. ఈ బట్టలు వదినెకిమ్ము" అని బదులుచెప్పెను. ఆమాటల కతఁడు మండిపడి "ఇదేమి చేటుకాలమే? విధవలుకట్టుకోవలసిన యీబట్టను ముత్తైదువకిమ్మనెదవు?" అని మందలించెను. "అన్నయ్యా! కోపపడకు. నీభార్య వలెనే ముత్తైదువను కాఁబోయెడు నాకుమాత్ర మీబట్టపనికివచ్చునా?" అని సంశయింపక యీగడుసరిపడుచు ప్రత్యుత్తరముచెప్పెను. అమాటల కతఁడు విస్మయపడి గుండెలు బాదుకొనుచు సభాపతులవద్దకు కొంపమునిఁగిపోయినట్లు పరుగెత్తిపోయి తనయింటనడచిన వైపరీత్యమును విన్నవించి యంగలార్చెను. వారాతని నూఱడించి తగిన ప్రతిక్రియ నాలోచించెదమని చెప్పి యప్పటి కింటికిఁ బంపివేసిరి. ఆ చిన్న దానికి పుట్టువెండ్రుకలు తీయించఁబడెనో వివాహముచేయించఁబడెనో యేమిజరగెనో వినవలెనని దీనింజదువు వారికి కుతూహలము కలుగవచ్చును. ఈ రెంటిలో నేపనియు జరగలేదు. ఆ బాలవితంతువు బలవంతముగా శిరోజములు తీయించుటకు లోఁబడుటకు కాకుండెను. అందుచేత బంధుబృందమును శిష్టవర్గమును నాలోచించి నడిమిమార్గము నొకదానిని కనిపెట్టి తమకులగౌరవమును కాపాడుకొనిరి. మనవారు పూర్వాచార పరాయణులగుటచేత నీతిబాహ్యమైన గూఢ వ్యభిచారమునైన నంగీకరింతురుగాని యాచారవిరుద్ధమైన ధర్మవివాహము నంగీకరింపరు. ఇంటనేయుండి వివాహముతోఁ బనిలేక నీమనసువచ్చినవానితో స్వేచ్ఛముగా విహరింపవచ్చుననియు, నీస్వైరిణీవ్యవహారమున కెవ్వరును నడ్డురాఁగలవారుకారనియు, నమ్మఁబలికి కావలసినవారాయనాధబాలను వివాహప్రయత్నమునుండి విముఖురాలిని జేసిరి. అంకుసాగినపెండ్లి యక్కఱలేదను పామెతను ప్రమాణముగాఁ గైకొని యాయభాగ్యురాలిప్పటికిని కులములోనేయుండి దుర్వ్యత్తియందు కాలముగడపుచు బహిష్కారబాధలేక కులమును పావనము చేయుచున్నది.

• •

మా ప్రతిపక్షు లనాథబాలికాకేశ ఖండనాదులయందు పాటుపడు చుండఁగా మేము తద్రక్షణోపాయాన్వేషణమునందు నిరంతర కృషిచేయు చుంటిమి. ఇంచుకవిద్యాగంధముగల వితంతువులు కొందఱు తమ్మ నిరంతర వైధవ్య దుఃఖమునుండి తప్పించి కాపాడవలసినదని నాకు త్తరములు వ్రాసిరి. అప్పుడు నేనును నాతోఁజేరినవారును స్త్రీపునర్వివాహసంస్కారము యుక్త వయస్సురాని వితంతుకన్యల వివాహముతో నారంభించిన పక్షమున బహా జనరంజకముగానుండి యత్యంత శీఘ్రకాలములో వ్యాప్తికాంచఁ గలుగునని భావించియుంటిమి. ఇట్టి వితంతుకన్యలకు వివాహములు చేసెదమని బైలుదే టినవారుసహితము కొంద ఱేర్పడిరిగాని తామిందులో ముందుగా నడుగిడుదు మనువారుమాత్రము కానఁబడలేదు. ఎల్లవారును ముందొక వివాహమైనయె డల తాము రెండవవారముగా నుందుమనెడువారేకాని తామే మొదటివార ముగా నుందుమను ధైర్యశాలులు బైలుదేఱలేదు. ముందుగా నెవ్వరైన నీ కార్యమునందు ప్రవేశించుటచూచి వారికి కష్టములు వచ్చినపక్షమున తాము తప్పించుకొని దూరముగా తొలఁగుటకును వారికి కష్టములు రానిపక్షమున తామును ప్రవేశించి సుఖమనుభవించుటకును గోరుచుండుట లోకస్వభావము కదా! ఈసాహసిక కార్యమునందు ముందంజవేయుట కెవ్వరినైన నొక్కరిని సమ్మతిపఱుచుటకు స్వయముగామాటాడియు, మిత్రులచే మాటాడించియు, మనసుకరఁగునట్లుగా రహస్యలేఖలనువ్రాసియు, నానాముఖముల కృషిచేయు చునే యుంటిమి. అప్పుడు విద్యార్థిగానుండి సర్వవిధముల మాకు సాయపడు చుండినట్టియు, తరువాత మా గోదావరీమండలములో మండల కర్గాహి సిరస్తాదారు పదవియందుండి యిప్పుడు కీర్తిశేషులయినట్టియు, పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు పట్టపరీక్షార్థము చెన్న పట్టణమునకుఁబోవుచు పొగయోడ నెక్కుటకయి కాకినాడకువెళ్లి యచ్చటినుండి 1881-వ సం॥ నవంబరునెల వాలవ తేదిని నాపేర వ్రాసినలేఖలోనుండి యొక భాగమును మాయప్పటి కృషిని దెలుపుటకయి యిందుఁ బొందుపఱుచుచున్నాను.

"గౌరవనీయుఁడవైన మిత్రుఁడా!..... నేను పెద్దిభట్ల యజ్ఞన్న గారితో మాటాడినాను. అతఁడు తనవితంతుసోదరిని స్వశాఖవాఁడయి వృద్ధికి రాఁదగిన చిన్నవాని కెవ్వనికైననిచ్చి వివాహము చేయుటకు సంసిద్ధుఁడయి యున్నాఁడు. కాలుగయిదు మిథునములనుమాత్రము గలదయిన పక్షమున మొదటిగణములోనే చేరుటకు సహితమతఁడు సంసిద్ధుఁడయి యున్నాఁడు. అతఁడు వెనుకతీయఁడని మీరు నమ్మియుండవచ్చును. ఆతని మేనమామలును తక్కినపెద్దలును పయికిమాత్ర మసమ్మతిని కనఁబఱచునట్లుండురుగాని కడపట మనపక్షమువారుగానే యుందురని నాకు రహస్యసమాచారము తెలిసినది. ఈయుత్తరము చేరినతక్షణమే మీవద్దకు రావలసినదని యజ్ఞన్న గారికి వ్రాయుఁడు. మీ యొద్దనుండి యుత్తరము వచ్చినతరువాత మిమ్మిపోయి కలిసికొని యావశ్యకములైన యేర్పాటులన్నియు చేయుటకీతఁడు వాగ్దానము చేసియున్నాఁడు.

నేనొకవ్యాపారి (మాధ్వ) మనుష్యుని భద్రపఱుచుటకుఁగూడ శక్తుఁడ నయినాను. అతఁడు వితంతువును వివాహమాడును. అతఁడు సుమారిరువది రెండుసంవత్సరముల ప్రాయమువాఁడు; సామాన్య పరీక్షయందు తేఁటినవాఁడు; ఇప్పుడు ప్రాథమికపాఠశాలలో పదునేనురూపాయల జీతముగల యుపాధ్యాయుఁడుగానున్నాఁడు. మీరు వ్రాసెడుపక్షమున, అట్టఁడుకూడ మీవద్దకువెళ్లి యేనియమముల నతఁడు నెఱవేర్పవలసియుండునో ప్రస్తావించును. అతఁడు బీదస్థితియందున్న వాఁడని నే నెఱుఁగుదును.

నేటి యుదయకాలమున రామకృష్ణయ్యగారిని కలిసికొంటిని. మీతో చేసినవాగ్దానములనే యతఁడు చేసెను. దృఢముగానుండి పట్టుదలచూపుఁడని యతఁడు మనలఁగోరుచున్నాఁడు. ఆయనవిషయమయి యిక్కడ వ్యాపించి యున్న వాడికనుబట్టి విచారింపఁగా, ఆయన మిక్కిలి యుత్సాహము కలవాఁడుగానున్నాఁడు. ఈ స్థలములోని యాతని కులజనులయొక్కయు నితరుల

యొక్కయు ద్వేషయుక్తములైన దూషణలను సరకుగొనక యతఁడు తన పట్టును వదలకుండును. అప్పుడప్పుడొక ప్రోత్సాహకరమైన యుత్తరముతో వానిని తాఁకి పైకిలేపుచుండుఁడు.

ఇంచుమించుగా నొకగంటకాలములో మేము ధూమనౌక నెక్కుదుము.*

* "Respected friend,.....

I have spoken to Peddibhotla Yeggenna Garu. He is prepared to give his widowed sister in marriage to any promising youth (of his sect of course). He is also prepared to join the first batch if only it consists of 4 or five matches. You may depend upon it he will not draw back. I have secret information to the effect that his uncles and other elders only put on the appearance of disapprobation, but they will eventually be of our party. Please write immediately on the receipt of this to Mr. Yeggennah to go to you. He has promised to go and meet you and make all necessary arrangements after receiving a letter from you.

I have also been able to secure a ಮಧ್ವ (Madhwa) man. He will marry a widow. He is about 22 years of age, passed General test, is now a teacher in the Primary School on Rs. 15. If you write to him he will also go to you and propose what conditions he needs to be fulfilled. I know his circumstances are narrow.

* * * * *

This morning I met Mr. Ramakristniah. He made the same promises that he made with you. He asks us to be steady and persevere. He is very zealous judging from the talk afloat about him here. He holds his ground in spite of the malicious reproaches of his caste people and others of this place. Please be touching him up with an encouraging letter now and then.

We shall take steamer in an hour or so."

మిత్రులలేఖ లిటువంటివి వెక్కు-లున్నను, ముందుపనికయి దీనిని మాత్ర మిచటఁ బ్రచురించుచున్నాను. ఇది యిట్లుండఁగా కృష్ణామండలము లోని తిరువూరు డిప్యూటీ తహస్సీలుదారుగా నుండిన బ్రహ్మశ్రీ దరాభి బ్రహ్మానందముగారు తమతాలూకాలోని యొకగ్రామములో పంచడెందేండ్లక్రి యాడుగల యొకవితంతు బ్రాహ్మణకన్యయున్నదనియు, తగుమనుష్యులను పంపఁగలిగినయెడల తల్లిని సమ్మతిపఱిచి యాచిన్న దానిని వారివెంటఁ బంపు నట్లు ప్రయత్నముచేసెదమనియు, నాకొకలేఖను వ్రాసిరి. ఈ విషయమయి కొంతయుత్తరప్రత్యుత్తరములు జరిగినతరువాత నామిత్రుఁడు తిరువూరినుండి 1881 వ సంవత్సరము నవంబరునెల యైదవతేదిని నాకిట్లువ్రాసెను.

"మీ యుత్తరములు యుక్తకాలములోనే నాకు చేరినవి. ఆబాల వితంతువుయొక్కతల్లి తనగ్రామమునువిడిచి బంధువులనుజూచుటకయి పోయి నందున, ఆమెతోమాటాడి యింతకంటె ముందుగా మీకు ప్రత్యుత్తరము పంపలేకపోయితిని. ఆమెతో నేనిప్పుడేమాటాడితిని. అక్కడకుఁ దీసికొని పోవుటకు మీ రిక్కడకు మీ మనుష్యులను బంపినతోడనే తన కొమారితను మీవద్దకుఁ బంపెదనని యామె వాగ్దానముచేసినది. ఆచిన్న దానిని వెంటఁ బెట్టుకొనిపోవుటకు నమ్మఁదగినవారును బుజువర్తనులును దృఢచిత్తులునయిన మనుష్యులను బంపుఁడు. వారు విషయము నత్యంతరహస్యముగా నుంచ వలెను. వారు కపటవేషధారులైనపక్షమున, వారిమనకార్యమునకు భంగము కలిగించుట నిశ్చయము. వారిని నిజముగా మనపక్షావలంబులనుగాఁ జూ డుఁడు. వివాహము నిజముగా జరగువఱకును వారెందునిమిత్తము వచ్చిరో యాపని యిక్కడ నెవ్వరికిని దెలియకుండవలెను. ఈపనినిమిత్తమయి యి ద్దఱికంటె నెక్కు-వమనుష్యులను పంపవలదని సీతమ్మ (బాలవితంతువు తల్లి) మిమ్ముకోరుచున్నది. మనప్రయత్నములు కడపట మరల సంపూర్ణభగ్నతను పొందవచ్చునని యామెకూడ తలఁచుచున్నది. వివాహము నిమిత్తమయి తన లిఖితానుజ్ఞను మీకిచ్చుటకుకూడ నామె యొప్పుకొనియున్నది. మీ మను

ష్యులు మీ యొద్దినుండి యుత్తరముతో మార్గస్థులవలె నిక్కడకువచ్చి, యీ విషయమయినవాసన యిక్కడ నెవ్వరికి నెంతమాత్రమును సోకకుండ నన్ను కలిసికొననిండు. బాలికయొక్క గ్రామమైన రేపూడికి వారీస్థలమునుండి సహితము పోవచ్చును. మీ మనుష్యులువచ్చి యీ మెకూతును తీసికొనిపోవు పర్యంతమును గ్రామమునువిడిచి పోవలదని నేను సీతమ్మకు చెప్పితిని. మీ యచిరతమమైన యానుకూల్యము ననుసరించి మీ మనుష్యులను బంపుడు.*

---

* "Your letters have reached me in time. As the mother of the young widow has left her village and gone to see her relatives, I could not talk to her and send you a reply earlier than this. I have just now talked to her. She promised to send her daughter to you as soon as you send your people here to fetch her there. Please send trustworthy, upright and firm-minded people to escort the girl there. They should keep the thing as a profound secrecy. If they are hypocrites, they are sure to frustrate our object. Please see that they really uphold our cause. No body here should know the purpose for which they come here till the marriage actually takes place. Seetamma wants you to send not more than two people for the purpose. She also thinks that our afforts may, at the end, again prove a total failure. She has also agreed to give you her written permission for the marriage. Let your people come here as travellers with a note from you and meet me without giving the least smell of the matter to any body here. They can go to Repudi, the girl's village, even from this place. I told Sitamma not to leave her village till your men come and take her daughter away. Please send your people at your *earliest* convenience."

పయియు త్తరము నాకా నెల యెనిమిదవ తేదిని చేరినది. మనుష్యులను వాలు గైదు దినములలోఁ బంపుచున్నా నని 10 వ తేదిని బ్రహ్మానందముగారికి లేఖ్రవాసి, శేనావిషయమైన కృషిలో నేయుంటిని. ఈ విషయమయి విశేష శ్రద్ధనువహించి తాము రాజమహేంద్రవరమునకు వచ్చినప్పటినుండియు ఆ తూర్మరి లక్ష్మినరసింహముగారు నాకు సర్వవిధముల సహాయులుగానుండిరి. పంపవలసిన మనుష్యులవిషయమున నేనాయనతో నాలోచించి, ఆయన తన కార్యస్థానమునందు కొలువులో నుండి మిక్కిలి తెలివిగలవాఁడును పరమ విశ్వాసియు నయిన యొకభటునికి సెలవిచ్చి నేను పంపఁదలఁచుకొన్న నా మిత్రునికి తోడుగా వెళ్లుటకయి యాభటుని దయాపూర్వకముగా నావశము చేయఁగా, ఈ కార్యములయం దత్యంతాదరముకలిగి ప్రథమశాస్త్ర పరీక్షు యందు కృతార్థుఁడయి మొదటినుండియు మాతో పనిచేయుచుండిన సోమంచి భీమశంకరముగారిని నాలేఖతో బ్రహ్మానందముగారియొద్ద కానెల 15 వ తేదిని బంపితిని. ఇటువంటి కార్యములలో పేరు వెల్లడియైనచో కార్యభంగము కలుగును గనుక, ఆచిన్నది యేగ్రామమునందుండెనో, ఆచిన్న దానితల్లి పేరేదో, మేము పంపినమిత్రునకుసహితము చెప్పక రహస్యముగా నేయుంచి, బ్రహ్మానందముగారిని కలిసికొన్నతరువాత కర్తవ్యమును సమస్తమును వారే చేసెదరనిమాత్ర మాయనతో చెప్పితిని. నామిత్రుఁడు రాజమహేంద్రవరమునువిడిచిన రెండుదినములకు బ్రహ్మానందముగారు వ్రాసిన యుత్తర మొకటి నాకు చేరినది. ఆయన తిరువూరినుండి 14 వ తేదిని వ్రాయఁగా 17 వ తేదిని నాకందిన యాలేఖలో నిట్లు వ్రాయఁబడియుండెను:—

"పదవతేదిగల మీయుత్తరలాభమును వందనములతో నంగీకరించుటకు నేను మిక్కిలి యానందము నొందుచున్నాను. కాని, వెంటనేపోయి తహశీలుదారుగా వినుకొండతాలూకా నొప్పగించుకోవలసినదని యాజ్ఞాపించుచున్నటిదిన మాకస్మికముగా నాకుత్తరువు వచ్చినదని మీకుచెప్పుటకు నేనెంతయు చింతనొందుచున్నాను. నేనక్కడ నలువదిదినము లుండవలసి యుం

డును. ఈ గడువుతరువాత నేనిక్కడకు మరల వచ్చుట సంభావ్యము కా వచ్చును. నేను రేపటిదినము వినుకొండకుపోవుటకయి యీస్థలమును విడుచు చున్నాను. ఆశాభంగమునుపొందక రేపూడికివెళ్లి బాలికతల్లితో మాటాడి యామెను తీసికొనిపోవలసినదని మీమనుష్యులతో చెప్పుఁడు."*

ఈ యుత్తరము నాకు చేరుటకు రెండుదినములుముందే మామనుష్యులు బైలుదేరిపోయి నడిదారిలోనుండిరి. మామిత్రుఁడు పోవలసిన గ్రామము మా పట్టణమునకు నూఁటయేఁబది మైళ్లదూరములోనున్నది. అక్కడ కయో మార్గములు లేవు; తంతిసమాచార మందదు. అట్టి స్థితిలో నేను నామిత్రుల తోడ నాలోచించి, ఆచిన్నది వాసముచేయుగ్రామమును తల్లియింటి పేరును జరపవలసిన కృత్యమును వివరముగాఁదెలుపుచు మామిత్రున కొకలేఖవ్రాసి, దానికి లక్ష్ముద్రలువైచి, లక్ష్మీనరసింహముగారే మరల ననుగ్రహించి యిచ్చిన విశ్వాసపాత్రుఁడైన మటియొకభటునిచేతికిచ్చి పంపితిమి. ఈజాబు చేరులోపల మామిత్రుఁడు గమ్యస్థానముచేరి విచారింపఁగా, బ్రహ్మానందముగా రావఱకే గ్రామమువిడిచి యుద్యోగాంతరముమీఁద దూరగ్రామమునకుపోయి నట్లు తెలియవచ్చినది. తాము పోవలసిన గ్రామమేదో, తీసికొనిరావలసిన చిన్నదెవరో, వారికితెలియదు; తాము వచ్చినకార్యమునైనను వేఱొకరితో చెప్పవల్లకాదు; తుదకు తామెవ్వరో తెలుపనయినను తెలుపవలనుపడదు. ఈస్థితియందేమి చేయుటకును ఆలోచనపాలుపోక బుద్ధిమంతుఁడును కార్య

---

*" I feel very glad to acknowledge with thanks the receipt of your letter of 10th instant. But I am very sorry to tell you that on a sudden I received an order yesterday directing me to take charge of Vinukonda Talq. forthwith as the Ag. Tasildar there. I shall have to stay there 40 days. Most likely I may return after this term. I shall leave this tomorrow for Vinukonda. Please tell your people not to be disappointed but to go to Repudi, talk to the mother of the girl and take her away. "

దక్షుఁడును నగఁటచేత తొందరపడి గ్రామము విడిచిగాక మాయుత్తరము నపేక్షించి మామిత్రుఁ డా గ్రామములోనే వేచియుండఁగా, మేము పంపిన మనుష్యుఁడు పోయికలిసికొని 22 వ తేదిని మాలేఖనిచ్చెను. తత్క్షణమే పో వలసినగ్రామమునకు వారు మువ్వురను బైలుదేటిపోయిరి. ఆచిన్న దాని తల్లి దండ్రులు ధనికులయి గ్రామాధికారులయిన గొప్పవంశమువారు; ఈకార్యము తల్లికొక్కఁకెకుతప్ప బంధువర్గములో నెవ్వరికిని ఇష్టములేదు; ఆచుట్టుపట్టుల నున్న గ్రామములన్నియు వారిబంధువులతో నిండియున్నవి; ఈ సమాచా రము కొంచెము పైకిపొక్కినపక్షమున మోటుగ్రామములవా రెంత దౌర్జన్య మునకు దిగింతురో యెల్లవారు నెటిఁగియుందురు; ఆ చుట్టుప్రక్కల నూ మిత్రునకు సాయముచేయువా రొక్కరునులేరు. ఇటువంటి విషమస్థితిలో నామిత్రుఁడు కర్తవ్యమును చక్కఁగా నాలోచించి తా మెక్కడకుఁ బోవు చున్నారో బండివాండ్రకు సహితము చెప్పక రాత్రి రెండుయామముల కా గ్రామముచేరి ప్రయాసముమీఁద వారియిల్లు తెలిసికొని చిన్న దానితల్లిని లేపి రహస్యముగా తామువచ్చినపనిని తెలుపఁగా, ఆమె బ్రహ్మానందముగారు రానిదే తాను పిల్లను పంపననిచెప్పెను. నామిత్రుఁడారాత్రి యామె నేలా గుననో బతిమాలి యేమేమో చెప్పియొప్పించి పిల్ల దానిని తమవెంట నొంటిగా వచ్చినట్లొడఁబఱిచి తెల్లవాఱుకమునుపే యాచిన్న దానినితీసికొని బైలుదేటి, యాదిన మేగ్రామములోనుదిగి వంటచేసికొని భోజనముచేయక యటుకులే తినియుండి, వెనుకనుండి యెవ్వరువచ్చి పట్టుకొందురోయను భీతిచేత శీఘ్ర ప్రయాణములుచేసి కొన్నిదినములలో తామా చిన్న దానిని సురక్షితముగా రాజమహేంద్రవరమునకుఁ గొనివచ్చి యిరువదియేడవతేదిని మాయింటివద్ద చేర్చెను. ఆమఱునాఁడే యీవార్త యూరంతయు పొక్కి యాచిన్న దానిని చూచుటకయి జనులు తీర్థప్రజవలె మాయింటికి రాసాగిరి. అందుచేత కొన్ని దినములు మాయిల్లు తిరుమల వేంకటేశ్వరుని యాలయమువలె వచ్చెడి వారి తోను పోయెడివారితోను సందడిగానుండెను. అప్పుడు మేము వరాన్వేషణ

మున కుపక్రమించితిమి. ఈవఱకు చెప్పినట్లు మేము వితంతు కన్యానయ ప్రయత్న మారంభించినది మొదలుకొని తల్లిదండ్రులు భయపడి సమస్తప్రయత్నములునుచేసి బ్రహ్మచారులైన విద్యార్థులకు బలవంతపెట్టి వివాహములు చేయనారంభించిరి. అందుచేత నావఱకు వివాహమాడ నిశ్చయించుకొన్న విద్యార్థులకు కొందఱికి వివాహములయిపోయినవి. ఉన్నవారిలో కొందఱన్యశాఖవారగుటచేత పనికిరాకపోయిరి. మిగిలినవారిలోనుండి మంచివాని నొక్కని నేర్పఱుచుట కాలోచించుచుండఁగా, ఆవఱకు బహు సంవత్సరములు మాయింటనేయుండి విద్య నేర్చుకొని సర్వకళాశాలాప్రవేశపరీక్షయందు తేఱి, అప్పుడు విశాఖపట్టణములో నారక్షకశాఖయం దిరువదిరూపాయల పనిలో నున్న యిరువదిరెండు సంవత్సరముల ప్రాయముగల యొకచిన్నవానిభార్య యాకస్మికముగా మరణమునొందుట తటస్థించెను. అతఁడు చిరకాలము నా శిక్షలోనుండి పెరిగినవాఁడగుటచేత వితంతు వివాహములు మొదలైన క్రొత్త మార్పులయందాసక్తియు నుత్సాహమును గలవాఁడు. నేనాతని కీవిషయమున జాబుప్రాయఁగా తా నీచిన్న దానిని వివాహమాడుట కంగీకరించెను. అతఁడు చిన్నవాఁడగుటచేతను విద్యగలవాఁడగుటచేతను వృద్ధికాఁదగిన దొరతనము వారి కొలువునందున్న వాఁడగుటచేతను పలువురాతనికి కన్యనిచ్చెదమని తిరుగుచున్నను వారినందఱిని నిరాకరించి వితంతువును వివాహముచేసికొని బుద్ధిపూర్వకముగా నసేకకష్టములుపొందుటకు సాహసించిన యాతని ధైర్యమును పరోపకార చింతయు నత్యంత శ్లాఘ్యములు. వివాహదినము నిశ్చయింపఁబడినది. వివాహవ్యయముల నిమిత్తమయి పైడా రామకృష్ణయ్యగారు వేయి రూపాయలు మాకిమ్మని నాశీము కామరాజుగారికి ప్రాయఁగా వారా మొత్తమును మాకిచ్చిరి. వివాహమునకుఁగావలసిన పరికరములన్నియు సమకూర్పఁబడినవి. అయినను విశాఖపుర మండలారాక్షక శాఖాధ్యక్షుఁడు వరునకు సెలవీయుటకు నిరాకరించినందున వివాహమునకు విఘ్నము సంభవించునట్లు కానఁబడెను. కాని యనాథరక్షకుఁడైన యీశ్వరుఁడు మా పక్ష

మునందుండుటచేత కడపట సర్వమును సానుకూలమయి ముగిసెను. కొంతకాలము మా గోదావరీ మండలారక్షక శాఖాధ్యక్షుఁడయి నాయందు మంచి యభిప్రాయము కలిగియుండిన కర్నల్ బోర్చిస్ దొరగారప్పుడు చెన్నపురి రాజధానిలోని యారక్షకశాఖ కంతకును నధికారి (Inspector General of Police) గా నుండుట తటస్థించెను. నేనాయనకు వ్రాయఁగా నా దొరగారు నాయంచనుగ్రహించి వరునకు సెలవిచ్చి వెంటనే పంపవలసినదని విశాఖపట్టణ మండలారక్షక శాఖాధ్యక్షునకు తంత్రీవార్తను బంపుటయేకాక గోదావరీ మండలారక్షక శాఖాధ్యక్షునకు (Police Superintendent) వివాహ సంబంధమున నేను గోరిన సర్వసాహాయ్యములును జేయవలసినదని యాంతరంగిక లేఖను సహితము వ్రాసిరి. విశాఖపట్టణ మండలారక్షక శాఖా ప్రధానకార్యస్థానాధ్యక్షుఁడు (Police Head Quarters' Inspector) ను నామిత్రుఁడును బ్రహ్మానందముగారి తమ్ముఁడును వితంతువివాహ విషయమున వరుని ప్రోత్సాహపఱచినవాఁడును నయిన దర్భా వేంకటశాస్త్రిగారు వరుని వెంటఁబెట్టుకొనివచ్చి యుక్తకాలములో రాజమహేంద్రవరము చేరిరి. అంతవఱకును జనులు పరిపరిలాగుల నూహలుచేయుటయేకాని వరుఁడెవ్వరో నిశ్చయముగా తెలిసికోఁగలిగిన వారుకారు. వరుఁడు గోగులపాటి శ్రీరాములుగారని తెలిసినతోడనే మాపట్టణములోని యాతని బంధువులు మొదలైనవారువచ్చి వివాహము చేసికోవలదని హితోపదేశములుచేసి కార్యము గానక మరలిపోవుచు వచ్చిరి. వివాహము జరగునని నిశ్చయముగా తెలిసిన తరువాత మా పట్టణమునందు పుట్టిన సంక్షోభ మింతంతయని చెప్పుటకు శక్యముకాదు. ఆనఁటికి నిశ్శబ్దముగానుండిన మా పట్టణమంతయును మహావాయువుచేత సంక్షోభమునొందిన మహాసముద్రమువలె కలఁగనారంభించినది. ఎక్కడఁజూచినను సభలే; ఎక్కడఁజూచినను వీధులలో గుంపులుకూడి గుజగుజలాడుచుండుటలే; ఎక్కడఁజూచినను కోపవాక్యములే; ఎక్కడఁజూచినను బెదరింపులే.

• •

ఈయాకస్మికసంక్షోభములో తామంతకుముందు పేరులేక మూలఁ బడియున్న యనామధేయు లనేకులు సుప్రసిద్ధు లయినారు; వివాహాము లలో తోరణములు ప్రేంపి పెనఁగులాడి చేతులువిటిచి సంభావనలు గొను మహాపురుషులు పెద్దసభాపతులయినారు; ఇచ్చకములాడి యింటింటఁదిరిగి బిచ్చమెత్తుకొను తుచ్ఛులు సందడిగాతిరిగి సమాచారములు తెచ్చుట కెంతో పెద్దలయినారు. వీరి యాటోపమునుజూచి నామిత్రులు సహితము కొందఱు నాతో మాటాడుటకే భయపడిరి; స్త్రీ పునర్వివాహ విషయమయి తమ ప్రాణములనైన నిచ్చెదమని దంభములు పలికి యితరులకు లేఖలు ప్రాసిన వారును, ఆంతరంగిక సమాజములో చేరియున్న వారును సహితము పెండ్లికి వచ్చుటమాటయటుండఁగా మావీధిని నడుచుటకే జంకుపడి కార్యస్థానాదులకుఁ బోవునప్పుడు చుట్టుతిరిగి వేఱుదారులఁ బోవువారైరి. పామరులవలని భయ ముచేత మాయింట వంటచేయు బాపనపనిక్తె మమ్మావఱకే విడిచిపెట్టెను; పురోహితుఁడు మాయింట శుభకర్మలు చేయించుటకయి రాక మానుకొనెను; బంధువులందఱును నన్ను బహువిధముల నిందించుచు జాతిభ్రష్టునివలె చూడ సాగిరి; వివాహదినమున మాయింటమాత్రమేకాక మాయింటిచుట్టును మావీధి పొడుగునను రక్షకభటులు కావలి కావవలసివచ్చినది. ఇటువంటి మహాసంక్షో భములో 1881-వ సంవత్సరము డిసెంబరునెల 11-వ తేదినిరాత్రి రాజమహేం ద్రవరములో మొదటి స్త్రీపునర్వివాహము జరగినది.

ఆవివాహమునకు మొదటినుండియు నాతోనుండి పనిచేసి ప్రప్రథము మున నన్నీకార్యమునకుఁ బురికొల్పిన మిత్రుఁడు చల్లపల్లి-బాపయ్యగారు రానేలేదు. ఆయన పామరజన దూషణమునకు భయపడిగాని యీకార్య మునం దాదరము తగ్గిగాని వివాహసమయమున వచ్చుటకు మానుకోలేదు. ఆయనయన్నలిద్దఱును నాటిరాత్రి యాయనను బలవంతముగా నొక గదిలో పెట్టి తాళమువేసి నిర్బంధించి యీవలకు రానీయకపోయిరి. పెద్దన్నగార ఱున రామబ్రహ్మముగారు పూర్వాచార పరాయణుఁడును వితంతు వివాహా

విపత్తుఁడునయినను, రెండవ యన్న గారైన రంగయ్యపంతులు గారు నాకు చిర కాల మిత్రుఁడును సంస్కార పక్షానుకూలుఁడును నయినవాఁడే. అయినను బహుజన సంక్షోభసమయమునందు బంధుజన బహిష్కారమునకు భయపడ కుండుట సామాన్యులకు సాధ్యముకాదుగదా! బావయ్యగారివలెనే నాకు పరమమిత్రుఁడును మాయాంతరంగిక సామాజికులలో నొక్కరును వితంతు వివాహపక్షమునంద సమానాదాదరముగలవారునునయిన న్యాపతి సుబ్బారావు పంతులుగా రారాత్రి వివాహమునకు రావలెనని యెంతో ప్రయత్నము చేసిరి కాని వారు కాపురముండిన యింటివారారాత్రి పెండ్లికిఁబోయినయెడల మరల నింట నడుగిడనియ్యమని స్పష్టముగాఁ జెప్పినందున రాలేకపోయిరి. ఆయన కప్పుడు స్వగృహముండినయెడలను, ఉండిన యింటివారైన బంధువు లంత నిర్బంధ పఱుపకపోయినను, అప్పుడుండిన యుత్సాహమునుబట్టి వారు తప్పక వివాహమునకు వచ్చియుందురు. కొందఱీ ప్రకారముగా ననివార్య ప్రతి బంధములచేతను, కొందఱు స్వాభావిక భీరుత్వముచేతను, రాలేకపోయినను, ధైర్యశాలులును దేశాభిమానులునయిన నామిత్రుల నేకులు వివాహదినములలో తాంబూలములకు మాత్రమేకాక భోజనములకు సహితము వచ్చిరి. అట్టి యమూల్యసాహాయ్యముచేసి నాకుతోడుపడి పెక్కుకష్టములకు లోనైన వారి యెడల నే నత్యంతకృతజ్ఞత గలవాఁడనయి యున్నాను. ఇట్టివారిలో నగ్ర గణ్యులయిన యొక్కరినిగూర్చి నేను చెన్న పురిలో 1885-వ సంవత్సర మధ్య మున నేనిచ్చిన రాజమహేంద్రవర స్త్రీ పునర్వివాహ చరిత్రమునుగూర్చిన యుపన్యాసములో నిట్లుచెప్పితిని:—

"వారిలో నాకు మొదటినుండియు పరమాప్తుఁడయి, ఒక్క యీ కార్యమునందు మాత్రమేకాక దేశక్షేమము నిమిత్తమయి నేను చేయతలపె ట్టిన మంచికార్యములలో నెల్లను నాకు కుడిభుజమయియుండి, పయికి షేరు వాదియైనను చాటున నాకంటెను బహుగుణములధికముగా పనిచేయుచు వచ్చుచున్న బసవరాజు గవర్రాజుగారి సాహస చరిత్రము నిచ్చట ముఖ్య



ఆనరబిల్ న్యాయపతి సుబ్బారావు పంతులుగారు.

(ఈపటముమాకొసంగిన ఆంధ్రపత్రికా సంపాదకులకు మేము కృతజ్ఞులము.)

ముగా శ్లాఘింపవలసియున్నది. పదిమంది యొక్కసారిగా లోకాంతరగతులయినప్పుడు పుట్టునంత సంక్షోభము ఈ వివాహాదినమున వారియింటపుట్టినది. భార్యవంకవారును తన వంకవారునయిన బంధువులొక్కసారిగా గొల్లున గోలపెట్టి మధ్యాహ్న సమయమున మృతునినిమిత్తమయి యేడ్చునట్లేడ్చుచు శపించుచు లేచిపోయిరి. తల్లిదండ్రులు చిన్నతనములో పోయినప్పటినుండియు పెంచి పెద్దవానినిజేసిన పెద్దతల్లి తన్ను విడిచిపోయినను వెనుకతీయక, లోకోపకారము నిమిత్తమయి యెన్నికష్టములు వచ్చినను సహించుకొనియుండి, భార్య దీర్ఘవ్యాధిచేత బహుమాసములు మంచమెక్కియుండి బంధువులురాక బహు బాధలు తటస్థించినను ప్రాయశ్చితమన్న పేరునైనను తలపెట్టక, ఈ దినమువఱకును పరోపకారకమయిన యీ కార్యమునిమిత్తము వ్యయప్రయాసములను సంతోష పూర్వకముగా వహించుచున్న యీ నామిత్రుని నెట్లుశ్లాఘింపవలయునో నేనెఱుఁగకున్నాను."

1888-వ సంవత్సరము జూలయి నెలలో నిట్టి మిత్రరత్నమును గోలుపోయిన యభాగ్యము నాకుసంప్రాప్తమయినది. మరణపర్యంతమును నన్నును నేను పూనిన వితంతువివాహపక్షమును విడువక ప్రాయశ్చిత్తమునకు లోఁబడకయుండిన మహాపురుషుఁడీయనయొక్కఁడే. నాకింతటి సహాయుఁడయియుండియు మాయిరువురివిషయమునను డాక్టరు సత్యనాథముగారు 1885-వ సంవత్సరాంతమున మెయిలు పత్రికకు వ్రాసినప్పుడు తనదినచర్యయందు విధేయత తేటపడునట్లుగా నిట్లువ్రాసికొనిరి:—

"వితంతు వివాహసంబంధమున నాపేరును వీరేశలింగముగారిపేరును ఉదాహరించుటచే మాయందాయనకెంతో దయకలదని భావించెదను. కాని యీగొప్పకులాచార సంస్కారకార్యమునందు నేనుచేసినపని యత్యల్పమయినదని సిగ్గుపడుచున్నాను. నాసరియైనస్థితి సత్యనాథముగారి కొకవేళ తెలియకుండవచ్చును. నేను చేసినదంతయు ఈ పక్షము వారితో భోజనముచేయుటయు వీరేశలింగముగారిని ఇతరవిధముగా ప్రోత్సాహపఱుచుటయునే. నేను లేకుండ

• •

ప్రత్యేకముగా రింతపనియు తాము చేసియుండుటనియు, ఆయన లేకుండి నాయంతట నేనేమియు చేయలేకుందుననియు, ఆయనతో గలిసికూడ పయి ని చెప్పినదానికంటె నధికముగా నిశ్చయముగా నేనేమియు చేసియుండలే దనియు, నామనోనిశ్చయము."

గవర్రాజుగారివలెనే యీపత్తుమునఁజేరి వివాహసమయమున భోజన ములు చేసినవారందఱును కొంచెముగానో గొప్పగానో యీవిధమైన శ్రమల కోర్చినవారే. పలువురు మార్గాంతరములేక ప్రాయశ్చిత్తములు చేయించుకొని మమ్మ విడువవలసిన వారైనను వారిమనస్సులు మాత్రము మాపత్తుమునఁ యుండెను. ఒకరు రాజకార్యముమీఁద గుంటూరు వెళ్ళవలసిన వారయి యక్కడ నీళ్ళబ్రాహ్మణులు దొరకకయు కాపురముండుట కిండ్లు దొరకక యు బహు బాధలుపొంది యిష్టములేకయే ప్రాయశ్చిత్తమునకు లోను గావల సినవారైరి; ఆయన భావమఱది మఱియొక గారంభదశయందలికష్టముల కన్నిటికి తాళి కొంతకాలము మాలోనేయుండి యెదిగి యీఁటి కాపురము నకు సిద్ధముగానుండిన తన తోడఁబుట్టినపడుచును అత్తవారు తీసికొని పోనొ ల్లకుండినందున ప్రాయశ్చిత్త మంగీకరింపవలసిన వారయిరి; ఇంకొకరు పెద్ద కుటుంబముగల వారగుటచేత తనకొడుకులకును కొమారితలకును సంబంధములు దొరకవన్న భీతిచేత ప్రాయశ్చిత్తము చేసికొనిరి; దూరదేశముపోయి కన్యను తీసికొనివచ్చిన నామిత్రుఁడు సహితము తనమేనమామ కాలముచేసినప్పుడు గత్యంతరములేక ప్రాయశ్చిత్తమున కొప్పుకొనవలసిన వాఁడయ్యెను. కొందఱు తొందరపడి భయభ్రాంతులయి యారంభ దశలోనే ప్రాయశ్చిత్తములు చేసికొన్నను, ఇటువంటి భయంకరసమయములో ధైర్యము నిలుపలేక పోయి నందుకు నేను వారిని నిందింపను. వివాహములకు బహు సహస్రరూప్యములు గవ్వలవలె వ్యయముచేసి, వివాహములాడిన దంపతుల కాపురముల కిండ్లిచ్చి, మరణసమయమునందు పదివేల రూపాయలిచ్చిన శ్రీవైడా రామకృష్ణయ్య

గారి యంతటి ధైర్యాదార్యశాలి సహిత మీసంక్షోభములో మనస్థైర్యము నిలుపలేక ప్రాయశ్చిత్తము చేసికోవలసి వచ్చినప్పుడు, బయలమిత్రులును బంధు జనులును కులమువారును బహువిధములదూషించి వెఱపించుచుండఁగా, ఇంటి భార్యలును తల్లులును బహువిధముల విలపించుచు మనస్సు కలంచుచుండఁగా, మతగురువులు బహిష్కారపత్రికలు పంపి భీతికొలుపుచుండఁగా, సామాన్య జనులు ధైర్యము నిలుపఁగలుగుదురా? ఇఁక మరల మనవివాహకథకు వత్తము.

ఈ యనర్థమునకంతకును మూలమయిన నాప్రాణములకు సహితము కొందఱు దుష్టులెగ్గుతలఁచిరికాని విద్యార్థులును రక్షకభటులును నాకంగరక్షకులుగా నుండుటచేతను, ప్రభువుల కెల్లను ప్రభువయిన యీశ్వరుఁడే నన్ను కాపాడువాఁడయి యుండుటచేతను, దుష్టులవలన నాకేవిధమైన యపాయమును గలుగలేదు. ఈకార్యములయందు మాకారక్షక శాఖవారివలనఁ గలిగిన సాయ మింతయంతయని చెప్పతరముకాదు. హిందువులయిన రక్షకభటులు సహితము మాకు ప్రతిపక్షులుగానుందురని విన్నవింపఁగా, మామండలారక్షక భటాధికారికరుణించి మాకు తోడుచూపుటకై పలుస్థలములనుండి మహమ్మదీయులను క్రైస్తవులను తగినంతమందిని తాత్కాలికముగా రాజమహేంద్ర వరమునకుఁ బిలిపించెను; మాయింటిచుట్టును తగినంతమంది భటులను కావలి యుంచెను; ఏదైన అల్లరిజరగినపక్షమున నాయకులను పట్టుకొనెదమని ప్రతి పక్షుల నాయకులకు ప్రకటనపత్రికలను బంపెను. అందుచేత మాప్రతిపక్షులు భయపడి శిక్షాస్మృతినిబట్టి నేరములగు దౌర్జన్యములు చేయుటకు సాహసింప లేక యితరవిధములచేత మాకార్యభంగముచేయ పాటుపడిరి. ఆవఱకు పని లేక సోమరులుగా తిరుగు బ్రాహ్మణవేషధారుల కందఱిని మా మూలమున పుష్కలముగా చేతులనిండ కావలసినంత పనిదొరకినది. కొందఱు మేము కుదుర్చుకొన్న వంటబ్రాహ్మణుల యిండ్లకుఁబోయి వాండ్రను బెదరించియు లంచములిచ్చియు రాకుండఁజేయుచు వచ్చిరి; కొందఱు వివాహతంత్రము నడుప నిర్ణయించుకొన్న పురోహితులనుపట్టుకొని బెట్టియు భయపెట్టియు

•

•

మొగము చాటు వేయించుచువచ్చిరి; కొందఱు వీధులమూలలను మా యింటి యెదుటను గూరుచుండి మా యింటికి వచ్చువారిని మాత్రమేకాక మా వీధిని నడచువారిని సహితము పేరులుపెట్టి బహిష్కారపత్రికలు పెప్పించి వెలివేసెదమని బెదరించుచువచ్చిరి. ఇటువంటి దుష్ప్రయత్నములలో విద్యా విహీనులయి వైదికవృత్తియందున్న పూర్వాచారావలంబకులు మాత్రమేకాక యింగ్లీషునందు పాండిత్యముకలిగి పట్టపరీక్షయందును ప్రథమశాస్త్ర పరీక్ష యందును కృతార్థులయి మావద్ద విధవావివాహముల కనుకూలముగా మాటా డుచు స్త్రీపునర్వివాహములను తామామోదించినట్లు చేప్రాళ్లుచేసిన మహాను భావులుకూడ కొందఱుకూడి తామే ప్రధాననాయకులయి తాము చదువు కొన్నవిద్యకును పొందిన యున్నతస్థితికినిగూడ నగౌరవము తెచ్చినందున కెంతయు చింతిల్లవలసియున్నది. ఇట్టి మహానుభావులయిన మా పురములోని బ్రాహ్మణ ప్రభువుల యాలోచనచేత కొందఱు వివాహసమయమున కాగ డాలువేయు చాకలివాండ్రను వాద్యములువాయించు మంగలివాండ్రను కూడ రాకుండఁజేయుటకయి బహువిధముల ప్రయాసపడిరి. వీరివారి ననయేల?! తుదకు పెండ్లిలో మేళమునకువచ్చిన వేశ్యలనుగూడ వెఱపించి వారియొద్ద నుండి ధనముతీసికొనిరి.

వేశ్యలనఁగానే సంస్కారపరాయణులు చేసెడు వితంతు వివాహము లకుఁగూడ భోగముమేళముల నుంచిరాయని సంస్కారప్రియులకు సందే హము కలుగవచ్చును. వితంతు వివాహపక్షము వారికికార్యదర్శినయి వేశ్యల మేళములకు వెళ్లనని ప్రతిజ్ఞను గైకొన్ననే నీవిషయమునఁ గొంచెము సమా ధానము చెప్పవలసియున్నది. వివాహవ్యయముల నిమిత్తమయి రామకృష్ణయ్య గారు పంపిన వేయిరూపాయలు మాచేతిలోనున్నవి. తెలుఁగుదేశములో మొదటిదైన యీ వితంతువివాహమును మహావైభవముతో జరపవలెనని మా పక్షమువారి యభిప్రాయము. భోగముమేళము లేక వివాహమునకు శోభ రాదని రామకృష్ణయ్యగారు మొదలయిన వారందఱును తలఁచియుండిరి.

• •

నేనును గవర్రాజుగారును మాత్రము భిన్నాభిప్రాయులమయి యుంటిమి. అయినను మాపక్షువారిలోని యెక్కువ సంఖ్యగల వారి యభిప్రాయమును బట్టి భోగము మేళము పెట్టుటకు నిశ్చయింపఁబడి ముందుగా కొంతసొమ్మాయఁబడినది. వివాహము జరగవలసినస్థలము మాయిల్లు; నృత్యగానములు సలు పుటకయి వేశ్యాంగనలను మాయింటిలోపలి కడుగిడనియ్యనని నేను పట్టు పట్టితిని. మాయింటిలోపల నాదిసర్వాధికారము. అందుచేత మావా రూరే గింపు సమయమున భోగమేళమును పెండ్లిపల్లకిముందు పెట్టుటకు నిశ్చ యించి యట్లుగావించిరి. అప్పుడు సహితము నేను పెద్దమనుష్యులకు ముందు వేశ్యలాడుచోటికిఁబోక చూడవచ్చిన గుంపులోఁగలిసి జనులాడుకొను మా టలువినుచు వేడుక ననుభవించుచుంటిని.

ప్రతిపక్షుల ప్రయత్నములను సరకుగొనక మేమును విచ్చలవిడిగా ధన వ్యయముచేసి వారిక్రియలకు ప్రతిక్రియలు చేయుచుంటిమి. వాద్యములు వా యించుటకై వచ్చుటకు కొందఱుమంగలివాండ్రు తమకులమువారికి భయపడు చుండినట్లు కనఁబడఁగా ధనవ్యయమునకు వెనుకతీయక మా పట్టణములోని వాద్యములు వాయించు మంగలివాండ్రనెల్ల మేము పెండ్లిలో మేళమునకు కుదిర్చితిమి. వీరినందఱిని వెలివేసి తమయిండ్లకు రాకుండఁజేసిన పక్షమున తురక్షచేయువారులేకయు శుభకార్యములయందు వాద్యములు వాయించు వారులేకయు మాకంటె తామే యెక్కువకష్టము పొందవలసివచ్చును గనుక మాప్రతిపక్షులు బుద్ధిమంతులయి యట్టిప్రయత్నమును మానుకొనిరి. పిచ్చుక పయి బ్రహ్మాస్త్రముతొడిగినట్లు మాయూరి ప్రముఖులింతమంది యబలలయిన యనాథబాలలమీఁద ధ్వజమెత్తినను, ఈశ్వరుఁడు వారిపట్ల నుండుటచేత ప్రబలులయిన మాయూరిశూరుల యభిమత మీడేఱినదికాదు. నూఱేసి రూ పాయలప్పిచ్చియు, భోజనములుగాక నెలకేడేసిరూపాయల చొప్పున జీత మిచ్చి సంవత్సరమువఱకు పనిచేయించుకొనుట కొడంబడికలు వ్రాసియిచ్చి యు, వివాహదినములలో దినమునకు నాలుగేసి రూపాయల చొప్పున నియ్య

నొప్పుకొనియు, మేము నలుగురు వంటబ్రాహ్మణులను నీళ్లబ్రాహ్మణులనుసంపాదించుకోఁ గలిగినారము; ఎంతమంది యాజకులను బెదరుపెట్టి సాగనంపినను, కట్టుకడపట ధైర్యముచేసి వారిమాటవినక వచ్చిన పురోహితునిభార్యను గోదావరిలో పడుటకయి పరుగెత్తించి మరలించినను, నూఱు రూపాయలిచ్చి యావివాహములో మంత్రములు చెప్పుటకొక యాజకుని సంపాదింపఁ గలిగినారము. ఈవివాహ మహోత్సవమును జూచుటకయి యూరాత్రి మాపట్టణములోని యూరపియనులు సహిత మందఱును దయచేసిరి. అల్లరిజరగకుండ వారించుటకయి మాయింటిచుట్టును రక్షక భటులఱువదిమంది నిలిచి జాగరూకులయి కావలిగాచుచుండిరి; మండలరక్షక భటశాఖాధ్యక్షుఁడే (District Police Superintendent) స్వయముగా నుండి తగిన యేర్పాటులు చేయుచుండెను; సంయుక్త దండవిధాయకుఁడే (Joint Magistrate) స్వయముగా రక్షణ క్రమమును విచారించుచుండెను. అందుచేత నాటివివాహము జయప్రదముగా జరగెను. మావంటబ్రాహ్మణులలో నొకఁడు మఱునాఁడు పాటిపోఁగా పోలీసువారతనిని పట్టితెచ్చి పెండ్లి నాలుగుదినములును వంటయు భోజనములును కాఁగానే వారిని తమయధీనములో నుంచుకొని మరల సాయంకాలము వంటవేళకు తీసికొని వచ్చుచు మాకెంతో తోడుపడిరి.

ఇట్లు ప్రథమ వివాహము నిర్విఘ్నముగా నడచుటయు, అనేకులు తాంబూలములకును భోజనములకును దక్షిణలకును వచ్చుటయు, వాయువేగ మనోవేగములతో మామండలమంతయు వ్యాపింపఁగా తమ వితంతుబాలికలకు వివాహము చేయఁదలఁచుకొన్న వారనేకులు మాపట్టణమునకు రాసాగిరి. అందుచేత మొదటివివాహమయిన నాలవ దినమునే రెండవవివాహముకూడ జరగినది. ఇంకను ననేకవివాహములు జరగునని యనేకులెదురుచూచుచుండిరి. వివాహమయిన మఱునాటి యుదయమున వార్తాపత్రికలకును మిత్రులకును మేమిూ శుభవార్తనుదెలుపుచు బహుస్థలములకు తంత్రీవార్తలను బంపితిమి.

దంపతుల నాశీర్వదించుచు మమ్మభినందించుచు మఱునాటినుండియు నానా ముఖముల తంత్రీవార్తలును లేఖలును గాఁదొడఁగినవి. చెన్న పురినుండివచ్చిన రెండు లేఖలలోని భాగములను మాత్రమిచ్చా సందర్భమున నిందుఁ బొందు పఱుచుచున్నాను:—

"తిరువల్లిక్కేణి—13-వ డిసెంబరు 1881.

*మీ తంతిసమాచారము మమ్మందఱిని అత్యంత సంతోషవంతులనుగాఁ జేసినది. మిమ్మును దంపతులను ఈశ్వరుఁడాశీర్వదించుననుగాక! మీయొక్క యవ్యాజమైనట్టియు నుత్సాహవంతమయినట్టియు ప్రయత్నములను సఫలము చేయుట కిప్పటికాయనకు దయవచ్చినది. రాజమహేంద్రవర మిప్పటినుండి జీవవంతమయిన దయినట్లు చెప్పఁబడవచ్చును. మనరాజధానియొక్క చరిత్ర ములో డిసెంబరు 11-వ తేదిని మిక్కిలి ప్రసిద్ధదినమునుగా మీరు చేసియు

---

* "Your telegram has made us all exceedingly happy. May God bless you and the couple! It has at last pleased Him to crown your earnest and ardent exertions with success. Rajahmundry may henceforth be said to *live*. You have made the 11th of December a very remarkable day in the history of our Presidency. I feel very sorry for not being on the spot to share with you the joy as well as the trouble you must necessarily have undergone.

* * * * * *

Are we to have any more marriages soon? Unless some more are done in the heat there will not be much good forthcoming from one marriage. If you follow up this success and perform four or five more soon, Madras, as some wish me to believe, will follow in the wake of Rajahmundry. I have heard that Avadhani has heard from his brother to say that there are to come off four more marriages this week. I offer my heartfelt prayers to God to make you to telegraph to me this news soon"

న్నారు. మీరనివార్యముగా పొందిన వారయి యుండవలసిన పంతోషమును శ్రమను మీతోడఁగూడ పంచుకొనుట కక్కడనుండనందుకు నేను మిక్కిలి చింతనొందుచున్నాను.....

శీఘ్రముగా మనము మఱికొన్ని వివాహములను జరుపుదుమా? ఈవేఁడి లోమఱికొన్ని వివాహములు చేయఁబడిన నేతప్ప, ఒకవివాహమువలన నెక్కువ మేలుకలుగఁబోదు. మీరీవిజయము ననుసరించి నాలుగైదు వివాహములను శీఘ్రముగా చేసినయెడల, కొందఱు నన్ను నమ్మింపఁజూచునట్లు చెన్నపురి రాజమహేంద్రవరమువొక్క మెలఁకువ ననుసరించును. ఈవారములో మఱి నాలుగు వివాహములు జరగనున్నట్లు అవధాని (వాఁడిలాల వేంకట శివావధానిగారు) తన సోదరునివలన విన్నట్లు నేను వినియున్నాను. ఈవర్తమానమును నాకు శీఘ్రముగా మీరు తంత్రీముఖమున తెలుపునట్లు చేయుటకయి దేవునకు నేను హృదయపూర్వకములైన ప్రార్థనలను సమర్పించుచున్నాను.—

పెద్దిభట్ల వెంకటప్పయ్య."

"చెన్నపట్టణము—12-వ డిసెంబరు 1861.

కొన్ని నిమిషములక్రిందట నాకు చేరిన మీతంత్రీవార్తను చదివి నేను మిక్కిలి సంతోషించితిని. క్రొత్తవివాహదంపతులకు నామనఃపూర్వకమైన యాశీర్వచనములను మీవిరామములేని ప్రయత్నములవలనఁ గలిగిన జయమునకయి మీకు నాయభినందనములను బంపుచున్నాను. మీతంతిసమాచారమును డేవిడ్సన్ దొరగారికిని మేస్టరు దొరగారికిని చూపఁగా వారీవిశేషమును విని యెంతో సంతోషించిరి. ఒకటి తరువాత నొకటి వేవేగముగా అధనుపతు మూఁడువివాహములైనను జరగవలెనని నేను కోరుచున్నాను. ఈయుద్రేకముచల్లాఅనియ్యకూడదు. ఇనుము వేఁడిగా నుండఁగానే సాగకొట్టి వేగముగా ననేక వివాహములను చేయింపుఁడు. మీతంత్రివార్తనిచ్చటి స్వదేశపు పెద్దమనుష్యులలో త్రిప్పుచున్నాను. వివాహములకు విరోధమైనసమాజ

మొకటి యిచ్చట నిప్పుడే కాలూనుచున్నది. అది మీకేమియు హానిచేయఁ జాలదు.— * వల్లూరి జగన్నాధరావు.

వీనిలో మొదటి యుత్తరము వ్రాసిన వేంకటప్పయ్యగారు వితంతు వివాహప్రయత్నములో మాకత్యంత సహాయుఁడయి, వివేకవర్ధనిలోని యిం గ్లీషుభాగమును వ్రాయుటలో గవర్రాజుగారివలెనే నాకు తోడుపడుచు, ప్రస్తుతము పట్టపరీక్షార్థము చెన్నపురికి పోయియుండి, యెప్పుడువచ్చి మాతో చేరుదునాయని తహతహ పడుచుండినవాఁడు. ఆయన యనుకొన్నట్లు బహు వివాహము లొకటి తరువాత నొకటిగానగునని ప్రతీక్షించితిమిగాని మాప్రతి పక్షుల యుపద్రవమున కంతరంగములు సంచలింప ననేకులు ముందుకురాలేక వెనుకంజె వేయఁజూచుచుండిరి. రెండవవారయిన బ్రహ్మశ్రీ దివాకర్ల బహు ద్దూరు వల్లూరి జగన్నాధరావు పంతులుగారు వ్రాసినట్లు చెన్నపురిలోవలె మాపట్టణములో వితంతువివాహ నిషేధక సమాజము క్రొత్తగా నేర్పడక పో యినను మునుపున్న సమాజమే ప్రతిపక్షులమయిన మావిజయమువలన కోప ఘూర్ణితమయి యపజయావమానలజ్జాపరితమయి యుద్రేకించి ద్విగుణోత్సా హముతో సంస్కారపక్షనిర్మూలనదీక్ష వహించి పాటుపడఁజొచ్చెను.

---

* "I was quite rejoiced to read your telegram which reached me a few minutes ago. I send my sincere blessings to the newly married couple and congratulations to you for the success your indefatigable exertions have brought about. I have shown the telegram to Messrs. Davidson and Master who are much pleased to hear the news. I only hope that at least half a dozen more marriges will take place in rapid succession. The excitement must not be allowed to cool down. Strike while the iron is hot and have a lot of marriages performed soon. I am circulating your telegram among the Native gentry here. An Anti marriage associaticn is just now on foot here. It can do you no harm- "

మొదటి వివాహమయిన కాలవదినమున పండ్రెండేండ్ల ప్రాయముగల యొక బాలవితంతువును వెంటఁబెట్టుకొనివచ్చి యామెతల్లి తనభర్త యాచిన్న దానిని వివాహమునిమిత్తము మాయొద్దకుఁబంపెనని చెప్పెను. మేమామెమాటలు నమ్మి భోజనముచేసి సకలకలాపాలా ప్రవేశపరీక్షనిమిత్తమయి పరీక్షాస్థలమునకు పోఁబోవుచున్న యొకవిద్యార్థిని తక్షణమేరప్పించి వధువునుజూపి యాతఁ డొప్పుకొన్న మీఁదట వివాహము సిద్ధముచేసితిమి. పెండ్లికొమారుఁడు మంగళస్నానమునకుఁ గూరుచుండు వఱకును మాపురజను లీవివాహము జరుగునన్న సంగతియే యెవ్వరుసెప్పుఁగరు. ప్రతిపక్షులవారు లతఁడు మంగళస్నానమునకుఁ గూరుచుండఁగా చూచి పరుగెత్తుకొనిపోయి పిడుగువంటి యీవార్త వనితండ్రితోఁజెప్పిరి. అతఁడును రోదనముచేయుచు పెద్దపెట్టున కేకలువేయుచు వివాహసమయమున వధూవరులు పెండ్లి పీటలమీఁద కూరుచుండియున్నప్పుడు పరుగెత్తుకొనివచ్చి పెండ్లికుమారుని లేవఁదీసి లాగుకొనిపోవుటకయి ప్రయత్నించెను. కాని, మాలోనివారు కొందఱాయనను కౌఁగిటఁ బట్టుకొని యొకగదిలోనికి తీసికొనిపోయి కూరుచుండఁబెట్టి శతమానము ముడిపడువఱకును మంచిమాటలుచెప్పియోదార్చుచు సమాధానపఱిచి తరువాత మెల్లఁగా వావలకు పంపివేసిరి. ఆమఱునాటిరాత్రి యీయిద్దఱు పెండ్లి దంపతులను మహావైభవముతో పెండ్లిపల్లకులలో నూరేగించితిమి. ఆరాత్రిజరిగిన యూరేగింపు మహోత్సవ వైభవము సంస్థానాధిపతుల వివాహములయందుకూడ జరిగియుండదు. అఱువదిమంది పోలీసుభటులతో పోలీసు సూ్యపరింటెండెంటే పల్లకులను జనుల యెత్తుడునుండి సంరక్షించుచు పురవీధులలో వెంటనడిచెను. హిందువులలోని తగుమనుష్యులు మాత్రమేకాక మండలన్యాయాధిపతి (District Judge) సంయుక్తదండ విధాయకుఁడు (Joint magistrate) శాస్త్రపాఠశాలా ప్రధానోపాధ్యాయుఁడు (College principal) మొదలయిన యూరపియనులు సహితము మహోత్సాహముతో పల్లకులవెంట నడిచిరి. వేలకొలఁదిజను లావేడుకను చూడవచ్చుటచేత వీధు లొకకొననుండి

రెండవకొనవఱకును మనుష్యులతో నిండిపోయి యొకవీధివా రింకొకవీధికి నడు చుట దుర్లభమాయెను. నేనుపల్లకివెంట నడవక వచ్చినమూకలోఁజేరి వారేమి చెప్పుకొందురో వినుచుంటిని. చిరకాల దురాచారవాసనచేతను ద్వేషైక ప్రధానులైన ఛాందసశిరోమణులవలని భీతిచేతను పల్లకులు వీధులవెంటఁబోవు నప్పుడు కొందఱు తలుపులుమూసికొన్ననూ, ఆవధూవరులను జూచిన సామా న్యజనులందఱును సంతోషించి యెక్కడఁజూచినను ఆకార్యములను శ్లాఘిం చుచునే వచ్చిరి.

రెండవపెండ్లికొమార్తెను తండ్రియనుమతిలేకయే తల్లితీసికొని వచ్చిన దని మాప్రతిపక్షు లేలాగుననో తెలిసికొని, ఆతనిచేత మామీఁద దండవిధాయ కునియొద్ద నేరముమోపించి మమ్మ శిక్షింపఁజేయవలెనని ప్రయత్నముచేసిరి. కాని వారిదుష్ప్రయత్నములను మేముయుక్తసమయములోనే తెలిసికొని కష్ట ముమీఁద తల్లివలన సత్యమునుగ్రహించి మెలఁకువపడి ముందుగా మేమే పెండ్లి కొమారితతల్లిని పినతల్లినిపంపి యామెభర్తను మాయొద్దకు రప్పించుకొని సభల కెక్కకుండ తప్పించుకొంటిమి. ఈవివాహమయిన మఱునాటినుండియు మూ ర్ఖజనుల వలనిబాధ లంతకంతకు ప్రబలసాగినవి. ఈవివాహములను చేయిం చినవారిని చేసికొన్నవారిని వారితోఁగలిసి భోజనములు చేసినవారినిమాత్రమే కాక వేడుక చూడఁబోయినవారిని సహితము పలువిధముల బాధపెట్ట నారం భించిరి; ఈ శుభకార్యములయందు కొంచెము సంబంధమున్న వారినందఱిని వారు కాపురమున్నయద్దెయిండ్లలోనుండి లేవఁగొట్టిరి; కాపురముండుట కెవ్వరు నిండ్లనియ్యకుండిరి; నూతులలో నీళ్ళుతోడుకోనియ్యకపోయిరి; నీళ్ళు తెచ్చు బ్రాహ్మణులను తేకుండఁజేసిరి; శుభాశుభకార్యములకు పురోహితు లను బ్రాహ్మణులను రాకుండఁజేసిరి; దేవాలయములకు పోనియ్యకపోయిరి; బంధువులు మొదలైనవారిని వారియిండ్లకు పోకుండఁజేసిరి; కనఁబడినచోట్ల మొగముముందఱనే తిట్టసాగిరి; మఱియు నింకనెన్ని విధముల దుండగములు చేయఁగలుగుదురో యెన్ని విధముల నాయాసపెట్టఁగలుగుదురో యన్ని విధము

లను వార ప్రమకలుగఁ జేయసాగిరి. అంతేకాక తాముబాధించి యెదురు తమ్మేబాధించుచున్నారని యల్లరిచేసి దొంగయభియోగములు చేయసాగిరి. అల్లరిమూకమాట యటుండఁగా మండలన్యాయసభలో న్యాయవాదిగానున్న యొకబ్రాహ్మణోత్తముఁడే యొకదినమున బొట్టుగోఁకివేసికొని భోజనముచేయ నట్టు నటించుచు తనవెంట కొంతబ్రాహ్మణుల మూకను జేర్చుకొని యొకవిజ్ఞా పనపత్రికతో దండవిధాయకునియొద్దకుపోయి వితంతువివాహ విధాయక పక్షు ముహారినాయకులు దేవాలయములు దూరి తమకనేకవిధముల తొందరలుకలు గఁజేయుచున్నారని యేడ్చుచు మొఱపెట్టుకొను నంతటినైచ్యమునకు లోఁబ డెను. ఈపక్షములో చేరినవారు రాజకీయోద్యోగములలో నున్నయెడల వారిమీఁద లేనిపోని దోషములనారోపించి వారిని పనినుండి తొలఁగింపవల యునని యు మటియొకచోటికి మార్పవలయునని యు పయియధికారుల కాకాశ రామన్న విన్నపములను పంప మొదలుపెట్టిరి. పాఠశాలలో నుపాధ్యాయు లుగా నున్నయెడల వారినాకొలువులనుండి తొలఁగింపవలయునని విశ్వప్రయ త్నములుచేసిరి.

ఈప్రకారముగా పూర్వాచార పరాయణులలోని ధూర్తులుచేయు దుండగములకును పెట్టుబాధలకును తాళఁజాలక పిటికిగుండెకలవా రనేకులు ప్రాయశ్చిత్తములుచేసికొని ప్రతిపక్షులలోఁజేరిరి. కొంతస్థైర్యముకలిగి నిలిచిన వారిలో స్వగృహములుగల వారికిని పరగృహములనుండి వెడలఁగొట్టఁబడని బలవంతులకును గాక మిగిలినవారికి నేను మాగృహమునిచ్చితిని. కొటికలపూడి రామేశ్వరరావుగారికి గవర్రాజుగారు తమ గృహమునిచ్చిరి. వివాహములయిన పెండ్లికొమారితలును పెండ్లికొమాళ్ళును రెండవపెండ్లికొమారితయొక్క తల్లి దండ్రులును తమ్ములిద్దఱును పినతల్లియు మాతామహుఁడును వంటబ్రాహ్మణులు నలుగురును వివాహములలో భోజనములకువచ్చి మాలోఁజేరి ప్రాయశ్చిత్త ములుచేసికోక నిలిచిన ముంజులూరి వెంకట్రామయ్యగారును భార్యయు కుమారుఁడును తమ్ముఁడయిన గోపాలముగారును నల్లగొండ కోదండరామయ్య

గారును మాయింటనే యుండవలసినవారయిరి. ఈవివాహములలో నితరుల మాట యటుండఁగా నాపితామహిసహితము నన్ను విడిచి మాయింటినుండి లేచి పోరుగింటికి కాపురమునకు వెళ్లెను. నేనామెకుఁగావలసిన సమస్తమును సమకూర్చుచుంటిని. ఆరంభదశలో విధవావివాహములకు బద్ధశత్రువుగానుండిన వృద్ధురాలయిన యామె కొన్నిదినములలో కొంతమాటి నామీఁది స్వాభావిక ప్రేమచేత నేనుజేసినపని మంచిదేయని నన్నుదూషించెడివారితో వాదింపమొదలుపెట్టెను; తరువాత నొకగది ప్రత్యేకముగానిచ్చినపక్షమున వేఱుగవంట చేసికొని భుజించెదనని వచ్చి మాయింటనే ప్రవేశించెను; కడపట నాతోఁగలిసి మాతోనే భోజనముచేయుచు 1884-వ సంవత్సరమున మృతినొందువఱకును వివాహములు చేసికొన్నదంపతుల నత్యంతప్రేమతోఁ నాదరించుచువచ్చెను. వివాహములయిన కొన్నిదినములలోనే ముప్పదిమందికి శ్రీశంకరాచార్యస్వాముల వారియొద్దనుండి బహిష్కార పత్రికలుకూడ వచ్చినవి. మాయూనసభాపతులు మొదలైన వారాపత్రికలనుజూచి పరమానందభరితులయి వానినిప్రకటించుటకు శ్రీ విజయనగరము మహారాజుగారి బాలికాపాఠశాలలో సభచేసిరి. ఆసభలో నావఱకిచ్చకములాడుచు చిత్తముచిత్తమని యనుగ్రహమునువేచి తిరుగుచుండిన యనామధేయులుకూడ పెద్దలయి తమకంటె నెక్కువ వారిపేరులను గౌరవసూచకమైన "గార" నుమాటయైన చేర్పకుండనుచ్చరించి వారిని వెలివేసితిమనియు శుభాశుభకార్యములయందు వారియిండ్లకెవ్వరును పోఁగూడదనియు వారి నెవ్వరియిండ్లకును బిలువఁగూడదనియు వారిని దేవాలయములకు పోనియ్యఁగూడదనియు మహాజనమధ్యమున కేకలువేయుచు బల్లలనూఁదనెక్కి గంతులువేసి యఱచిరి. ఈ కోలాహలమునకు జడిసి యావఱకు దృఢచిత్తులుకాక యిటునటు నూగులాడుచున్న వారనేకులు ప్రాయశ్చిత్తములు చేయించుకొనిరి.

ఈబాధలిక్కడ నిట్లుండఁగా నాకు బహుస్థలములనుండి ప్రోత్సాహకరములైన యుత్తరములును నభినందన పత్రికలును రాఁదొడఁగినవి. చెన్నప

ట్టణమునుండి యనేకమిత్రులు వెంటనే చెన్నపట్టణము రావలసినదనియు వచ్చి యచ్చట నీవేఁడిచల్లాఱక మునుపే కొన్ని యుపన్యాసములుచేసినపక్షమున తప్పక కొన్ని వివాహములగుననియు నన్నాహ్వానముచేసిరి. వారికోరిక చెల్లించుట కర్తవ్యమనియు తన్మూలమున వితంతువివాహపక్షము బలపడునని యును నాకు తోఁచినందున, ఇక్కడనెవ్వరికి నేవిధమైన యిబ్బందులును గలుగకుండ తగినయేర్పాటులుచేసి, యొకవంటబ్రాహ్మణుని వెంటఁగొని చెన్నపట్టణమునకుఁబోయి యక్కడకొంతపనిచేసి శీతకాలపుసెలవుల కడపట జనవరు 16-వ తేదిని పాతశాల తెఱచుటోపల మరల రాజమహేంద్రవరమునకు రానిశ్చయించుకొంటిని. అప్పుడు నల్లగొండ-కోదండరామయ్యగారు తానావఱకు చెన్నపట్టణము చూచియుండక పోవుటచేత చూడవలెనన్న యభిలాష తనకు విశేషముగాఁగలదనియు, వంటబ్రాహ్మణునకు బదులుగా తన్ను తీసికొనిపోయెడు పక్షమున తానే నాకు వంటచేసిపెట్టెదననియు, నన్నడుగఁగా నేనది యనుగ్రహముగా నెంచుకొని యాయనకోరిక నంగీకరించితిని. అప్పుడు చెన్నపురికిఁబోవ నావిరిబండ్లును నినుపదారులును లేవు. పడవమీఁద కాలువ పయి నొక్కదినము ప్రయాణముచేసి కాకినాడచేరి, అక్కడనుండి వారమున కొక్కసారిపోయెడు పొగయోడలమీఁద సముద్రముపైని రెండుదినములు ప్రయాణముచేసి చెన్నపురిచేరవలెను. కోదండరామయ్యగారిని వెంటఁబెట్టుకొని బైలుదేటి డిసెంబరు నెల 29-వ తేదిని కాకినాడలోఁ బ్రవేశించితిని. పొగయోడ బైలుదేఱుదు 30-వ తేదిని గాలివాన యారంభమయ్యెను. అటువంటి సమయమున సముద్రముమీఁద పోవలదని పైడా రామకృష్ణయ్యగారు మొదలైనవారు నన్ను బహువిధముల ప్రార్థించిరి. ఒక్కసారి నిశ్చయముచేసికొన్నతరువాత పట్టినపట్టును విడిచెడుస్వభావము కలవాడఁను కాకపోవుటచేత నామిత్రుల హితవాక్యములు వినక మూర్ఖత్వముతో నాటిమధ్యాహ్న మూగాలివానలోనే పడవయెక్కి నాసహచరుని తోడఁ గూడ పొగయోడయొద్దకు పోవ బైలుదేఱితిని. అప్పుడు జంఝామారుతము ప్రచండముగా వీచుచు సంతత

ధారగా వర్షముకురియుచు సముద్రతరంగములు పర్వతోపమానములుగా నుండెను. అట్టిభయంకరస్థితిలోనే సముద్రమునం డైదుమైళ్ళు ప్రయాణము చేసి యెంతోకష్టముమీఁద పొగయోడ సమీపమునకుఁ బోఁగలిగినను, పడవ యోడను తారసించుట యపాయకరమని యెంచి భూమనౌకాధికారి మమ్మెక్కించుకోక నిరాకరించినందున మేముభయులమును ఆశాభంగమునొందిన వారమయి తడిసిముద్దయయి రాత్రి యెనిమిది తొమ్మిది గంటలకు తీరము చేరవలసిన వారమయితిమి. ఈ సమయమున జనేవరు నెల 8-వ తేదిని పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు చెన్నపట్టణమునుండి వ్రాసిన యీక్రింది యుత్తర మీ విషయమును గొంత సూచించును.

"వై-ఎల్-నరసింహముగారి యుత్తరమునుబట్టి 30-వ డిసెంబరు స్టీమరుమీఁద మీరిక్కడకు వత్తురని మే మెదురుచూచితిమి. సముద్రము తరంగాకులముగా నుండుటచేత మీరు మరల రాజమహేంద్రవరమునకు పోయినట్లు జయంతి రామయ్యగారి కిప్పుడే యుత్తరము వచ్చినది.

పూర్వాచార పరాయణ సంఘముయొక్క సభలనుగూర్చియు వారి చర్యలనుగూర్చియు ఆచార్యుని (శంకరాచార్యుని) యొద్దనుండి శాస్త్రప్రమాణావలంబక సంఘముయొక్క ప్రతినిధియైన పుణ్యాత్ముఁడగు నాగవరపు రామమూర్తిచేత తీసికొని రాఁబడినతరువాతి బహిష్కార పత్రికలనుగూర్చియు సంపూర్ణసమాచారము నాకు వచ్చియున్నది. వివాహసమయమున నూరక వచ్చినవారిని సహితము చేర్చుకొని సుమారు 31 కుటుంబములు బహిష్కరింపఁబడినవని తెలిసికొనుటకు నాకానందము కలుగుచున్నది.....పరీక్షయయినతరువాత నేను తత్క్షణమే బైలుదేరెదను."*

---

* "According to a letter from Mr. Y. L. Narasimham we expected you would come down here by the thirtieth December steamer. Mr. Jayanti Ramayya has just received a letter to say that you went back to Rajahmundry finding the sea rough.

చిత్రపుకామరాజుగారి వ్యవహారములో వేశ్యాంగనాసంభోగ సౌఖ్యమున కాశపడి కాగితపుముక్కలు నిచ్చివేసిన న్యాయవాది యిందుదాహరింపఁబడిన నాగవరపు-రామమూర్తియను మహాపురుషుఁడే.

ఆపదలు వచ్చినప్పుడు మేము ధైర్యముతో నిలుతుమో పిటికి పందలమయి ధర్మపక్షమును విడిచి తొలఁగుదుమో శోధించుటకయి యీశ్వరుఁడు పంపిన శోధనలోయనునట్లుగా మమ్మన్నిప్రక్కలను కష్టములే యెదురొక్కనవారంభించెను. స్వాములవారు పంపిన బహిష్కారపత్రికలు పెద్దపులులవలె బెదరింపఁగా నావఱకు ముందంజెవేయు వారందఱును వెనుకంజెవేసి మాధైర్యవచనములను చెవినిబెట్టక మాకు విముఖులయి పూర్వాచారపరాయణుల మఱుఁగునకు పలాయితులుకాఁజొచ్చిరి. భయకంపితులయియున్న యిట్టి వారి భయముడిపి వారికి మరల ధైర్యముపుట్టించి వారిని సుముఖులనుజేసి మరల మనవంక కాకర్షించుటకుఁ దగినప్రతిక్రియను కార్యము మించకముండే యాలోచించి ప్రయోగించుట కర్తవ్యమని మాలోనివారు నిశ్చయించి, శంకరాచార్యస్వాములవారిమీఁద మానసష్టమునకయి యభియోగము తెచ్చుటయే దానికి తగినమందని నన్నాపనికి పురికొల్పిరి. మనుష్యమాత్రులెవ్వ రెంతమంది శత్రువులయి యెన్ని విఘాతములుచేయఁ బాటుపడినను మనముపూనినకార్యము మంచిదియు నీశ్వరప్రీతికరమయినదియు నయినపక్షమున ధర్మబలముచేతను దైవబలముచేతను కడపట కార్యసాఫల్యము కాకమానదనియు, విరోధులయపకృతికి ప్రత్యపకృతి యక్కఱలేకయే విజయమునొందవచ్చుననియు, నమ్మిన

I have received full information about the meetings of the orthodox community and their proceedings as also about the subsequent writ of excommunication brought from the Achari by the pious Nagavarapu Ramamurti, delegate of the orthodox community! I am delighted to learn that about 31 families are excommunicated including even those that attended the marriage simply.....I shall start immediately after examination."

వాఁడనగుటచేత స్వాములవారిపై నభియోగము తెచ్చుటకు నేనొప్పుకొనలేదు. అత్మూరి లక్ష్మీనరసింహముగారు స్వాములవారిపై నభియోగము తెచ్చిరికాని యది కొట్టుపడిపోయినది. ఇది యిట్లుండఁగా విశాఖపట్టణములో ప్రథమ వివాహముచేసికొన్న గోగులపాటి శ్రీరాములుగారి నీవిషయమున దూషించినారని కొందఱుప్రముఖులమీఁద దర్భా వేంకటశాస్త్రిగారు మొదలైనవారాయనచేత మానన్టమున కభియోగము తెప్పించి యోడిపోయినందున గొప్పవారితో వైరము సంపాదించుకొనుటతప్ప వేఱు ప్రయోజనము కలుగకపోయెను. సభలకెక్కక యుపేక్షచేసి యూరకుండుటకు మాఱుగా సభలకెక్కి యోడిపోవుట మాపక్షమున కధికానర్థదాయకమయినందున క్రొత్తగా వచ్చిన యనర్థమువలని దుష్ఫలములను తొలఁగించు విషయమున నేనును పనిచేసి యుపర్యభియోగాదుల విషయమయి పాటుపడవలసినవాఁడనైతిని. స్వాముల వారిపైతేఁబడిన యభియోగము కొట్టుపడిపోవుటచేత మాప్రతిపక్షులు విజయగర్వితులయి మాపక్షమువారిని మటింతలోకువచేసి గేలిచేయసాగిరి. ఏవంకఁ జూచినను కష్టమేఘములును విద్వేషాకాలవాయువులును చుట్టుకొని యంధకార బంధురములయి యాదినములు స్త్రీపునర్వివాహ విధాయకపక్షమువారికి దుర్దినములుగానుండెను. ఆవఱకు వితంతువివాహములు చేసెదమని ముందుకు వచ్చినవా రిప్పుడాపేరునైన తలపెట్టక పిలిచిననుపలుకక పలాయితులైరి. అభియోగము కొట్టుపడినతరువాత ఆత్మూరి లక్ష్మీనరసింహముగారు వైష్ణవ మతప్రవిష్టులయి ప్రాయశ్చిత్తముచేసికొనఁగా, వారు వితంతు వివాహపక్షమున పనిచేసినందుకే ప్రాయశ్చిత్తము చేసికొనిరని ప్రతిపక్షులును పామరులును పలుకఁజొచ్చిరి. వైష్ణవమతప్రవేశమున కావశ్యకమయినందునే ప్రాయశ్చిత్తమును జేసికొంటిమికాని యదియిందుతో నెంతమాత్రమును సంబంధించినది కాదనియు, తాము వెనుకటివలెనే వితంతువివాహముల విషయమున శ్రద్ధవహించెదమనియు, వారు వివేకవర్ధనికి లేఖ్రాసిరికాని తరువాత వివాహములు జరగునప్పుడుమాత్ర మెప్పుడునురాలేదు. అయినను వివాహములతో సంబం-

ఛించిన సమస్త విషయములయందును యథాపూర్వముగా శ్రద్ధవహించుచు నే యుండిరి. వితంతువివాహలత కవలంబస్తంభమని చెప్పఁదగిన పైడా రామకృష్ణయ్యగారే వితంతువివాహ పక్షమును విడిచిపెట్టి ప్రాయశ్చిత్తము చేయించుకొనఁబోవుచున్నారని యొక ప్రబలప్రవాద మెల్ల యెడలను వ్యాపించెను. అట్టివైపరీత్యము కలుగకుండుటకయి నేను సర్వవిధములఁ బ్రయత్నము చేసితిని. ఈవిషయమునుగూర్చి మాకత్యంతసహాయులయి కాకినాడ యనుగత న్యాయాధిపతి (Sub Judge) గా నుండిన కృష్ణస్వామిరావు పంతులుగారి పేరవ్రాయఁగా వారిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి—

"కాకినాడ—21-8-82.

మీయుత్తరము నాకంది నేను దానిని పై-రా-కృగారికి చూపితిని. ఆయన మీకు రు. 100 లు పంపినట్టును ఇంకను కొంత యొకటిరెండు దినములలో పంపునట్టును చెప్పిరి. శ్రీరాములవిషయమై తగిన శ్రద్ధ పుచ్చుకొనఁబడును.

పైడా రామకృష్ణయ్యగారు ఆచార్యునియొక్క యధికారమునకు లోఁబడుటకయి తనమనస్సును దృఢముచేసికొన్నాఁడు. విధింపఁబడునట్టియు, నంగీకరింపఁబడినట్టియు షరతులు మీరు పైనివేసికొన్న యుత్తమకార్యమున కత్యంత హానికరములైనవిగానున్నవి. వితంతు వివాహనిధికొఱకు జనులకు విన్నపము పంపుటకయి మీకాలోచన చెప్పుచున్నాను. ఆవిన్నపమన్ని పత్రికలయందును ప్రకటింపఁబడవలెను. మీచేవ్రాలు చేయఁబడిన విన్నపము యొక్క ప్రతినొకదానిని మీరు నాకు పంపినయెడల నేను దానిని హిందూ పత్రికకుపంపి దానిని తనవ్రాతతో బలపఱుచుచు ప్రకటింపుమని పత్రికాధిపతిని గోరెదను. సామ్మపోగుచేయుటకయి ప్రయత్నము చేయవలసినదనియు, పైడా రామకృష్ణయ్యగారింతవఱకును జేసినట్లుగా ముందంత సాహాయ్యమును చేయఁజాలరు గనుక లేకపోయిన యెడల కార్యమునకు భంగముకలుగుననియు నేను చెంచలరావుగారికి వ్రాసియున్నాను. ఆయన కొంతపని చేయునని నమ్మి

చున్నాను. చెంచలరావుగారి ప్రకటనకు బదులుగావచ్చిన యుత్తరములను బట్టిచూడఁగా దేశమింకను ఈ సంస్కారమునకు సంసిద్ధముకానట్లు కనఁబడు చున్నది. రాజమహేంద్రవరమునుండి వచ్చిన యొక పెద్దమనుష్యుఁడు మీ యారోగ్యము సరిగాలేదని నాతో చెప్పినాఁడు. దీనిప్రధానకారణము మీ యతిమనస్తాప మని నేననుకొనుచున్నాను. మీ దేహస్థితి చెడునట్లుగా మీమేదస్సున కతివిస్తారముగా పనిపెట్టఁగూడదు. మీది మిక్కిలి విలువగల యాత్మ. ఈ సంస్కారము పూర్ణముగా మీయొక్కరి కృషిమీఁదనే నిలిచి యున్నది. సర్వశక్తుఁడు మీజీవితమును దీర్ఘముగాఁజేసి, మీకు మీరేర్పఱుచు కొన్న యుత్తమకార్యములో జయమును ప్రసాదించి, అన్నికష్టములను శోధ నలను ప్రతిఘటించుటకు మిమ్మ శక్తులనుగాఁ జేయునుగాక యని మీ క్షేమ మును గోరెడు మిత్రుఁడైన కే. కృష్ణస్వామిరావుయొక్క సోత్సాహప్రార్థన యయియున్నది." *

---

* "Cocanada. 21–3–82. My dear sir,

I received your letter and showed it to Mr. P. R. K. He told me that he had remitted to you Rs. 100 and that he would remit some money in a day or two. Streeramulu will be taken proper care of.

Mr. P. R. K. has made up his mind to submit to the authority of the Pontiff. The conditions imposed and accepted, are very injurious to the noble cause you have undertaken. I would advise you to appeal to the public for a widow marriage fund. Let the appeal be published in all the papers. If you send a copy of the appeal signed by you, to me, I will send it to the Hindu and ask the editor to support it by an editorial. I have written to Mr. Chenchal Rao that steps should be taken to raise funds, otherwise the cause will suffer for want of money as Mr. P. R. K. could not hereafter render the same amount of assistance as he did up to this time. I hope

పయియు త్తరములో విధింపఁబడి యంగీకరింపఁబడినట్లు చెప్పఁబడిన షరతులలో ప్రధానమైనది రామకృష్ణయ్యగారిఁకముందు వితంతువివాహముల నిమిత్తమయి ధనసాహాయ్యము చేయకుండుట. శ్రీరాములనుగూర్చి చెప్పఁ బడినయంశము ముందు వివరింపఁబడును. ఇటువంటి కష్టకాలములయందు సహితము మమ్మ్మ చేయివిడువక రహస్యముగా మాకు బహువిధముల తోడు పడినవారుసహితము కొందఱుండిరి. అట్టివారిలో ప్రథమగణ్యులయి న్యా పతి సుబ్బారావుపంతులుగారు మాకారంభదశనుండియు నాలోచనచెప్పుచు సర్వవిధముల సాయముచేయుచుండిరి. అట్టి సుబ్బారావు పంతులుగారు రామకృష్ణయ్యగారిని ప్రాయశ్చిత్త కర్మమునుండి మరలించు సందేశమును వహించి మాపక్షమున కాకినాడకుఁ బోయి వారితో మాటాడి మాకిట్లు వ్రాసిరి—

"రామకృష్ణయ్యగారీ రాత్రి బైలుదేఱుచున్నారు. రేపు పెద్దాపుర ములో నిలిచి మఱునాఁడు రాజమహేంద్రవరములో నుండెదనని యాయన చెప్పుచున్నాఁడు. ప్రాయశ్చిత్తము చేయించుకొనుటకుముందు మిమ్మ్మద్దఱిని చూడవలెనని నేనాయనయొద్దనుండి యొక్క వాగ్దానమును గైకొన్నాను.

---

he will do something. From the manner in which Chenchal Rao's circular was replied and other circumstances, I see that the country is not yet prepared to accept the reform. A gentleman from Rajamandry told me that your health was indifferent. I believe the sole cause of it is your over anxiety. You must not over work your brains to the injury of your constitution. Yours is a most valuable soul. The reformation solely rests on your individual exertions. May the Almighty prolong your life, bless you with success in the noble task you have set to yourself and enable you to withstand all difficulties and trials, is the fervent prayer of your well wisher and friend K. Krishnaswami Rao."

ఆయనను నిరుత్సాహ పఱుచుటకు నా యవచ్ఛక్తిని ప్రయత్నించినాను. (ఇక్కడ కొంతభాగము శిధిలమయినది.).....మనశ్శాంతి లేకున్నాఁడు. ఆయన ప్రాయశ్చిత్తము చేసికొనవలెను; చేసికొనుట కిష్టములేదు. ఈకార్య మునుండి దేవుఁడాయనను రక్షించునుగాక! ఈశ్వరుని మార్గములు దుర్గాహ్యములు. ఇవి వితంతువివాహపక్షువారికి శోధనదినములు. ఈ పక్షమొక్క దృఢసహాయులు విడిపోవుచుండఁగా నేను చూచునప్పుడు, మిమ్ములనుండి నన్ను వేఱుగానుంచుచున్న యా సన్నదారమును త్రెంపివేసి మీపక్షమునఁ జేరుటకు దేవుఁడు నన్ను మటిమటి పురికొల్పుచున్నాఁడు. .....”*

పంతులుగారు వ్రాసినట్లుగా రామకృష్ణయ్యగారు ప్రాయశ్చిత్తము చేయించుకొనుటకయి రాజమహేంద్రవరమువచ్చి నన్నుచూచిరి. ప్రాయశ్చిత్తముచేసికొనకుండ మరలించుటకయి యాయనకు నేను చెప్పవలసినంత చెప్పితిని. ఆయన యేమిచేయుటకును తోఁచనివాఁడయి చిత్తము డోలాందోళనమునొంద, ఇఁకముందు వివాహములు జరగవనియు జరగెడుపక్షమున తాను వాగ్దానముచేసినట్లు సాహాయ్యముచేసెదననియు నాతో చెప్పెను. వివాహములు తప్పక జరగుననియు, అధమమొక్క సంవత్సరకాలము వేచి మాడవల

---

* “Mr. Ramakrishniah is starting to night. He says he will stay at Peddapur tomorrow and be at Rajahmundry the day after tomorrow. I have taken one promise from him that he should see you both before he takes penance. I have tried all my best to disuade him.....is so uneasy. He wants to do it and at the same time does not want to do it. God save him from the act. God's ways are mysterious. These are the days of trial for the widow marriage party. When I see the staunch advocates of the cause falling off, God is nerving me more and more to join the side, to break asunder that thin thread which is keeping me separate from you.....”

పినదనియు, అప్పటికి వివాహములయ్యెడు చిహ్నములు కనఁబడకపోయిన యెడల ప్రాయశ్చిత్తము చేయించుకో వచ్చుననియు, నేను చెప్పితిని. మోమోటముచేత నాముందు ప్రాయశ్చిత్తమును నిలుపుచేసెదనని పలికి నన్ను వీడ్కొని వెడలిపోయెను. అటుతరువాత గంటసేపటికి కొందఱు విద్యార్థులు నావద్దకువచ్చి రామకృష్ణయ్యగారు ప్రాయశ్చిత్తము చేయించుకొనఁబోవుచున్నారని చెప్పిరి. నేను వెంటనే వారియింటికిఁబోయితిని. నేను పోవునప్పటికి ప్రాయశ్చిత్తమునకై యేర్పాటుచేసిన మాప్రతిపక్షనాయకులును కొందఱు వైదికులును రామకృష్ణయ్యగారిని పరివేష్టించియుండిరి. రామకృష్ణయ్యగారానాయకులతో మాటాడిపంపివేసి, నేను మాయింటికి వచ్చిన తరువాత గోదావరిమీఁద పడవయెక్కిపోయి బొబ్బర్లంకలో ప్రాయశ్చిత్తము చేసికొని వచ్చి నాఁడే కాకినాడకు వెడలిపోయిరి.ప్రాయశ్చిత్తము చేసికొన్న తరువాత రామకృష్ణయ్యగారు మాసవ్యయముల నిమిత్తము సొమ్ము పంప మానివేసిరి. నేనీసంగతి నెవ్వరికిని దెలియనీయక వారు సొమ్ము పంపుచుండి నప్పటివలెనే యథాపూర్వముగా సేవకులజీతములు మొదలైనవిచ్చుచు పనులు జరపుచుంటిని.

ఇప్పుడు కృష్ణస్వామిరావు పంతులుగారి యుత్తరములో సూచింపఁబడిన గోగులపాటి శ్రీరాములుగారి వృత్తాంతమునకు వత్తము. ఆయన వివాహముచేసికొని మరల విశాఖపట్టణమునకు వెళ్లిన యల్పకాలములోనే యూయనకు రక్తగ్రహణి పట్టుకొని యంతకంతకు హెచ్చయ్యెను. జనేవరునెల మూడవవారములో నతఁడు ప్రాణసంశయదశలో నున్నాఁడని మిత్రులు నాకుత్తరములువ్రాసి తంత్రీవార్తను బంపిరి. ఆసమయములోనే మాలో చేరియున్న దర్భా వేంకటశాస్త్రిగారక్కడలేక నెలవుమీఁద స్వస్థలమయిన బందరు(Masulipatam)నకు వెళ్లుట తటస్థించెను. అప్పుడు నాకు కలిగిన మనోవ్యాకులతకు పరిమితిలేదు. వివాహమైన నెలదినములలోనే మొదటి వివాహముచేసికొన్న పురుషునకేమైన తటస్థించినపక్షమున జనులు దా

నీవివాహమున కారోపింతురు; అందుచేత ముందెవ్వరును వితంతువులను వివాహముచేసికొన సాహసించుటకే సంశయింతురు. తన్మూలమున నేను పూనిన సంస్కారమునకే విఘాతము కలుగవచ్చును. నాకు తంత్రీవార్తయందఁగానే యాతని విషయమయి యధికశ్రద్ధ చేయవలసినదని మిత్రులకనేకులకు లేఖలను వ్రాసి తంతివార్తలనుబంపి, పథ్యపానము లమర్చుటకయి మాపురోహితుఁడైన శ్రీపాద రామసోమయాజులను ముందుగా కాకినాడమీఁదుగా పొగయోడమీఁదఁబంపి, తరువాత నుపాధ్యాయపదమునందుండి మాలోఁజేరి మాయింటనే యున్న నల్లగొండ కోదండరామయ్యగారిని పయివారపు స్టీమరు మీఁద విశాఖపట్టణమునకుఁ బంపితిని. నేను ప్రతిదినమును తంత్రీవార్తలను బంపి యెప్పటి స్థితి యప్పుడు తెలిసికొనుచుంటిని. కోదండరామయ్యగారు జనేవరునెల 29-వ తేదిని విశాఖపట్టణముచేరునవ్వటికే యతని వ్యాధి యీశ్వరానుగ్రహమువలన మరలి యతఁడు స్వస్థతకు వచ్చుచుండెను. విశాఖపట్టణముచేరిన 1882-వ సంవత్సరము జనేవరు 29-వ తేదిని కోదండరామయ్యగారు నాకిట్లు వ్రాసిరి.

"సుమారు పదిగంటలకు నేటియుదయమున నేనిక్కడ సురక్షితముగా ప్రవేశించితిని. మొన్నటిదినము తంత్రీవార్తవలన తెలిసికొనిన దానికంటె శ్రీరాములుగారిప్పుడు మిక్కిలి వాసిగానున్నట్లు నేను కనుగొంటిని. ఆతని యారోగ్యవిషయమై మీకీవఱకే తంతిసమాచారము పంపఁబడినందున నారాకనుగూర్చి తంతియియ్యలేదు. రక్తగ్రహణి యించుమించుగా నివారణమైనది.....నిన్నటి మీతంతివార్త శ్రీరాములకు మిక్కిలి ధైర్యము కలిగించినది. అప్పటినుండి చాలమార్పుగలిగినదని నేను వినుచున్నాను." *

---

* "I arrived here safe at about 10 o'clock this morning. I found Sriramulu garu to be much better than he was by the telegram the day before yesterday. I did not telegraph to you about my arrival as you were already telegraphed about his health. Dyssentery is almost cured.....Your yesterday's telegram gave Sriramulu much courage. There has been ever since, I hear much change....."

శ్రీరాములుగారు కొంత స్వస్థపడినతరువాత జనేవరు 31-వ తేదిని బైలుదేఱి ముందుగా రామసోమయాజులు వచ్చివేసెను; వేంకటశాస్త్రిగారు వచ్చి వఱకునునుండి కోదండరామయ్యగారు తిరిగివచ్చిరి. ఆయనరోగము మళ్లి కుదురుముఖమునకు వచ్చుచున్నదను వఱకును నాగుండె కుదుటఁబడలేదు. మిత్రవిషయమయి యెంతో కష్టపడినందుకు కోదండరామయ్యగారికి నాకృతజ్ఞతను దెలుపుచున్నాను.

మాప్రతిపక్షులు మాకొత్తుడు కలుగఁజేయుటకును మాయుద్యమములకు విఘ్నములు కలిగించుటకును ఏయే సాధనములున్నవో వానినెల్ల మాయెడల ప్రయోగింపక విడువలేదు. ఆకాలమునందలి రాజకీయోద్యోగులలోని లంచములు మొదలైనయకృత్యముల నణఁచుటకును కులములోని దురాచారములను మాన్పుటకును సంఘసంస్కారములను దేశమునందంతటను వ్యాపింపఁజేయుటకును మాచేతిలో వివేకవర్ధనీపత్రిక యమూల్యాయుధముగానుండెను. దానిని రూపుమాపినఁగాని మాపక్షము దుర్బలముకాదని మాప్రతిపక్షులు తలఁచి, పత్రికాప్రకటనమునకు మూలమయిన ముద్రాశాలభాగస్థులను ప్రేరేచి ముద్రాయంత్రము పనిని నిలుపునట్లుచేసిరి. భాగస్థులలో నే నొకఁడను; రెండవవాఁడయిన నామిత్రుఁడు రాజామంత్రిప్రెగడ దుర్గామల్లికార్జున ప్రసాదరావు బహదూరుగారు కాలధర్మము నొందుట తటస్థించెను; తక్కిన నలుగురును సంస్కారవిషయమున నాప్రతిపక్షకోటిలోనివారు; వారిలో సరిపల్లె గోపాలకృష్ణమ్మగారు వితంతువివాహవిపక్షయోధులకు ప్రధాననాయకుఁడు. పూర్వాచార పరాయణుఁడైన చల్లపల్లి రామబ్రహ్మముగారు నాతోడఁగూడి పనిచేసిన బాపయ్యగారి జ్యేష్ఠభ్రాత; నాళము కామరాజుగారును పందిరి మహాదేవుఁడుగారును రామ బ్రహ్మముగారి చేతిలోనుండి యాయన నడిపించినట్లు నడుచువారు. ఈకడపటివారు నలుగురునుజేరి పని మానిపించిరిగాని ముద్రాశాలను నాయొద్దనుండి తొలఁగించుటకు శక్తులు కాకపోయిరి. వారు ముద్రాయంత్రమును విక్రయింపవలెనని తమ యభిప్రాయమును దెలుపఁగ

రు 1250 లను వారికిచ్చి ముద్రాయంత్రమును నేనే కొని పని నెప్పటివలె సాగింప సాగితిని. నేను వితంతువివాహోద్యమములో మునిగియున్న ప్పుడు సహితము మిత్రసాహాయ్యమున నిర్భయముగా నితరుల దౌష్ట్యములను వెల్ల డించి ధర్మస్థాపనముచేయఁ బాటుపడుచునేయుంటిని. ఈవిషయమున శ్రీ వైడా రామకృష్ణయ్యగారి లేఖలలోని కొన్ని వాక్యము లిందుదాహరించెదను.

1. " కాకినాడ. 1—10—81.

గొప్పవారికి విరోధముగ మీరు వ్రాసిన వ్యాసములలో కొన్నిటిని చదివి నప్పుడెల్లను నేనత్యంతకంపమును బొందుచున్నాను. ఈయంశములలో దేని లోనైనను మీరు చిక్కులలో పడుదురేమోయని నేను భయపడుచున్నాను. మీకనేక శత్రువులున్నారు.....మీకడపటిదానిలో జాన్సన్ గారి విషయమునను పురపారిశుద్ధ్యసంఘము విషయమునను స్మిత్తుగారి విషయ మునను మీవ్యాఖ్యానములను విచారముతో చదివినాను. ఎవరైనను మేము లక్ష్యము చేయమని మీరంటిరి. ఇది జాన్సన్ గారి నుద్దేశింపఁబడినది. దండ విధాయులతోను దండశాఖాధికారులతోను తగవు పెట్టుకొనవలదని నేను మీకు హితముచెప్పుచున్నాను.....దీని యంతవలనను నేను చెప్పఁదలఁచుకొన్న దేమనఁగా—ఏదినముననైన మీరు శ్రమలోనికి వచ్చెదు పక్షమున, వితంతుపక్షములో నొక గొప్ప పోషకుని నేను పోఁగొట్టుకొన వలసివచ్చును. ఆవేడి మీతో పడిపోవును. " *

---

* " I get very nervous whenever I read some of the articles of your paper when you attack big men. I fear in any one of the occasions you will get into trouble. You have many enemies.....In your last I read with sorrow your remarks about Mr. Johnson, the Municipality and Mr. Schmidt. You said in it 'we do not care whoever it may be.' It is meant for Mr. Johnson. I do not advise you to get into row with Magistrates and criminal Judges,.....By all this I mean to say that one day if you get into trouble, I should lose a great patron in widows' cause. The warmth will fall with you."

ఇందు పేర్కొనఁబడిన దండవిధాయకులైన జాన్‌సన్ దొరగారే రెండుమాసముల తరువాత జరగిన వితంతు వివాహసమయమున తాము స్వయముగావచ్చి యూరేగింపువేడుకను నడపి నాకెంతో సాయముచేసిరి; డాక్టర్ స్మిత్తు దొరగారిప్పటికిని నాకు మిత్రులయి రాజమహేంద్రవరమువచ్చి నప్పుడెల్లను నన్ను చూచి పోవకమానరు.

2. " కాకినాడ. 26—3—84.

" మీ క్షేమమును గోరెడు మిత్రుఁడనుగాను, మీరు అశరణ్యులైబాధింపఁబడు జాతికి గొప్పయనుగ్రహమును జేయుచున్న గొప్ప సంస్కర్తలయినందునను కెల్సాల్ గారి విషయమైన మీవ్యాఖ్యానములు రుచ్యమైనవికావని మీకు వ్రాసి తెలుపఁగోరుచున్నాను. మీకు రహస్యమైనట్టికాని బహిరంగమైనట్టి కాని శత్రువు కావచ్చునని నేను భయపడుచున్నాను..... మీరు ప్రజలకు మిక్కిలి విలువ గలవారు. కాఁబట్టి యిటువంటి గొప్పవారును బలవంతులైన వారినిగూర్చి వ్రాయకుఁడు. మేము మిమ్మ పోఁగొట్టుకొన్న పక్షమున, మేము సమస్తమును పోఁగొట్టుకొందుము. నన్ను క్షమింపుఁడు." *

మండల వ్యాయాధిపతియైన యీ కెల్సాల్ దొరగారు నాకు పరమమిత్రులయి రాజమహేంద్రవరములోనున్నప్పుడు మాయింటికి వచ్చుచుండుటయేకాక యుపకారవేతనమునుబడసి యింగ్లండునకుఁబోయిన తరువాత సహితమప్పుడప్పుడిప్పటికిని నాపేరలేఖలు వ్రాయుచున్నారు.

---

† " As a friend interested in you and as you are a great reformer confering a great boon to the defencelessly afflicted sex, I wish to write and tell you that your remarks about Mr. Kelsal &c.....are not palatable, I fear, you may find a *secret* or public enemy.....you are to the public a very valuable one. So don't write about great and powerful men like this. If we lose you, we lose every thing. Excuse me."

ఈయంశము నిచ్చటవిడిచి మరల మనవెనుకటి కథకు పోవుదము. లక్ష్మీనరసింహముగారు తెచ్చిన యభియోగము పోయినతరువాత ప్రతిపక్షులు తమకు సంపూర్ణజయము కలిగినదని విజ్రుంభీంచుచు విధవావివాహపక్షము మరల నెప్పటికిని తలయెత్తలేకుండ స్థిరముగాచెడినదని పరమానంద హృదయారవిందులయి మిన్నందియుండిరి. మాలోని మహోత్సాహవంతులు సహితము మరల వివాహములు కావని యధైర్యపడి నిరుత్సాహులయిరి. ఈ సమయములో మాకు పాఠశాలలోని విద్యార్థులనేకులు పెట్టనికోటగానుండి చేతనయిన సర్వ విధముల తోడుపడినారు; కొంద రొక్కడకు పొమ్మన్నను పోయి చేయు మన్న పనిని రెండవవారెఱుంగకుండ చేయుచువచ్చిరి. విద్యార్థులకు మాయం దెంత యభిమానముండెనో, వారెంతటి ధైర్యోత్సాహములును విశ్వాసమును కార్యనిర్వహణాసక్తియు లోకోపకార చింతయు కలవారయి యుండిరో, యీక్రింది సంగతివలనఁ గొంత తేట పడవచ్చును—

లక్ష్మీనరసింహముగారి యభియోగము పోయినతరువాత శ్రీశంకరాచార్యులవారును వారిని పురస్కరించుకొనియున్న మాపురమువారును మహోచ్ఛ్రాయదశయందుండి విజయగర్వముచేత మిన్నును మన్నును గానకుండిరి. ఆయభియోగము పోయినమఱునాఁడు శంకరాచార్యస్వాములవారిని మహావైభవముతో మావీధిని మాగుమ్మముముందటినుండి గొనిపోయి, రాత్రి కరదీపికాసహస్రములతో రాజమహేంద్రపురవీధులలో నూరేగించిరి; కాని మాయింటిముందఱ నల్లరి యేమాత్రమునుచేయక నిశ్శబ్దముగా సాగిపోయిరి. నాఁడే యీవార్తను తంత్రీముఖమున కాకినాడకు పంపఁగా నాలేఖను కాకినాడ పురజనులు పల్లకిలోఁబెట్టి యూరేగించి గొప్పయుత్సవముచేసి పయిడా రామకృష్ణయ్యగారి యింటిముందునిలిచి యంతటిధనికుని చెల్లుబడి కలిగినవానిని సహితము లక్ష్యముచేయక, ఆయనగుమ్మమువద్ద చప్పటులుగొట్టి కేకలువేసి చేయఁగలిగినంత యల్లరిచేసిరి. ఈయల్లరియే రామకృష్ణయ్యగారి ధైర్యమును చలింపఁజేసి యీయనను ప్రాయశ్చిత్తమునకు లోఁబడునట్లు చేసి

నది. ఇటువంటి సంతోషదినములలో స్వాములవారు రాజమహేంద్రవరమును విడువక మాపక్షువారికి మఱింత యవమానముకలుగుటకయి ప్రతిదినమును వాద్యములతో వీధులగుండ నూరేగుచు భిక్షలుచేయుచు కొన్ని మాసము లక్కడనే నిలిచియుండిరి. ఆకాలములో స్వాములవారు విధవావివాహ ములు నెంతనిషేధించుచు వచ్చినను ఘోటక బ్రహ్మచారులైన వారి శిష్యులుమాత్రము రండలతోడ రాత్రు లమంత్రకములైన వివాహములను రహస్యముగా జరపుచునే వచ్చిరి పాఠశాలలోని విద్యార్థులు కొందఱీరహస్య మునుకనిపెట్టి యొకనాటిరాత్రి కాచియుండి యొకబ్రాహ్మణ వితంతువుతో సంసారముచేయుచున్న బ్రహ్మచారిశిష్యుని పట్టుకొని, ఆయపూర్వ దంపతు లను వీధిలోనికీడ్చుకొనివచ్చి యెల్లవారికినిజూపి యవమానపఱిచిరి. అందు చేత స్వాములవారి శిష్యులకందఱికిని పాఠశాలలోని విద్యార్థులమీఁద విద్వే షముపుట్టి వానికి బాలురమీఁద నేలాగునైన పగతీర్చుకోవలెనని నిశ్చయము చేసికొనియుండిరి. ఇట్లుండఁగా వారికి సమయము సహితము వెంటనే దొరకి నది. రెండుదినములయినతరువాత పగలు పండ్రెండుగంటలవేళ స్వాములవారి శిష్యులు గోదావరిలో స్నానముచేయుచుండఁగా, పాఠశాల విడిచినతరువాత విద్యార్థు లిద్ద ఱక్కడకు స్నానమునకుపోయిరి. వారినిచూచి యాస్వాముల వారిశిష్యులు పాఠశాలంజదువుకొను విద్యార్థుల నందఱినికలిపి తిట్టఁగా, ఎవరు తప్పిదముచేసిరో వారినే తిట్టవలయును గాని మొత్తముమీఁద తిట్టుట న్యా యముకాదని యొకవిద్యార్థి మందలించినందున వాక్కులహము ముదిరి పిండి వంటలు నిత్యమును తిని బలిసియున్న యా శిష్య లాచిన్నవానిని పట్టుకొని నిష్కరుణులయి క్రూరముగా కొట్టిరి. అప్పుడక్కడనున్న రెండవ విద్యార్థి పాఱిపోయి యీ సమాచారమును పట్టణములో చెప్పఁగా, పాఠశాలలోని విద్యార్థు లనేకులు కూడుకొని తమతోడిబాలకుని క్రూరముగా ప్రహరించి నందునకయి యాదుండగపు శిష్యులను దండింపవలయునని ప్రతిజ్ఞచేసికొని గుంపులుకూడి కోపముతో స్వాములవారున్న గృహాముముందు వీధిలో తిరుగ

సాగిరి. విద్యార్థుల యాగ్రహమునుజూచి భయపడి యాశిష్యులు వీధిలోనికి రాక యింటిలో నడఁగియుండుటయేకాక యిద్దఱా రక్షకభటులను సహాయులనుగా తెచ్చుకొని వాకిటిలో కావలియుంచుకొనిరి. విద్యార్థులాప్రకారముగా రాత్రిజాముపఱకును తిరిగి స్వాములవారిశిష్యు లిల్లువెడలివచ్చు జాడ కానక విసిగి నాఁటి కిండ్లకుపోయిరి. శిష్యులటుతరువాత సహితము వీధి మొగము చూచుటకు సాహసింపలేక తమకు కావలసిన వస్తువులను గోడచాటుననుండి పోరుగువారిని బతిమాలుకొని తెప్పించుకొని, దాహశాంతికయి మంచినీరు కావలసిరాఁగా రాత్రి రెండుజాముల వేళ నందఱును కట్టుబడ్డి కొని గుంపుగా బైలుదేఱి యారక్షకభటులను వెంటనుంచుకొని గోదావరికి పోయి నీరుతెచ్చుకొనిరి. మఱునాఁటి యుదయమున యథాప్రకారముగా విద్యార్థులు పాఠశాలకుపోయిరి. ఆమధ్యాహ్నమున వీధులలో విద్యార్థుల సందడి యంతగా కానరాకపోయినందున కొంత ధైర్యముతెచ్చుకొని యా శిష్యులు వీధిత్రొక్కఁ సాహసించి యయిదాఱుగు రొక్కఁకూటమిగాచేరి బహిర్భూమికి పోవునిమిత్తమయి రెండుమూఁడుగడియల ప్రొద్దుండఁగా గోదావరియొడ్డుననున్న యిసుకతిప్పకేసినడిచిరి. ఈసంగతి యేలాగుననో యొక విద్యార్థికనిపెట్టి తక్కినవారికి సమాచారము పంపెను. ఆశిష్యులను బాహ్యభూమికిపోయి మరలివచ్చుచు గోదావరియొడ్డుననున్న ధాన్యపు పాకలను సమీపించునప్పటికి, వారియెదుట దండధరులవలె కొందఱు విద్యార్థులు కనఁబడిరి. వారు కంటఁబడఁగానే గుండెలు పగిలిపోయి బెదరి ముందుకునడువ కాళ్లురాక బెదరిబెదరిచూచుచు నలుప్రక్కలను చూపునిగిడింపఁగా నానా ముఖముల విద్యార్థులు గుంపులుగుంపులుగా వచ్చుచుండిరి. ఆ సంఖ్యను చూడఁగానే శిష్యులకు మునుపున్న ధైర్యముకూడ మూలముట్టుగ నశింపఁగా నెదిరించుటకు ప్రయత్నముచేయక పిక్కబలముచూపి పాఱిపోవుటకు కాళ్లకు బుద్ధిచెప్పిరి. విద్యార్థులు ముందుకువచ్చువారిని పట్టుకొని పాదరక్షప్రయోగములచేత బుద్ధిచెప్పి దాసులమనిపించుకొని యా శిష్యులను విడిచిపెట్టిరి.

ముందుపరుగెత్తినవారి యవస్థనుజూచి వెనుకటివారు తాము వాగిదారి పట్టక ప్రాణరక్షణార్థమయి గోదావరిలోదిగి కంతములోతువఱకును పాఱిపోయిరి. విద్యార్థులు కొందఱు వారిని వెంబడించిపట్టుకొని నీటిలోముంచి లేవనెత్తి కొన్నినిమిషములు వారి తలలను మడ్డెలలనుగాఁజేసి వినోదించి తమతోడి విద్యార్థి నన్యాయముగాకొట్టిన బుణమును వడ్డితోడఁగూడ తీర్చుకొనిరి. మొట్టమొదట దెబ్బలుతిని తప్పించుకొనిపోయిన యిద్దఱుశిష్యులును వాయువేగమున పరుగెత్తి స్వాములవారి సన్నిధానముచేరి కన్నీటితో పాదములు కడుగుచు హూణవిద్యాశాలలోని బాలురవలన జగద్గురువుయొక్క శిష్యులకు సంప్రాప్తమయిన కష్టపాటును విన్నవించుకొని, అక్కడనున్న రక్షకభటుల తోడ కొన్ని నిమిషములలోనే మరల యుద్ధభూమినిచేరిరి. రక్షకభటులాశూలతో రణరంగమును చేరునప్పటి కక్కడ నిన్నూఱుగురు విద్యార్థులకంటె నధికముగాచేరియుండిరి. నీటిలోనున్న విద్యార్థులా రక్షకభటులను జూచి శిష్యులనువిడిచిపెట్టి తాము నీటిలోమునిఁగి యీఁది మఱియొకచేవునతేలి యింటికిపోయిరి. చేతిలోనిపాత్రలను నీటిలో పోఁగొట్టుకొని యపాత్రులయి యున్న యాశిష్యులను వెంటఁబెట్టుకొనిపోయి రక్షకభటులు వారిని స్వాముల వారితోఁ జేర్చిరి. స్వాములవారు శిఖాయజ్ఞోపవీతములను విసర్జించినను రాగద్వేషాదులను మాత్రము విసర్జింపనందున శిష్యులకు సంభవించిన దుర్దశ నిమిత్తమయి కొంతసేపువిలపించి యావిద్యార్థులను శపించి యూరివారు తమ్మువచ్చి ప్రార్థించి యలుకతీర్చెదరేమోయని పీఠమునువిడిచి లేచిపోవెదమని వారికిని వీరికిని సమాచారములు పంపిరి. ఆరాత్రి బడిపిల్లలు స్వాములవారి శిష్యులను కొట్టి చంపిరనియే పట్టణములో ప్రవాదముపుట్టెను. అందుచేత విధవా వివాహములకు ప్రతిపక్షులుగానున్న వారు వీధులలో మొగము చూపుటకే తెగింపలేకపోయిరి. సేవాసమయమున చల్లగాలి ననుభవించుచు మారేవున గోదావరిలోని యొకపడవమీఁదఁ గూరుచుండియుండుటచే ప్రొద్దుపోయి యింటికి పోవువఱకును నాకీవార్తయే తెలిసినదికాదు. ప్రథమశాస్త్ర పరీక్షనిచ్చి

న్యాయవాదిగానుండి మొట్టమొదట మాఁజేరియుండినను ఇప్పుడు స్త్రీ పునర్వివాహ నిషేధవాదులకు నాయకుఁడుగానుండిన యొక ప్రబల గృహస్థా సమయమున చల్లగాలికై నేను కూరుచుండినతావున కవతిదూరమునసే గోదా వటియొడ్డున కూరుచుండియుండి యెవ్వరోవచ్చి యాశిష్యులవార్తను చెవిలో చెప్పఁగానే యద్భైర్యముపుట్టి తనసేవకునిచేతిలోని దీపమునారిపించి తలనిండ ముసుఁగువేసికొని రాజమార్గమునసడువక ప్రాణము లఱచేతిలో పెట్టుకొని సందులగుండపోయి యిల్లుచేరి తిరిగిచూచెను. ఇటువంటిస్థితిలో స్వాముల వారికి ముఖ్యబలముగానున్న వారొక్కరును వారినూరార్చుటకయిన ఆరాత్రి పీఠదర్శనమునకురాక, తత్క్షణ మూరువిడిచిపొండని దూరమునుండి లోక గురు వులకు సందేశమును బంపిరి. వారియాలోచనప్రకారముగా మఱునాటి యుద యమున విద్యార్థులు తమ విద్యాశాలనుండి రాకమునుపే స్వాములవారు తమ పీఠమును మాపట్టణమునుండి తరలించి పొగయోడకుకట్టిన పడవలో శిష్య బృందముతో తాము నదినితరించి భిక్షులుచేయింపలేక శ్రమపడుచున్న మా పురమువారినికూడ తరింపఁజేసిరి. స్వాములవారు మాపురములో నట్టేయుండిన యెడల విద్యార్థులు వారిపీఠమును గొనిపోయి గోదావరిలో పడవేసెదరనికూడ నొకప్రవాదము పుట్టెను. మొట్టమొదట దెబ్బలుపడిన విద్యార్థి స్వాముల వారి శిష్యులమీఁదను, స్వాములవారి శిష్యులు విద్యార్థులమీఁదను ధర్మసభ లలో నభియోగములు తెచ్చిరికాని దండవిధాయకుఁడు జగద్గురుల శిష్యుల కైదేసిరూపాయలు ధనదండనము విధించి బుజ్జువులేనందున విద్యార్థులను విడిచిపెట్టెను. స్వాములవారికి సంభవించిన యీవిపత్తువలన మా ప్రతిపక్షు లకు కొంతగర్వభంగము కాఁగా కొంతకాలము వారు మమ్మధికముగా బా ధింపకుండిరి.

ఇక్కడమేము మాపాట్లుపడుచుండఁగా, చెన్నపట్టణములోని మా స్నేహితులూరకుండినవారుకారు. శ్రీపల్లె చెంచలరావుపంతులుగారును దివాన్ బహదూర్ రఘునాథరావుగారును మాపక్షమునుబలపఱుపవలెనని యెవ్వరెవ్వరు

మాతో భోజనములుచేసి యేవిధమున తోడుపడుదురో తెలిసికొనుటకయి పత్రికలలో ప్రకటనలు ప్రచురింపఁగా పేరుగలవా రిరువదిముప్పదిమంది భోజనములు చేయుటకు సంసిద్ధులయియున్న ట్లుత్తరములు వ్రాసిరి. హిందూ పత్రికలో ప్రతిదినమును మూడునాలుగేసి యుత్తరములు ప్రకటింపఁబడుచు వచ్చినవి. ప్రకటింపఁబడిన యుత్తరములలో నధికసంఖ్యవి యంతగా ప్రోత్సాహకరములుగా నుండకపోయినను, ప్రోత్సాహకరములుగానున్న వే యప్పటి మాపనికి చాలియుండునట్లు కనఁబడెను. మాతో సహభోజనమున కేర్పాటుచేసి మాకు ప్రోత్సాహముకలిగించుటకయి చెంచలగూడ పంతులుగారు మమ్మాహ్వానించుటకురండని యాహ్వానముచేసిరి. నేనాయాహ్వానము నంగీకరించి యిస్టరు సెలవులలో కుటుంబసహితముగా నచటికిఁబోవ నిశ్చయించి నాయభిప్రాయమును వారికిఁదెలిపితిని. తమయుత్తరమును జూచువఱకును బైలుదేఱవలదని తంతిసమాచారమును బంపి 12 వ మార్చితేదిని హైలాపురమునుండి వారు నాకిట్లు వ్రాసిరి—

"నా ప్రియమిత్రుఁడా!

మీయుత్తరమునకు ప్రత్యుత్తరమైన నాతంత్రీవార్త మీకాశాభంగము కలిగింపదని నమ్మించున్నాను. మనము పూనినపట్టుమునందు గొప్పయాదరము పూనుచున్నట్లు మీరెఱిఁగిన రఘునాథరావు వారిసాహాయ్యమునుగోరుచు తన మిత్రులకందఱికిని విజ్ఞాపనమును బంపియున్నాఁడు. కార్యములలో మనము తొందరపడినపట్టుమున ఎవరిసాయము మనకుముఖ్యమో యట్టువంటి యనేకుల యొక్క సాహాయ్యమును మనము పోఁగొట్టుకోవచ్చునని ఆయన తలఁచుచున్నాఁడు. అందుచేత నాతఁడు వచ్చెడు ఏప్రిల్ 30వ తేది వఱకును మీ ప్రయాణము నిలుపవలసినట్లు మిమ్మ ప్రార్థింపుమని నన్నుకోరెను. మావర్తమానము నన్యథాగ్రహించి, మీకు సహాయముచేయుటకు మేముచేసిన వాగ్దానమును కొంతవఱకు మరలించుకొంటగా మీరు భావింపరని నేను నమ్మించున్నాను. ఆయినను మీరు వెంటనేరావలెనని నిశ్చయించుకొన్నపట్టుమున,

మీరట్లు చేయవచ్చును. నేను మిమ్మ మాయింటనైనను పెట్టుకొనెదను; లేదా మీ నిమిత్తమయి ప్రత్యేకముగా నొక యిల్లయినను కుదిర్చెదను. ఎట్లయినను నేను మీతో భోజనముచేసి మిమ్మ బ్రాహ్మణునిగా నంగీకరించుటకు నాకాక్షేపణయుండదు." *

మాకప్పుడు వేసవికాలపు సెలవులారంభ మగును గనుకను, అప్పుడు పోయినయెడల మటికొంతకాల మధికముగానుండి యుపన్యాసము లియ్యవచ్చును గనుకను, నేనును మెయినెలలో పోవుటయే మంచిదనియెంచి యా నెలమొదట ప్రథమవివాహ దంపతులతోడఁ గూడవచ్చెదనని వ్రాసితిని. దానికి మరల **1882** వ సంవత్సరము ఏప్రిల్ నెల **26** వ తేదిని పంతులుగారిట్లు బదులువ్రాసిరి—

"ప్రియమిత్రుఁడా!

రఘునాధరావుగారేదో యుపనయనము నిమిత్తము మెయి మూఁడవ తేదిని స్వగ్రామమునకువెళ్లి, ఆనెల 20 వ తేదివఱకును తిరిగిరారు. మీ సెలవు

---

* "My dear friend,

I hope that my telegram in reply to your letter will not disappoint you. Raghoonadharao who, you know, takes great interest in the cause we have taken up, has issued a circular to all his friends inviting their co-operation.

He thinks that if we precipitate matters we may lose the support of many whose aid will be of importance to us. He therefore asked me to beg you to defer your journey till 30th April next. I hope that you will not misconstrue our policy and regard it as a partial retraction of our promise to support you. If you however are resolved upon coming here at once, you may do so, and I will receive you either at my own house, or find a separate lodging for you. In either case, I shall have no objection to eat with you and recognize you as a Brahmin....."

లెప్పుడు ముగియునో నే నెఱుఁగను. ఆయన లేకుండ నే నేమియు చేయఁజా లనుగనుక, మీ రెట్లయినను మెయి 20 వ తేది తరువాత కొంతకాల మిక్కడ నుండునట్లేర్పాటు చేసికొనవలెను. అయినను మీ యానుకూల్యమునుబట్టి మీ రిక్కడకు ముందుగానే రావచ్చును. రఘునాథరావుగారిక్కడ లేకపోవలసి వచ్చినదని చింతిల్లుచున్నానుకాని యాయన స్థానాంతరగమన మనివార్యమయి నట్లు కనఁబడుచున్నది."*

ఈ పద్ధతునకు మిత్రుఁడయి విశాఖపట్టణములో మిక్కిలి ప్రబలుఁ డుగానుండిన యొక సంపన్నగృహస్థునివిూఁద నొకమిత్రునిప్రేరణచేత గోగుల పాటి శ్రీరాములుగా రనాలోచితముగాఁ దెచ్చిన యొక యభియోగములో సంధిచేయవలెనన్న తలంపుతో ముందుగానే నచ్చటికిపోయి మాటాడవలసిన వారితో మాటాడి, తరువాత ప్రథమవివాహ దంపతులను వెంటఁబెట్టుకొని భార్యాసహితముగా నొక వంటబ్రాహ్మణునితోడ బైలుదేఱి, ముందుగా మారాకను తంత్రీముఖమున చెంచలరావు పంతులుగారికిఁదెలిపి, విశాఖపురి రేవులో పొగయోడనెక్కి నాలవదినమున చెన్నపట్టణపు రేవుచేరితిని. చెంచలరావుపంతులుగా రోడవిూఁదికే మనుష్యులనుబంపి, మమ్ము పడవ విూఁద ఒడ్డునకుఁగొనివచ్చి యక్కడినుండి బండ్లవిూఁద తీసికొనిపోయి

MYLAPORE,

* "My dear friend, 26-4-82.

Raghunadha Rao goes to his village for some upanayanam on 3rd May and will not return till the 20th of that month. I do not know when your vacation terminates. Any how you must arrange to stay here for some time after 20th May, as I can do nothing without him. You can come here however before hand according to your convenience. I am sorry that Raghundha Rao has to be absent, but his absence seems to be unavoidable."

మైలాపురములో కచ్ఛపేశ్వరుని యాలయసమీపమున మాకయి యేర్పఱిచిన విశాలగృహమునందు ప్రవేశపెట్టిరి. మాకేవిధమైన లోపమును లేకుండ సమస్తమును సమకూర్చుచు పంతులుగారు మాయెడల నత్యంతాదరము చూపిరి. నేనును సుఖభోజనముచేయుచు పంతులుగారు పంపిన గుఱ్ఱపు బండ్లమీఁద పోయి యక్కడ నుపన్యాసములిచ్చుచు రఘునాథరావుగారి రాకను ప్రతీక్షించుచుంటిని. నేనొకసారి చాకలిపేటలో వితంతు వివాహమునుగూర్చి యుపన్యసించు చుండఁగా మూర్ఖులయిన వైష్ణవబ్రాహ్మణులు చుట్టుముట్టి నన్ను మర్దింపఁజూచిరిగాని నా మిత్రులైన పనప్పాకము ఆనందాచార్యులు గారు యుక్తసమయములో కనిపెట్టి నన్నక్కడనుండి తొలఁగించి తమ బండిలోనెక్కించుకొని దూరముగాఁగొనిపోవుటచేత వారిబారినుండి తప్పించుకొంటిని. ఇంకొక్కసారి నేను పెద్దినాయనిపేటలో (Blacktown) నుపన్యసించుచుండఁగా పండితులఁజేరి యుపన్యాసాంతమున ప్రశ్నలు వేసి నన్ను పరాభవింపనెంచి, వితంతువు వివాహముచేసికొన్నచో దాని పూర్వభర్తయొక్క శ్రాద్ధము లెవ్వరు పెట్టుదురనియు, ఆశౌచమెట్లు పట్టవలయుననియు, ఇట్టివే యనేక ప్రశ్నములు వేసిరి. నేను వానికన్నిటికిని శాస్త్రోక్తములయిన సమాధానములను చెప్పితిని. ఈ విధముగా ననోనిడింపలేక భగ్నమనోరథులయి కడపట "మీకు శాస్త్రములయందు విశ్వాసమున్నదా?" యని ప్రశ్న వేసిరి. "లేదు. ఆత్మసంరక్షణార్థమును శాస్త్ర విశ్వాసముగలవారి నిమిత్తమును నేను శాస్త్ర ప్రమాణములను జూపుచున్నాను." అనిచెప్పి, పూర్వమొక గ్రుడ్డివాఁడు దీపము చేతఁబట్టుకొని దారినిపోవుచు నీకదియేమి యుపయోగమని దారినిపోవువా రడిగినప్పుడు మీకు దారికనఁబఱుచుటకును చీఁకటిలో కనఁబడక మీరు నామీఁదఁబడి యపాయము కలిగింపకుండ నన్ను కాపాడుకొనుటకును దీనిని వహించుచున్నానని యుత్తరముచెప్పిన కథను దృష్టాంతము చూపితిని. ఇంకొకసారి తిరువల్లిక్కేణిలో గంగానామంటపమువీఁద జరగిన పండితసభలో కంచి సుబ్బారావుపంతులు

గారి పక్షమువారితో శాస్త్రార్థ విషయమయి వాదప్రతివాదములు జరపితిని. కాని పర్యవసానమేమియు తేలక యీ పండితసభ పరిసమాప్తినొందినది. ఈ సభలకు పూర్వము ఆండర్సన్ హాలులో స్త్రీ పునర్వివాహమునుగూర్చి యుపన్యాసమిచ్చుట కేర్పాటు చేయఁబడినది. శాస్త్రప్రమాణములను కాగితము మీఁద వ్రాసికొని, యుపన్యసింపవలసినరీతి మనస్సులో నేర్పఱుచుకొని, యుపన్యసించుటకు సంసిద్ధుఁడనయి చెంచలగూవుపంతులుగారి బండిలో వారి తోడఁగూడ బైలుదేఱితిని. అది మొదటి యుపన్యాసమగుటచేత నా యుపన్యాసమును వినకముందే వితంతు వివాహవిషయమయి జనులకు దురభిప్రాయము కలిగింపవలెనన్న దురుద్దేశముతో పండితు లేమేమో వ్రాసి పెద్దకాగితములమీఁద నచ్చొత్తించి పట్టణమునందంతటను పంచిపెట్టిరి. ఉపన్యాసస్థలమునకు మేము బండిలోపోవుచుండఁగా మైలాపురములో నెవ్వఁడో యొక కాగితమును బండిలో గిరవాటువేసెను. నేనదిపుచ్చుకొని చదువ నారంభించితిని. ఆకాగితములో రండలు, ముండలు, అన్న పదములును, దూషణవాక్యములునుతప్ప సహేతుకములైన యుక్తులుగాని శాస్త్రప్రమాణములుకాని నాకేమియు కానరాలేదు. మైలాపురమునుండి క్రైస్తవ కళాశాలతోఁజేరిన యాండర్సన్ హాలుకు నాలుగుమైళ్లున్నందున గమ్యస్థానము చేరునప్పటికి నేనాకాగితమును పూర్ణముగాచదివి ముగింపఁగలిగితిని. అది చదివినకొలఁదిని కోపవ్యగ్రతచేత నాయొడలిలోని రక్తము వేఁడియెక్కి దేహముప్పొంగి నామనస్సు నావశముగాక యుద్రేకింపఁ జొచ్చెను. ఇట్టిస్థితిలో నే నుపన్యాసపీఠమునెక్కి, మొదట యోచించుకొనివచ్చిన యుపన్యాసమును నన్నను మఱచి, రెండుగంటలసేపు నోరికివచ్చిన ట్లేమేమో చెప్పితిని. ఉపన్యాస మధ్యమున పలుమాఱు కరతాళధ్వనులతో సభాభవనమంతయు మాఱు మ్రోయఁజొచ్చెను. ఆపత్రికారచనకు కర్తలయి సభకు వేంచేసియుండిన ఘనులు సిగ్గుపడి తలలువంచుకొనిరి. నేనుచేసిన యుపన్యాసమునందు విద్వాంసులు మెచ్చఁదగిన శాస్త్రాంశములుగాని బుద్ధిమంతు లామోదింపఁదగిన యుక్తివిశేషములు

గాని యేవియులేవు; పామరజనరంజకములైన పరిహాస వాక్యములే విశేషముగానుండినవి. ఎందుచేతనోకాని నాకు హాస్యవచనరచనా నైపుణ్యమును ఈశ్వరుఁడధికముగా ప్రసాదించెను. స్వాభావికమైన యాశక్తిని నే నంతగా నుపయోగింపక కొంతవఱకడఁచుచుండును. అప్పుడు కోపోద్రేకముచేత నా చిత్తము నాకు వశముగాక హాస్యరసప్రవాహము వెల్లువగా పాఱెను. అది దుపయోగింపఁబడిన నిందాగర్భితములైన వాక్యములు సువిచారస్థితియందు నే నుపయోగింపఁ దగనివైయున్నవి. అయినను నాయుపన్యాసములను వినుచు వచ్చినవారందఱు నిదియే యధిక హృదయాకర్షకమైనదని చెప్పిరి. తరువాత స్త్రీపునర్వివాహ శాస్త్రసంగ్రహము నుపన్యాసరూపమున ప్రాసి యొక సభలో చదివిదాని నచ్చట నే యచ్చొత్తించితిని.

ఈ ప్రకారముగా వివాదములతో మేము కాలముపుచ్చుచుండఁగా, దివాణ్ బహదూరు రఘునాథరావుగారు చెన్న పట్టణమునకు విచ్చేసిరి. వారును చెంచలరావు పంతులుగారును గలిసి యావఱకు భోజనములుచేసెదమని శూర వాక్యములు లిఖించిన దేశాభిమానులయిన సంస్కారప్రియులకందఱికును నిర్ణీత దినమున సంస్కారభోజనముకు దయచేయవలసినదని బహుదినములకు ముందు గానే యాహ్వానపత్రికలను బంపిరి. వానికి బదులు ప్రాయఁటకే కొందఱు సంస్కారప్రియులకు తీఱికకాలేదు; పలువురు కార్యాంతర భారములచేత తాము రాలేకపోయినందుకు విచారములు తెలుపుచు క్షమార్పణలు చేసిరి; నబుజడ్డిగానుండిన గణపతయ్యరుగారొక్కరుమాత్ర మాహ్వానమంగీకరించి రాఁ గలిగిరి. అప్పుడు రఘునాథరావుగారును మిత్రులును కర్తవ్యము నాలోచించి శ్రీపార్థసారథిస్వామివారి యాలయమునుండి ప్రసాదమును తెప్పించి మాతోడఁ గూడ విందారగించిరి. ఆవిందుకు వచ్చినవారు వివాహదంపతులుగాక రఘు నాథరావుగారును చెంచలరావుపంతులుగారును గణపతయ్యగారును దంపూరి నరసయ్యగారును మన్నవ బుచ్చయ్యపంతులుగారును నేనునుగలిసి సాంఘిక సంస్కారాభిమాన షట్చక్రవర్తులు. ఈ యాఱుగురితోను విందు జయప్రద

ముగా ముగిసినతరువాత చెంచలరావుపంతులుగారు మాకందఱకును విలువ బట్టలను కట్టనిచ్చి, ప్రయాణవ్యయములకయి నూఱురూపాయలు రొక్కమిచ్చి, మమ్మా వీడుకొల్పఁగా జూఁ నెల నడుమను సుఖముగా మరల రాజమహేంద్రవరము చేరితిమి. శ్రీరాములుగారికి గర్భాధానముచేసి యీయనను పత్నీసహితముగా విశాఖపట్టణమునకు మరలఁ బంపివేసితిని.

ఇట్లు మిత్రద్రవ్యముతో మూడుపక్షములు విందులారగించి స్వేచ్ఛా విహారముచేసివచ్చి స్వస్థలముచేరి మాయెప్పటి వ్యవహారములలో మరల మేము ప్రవేశించితిమి. పలుచోట్లనుండి వచ్చి బహువిధాభిప్రాయములను గలిగినవా రెక్కువమంది యొక్కచోట కూడినప్పుడు వారిలో నైకమత్యముండుట యరుదుగదా! అట్టివారిలోఁ గొందఱిని వేఱుచేయవలసిన యావశ్యకము శీఘ్రికాలములోనే సంభవించెను. ఈపక్షములోఁ జేరినవారి కితరులు కాపురముండుట కిండ్లియ్యరు. రామకృష్ణయ్యగారికడకు వచ్చినప్పుడీచిక్కు వారితో చెప్పఁగా, వివాహము లాడినవారును తత్సంబంధులును కాపురము లుండుటకయి యిన్నిసుపేటలో వారొకగృహమును కొనియిచ్చిరి. నెల కెనిమిదేసి రూపాయలు జీతము లేర్పఱిచి ముందుగా రెండవపెండ్లికొమారిత పుట్టినింటి వారిని, తరువాత రెండవపెండ్లి దంపతులను, ఆయింటికిఁ బంపితిని. రామకృష్ణయ్యగారు ప్రాయశ్చిత్త మంగీకరించినతరువాత ముంజులూరి వెంకట్రామయ్యగారు తనతమ్ముని మాయింటదిగవిడిచి, ప్రాయశ్చిత్తము చేయించుకొని భార్యతోను కుమారునితోను మాయింటినుండి వెడలిపోయిరి. నల్లగొండ కోదండరామయ్యగారు తమతల్లికి జబ్బుచేసినందున జూలయినెలలో ప్రాయశ్చిత్తము చేయించుకొనిపోయి బంధుజనములోఁ గలిసిరి. వఁటబ్రాహ్మణులలో నిద్దఱుకూడ మాయిల్లు విడువవలసినవారయిరి. వారిరువురిలో నొకఁడు హస్తలాఘవ విద్యయందు నిపుణుఁడు; ఆతనిశక్తిచేత మాయింట నే వస్తువును పెట్టి కొంచెమేమఱి యుండినను, ఆవస్తువు నిమిషములో నదృశ్యమగుచు వచ్చెను; మొదటి పెండ్లిదినములలోనే మొదటి వధువునకుపెట్టిన బంగా-

పట్టెడ మాయమయినది; మాయింటింగల చిన్నవస్తువులను నేను భరించెడు వస్త్రములను పెక్కులు మాయింటినుండి తరలిపోవుచువచ్చినవి. ఇంటిదొం గను పట్టుకొనుటకష్టముగదా! అనుమానపడి యేమయిననన్న పక్షమున మేము బదులిచ్చిన నూఱురూపాయలును పోవునేమోయన్న భయమొకటి, వాడు పాటిపోయిన వంటబ్రాహ్మణుడు దొరకడన్న భయమొకటి, సంవత్సరము జీతమిచ్చెదమని వ్రాసియిచ్చి చేసినప్రతిజ్ఞను నడుమను మీఱకూడదన్న భయ మొకటి, మమ్మాబాధింపగా ప్రత్యక్షమయిన రుజువు దొరకువఱకును చూడ వలెనని మేమప్పటిస్థితినిఁట్టి వానిని పేక్షించుచువచ్చితిమి. ఆబ్రాహ్మణుడు మేము చెన్నపట్టణములో నున్నప్పుడు మా ముద్రాక్షరశాలలో పనిలోనున్న మునిసామి యనువాని కత్తెర మొదలయినవానిని తస్కరింపగా, అతడు గదిలోనెట్టి దిట్టముగా కొట్టినందున వంటబ్రాహ్మణుడు భయపడి మునిసా మిని తనవెంట తానుంచుకొన్న ముండయింటికి తీసికొనిపోయి యాతని వస్తు వుల నిచ్చివేసెను. ఆవస్తువులతోడిపాటుగా పోయినవస్తువులు మాసహితము కొన్నిదొరకినవి. మునిసామికిజడిసి యాబ్రాహ్మణుడు మమ్మువిడిచి పాటి పోయెను. వివాహములుచేయించి విశాఖపట్టణమువెళ్లిన పురోహితుడును ప్రాయశ్చిత్తము చేయించుకొని స్వజనమునుచేరెను. ఈ ప్రకారముగా మా యింటనున్న పైజనమంతకంతకు తగ్గిపోయి పలుచఁబడినది. నేను చెన్నపట్ట ణము వెళ్లఁదలఁచుకొన్నప్పుడు ఏప్రిల్ నెలలో ప్రయాణవ్యయముల నిమిత్తము రామకృష్ణయ్యగారునాకిచ్చిన నూఱురూపాయలను ఆమాస వ్యయములక్రింద కర్చుచేసితిని. ఆమాసమునకయిన వ్యయముల నిందు క్రిందఁజూపుచున్నాను—

రామచంద్రరావు(రెండవపెండ్లికొడుకు)నకు భోజనమునిమిత్తము				రు. 7	0 0
రామచంద్రరావుకు	పుస్తకములు ...	...	...	2	0 0
,,	స్కూలుఫీజు ...	...	...	6	1 0
,,	జంపుఖానా ...	...	...	1	10 0
,,	కట్టుబట్టలు ...	...	...	5	1 6

రామచంద్రరావుకు	గర్భాధానపుకర్చు ...	...	5	0	0
,,	గర్భాధానమునకు బట్టలు...	...	8	10	0
వంటబ్రాహ్మణుఁడు	శేషయ్యజీతము ...	...	7	0	0
,,	శీతయ్యకు	...	4	0	0
,,	విస్సయ్యకు	...	4	0	0
,,	శీతయ్యతల్లి తద్దినమునకు ...	...	1	0	0
పెమ్మరాజువారి(రెండవపెండ్లికొమార్తెపుట్టినింటివారి)కి నెలజీతము			8	0	0
,,	బట్టలు, జాకిటెట్టుతాను		8	0	0
రామచంద్రరావుమామగారి కాయిలానిమిత్తము, పెమ్మరాజువారికి			5	0	0
పెమ్మరాజువారినిమిత్తము వైద్యునికి (4 విజిట్లకు రు. 2—0—0, ఔషధములకు రు. 9—0—0)			11	0	0
రామచంద్రరావు మామగారి దహనవ్యయము ...		...	11	0	0
వైద్యునికి నాలుగుసార్లు బండికూలి ...	...	...	1	6	0
నారాయణమూర్తి నెలజీతము ...	...	...	6	0	0
శూద్రనౌకరు లక్ష్మయ్యకు... ...	...	...	1	0	0
అప్పారావు (రెండవపెండ్లికొమార్తె తమ్ముఁడు) స్కూలుజీతము			0	6	0
			98	2	6

ఇప్పటికి మా సమాజమునకు నిధిగా ధనమేదియులేదు; నెల చందాలు లేవు; మాసవ్యయములకయినను రామకృష్ణయ్యగారిత్తురో లేదోసందేహము. ఈస్థితినంతను శ్రీకంచి కృష్ణస్వామిరావు పంతులుగారితో మొఱ్ఱపెట్టుకోఁగా వారు పరమదయాళురయి తమ యావచ్ఛక్తిని ధారపోసి రామకృష్ణయ్యగారిని ప్రోత్సాహపఱచి దివాన్ బహాదరు రఘునాథరావుగారిని పల్లకిచెంచలరావు పంతులుగారిని ట్రస్టీలనుగా నేర్పఱిపించి జూన్ నెల కడపట పదివేల రూపాయలను చెన్నపట్టణమునకుఁ బంపునట్లుచేసిరి. ఈయేర్పాటువలన వైడా రామకృష్ణయ్యగారి రెండుప్రతిజ్ఞలును నెఱవేఱినవి. ప్రాయశ్చిత్త కాలము

నందు తానీకముందు రాజమహేంద్రవర వితంతు వివాహనమూజము వారికి సొమ్మ పంపననిచేసిన రెండవ ప్రతిజ్ఞయు చెల్లినది.— ఎట్లనఁగా మాకు చెన్న పట్టణమువారుపంపుదురుగాని రామకృష్ణయ్యగారు స్వయముగా సొమ్మియ్యరు; వితంతు వివాహముల నిమిత్తమయి సొమ్మిచ్చెదనన్న మొదటిప్రతిజ్ఞయు చెల్లినది.— ఎట్లనఁగాసొమ్మును మాకు చెన్న పురివారే పంపినను సొమ్మ రామకృష్ణయ్యగారిచ్చినదే. ఈవిషయములో మాకు కృష్ణస్వామిరావు పంతులు గారు చేసిన మహోపకారమును మేమెప్పుడును మఱవఁజాలము. ఈపదివేల రూపాయలును పంపినకాలములో మరల వివాహములు జరుగునన్న నమ్మకము రామకృష్ణయ్యగారి కెంతమాత్రమునులేదు. సొమ్మును చెన్న పట్టణము పంపినప్పుడు రామకృష్ణయ్యగారు చెంచలరావు పంతులుగారిపేరను రఘునాథ రావుగారిపేరను వ్రాసిన యుత్తరములో రెండుసంవత్సరములలోపల వివాహములు జరగనిపక్షమున తమసొమ్మ తమకు మరల పంపివేయునట్లును, వివాహములయ్యెడు పక్షమున చెన్న పట్టణపు సమాజమువారు రెండువివాహములకు రెండువేలరూపాయలను వ్యయపఱచుకొనునట్లును వ్రాసి, వివాహములు జరగెడిపక్షమున వివాహమొక్కంటికి వేయేసిరూపాయలచొప్పున నాయొద్దకు పంపుచుండవలసిన దనియు వ్యయములక్రింద జూన్ నెల మొదలుకొని నెలకు డెబ్బదిచొప్పు రూపాయలచొప్పున నాకుఁ బంపుచుండవలసినదనియు వ్రాసిరి.

ఏప్రక్కనుజూచినను కష్టములే కనఁబడుచు, మరల వితంతు వివాహము లగునన్న యాశ కవకాశములేక, పూనినకార్య మకాలనాశనము నొందునట్లగపడుచున్న యాకాలములో ఏలాగుననైన కొన్ని వివాహములుచేసి యిటువంటి సత్కార్యవృక్షము మనుష్యకుటిలప్రయత్నములవలన నిర్మూలము కానేరదని లోకమునకు చూపవలెనని మేము మఱింత ధైర్యోత్సాహములతో బహుప్రయాసములకోర్చి పనిచేయసాగితిమికాని మొట్టమొదట మాకృషిసఫలమగునట్లు కనఁబడలేదు. ఆవఱకు తమవితంతు కన్యలకు వరులను విచారించి వివాహముచేయుఁడని మమ్మ బతిమాలుకొన్న వారి కడకు పోయి మేమే బతి

మాలుకోఁగా మాతో మనసిచ్చి మాటాడక పోవుటయేకాక మూమీఁద కోప పడి యట్టియనుచిత ప్రసంగమును చేసినందుకు మమ్మ లిట్టసాగిరి; మఱికొం దఱు మమ్మ తమయిండ్లలోనికే రానీయకపోయిరి. వేంకటప్పయ్యగారు చెన్న పట్టణమునకు పోవుచు కాకినాడనుండి వ్రాసినయుత్తరములో నుదాహ రింపఁబడిన పెద్దిభట్ల యజ్ఞన్న గారును ప్రాథమికపాఠశాలలో నుపాధ్యాయుఁ డైన తాడూరి రామారావుగారును నేను వ్రాసినమీఁదట రాజమహేంద్ర వరమువచ్చి వాతోమాటాడి మొదటివారు తమచెల్లెలిని స్వశాఖవాఁడ యిన వైదికవరునకిచ్చి వివాహము చేయుటకును, రెండవవారు స్వశాఖదియైన మాధ్వవితంతువును వివాహమాడుటకును, అంగీకరించిరి. కాఁబట్టి యిప్పుడొక వైదికవరుఁడును, ఒకమాధ్వవధువును గావలసియుండిరి. వైదికవరుఁడు మా పాఠశాలలోని విద్యార్థులలో నొకఁడు సంసిద్ధుఁడయియే యుండెను; మాధ్వ వధువు సహితము లభించినట్లేయుండెను. ఈమెయ్మెత్తాల వేంకటపతిరావను మాధ్వగృహస్థుఁ డొకఁడు నాతో నావఱకు పలుమాఱుమాటాడి 1882-వ సం వత్సరము జూఁన్ నెల 24-వ తేది నాకీక్రిందియుత్తరము వ్రాసియిచ్చెను.

"మీరు యిదివరలో వితంతువివాహములు చేయించినారని యిట్టి శా స్త్రోక్తమయ్న లోకోపకారం జరిగించినందుకు చాలాసంతోషంగా వున్నది. వాకుమార్తె అయిన శేనగవరపు లక్ష్మీబాయమ్మకు భర్తచనిపోయినాడు. దా నికి సుమారు 16 సంవత్సరములు వయస్సుకలిగియున్నది. తిర్గీవివాహంచేతా రుని ఆలోచిస్తే నాకు ద్రవ్యోపపత్తిలేదు. నీరసుణ్ణి. దానికిముఖ్యంగా వివాహం చేసుకోవలెనని వుద్దేశంవున్నది. మామతస్తుడయ్న చిన్నవాడు యె ఱ్ఱైనా మీకుకనిపించి యిందుక్- అంగీకరించ్చిన పక్షముకు అతనికి సదరు లక్ష్మీబాయమ్మను వివాహంచేసి మీరు నాకు కర్చులేకుండా జరిగించినపక్ష మున నేను చాలాసంతోషిస్తున్నాను గన్కు- విశదంని॥ వ్రాశినాను. చిత్తగిం చవలెను. దిశర జూఁన్ ఆగవరతిసం॥ వుమ్మెత్తాల వెంకటపతిరావు."

సరిగా కార్యముకావలసి వచ్చినప్పటికి బంధువులకు తెలియుటచేత వేంకటపతిరావుగారును, యజ్ఞన్న గారును, కూడభయపడి యిద్దఱును వెనుక తీసిరి. వేంకటపతిరావుగారి కూఁతురును, యజ్ఞన్న గారి చెల్లెలును, ఇద్దఱును చదువుకొన్న వారయి నాకావఱకే యుత్తరములు వ్రాసియుండిరి. అందుచేత సంరక్షకులను విడిచిపెట్టి యిఁకస్వయముగా నాబాలవితంతువులతోనే యుత్తర ప్రత్యుత్తరములను జరపి కార్యమును సాధింపవలెనని నేను నిశ్చయించుకొంటిని. ఇద్దఱిలో నొకచిన్నది పెద్దాపురములోనున్నది; ఇంకొకచిన్నది కాకినాడలోనున్నది. నేను వారిపేరనే యుత్తరములు వ్రాసెడుపక్షమున, రహస్యము వెల్లడియయి కార్యభంగము కాకమానదు. వితంతువివాహ సంస్కారవ్యాపనమునం దత్యాదరము గలవారయి నిపుణులై కార్యదక్షులయిన యిద్దఱుమిత్రులవిషయమున గూఢముగా పనిచేయఁటకయి పెద్దాపురమునందొకరును కాకినాడయందొకరును గావలసియుండిరి. ఆకాలమునందు రాజమహేంద్రవరనివాసులయి కార్యదక్షులయి వితంతువివాహ పక్షావలంబులయి మాకత్యంతాప్తులయిన గుమ్మడిదల మనోహరము పంతులుగారు పెద్దాపురమునందు పోలీసు ఇన్‌స్పెక్టరుగా నుండిరి; మాపక్షమున శ్రద్ధాళువులయి పనిచేయుచుండిన పెండెకట్ల లచ్చిరాజుగారు కాకినాడ జగన్నాథపురములో నుండిరిగాని పనిచేయవలసిన స్థలమునకు వారియిల్లెంతో దూరమున నుండెను. అయినను ఈయుభయమిత్రులవలనను కార్యముసాధింపవలెనని నేను నిశ్చయించుకొంటిని. ఇంతలో మాపక్షమునం దభిమానముగలవాఁడయి మేము కృషిచేయవలసిన చిన్నదాని యింటియెదుటనే కాపురముండిన తంజావూరి వేంకటచలపతిరావుగారు లభింపఁగా కాకినాడలో ఆయనవలన కార్యసాఫల్యమును బడయుట కేర్పఱుచుకొంటిని. స్టేట్యూటరీ సివిల్ సర్విస్ సంబంధమున గవర్నరాజుగారుచెన్నపురికి పోవలసిన యావశ్యకము తటస్థింపఁగా, ఈ విషయమయి కాకినాడలో పనిచేయుటకును, కొట్టుపడిపోయిన లక్ష్మీనరసింహముగారి యభియోగ సంబంధమైన యుపర్యభియోగ విషయమయి చెన్న

పట్టణములో పనిచేయుటకును, వితంతువివాహపక్షమున నేనాయనను నియమించితిని. ఆయన చెన్నపురికి పోవుచు దారిలో కాకినాడనుండి 1882 సం॥ ఆగస్టు 24-వ తేదిని నాకిట్లువ్రాసిరి:—

"నాప్రియగౌరవనీయమిత్రుఁడా!

"ఎల్లోరా పొగయోడ నేఁడిక్కడ ప్రతీక్షింపఁబడుచున్నది. అందు చే నేను వెళ్ళిపోవుచున్నాను. సై-రా-గారిని, జడ్జినిచూచితిని. నేను డఫ్లాము గారినికూడ దర్శించితిని. సై-రా-గారిని కార్మైకల్, చెంచలరావు మొదలైన వారికి తంత్రీవార్తలు పంపునట్లుచేసితిని. సబుజడ్జి అప్పీలులేదని తలఁచుచున్నాఁడు. ముందుముందు మనము సివిల్ వ్యాజ్యము తీసికొనిరావచ్చును. డఫ్లాము గారును సబుజడ్జియు నాకావిషయమున దీర్ఘోపన్యాసములనుచేసిరి. లచ్చి రాజుగారు, రామారావు మొదలయినవారిని చూచితిని. తన్ను స్వీకాఖవాని కెవ్వనికైన వివాహముచేయుమని కోరుచు స్వహస్తముతో ఆచిన్నది మీపేర వ్రాసినయుత్తర మొకటి వారియొద్దనున్నది. వివాహమీనెలలో జరుపఁబడవచ్చునని నేను తలఁచుచున్నాను. రేపుగాని పయి శనివారమునాఁడుగాని మీయొద్దకు పోవలసినదని నేను పెండ్లికుమారునితోఁ జెప్పితిని. ఆచిన్నది యొక్కపర్యాయము తల్లిదండ్రుల యొద్దనుండి తొలఁగింపఁబడిన పక్షమున అప్పుడు తల్లిదండ్రులవద్దకు మరల పోవలెనన్న మోహమునంతను ఆమె మరచ్చుకోఁగలదు. ఈవివాహమును గూర్చి నేను సబుజడ్జితో మాటాడలేక పోయినందుకు విచారించుచున్నాను. మరల నొక్కవివాహము జరగింపఁబడిన పక్షమున, అప్పుడు మఱి కొన్ని జరిగించుట కాశయున్నది. ఈసంగతులు వాతోఁ చెప్పఁబడినవి.

మంచిది. ఈప్రయాణమువలనఁ గలిగిన ధనకాలనష్టము లటుండఁగాను, శ్రమయటుండఁగాను, ఒక్కవిషయమయి నేను రాజమహేంద్రవరమునువిడిచినందుకు చింతనొందుచున్నాను. మిక్కిలి విలువగలవని నేను తలంపవలసినవి యిప్పుడు రాజమహేంద్రవరములో రెండు ఆస్తులున్నవి. అతి శ్రమపడుచ

న్నారు గనుక, మీయారోగ్య విషయమయి నేను ముఖ్యముగా భయపడు చున్నాను. మీకోసమును, నాకోసమును, మనదేశముకోసమును, దేవునికోస మును, దయచేసి మీమేదస్సునకు భారము పెట్టకుఁడు. ఈపుస్తకమును అపుస్త కమును భాషాంతరీకరింపవలెనన్న తలంపును అధమము కొంతకాలమువఱకై నను కట్టిపెట్టుఁడు. మతియెవ్వరైనను వివేకవర్ధనిని జరపనిండు. రాత్రి పాఠ శాల విషయమైన యల్పవివాదములలో తగులుకొనకుఁడు. అతఁడు మంచి దారికి రానేరనివాఁడైన, పోనిండు.

సంబంధములను కుదిర్చి యావశ్యకమైన పనిచేయుటకు సంపర వెంక న్నగారిని మనము పనిలో పెట్టవలెనని తలఁచుచున్నాను. దీనినిగూర్చి నేను పై-రా గారితో మాటాడినాను. ఆయనకు మీరుకూడ వ్రాయుఁడు. మీరు చెప్పిన యింకొక మనుష్యుని కనుఁగొనుటకు నేను శక్తుఁడను కాలేదు. లచ్చి రాజుగారి కాతని పేరిచ్చినాను."*

---

*"Cocanada, 24th August 82.

My dear and respected Friend,

The S. S. Ellora is expected here today. So I shall be off. I saw Mr. P. R. and 'Judge.' I also visited Mr. Durham. I caused Mr. P. R. to send telegrams to Mr. Carmichoal, Chenchalrow &c. The Sub Judge thinks that no appeal may be filed. We must bring a civil suit by and bye. Mr. Durham and Sub Judge gave me rather long lectures on the subject.

I saw Mr. Lachiraju, Ramarow &c. They have got a letter in the girl's own writing to you asking you to marry her to some one of her caste. I think the marriage may be performed this month. I told the bridegroom to go to you tomorrow or next Saturday. If the girl is once removed from her parents, then she can resist the temptation to go back to her parents. I am sorry I have not been able to

పయి యుత్తరములో పేర్కొనఁబడిన చిన్నది పెద్దాపురపుచిన్నది. మా ప్రయత్నములచేత దొరతనమువారు కొట్టుపడిపోయిన లక్ష్మీనరసింహము గారి యభియోగమును సైని ఉన్నత న్యాయసభలో ఉపర్యభియోగమును పెట్టించిరి. ఆయుపర్యభియోగములో న్యాయమూర్తి ముత్తుసామయ్యగారు శిష్యులకు బహిష్కారపత్రికలను పంపుటకు శంకరాచార్య స్వాములవారి కధికారమున్నదనియు, ఆయన తన శిష్యులకుమాత్రమేకాక యితరులకుకూడ తెలియునట్లుగా బహిష్కార పత్రికలను పోస్టుకార్డులమీఁదద్వారాపి పంపుట తప్పిదమనియు, నిర్ధారణముచేసి యాయపరాధమునకయి జగద్గురువులయిన యాచా

---

speak to the subjudge about this marriage. If one marriage is celebrated again, then there is hope for more being performed. I have been of course told these things.

Well, apart from the loss of money and time caused by this trip, apart from the trouble, I am sorry to have left Rajahmundry on one account. There are two souls in Rajahmundry whom I should consider most precious. I am particularly afraid of your health, because you overwork yourself. Please don't burden your brain for your sake, for my sake, for our country's sake and for God's sake. Give up for a time at least all idea of translating this and that book. Let some other person conduct the V—. Please do not involve yourself in those shabby quarrels regarding the Night School. If we find him incorrigible never mind.

I think we must employ సంపర వెంకన్నగారు to engage parties and do the needful. I have spoken about it to Mr.

P. R. Please also write to him yourself.

I have not been able to find the other man you spoke of I gave his name to Mr. Lachiraju.

I am yours
hastily
B. GAVARRAJU".

ర్య స్వాములవారి కిన్నూఱు రూపాయలు ధనదండనమును విధించిరి. నా మిత్రుఁడు వ్రాసినట్లు నేననారోగ్యదశలో నుండుటయు నతికష్టపడుచుండు టయు సత్యమేకాని నాకప్పుడుండిన కార్యోత్సాహమే నాచేత ననేక కార్యముల్లను చేయింపఁగలిగినది. వితంతువివాహ ప్రయత్నమటుండఁగా, నేను క్రొత్తగ్రంథములను రచించుచుంటిని; వివేకవర్ధనియను వారపత్రికను నడుపుచుంటిని; నగరపౌరశుద్ధ్యవిచారణ సంఘమునం దెంతో చురుకుగా పనిచేయుచుంటిని. శాస్త్రపాఠశాలలోని విద్యార్థులు చందాలువేసికొని పుస్తకములను పలకలనుగొని, పగలెల్ల పాటుపడివచ్చెడు బీదవాండ్ర విద్యాభివృద్ధి నిమిత్తమయి యొకవిద్యాశాలలో రాత్రిపాఠశాలనుబెట్టి పాటుపడుచుండఁగా ఆ విద్యాశాలాధికారి రాత్రిపాఠశాల తనదేయని పుస్తకములు మొదలయినవానిని స్వాధీనము చేసికొనెను. గవర్రాజుగారు వ్రాసినమీఁదట పోయినపుస్తకము లను మరల రాఁబట్టెడు ప్రయత్నమునుమాని, నామిత్రులు మొదలైనవారిచేత చందాలువేయించి పుస్తకాది పరికరములను కొనియిచ్చి, విద్యార్థులు మఱి యొకచోట రాత్రిపాఠశాలను సాగించెడి యేర్పాటునుచేసితిని. గవర్రాజు గారు తమయుత్తరములో వ్రాసిన సంపర వెంకన్న గారిని వెంటనే పిలిపించి, నాసొంతమునుండి నెలకెనిమిదిరూపాయలు జీతమిచ్చునట్లేర్పఱిచి, గ్రామముల వెంట తిరిగిపనిచేయ నియమించితిని. పట్టపరీక్షయందును ఇతర పరీక్షలయం దును కృతార్థుఁడయి, మండలన్యాయసభ (District court) యందు సిరస్తాదారు పదమునొంది, కడపట న్యాయవాదియయి, మరణపర్యంతము నన్ను విడువకుండిన దీ గవర్రాజుగారొక్కరే.

పెద్దాపురమునందు నామిత్రులయిన మనోహరము పంతులుగారుండిరని చెప్పియుంటినిగదా? వితంతువివాహపక్షమునం దత్యంతాభిమానము కలిగి యుత్సాహముతో పనిచేయుచుండిన యాయన తమ్ముఁడైన గుమ్మడిదల సాంబ శివరావుగారు రాజమహేంద్రవరమునుండి యాచిన్న దాని నిమిత్తము పనిచే యుటకు తఱచుగా నన్నగారియొద్దకు వెళ్ళుచు, నాయుత్తరముల నాచిన్న

దానికందఁజేయుచు, ఆచిన్న దానియుత్తరములు నాకుచేరునట్లుచేయుచు, నా కెంతో సహాయుఁడుగానుండెను. ఈయనయే యొకసారి యాచిన్న దానిని చామర్లకోటిలో పడవయెక్కించి తీసికొనివచ్చు నట్లేర్పాటుచేసి పడవనంతను కుదిర్చి యుంచితిమికాని యా ప్రయత్నము కొనసాగినదికాదు. ఆచిన్న దాని యింట పనిచేసెడి యొకకుఱ్ఱది యాచిన్నది వ్రాసిన యుత్తరములను నాకు పంపుటకయి రహస్యముగా మనోహరము పంతులుగారి యింటనిచ్చుచు, నేను వ్రాసి మనోహరము పంతులుగారి యొద్దకు పంపినయుత్తరములను గొనిపోయి రెండవ కంటివారెఱుఁగకుండ నాచిన్న దాని కందిచ్చుచు, ఉండెను. లేత వయస్సులోనున్న జవ్వనులకు నిరంతర వైధవ్యదుఃఖమునకంటె మరణమే మేలుగా నగపడునుగనుక, తా నేలాగునన్నైన దుస్సహవైధవ్య బాధనుండి బయలఁబడి సుఖింపఁగోరి యాచిన్న దే తన్నుఁగొనిపోవుటకుఁగల వివిధమార్గము లను మాకుపదేశించినది. ఆమెచెప్పినయుపాయము ననుసరించి తగినంతమందిని పల్లకి మోచువారిని నియమించి, లక్ష్మీనరసింహముగారు దయాపూర్వకముగా నిచ్చిన యిద్దఱు భటులను తోడిచ్చి మామిత్రులయిన నల్లగొండ-కోదండ రామయ్యగారిని మనోహరము పంతులుగారికి వ్రాసియిచ్చిన యుత్తరముతో పెద్దాపురము పల్లకిలోపంపి, ఆచిన్న దానిని రాత్రివేళ సంకేతస్థలములో కలి సికొని పల్లకిలో నెక్కించుకొని తెల్లవారునప్పటికి రాజమహేంద్రవరము తీసికొనివచ్చి నూయింటవిడుచునట్లు తగినయేర్పాటులన్నియు చేసితిమి. వివా హమగునన్న నిశ్చయముతో నేనావఱకే చెన్న పట్టణమునుండి వేయిరూపా యలను తెప్పించి యాతూర్మారి లక్ష్మీనరసింహముగారియొద్ద నుంచితిని. ఈ సం దేశమునకయిన వ్యయములను వారే యాసామ్మాలోనుండి చేసి నాకు లెక్క వ్రాసియిచ్చిరి. కొందఱు వెళ్ళినచోట నేర్పుతో కార్యములను సాధించు కొనివత్తురు; కొందఱు బుద్ధిమంతులయ్యును నుపాయప్రయోగ నైపుణ్యము చాలక కార్యసాఫల్యమును బొందరు. ఈ సంగతి యేలాగుననో కొంచెము పొక్కి ఆచిన్న దానిబంధువులకు ముందుగా తెలియఁగా వారు జాగరూకులయి

యుండుటచేతను, అక్కడకుపోయిన మామనుష్యుల తెలివి తక్కువచేతను, ఆయేర్పాటులేవియు సరిగా జరగక వ్యయప్రయాసములకులోనయి మావారు పోయినదారినే వట్టిచేతులతో మరలి రావలసినవారయిరి. నాయుత్తరమునకు బదులుగా మనోహరము పంతులుగా రిట్లువ్రాసిరి.

" My dear friend,

మీరువ్రాయించినవుత్తరం అంది అందులసంగతులు విశదపర్చుకున్నాను. యీసారి అయినా మనముతలుచుకున్న కార్యంసఫలంకానందుకు మిక్కిలి విచారించుచున్నాను. యీకాకపోవుట ముఖ్యముగా మీరుపంపిన మనుష్యుల తెలివితక్కువ నడవడికచేతనే అయినట్టు నేను స్పష్టముగా చెప్పగలను. వాళ్ళనడవడిక మీనోటీసులోకి తీసుకునిరావడపు వుద్దేశ్యమేమనఁగా యిటు మీదట యెప్పటికీ యిట్టివాళ్ళను వుపయోగపర్చుకుందురని తలస్తాను. రాత్రి 10-గంటలవరకు కోదండ్రామయ్య వగైరాలను మాయింట్లోవుంచుకుని పిమ్మట నవారీ బోయీలను వూరిబైట సిద్ధంగావుంచి ఒకరుమాత్రం చిన్నదాని అరుగు మీద పరుండవలసినదనిన్నీ ఒకరాత్రివేళ ఆచిన్నదేవచ్చి లేపుతున్నదనిన్నీ చెప్పివున్నందుకు ఆప్రకారంచేయక యిద్దరు మనుష్యులు వాళ్ళగుమ్మంవద్దకు వెళ్ళి వాళ్ళగుమ్మంయెదట యిటూ అటూ టలాయిస్తూ తలుపుకొట్టినారు. యెక్కడినుంచో తమరు తీసుకునివచ్చిన రెండువుత్తరాలు వాళ్ళగుమ్మంలోపారవేశినారు. యీసంగతులు అన్నీ ఆగుమ్మం యెదుటవున్న వెంకటనరసన్న వగైరాలుచూచి యెవళ్ళో యీలాగునచేసినట్టు నాతో చెప్పినారు. అందుపై వాళ్ళుమేలుకుని వెలుపలికివచ్చి వీళ్ళవెంట మనుష్యులను పంపినారు. అదివరకే అనగా ఆదివారంనాటికే మనవుద్దేశం కాకినాడలో తెలిసినది. ఒకదుర్మార్గుడు ఆదివారం రాత్రి మేము చిన్నదాన్ని రాజమండ్రి తీసుకుని వెళ్ళుతాము జాగ్రతగా వుండవలసినదని చిన్నదాని తండ్రిపేర వుత్తరంవ్రాసినారు. ఆలాగున వ్రాశినా చిన్నది యేలాగునసైనా ఒకరాత్రివేళ వస్తాననిన్నీ ఒకమనిషినిమాత్రం అరుగుమీద పరుండపెట్టవలసిందనిన్నీ చెప్పి

నది. అప్రకారంజరగలేదు. కాకినాడనుంచి వచ్చినవుత్తరంలో వున్నప్రకాం మనుష్యులు వచ్చినందున యింటివాళ్ళు తెల్లవార్లు నిద్రపోలేదు. పైగా ఆ రాత్రి యిక్కడికివచ్చినబంట్రోతులు తాగివున్నట్టు కనపడుతున్నది. ఈ పైన వ్రాసిన సంగతులకు నిదర్శనంగా చిన్నదివ్రాసిన వుత్తరాలు జతపర్చినాను. యేలాగునన్నై తే నేమి యీపని మేముచేయించినట్టు యింటివాళ్ళు అనుకో కుండా వాళ్ళకు విరోధిగా వున్నటువంటిన్నీ కాకినాడనుంచి వుత్తరం వ్రాసినటువంటిన్నీ మనుష్యుడు తనవుత్తరపుసంగతులు నిజంగావున్నట్టు యే ర్పడేనిమిత్తం ఆదివారంనాటిరాత్రి యెవరో మనుష్యులచేత అల్లరిచేయించినట్టు అనుకునేలాగున చేయడమైనది. మేముమాత్రము యెవరివల్లనున్ను యిదివర్కు అనుమానింపబడలేదు. చిన్నదానికి మాకువుత్తరప్రత్యుత్తరములు జరుగుతూ వున్నవి. చీకటిరాత్రిళ్ళుగాచూచి ఒక మాసంరోజులు పోయినపిమ్మట మా హూర్తం యేర్పర్చి ఒకమనిషిని మీరు నాయొద్దకు పంపినయెడల చిన్నదా న్ని పంపగలనని తోచుచున్నది. నాకు వీలైనప్పుడు పంపినపక్షమున ముహూ ర్తంకుదిరేవరకూ చిన్నదాన్ని దాచగలరా? ఒకవేళ పట్టుపడినయెడల యు క్తమయిన వయస్సు వచ్చినట్టు స్థిరపరచ గలుగుదురా? వ్రాయించవలెను. కోదండ్రామయ్య వగైరాలను చివాట్లు పెట్టుకోరుతాను. ఆచిన్నదానికి యి వ్వవలసిన వుత్తరములు యేమైనా వున్నయెడల అసంగతి నాతో చెపితే నేను Medium ద్వారా అందచేతును. వీళ్ళు గుమ్మంలో పారవేసినవుత్తరములు చిన్నదానికి చిక్కినవి. ఆవుత్తరములు 1-2రోజులలోనే సంగహించి తమ తావుకు పంపించుచున్నాను. యీచిన్నదిగాక 4గురు చిన్నవాళ్ళువున్నారు. వాళ్ళుకూడా నింపాదిమీద సందర్భించగలరని తోచుచున్నది....."

ఈప్రయాణమునకు లక్ష్మీనరసింహముగారి పరిజనుఁడు పట్టాభి రామ స్వామిగారిచ్చిన యీక్రింది లెక్కప్రకారము ముప్పదిమూడు రూపాయల ఆఱణాలయినవి.

జనం 1కి రు 1–12–0 ల చొ॥ 18 బోయీలకు రు 22––12––0

బంట్రోతులకు	...	...	...	4	0	0
కోదండ రామయ్యగారికి		...	...	5	0	0
కాగడా	...	...	...	0	8	0
చమురు...	...	...	...	1	2	0

అందువ్లాద మేము చేసినప్రయత్నమును చిన్న దాని పేరును సమస్తజనులకును వెల్లడి యయిపోయినవి. ఎల్లవారును ఈవివాహమునకు విఘ్నము కలుగఁజేయుటకై చేయవలసిన ప్రయత్నముల నన్నిటినిజేసిరి. అయినను మాయుత్తర ప్రత్యుత్తరముల సంగతిమాత్ర మెవ్వరికిని తెలియక రహస్యముగానే యుండినది. అందుచేత మేము మఱియొక యుపాయము నాలోచించి మావర్తన మెవ్వరికిని భేద్యముకాకుండునట్లు గోప్యముగా నిర్వహించి పరమ నిపుణుఁడును మాకు పరమవిశ్వాసియునయి మాముద్రాశాలలో పనిలోనుండిన మునిసామిని వెద్దాపురమునకుఁ బంపితిమి. ఆతఁడెవ్వరికిని ననుమానము కలుగకుండ మార్గస్థునివలె నటించి రాత్రి వారి వీధియరుగుమ్లాద నే పరుండి తన సందేశము నాచిన్న దానికి తెలిపి నేర్పుతో పనిచేసెను. అమావాస్యనాఁడు రాత్రి రెండుజాములవేళ మబ్బుపట్టి చినుకులు పడుచుండఁగా తనతండ్రికి తలనొప్పి వచ్చుటచేత నుపచారములు చేయుచున్న తల్లి మొదలైనవారి నేమఱించి లఘుశంకకుపోవు మిషమ్లాద వీధిలోనికివచ్చి యాచిన్నది మామనుష్యునితో తాను వచ్చుటకు సిద్ధముగానున్న సంగతిని తెలిపెను. అతఁడు వెంటనే యాచిన్నదానిని వెంటఁగొని బైలుదేఱి, కొంతదూరము పోయినతరువాత తానావఱకు తీసికొనిపోయిన బట్ట లాచిన్న దానికి కట్టి పురుషవేషమువేసి, పగలు చూచుకొనివచ్చిన మాఱు మూలదారిని గాఢాంధకారములో వానలో తడియుచు పరుగెత్తి, కొంతదూర మాచిన్న దానిని నడిపించియు కొంతదూర మెత్తుకొని మోచియు తెల్లవాఱునప్పటికి రెండామడలు నడచి, అక్కడ బండిచేసికొని మఱునాఁడు పగలు రెండుజాములవేళ నామెను మాయింటికిఁ జేర్చెను.

అచిన్నది యిల్లుదాటిన నాలుగైదునిమిషములకెల్లను తల్లిమొదలైనవా రామెతరలిన సంగతి కనిపెట్టి చుట్టుపట్లవెదక నారంభించిరి. ఆమె యిందు నిమిత్తమే పోయినదని వారు గ్రహించి బంధువులతోడను పొరుగువారితో డను పరుగెత్తి యన్ని దారులను వెదకి యెందునుగానక తిరిగివచ్చిరి. అప్పుడు వారందఱును న్యాయవాదులతో నాలోచించి తమ నగలెత్తుకొని పాతిపో యినదని దొంగతనపు నేరము నారోపించి యాచిన్న దానిమీఁద పోలీసుహారి వద్ద ఫిర్యాదుచేసి యామెను పట్టుకొనుటకయి యారాత్రియే వారంటు పుట్టిం చిరి. ఆవారంటు నిచ్చినది మామిత్రుఁడైన గుమ్మడిదల మనోహరముపంతులు గారే. ఆయన వారంటు పట్టుకొనిపోయెడుభటునితో ముందుగా కాకినాడకు పోయి నాలుగైదుదినము లక్కడనుండి రామకృష్ణయ్యగారి యింట్లలో దేని లోనైన నాచిన్నది దాచఁబడినదేమో విచారించి యక్కడలేదని రూఢిగా తెలిసినపిమ్మటనే రాజమహేంద్రవరమునకు పోవలసినదని చెప్పి, రహస్యముగా నాకాదినమునసె తెలియునట్లు మనుష్యునిఁబంపెను. నాకీవర్తమానము పాత శాలలో నుండఁగా మఱునాటి మధ్యాహ్నము తెలియవచ్చినది. ఆసమాచా రము తెలియఁగాఁగానే నేను సెలవుగైకొని వారంటు తప్పించుటకయి పోలీసు సూపరింటెండెంటుగారి కార్యస్థానమునకు పోఁగా, ఆయన కాకినాడకు పోయినట్టు తెలిసినది. అప్పుడింటికివచ్చి చిన్నదానిని భద్రపఱిచి, పోలీసి స్సెఎక్టరును గలిసికొని నేను మరలవచ్చుపర్యంతమును చిన్నదానిని వారంటు మీఁద పట్టుకొనకుండునట్టు దిట్టపఱిచి, వెంటనే బండిమీఁద భవళేశ్వరము పోయి పడవయెక్కి మఱునాటి మధ్యాహ్నమునకు కాకినాడచేరితిని. అ క్కడ విచారింపఁగా సూపరింటెండెంటు ఊప్పుకొటారులను పరీక్షించుట కయి పెనుగుదురు గ్రామమునకుపోయినట్టు తెలిసినది. అప్పుడు చింతమఱింత యెక్కువయయి భోజనములేని విచారమును మఱచి పెనుగుదురు పోవుటకయి ప్రయత్నించుచుండఁగా, పోలీసు సూపరింటెండెం టింతకుముందే మరల వచ్చి కాలువలోని తమ పడవలోనున్నట్టును, గంటసేపటిలో చామర్లకో

టకు పోవనున్నట్టును, వర్తమానము తెలిసినందున, ఆయెండలో పరుగెత్తుకొని పోయి సాయంకాలము నాలుగుగంటలవేళ కాలువమీఁదిపడవలో దొరగారిని సందర్శించి సంగతి విన్నపించితిని. అతఁడాచిన్న దానిని పట్టుకొనకుండ పోలీసుద్యోగస్థుల కుత్తరువు పంపెదనని చెప్పి నన్ను పంపివేసెను. ఇఁక పెండ్లికొమారుని తీసికొని పోవలసినపని యొకటిమిగిలియున్నది. అందుచేత నే నాయనవద్దనుండి తిన్నగా హిందూపాఠశాలకు పోయి యక్కడ నుపాధ్యాయుఁడుగానున్న యాతనిని కలిసికొని నావెంటరమ్మని పిలువఁగా, అతఁడీయభియోగవార్తను వినుటవలనను జనులవలని భీతివలనను కొంతజడిసి నావెంట రాకుండుటకయి కొన్ని సాకులు చెప్ప మొదలుపెట్టెను. కాని, నేనన్ని టికిని తగిన పరిహారములుచెప్పి, పాఠశాలనుండియే తిన్నఁగా నే నాతనిని పడవవద్దకు బలవంతముగా తీసికొనిపోయి నాగదిలో కూరుచుండఁ బెట్టుకొనఁగా, తన్నప్పుడు విడిచిపెట్ట వలసినదని నన్నడనేకవిధముల ప్రార్థించియు నేను పూనికను విడువనందున నామాట తీసివేయలేక నాతోవచ్చి మఱునాఁడు తెల్లవాటిన తరువాత తాను తొడుగుకొన్న యంగీయు తలగుడ్డయు నుత్తరీయమును నాగదిలో నేయుంచి గురుశంకకు పోయివచ్చెదనని నాతోచెప్పి మేడపాడు దగ్గఱ పడవదిగి వెనుకకు పాఱిపోయెను. నేనుమాత్రము నాఁడు మధ్యాహ్నము రెండుగంటలకు రాజమహేంద్రవరముచేరి, ముందుగా తంతివృత్తాంత కార్యస్థానమునకుపోయి పెండ్లికొమారుని చర్యను కాకినాడలోని లచ్చిరాజుగారు మొదలైన మిత్రులకు తంత్రీముఖమునఁదెలిపి యింటికిఁబోయి మూడవనాఁడు అపరాహ్నమయిన తరువాత మూడుగంటలకు భోజనముచేసి, అప్పుడే రామకృష్ణయ్యగారు మొదలైన మిత్రులకందఱికిని పరునిమరలఁ బంపుటను గూర్చి యుత్తరములు వ్రాసితిని. పెండ్లికొమార్తెమీఁది యభియోగమామె వివాహము చేసికొనఁబోవుచున్నదన్న ద్వేషముచేత తెచ్చినదయినట్టు కనఁబడుచున్నందున, ఆమెను పట్టుకొనవలదని పోలీసువారికి సూ్యపరింటెండెంటు వద్దనుండి వెంటనే యుత్తరువువచ్చెను. తరువాత కాకినాడకు మనుష్యులను

బంపి పెండ్లిజరగకుండఁ జేయుటకయి వివిధమాయోపాయములను పన్ని చున్న విరోధుల ప్రయత్నముల కన్నిటికిని ప్రతిక్రియలుచేసి యిదేసమయమని పెండ్లి కొమారుని బాధింపనెంచిన ఋణప్రదాతల చేతులనుండి యాతని విముక్తునిఁ జేసి పెండ్లికొమారితను జూచి మాటాడిపోవుటకయి తుదకాతనిని రాజమ హేంద్రవరమునకు మరల రప్పించితిమి. ఈతనిని ఋణవిముక్తునిఁ జేయుట కయి యప్పుడిచ్చినవి యిన్నూఱురూపాయలు. పెండ్లికొమార్తె యిల్లువిడిచిన మఱునాఁడు పెద్దాపురములోనివారు మేము యుక్తవయస్సు రానిపిల్లను సం రక్షకుల వశములోనుండి దొంగిలించుకొని పోతిమని నేరముమోపి యనుగత దండవిధాయకుని యొద్ద మామీఁద నభియోగము తెచ్చిరి. ఆదండవిధాయి యీయభియోగము వితంతువివాహ సంబంధమున వచ్చినట్లు కనఁబడుచున్న దని మండల దండవిధాయకునకుఁ దెలుపఁగా నతఁడా యభియోగమును తనయొద్దకు రప్పించుకొని విమర్శకయి సంయుక్తదండ విధాయకునియొద్దకు రాజమహేంద్రవరము పంపెను. నేను రాజకీయవైద్యుని (Doctor) మా యింటికి పిలిపించి యీయనచేత వధువును పరీక్షింపించి యీయనవలన వధువు పదునాఱేండ్లు దాటినదని నిర్ణయపత్రమును (Certificate) పుచ్చుకొంటిని. పెండ్లికొమార్తెతల్లి మొదలగు బంధువులు మాయింటికివచ్చి యేడ్చియు కేకలు వేసియు బెదరించియు బతిమాలియు బుద్ధులుచెప్పియు వాగ్దానములుచేసియు వధువును మరలఁ దీసికొనిపోవుటకయి నానావిధముల పాటుపడిరిగాని వారి ప్రయత్నములన్నియు విఫలము లైనందున వారు నిరాశులయి వెనుక మరల వలసినవారయిరి.

ఈసమయమునందు మాకు సహాయులయి యుండిన లక్ష్మీనరసింహము గారు సెలవుమీఁద బందరులోనుండిరి; గవర్రాజుగారు చెన్న పురినుండివచ్చి విశాఖపట్టణమునకు మాపనిమీఁదనే పోవలసినవారయిరి. లోకములో కష్ట ములమీఁదనే కష్టములు సంప్రాప్తములగును. ప్రథమ వివాహముచేసికొన్న గోగులపాటి శ్రీరాములు గారికిని భార్యకును సరిపడలేదనియు, తల్లి యా

చిన్న దానిని తనతోడఁ దీసికొనపోవ సిద్ధముగా నున్నదనియు, ఆపుటకయి వెంటనే సాధనము లాలోచింపవలసినదనియు, పెద్దాపురపువధువును తీసికొని వచ్చుటకయి మేము చేసిన కృషి విఫలమయిన కాలములో విశాఖపట్టణము లోనిమిత్రులయొద్దనుండి నాకు త్తరములును తంత్రీవా ర్తలును వచ్చినవి. వరుఁడు మొదటినుండియు పట్టణములోనుండి నాచేత శిక్షితుఁడయి యింగ్లీషు విద్యా భ్యాసముచేసిన నవనాగరికుఁడు; వధువు మొదటినుండియు పల్లెలలో గ్రామ్య జనులలో నుండి విద్యాగంధము లేక మోటుదేశములో పెరిగిన మృగప్రాయు రాలు. ఇట్టి యీయుభయులకును ప్రతివిషయములోను ,భిన్నాభిప్రాయము కలిగి యైకమత్యము లేకపోవుచుండఁగా నింతలో తల్లి కూతురివద్దకు వెళ్లి యామెపక్షమయి యల్లునిఁ దమకు దాసునిగాఁ జేసికొనవలెనని వివాదము లాడుటచేత తగవు లంతకంతకు హెచ్చి కాపురము చెడిపోవునంతటి దుస్థిని తికివచ్చెను. విద్యాధికుఁడైన వరునకిచ్చి వివాహముచేయుటవలన నీప్రథమ దంపతు లెంతో సుఖవంతులగుదురని నేను భావించితిని. తానొకటి తలఁచి నదైవమొకటి తలఁచును. నేను మొట్టమొదటనే యీచిన్న దానిని వివాహ మునిమి త్తమయి నావద్దకువచ్చుచుండిన యొక మోటు వానికిచ్చి వివాహము చేసియుండినపక్షమున, ఆదాంపత్యము నిజముగానే సుఖవంతమయి యుండి యుండును. విశాఖపట్టణమునుండి తంత్రీవా ర్తలు వచ్చిన సమయమునందే చెన్నపట్టణమునుండి తాము బైలుదేఱుచున్నామని గవర్రాజుగారు నాకు తంత్రీవా ర్తను బంపిరి. నేను వెంటనే కాకినాడకుఁబోయి యాయనయోడ దిగెడు దినమున వంతెనవద్ద వేచియుంటిని. ఆదినమున పొగయోడ కాకినాడ చేరుటకు మిక్కిలి యాలస్యమయినది. మధ్యాహ్నము రెండుగంటల కాయన యోడదిగి పడవలో తీరముచేరునప్పటికి, నేనొడ్డుననుండి యాయనను కలిసి కొని విశాఖపట్టణమునుండి వచ్చిన లేఖలను తంత్రీవా ర్తలనుజూపి శ్రీరా ములుగారికిని భార్యకును పొందుపఱుచుటకయి విశాఖపట్టణము వెళ్లవలసి యున్నదని చెప్పితిని. చిరకాలము భార్య మొదలయినవారిని విడిచియుండి

యిల్లెప్పుడుచూచి బంధుమిత్రాదులతో నెప్పుడు సల్లాపసౌఖ్యము ననుభవిం పఁగలుగుదునాయను నాత్రముతోనుండియు, ఆవలకు రెండుదినములనుండి భోజనము లేక క్షుధార్తుఁడై యుండియు, నామాటకు మాఱుపలుకక తాను తెచ్చినవస్తువులను నాకప్పగించి, మరల పడవనెక్కి యోడదగ్గఱ కైదు మైళ్లు సముద్రముమీఁదపోయి వచ్చినయోడలోనే విశాఖపట్టణమున కాయన వెళ్లెను. పరార్థమయి స్వసుఖత్యాగమిట్లుగదా చేయవలయును! విశాఖ పట్టణముచేరి దంపతులను సమాధాన పఱుచుటకయి తా మక్కడనుండి యెప్పటి సమాచారములప్పుడు నాకు తెలుపుచుండిరి.

ఇచ్చట పెండ్లికొమారుఁడు మామీఁద వచ్చియున్న వ్యవహారము యొక్క పర్యవసానము తేలువఱకును వివాహమును నిలుపవలసినదని నన్ను కోరుచుండెను. అంతట వరునియొక్క యన్న గారు రాజమహేంద్రవరము వచ్చి మంచిమాటలచేత నాతనిని తీసికొని పోవలెనని యెన్నో యుపాయ ములు చేసెనుగాని నాముందఱ నాతనియుపాయములు సఫలములయినవికావు. అటుతరువాత వివాహమగు వఱకును మరల పాటిపోకుండ పెండ్లికుమారునిని కంటికి రెప్పవలె నొకరు విడిచి యొకరముకాచి, 1882-వ సంవత్సరము అక్టోబరునెల 22-వ తేదిని బహు కష్టముమీఁద మూడవ వితంతు వివాహ మునుచేసి యీశ్వరానుగ్రహముచేత నిర్వహింపఁగలిగితిమి. ఈవివాహమునకు మాకు మొదటి వివాహమునకంటెను పదిరెట్లు ప్రయాస మెక్కువయయినది. మొదటివలెనే యిప్పుడును రక్షక భటులు మాయిల్లు కావలికావవలసివచ్చెను. విశేషవ్యయముచేసి యీ వివాహమును మొదటి దానికంటెను నధికవైభవ ముతో జరపితిమి. అంతధనవ్యయముచేసినను, ఇంతమంది రక్షక భటులు కావలికాచినను, ఊరేగింపు ఉత్సవసమయమునం దాయుధపాణులయి యీ రక్షక భటులు పల్లకిచుట్టును నిండియున్నను దుష్టులు కొందఱు పెండ్లిపల్లకి మీఁద రాళ్లువిసరిరి. పిమ్మట మాప్రతిపక్షులు తెచ్చిన యభియోగము విమర్శ మీఁద డిసెంబరునెలలో కొట్టుపడిపోయినది. విమర్శనసమయమునందు పెండ్లి

కొమారితతండ్రి మాకావఱకు వ్రాసియిచ్చిన యుత్తరమును జూపఁగా, తన్ను గదిలోపెట్టి కొట్టెదమని బెదరించి యాయుత్తరమును బలవంతముగా వ్రాయించి పుచ్చుకొంటిమని చెప్పెను. అభియోగము కొట్టుపడిపోయిన తరువాత నతఁడు మాయింటికివచ్చి క్షమార్పణముచేసి, యీవ్యవహారము నిమిత్తమయి రాజమహేంద్రవరములో నుండవలసివచ్చుటచేత తనకు పదిరూపాయలప్పయ్యెనని చెప్పఁగా నేనాపదిరూపాయలు నిచ్చివేసితిని. వివాహనిర్వర్తన విషయమయిన యేర్పాటులుచేసిన మిత్రులు మొదటి వివాహమునకు వలెనే భోగముమేళమును కుదిర్చి నాకు తెలియకుండ ముందుగా రెండురూపాయలిచ్చిరికాని యీవివాహకార్యనిర్వహణమంతయు పూర్ణముగా నాచేతిలోనే యున్నందున ఉత్సేగింపు సమయమునందు సహితము భోగముమేళము లేకుండఁజేసితిని. ఈ వివాహముతోనే ప్రతిపక్షులగర్వము సగమడఁగెను గాని తరువాత జరిగిన నాలవ వివాహములో వారికి పూర్ణముగా గర్వభంగమయినది. ఈవివాహవార్తను మిత్రులకును పత్రికలకును తంత్రీముఖమునఁ దెలుపుట కయి నేను పెండ్లినాటిరాత్రి 16 రూపాయలు వ్యయపఱిచితిని. ఈశుభవార్తతెలియఁగానే 24-వ తేదిని గవర్నరాజాగారి విశాఖపట్టణము నుండి నాకిట్లు వ్రాసిరి.—

"ప్రియమిత్రుఁడా!

ప్రార్థించుచున్నాను. నాహృదయపూర్వకములైన సన్నాహాభినందనముల సంగీకరింపుఁడు. చక్కగా చేయఁబడినది! ఈశ్వరునకు వందనములు. నాసంతోషమనిర్వాచ్యమైనదిగానున్నది. ఓర్పు సమస్తకష్టములను గట్టెక్కించునుగదా! కొందఱు మిత్రులు నిరాశనుపొందిరి. వారు మఱివివాహములు జరగవని తలఁచిరి. వారికముందు వివాహములు జరగుట యసాధ్యమని భావించిరి. వారికందఱికిని మీరిప్పుడాశాభంగము ననుకూలముగా కలిగించినారు. సంస్కారప్రియులని చెప్పఁబడువారియొక్క నిష్కాపట్యమును పరీక్షించుటకయి మఱియొక శోధనవచ్చినది. ఈయవకాశమువలని

లాభమును పొందుటికయి మీరు తప్పిపోరని కోరుచున్నాను. అథమ మందఁ తిని తాంబూలములకైనను పిలువుఁడు. వారిని మీరీవఱకే పిలిచియుండనిపక్షమున, వివాహానంతరమునకైనను చేయవేఁడుచున్నాను. పయియాదివారమున నిర్ణయింపుఁడు. మనబలమును మరల కుదురుపఱుచుటకు మనశక్తిలో నున్న సమస్త సాధనములను మనము ప్రయోగించి చూడవలెను. మనము సంగీత సభను పెట్టవలెను. ఆదివారమునాఁడుగాని యంతకుముందుగాని యీశ్వరేచ్ఛ యున్నయెడల నేను మీతోనుండెదను. పయి బుధవారము నాఁడిక్కడికొక పొగయోడ వచ్చునని నే ననుకొనెదను. ఆదినమున కాకపోయినను గురువారము నాఁడది యిక్కడనుండును. సర్వదయాళుఁడైన యీశ్వరుఁడు మీప్రయత్నములకు జయముకలిగించునుగాక! ఏదివ్యతిరేకముగానున్నను, ఈపక్షమీశ్వరునిచేత నంగీకరింపఁబడిన పక్షమున విజయమునొందునని మనము దృఢముగా నమ్మియుండవచ్చును." *

---

* "Vizagapatam, 23rd October 1882.

Dear Friend,

Pray, accept my most sincere and warm congratulations. Well done! Thank God! My joy is inexpressible. You see patience surmounts all difficulties. Some friends dispaired. They thought no more marriages would take place. They thought it was impossible to perform any more marriages. Now you have agreeably disappointed all those. Here is another trial to test the sincerety of the so-called sympathisers. I hope you will not fail to make the most of this opportunity. Invite all for betalnut at least. If you *have not invited them already* pray do so after the marriage. Let next Sunday be the day. You see we must try all the means in our power to recruit our strength. You must have a singing party. On or before next Sunday I shall be with you God willing. A steamer is due here next Wednesday I suppose. If not she will be here on Thursday. May the All-Merciful God crown your efforts with success! We may rest assured in spite of anything that if the cause is approved by God, it will succeed."

ఈవివాహమయినతరువాత అక్టోబరు 24-వ తేదిని కలకత్తానుండి యీశ్వరచంద్రవిద్యాసాగరులవా రిట్లువ్రాసిరి.

"దేశముయొక్క మీభాగములో మూడవ బ్రాహ్మణ వితంతువు యొక్క వివాహనిర్వహణమును గూర్చిన సమాచారమునకై నేను మీ కెంతయు నుపకార స్మృతి కలవాఁడనై యున్నాను. ఇక్కడి వితంతు వివాహ విహితులు ఈశుభవర్తమానమువలన మిక్కిలి సంతోషమునుపొందియున్నారు. అదృష్టహీనలైన దుఃఖభాగినుల పక్షమున మీయొక్క పరోపకార ప్రయత్నములకు నిరంతరవిజయము కలుగునుగాక యనుట

మీసుహృదుఁడైన యీశ్వర చంద్రశర్మయొక్క సమాహిత ప్రార్థన." *

కలకత్తానుండి యీశ్వర చంద్ర విద్యాసాగరులవారును, బొంబాయినుండి మహాదేవగోవిందరానెడిగారును, నాతోడనప్పుడప్పుడుత్తరప్రత్యుత్తరములను జరుపుచు శాస్త్రవిచార విషయమున నానందేహములను దీర్చుచు నాకెంతో సాయముచేయుచుండెడివారు.

ఈవఱకు జరగిన వివాహములు మూఁడును లౌక్యులుగానుండు నియోగి బ్రాహ్మణులలోను మాధ్వబ్రాహ్మణులలోను జరగినవి. వైగికులలో మాత్ర మింతవఱకు జరగనందున వారది గొప్పప్రతిష్ఠగాఁ జెప్పుకొనుచు తమవారిలో

---

* "Calcutta, 24th October, 82.

My dear sir, I am very much obliged to you for the information respecting the celebration of marriage of the third Brahmana Widow in your part of the country. The friends of the marriage of Hindu widows here have been exceedingly delighted by this happy news.

May uniform success attend your benevolent exertions on behalf of the unhappy sufferers is the earnest prayer of

K. VIRESALINGAM ESQ., Rajahmandry.

Yours sincerely, ISWARA CHANDRA SARMA.'

నట్టి వివాహములు చేయించుట యసాధ్యమని దంభములు పలుకుచువచ్చిరి. కాకినాడలో నుత్తమవైదికకుటుంబమునందు జననమొంది చదువుకొన్న యొక బాలవితంతువుండెను. వెంకటప్పయ్యగారు వెనుకమాటాడినది యీచిన్న దాని యన్న గారితోనే. ఈచిన్నది వివాహములు జరగుచుండుట విని తానుగూడ వివాహముచేసికోవలెనని మనస్సులో నెంతో యభిలాషపడుచుండెను. ఆ చిన్నదాని యింటియెదుట నున్న యింటిలో తంజాపూరి చెలపతిరావుగారను నొక పెద్దమనుష్యుడు కాపురముండెను. ఆయనకు మండలకర్గ్రాహికార్య స్థానములో లేఖకోద్యోగము. ఆయన వితంతు వివాహములయందు విశేషాభి మానముకలవాడగుటచే జాలిపడి యాచిన్నది యొంటిగా తమయింటికివచ్చి నప్పుడు వివాహవిషయమైన ప్రసంగము తీసికొనిరాగా నామె తనయభీష్ట మును దెలియబఱిచెను. ఆచిన్నదాని విషయమై పనిచేయవలెనని యీయనచే మేమును గోరితిమి. ఆయన యావఱకే తాను పనిచేయుచున్నట్టు చెప్పి మా ప్రార్థన నంగీకరించెను. ఆచిన్నదియొకనాటి ప్రాతఃకాలమునం దొంటిగా నున్నప్పుడాయనను కలిసికొని, ఆరాత్రి పెండ్లివారు తమవీధినుండి యూరేగు నప్పుడు తనకీవలకు వచ్చుటకవకాశముకలుగుననియు, అప్పుడు తన్ను తీసికొని పోవునట్లేర్పాటు చేసినపక్షమున రాజమహేంద్రవరము వెళ్లుదుననియు, చెప్పెను. ఆయన యట్లే చేసెదనని చెప్పి యప్పుడే మూడవ వివాహముచేసి కొన్న మామిత్రునితోఁగలిసికొని పల్లకినిబోయీలను సిద్ధముచేసి, చీఁకటిపడ్డ తరువాత పల్లకినొక సంకేతస్థలమునందుంచునట్లేర్పాటుచేసి, చిన్నదానిని పల్లకి వద్దకు తీసికొని పోవనియమించిన మనుష్యునినిముందుగా నాచిన్నదానికి చూ పెను. ఆరాత్రి తొమ్మిదిగంటల కొకచోట నద్భుతమైన గారడివిద్య (Magic) చూపఁబడునని ప్రకటనపత్రికలురాఁగా, చెలపతిరావుగారు దానిని పొగడి ప్రోత్సాహపఱిచి యాచిన్నదానియన్నను మేనమామలను దానినిపోయి చూ చుట కొడఁబఱిచెను. ఆయన తాను ముందుగా భోజనముచేసి వారియింటికిఁ బోయి తొందరపెట్టి యెనిమిదిగంటలకే భోజనముచేయించి వారిని తనవెంటఁ

గొని గారిడీవిద్య ప్రదర్శించు స్థలమునకుఁబోయెను. నాటివివాహము శ్రీవైడా రామకృష్ణయ్యగారి యింటనే. సుమారు రాత్రి పదిగంటలవేళ పెండ్లియూరేగింపు వారియింటిముందునుండి సాగెను. నిశ్చయమింపఁబడిన మనుష్యుఁడును పెండ్లిపల్లకితో నూరేగింపునకు ముందే నడుచుచుండెను. పల్లకియు సంకేతస్థలమున సిద్ధముగా నుంచఁబడెను. పెండ్లిపల్లకి తమయింటిముందుకు రాఁగానే లోపలి వారు గుమ్మముముందఱ నిలుచుండి వేశ్యలనృత్యగానములను చూచుచుండఁగా, ఆచిన్నది సందడిలో వెలుపలికివచ్చి తనరాకకయి యెదురుచూచుచుండిన మనుష్యునివెంట నడిచి పల్లకిలోఁగూరుచుండెను. తత్క్షణమే పల్లకిమోచువా రాచిన్నదానినిగొని బైలుదేఱిరి. తెల్లవాఱునప్పటికాకస్మికముగా పల్లకివచ్చి మాగుమ్మములోడిగఁగా మేమాచిన్నదానిని లోపలికి తీసికొనిపోయి భద్రముగా నుంచితిమి. చిన్నది కాకినాడ విడువఁగానే తృతీయవివాహవరుఁడైన రామారావుగారు నాకు తంత్రీవార్తను పంపిరి. పెండ్లిపల్లకి తమ గుమ్మము దాటి దూరముగా పోయినతరువాత నా చిన్నదాని తల్లి మొదలయినవారు లోపలికిఁబోయి చిన్నది కనఁబడకపోఁగా పేరుపెట్టిపిలిచి యిందునందువెదకి తొందర పడసాగిరి. కొంతసేపటికి మగవారు గారిడివిద్యనుచూచి యింటికి వచ్చి స్త్రీలవలన జరగినసంగతివిని యాచిన్నది రాజమహేంద్రవరమే పోయినదని నిశ్చయించిరి. ఆచిన్నదాని యన్న గారును మేనమామలును కొందఱు బంధువులును లౌకోద్యోగములలోనుండి ప్రబలులుగానున్నవారు; పినతండ్రులు మొదలైనవారు కొందఱు యజ్ఞాదిక్రతువులుచేసి పండితులనిపించుకొనుచున్న శిష్టసంప్రదాయములోని వారుగానున్నారు. ఆచిన్నదాని మేనమామలారాత్రియే రాజమహేంద్రవరములో తహశీల్దారుగానున్న తమ బంధువైన తణికెళ్ళ జగన్నాథముగారికిని పోలీసువారికిని తంత్రీవార్తలు పంపిరికాని వారెవ్వరును జోక్యము కలిగించుకొనక యూరకుండిరి. మఱునాఁడు పడవమీఁద బైలుదేఱి చిన్నదానియన్నయు తల్లియు మేనమామలలో నొకరును రాజమహేంద్రవరమునకు వచ్చి బంధువులయింటదిగి మూడవనాటి మధ్యాహ్నము మాయింటికివచ్చిరి. నిన్నదానితల్లి యింతసేపు రోదనముచేసి

కొమారితను తమవెంటగమ్మని బహువిధముల బతిమాలుకొనెనుగాని చిన్నది వారికోరిక చెల్లింపక స్థిరచిత్తురాలయి నిరాకరించెను. అన్నగారేమియు మాటాడక తలవంచుకొని నిలుచుండెను. మేనమామ నన్ను చాటునకుపిలిచి మంచివరుని విచారించి వివాహము చేయవలసినదని చెప్పి, అంతమూర్ఖముగా నిరాకరించుచున్న దానితో సిగ్గులేక యేలమాటాడెదవని యప్పగారిపైని కేకలువేసి, యప్పను మేనల్లునిని వెంటఁగొని మాయిల్లు వెడలిపోయెను. ఈ చిన్నదానికి వివాహముచేయ నుద్దేశించి యామె యన్నగారావఱకు నాతో ననేకపర్యాయములు మాటాడి యుత్తరములువ్రాసిన వాఁడేయైనను, బహిష్కారపత్రికలు వచ్చినతరువాత జడిసి వెనుకతీసి తాను కార్యముచేయుటకు సాహసింప లేక పోయెను. పులవర్తి శేషయ్యయను నొకవైదికవిద్యార్థియుండెను. అతఁడా సంవత్సరము సర్వకలాశాలాప్రవేశపరీక్షకు పోయియుండెనుగాని ఫలితమింకను తెలియలేదు. అతఁడు పరీక్షానంతరమున నన్నగారియొద్దకు గ్రామాంతరము పోయియుండఁగా మనుష్యునిబంపి యాతనిని పిలిపించి యీచిన్నదాని నాతనికి 1883-వ సంవత్సరము జనవరినెల 8-వ తేదిని వివాహముచేసితిమి. ఈ వివాహమునాటికి లక్ష్మీనరసింహముగారు బందరునుండి తిరిగి వచ్చినవారయి సహాయులయిరి. ఈవరుఁడు శుద్ధశ్రోత్రియవంశమునందు పుట్టి వైదికవృత్తి యందున్న యన్నలను తండ్రినికలఁవాఁడు. దేశాభిమానము కలవారయి యిట్టి ప్రజాక్షేమ కరములైనకార్యములయం దుత్సాహముకలిగి సర్వవిధముల నాకు సహాయులుగానుండిన విద్యార్థులలో నితఁడొకఁడు; తరువాత పదవవితంతు వివాహముచేసికొన్న నల్లగొండ కోదండరామయ్యగారింకొకఁడు. ఇటువంటి విద్యార్థుల కనేకులకు పాఠశాల జీతములు మొదలయినవిచ్చి యనేకవిధములఁ సాయము చేయుచుండెడివాఁడను. ఈ యిరువురను తల్లిదండ్రులు స్వజాతి కన్యలను కుదిర్చి వివాహములుచేయఁ బ్రయత్నించినప్పుడు చేసికోక నిరాకరించిన ధైర్యశాలులు. ఇట్టివారనేకులుండిరికాని వారిలో నెవ్వరును తరువాత వితంతువివాహములను చేసికొన్నవారు కాక పోవుటచేత వారినామము లిందుదాహరించుట యనావశ్యకము. ఆకాలమునందు విద్యార్థులు మాకుచేసిన

సాయమును నేనెన్నటికి మఱవఁజాలను. ఈవిద్యార్థులలో కొందఱు లోకోప కార కార్యార్థమయి యగ్ని హోత్రములో దూకుమన్నను దూకుటకు వెనుకతీయని వారుండిరి; వా రేయర్ధరాత్రమున నెంతదూరమునన్ను యేగ్రామమునకుఁ బోయి యెవ్వరితోమాటాడి యేకార్యమును చేసికొని రమ్మన్నను మాఱు మాటాడక చెప్పినట్లు చేసికొనివచ్చుచుండిరి. ఇటువంటివారి తోడ్పాటువల ననే మేమశేక కార్యములు నిర్విఘ్నముగా నిర్వహింపఁగలిగితిమి. ఇట్లుకష్ట ముమీఁద నిర్వహింపఁబడిన యీరెండువివాహములకు నత్యాశ్చర్యపడి పైడా రామకృష్ణయ్యగారు మొదలైనమిత్రులు మాకనేకాభినందన పత్రికలనుబంపిరి. రామకృష్ణయ్యగారి యభినందనలేఖలలో నొకదానినుండి కొన్ని పంక్తులిచ్చట నుదాహరించుచున్నాను.—"ఈయభినందనపంక్తులనుమీకు రాత్రి 11 గంటలకు వ్రాయుచున్నాను.....(చిన్న మనుష్యులైన) మీరును గవర్రాజు గారును మనయద్భుత సాహసికమిత్రుఁడైన బీ. యే, బీ. య. ల్. లక్ష్మీనరసిం హముగారి సాహాయ్యమను డాలుతో ప్రవాహమునకు విరోధముగా పోరా డుచు బ్రహ్మాండమైన పనిలో విజయమొందినారు. దేవునకు వందనములు. దేవుఁడు మీకందఱకు తోడుపడును. నాహృదయవాంఛలకొన్నిటితో మీ కొఱకీలేఖవ్రాసితిని. ఓవీరేశలింగముగారూ! మీపేరును స్థాపించి యీప్ర పంచములో ముందుకు దానిని శాశ్వతము చేసియున్నారు. దేవుఁడు మీకు మంచి యారోగ్యమునియ్య ప్రార్థించుచున్నాను."*

---

* "I am writing you these congratulating lines at 11 O' clock in the *Night*. * * * *

You and Gavarrazu Garu (the *little* men) have succeeded a monstrous| thing fighting against the current with the aid of the shield of our admirably bold friend B.A. B.L. A, Lakshminarasimham Garu. Thank God. God will help you all. With a few of my heart's wishes, I wrote this note for you, You Veerasalingam Garu, you have established your name and immortalized it in this world to come. Pray God give you good health."

ఈనాలవవివాహమయినపిమ్మట ప్రతిపక్షులు తమప్రయత్నములవలన కార్యము లేదని తెలిసికొని నిరుత్సాహులయి ప్రత్యక్షముగా బాధించుటకును కార్యవిఘాతముచేయ పాటుపడుటకును మానుకొని యుపేక్షాపరులు కాసాగిరి. ఆవఱకు వీరు నాప్రాణములకు సహిత మెగ్గ తలఁచిరి. పిండిబొమ్మలు చేసి వాని కేళ్ళలో ముళ్లుగ్రుచ్చి పసుపుతోను పిండితోను మ్రుగ్గులు పెట్టి రాత్రులు మా వీధి గుమ్మముముందు పెట్టుచుండిరి. వీధిలో చేసిన యీప్రయోగముల వలన ప్రయోజనము కలుగకపోఁగా రాత్రులు నిచ్చెనలువేసికొని మాదొడ్డిలోనికే దుమికివచ్చి దొడ్డిలోనున్న డానిమ్మచెట్టునకే యీపిండిబొమ్మలను కొబ్బరి కాయ ముక్కలను కట్టఁదొడఁగిరి. తెల్లవాటినతరువాత మాముద్రాయంత్ర ములోని పనివాండ్రా కొబ్బరిముక్కలను తినుచువచ్చిరి. శత్రువు లెన్నిమా రణ కర్మలుచేసినను భగవదనుగ్రహమువలన నేను సిగపువ్వువాడక యథాప్ర కారముగానే తిరుగుచుంటిని. నాకును గవర్రాజుగారికిని బాల్య మిత్రుఁడ యిన గాడేపల్లి సుబ్బయ్యగారు కొన్నిమాసములక్రిందట నన్ను చూచుటకయి మాతోటకు వచ్చినప్పుడు వెనుకటి సంగతులు ముచ్చటించుచు పగలు సహి తము నేనొంటిగా వీధిలోనికిపోయి మసలినప్పుడు నేను తిరిగి యింటికివచ్చు వఱకును నాకేమియపాయము సంభవించెనోయని భయపడు చుండెడివారమని చెప్పిరి.

బాలవితంతువులతోను వితంతువుల సంరక్షకులతోను మాటాడి వారిని ప్రోత్సాహపఱిచి సంస్కార వ్యాపనముచేయు నిమిత్తమయి నెల కెనిమిది రూపాయలు జీతమేర్పఱిచి సంపర వెంకన్న గారిని నియమించితినని చెప్పితిని గదా! ఆయన యావితంతువుతో మాటాడితిననియు, ఆవితంతువుతో మాటాడితిననియు, ఈ సంరక్షకుని ప్రోత్సాహ పఱిచి యొప్పించితిననియు, ఆసంరక్షకుని ప్రోత్సాహపఱిచి యొప్పించితిననియు, చెప్పుచు అక్టోబరు నెలనుండి నావద్ద మూడునెలలుజీతము పుచ్చుకొనెను. ఆవితంతువుమాట యీ వితంతువుమాట యటుండఁగా పదునెనిమిదేండ్ల ప్రాయముగల యీయనకూతు

ైన తనయింటి వితంతువే నాలవ నెలలో మాయింటికి పరుగెత్తుకొనివచ్చి తనకు పతిభిక్ష పెట్టుమని నన్ను వేఁడుకొనెను. తండ్రియైన సంపర వేంకన్న గారు కొమారిత వెంటనే మాయింటికి పరుగెత్తుకొనివచ్చి విలపించుచు, మరల తన కొమారితను తనవెంటఁ బంపి వేయవలసినదనియు తనకు వంటచేసి పెట్టుటకు వేఱొ దిక్కులేదనియు నన్ను వేఁడుకొనెను. వంటచేసి పెట్టుటకు వేఱొక పనికత్తైనను కుదుర్చుకోవలసినదనియు లేకపోయినయెడల నుద్యోగములో నున్న కొడుకువద్దను కోడలివద్దను నుండవలసినదనియు హితముచెప్పి పనినుండి తొలఁగించి కొమారితను మాయింటనే యుంచుకొని యాయన నొక్కనిని మాత్రమే పంపివేసితిని. ముంజులూరి వెంకట్రామయ్యగారు ప్రాయశ్చిత్తము చేసికొని కుటుంబసహితముగా వెడలిపోవునప్పు డిరువదియేండ్లవయస్సుగల తన తమ్ముని మాయింట దిగవిడిచిపోయిరి. నేనాతనిని మామద్రాసుకార్యాలయములో నక్షరములుకూర్చుపనిలోఁ బెట్టి నెలకాఱురూపాయ లిచ్చుచుంటిని. గోపాలమను పేరుగలయాతఁడు తనకు వివాహము చేయవలసినదని పలుమాఱు నన్ను తొందర పెట్టుచుండెను. అతని కెనిమిదిరూపాయలు జీతముచేసి, నాలుగవ వివాహమయిన యిరువదియేడు దినములకనఁగా 1883-వ సంవత్సరము జనవరి నెల 30-వ తేదిని క్రొత్తగావచ్చిన వితంతువు నాతనికి పెండ్లిచేసితిని. ఆసంవత్సరము గోదావరి పుష్కరసంవత్సరము. ఆవఱకు తలవెండ్రుకలున్న బాల వితంతువులను సంరక్షకులు రాజమహేంద్రవరము తీసికొనివచ్చి గోదావరీ తీరమున శిరోజములు తీయించి విరూపిణులను జేయుదురు. ఆయాచారమును బట్టి పదునేడేండ్ల యీడుగల యొకవైదిక వితంతువును తల్లియు నన్న గారును రాజమహేంద్రవరమునకు తీసికొనివచ్చి గోదావరియొడ్డుననున్న సత్రములోదిగి యుండిరి. ఇఁక తెల్లవాటిన శిరోజములు తీయింతురనఁగా నారాత్రి యెట్లో యాచిన్నది తనవారి నేమఱించి తప్పించుకొనివచ్చి నన్ను శరణుఁజొచ్చెను. పూర్వభర్తయుపాధ్యాయోద్యోగములో నుండినవాఁడే యయినను, తన ప్రస్తుతావస్థనుబట్టి తానెంత బీదవాఁడుగానుండిన వానినైనను వివాహము చేసికొన

నంసిద్ధురాలనయి యున్న దాననని యాచిన్నది నన్ను దీనముగా వేఁడుకొనెను. మా ప్రాతపురోహితుఁడైన రామసోమయాజులు ప్రాయశ్చిత్తము చేయించుకొని పాటిపోఁగా, విధురుఁడైన చెఱుకూరి నారాయణమూర్తియను నతని పురోహితునిగా నేర్పఱుచుకొంటిమి. అతఁడు తిన్న గా మంత్రములు వచ్చిన వాఁడు కాకపోయినను మేమతనితోడనే గడపుకొనుచుంటిమి. ఆరినమున 28 సంవత్సరముల ప్రాయముగల యాతనిమేనల్లుఁడొకఁడు అమలాపురము నుండి రాజమహేంద్రవరము మీఁదుగా కాకినాడకుపోవుచు మేనమామనుచూడఁబోయెను. మేనమామ మేనల్లుని వితంతువివాహము చేసికొమ్మని ప్రోత్సాహపఱుపఁగా నతఁడందునకంగీకరించెను. క్రొత్తగా నొకవితంతువు వచ్చినదని విని మాపురోహితుఁడామెను తానైనను వివాహముచేసికోవచ్చుననియు, తనకు సహాయుఁడుగానుండునుగాన మేనల్లునికైనను వివాహము చేయవచ్చుననియు ఆలోచించి తన మేనల్లుని వెంటఁబెట్టుకొని మధ్యాహ్నము నావద్దకువచ్చి తనయభిమతమును దెలుపఁగా, నేనాచిన్న దానికి వారి నిరువురనుజూపి, యితఁడు పురోహితుఁడు రెండవ యతఁడు వంటబ్రాహ్మణుఁడు వీరిలో నెవ్వరినైన పెండ్లిచేసికొనుట కిష్టమున్న దాయని యడిగితిని. పడుచు వాఁడైనందున రెండవ యతనినే వివాహము చేసికొనెదనని యామెచెప్పెను. నేను వెంటనే శతమానములుచేయించి యాక్షణమే వారికి వివాహముచేసితిని. వివాహమాడిన యతని పేరు చేబోలు వెంకయ్య. ఆఱవదియైన యీవివాహము 1888-వ సంవత్సరము మార్చి నెల 13-వ తేదిని నడచినది. వసుఁడావఱకు అమలాపురములో న్యాయవాదిగానున్న పేరివిస్సయ్యగారివద్ద వంటబ్రాహ్మణుఁడుగా నుండెను. ఆన్యాయవాది స్థలనిధిసంఘములో సభికుఁడుగానుండి రెండుదినములలో కాకినాడలో జరగఁబోయెడు సభకు తాను వెళ్లునప్పటికి వంటచేసి సిద్ధముగానుంచుటకయి యొకదినము ముందుగా తనబ్రాహ్మణునిఁ బంపెను. ఆబ్రాహ్మణుఁడు నాటియుదయమున పగలు పదిగంటలకు రాజమహేంద్రవరములో పడవదిగి మేనమామను చూచి సాయంకాలము కాకినాడపడవకు పోవలెనని

తలఁచుకొని వచ్చెనుగాని యింతలో కళ్యాముతోసికొని వచ్చినందున గోదా వరీక్షేత్ర మహిమనుబట్టి బ్రహ్మచారిగా వచ్చినవాఁడు గృహస్థుఁడుగా మా ఱుట తటస్థించెను. విస్సయ్యగారు కాకినాడ మఱునాఁడుచేరి యింట వంట ప్రయత్నము లేకపోఁగా మా వంట బ్రాహ్మణుఁడు కాలేదాయని యచ్చటి వారిని విచారించెను. వారు గతరాత్రియే రాజమహేంద్రవరములో మిశ్రబ్రాహ్మణుని పెండ్లియైనదని చెప్పఁగా నద్భుతపడి, సభముగిసి స్వగ్రామమునకుఁ బోవునప్పుడు మాయింటికివచ్చి నన్నుచూచి వధూవరుల నాశీర్వదించిపోయెను. అయిదవ వివాహమునకు వంటబ్రాహ్మణుఁడు లేచిపోఁగా నాభార్యయే గోదావరినుండి నీళ్లు మోచుకొనివచ్చి వంట మొదలైన పనులెల్లను స్వయముగా చేసియెంతోకష్టపడవలసినదయ్యెను. ఈకార్యములయందు నావలెనే నాభార్యయు బద్ధాదరముకలదయి సర్వకష్టములను సంతోషపూర్వకముగా సహించి నన్ననుసరించుచు సహధర్మచారిణి యన్న పేరన్వర్థము చేయుచుండెను. నా భార్యయొక్కయానుకూల్యమే లేక యుండినయెడల నేనిన్ని కార్యములను నిరంతరాయముగా నిర్వహింప లేక యుందునేమో! ఈవివాహము వంటలు మొదలైనవి చేయఁగలిగిన శ్రోత్రియబ్రాహ్మణునకే చేసి వంటబ్రాహ్మణుల వలని బెదరింపులను తప్పించుకోఁగలిగితిమి. బ్రాహ్మణులలో వివాహములు తఱుచుగా జరగుచుండుటవినియొక వైశ్యవితంతువు తనకొమార్తెయైన పదేండ్ల యీడుగల బాలవితంతువును దీసికొనివచ్చి పరిణయము చేయవలసినదని నా పాదములమీఁదఁ బడవైచెను. వివాహము చేసికొనెదనని యావఱకే నావద్ద తిరుగుచున్న యిరువదియేండ్ల యీడుగల బోడా శ్రీరాము లనుకోమటిచిన్న వానికిచ్చి యాచిన్న దానిని 1883-వ సంవత్సరము ఏప్రిల్ నెల 11-వ తేదిని వివాహముచేసితిని. ఏడవదియైన యిదియే మొదటివైశ్య వితంతువివాహము. మూడవదియైనమాధ్వ వివాహము జరగినప్పుడు పల్లకిచుట్టును రక్షకభటులు కావలి యున్నను రాళ్ళురువ్విన కాలము పోయి, ఏడవదియైన యీకోమటి వివాహము జరుగునప్పటికి ఒక్కవిద్యార్థుల యొక్క సాయముతక్క రక్షకభటుల

యొక్క సాహాయ్యమక్కఅలేకయే దంపతులను రాత్రివేళ వీధులగుండ నిర్భయముగా నూరేగింపఁగలిగిన కాలమువచ్చినది.

ఈ ప్రకారముగా నెలకును రెండేసి నెలలకును రాజమహేంద్రవరములో వెంబడి వెంబడిగా వివాహములు జరగుచుండుటచూచి, చెన్న పురములోనిమామిత్రులు పల్లె చెంచలరావు పంతులుగారును దివాక బహుభూతు రఘునాథరావుగారును వివాహము లెల్ల రాజధానిలో నొకమూల నున్న రాజమహేంద్రవరములో జరగుటకంటె కొన్నిమైనను రాజధానిలోనే జరగుటయధికాభ్యర్థనీయమగుటచేత నొకటి రెండు వివాహములను చెన్న పట్టణములో జరప వలసినదని నన్నును రామకృష్ణయ్యగారిని కోరిరి. నేను వారి యాజ్ఞను శిరసావహించి వారి యభీష్టమును చెల్లించుటకు కృతనిశ్చయుఁడనై సాధ్యమైనయెడల నొక రిద్దఱు వధూవరులను సమకూర్చి చెన్న పట్టణములో వివాహము చేయుటకు ప్రయత్నించెదనని వారిపేర వ్రాసితిని. రాజమహేంద్రవరములోని బ్రాహ్మణవిద్యార్థి యొకఁడు క్రొత్తగా పెండ్లి చేసికొని కాలధర్మము నొందెను. ఆతని యప్పగారు మాయింటి సమీపమునసే కాపుర ముండి యప్పుడప్పుడు మాయింటికి వచ్చుచుండెను. ఆమె నొకసారి మీ తమ్మునిభార్య యొక్కఁడనున్నదని యడుగఁగా గుంటూరు మండలములోని యొకపల్లె యందున్నదనిచెప్పి, తనమఱదలుమాత్రమే కాక మఱదలి చెల్లెలు సహితము విధవయయ్యెనని చెప్పెను. వారికి వివాహముచేయింపఁగా దాయని వేనడుగఁగా తనకు ప్రయాణవ్యయములను కొంత బహుమానమును ఇచ్చెదు పక్షమున పిల్లల తల్లితో మాటాడి యామె నిచ్చటికి తీసికొనివచ్చెదనని చెప్పెను. నేనందున కంగీకరించి దారిబత్తెమున కియ్యఁగా నామె నాతో చెప్పినట్లు తల్లిని గొనివచ్చెను. తల్లితో మాటాడి యామె యంగీకారమును బడసి యామెను మరల గుంటూరు సమీపమునసున్న వల్లూరికి పంపి యిద్దఱు వితంతు కన్యలను బిలిపించితిని. రెండుసారులు వెళ్లి నందుకును తల్లి వారిని వెంటఁబెట్టుకొనివచ్చి నందుకును నలువది రూపాయలయినవి. వితంతువులను

తీసికొనివచ్చుటకయి ప్రయాసపడిన యామెకు దారిబత్తెముతోడ కూడ నలు
వది రూపాయలనిచ్చితిని. తణుకు చలపతిరావను నతఁడొకఁడును, బేతపూడి
ప్రకాశరావను నతఁడొకఁడును ఇద్దఱు వరులావఱకే మాయింటనుండిరి. ఈ
బాలవితంతువులలో పెద్ద చిన్న దాని వయస్సు పంద్రండేండ్లు ; ఆమెచెల్లెలి
వయస్సుపదేండ్లు. ఈ వధువుల నిద్దఱిని నాయొద్దనున్న వరులకిచ్చి చెన్న
పట్టణములో వివాహముచేయ నిశ్చయించి అక్కడి మామిత్రద్వయమునకు
నీశుభవార్తను దెలిపి, యిద్దఱు వరులు వధువులు పురోహితుఁడు వంటబ్రాహ్మ
ణుఁడు మొదలైనవారిని వెంటఁబెట్టుకొని భార్యా సహితముగా పొగయోడ
నెక్కుటకు నేను కాకినాడకు వెళ్లితిని. రఘునాథరావుగా రావఱకే
తమ స్వశాఖవారు వంటచేసినఁగాని తాను భోజనముచేయనని నాపేరవ్రాసిరి.
అందుచేత వంటచేయుటకయి నేను కాకినాడలో నున్న నూధ్వదంపతులను
గూడఁ బ్రయాణముచేసితిని. నాయుత్తరమందఁగానే చెంచలరావు పంతులు
గారు రఘునాథరావుగారియుత్తర మందు వఱకును రావలదని కాకినాడకు
తంత్రీవార్తను బంపిరి. అందుచేత మేము నాటి పొగయోడను విడిచిపెట్టి
వారము దినములు కాకినాడలో నిలువవలసి వచ్చినది. రఘునాథరావుగారి
యొద్దినుండి వచ్చిన యుత్తరమిది.—

"మైలాపురము, 28-వ మెయి 1888. నాప్రియమైన అయ్యా!

మీ యుత్తరములందిన మీఁదట సమాజసభ్యులయొక్క విశేషసభను
మేము సమకూర్చితిమి. సభకువచ్చిన 30 సభ్యులలో 18 బ్రాహ్మణులుగా
నుండిరి. వారందఱును వివాహమునకువచ్చి తాంబూలములు పుచ్చుకొనుటి
కిష్టముగా నున్నారు. భోజన విషయమయి నిశ్చయముగా శూద్రసభ్యుల
కాక్షేపణ లేదుగాని, అది మనకంత యుపయోగముకాదు. బ్రాహ్మణ సభ్యు
లలో నెఱవేర్ప సులభముగాని పరతులమీఁద తప్ప భోజనముచేయుటి కిష్టు
లుగా నున్నవా రత్యల్పసంఖ్యాకులు. ఈసంగతులనుబట్టి మద్రాసులో వివా

మాము జరపుట అవివేకమయినట్లు మాకు కనఁబడుచున్నది. అయినప్పటికిని కోంచెముమంది వచ్చుటతో పనిలేదని మీరు తలఁచెడు పక్షమున, మీరు రావచ్చును. మేమిల్లుసులభముగా కుదుర్పఁగలము.'' *

ఈ యుత్తరమురాఁగానే నేనీ వివాహములను చెన్న పట్టణములోనే చేయ నిశ్చయించుకొనియున్నాను గనుక వెంటనే యిల్లు కుదుర్పవలసినదని ప్రత్యుత్తరమువ్రాసి, జూన్ నెల 2-వ తేదిని "పదుముగ్గరము నేటి ధూమ నౌకలో బైలుదేఱుచున్నాము. ఇల్లుకుదుర్పుఁడు" అని తంత్రీవార్తనంపి, మేము పదుముగ్గరమును నాటిపాయంకాలమున పోయెడి పొగయోడలోనే చెన్న పట్టణమునకు బైలుదేఱితిమి. దారిలో గాలివానవచ్చుటవలనను, ప్రతికూల వాయువులవలనను, 4-వ తేది ప్రాతఃకాలమున నాఱేడు గంటలకు చెన్న పురి రేవు చేరవలసిన ధూమనౌక మధ్యాహ్నము రెండు గంటలకు చేరెను. మా

---

* "Mylapore, 28th May 1883.

My dear sir,

On the receipt of your letters, we convened an extra-ordinary meeting of the members of the Association. 30 members attended of whom 18 were brahmins. They are all willing to attend the marriage and take betel-nut. As regards dining, of course, Sudra members have no objection which is not of much use to us. Of the Brahmin members very few are willing to dine but on conditions which it is not easy to secure. Under these circumstances, it seems to us that it would be unwise to celebrate the marriage at Madras. If you however think that the scanty attendance is of no consequence, you are welcome and we can easily arrange for a house.

Yours truly

R. Ragoonath Row."

కొఱ కోడలోని కెవ్వరును రాలేదు; మేమే పడవ మాటాడుకొని యొడ్డున దిగితిమికాని యక్కడ సహితము మానిమిత్త మెవ్వరును వేచియుండలేదు. ఇల్లు కుదుర్చిరో లేదో, మేమేమి చేయవలెనో, ఎక్కడకు పోవలెనో, తెలిసినదికాదు. అందుచేత మావారినందటిని అక్కడనే నిలిపి నేనొక్కఁడను దాని సమీపమునకే యున్న చెంచలరావు పంతులుగారి కార్యస్థానమునకు పోయి మాయవస్థను దెలిపితిని. ఆయన యద్భుతపడి రఘునాథరావుగారు తీరమున మీ నిమిత్తము మనుష్యుల నుంచలేదాయని యడిగి, జరగినపనికి మిక్కిలి నొచ్చుకొని, తుమార్పణముచేసి, రఘునాథరావుగారి యింటిప్రక్కనే యిల్లు కుదుర్పఁబడెనని చెప్పి, ఆయింటికి మమ్మఁ గొనిపోవుటకయి యొక భటుని నిచ్చెను. మేము గుట్టిపుబండ్లు మాటాడుకొని మైలాపురము చేరితిమికాని యిల్లు చేరునప్పటి కాయింటికి బైటి తాళము వేయఁబడియుండినది. పంతులుగారు పంపిన భటుఁడుపోయి బీగము తీసికొనివచ్చి వీధి తలుపు తెఱచెను. ఆయిల్లు విశాలమైనదేకాని యింటివారిలో నెవ్వరో చెడ్డ నక్షత్రమందు మృతినొందుటనుబట్టి కొన్ని నెలలనుండి పాడుపఱుపఁబడియుండిన దగుటచేత గబ్బిలముల పెంటతోను ఎలుకలు త్రవ్వినమంటి రాసుల తోను వాసార్హముకాకుండెను. మేమంగడికి పంపి వస్తుసామగ్రిని తెప్పించుకొని యిల్లు బాగుచేసికొని వంటచేసికొని భోజనములు చేయునప్పటికి రాత్రి యెనిమిదిగంటలయినది. చెంచలరావు పంతులుగారు తమ కార్యస్థానమునుండి తిన్నగా మాయింటికేవచ్చి మా క్షేమసమాచారము విచారించి యరగంటసేపు నాతో మాటాడుచుఁ గూరుచుండి తమయింటికిఁబోయిరి. నారాకవిని మఱు నాటినుండి నన్ను చూచుటకయి మిత్రులు మొదలైనవారు రాఁదొడఁగిరి. వారు వివాహమైప్పుడని యాత్రముతో నడుగుచు రాఁగా నెనిమిదవతేదిని జరగవచ్చునని చెప్పుచు వచ్చితిని. వచ్చిననాఁడు రఘునాథరావుగారి దర్శనము కాలేదు. మఱునాటి ప్రొద్దున వారి దర్శనము చేయుటకయి పోయితినిగాని వాకిటనున్న భటులు సమయముకాదని చెప్పినందున వెనుక మరల

వలసినవాఁడనయితిని. రెండవనాఁడు మరల చూడఁబోయినప్పుడు వారి భటు లు, రాయలవారు జపములో నున్నారనియు చూచుటకు సమయముకాదనియు నన్ను లోపలికిపోకుండ వారించినందున నాఁడును వచ్చినదారినే మరల మా యింటికిఁబోయితిని. ఇట్లు రెండు దినములు వృథాకాలహరణమయ్యెను. మూఁడవనాటి ప్రాతఃకాలమున ననఁగా 7-వ తేదిని నేనెప్పటియట్ల వారి దర్శనార్థమరుగఁగా కావలిభటులు వెనుకటి సాకులనే చెప్పిరికాని యీసారి తప్పక మాచి మాటాడి మటిరావలెనని నిశ్చయించుకొని వచ్చితిని గనుక వారి మాటలను గణనచేయక తిన్నగా లోపలికిపోయి మేడయెక్కి వారు కూరుచుండు స్థలముచేరితిని. వారు నన్ను చూచి తమ పీఠమునుండిలేచి యెదు రుగావచ్చి నన్నుఁగొనిపోయి యుచితాసనమునందుఁ గూరుచుండఁబెట్టి నా క్షేమము విచారించి గౌరవించిరి. వారు నారాకను తాము వింటిమనియు తొందరపనులచేత మూడు దినములనుండియు నన్ను చూడలేక పోయినందుకు చింతిల్లుచుంటిమనియు నుపచారవాక్యములు పలికి తుమార్పణముచేసిరి. నే నామాటలయందు దృష్టియుంచక వచ్చిన కార్యవిషయమునందుకొని రేపటి దినము వివాహముజరుపుటకు నేను నిశ్చయించుకొంటిననియు ఆహ్వానపత్రిక లను వారిపేరఁబంపుట కిష్టపడనియెడల నాపేరనే పంపెదననియు, స్పష్ట ముగాఁజెప్పితిని. వారించుకసేపాలోచించి కాకితమును కలమును గైకొని యాహ్వానపత్రికను వ్రాసి క్రింద తమ చేవ్రాలుచేసి నాకుచూపి నేనుండఁగానే దానిని ముద్రింపించుటకయి పొరుగున నున్న తమ ముద్రాయంత్రమునకుఁ బం పిరి. పోయినపని యగుటచేత నేను వారిని వీడొక్కని యింటికి వచ్చితిని. చెం చలరావు పంతులుగారు మాయింటికి మైలుదూరములోనుండినను ప్రతిదినమును మాయింటికివచ్చి నాతో మాటాడిపోవుచునే వచ్చిరి. రఘునాథరావుగారు ముద్రింపఁబడిన యాహ్వానపత్రికలను గొన్నిటిని నాయొద్దకుఁబంపిరి. వానిని చూడఁగా క్రింద వారిపేరు కానఁబడలేదు; ఆపత్రిక వివాహమునకు విజయం చేయుటకు సమాజమువారిచే నెల్లవారును గోరఁబడుచున్నారని పేరులేకుండఁ

ప్రకటింపఁబడినది. పట్టణములోని వృత్తాంతపత్రికలకును మిత్రులకును తగు మనుష్యులకును వారే యాహ్వానపత్రికలను బంపిరి. పందిళ్లు వేయించుట, కదళీస్తంభములను తోరణములను కట్టించుట, పెండ్లికిఁ గావలసిన సమస్తసంభారములను సమకూర్చుట, మొదలైనవాని నన్నిటిని రఘునాథరావుగారే తమ మనుష్యులచేత చేయించిరి; వంటకుఁ గావలసిన పాత్రసామగ్రిని భోజనపదార్థములను ఫుష్కలముగా సమకూర్పించిరి. చెన్నపురి చేరినతరువాత పెండ్లికూఁతుల తల్లి తన రెండవకొమారితను ప్రకాశరావుగారికిచ్చి పెండ్లిచేయుటకంగీకరింపనందున నొక్క వివాహము మాత్రమే చెన్నపట్టణములో జరగినది. వితంతువివాహము జరగుటకు చెన్నపట్టణములో నిదియే ప్రథమమగుటచేతను, ముందుగానే వార్తాపత్రికలలో నెల్లఁ బ్రకటింపఁబడి యుండుటచేతను, ఈవివాహమునకు జను లపరిమితముగా వేడుక చూడవచ్చిరి. పట్టణములోని పెద్దమనుష్యులు సహిత మెవ్వరు నెదురుచూడనంత విశేషముగా దయచేసి, యమితోత్సాహమును గనఁబఱిచిరి; అనేకులు వధూవరులకు కట్నములు చదివించిరి. లగ్నసమయమున కట్నములక్రింద వచ్చినవి పదునేడుబట్టలు. నాటిరాత్రి జయప్రదముగాను ప్రోత్సాహకరముగాను లగ్నము నడచినందునకు సంతోషించి రఘునాథరావుగారు వృద్ధులయినను మరల యౌవనము పొడచూపిన వారివలె నపరిమితోత్సాహముతో సందడించుచు నాలుగుదినములును శుభకార్యమునత్యంత జయప్రదముగా జరపించిరి. మహావైభవముతో దంపతుల నొక రాత్రి యూరేగించిరి; ఒక దినము వధూవరులను కచ్చాలేశ్వరుని యాలయమునకుఁ గొనిపోయి వారిచేత నభిషేకము చేయించిరి. కావలసినయేర్పాటులన్నియు దివ్యముగా చేయఁబడినంమన కెల్లవారును నానందభరితులైరి. భోజనములకు సహితము విద్యార్థులనేకులును సంస్కారపక్షావలంబులైనయితరులు కొందఱును వచ్చిరికాని రఘునాథరావుగారు మొదలైన ప్రముఖులెవ్వరును రాలేదు. వంటచేయుటకయి మాధ్వదంపతులనే తీసికొనివచ్చితిని గాన భోజనమునకు రాశక్యులని రఘునాథరావుగారితో విన్నవించితినిగాని

వారు తాము తమబంధువుల యిండ్లసహితము భోజనములు చేయుచుండలేద
నియు భోజనములు చేసినంతమాత్రముచేత కలిగెడు ప్రయోజన మేదియు
లేదనియు సెలవిచ్చి నాప్రార్థనను మన్నింపరైరి. దీనిని పత్రికలలోఁ బ్రక
టింపవలసినదని యుత్సాహవంతులైన సంస్కారోత్సుక తరుణవయోవంతులు
నన్ను బలవంతపెట్టిరిగాని వారికోరికకు నేనంగీకరింపలేదు. ఈవివాహమునకు
చెన్న పురిలోనైన రు 850 రూపాయలునుగాక వేయింటిలో మిగిలిన 150 రూ
పాయలును రఘునాథరావుగారు నాకిచ్చిరి. ఈప్రకారముగా 1883-వ సంవ
త్సరము జూన్ నెల 8-వతేది నారంభింపఁబడిన యీవివాహమహోత్సవము
పండ్రెండవతేదితో సంతోషకరముగా సమాప్తమయినది. వివాహమునకు దయ
చేసిన రావుబహద్దరు ఆర్కాటు వారాయణస్వామి మొదల్యారిగారు బెంగుళూ
రుకు రావలసినదని నన్నాహ్వానము చేయఁగా నేనొక్కఁడను వెళ్లి దండులో
నుపాధ్యాయులుగానున్న గోపాలస్వామయ్యగారింట దిగి దండులో నొకటి
యు పట్టణములోనొకటియు వితంతువివాహమునుగూర్చి రెండుపన్యాసములు
చేసితిని. అప్పుడు బెంగుళూరిలో నుండిన యాఱువేల నియోగులందఱును
నొకచోటఁగూడి నన్నుఁ బిలుచుకొనిపోయి చందన తాంబూల పుష్ప మాలా
దులతో నన్ను సత్కరించిరి. నేనక్కడ రెండుదినములుండి మిత్రులను వీడ్కొని
మరల చెన్న పట్టణమునకువచ్చి మూవారల నందఱిని వెంటఁబెట్టుకొని ధూమ
నౌకమీఁదపోయి స్వస్థానమును సురక్షితముగాఁ జేరితిని. ఈవఱకు జరగిన
వివాహము లన్నిటిలో దీనికే యధిక వ్యయమయినది. చెన్న పట్టణములో వ్య
యపడిన రు 850 లుగాక రాకపోకలకు ప్రయాణముక్రింద రు 331 లయినవి;
తరువాత పెండ్లికొమారితకు మాన్యము విడిపించియిచ్చుట కిన్నూఱు రూపాయ
లయినవి; గుంటూరికావలసున్న వల్లూరునకు వెళ్లి యీసంబంధమును కుదిర్చిన
యామెకు రు 40 లిచ్చితిమి; పెండ్లికొమారితతల్లి రెండుసారులు వల్లూరు వెళ్లి
వచ్చినందునకును పెండ్లికూఁతులను తెచ్చినందునకును రు 40 లయినవి; పెండ్లి

కొమారితకు పెట్టినవగల కిన్నూఱు రూపాయలయినవి. అన్నియుఁగలిసి యీ వివాహమునకు మొత్తముమీఁద 1671లు కర్చుపడినవి.

మేము రాజమహేంద్రవరములో చేరిన రెండు మాసములలోపల ననఁగా 1883-వ సం॥ ఆగష్టు నెల 13-వ తేదిని రెండవకోమట్టి వివాహము జరగినది. ఈవివాహము చేసికొన్నయతఁడు లక్ష్మీనరసింహముగారి కార్యితుఁడయి యీయన సభ (Court)లో బత్తెపు బంట్రౌతు (Batta peon)గా నుండుట చేత,ఆయనకోరిక ననుసరించియే యీతనికీవివాహము చేయఁబడినది. ఇది తొమ్మిదవ వివాహము. మఱి నాలుగునెలలలోపల,ననఁగా 1884-వసంవత్సరము జనవరు నెల 5-వ తేదిని నల్లగొండ కోదండ రామయ్యగారిదయిన పదవ వివాహము జరగినది. ఈకోదండ రామయ్యగారును, నాలవ వివాహముచేసికొన్న పులవర్తి శేషయ్యగారును, దేశాభిమానమును ధైర్యోత్సాహములను పరోపకారచింతయుఁ గలవారయి నాకు తోడుపడిన విద్యార్థులలోనివారని నేను వీరినొక్కసారికంటె నెక్కువగా శ్లాఘించియుంటినిగదా! పులవర్తిశేషయ్యగారు వివాహమయిన సంవత్సరమునందే ప్రవేశపరీక్షయందు తేఱుటచేత నే నాతనికి నెలకు పండ్రెండేసి రూపాయలచొప్పున జీతమిచ్చుచు బట్టలు పుస్తకములు మొదలైనవి వేఱుగా నిచ్చుచు నిప్పటికి సంవత్సరమునుండి ప్రథమశాస్త్ర పరీక్షకు చదివించుచుంటిని. 1883-వ సంవత్సరము డిసెంబరునెలయందొక వృద్ధవైదిక వితంతువు నావద్దకు వచ్చి తనసంరక్షణములో పదుమూడేండ్లప్రాయముగల వితంతువైన మనుమరాలున్నదనియు, తల్లిదండ్రులులేని యాచిన్నదానికి వివాహముచేయుటకయి తనకభిలాషయున్నదనియు, వివాహానంతరమున తానుగూడ మనుమరాలియొద్దనే యుండెదననియు, నాతోఁజెప్పెను. నేను పులవర్తి శేషయ్యగారిని వెంటనిచ్చి ప్రయాణవ్యయములకు కొంత సొమ్మిచ్చి యామెతోఁగూడ తాటిపాకకు పంపితిని. పిల్లను మొత్తవతల్లిని రాత్రిపగళ్ళు నొరులెఱుఁగకుండ తీసికొని రావలసి వచ్చినందునను ఇతరులకు వెల్లడికాకుండ వారివస్తువులను మోచుకొనివచ్చుటకై యాకు గ్రామ

ములో కూలివానిని సంపాదించుట కష్టమైనందునను, లేశమైనను సంశయిం పక దురభిమానమునువిడిచి కార్యసాధనమే ముఖ్యప్రయోజనముగా చూచు కొని తానే కావడిని కొన్ని క్రోసులదూరము మోచుకొనివచ్చి యాశేష య్యగారే వారిని మాయింటికిఁదెచ్చి యొప్పగించెను. ఇప్పుడు కోదండరామ య్యగారికిచ్చి వివాహము చేయఁబడినది యీచిన్నదే. వరుఁడైన కోదండ రామయ్య ప్రథమశాఖవాఁడు; వధువు వైదికశాఖాసంభవ. శాఖాభేదము విచారింపకచేసిన వివాహములలో నిదియే మొదటిది. ఇంతవఱకును జరిగిన వివాహములన్నియు నియోగులలో నియోగులకును, మాధ్వులలో మాధ్వుల కును, వైదికులలో వైదికులకును, కోమట్లలో కోమట్లకును, శాఖాభేద మతి క్రమింపక జరుపఁబడుచువచ్చినవి. ప్రథమవివాహము చేసికొన్న దంపతుల కొక్కరికిఁ దక్కతక్కిన వారికందఱికి కాపురములుండుటకు గృహము లీయఁ బడుచు వచ్చినవి. మొట్టమొదట నిన్నీసుపేటలో కొనఁబడిన యింటిలో దక్షిణభాగము రెండవ వివాహముచేసికొన్న రాచర్ల రామచంద్రరావుగారికిని, ఉత్తరభాగము నాలవ వివాహముచేసికొన్న పులవర్తి శేషయ్యగారికిని, ఇయ్యఁ బడినవి. మూఁడవ వివాహముచేసికొన్న తాడూరి రామరావుగారికి సూర్య రావుపేటలో నొక గృహముకట్టించి రామకృష్ణయ్యగారిచ్చిరి. అయిదవ వివాహముచేసికొన్న ముంజులూరి గోపాలకృష్ణయ్యగారికి శేషయ్యగారియిం టిప్రక్కను క్రొత్తగా కట్టింపఁబడిన యిల్లియ్యఁబడినది. ఇన్నీసుపేటలో ముంజులూరి వారివద్ద స్థలముకొని కట్టించిన యింటిలోని దక్షిణభాగ మెనిమి దవ వివాహముచేసికొన్న తణుకు చెలపతిరావుగారి కియ్యఁబడినది; ఉత్తర భాగ మాతని మఱదలికి వివాహమైనప్పుడిచ్చుటకు నిలువయుంచఁబడినది. మా యింటిసమీపమున కొనఁబడిన పేరిచయనులుగారి యింటిలోని యుత్తరభాగ మాఱవ వివాహముచేసికొన్న చేబోలు వెంకయ్యగారికిని, దక్షిణభాగము తొమ్మి దవ వివాహముచేసికొన్న నల్లగొండ కోదండరామయ్యగారికిని, ఇయ్యఁబడినవి. ఏడవ వివాహము చేసికొన్న బోడా శ్రీరాములుగారికి రామకృష్ణయ్యగారు

కాకినాడలోని తమయిండ్లలో నొకదానినిచ్చిరి. తొమ్మిదవ వివాహముచేసి కొన్న సలాది రామయ్యగారికి రామకృష్ణయ్యగారు కాకినాడలో నొకతాటాకుల యిల్లిచ్చిరి. కోదండరామయ్యగారప్పు డిరువదిరూపాయల జీతముగల యుపాధ్యాయ పదమునందుండి నందున సమాజమునుండి ధనసాహాయ్యమును కోరనక్కఅలేనిస్థితిలోనుండెను. అయినను వివాహమయిన నెలదినముల కాయన క్రిందితరగతిలో చదువుకొనుచున్న తనపెద్దతమ్ముని నావద్దకుఁ దీసికొనివచ్చి విద్యనిమిత్తము సాయము చేయవలెనని కోరెను. నేను ఫిబ్రవరు నెలలో నాలుగురూపాయలిచ్చితిని; అతఁడు మరల మార్చినెలలో వచ్చి యడుగఁగానెనుకటివలెనే నాలుగురూపాయలిచ్చితిని; మూడవనెలలోవచ్చి నాలుగురూపాయలు చాలుచుండలేదనియు నెక్కువ యియ్యవలసినదనియుఁ గోరెను. అప్పుడు నేనేప్రిల్ నెలకయిదురూపాయలిచ్చి,యాయనయెదటనే నాపుస్తకములో పద్దువ్రాసితిని. అదిచూచి యాయన నాతమ్మునికిచ్చినట్లు వ్రాయకనాకిచ్చుచున్నట్లు వ్రాయుచున్నా రేమని యడిగెను. మీచేతికిచ్చుచున్నాను గనుక నేనట్లు వ్రాయుచున్నాను. మీతమ్మున కెందునకనియిచ్చినట్లు వ్రాయను? అని యడిగితిని. మీరు వివాహముచేసికోనివారికి వారి కియ్యలేదా వీరికియ్యలేదాయని కొన్ని పేరులుచెప్పెను. అప్పుడు వివాహనిధిలేదుగనుక నాసొంతములోనుండి యిచ్చుచుఁటిని. ఇప్పుడట్లిచ్చుటకు వీలులేదని బదులు చెప్పితిని. అట్లయిన నిప్పుడు మంగళగిరి కృష్ణమూర్తికేల యిచ్చుచున్నారని యాయన యడిగెను. చెలపతిరావు మఅదలిని వివాహముచేసికొనుట కతడొప్పుకొన్నందునను, ప్రవేశపరీక్షతరగతిలో చదువుకొను చున్నందునను, అతనికిచ్చుచున్నానని బదులుచెప్పితిని. మీయిష్టము వచ్చినవారికిచ్చి మీయిష్టమువచ్చినట్లు చెప్పుడురని యాయన గొణుగుకొనుచు వెడలి పోయెను.

అతి కష్టపడుచుండుటవలనను, స్వాభావిక శరీరదౌర్బల్యమువలనను, నాదేహస్థితి కొంతచెడి యప్పుడు విశ్రాంతిని కోరుచునదిగానుండెను. అందుచేత నేను నరసాపురమునకుఁ బోవఁదలఁచుకొని యక్కడ డిస్ట్రిక్టు మునసబుగా

నుండిన కొమ్మ రామలింగశాస్త్రిగారికి వ్రాసి యిల్లొకటి యద్దెకుపుచ్చుకొని, మాపాఠశాల కేప్రిల్ నెల 20-వ తేదినుండి వేసవికాలపు సెలవు లియ్యఁగానే యియ్యవలసిన వారికందటికిని మెయి నెల జీతములు సహితము ముందుగానే యిచ్చివేసి నాభార్యతోను మేము పెంచుచుండిన శ్రీరాములుగాని శిశువుతో ను బైలుదేఱి నరసాపురము వెళ్లితిని. గోగులపాటి శ్రీరాములుగారు వితంతు వివాహము చేసికొనునప్పటికి ప్రథమకళత్రమువలన నాలుగుమూసముల పురుష శిశువుండెను. నాయందలిగౌరవముచేత తండ్రి యాబాలునకు నాపేరే పెట్టెను. ఆశిశువును మాయొద్దనుంచుకొని పెంచి పట్టపరీక్షయందు కృతార్థుఁడగువఱి కును నే నే విద్య చెప్పించితిని. నాదెప్పుడును పనిలేక యూరకకూరుచుం డెడు స్వభావము గాదు కనుక నరసాపురములో నున్నప్పుడు సహితము వితంతు వివాహపక్షమున పనిచేయుచు నక్కడి సెంట్రల్ హైస్కూలులో వితంతు వివాహమునుగూర్చి యొక యుపన్యాసమువ్రాసి మెయి నెల 28-వ తేదిని చదివితిని. నేను నరసాపురము వెళ్లఁగానే బందరునుండి రాజమహేంద్రవరము వెళ్లి తిరిగివచ్చిన యీక్రింది యుత్తరము నాకందెను.—

„ అంతరంగికము. మశూలా.

16-వ ఏప్రిల్ 84.

నాప్రియమైన అయ్యా!

ఏవిషయమునుగూర్చియైనను మీపేర వ్రాయుటకు నేను కలముపట్టిన దిదియే మొదటిసారియైనను మనయసహాయులైనవితంతువులకు దుఃఖమోచన ము చేయుటకయి మీరు పూనినపవమునం దాదరము కలవాఁడనన్న చిన్న హేతువుచేత మిమ్ము „ ప్రియమైన” యను విశేషణముతో సంబోధించెడు స్వాతంత్ర్యమును వహించుచున్నాను.

నాయాదరము నింతకుముందే తెలుపనందుకు మీరు నన్ను క్షమింతు రని కోరుచున్నాను. ఈపట్టణములో నేడైన వితంతువివాహము జరఁగ

బడెడు పక్షమున, వివాహము చేసికొన్న వారికి ఘనమైన ధనసాహాయ్యముతో తోడుపడెడు స్థితియందు మీరున్నారా? ఉన్న పక్షమున నెంతవఱకు? పయి ప్రశ్న కుత్తరమును నాకు తెలిపినయెడల, ఈప్రశ్నను నేను మిమ్మేల యడుగ వలసెనో యందును గూర్చిన యధికవివరములను మీకుఁ దెలిపెదను. నేనీ మండలములోని మండలన్యాయసభ న్యాయవాదిని.

నాపేరు—

చెరువు - సుబ్రహ్మణ్యశాస్త్రి,

డిస్ట్రిక్టుకోర్టు వకీలు, మచిలీపట్టణము.

నాయొద్దనుండి ముందుగా నంగీకారమును బడయువఱకును దయచేసి మీరీలేఖలోని సంగతుల నెవ్వరికిని దెలుపకుఁడు. మీరు నాస్థితి నెఱుఁగ కోరెడు పక్షమున రాజమండ్రీ డిస్ట్రిక్టుమునసబును అక్కడ వకీలుగానున్న శిష్టులు జగన్నాథశాస్త్రిగారిని అంతకంటె నధికముగాక నేనెవరో తెలిసికొనుటకు మాత్ర మడుగవచ్చును. ఈయుత్తరములోని సంగతు లితరులకు తెలియఁజేయకుండ నాపరిచితుఁడని మీరు తలఁచిన యేమనుష్యునివలన నైనను నన్ను గూర్చి యేవృత్తాంతమునైనను మీరు పోగుచేయుటకు నాకాక్షేపము లేదు. ఇప్పుడు పడవల సంచారముండి యుండినపక్షమున, స్వయముగా మాటాడుటకు నేను మీవద్దకు వచ్చియుందును. అది లేకపోయినందున, నేను మీతో లేఖాముఖమున నుత్తరములు జరుపవలసినవాఁడనయినాను." *

---

* My Dear, Sir, Masula, 16th April 1884.

I take the liberty of addressing you by the epithet "Dear", tho' this is the first time that I took my pen to write you on any subject, on the simple ground that I sympathise with you for the step you took for relieving our helpless widows.

వివాహవ్యయములను భరించి వధువున కిన్నూ అురూపాయలు నగలూ పెట్టెదమనియు, దంపతులు కాపుర ముండఁటకయి మున్నూ అురూపాయల వెలచేసెడి యింటినిగాని యారొక్కమునుగాని యిచ్చెదమనియు నేను వ్రాసి తిని. ఈప్రకారముగా కొన్ని యుత్తరప్రత్యుత్తరములు జరగినమీఁదట తాను వితంతువివాహమును చేసికొనుటకు సంసిద్ధుఁడనయి యున్నాఁడననియు తన బంధువురాలయి ధనికురాలయి యున్న యొకతరుణవితంతువును వివాహ మాడుటకు తా మేర్పాటు చేసికొంటిమనియు, తనకు ధనసాహాయ్య మక్క-

---

You will excuse me, I hope, for my not expressing my sympathy earlier. If any widow marriage were to be performed in the town, are you in a position to help the party with any substantial pecuniary aid. If so, to what extent? If you let me know the answer to the above question I shall let you know further particulars why I came now to ask of you this question. I am a District Court Vakil of this District.

My Name, Charuvu Subrahmayya Sastri,

District Court Vakil, Masulipatam.

Please don't disclose the contents of this letter to any body there before you take my previous permission. If you wish to know my status you may ask the District Moonsiff of Rajahmundry and Sistu Jagannadha Sastri Garu, a Vakil there, simply to know who am I and no further. Without letting others know of the contents of this letter, I have no objection for your collecting any information regarding me from any person whom you think that he is my acquaintance.

Had there been canal communication, I would have gone up to you to speak in person. As that is now wanting I am obliged to keep letter correspondence with you."

ఆలేదనియు, వివాహముచేసికొనుటకు సంసిద్ధులయియున్న మఱియొక వధూవరులకు ధనసాహాయ్యము కావలసియున్నదనియు, ఆయన వ్రాసెను. అందు మీఁదట మచిలీపట్టణములో నొకటికెండు వివాహములు జరగు సూచనలు కానఁబడుచున్నవనియు, అక్కడివారు నన్నాహ్వానముచేసిరనియు, నేనచ్చటికి వెళ్లవలసినదని మీయభిప్రాయమేమో తెలుపవలసినదనియు, ఆలోచనయడుగుచు నేను వైడా రామకృష్ణయ్యగారికి వ్రాసితిని. ఆయన నాలేఖకు ప్రత్యుత్తరముగా 1884-వ సం॥ మే నెల 20-వ తేదిని కాకినాడనుండి నాకిట్లు వ్రాసిరి.

" కాకినాడ, 20–5–84.

నాప్రియమిత్రుఁడా!

ఆరోగ్యము నిమిత్తము మీరు వెళ్లియుండిన నరసాపురమునుండి వ్రాయఁబడిన మీయుత్తరము నందుకొంటిని. మీరు కొంతమేలుగా నున్నారని నమ్ముచున్నాను- ఒకటి రెండు వివాహములనిమిత్తము మీరు కోరఁబడి నందున మీరు మశూలాకు వెళ్లవచ్చునేమో యాలోచన చెప్పవలసినదని మీరు నన్నడిగియున్నారు. అక్కడ పక్షువిద్వేషము విస్తారముగా నున్నందున అక్కడి పరార్థపరులు కష్టములపాలు చేయఁ బడుదురని భయపడుచున్నాను. సొమ్ముతో సహితము తగినంత సాయము చేయువారు మీకక్కడ నెవ్వరును లేరు. ఇటువంటి స్థితులనుబట్టి మీయారోగ్యము వచ్చుట కనుకూలముగా లేదని మీరు వారికి వ్రాసి తెలుపవలెను. వారు తమకు చేతనైనది శక్తికొలఁగిని తామే చేసికొందురు. వేఁడి భయంకరముగానుండి నాకు చెమటపుచేయుచున్నది. నేను నిర్వేదపడుచున్నట్టున్నాను. కడచిన రెండుమూడు దినములనుండి యది 110 డిగ్రీలున్నది. కాఁబట్టి యేమి చేయవలసినది మీరె ఱింగుదురు. నామట్టుకు నేను మీయారోగ్యమునుబట్టి మీరు వెళ్లవలసినది

కాదని తలఁచుచున్నాను. మీచర్య యేమో దయచేసి నాకు తెలుపుఁడు.
మీహితుఁడు—పీ. రామకృష్ణయ్య. *

ఈప్రకారముగా మిత్రులుపోవలదని హితబోధచేయుచుండినను, వ్యాధి బాధచేత దుర్బల శరీరుఁడనై యుండియున్నను, ఎండలు దుస్సహములయి యతితీక్ష్ణముగా నుండినను, సంస్కారబీజము నితర స్థలములయందునాటుటి కవకాశము కలిగినప్పుడు కృతవ్యవసాయుఁడనయి ఫలము పొంద నపేక్షి పకయుపేక్షించుట ధర్మముకాదని భావించి, రాజమహేంద్రవరమువాసి పురోహితుని రప్పించి, వచ్చుచున్నానని సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి వ్రాసి, బందరుపురమునందలి మిత్రబృందసాహాయ్యముచేత నేను వసించుట కనుకూల మైన యిల్లు కుదుర్చుకొని, మండువేసవికాలములో నిసుకదారిని మోటుబండ్ల మీఁద కుటుంబ సహితముగా బైలుదేటి జూన్ నెల ప్రారంభమున బందరునకు ప్రయాణమైతిని. త్రోవపొడుగునను జనులు నాయెడల నేననుకొన్నట్లు ద్వేష

---

* " Cocanada. 20-5-84. My Dear Friend,

I had duly received your letter from Narsapur to which you went for health : 1 hope you are better. You have asked me to advise you if you can go Masuly as you are invited for a marriage or 2. There is such a party feeling there, I fear the philonthrophers there will be put to difficulties; there are none to support in funds even sufficiently ; in all such circumstances you should write and tell them that your health does not permit you. They will do their best for themselves. The weather has been fearful and it is acting upon me. I feel quite dejected. The last 2 or 3 days it is 110 degrees. So you know what to do. As for my part I don't think you should go on account of your health. Please let me know what is your procedure. Yours truly P .Ramakistiah."

మునుజూపక యనుకూలురుగానే కనఁబడుచువచ్చిరి. మేము నరసాపురము
బైలుదేఱి మధ్యాహ్న మొక యూరిసత్రముచేరునప్పటికి మాకంటె ముందుగా
బండ్లుదిగి వంటచేసికొన్న బ్రాహ్మణకుటుంబమువారు మాచిన్న వాని నన్నము
పెట్టుటకయి తీసికొనఁబోవవచ్చిరి. నేను మాస్థితిని దెలుపఁగోరి మేమెవ్వర
మో యెఱుఁగుదురాయని యడిగితిని. "ఎటఁగియే పిలువవచ్చితిమి; మేమును
మీకంటె కొంచెము ముందుగా బైలుదేఱి నరసాపురమునుండియే వచ్చుచు
న్నాము" అని వారు బదులుచెప్పిరి. ఆరాత్రి మేము గొల్లపాలెము చేరఁగా
పలువురు నన్ను చూడవచ్చుటయేకాక యొక పెండ్లివారు మమ్మ వంటచేసి
కోనియ్యక మాకు పిండివంటలతో సమస్త భోజనపదార్థములను బ్రాహ్మణుల
చేత పల్లెములతోఁబంపిరి. ప్రోవలో నెన్లుండినను బందరుపురము మేము
చేరునప్పటికి నారాకయంతకుముందే తెలియుటచేత మహోవాయువుచేత కలఁత
నొందింపఁబడిన మహాసముద్రమువలె పౌరజనవారిధి యంతయు కలఁగి యల్ల
కల్లోలముగా నుండెను. తనపట్టణములో గతభర్తృకాపాణిగ్రహణమునకు
తాను ప్రథముఁడనుగా నుండెదనని నాపేరభ్రాసిన బ్రాహ్మణధీరుఁడాసంత్రో
భమునకు సంత్రస్తుఁడయి బాలవితంతుపరిణయమునాట యటుండఁగా నేను
వెదకుకొనుచు తమయింటికిఁబోయినప్పు డీవిషయమయి నాతో బహిరంగ
ముగా మాటాడుటకే భయపడి నన్నొంటిగా చాటునకుఁ గొనిపోయి తా
నప్పుడు రోగపీడితుఁడయి యుండుటచేత వివాహప్రయత్న మప్పటికి విడిచితి
ననియు తాను స్వస్థపడి పునఃప్రయత్నము చేసినప్పుడు నాపేర భ్రాసెదనని
యుఁ జెప్పెను. నేనంతటితో నిరుత్సాహుఁడనయి యాశాభంగము చెందక
పట్టణమునకు వచ్చినందుకు కొంత పనిచేసి పోవలెనని వివాహ విషయమునఁ
గొన్ని యుపన్యాసముల నిచ్చుటకు నిశ్చయించితిని. నా మొదటి యుపన్యాస
మును నేను బసచేసిన శ్రీవల్లూరు జమీందారుగారి విశాలసభాభవనమునందే
చేసితిని. అది యచ్చటి నాప్రథమోపన్యాసమగుటచేత దానిని వినవలెనన్న
కుతూహలముచేతను, నా మొగమెట్లుండునో చూడవలెనన్న యభిలాషచేతను,

మతికొన్ని హేతువులచేతను, ఉపన్యాస సమయమునకు ముందే వందలకొలఁది జనులు వచ్చుటచేత సభాభవనమంతయు మనుష్యులతో క్రిక్కిఱిసిపోయినది. సభాపతులైన నిష్ఠల నరసయ్యగారు మొదలైన బ్రాహ్మణులలోని ప్రసిద్ధపురుషులు కొందఱు తమ శిష్యబృందముతోఁ గూడ వేంచేసి, నాయుపన్యాసమును సాగనీయక చప్పటిలుగొట్టి యల్లరిచేయ నిశ్చయించుకొనివచ్చియున్నారని నామిత్రులుకొందఱు నాకామహాపురుషులను జూపిరి. అటువంటి సభలో శాస్త్రప్రసంగమును చేయఁబూనుట యవివేకమనియెంచి నేనట్టిపనికి పూనక క్రొత్తగా నరసాపురములో నుపన్యసించి వచ్చుటచేత నందలియంశములనే విశేషముగాఁగొని నిర్బంధవైధవ్యమువలనఁ గలుగుచున్న వివిధానర్థములనుగూర్చియు తత్సాంకర్యనివారణసాధనములనుగూర్చియు వారు కనియు వినియు నున్న దృష్టాంతములతో తలవంచుకొని నాస్వభావధోరణిని రెండు గంటలసే పుపన్యసించి వారి హృదయములకు తాఁకునట్లుగా ననన్యగతికలైన యనాథకాంతావనపుణ్యకార్యమునందు దీక్ష వహింపవలసినదని ప్రార్థించితిని. మొదట నూహించినట్లెవ్వరును నల్లరిచేయక యెల్లవారును కడవఱకును నాయుపన్యాసమును నిశ్శబ్దముగా వినిరి. జనసమ్మర్దముచేతను, అతపతాపముచేతను, నాదేహమంశయు చెమర్చి యాయాసము కలుగఁగా క్రొత్తగాలిలో తిరిగి బడలిక తీర్చుకొనుటకయి నేను మేడమీఁదికెక్కి వీధివైపున పచారు చేయుచుంటిని. అల్లరిచేయఁ దలఁచుకొనివచ్చినారన్న బ్రహ్మణోత్తములు తమలో తామిట్టివిషయమయియే మాటాడుకొనుచు నడచిపోవుచు నాకంటఁబడిరి. వారిలోనొకరు లోపలినుండి వీధిలోనికి మెట్లు దిగుచు "ఈ యుపన్యాస మెట్లున్నదిరా?" అని రెండవవారినడిగెను. "ఇటువంటిపాడు సభలకు మనము రాకూడదు. ఇటువంటిమాటలు వినుచు వచ్చినయెడల మన బుద్ధికూడ చెడిపోవును" అని యాయన బదులుచెప్పెను. వాఁడు భగవదనుగ్రహమువలన పామరులవలని పరాభవమునుండి తప్పించుకొని బయలఁబడఁగాంచితిని.

• •

డిప్యూటీకలెక్టరుపని చేసి యుపకారవేతనమునొంది కర్మిష్ఠులయి యుండిన వడ్లమన్నాటి వేంకటాచలము పంతులుగా రాపట్టణములో వితంతు వివాహ ప్రతిపక్షులకు ప్రధాననాయకులు. వారు బృందావనపురములో మిక్కిలి పేరుపొంది యెల్లరచే గౌరవింపఁబడుచుండిన యొక గొప్ప పండితునిచేత నావితంతు వివాహవిషయక విజ్ఞాపనములమీఁద నొక ఖండన గ్రంథమును వ్రాయించిరి. ఆఖండనగ్రంథములోని యుక్తులకు ప్రతియుక్తులు చెప్పుటగాని, చూపినప్రమాణములను ఖండించుటగాని, చేసినసిద్ధాంతములను పూర్వపక్షముచేయుటగాని, సాధ్యముకాదని వారు నమ్మియుండిరి. నేను వేంకటాచలముపంతులుగారి దర్శనార్థమయి యొకనాటి ప్రాతఃకాలమున వారియింటికి వెళ్ళినప్పుడు వారు లోపల జపము చేసికొనుచుండి నన్ను లోపలికి రప్పించుకొని తమ సరసను పీటమీఁద కూర్చుండఁబెట్టి నాతో చాలసేపు మాటాడిరి. ఆసంభాషణలో వారు శాస్త్రప్రమాణరహితములైన పొడిమాటలతో ప్రయోజనము లేదనియు, శాస్త్రప్రమాణ బద్ధులైన హిందువులకు శాస్త్రార్థ విచారమావశ్యకమనియు, ఆవిషయమయి యొక పండిత సభ జరగుట కర్తవ్య మనియు, సెలవిచ్చిరి. నేనును వారితో నేకీభవించి, పామరజన బహుళమైన సభలో శాస్త్ర చర్చచేయుట నిష్ప్రయోజనమనియు, పండితులును గుణగ్రహణ పారీణులైన పెద్దమనుష్యులును మాత్రము చేరిన చిన్న సభలో శాస్త్రవిషయకవాద ప్రతివాదములు జరపుటయే లాభకరమనియుఁ, జెప్పితిని. వారందున కొప్పుకొని మఱునాటి మధ్యాహ్నమున తమ చావడిలోనే సభ జరపుటకేర్పఱిచి, ఉభయపక్షములలోను జేరిన పెద్ద మనుష్యులకుఁ గొందఱికిని విద్వాంసులకుఁ గొందఱికిని, ఆహ్వానములు పంపిరి. నేనును యుక్తసమయమునఁబోయి సభలోఁ గూరుచుంటిని; నాగ్రంథమునై ఖండన గ్రంథముచేసిన శాస్త్రులవారు పండితపక్షమున తత్ప్రతినిధిగా నాతో వాదము చేయుటకయి నాయెదుటను గూరుచుండిరి. ధర్మార్థ విచారమునకు ప్రమాణగ్రంథములేవో, వాని గౌరవతారతమ్య మెట్టిదో, అర్థనిర్ణయమెట్లు

చేయవలెనో, అటువంటి ప్రాథమికనిబంధనములనుగూర్చి శాస్త్రులవారును నేనును నేకాభిప్రాయమునకు వచ్చినపిమ్మట మేము శాస్త్రచర్చ కుపక్రమించితిమి. కలియుగమునకు పరాశరస్మృతి యొక్కటియే పరమప్రమాణమయినందున తద్విరుద్ధ స్మృతులన్నియు నప్రమాణములనియు, పరాశర సంహితలోని "నష్టేమృతే" యను శ్లోకమునొక్క యర్థనిర్ణయ మొక్కటియే ప్రథమకర్తవ్యమనియు, నేను చెప్పఁగా శాస్త్రులవారును నాతో నేకీభవించి ఆశ్లోకమునకర్థము చెప్ప నారంభించిరి. వారు చెప్పఁబూనిన యర్థము ప్రథమమునఁ జేసికొన్న నియమములకు విరుద్ధమనియు, తన స్మృతిలో పరాశరుఁడు చెప్పిన నిర్వచన విపరీతార్థమును బాధించుననియు, నేను వారు చేసెడి యర్థములను పూర్వపక్షముచేయ నారంభించితిని. ఇట్లు పావు గంటసేపు శాస్త్రి ర్థవిచారము నడచినపిమ్మట శాస్త్రులవారు క్షణకాల మూరకుండి సభవారి వంకఁదిరిగి, "అయ్యా! వీరు తమ జీవితము నిందులో ధారపోసి యీవిషయమయి విశేషకృషి చేసినారు. నాకు కొంతకాలము గడువిచ్చినఁగాని వీరితో వాదము చేయఁజాలను," అని యూరకుండిరి. ఆకాలమునం దనేకపండితులతో ననేకస్థలములయం దీవిషయమయి నేను వాదములు చేసితినిగాని తాము యుక్తి చెప్పలేక పోయినప్పుడు తమయశక్తి నొప్పుకొని సత్యమునందాదరము చూపినవారిని వీరి నొక్కరిని దక్క మఱియెవ్వరిని నేను చూడలేదు. సాధారణముగా పండితులు వాదములో తాము పరాజయమునొందినను తమయోటమి నొప్పుకొనక "శేషంకోపేన పూరయేత్" అను న్యాయము నవలంబించి క్రిందఁబడినను తామే గెలిచితిమని కేకలువేయుదురు. ఈశాస్త్రిగారి పేరిప్పుడు నాకు స్మరణకు రాలేదు. సూర్యనారాయణశాస్త్రిగారు కాఁబోలును! ఈసభానంతరమున వేంకటాచలము పంతులుగారు తాంబూలాది సత్కారముచేసి నన్ను వీడుకొల్పిరి. అక్కడి ప్రముఖులవద్ద సెలవు గైకొని సకుటుంబముగా నేను రాజమహేంద్రవరమునకుఁ బోయితిని.

• • •

స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులను గూర్చి 1887-వ సంవత్సరము జనేవరు నెలలో సమాజముయొక్క సంవత్సర సభ యందు నేను చదివినదానిలో "1884-వ సంవత్సరము మెయి నెలలో నేను నరసాపురము వెళ్లియుండినప్పుడు నేనెప్పుడు నెదురుచూడని తావునుండి నాకొకయుత్తరమువచ్చి నాకాశ్చర్యము పుట్టించినది. నేనీపనిమీద నరసాపురమునుండి బందరుపోయి తిరిగి రాగానే జూన్ నెలలో సభచేసి యిప్పుడున్నరీతి సమాజమేర్పఱుచుటకుఁ బ్రయత్నించినాను. ఇప్పుడున్న రీతిగా మన యీసమాజ మప్పుడేర్పడినదే." అని చెప్పితిని. ఇందుఁ జెప్పఁబడిన యుత్తరము వ్రాసినతఁడు పులవర్తి శేషయ్యగారు. నాకాశ్చర్యము పుట్టించుటకు కారణము నేను నరసాపురమునకు బైలుదేఱు దినమువఱకును నా యెడల వినయభయభక్తులు కనఁబఱుచుచు నాకుపరమభృత్యుఁడుగానుండి యా దినమున సహితమువచ్చి పయినెల జీతమును పాతశాల జీతమును పుచ్చుకొని నన్నారికి సాగనంపినతఁడు నేను లేనిసమయములో నాకాస్మికముగా మాతే నేను మొదటపెక్కు సామాజికులతో నిండియుండిన వితంతువివాహ సమాజ ములో నాసామార్థ్యమువలన సామాజికులు లేకుండఁజేసితిననియు, నేనెదారిని బోవుచున్నానో యెవ్వరికినిదెలియకుండ పాటుపడుచుంటిననియు, మిథ్యా దోషారోపణములుచేయుచు నుత్తరమువ్రాయుట. ఆయుత్తరములోని కడపటి ప్రార్థనము తమకు నిరంకుశప్రభుత్వముగాక ప్రతినిధిప్రభుత్వము కావలెననుట. అతఁడు బుద్ధిహీనుఁడయి దుష్టులప్రోత్సాహముచేత ననాలోచితముగా నిట్లు వ్రాసినందుకు చింతనొందుచున్నాననియు, నేనుజేసినపని యెల్లరకును తెల్లమే గాన నిఁకముందేర్పడు సమాజములోఁ జేరి మీరు నాకంటె నెక్కువ పనిచే యుచుండఁగా చూచి సంతోషించెదననియు, నేను రాజమహేంద్రవరమునకు తిరిగి రాఁగానే సమాజము నేర్పఱిచి వివాహవ్యవహారము వారి కొప్పగిం చెదననియు, బదులువ్రాసి బందరుకుపోతిని. బందరునుండి నేను మరలిరా గానే న్యాయపతి సుబ్బారావుపంతులుగారు ఆతుర్మారి లక్ష్మీనరసింహముగారు

మొదలైన మిత్రులతో నాలోచించి, సభాహ్వానపత్రికను బంపి స్త్రీపునర్వి వాహ పక్షాభిమానులయిన నామిత్రులను వారిమిత్రులను సమకూర్చి 1884-వ సంవత్సరము జూఁ నెల 22-వ తేదిని క్రొత్తసమాజము నొకదాని నేర్పాటు చేసితిని. ఈ నూతనసమాజము రామకృష్ణయ్యగారును నేనును గవర్రాజు గారును ఆతుర్మారి లక్ష్మీనరసింహముగారును న్యాపతి సుబ్బారావు పంతులు గారునుజేరి పదునాఱుగురు సామాన్యసామాజికులతో నారంభమయినది. ఇది పూర్వసమాజముయొక్క యనుబంధమే యయినట్టును సమాజమువారి యాద రణక్రింద వివాహము చేసికొన్న వారందఱును నిందు సామాజికులయినట్టు పరి గణింపఁబడునట్టును నేర్పఱుపఁబడినది. సమాజములో నేడుగురు కార్య నిర్వాహక సంఘముగానుండుటకును, వారిలో నాఱుగురు సామాజికులచేతను ఒకరు వివాహములుచేసికొన్న వారిచేతను ఏటేట ఎన్నుకొనఁబడుటకును, నిర్ణయముజరిగి, శ్రీపైడా రామకృష్ణయ్యగారును నేనును బసవరాజు గవర్రాజుగారును ఆతుర్మారి లక్ష్మీనరసింహముగారును న్యాపతి సుబ్బారావు పంతులుగారును ఆచంట లింగరాజుగారును సామాన్య సామాజికులచేతను పోమంచి భీమశంకరముగారు పెండ్లికుమారులచేతను ప్రథమకార్య నిర్వాహక సంఘముగా కోరుకొనఁబడితిమి. మొదటినుండియు నున్నట్టు నన్ను సమాజ కార్యదర్శినిగాను, లక్ష్మీనరసింహముగారిని కోశాధిపతినిగాను, గవర్రాజుగారిని గణకునిగాను, సుబ్బారావు పంతులుగారిని కార్యనిర్వాహకసంఘ కార్యదర్శినిగాను, భీమశంకరముగారిని సహాయ కార్యదర్శినిగాను, ఏర్పఱిచిరి. సమాజమేర్పడిన యాదినమునఁనే సకుటుంబముగా ఒక సేవకునితోను సమాజ పురోహితునితోను వివాహపక్ష వ్యాపనముచేయుటకయి చుట్టుపట్ల మండలములలో సంచారముచేయుమని నన్ను కోరుటకును, నాప్రయాణ వ్యయములను సమాజమువారే భరించుటకును, ఒక నిర్ణయము చేయఁబడినది.

ఈవఱకిదియంతయు సరిగానేయున్నదిగాని దీనిని నిర్వహించుటకు ధనము కావలెను. 1882-వ సంవత్సరము జూఁ నెలలో శ్రీపైడా రామ

కృష్ణయ్యగారు రనుగ్రహించి పదివేల రూపాయలిచ్చిరి. ఆయిచ్చినప్పుడు మరల వివాహములగునన్న నమ్మక మాయనకు లేకపోవుటచేత రెండు సంవత్సరముల లోపల వివాహములు జరగనియెడల తమసొమ్ము తమకు మరల పంపివేయ వలసినదనియు, జరిగెడుపక్షమున వివాహమొకటికి వేయేసి రూపాయలను మాసవ్యయములకు నెలకు డెబ్బదియైదేసి రూపాయలును నాకు పంపుచుండ వలసినదనియు, ఆయన యేర్పాటుచేసిరి. మితిపెట్టిన రెండు సంవత్సములలోపల నే నెనిమిది వివాహములు చేయఁగలిగితిని. ఆయనయిచ్చిన యధికారప్రకారము నేను వ్యయముచేసి యుండినయెడల, జరగిన యెనిమిది వివాహములకు నెనిమిదివేల రూపాయలును, 1882-వ సంవత్సరము ఏప్రిల్ నెల మొదలుకొని మాసమునకు డెబ్బదియైదేసి రూపాయల చొప్పున 27 మాసములకును రెండు వేలపదునేను రూపాయలును, మొత్తము పదివేల పదునేను రూపాయలు కర్చు పెట్టి యీసమాజమువారికి నేను పదునేనురూపాయల ఋణము చూపియుండును. అట్లు చేయక నేను మితముగావాడి చెన్న పట్టణపు వివాహమున కొక్కదానికే 1671 రూపాయలు కర్చు పెట్టినను మొత్తముమీఁద నెనిమిదివివాహములకును 5668 రూపాయలు మాత్రమే వ్యయముచేసి మాసవ్యయములకు 1768 రూపాయలుమాత్రమే కర్చు పెట్టి, గృహములు కొనుటకయి వ్యయపఱచిన 1166 రూపాయలును పాత్రసామానులు వైద్యపుకర్చులు మొదలైన వానికిందనయిన 320 రూపాయలును కలుపుకొని యించుమించుగా 8921 రూపాయలు మాత్రమే కర్చు పెట్టి వేయి రూపాయలకంటె నెక్కువగా నిలువచూపితిని. సమాజము క్రొత్తదగుటను బట్టి చందాలు మొదలైనవి యేర్పడక పోవుటచేత కొన్ని మాసములవఱకు యథాపూర్వకముగా నే నే మాసవ్యయాదులు జరపుచుంటిని. నరసాపురమునుండి నేనువ్రాసిన యుత్తరమువలన రోషము వచ్చినవాఁడయి సంవత్సరమునర ప్రథమశాస్త్రపరీక్ష తరగతిలో చదివిన తరువాత పాఠశాలకు పోవుట మానుకొని పులవర్తి శేషయ్యగారు మండలన్యాయసభలో లేఖకోద్యోగమునందు ప్రవేశించెను.

రఘునాథరావుగారును చెంచలరావుగారును పెండ్లిలోభోజనములు చేయకపోయినను కులమువారయిన మాధ్వులు చెన్న పురిలోని యెనిమిదవ వివాహానంతరమున వారిని కొంతబాధింప నారంభించిరి. వారి యాచార్యుడైన యుత్తరాది మఠస్వామి చెన్న పురికివచ్చి కొంతకాలమచ్చట వాసమేర్పఱుచుకొనిరి. వృద్ధురాలైన తల్లియొక్క దీనాలాపములచేతను.....రావుగారి ప్రొత్సాహముచేతను తామొక దుర్బల నిమిషములో ప్రాయశ్చిత్తమునకు లోను గావలసివచ్చినదనియు, తాము యథాపూర్వముగానే వితంతూద్వాహ పక్షమునకు సాయము చేయుచుండెదమనియు, నాపేర చెంచలరావుపంతులుగారు తమ నిశ్వేదమును దెలుపుచు లేఖ్రవాసిరి. ఈవిషయమయి నేను రఘునాథరావుగారిపేర ప్రాసితినిగాని వారు ప్రత్యుత్తరమియ్యనుగ్రహించిన వారుకారు. ఆసంవత్సరాంతమున శీతకాలపు సెలవులలోనేనీపనిమీద మరల చెన్న పట్టణమునకుపోయి రఘునాథరావుగారి దర్శనము చేసితిని. వారు నన్నుచూచి "నేను ప్రాయశ్చిత్తముచేసికొంటినని మీకుప్రాసిన బుద్ధిహీనుడెవ్వడు?" అనిపలికి, వీరావేశముకలిగినట్లు దేహముపెంచి తలయూడించి సోత్సాహమైన గంభీరోచ్చైస్వనముతో "మాస్వామి యిప్పుడిక్కడనే యున్నాడు. ఈసమయమునందొక్క పెండ్లివారుకుదిరిరా, వాని యింటియెదుటనే పెండ్లిచేసి వానికి బుద్ధివచ్చునట్లు చేసియుందును" అని పండ్లుగీటుచు పిడుగులు పడుచున్నట్లు వీరాలాపములు పలికిరి. శూరత్వము మూర్తీభవించినట్లున్న వారి యాకార మునుజూచి వారి వాక్యారము వినునప్పుడు నాహృదయములో నొకవిధమైన వికారము పొడమి మేను గగురుపొడుచు వీరికున్న యుత్సాహములో నాకు నా లవవంతుండినపక్షమున నే నెంతోపనిచేసి యుండవచ్చునుగదా యని నాలో నాకే లజ్జపొడమఁ దొడఁగెను. ఈసంభాషణము ముగిసిన తరువాతనే నాయనను వీడ్కొని నాలోనే నీవిషయమునే యాలోచించుకొనుచు చెంచలరావుపంతులుగారి యింటికివెళ్లి వారిదర్శనముచేసి రఘునాథరావుగారి యింటనడచిన సంభాషణమును విన్నవించితిని. ఆయన యనాదరము సూచించు ముఖ

భావముతో "ఆయనమాటలకేమి లెండి?" అనిపలికి, నాతో నితరవిషయములను గూర్చి కొంతసేపు ముచ్చటించిరి. ఆయనవద్ద సెలవుగైకొని నేనింటికివచ్చు నప్పటికి కొందఱు విద్యార్థులు నన్ను చూడవచ్చి, మీరు పట్టణము వచ్చెదరని విని యొక వృద్ధ బ్రాహ్మణుఁడు నాలుగైదుదినములనుండి మీకొఱకు తిరుగు చున్నాఁడని చెప్పిరి. ఆయనను నావద్దకు తీసికొనిరండని నేను వారినిఁ బంపితిని. మఱునాటియుదయమున వారావృద్ధుని నాయొద్దకుఁగొనివచ్చిరి. నాని మిత్తమయి విచారించుచున్న కార్యమేమని నేనాయన నడిగితిని. చిత్తూరు జిల్లాలో నొక గ్రామమున నిద్దఱు బాలవితంతువులుగలరనియు, వారికి వివాహముచేయుటకు తల్లి దండ్రులొప్పుకొని యున్నారనియు, ఆయన నాతో చెప్పెను. వారిని వివాహము చేసికొనుటకు వరులున్నారాయని యడిగితిని. వరులును సంసిద్ధులయియే యున్నారని యతఁడు పలికెను. "అట్లయినచో నిఁక నాలస్యమెందుకు? చెంచలరావుగారివద్దకును రఘునాథరావుగారియొద్దకునుపో యివివాహము చేయింపరాదా?" అని నేనంటిని. "వారు నూటలవారేకాని కార్యములవారుకారు" అని యాయన నుడివెను. ఇందులో మీకింత శ్రద్ధయెందుకు? వితంతుకన్యలు మీకేమైన చుట్టములా? అని మరల నడిగితిని. "వారిదుస్థితి చూచి జాలినొంది మీరు చేయుచున్నది మంచికార్యమనియెంచి లోకోపకారముగావాక్సహాయము చేయవచ్చితిని" అని యాయన పరోపకార చింతఁగల వానివలె పలికెను. "అట్లయినచో మీకు నావలన కావలసిన పనియేమున్నది?" అని నేనడుగఁగా, అయోమార్గవ్యయముల నిమిత్త మిరువదిరూపాయలిమ్మని కోరితిని. ఇట్టివాండ్రు మోసము

చేసి సొమ్మపహరింతురని యాయన చెప్పెనుగాని సొమ్మపహరించిన యెడల ఆనష్టమును నేను భరించెదనని పలికి సొమ్మిప్పించి యావృద్ధబ్రాహ్మణు నక్కడి నుండియే పంపివేసితిని. చెంచలరావు పంతులుగారితో కొంతసేపు సంభాషించినతరువాత నాయనను వీడ్కొని బైలుదేఱి, తిన్నగా రఘునాథరావుగారి యింటికిఁబోయి యాయనను సందర్శించి "మీరు నిన్నటిదినమున వధూవరులు దొరకినపక్షమున స్వాములవారి యింటియెదుటనే వివాహము జరపించెదమని సెలవిచ్చితిరి. ఈశ్వరుఁడు మీయభీష్టమును శీఘ్రముగానే సిద్ధింపఁజేయునట్లున్నాఁడు. వధూవరులను గొనివచ్చుటకయి ప్రయాణవ్యయములకిచ్చి యొక మనుష్యుని నేనిప్పుడేపంపించితిని." అని చెప్పితిని. ఈ కడపటి వాక్యమును ముగించునప్పటి కాయన ముఖము కళావిహీనమయి వైవర్ణ్యము నొందెను. ఆయనచేతులు జోడించి నాకు నమస్కారముచేసి, "ఈపక్షమున పనిచేసినందునకు నేనీవఱకే బహుబాధలుపొందితిని. నేనిక దీనిలో సంబంధము కలిగించుకొనఁజాలను. క్షమింపుఁడు" అని స్పష్టముగాఁబలికిరి. నేనప్పటికాయనను వీడ్కొని బండిలో నింటికిఁబోయితిని. నాతోఁ జెప్పినట్లా ముసలాయన నాలుగైదుదినములలో వధువులనిద్దఱిని వారి జననీజనకులను వరులనిద్దఱను తీసికొనివచ్చి నాకప్పగించి తనదారినిపోయెను. ఆయన మరల నాకంటఁబడలేదు. తరువాత విచారింపఁగా నావృద్ధవిప్రుఁడు వధువుల మాతామహుఁడయినట్లు తెలియవచ్చెను. వెనుకటివలె నంతవిజృంభణముగాచేయక మాచేతనున్న వేయి రూపాయలనుమాత్ర మిరెండు వివాహములకును వ్యయపెట్ట నిశ్చయించుకొని ఆవధూవరుల కిటుంబమును బ్రహ్మసమాజ మందిరమునందుంచి, నామిత్రున కావిషయమును దెలిపితిని. చెంచలరావు పంతులుగారును రఘునాథరావుగారును నావద్దకువచ్చి యీవివాహములను చెన్నపట్టణములో జరపవలదనియు, తాము రాకపోయినయెడల తమ పేరుచెడుటయేకాని వివాహపక్షమునకే మియు లాభము కలుగదనియు, అంతేకాక తామీపక్షమును విడనాడినట్లు జనులకు తెలిసినపక్షమున ముఖ్యులు విడిచిరని యీపక్షమునకు నష్టమే కలు

గుననియు, అందుచేత తమగుట్టు బైలఁబడకుండ వివాహములను స్థలాంతర మునఁజేసి తమ్మవమానమునుండి కాపాడవలసినదనియు, ప్రయాణవ్యయములను తాము వహించెదమనియు నన్ను బహువిధములఁ బ్రార్థించిరి. నాకప్పటికి వారి కోరిక చెల్లించి వివాహపక్షము నపవాదమునుండి తప్పించుటయే యుచితమని తోఁచినది. ఈ యాలోచనలలో బహుదినములు గడచిపోయినవి. సెలవులంత ముకావచ్చుచున్నందున నేను పోవలసిన దినములు సమీపించుచుండెను. వివాహము లొక్కస్థలములోనే జరపుచుండుటకంటె వేఱు వేఱు తావులలో జరపించుట యధికలాభకరము గనుక మిొస్థలములో జరపబూనుకొనెదరా యని మేము స్త్రీపునర్వివాహ పక్షాభిమానుల కనేకులకు వ్రాసితిమి. వారిలో బళ్లారి నుండి రావుబహద్దరు సభాపతి ముదల్యారిగారు సమస్తవ్యయములను వహించి తమ పట్టణములో వివాహములను తాము చేయఁబూనుకొనెదమని వ్రాసిరి. వా సెలవులయి పోవచ్చినందున బళ్లారికి వెళ్ళి వివాహములుచేయించి తిరిగి రాజ మహేంద్రవరమువచ్చుట కవకాశముచాలక, వధూవరులు మొదలైనవారిని బళ్లా రికిఁగొనిపోయివివాహములుజరపివచ్చుటకు నామిత్రులయిన మన్నవ బుచ్చయ్య పంతులుగారి కొప్పగించి, వేయిరూపాయలను బుచ్చయ్యపంతులుగారి చేతి కిచ్చునట్లు చెంచలరావు పంతులుగారితో మాటూడి యేర్పాటుచేసి, నేను మరలివచ్చితిని. ఈప్రయాణమువలన మా క్రొత్తసమాజమునకు ధనముకూర్చి చెన్నపట్టణమునుండి పట్టుకొనిపోవుటకు బదులుగా చెన్నపట్టణములో నున్న వేయి రూపాయలనుకూడ వ్యయముచేసి వట్టిచేతులతో మాయూరుచేరితిని. 1885-వ సంవత్సరము పిబ్రవరి నెల 6-వ తేదిని బుచ్చయ్యపంతులుగారు పెం డ్లివారితో బళ్ళారికివెళ్ళినట్లు శ్రీ రఘుపతి వేంకటరత్నమునాయఁడుగారు నాకు తంతివర్తమానమును బంపిరి.* ఆనెల 12-వ తేదిని 15 ఏండ్లు ప్రాయము గల పెద్దవధువును చిత్తూరి సుబ్బారావుగారును, 12 ఏండ్లు ప్రాయముగల చిన్నవధువును జటప్రోలు రామారావుగారును బళ్ళారిలో వివాహమాడిరి.

---

* Marriage party Pantulu gone for celebration Bellary to.day.

ఇవి రామకృష్ణయ్యగారి ధనముతో మాచే జరగింపఁబడిన పదునొకండవ పం
డ్రెండవ వితంతు వివాహములు.

ఇప్పుడు వివాహములుచేయుటకు మాత్ర మేకాక ప్రతిమానమును చేయ
వలసిన వ్యయములకు సహితము సొమ్ము కావలసియున్నది. న్యాపతి -
సుబ్బారావు పంతులుగారును, సీ. నాగోజీరావుగారును, ఆత్మూరి లక్ష్మీనర
సింహముచెట్టిగారును, ఇతర సామాజికులును చందాలనొసఁగి సాయము
చేయుచున్నను, మావ్యయములకు వారౌదార్యముతో నిచ్చెడు ధనము చాల
కుండెను. అందుచేత చందాలు దయచేయుటకయి మహాజనుల వేఁడుట
యావశ్యకమయినందున, మాసమాజమువార ధనసాహాయ్యార్థమైన తమ విజ్ఞా
పన పత్రముతో నన్ను చెన్నపురి మొదలైన ప్రదేశములకుఁ బంప నిశ్చయిం
చిరి. మాపాఠశాలకు వేసవికాలపు సెలవులియ్యఁబడిన పిమ్మట మాసమాజము
వారిచే సమకూర్పఁబడిన యీక్రింది విజ్ఞాపన పత్రముతో చందాలు వేయిం
చుటకయి నేను సకుటుంబముగా చెన్నపురికి ప్రయాణమయి పోయితిని.—

" స్త్రీ పునర్వివాహము.

ఈక్రింద చేర్వాలుచేసిన మేము రాజమహేంద్రవర వితంతు వివాహ
సమాజపక్షమున మావేఁడికోలు వ్యర్థముకాదన్న సంపూర్ణ విశ్వాసముతో
ధనసాహాయ్య నిమిత్తమైన యీప్రార్థనను హిందూదేశముయొక్క జ్ఞానసం
పన్నులయిన మహాజనుల ముందుంచుట కనుజ్ఞ వేఁడుచున్నాము.

హిందువులలో నిర్బంధ వైధవ్యము వలనియనర్థములు చెన్నపురిరాజ
ధానియందును హిందూదేశముయొక్క యితర ప్రదేశములయందును గూడ
సర్వపక్షములను అత్యంతోత్సాహముతోను సమర్థతతోను ఈ నడుమనే విమ
ర్శింపఁబడినందున వానినిక్కడ మరల ననువదించుట మాకనావశ్యకము. హిం
దూసుందరులయొక్క పునర్వివాహమును శాస్త్ర మంగీకరించుచున్నదని మహా

జనులకు విశ్వాసము కలిగించుటకయి మాచేతనైన దంతయు చేసియున్నాము. ఈశ్వరాశీర్వాదమువలన మేము కడచిన మూఁడుసంవత్సరములలోపల బాల వితంతువులయొక్క పండ్రెండువివాహములను చేయునంత కార్యసాఫల్యము నింతవఱకు పొందియున్నాము; సాంఘికక్రొర్యమునకు తాళుటకయి శక్తుల నుగాఁజేయుటకొఱకు కొంత ధనసాహాయ్యముచేయఁబడెడు పక్షమున, వివాహములు చేసికొనుట కనేక బాలవితంతువులును యౌవనపురుషులును నున్నారని చెప్పుటకు మేము సంతసించుచున్నాము. హిందూస్త్రీల పునర్వివాహమును ప్రోత్సాహపఱుచుటకయి లంచములిచ్చుపద్ధతిని దేనిని అవలంబించుటకు మేము ప్రతికూలురముగా నున్నాముకాని సంఘముయొక్క ప్రస్తుతస్థితిని బట్టి కొంత ధనసాహాయ్యమత్యంతావశ్యకమయినట్లు కనఁబడుచున్నది. ఈ కార్యములకు విరోధముగా దురాగ్రహము బలముగా నున్నందున, ఈ వివాహములు చేసికొన్న వారు సర్వవిధములైన బాధలకును లోఁబఱుపఁబడుచున్నారు. వారు తల్లిదండ్రుల యిండ్లనుండి వెడలఁగొట్టఁబడుచున్నారు; బంధువులచేత విడిచిపెట్టఁబడుచున్నారు; సేవకులు వారిని విడిచి పోవుచున్నారు; జనులవద్ద పనిలోనుండుట తటస్థించినపక్షమున, వారు పనులలోనుండి తీసివేయఁబడుచున్నారు. కాఁబట్టి యట్టివారిని మరల సంసారయాత్ర యందు నిలువఁబెట్టుటకయి కొంత ధనసాహాయ్య మావశ్యకముగా నున్నది. మేము కొన్ని సమయములయందు వారికి కాపురములుండుటకయి యిండ్లియ్యవలెను; రోగసమయములయందు సాయము చేయవలెను; విద్యచెప్పింపవలెను; స్వయముగా సంపాదించుకొనుటకు శక్తులగువఱకును వారి జీవనమున కాధారములు కల్పింపవలెను. ఇవిగాక, మేము వివాహవ్యయములను భరింపవలెను; అపరిమితమయిన జీతములిచ్చి సేవకులను పెట్టవలెను; పెండ్లి తంతును నడుపుటకయి పురోహితునికియ్యవలెను. ఇంతవఱకు మేమివ్యయముల వన్నిటిని అత్యంత దేశాభిమానియు పరోపకార బుద్ధియు కాకినాడనివాసియు నయిన పైడా రామకృష్ణయ్యసెట్టిగారు మావశములోనుంచిన ధనము (సుమారు

రు 10,000 లు) నుండియు, ఇతరోదారపురుషులిచ్చిన సహాయధనమునుండియు, భరింపఁ గలిగినారము. మాయధీనములోనుంచఁబడిన ధనమంతయు నించుమించుగా వ్యయపడిపోయినది. ఇఁక మాపురోవృద్ధియంతయు మహాజనులవలన మేము పొందెడు ధనసాహాయ్యముమీఁద పూర్ణముగా నాధారపడియుండును. రాజాసర్. టీ. మాధవరావుగారు మాకు దయాపూర్వకముగా రు 500 లిచ్చి, యింకను సాయము చేయుటకయి వాగ్దానము చేసియున్నారు. ఈసంకటసమయమునందు మాకు తమ యుదారహస్తము నొసఁగి మేము పూనియున్న కార్యమును సాగించుటకయి మమ్మా శక్తులనుగాఁ జేయుటకొఱకు దేశక్షేమమును గోరువారి నందఱిని మేము వినయముతో వేఁడుచున్నాము.

చందాలును దానధనములును ఆర్బత్ నట్ కంపెనీవారిచేతఁగాని, ఈక్రింద చేర్వాళ్లుచేసిన యెవ్వరిచేతనైనను గాని స్వీకరింపఁబడి, సంవత్సరమున కొక్కపర్యాయము చందాదారులకు పూర్ణమైన లెక్క చూపఁబడును.*

వితంతువివాహ సమాజము.
రాజమహేంద్రవరము.
మేయి 1885.

సీ. నాగోజీరావు, బీ. యే.
కే. వీరేశలింగము.
ఏ. యల్. నరసింహాము, బీ, యే., బీ. యల్.
యస్. సుబ్బారావు, బీ, యే., బీ. యల్."

RE-MARRIAGE OF HINDU WOMEN.

* We, the undersigned on bahalf of the Widow Marriage Association of Rajahmundry, beg leave to lay before the enlightened Public of India the following appeal for pecuniary aid with the full confidence that we shall not be making it in vain.

నేను చెన్న పురిచేరినతరువాత చందాల నిమిత్తము గొప్పవారియిండ్లకు బండ్లమీద తిరుగుచు వచ్చుటయేకాక 1885-వ సంవత్సరము జూలై నెల 29-వ తేదిని బాబుగారి బాలికాపాఠశాలలో సభచేసి రాజమహేంద్రవర స్త్రీపునర్వివాహ చరిత్రమునుగూర్చి యుపన్యసించి యుపన్యాసావసానమున చందాలు వేయించుటకై ప్రయత్నించితిని. ఇది చందాల సభయగుటచే పెద్ద మనుష్యుల నేకులాసభకు రాలేదు. వచ్చి నాయుపన్యాసమును విన్నవారు

The evils of enforced widowhood among Hindus have been of late so warmly and so ably discussed from all points of view both in Madras and other parts of India that it is hardly necessary for us to recapitulate them here. We have done our best to convince the public that the remarriage of Hindu Women is sanctioned by the Sastras, and have, with God's blessing, so far succeeded that within the last three years 12 marriages of young widows have been performed, and we are glad to say that there are several young widows and young men who are willing to marry if some pecuniary help is given them to enable them to withstand social tyranny. We are averse to adopting any system of bribery for encouraging the remarriage of Hindu women, but some pecuniary help seems to be absolutely necessary in the present state of society. The prejudice against the movement is so strong that persons contracting such marriage are subjected to all sorts of annoyance. They are driven out of the house of their parents, are abondoned by their relations, and deserted by their servants; and if they happen to be in private service, their services are dispensed with. It is, therefore, necessary that some pecuniary help should be given to them to start them in life again. We have sometimes to provide them with houses to live in, help them in case of illness, educate them, and provide them with the means of livelihood till they can earn it for themselves. Besides, we

నూఱులకొలఁది యున్న ను చందాల పుస్తకమును పయికి తీయఁగానే యొక్క రొక్కరే యావలికిదాటి నూఱులకొలఁది నున్న వారు పదులకొలఁదియయిరి. ఆయున్న వారిలో కొందఱు కొన్ని చందాలను వేసిరి. నేను చదువుకొన్న యుపాధ్యాయులకండఱికిని నాయందత్యంతప్రేమ కలిగియుండెను. నేను ప్రవేశ పరీక్ష తరగతిలో చదువుకొను చుండినప్పుడు ప్రధానోపాధ్యా యుఁడుగానుండిన శ్రీ చెంగల్వ కుప్పుస్వామిశాస్త్రిగా రుపకారవేతనము నొంది యప్పుడు చెన్న పట్టణములోనుండి, నేను పట్టణమునకు వచ్చుట విని

---

have also to incur the Marriage expenses, hire servants at exhorbitant rates and pay the Priest for the performance of the ritual. All these expenses we have hitherto been able to bear from the funds (about 10'000 Rs.) placed at our disposal by that most patriotic and benevolent gentleman, Paida Rama Krishnaiya Chetty Garu of Cocanada and from the contributions of other liberal gentlemen. But the funds placed at our disposal have been nearly exhausted, and our further progress depends entirely upon the pecuniary aid we can secure from the public. Rajah Sir T Madhava Rao, has kindly contributed Rs. 500, has promised more help, and we beseech all the well wishers of the country to give us their helping hand at this juncture and enable us to further the movement we have undertaken.

Subscriptions and donations will be received by Messrs. Arbuthnot & Co., or by any one of the undersigned and full account thereof rendered to the subscribers once a year.

Widow Marriage Association,
Rajahmundry
May 1885.

C. NAGOJI ROW, B. A.
K. VEERASALINGAM;
A. L. NARASIMHAM, B.A., & B.L.
N. SUBBA RAO, B.A., & B.L.

నన్ను చూడ నభిలషించి నేనెక్కడనుంటినో తెలియక వాటిదినమున నే నుపన్యసింపఁ బోవుచున్నానని పత్రికాముఖమున నెఱిఁగి యుపన్యాసభవనమా నకు నన్ను వెదకుకొనుచు వచ్చిచూచి యాలింగనముచేసికొని ప్రియశిష్యుని తోడి సుఖసల్లాపమునందు కొంచెముసేపుగడపి, అయిదు రూపాయలు చందా నిచ్చిపోయిరి. నేనీప్రకరణమునందు వ్రాసినదానిలో విశేషభాగమీదినము నఁ జేసిన యుపన్యాసమునుండి కైకొనఁబడినదే. అప్పు డీయుపన్యాసము నందు సైడా రామకృష్ణయ్యగారినిగూర్చి యిట్లు చెప్పితిని.—

"ఈ వ్యయములన్నియు శ్రీ సైడా రామకృష్ణయ్యగారు మహా దార్యముతో మానసమాజమునకు దయచేసిన పదివేలరూపాయలతోనే జరపఁ బడినవి. ఈయన సాహాయ్యమే లేకయుండినయెడల మేమిందులో నొక్క-వివాహమునైనను జేయుటకు సమర్థులమై యుండము. కాఁబట్టి యీవివా హములకంతకును మూలాధార మీ మహాపురుషుఁడేయని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈయన కీమధ్య లక్షయేఁబదివేల రూపాయలు నష్టము వచ్చి నను, ఇప్పటికిని బహువిధముల నీమహాకార్యమునకు తోడుపడుచు నేయు న్నాఁడు. ఈ పదివేల రూపాయలునుగాక మొదటి రెండు వివాహములకు నయిన సమస్తవ్యయములను వహించుటయేకాక, ఈయనయే కొన్ని గృహ ములను సహితము పునర్వివాహదంపతులు కాపురముండుటకయి సమాజము వారివశమున నుంచియున్నాఁడు. పరోపకారశీలుఁడైన యీదయా శాలి యొక్క యీ యౌగ్యదానమును నేను వర్ణింపవలసినపనిలేదు. ఈయిచ్చిన ధనముపోయినను, తనువులుపోయినను, మటియేమిపోయినను, ఈయనకీర్తి యీ భూమండలములో స్థిరముగా నుండకపోదు. నావంటివారు కొందఱు పనిముట్లువలె కొంత యుపయోగపడినను, ఈకార్యవ్యాపనమున కీఘనుఁడే ముఖ్యకారణుఁడు."

ఈయుత్తమపురుషుని దృష్టాంతమునుజూపి సభవారిని సత్కార్యమునకుఁ బురికొల్పి,

"ఎవ్వరికిని భారముగానుండని యీ యుత్తమకార్యమునకు మీరు తోడుపడెడు పక్షమున, ఇంతవఱకును కాయ కష్టపడి శ్రీ వైడా రామకృష్ణయ్యగారి ధనముతో చేసినపనినే నేటినుండి మీధనముతోచేసి చేతనయినంత కృషిచేసి మీధనము సార్థకపడునట్లు సాధ్యమయినన్ని వివాహములను జేయింపఁ బ్రయత్నించెదను."

అని వాగ్దానము చేసితిని. తరువాత బండ్లు చేసికొనిపోయి చందాల నిమిత్తము గొప్పవారి గృహములకు తిరుగ నారంభించితిని. శ్రీపిఠాపురపు రాజుగారి దత్తపుత్రు లిన్నూఱు రూపాయలిచ్చిరి. చెంచలరావు పంతులుగారును రఘునాథరావుగారును చెఱి నూఱేసి రూపాయలును చందాలు వేసిరిగాని తరువాత వారియ్య ననుగ్రహింపలేదు. సాంబయ్యశెట్టిగారును, రాజరత్నము మొదలియారుగారును, రంగయ్యశెట్టిగారును, నంబెరుమాళ్లశెట్టిగారును, ఒకరొకరు ఇరువదిచ్చెదేసి రూపాయలు చందాలువేసిరి. ఇరువది, పదునేను, పది రూపాయలు ముగ్గురిచ్చిరి. బండి చేసికొని యొక గొప్ప గృహస్థునియింటికి చందా నిమిత్తము పోయితిని. మహోథనికుఁడై వితంతు వివాహములయం దత్యంతాదరము చూపుచు నేను పోయినప్పుడెల్ల ప్రత్యుత్థానముచేసి నన్నధిక గౌరవముతోఁ జూచుచుండెడి యాగృహస్థుఁడు చందా నిమిత్తము నేను పోయిన యాదినమునందు నాచేరుగలచీటి లోపలికిపోయిన యరగంటసేపునకు వెలుపలికివచ్చి తాను తొందర పనిమీఁద నున్నట్లు నిలుచుండియే రెండుమాటలుచెప్పి మరల లోపలికిఁబోయెను. ఆయనకు నిజముగా తొందరపనియే యుండి యుండవచ్చునుగాని నేను మాత్ర మది గొప్ప యవమానముగా భావించుకొని కోపముతో వెనుక మరలితిని. బాల్యము నుండియు నాది శీఘ్ర కోపోద్రేకమునొందెడు స్వభావము. కార్యార్థమయి యొరుల వేఁడు వారికుండవలసిన యోర్పుగాని వాఁ డనుసరించి తిరుగవలసిన యడఁకువగాని నాయొద్దలేదు. మొదటినుండియు నేను శాసించుటకేకాని యాచించుట కలవాటుపడిన వాఁడనుగాను. ఏహేతువుచేతనోకాని యీ

శ్వరుఁడు నన్ను కార్యవాదినిగాఁగాక ఖడ్గవాదినిగా సృజియించియున్నాఁడు. ఈయవమానము యాచింపఁబోయినందువలనఁ గలిగిన ఫలముగదా యని మన స్సులో పరితాపమునొంది, యిఁకముందెవ్వరిని యాచింపఁబోఁగూడదని నిశ్చ యము చేసికొని, మఱియెవ్వరియింటికినిబోక యోడసెక్కి రాజమహేంద్ర వరమున మాయింటికే పోయితిని. ఈసారి యైనప్రయాణవ్యయములను మాత్ర ము నేను పోగుచేసిన చందా సొమ్ములోనుండి పుచ్చుకొని, శేషమును సమా జము వారికిచ్చితిని. రాజమహేంద్రవరములోని మాసామాజికులు నెల చం దాల నిచ్చుచుండుటయేకాక వారిలో ననేకులు పెద్ద మొత్తములను సహితము దయచేసిరి. న్యాపతి సుబ్బారావు పంతులుగారు మున్నూఱు రూపాయు లిచ్చిరి; వాడ్రేవు చలమయ్యగారిన్నూఱు రూపాయలిచ్చిరి; కంచి కృష్ణ స్వామిరావు పంతులుగారును, సీ. నాగోజీరావు పంతులుగారును, ఆత్మూరి లక్ష్మీనరసింహము సెట్టిగారును, నూఱేసి రూపాయలిచ్చిరి. ఏఁబదిరూపా యలిచ్చిన వారొక్కరును, ఇరువదిచ్చెదేసి రూపాయ లిచ్చినవారు ముగ్గు రును, పదుచ్చెదేసి రూపాయలిచ్చిన వారిద్దఱును, పడేసి రూపాయలిచ్చిన వారనలుగురును, ఉండిరి. మావిజ్ఞాపనపత్రికను జదివి సహాయులైన వారిలో బెంగుళూరులోని యున్నత న్యాయసభలోని న్యాయాధిపతి (Judge)యైన ఏ. రామచంద్ర అయ్యరుగారు వివాహమొకటికి నూఱేసి రూపాయలు పం పుచుండుటయేకాక, ఆఱేసి నెలలకు నూఱురూపాయలు చందా నిచ్చుచుండిరి; ఇటీవల రావుబహదూరు ఏ. సభాపతి ముదల్యారిగారు వివాహ మొకటికి నూఱేసిరూపాయలచొప్పున బళ్లారినుండి పంపుచుండిరి. ఇట్లు నేకరించిన ధనముతో సమాజమువారు నెలజీతము లియ్యవలసినవారికిచ్చుచు, వివాహ ములు చేసికొన్నవారికి కావలసిన సహాయముచేయుచు, మిగిలినదానితో వివా హములు చేయుచుండిరి. ఈ సంవత్సరము డిసెంబరునెల 20-వ తేదిని జర గిన 18-వ వివాహమునకయిన మున్నూఱు రూపాయలును రామకృష్ణయ్య గారు రహస్యముగా నాయొద్దకుఁబంపిరి. ఈవివాహమునందు వరుఁడు పటా

నేని వెంకయ్యగారు; ఇతఁడు మొదట చిన్న యుపాధ్యాయుఁడుగానుండి పిదప కరణమయ్యెను.

వివాహమునిమిత్తము చెన్న పురికిఁగొనిపోఁబడి వివాహము జరగక మరల తీసికొని రాఁబడిన తఱుకు చలపతిరావుగారి మఱదలొకతె యింక ను వివాహముకాక నిలిచియుండెను. ఆచిన్న దానినిచ్చి వివాహముచేయుట కయి మంగళగిరి కృష్ణమూర్తియను మాధ్వబ్రాహ్మణబాలుని విద్య చెప్పించుచు నేను సంసిద్ధుని చేసియుంచితిని. అతఁడు మాయింట నేయుండి ప్రవేశ పరీక్షతరగతిలో చదువుచుండఁగా, ఆఱు నెలలకు పదుమూడేసి రూపాయల చొప్పున రెండుసారులు పాఠశాలజీతమిచ్చి, బట్టలు పుస్తకములు మొదలైన విచ్చి, స్ఫోటకము వచ్చినప్పు డిరువది రూపాయలు కర్చుపెట్టి, వివాహ మున కేర్పాటుచేసినప్పుడు చిన్న దానితల్లి స్మార్తురాలయిన తన కొమారి తను మాధ్వునకియ్యనని యాసంబంధమును నిరాకరించెను. తరువాత నాచిన్న వాఁడు ప్రవేశపరీక్షలో మొదటి తరగతియందు కృతార్థుఁడయి, పిలిచి పిల్లనిచ్చిన స్వజాతి కన్యను పరిణయమయ్యెను.

చిన్న దానితల్లి తన కొమారితకు వరునిగా కొమ్మరాజు గోపాలమను పేరుగల స్వశాఖవాఁడైన యొక ని యోగిబ్రాహ్మణబాలుని నావద్దకు తీసికొని వచ్చి వివాహముచేయుమని యడిగినది. అతఁడు చదువుకొన్న వాఁడు కాఁడు; అల్లరిగాతిరిగి తల్లిదండ్రుల మాటవినక లేచివచ్చినవాఁడు. ఈ హేతువులను బట్టి నేనాతనికి వివాహముచేయనని నిరాకరించితిని. అందుపైనామె ఆత్మూరి లక్ష్మీనరసింహముగారియొద్దకు వెళ్లి, ఆయన యొద్దనుండి శ్రీపైడా రామకృ ష్ణయ్యగారి కుత్తరము పుచ్చుకొని వరునితోడఁగూడ కాకినాడకు వెళ్లెను. అప్పుడు రామకృష్ణయ్యగారు నాకిట్లువ్రాసిరి.—

"చిన్నపిల్లతల్లి నాయొద్దకువచ్చెను. వివాహము జరుపుటకు నేనుకూడ మొప్పుకొన్నాను. ఇందునిమిత్తమయి మిక్కిలి ఆవశ్యకముగాను అని వార్య మముగా కావలసిన సాధ్యమైనంత తక్కువసొమ్మును దయచేసి నాకు తెలు

పుఁడు. ఇది అయినతరువాత మనముప్రస్తుతము వివాహములుచేయుఁట నిలుప వలెను.....

మనమిత్రుఁడు బీ.ఏ,బీ యల్ నాకువ్రాసిన యుత్తర మిూమె తెచ్చినది. ఈ పెండ్లి మశూలీలోచేయుట కాయనచెప్పెను. మనమాలాగున చేసినయెడల మనకు విస్తారము సొమ్ముకావలెను. ఒకవేళ అక్కడ తిరిగి చిక్కులుండును. ఇది రాజమహేంద్రవరములోనే చేయవలెనని నేనాలోచన చెప్పుచున్నాను. పిల్లవాఁడును అత్తగారునుకలిసి మాటాడిరి;ఇద్దఱు ఒప్పుకొన్నారు. మిూరెప్పుడు ముహూర్త మేర్పఱిచినను వెళ్లుటకతఁడు సిద్ధముగానున్నాఁడు. మెట్రిక్యులేషన్ వఱకుఁగాని మిడిల్ స్కూలు పరీక్షవఱకుఁగాని చదువుటకు మనమిూ కుటుంబమును సంరక్షింపవలెను. అతఁడీవఱకే కొంచెము చదివినవాఁడగుట చేత కడపటిదాని కొక్క సంవత్సరముచాలును.....ఈ వ్యయ ములకు నేనిచ్చుచున్నానని మిూవివేకవర్ధనిలో వ్రాయకుఁడు. దయచేసి నా పేరు రహస్యముగానుంచుఁడు."*

* "The mother of the little girl came to me. I also agree to perform the marriage ceremony. Please let me know the lowest amount of money which is most urgently and unavoidably wanting for this. After this we must stop performing marriages more for the present.....Our friend B.A,, B.L, wrote me which letter this woman brought-he said to perform this at Masuly. If we do so we want much money and perhaps there are troubles again. I propose to solemnise it at Rajahmundry only.

The boy and mother spoke together-they both agreed-he is ready to go over whenever you fix for it. As the boy is young we must support the family for the study up to matriculation or middle School examination for the latter one year is sufficient as he arleady studied some thing.....Do not write in your వివేకవర్ధని that I have been paying these expenses. Please let my name be secret."

ఆయన యుత్తరమునకు బదులుగా మున్నూఱు రూపాయలు కావలసి యుండునని నేను వ్రాసితిని. అందుమీఁద 24-వ పిబ్రవరి 1886-వ సం॥ కాకినాడనుండి వారు నాకిట్లువ్రాసిరి.—

"వివాహ విషయమైన మీయుత్తరము నాకందినది. నేను రు 800 లు మీకు పంపెదను. కాఁబట్టి వివాహ మారంభించి నాకు తంతివార్త పంపుఁడు. నేను సొమ్ము పంపెదను."*

ఈ నడుమను పెండ్లిచేసికొన్న కొందఱివలన కలిగిన కొన్ని చిక్కులను బట్టి యీ క్రొత్తపెండ్లికొడుకును పిలిపించి, సంవత్సరకాలము చదువునిమిత్త మయి నెల కెనిమిదేసిరూపాయల చొప్పున నిచ్చెడిదితప్ప మావలన ధనమూ గానియిండ్లుగాని నగలుకాని మఱియేదికాని యపేక్షింపఁగూడదని స్పష్టముగా చెప్పి, యతఁడందున కొప్పుకొన్నమీఁదట నతనిచేత నుత్తరమువ్రాయించి పుచ్చుకొని, మార్చి నెల మూడవతేదిరాత్రి వివాహమేర్పఱిచి, మండల న్యాయాధిపతి మొదలైన వారి కందఱికి నాహ్వానములు పంపితిని. వారందఱును వచ్చి వేచియుండిరికాని పెండ్లికొమారుఁడు రాకపోవుటచేత పెండ్లి నిలిచిపోయినది. ఈ సంగతులను దెలుపుచు నేను వ్రాసినలేఖ కుత్తరముగా మార్చి నెల 5-వ తేదిని రామకృష్ణయ్యగారు నాకిట్లువ్రాసిరి.—

"పెండ్లికి లిస్టరుదొరగారు మొదలైనవారిని పిలిచితినిగాని పెండ్లికొడుకు రానందున పెండ్లి జరగలేదని తెలుపుచు మీరువ్రాసిన యుత్తరమందినది. అటువంటి యాశాభంగములు కలుగునని నేనెఱుఁగుదును. ఇల్లూ శోరఁగలవాఁడను కానన్న షరతుతో నతని వద్దినుండి మీరుత్తరము పుచ్చుకొన్నట్టు మీయుత్తరములో చెప్పితిరి. మన మిల్లీయక పోయినయెడల,

---

* "Cocanada, 24th February 1886. My dear friend,

I have received your letter about the marriage. I shall send you Rs 300, so please commence the marriage and telegraph me, I shall despatch the money."

వారెక్కడనుందురు? మనమతనికేదో యిల్లియ్యవలెనుగాని, మనకువా రవిధే యులుగా నున్న పక్షమున వారు దానిహక్కును కలిగియుండరు. అటువంటి పరతు మీఁద నియ్యవలెను. నాయుద్దేశమిది. అట్లు చేయుఁడు. అతనిని మరలపిలిపించి వివాహమున కేర్పాటుచేయుఁడు. ఈ పెండ్లికూఁతురు కొఱ కును తల్లికొఱకును మనము విశేషవ్యయము చేసితిమి. ఇది మనముచేసినయెడల ముందు వివాహముల నిమిత్తమయి మనము శ్రమపడ నక్కఱలేదు. ఇష్టమున్న యెడల మనము మానివేయవచ్చును. ఇందునుబట్టి యీవిషయమై పెండ్లికొమా రుని ఉత్తరమిమ్మని యడుగుటకూడ ఆవశ్యకముకాదు. అయినను మీరీవఱకే యట్లుచేసితిరికాన పోనిండు." *

సిద్ధమయిన వివాహమునకు భంగముకలుగుట కిదియే ప్రథమముకాదు. చెన్న పట్టణమున కొకసారి నేను వెళ్ళియుండినప్పు డక్కడకూడ నొకవివా హమున కీలాగుననే భంగముకలిగెను. చెంచలరావు పంతులుగారి ముద్రాపత్ర

---

* "Cocanada, 5th March 1886. My dear friend,

I have received your letter stating that you have invited Mr. Lister etc., to the marriage, but as the bridegroom disappointed, the marriage did not take place. I know such disappointments will happen. You stated in your letter that you have taken a letter from the man on the condition of not claiming for a house. If we wo'nt give a house, where will they be? We must give him some house, but they will not have possession of it if they be disobedient to us. We must give on such condition. This is my object. Please do so. Please get the man again and arrange for marriage. We have spent much for this bride and her mother. If we do this, we need not take trouble in future for marriages. We can cease if we wish. Owing to this understanding it is not necessary fo ask even the bridegroom to give a letter on the subject. However as you had done it, it is no matter.

Yours truly, P. Ramakistiah"

కార్యస్థానము (Stamp office) లో నొకవైష్ణవుఁ డుద్యోగములోనుండెను; ఆయనకు పురుషసంతానము లేక యొక్కతెయే కూఁతురుండెను; ఆయొక్క కూతురును పతివిహీనయయ్యెను. ఆతనియొద్ద నిరువదివేల రూపాయల సొత్తుండెను. చెంచలరావు పంతులవారి ప్రోత్సాహముచేత ఆవైష్ణవుఁడు బాలవితంతువైన తన కొమారితకు పునర్వివాహము చేయుట కంగీకరించెను. ఇఁక తగినవరుఁడు కావలసియుండెను. నావద్దకు వచ్చుచుండెడువిద్యార్థులతో నే నీవిషయము ముచ్చటింపఁగా వారిద్దఱు వైష్ణవవిద్యార్థుల నన్నదమ్ములను నాయొద్దకుఁ గొనివచ్చిరి. వారిలో పెద్దవాఁడు పట్టపరీక్షతరగతిలోను, రెండవవాఁడు ప్రథమశాస్త్రపరీక్ష తరగతిలోను, క్రైస్తవ కలాశాలలో చదువుచుండిరి. వారిలో పెద్దాతనికివివాహమయ్యెనుగాని చిన్నతఁడు బ్రహ్మచారిగానేయుండెను. అతఁడన్న గారియనుమతిమీఁద నాబాలవితంతువును వివాహమాడుట కంగీకరించెను. నేనాతనినిగొనిపోయి చెంచలరావు పంతులుగారికిచూపి వధువుతండ్రిని పిలిపించి యాతనికికూడ చూపినపిమ్మట నతఁడు తనకొమారిత నాచిన్నవానికిచ్చుట కొప్పుకొనెను. కొన్ని దినములలోనే ముహూర్త నిశ్చయము చేయఁబడినందున నాటిసాయంకాలము నేనును చెంచలరావుపంతులుగారును వధువుగృహమునకు పోయి, వివాహసన్నాహమంతయు చేసి, మంత్రములు చెప్పుటకు యాజకుని నొప్పగించి, వరునావఱకే వారిగృహమునఁబెట్టి, వివాహమగునన్న నిశ్చయముతో మేమిరువురమును మాగృహములకుఁ బోయితిమి. నేను పరుండి నిద్రపోవుచుండఁగా రాత్రి పదిగంటలు దాటినతరువాత నొకమనుష్యుఁడు మాయింటికివచ్చి కేకలువేసి నన్ను లేపి చెంచలరావు పంతులుగారు పంపినయుత్తరము నాచేతికిచ్చెను. ఈవివాహవార్తను దెలిసికొనిముందుగా నెవ్వరో కుంభకోణములో నున్నవరుని మేనమామలకు తంత్రీవార్త పంపిరనియు, వారాచిన్నవానిమీఁద నేదో యభియోగముతెచ్చి పోలీసువారిని వెంటఁగొనివచ్చి పెండ్లి పీటమీఁదఁ గూరుచుండియున్నవరుని బలవంతముగా నీడ్చుకొనిపోయిరనియు, తెల్లవాఱుజామున వారువెళ్లెడు పొగబండి

లోనేయెక్కి కుంభకోణమునకుపోయి గోపాలరావుగారు మొదలైనవారితో మాటాడి వరునివిడిపించి తీసికొని రావలసినదనియు, ఆయుత్తరములోనుండెను. నేనప్పుడు మన్నవ బుచ్చయ్యపంతులుగారియింట బసచేసియుంటిని. కుంభకోణముపోయి యచ్చటివారితో మాటాడి కార్యసాఫల్యము చేసికొనివచ్చుటకు నాకాదేశభాపయ్యైన యఱవము తెలియదు. అందుచేత బుచ్చయ్య పంతులుగారిని ప్రయాణముచేసి, గోపాలరావుగారిపేర నుత్తరము వ్రాసియిచ్చి, ఆయన నారాత్రియే కుంభకోణమునకుఁ బంపితిని. ఆయన రెండు దినములలో పెండ్లికుమారుని విడిపించి తనవెంటఁ దీసికొని వచ్చెను. ఇంత కష్టపడి తీసికొని వచ్చినతరువాత వసువుతండ్రి తనకొమారితకు పెండ్లియోగము లేదనియు, ఉండినపక్షమున నాఁటి రాత్రి సిద్ధమైన పెండ్లిపీటలమీఁది వివాహము తప్పిపోయియుండదనియు, చెప్పి, నేనును చెంచలరావు పంతులుగారును ఎంత చెప్పినను మామాటవినక వివాహము మానివేసెను.

ఈచెన్న పట్టణపు వివాహమువలె పూర్తిగాచెడిపోక మారాజమహేంద్రవర వివాహము తరువాత జరిగినను రామకృష్ణయ్యగారి జీవితకాలములో జరగలేదు. మార్చినెల 17-వ తేదిని కొంత యింగ్లీతోను కొంత తెలుఁగుతోను రామకృష్ణయ్యగారు నాకీయుత్తరమును వ్రాసిరి.—

" Cocanada, 17th March 1886.

My dear friend,

I am suffering by a boil on the neck for the last 15 days. I have seen our A. L. Narasimham Gar and spoke to him every thing. Please see him. Dont lose Ravi Guruvavadhany's money. I got a letter from him. This correspondence made through Pari Vissayya Gar, pleader at Amulapur—the contents of which are a request to grant time to pay the money for the bond he executed. Please get a copy of the document and send me, or please send to Pari Vissayya Gar to complain

(కడచిన 15 దినములనుండి మెడనొప్పి కురుపుచేత నేను బాధపడుచున్నాను. నేను మన ఏ.ఎల్. నరసింహముగారిని చూచి సమస్తమును ఆయనతో మాటాడినాను. దయచేసిఆయనను చూడుఁడు. రావి గురువావధాని సొమ్ము పోఁగొట్టకుఁడు. అతనివద్దనుండి నాకు త్తరమువచ్చినది. ఈయుత్తర త్రత్యుత్తరములు అమలాపురములో స్లీడరైన పేరి విస్సయ్యగారిద్వారమున జరగినవి—దానిలోని సంగతులు వ్రాసియిచ్చిన పత్రపుసొమ్ము చెల్లించుటకు గడువిమ్మని ప్రార్థన. పత్రమునకు నకలు వ్రాయించి నాకుపంపుఁడు, లేదా వ్యాజ్యము వేయుటకు పేరి విస్సయ్యగారికి పంపుఁడు—ఇక్కడినుండి తెలుఁగు.)

యీవ్యవహారం విషయమయి విస్సయ్యగారు గురువావధానులు గారిని పిలిపించి కూకలువేశినందున్న గురువావధానులుగారు నావద్దకువచ్చి కొంచం వాయిదా యివ్వవలశ్నిది రూపాయలు యిస్తాననికోరి యీహాంశములే గురువావధానులుగారు ఉత్తరంవ్రాశి నాకు యిచ్చినారు. అది కావలశియుంటే మీకుపంపుతాను. దస్తావేజుకు కాపీ తయారుచేయించి విస్సయ్యగారివద్దకు పంపి కంప్లయింటు చేయవలెను.

గవర్రాజుగారు నాకు రు ౧౦౦ లు నూరురూపాయలు యివ్వవలశియున్నది. ఆరూపాయలు ఆయనకు వీలు అయినప్పుడు W. M. Association కు యిమ్మని చెప్పుకోరుతాను. సుబ్బారావు పంతులుగార్కి గవర్రాజుగారికీ నా Complements చెప్పుకోరుతాను. ఆయనకు తొందరయిచ్చి పుచ్చుకోవద్దు. యెప్పుడు యిష్టంవచ్చియిస్తే అప్పుడు పుచ్చుకొండి.

Yours truly P. Ramakistiah."

ఈయుత్తరము వచ్చువఱకును రామకృష్ణయ్యగారికి కురుపువేసినట్టే నాకు తెలియదు. రావి గురువావధానుల పత్రముయొక్క నకలు వ్యాజ్యము వేయించు నిమిత్తము తనకు పంపవలసినదని కోరుటచేత, ఈయుత్తరమందిన తరువాత సహితము కురుపపాయకరమైనదని నేను భావింపలేదు. తమ బంధువులను చూచుటకయి యీనాము వెళ్లి తిరిగి వచ్చినప్పుడు మూడుదినములుండి,

ఆత్మూరి లక్ష్మీనరసింహముగారు కాకినాడలో రామకృష్ణయ్యగారిని చూచుట తటస్థించెను. లక్ష్మీనరసింహముగారితో మాటాడితినన్న విషయము నాతో నాఁటికి పదివేల రూపాయలనిచ్చుటను గూర్చి మాటాడిన విషయమే ఈవిషయమయి మఱునాఁడాయన మరణశాసనమే వ్రాసియిచ్చెను. ఈవిషయమునుగూర్చి 1887-వ సంవత్సరారంభమున నేను సమాజసాంవత్సరికసభయందు "స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితు" లనుగుఱించి వ్రాసిచదివిదానిలో నిట్లు చెప్పితిని.—

"ఆటుపిమ్మట రామకృష్ణయ్యగారికడకు వచ్చినప్పుడు తాము తరువాత నిచ్చిన పదివేల రూపాయలును మొదటి రెండు వివాహములకు ప్రత్యేకముగా చేసిన వ్యయములును కట్టించిన యింట్లును స్త్రీ పునర్వివాహాభివృద్ధినిమిత్తమయిచేసిన యితర వ్యయములును కలుపుకొని యిరువదివేల రూపాయలయ్యెననియు, మొట్ట మొదట వాగ్దానముచేసిన మొత్తములో అవిపోఁగా మిగిలిన పదివేల రూపాయలును వేగిరమిచ్చెదననియుఁ జెప్పి మూలధనము వ్యయపడక వృద్ధివలన సమాజమునకు తోడుపడునట్లుగాఁ జేయుటకై యేమి చేయుట యుచితముగా నుండునని నన్నాలోచన యడిగిరి. అప్పుడు నేనొకసారి నాగోజీరావు పంతులవారియొద్దకును, ఇంకొకసారి ఆచంట లింగరాజుగారియొద్దకును వారితోఁగలిసిపోయి యాలోచించితిమిగాని యప్పుడెట్లుచేయుటకును నిశ్చయింపలేదు. దేశముయొక్క యభాగ్యముచేత నింతలో వారికవసానదశ సంప్రాప్తమయినందున, ఉద్దేశించిన పదివేల రూపాయలును మరణశాసనమూలమున నిచ్చి, చేసిన వాగ్దానమును చెల్లించుకొన్నారు."

రామకృష్ణయ్యగారు వ్రాసినయుత్తరము నాకందిన రెండుమూడు దినములలోనే యాయన కాలధర్మమునొందుట తటస్థించినది. వారు నాకువ్రాసిన యుత్తరములలో నిదియే కడపటిది. ఈయుత్తరమునం దుదాహరింపఁబడిన రాని గురువావధానులకథ నిచ్చట కొంత తెలుపవలసియున్నది. ఆకాలమునందు వితంతు కన్యలను తెచ్చెదమనియు, దారిబత్తెములకుఁ గావలయుననియు

చెప్పి, యనేకులు నావద్ద రెండును మూఁడును రూపాయలు పుచ్చుకొని మోస
ము చేయుచుండెడివారు. ఈరావి గురువావధానులు నాయొద్దకువచ్చి, అమ
లాపురము తాలూకాలోని యొకగ్రామములో అక్కచెల్లెండ్రిద్దఱు బాల
వితంతువులుగలరనియు నూఱు రూపాయలు బదులిచ్చినపక్షమున వారితండ్రి
ఋణవిముక్తుఁడయి యాపిల్లలను తనవెంట నాయొద్దకుఁబంపుననియు నమ్మకము
పుట్టచెప్పెను. అప్పుడు నేను కోరిన నూఱు రూపాయలను నాలవవివాహము
చేసికొన్న పులవర్తి శేషయ్యగారిచేతి కిచ్చి, ఈయనవెంట కోనసీమలోని
యా గ్రామమునకువెళ్ళి యానూఱు రూపాయలును తండ్రి పిల్లలను తీసికొని
వచ్చి యొప్పగించిన తరువాతనిచ్చి యా బ్రాహ్మణుని తోడఁగూడి నిరువురు
బాలవితంతువులను తీసికొని రావలసినదని చెప్పిపంపితిని. గురువావధానులు
శేషయ్యగారిని చెప్పిన గ్రామమునకుఁ గొనిపోయి చెఱువుగట్టుమీఁద కూరు
చుండఁబెట్టి, మీరు గ్రామములోనికి వచ్చినజను లనుమానపడుదురనియు;
అందువలన కార్యవిఘాతము కలుగుననియు, రూపాయలు తనచేతి కిచ్చిన
పక్షమున తండ్రికిచ్చి యరగంటలోపల పిల్లలతోవచ్చి కలిసికొనెదననియు
చెప్పినమ్మించి తొంబదిరూపాయలుపుచ్చుకొని గ్రామమువంకనడిచి యదృశ్యుఁ
డయ్యెను. నామిత్రుఁడాచెఱువుగట్టుమీఁదగంటలకొలఁది వేచియుండి యాతని
రాకకానక, గ్రామములోనికిపోయి విచారించి యచ్చట సహిత మతనిజాడ
తెలియక, నిరాశచేసికొని యొక్కఁడును మరలి నాయొద్దకువచ్చెను. తరు
వాత గురువావధానులను పిలిపించి బెదరించి యామొత్తమున కాతనివలన
పత్రము వ్రాయించి పుచ్చుకొంటిమికాని యతఁడు సొత్తేమియులేనినిగ్గుఁ
డగుటవలన రామకృష్ణయ్యగారువ్రాసినట్టు వ్యాజ్యమునకు సొమ్ముదండుగపెట్టక
యసలుసొమ్మును వదలుకొని యూరకుంటిమి. ఒక్క యీగురువావధానులు
మాత్రమేకాక యితరులుకూడ మమ్మొ మోసముచేసినవారును మోసముచేయఁ
బ్రయత్నించినవారును పలువురుండిరి. "విశాఖపట్టణమునుండి యొక బ్రాహ్మ
ణుఁడు వితంతుకన్యలను తీసికొని వచ్చెదననిచెప్పి మునిస్వామిని విశాఖప

ట్టిణ మండలమునందు వెక్కు దినములుత్రిప్పి తుదకు కొంత సొమ్మెత్తుకొని పాతిపోవుట మొదలైనవార్తలను పలువురెఱిఁగియుందురు." అని నాయుప న్యాసములో వ్రాసియుంటిని. అట్టివార్తల నటుండనిచ్చి చదువుకొన్నవారు నన్ను మోసపుచ్చి ధన మపహరింపఁజూచిన యొక వింతయైన ప్రయత్నమును గూర్చి మాత్రము కొన్ని పంక్తులు వ్రాసెదను. 1887-వ సంవత్సరము అక్టోబరు నెల 31-వ తేదిని కలకత్తానుండి నాకీక్రింది తంత్రీవార్త వచ్చినది.—

"To
Kandukuri Viresalingam
Pantulu Garu,
RAJAHMUNDRY.

From
L. Shanmukaram,
Barabazar

Got widow × Widower arranged × starting × spent 100 × send 235 by wire 46 Burtola × Particulars posted."

(వితంతువున్నది × విధురుఁడేర్పఁబడెను × బయలుదేఱుచున్నాము × 100 కర్చుపడినవి × తంత్రిమూలమున 46 బర్టోలాకు 235 పంపుఁడు × వివరములు టపాలో వేయఁబడినవి)

ఇందు వేరొక్కనఁబడిన లాలా షణ్ముఖరాముగారు విశాఖపట్టణమందలి క్రైస్తవోన్నత పాఠశాలయం దుపాధ్యాయుఁడుగానున్న క్రైస్తవుఁడు. నా కును ప్రథమవివాహము చేసికొన్న గోగులపాటి శ్రీరాములు గారికిని మిత్రుఁడు. ఈయన కలకత్తా యెందుకు వెళ్లెనాయని సందేహము కలిగి,

"From
Kundukuri Veeresalingam
Rajahmundry.

To
Gogulapati Sriramulu Garu
Police Head Quarters,
VIZAGAPATAM.

Wire where Shanmukharam is × Is he in Calcutta ? Reply prepaid 8 As."

(షణ్ముఖరాముగా రెక్కడనున్నారో తంతియిమ్మ్ము. ఆయన కలకత్తాలోనున్నాఁడా? ప్రత్యుత్తరమున కెనిమిదణాలు కట్టఁబడినవి.)

అని విశాఖపట్టణమునకు నవంబరు మొదటితేదిని గోగులపాటి శ్రీరాములుగారికి తంత్రీవార్తనంపి, ఆదినమునసే కలకత్తాకుకూడ నీక్రింది తంత్రీవార్తను బంపితిని.—

"From
K. Veerasalingam
Rajahmundry.

To
L. Shanmukharam Garu
46 Burtola, Barabazar,
CALCUTTA.

Wire the caste and country of the couple.

(వధూవరుల కులమును దేశమును తంత్రీముఖమున తెలుపుము)

విశాఖపట్టణము గోగులపాటి శ్రీరాములుగారికి పంపిన తంత్రీవార్త రెండవ తేది నిట్లు బదులువచ్చెను.—

To
Viresalingam Garu,
Gov. College, Rajahmundry.

From
Gogulapati Sriramulu.
Vizagapatam.

Your Telegram just to hand ÷ Shanmukharam at Vizagapatam."

(మీతంతివార్త యిప్పుడేయందినది. షణ్ముఖరాము విశాఖపట్టణములోనున్నాఁడు.)

ఆదినమునసే కలకత్తానుండియు తంత్రీముఖమున నిట్లు ప్రత్యుత్తరము వచ్చినది.

"To
K. Veeresalingam Pantulu Garu
Rajahmundry.

From
L. Shanmukharam
Calcutta.

Vidikas × Kristnapuram Vizagapatam District × preferable send urgently × Address 48 Burtola. Reply ordinary.

(వైదికులు × విశాఖపట్టణ మండలములోని కృష్ణపురము ×
ముఖ్యముగా శీఘ్రముగా పంపుఁడు × నావిలాసము
48 బగ్గోలా × సామాన్య ప్రత్యుత్తరమిండు)

ఇప్పుడు మోసము స్పష్టముగా తెలిసినది. అయిదవ తేదిని సొమ్ముపంపు చున్నానని మోసగానికి తంత్రీవార్తపంపి, ఈలోపల కలకత్తాలోని మిత్రుల కును పోలీసువారికిని తంత్రీవార్తలుపంపి, యీవంచకుని పట్టించి దండింపఁ జేయవలెనని మొదట నాలోచించితినిగాని ముందు వ్యయప్రయాస ములకు కారణమగునని తలఁచి యీప్రయత్నమును మానివేసితిని.

"పదిమంది చేరినతరువాత కొన్ని మనస్తాపములును చిక్కులును కలు గక మానవుగాని చేసిన మహాకార్యమును తలఁచుకోఁగా, అవి యెంతమాత్ర మును గణనకు తేఁ దగినవిగానుండవు. కొందఱు ధనాశాపరులుగానుండి పలు మిషలమీఁద తొందరలు కలుగఁజేయవచ్చును; కొంద ఱవివేకముచేతను కొందఱు దుస్స్వభావముచేతను తగవులాడవచ్చును."

అని 1885-వ సంవత్సర మధ్యమున స్త్రీపునర్వివాహచరిత్రమునుగూర్చి నేనిచ్చినయుపన్యాసములో వ్రాసియుంటిని. అవివేకముచేత చేయఁబడినవి తొలఁగింపఁ దగినవిగానుండును; దుస్స్వభావముచేత చేయఁబడినవియు కొంత వఱకు తొలఁగింపఁదగినవిగా నుండవచ్చును. కాని లోకోపకారధురీణుల మని యు స్వార్థత్యాగులమనియు చెప్పుకొనుచు ధనాశాపరత్వముచేత పలుమి షలమీఁద బుద్ధిపూర్వకముగా చేసెడివారి యకార్యములు మాత్రము క్షంతవ్య ములుగావు.

1887-వ సంవత్సరారంభమున సమాజమువారిముందు స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమాన స్థితులనుగూర్చి చదివిన యుపన్యాస ములో నిట్లు వ్రాసితిని.—

"1884-వ సంవత్సము జనేవరు నెలలో నల్లగొండ కోదండరామయ్య గారి వివాహమగువఱకును సామాజికులకును వివాహములు చేసికొన్న వారికిని

ఐకమత్యమున కేమియు కొఱంతరాలేదు. కోదండ రామయ్యగారి వివాహము నిమిత్తమయి కన్యను తీసికొని రావలసినదని నేను పులవర్తి శేషయ్యగారిని పంపినప్పు డాయన సంకోచింపక పెండ్లికూఁతురువారి వస్తువులను సహితము కొంతదూరము సంతోషపూర్వకముగా మోచుకొనివచ్చుట యీ యైకమత్యమున కొకనిదర్శనముగా చెప్పవచ్చును.....

.....కోదండ రామయ్యగారి వివాహమయిన రెండుమూడు మాసములలో కొన్ని కలహకారణములు గలిగినవి. లోకములో వైరమునకును నేరములకును ఏవికారణములుగానుండునో తెలిసినవారికీ వైరమునకుఁ గల కారణమును తెలుపవలసిన పనియుండదు."

ఈ కారణము ధనాశయని నాయాశయము. ఈవితంతువివాహ ప్రయత్నమునకు నేను పూనినప్పుడు పామరులును పూర్వాచారపరాయణులు నయిన విపక్షులవలనిదూషణములకును బాధలకును నేను సంసిద్ధుఁడ నయితినిగాని స్వపక్షులలోనివారు నాకు తొందరలిచ్చి నన్ను బాధింతురని స్వప్నావస్థయందును దలఁపలేదు. అందులోను ముఖ్యముగా నావలన బహులాభములనుపొంది లోకోపకారార్థమే తాము సర్వకష్టములకును లోనుగా నున్నట్టు పలుమాఱు పలుకుచుండువారు నా కాయాసము కలిగింతురని నేను బొత్తిగానే తలఁపలేదు. అన్నియు మనము తలఁచుకొన్నట్టు జరగవు. మనుష్యుఁడు తానొకటి తలఁచిన దైవమింకొకటి తలఁచును. నేను నరసాపురము వెళ్లియుండినప్పుడు 1884-వ సంవత్సరము మెయినెల 6-వ తేదిని పులవర్తి శేషయ్యగారు నాకు వ్రాసిన యుత్తరమునకు 8-వ తేదిని నేనిచ్చినప్రత్యుత్తరములో నతఁడు వ్రాసిన యుత్తరము స్వబుద్ధిచేతఁగాక పరుల ప్రోత్సాహముచేత వ్రాయఁబడినదని నేను వ్రాసితిని. (అతని యుత్తరమును నాప్రత్యుత్తరమును ఏలూరి లక్ష్మీనరసింహముగారు నామీఁద తెచ్చిన మాననష్టపు వ్యాజ్యములో దాఖలు చేయఁబడి నాయొద్దకు మరల రాలేదు.) అతని నాయుత్తరము వ్రాయునట్లు ప్రోత్సాహపఱిచినవారు కోదండరామయ్యగారని నేను నమ్మితిని. అయినను

నేనది మనస్సులో నుంచుకొని నే నాయనకపకారము చేయుటకుఁగాని సమ
యమువచ్చినప్పుడు చేతనైన సాయము చేయకుండుటకుఁగాని యెప్పుడును
తలఁచుకోలేదు. ఇది జరిగిన రెండుమూఁడు మాసములలోనే క్రొత్త సమాజ
మును స్థాపించిన యిరువది దినములలోపల నీయన కప్పగింపుండిన (యిరువది
రూపాయల జీతముగల) యుపాధ్యాయపదము పిల్లలతో నెప్పుడు నటుచుచు
విశేషవాగ్వ్యయము చేయవలసినదగుటచేత నీయన శ్వాసకోశములకు సరిపడ
లేదన్నప్పుడు నేనీయనకు ముద్రాశాలలో కార్యనిర్వాహకోద్యోగమియ్య
వలెనని సహితమెంచితిని. 1884-వ సంవత్సరము జూలయి నెల 11-వ తేదిని
కోదండరామయ్యగారు నాకిట్లువ్రాసిరి.—

"ఈనడుమ మీరు నన్ను ముద్రాశాల కార్యనిర్వాహకునిగా నియమింప
నుద్దేశించినట్లు యన్-సుబ్బారావుగారు నాతో చెప్పుచున్నారు. రేపటి
మధ్యాహ్నమునుండి నాసేవ నర్పించుటకు నాకాక్షేపణలేదు. ఉద్యోగము
నిచ్చి, పనిచేయవలసిన గంటలను జీతమును నిర్ణయింప దయచేయుడురని
కోరుచున్నాను. (Mr. N. Subbarao tells me that you the other day proposed to employ me as the manager of the Press, I have no objection to offer my services from tomorrow afternoon. I hope you will be good enough to make the appointment and fix the working hours and pay.")

ఈయన కీయవలసిన జీతముకాని, పనిచేసెడు గంటలుకాని, మాపని
కనుకూలపడనందున నేనీయన కీయుద్యోగమీయలేదు. మావీధినినున్న చయ
నులుగారి యిల్లు కొన్నప్పుడు నేనందు మూడు కుటుంబముల నుంచఁదలఁచి
ముందుగా నీయన కోరుకొన్న భాగమునఁగా వంటయిల్లును భోజనముల
యిల్లును పడకగదియు నున్న భాగము నీయవకిచ్చి, యొక భాగములో తణుకు
చెలపతిరావుగారి కుటుంబమును, చావడి భాగములో చేబోలు వెంకయ్యగారి
కుటుంబమును, కాపురముంచితిని. కోదండరామయ్యగారు తానున్న యిల్లు
బాగుచేయించుటకయి కావలెనని కోరుచురాఁగా మార్చి నెలలో 6 రూపా

యలును, క్రొత్తసమాజము స్థాపింపఁబడిన తరువాత జూలయి నెలలో రు. 5-5-0లును, సెప్టెంబరు నెలలో రు. 25-0-0లును, అక్టోబరు నెలలో రు. 15-0-0లును, మొత్తము రు. 51-5-0 లిచ్చితిని. ఈయనయొక్క యింటికి తక్క సరిపఱుచుకొనుటకయి మఱియెవ్వరియింటికిని నే నేమియు నియ్యలేదు. చీదవాఁడయ్యను చేబోలు వెంకయ్య తనకిచ్చినచావడి భాగమును తానును భార్యయు కష్టపడి బాగుచేసికొని గదు లేర్పఱుచుకొని స్వయముగానే వాసార్హముగా చేసికొనెను. ఇట్లయ్యను నల్లగొండ కోదండరామయ్యగారు దీనినంతను మఱచిపోయి, 1886-వ సంవత్సరమునందును 1887-వ సంవత్సరమునందును గోదావరి వఱదలు విశేషముగావచ్చి ప్రవాహము వీధులలో ప్రవేశించి యిండ్లకు కొంత నష్టము కలుగఁజేసినప్పుడు యుక్తసమయములో కొంచెము బాగుచేసికొనకపోవుటచేత కోదండరామయ్యగారున్న యింటివీధిగోడ కొంతకూలఁగా తాను సమాజముయొక్క కార్యనిర్వాహక సంఘమునకు సహాయకార్యదర్శిగా వచ్చినతరువాత నేను తనయందుఁగల ద్వేషముచేత తనయిల్లు బాగుచేయింపక పోవుటనుబట్టి యది చెడెనని నావిూఁద దోషారోపణము చేయుచు నన్ను దూషించుచు 1888-వ సంవత్సరము ఫిబ్రవరినెల 15-వ తేదిని కార్యనిర్వాహక సంఘమున కొక విజ్ఞాపనము పంపెను. ఆవిన్నపమానెల 26 తేదిని విచారణకు వచ్చినప్పుడు నేనాయనయింటి మరమ్మతు నిమిత్తమయి యిచ్చినసొమ్ము లెక్కలను, సొమ్ముచేకొన్నందున కాయన నాకిచ్చిన స్వీకారపత్రములను సభవారి ముందు పెట్టఁగా వారీక్రింది నిర్ణయమునుచేసిరి.—

"Read Mr. Kothandaramiah's letter of 15th February 1888. The managing committee records its regret at the tone of his letter. Mr. Kothandaramiah has been heard and it is resolved that he has not proved that Mr. Viresalingam neglected to repair his house." (1888-వ సంవత్సరము ఫిబ్రవరి నెల 15-వ తేది గల కోదండ రామయ్యగారి లేఖచదువఁబడినది. కార్యనిర్వాహకసంఘము మాయన లేఖ యొక్క భాషనుగూర్చి తన చింతను తెలుపుచున్నది. కోదండరామయ్య

గారు చెప్పినదివిని, తనయింటిని మరమ్మతు చేయుటకు వీరేశలింగముగా రశ్రద్ధ చేసినట్లాయన బుజువు చేయలేదని నిర్ధారణము చేయఁబడుచున్నది.)

P. Srinivasa Rao, (పి. శ్రీనివాసరావు) *Chairman.*

K. Viresalingam, (కె. వీరేశలింగము)

N. Kothandaramiah, (ఎన్. కోదండరామయ్య)

B. V. Jogayya. (బీ. వీ. జోగయ్య)

B. Gavarraju, (బీ. గవర్రాజు)

చేసిన నిర్ధారణముల ప్రకార మప్పుడున్న కార్యనిర్వాహకసంఘమువారందఱును ప్రాఁతిచేయుచుండుట యాచారమగుటనుబట్టి యీనిర్ధారణములో కోదండరామయ్యగారు సహితము ప్రాలుచేసిరి. ఈగృహవిషయమైన కోదండరామయ్యగారి చర్య ముందు కొంతచూపఁబడును. ఆరెండుసంవత్సరములలోను గోదావరి ప్రవాహము వెనుకనున్న కోదండరామయ్యగారి యింటిలోనికి వచ్చినట్లే ముందువైపుననున్న చేబోలు వెంకయ్యగారియింటిలోపలికిని వచ్చెను. వెంకయ్య యుక్తసమయములలో తగిన బాగుచేసికొనుచు వచ్చినందున నాతనియింటికంత యపాయము కలుగలేదు. ఇన్నీసుపేటలో నేనుకొన్న స్థలమునందిల్లుకట్టఁబడిన తరువాత తణుకు చెలపతిరావుగారి కుటుంబము నచ్చటికి పంపివేసి, యానడిమియింటిలో పదుమూఁడవ వివాహము చేసికొన్న పటూనేని వెంకయ్యగారి కుటుంబము నుంచితిని. రామకృష్ణయ్యగారొక సారి రాజమహేంద్రవరమునకు వచ్చినప్పుడు కోదండరామయ్యగారు తనకాయిల్లుచాలదని యాయనతో మొఱ్ఱపెట్టుకోఁగా రామకృష్ణయ్యగారును నేనును గలిసిపోయి చూచినప్పు డాయిల్లిద్దటికే యిచ్చిన పక్షమున విశాలముగా నుండునని యాయన నాతోఁ జెప్పిరి. మంగళవారపు పేటలో కొన్న స్థలములో నిల్లుకట్టిన తరువాత పటూనేని వెంకయ్యగారి నచ్చటికిపంపివేసి యా యిల్లిద్దటికే యిచ్చెదనని నేను చెప్పితిని.

విద్యలేని మూఢులు పలువురుచేరి చేయుదానికంటె విద్యాధికుఁ డొక్కఁడు చేయుహాని శతగుణము లధికముగానుండును. మనదేశములో యా చ్ఞావృత్తి హేయముగా నెంచఁబడకుండుటయు పాటుపడక కూర్చుండుట గొప్పయని తలఁపఁబడు చుండుటయు, చిరకాలాగతాచారము లగుటచేత కాయకష్టపడక నిరుద్యోగముగా కూర్చుండి స్వోదరపోషణార్థ మితరులను వేఁడి ధనార్జనముచేయుట లాఘవమని యెవ్వరును భావింపకున్నారు. అందు చేత నెల్లవారును ధనాకర్షణమునకు వెరవున్న పక్షమున నేయుపాయముచేత నైనను సాధ్యమైనంత డబ్బు లాగవలయుననియే యత్నించుచుందురు. వికలాంగులుగాక యవయవపటుత్వముగల వారందఱును పాటుపడవలసిన వారే యనియు పాటుపడ నొల్లనివారికి ధనదానముచేసి సోమరితనమును ప్రోత్సాహపఱుచుట పాపమనియు నామతము. నేను పాటుపడెడివాఁడను; ఇతరులు పాటుపడవలసినవారని తలఁచెడివాఁడను. కాయకష్టమువలనిగౌరవము నెఱుఁగని ముంజులూరి గోపాలముగారు (పంచమ వివాహవరుఁడు) జూ౯ నెల జీతము పుచ్చుకొన్నతరువాత తాను ముద్రాశాలలో పనిచేయనననియు, (ద్వితీయవివాహవరుఁడు) రామచంద్రరావునకును(చతుర్థవివాహవరుఁడు) శేషయ్యకును ఇచ్చుచున్నట్లే తనకును నెలకెనిమిదేసి రూపాయలచొప్పున నియ్యవలెననియు నన్నడిగెను. వారి రువ్వురును చదువుకొనుచున్నారు గనుక నిచ్చుచున్నాననియు, చదువులేక దృఢకాయుఁడవైయుండియు కష్టపడనొల్లని నీకూరక యియ్యననియు నేను దృఢముగాఁ జెప్పితిని. ఎట్లియ్యరో చూతమని యతఁడును బండతనముచేసెను; దేవుఁడిచ్చిన యవయవముల నుపయోగింప నొల్లక యొడలు దాఁచుకొనఁదలఁచినవాఁడు తత్ఫలమనుభవింపవలసినవాఁడే యని నేనును సామ్మియ్యకుంటిని. తాను పుచ్చుకొన్న జీతపుసొమ్మయిపోయిన తరువాత తిండికి లేక రామకృష్ణయ్యగారి యొద్దకు కాకినాడకు పోయి యతఁడు తన యవస్థను చెప్పుకొనెను. ఆయనయతనికి కొన్ని రూపాయలిచ్చి పంపివేసి, తరువాత నన్ను రాజమహేంద్రవరములో కలిసికొన్నప్పుడు మన

లో చేరినవారు చెప్పినమాటవిననివారయినను, కష్టపడుచున్న యెడల సాయము చేయు చుండ వలెనని చెప్పెను. కాయకష్టపడఁగల దృఢశరీరు లుద్యోగము చెప్పినను చేయక సోమరితనమున కాలము గడప నిశ్చయించుకొన్నప్పు డట్టి వారికి ధనదానముచేత సంతుష్టి కలిగింపఁ జూచుట నానియమములకు విరో ధమయినందున మీరు చెప్పినను మీధనములోనుండియైనను నేనియ్యనని మో మోటము లేక ఖండితముగాఁ జెప్పితిని. ఈవిషయమున 1888-వ సంవత్సరము సెప్టెంబరునెల 9-వ తేదిని ఆయన నాకిట్లు వ్రాసిరి.—

(ఆముంజులూరి చిన్నవాఁడు మీరు కోరినట్లు యుక్తముగా నడుచు కోక పోయినయెడల, నెమ్మదిగా మీరతఁడు దానిని చేయునట్లు చేయవలెను. అతఁడు విధేయుఁడయి మిమ్మ్ప్రీతునిఁజేయవలయును. అప్పుడు మీ శక్తిలో నున్నదంతయు నతనికి మీరే చేయుదురనుటకంటె ఎక్కువగా నేదియు నేను వాగ్దానము చేయలేదు. వారు మిమ్మెట్లు బాధించుచుందురో నేనెఱుఁగుదును. వారికి మీరు మీచేత నైనంతచేయుదురనియు మీస్థితిని పిత్రుచిత మైన దాని నిగాచేసికొంటిరనియు నేనెఱుఁగుదును. నేను సంబంధము కలిగించుకోను).*

ఇట్లు వ్రాసినను రామకృష్ణయ్యగారతనికి రహస్యముగా సొమ్మిచ్చు చుండిరి. వారు వ్రాసినట్లు నేకులప్పుడప్పుడు సొమ్మునుగూర్చి నాకు తొందర కలుగఁజేయుచుండుట వాస్తవమే. అడిగినదెల్ల నిచ్చుటకు నేను రామకృష్ణ య్యగారివలె ధనికుఁడనుగాను; ఒకవేళ నేనియ్యఁగలిగినను వారికోరిక యను చితమని నేననుకొన్నప్పు డిచ్చెడువాఁడనుగాను. నాదగ్గఱి నొక్కగొప్ప లోపముగూడఁగలదు. ఇతరులడుగునది న్యాయమైనదికాదని నేను భావించి

---

*"If that Moonjoolury boy does not act decently as you wish, you must make him do it quietly. I did not promise any thing more than he should obey and please you and then you will do for him your best. I know how they will be bothering you. I know you will do your best for them and you have made your position a parental one. I shall not interfere".

నప్పుడు నెమ్మదితో వారిని సమాధానపఱుపఁజూడక పెద్దగొంతుకతో వారు దురాశాపరులనియు వారడిగినదియనుచితమైనదనియు నామనసులో నున్న దానిని మొగమోటలేక మొగముమీఁదనే స్పష్టముగా ననివేయుట. నేనీ ప్రకారము నిర్దాక్షిణ్యముతో పలుకువాఁడనైనను, ఎవ్వరికైనను నిజమైన కష్ట ము వచ్చినప్పుడు వారడుగకయే వారికి నాచేతనైనసాయముంతయుఁ జేసెడి వాఁడను. కొన్నిమాసములైనతరువాత ఈగోపాలము గారిభార్యకే మసూరి(పోటు కము) రోగమువచ్చెను. అప్పుడతనియసహాయస్థితిని కనిపెట్టి వెంటనే యతని యింటికిపోయి, పథ్యపానములుచేసి పెట్టుటకు నాలుగు రూపాయలిచ్చి యొకబ్రాహ్మణస్త్రీని నియమించి, అయిదురూపాయలిచ్చి రాత్రిందివములు రోగియొద్ద కనిపెట్టుకొనియుండుటకయి యొకశూద్ర స్త్రీనిపెట్టి, కావలసిన పదార్థములు కొనియిచ్చి, ఆరోగ్యస్నానముచేయువఱకును నేను ప్రతిదినమును పోయి చూచుచుంటిని. గోపాలము వర్తించినవిధము కేవలమూఢత్వముచేతనే కలిగినదగుటచేత నాతనిదిక్కుమింపఁదగినదే. రాజమహేంద్రవరములో నున్న వారు నాకు తొందర కలుగఁజేయుమ వచ్చినట్లే కాకినాడలో నున్నవారు రామకృష్ణయ్యగారికి తొందర కలుగఁజేయుచువచ్చిరి. నామీఁద నేరములు చెప్పుటకయి యిచ్చటివారు రామకృష్ణయ్యగారి యొద్దకు వెళ్లునట్లే, రామ కృష్ణయ్యగారిమీఁద నేరములు చెప్పుటకయి యచ్చటివారు నాయొద్దకు వచ్చుచుండిరి. నేను సామ్మియ్యక వారిని తృప్తిపొందింపలేను; ఆయన సామ్మిచ్చియు వారిని తృప్తి పొందింపలేదు. ఏడవవితంతువివాహము చేసి కొని కాకినాడలోనున్న బోడా శ్రీరాములు రామకృష్ణయ్యగారు తాను కోరిన విత్తమియ్యక పోవుటచేత భార్య నక్కడ విడిచి నాయొద్దకు పరు గెత్తుకొనివచ్చి రామకృష్ణయ్యగారి మీఁదనేమేమో చెప్పెను. నేనితని విషయ మయి యాయనకువ్రాయగా 1885-వ సంవత్సరము జూలయినెల 2-వ తేదిని వారు నాకిట్లు వ్రాసిరి.—

"I have got your letter about Sreeramulu. What he said is all lie. So you must tell him to go to Cocanada back & there is no use of threatening by running away like this and also tell him to come to me and ask me." (శ్రీరాములనుగూర్చి మీయుత్తరము చేరినది. అతఁడు చెప్పినదంతయు అబద్ధము. కాఁబట్టి కాకినాడకు తిరిగి వెళ్లవలసినదనియు, ఈలాగున పాఱిపోవుటవలన బెదరించిన ప్రయోజనము లేదనియు, మీరతనితో చెప్పవలెను. నావద్దకువచ్చి నన్నడుగుమని కూడచెప్పుఁడు). రామకృష్ణయ్యగారిని బెదరించినప్పుడాయన మంచిమాటలతో వారి నాదరించి ధనమిచ్చెడువాఁడు; నన్ను బెదరించినప్పుడు నేను కోపవాక్యములుపలికి యనాదరముచూపి యేమియు నియ్యకుండెడివాఁడను. మాయిరువుర స్వభావములలోను గలభేదమిది.

చదువంతగాలేని మూఢులవలన ధనవిషయమయి మాకు చిక్కులు కలుగుచువచ్చినను వారియాశలత్యధికములయినవి కానివిగాను, అవి యత్యల్పముతోనే తృప్తినొందునవిగాను, ఉన్నవని యొప్పుకొనవలసియున్నది. ఇఁకవిద్య నేర్చినవారిలోనో యివి విపరీతములుగానుండినవి. వారియాశలకు పరిమితిలేదు; సామాన్యలాభముచేత వారికి తృప్తిలేదు. వారిలో కొందఱు స్వప్రయోజనపరత్వమును సహితము పరోపకారార్థమే యయినట్లు చూపఁగల శక్తిమంతులు. రామకృష్ణయ్యగారి వలనను సమాజము వారివలనను ధనస్వీకారమధికముగాచేసినవారును చేయ ప్రయత్నించినవారును చదువులేక సంపాదించుకోశక్తిలేనివారిలోకంటె చదువుకలిగి సంపాదించుకోశక్తిగలవారిలోనే యధికముగానుండిరి. ఇటువంటి విషయములనుగూర్చి చెప్పుట నాకును వినుట యితరులకును హృద్యముకాకపోయినను కొందఱు మహానుభావు లిప్పటికిని విషయములను విపరీతముగా పత్రికలలో తెలుపుచుండుటవలన సత్యము లోకమునకు తెలియుటకయి యొకటిరెండు సంగతుల నిచ్చటఁ బేర్కొనవలసివచ్చినందుకు చింతిల్లుచున్నాను. మూడవవివాహముచేసికొన్న రామారావుగారికి

మున్నూరురూపాయల యిల్లిచ్చెదనని నేను వాగ్దానముచేసితినిగాని తెప్పించిన సొమ్మంతయు వివాహమునకే వ్యయపడినందున చెప్పినట్లుచేయలేకపోతిని. నేను రామారావుగారి యెదుటనే నాయశక్తతను రామకృష్ణయ్యగారికి తెలుపఁగా నిల్లుతామిచ్చెదమనిచెప్పిరి. 1885-వ సంవత్సరము సెప్టెంబరునెలలో రామారావుగారు మీరు వాగ్దానముచేసి దాదాపుగా మూఁడు సంవత్సరములయినను రామకృష్ణయ్యగారిప్పటికిని చేసిన వాగ్దానము చెల్లింపలేదనియు, ఆయనకు వ్రాసివెంటనే యిల్లిప్పింపవలసినదననియు, నాకు వ్రాసిరి. నేనానెల 13-వ తేదిని ఇతరవిషయముల తోడిపాటుగా నీవిషయమునుగూర్చి రామకృష్ణయ్యగారికి వ్రాసితిని. ఆయన నాకు పంపిన ప్రత్యుత్తరము చూడుఁడు—

" Cocanada, 16th September 1885

My dear Sir,

Yours of 13th Inst was duly to hand; I now reply for the present about T. RamaRow's subject. Though the human creation is alike in this world, yet there is individually ample selfishness; that appetite is much in him. I have done him good & gave him good many things and many times much money than you and I said we would give him. There is nothing due to him in any shape and he was many times overpaid; all that he wishes to ask is not at all due to him; or can it be even met from mercy or charitable side. However, to be asked by one, if possible, to get is not unnatural for any one; So, he does. Here I will state a few of my deeds to him,

	Rs. A. P.
1. He with his mother owed me before his marriage as I remember about	100—0—0
2. After his marriage, according to his request, gave him a house situated on a large piece of ground, fit for building 2 houses more at least, this house is exchanged with another house of mine which cost me above	500—0—0

	Rs. A. P.
3. On his request and with that of his mother-in-law, I paid her	350—0—0
4. I paid him for his sundry debts nearly ...	30—0—0
5. I think, I paid him several times some sundry moneys and some sundry things	50—0—0
6. I lent him a carriage and a pony costing	125—0—0
7. I gave his mother on his request once may be more than	300—0—0
8. I paid him and his mother for some ceremonies	50—0—0
Rs.	1505—0—0

I never promised him another house again. I thought we must give a house, whether it may be you promised or I thought of giving. So I built a house here which cost me nearly Rs. 2,000 and it has a large piece of ground at the time of building this house. I told him the portion I am building to suit for 2 families and I told him I would give him a portion of it & the other portion, I will make it available for any other W. M. Couples and in the yard I will build or houses will be built for these married couples. So I am willing and will be willing to give him the portion, but cannot give him the whole house. If he does not like it, as you say you promised him Rs 300, I will give him this sum and he can buy another house and we should only give him that money, when he actually buys the house with the usual conditions—that the house purchased for the family and with the condition that it cannot be mortgaged or sold. I hope you will see now, we have done very much kindness and he is in every way better off by God's favour than any one else. Please tell him now he must be satisfied for the present and reconcile him with

laws of contentment and in every way all the promises are fulfilled and above promises much is done to him and you have not to give him money or a house except as I said above the sum of Rs, 300 for a house, if he buys one separately without wishing to take the portion of the house we offer. We have done our best and more than our best is done to him. I have built this house so conveniently with a wish for the accommodation of the members of this association, because no houses are available here for the members when they come here and go to Madras and other places or come here from other places to go through this. In such a case, how can I sacrifice my big wish and give this large property to one family alone. I cannot give away things like that. With best wishes,

Yours truly
P. RAMAKISTIAH."

(మీ 13-వ తేదియుత్తరము సరిగా నాచేతికందినది. నేనిప్పుడు ప్రస్తుతము టీ. రామారావు గ్రంథమునుగూర్చి బదులిచ్చుచున్నాను. ఈప్రపంచములో మనుష్యసృష్టి యేకవిధముగానే యున్నను, ఒక్కొక్క మనుష్యునకు విస్తారము స్వార్థపరత్వమున్నది; ఆయాఁకలి యితనియం దధికముగానున్నది. నేనతనికి మంచిచేసియున్నాను; అనేక వస్తువులను, నేనును మీరును ఇచ్చెదమన్న దానికంటె పెక్కొరెట్లెక్కువసొమ్మును, అతనికిచ్చితిని. ఏరూపమునను అతనికి బాకియున్న దేదియులేదు; అతనికి బహుగుణము లధికముగా నియ్యఁబడెను. అతఁడడుగ కోరునది యంతయు ఎంతమాత్రము అతనికి బాకియున్నదికాదు; దయ, లేక, దానపత్రముచేత సహితము అది యియ్యఁబడతగినదికాదు. అయినను, పొందుట సాధ్యమైనయెడల ఎవరిచేతనైనను అడుగఁబడుట యెవ్వరికిని అస్వాభావికముకాదు; ఆలాగుననే యతఁడుచేయుచున్నాఁడు. అతనికి నేనుచేసిన కార్యములను కొన్నిఁటి నిక్కడ చెప్పుచున్నాను.

	రు. అ. పై.
1. అతని పెండ్లికిముందు నా జ్ఞాపకమునుబట్టి ఆతఁడును తల్లియు బాకియున్నది సుమారు	100—0—0
2. పెండ్లితరువాత అతని కోరికప్రకారము అధమము మఱి రెండింట్లు కట్టతగిన పెద్దస్థలములోనున్న ఒక యింటి నతనికిచ్చితిని; ఈస్థలము ఈ మొత్తమునకంటె నా కెక్కువగా తగులుబడియైన మఱియొక యింటితో మార్చుకొనబడినది.	500—0—0
3. అతని యొక్కయు అత్తగారి యొక్కయు కోరికపైని నేనతని యత్తగారికిచ్చినది.	350—0—0
4. ఆయన చిల్లర అప్పులకై నేనిచ్చినవి దాదాపుగా	30—0—0
5. కొంత చిల్లరసొమ్ము చిల్లరవస్తువులు పెక్కుమారులు నేనిచ్చుచువచ్చినవి.	50—0—0
6. నేనెరవిచ్చినబండి గుఱ్ఱము వెల.	125—0—0
7. అతని కోరికమీఁద తల్లికొక పర్యాయమిచ్చినది (ఎక్కువేకావచ్చును).	300—0—0
8. కొన్ని కర్మలనిమిత్తమయి అతనికిని అతని తల్లికిని ఇచ్చినవి.	50—0—0
	1505—0—0

అతనికి మఱియొక యిల్లిచ్చెదనని నేనెప్పుడును వాగ్దానము చేయలేదు. మీరు వాగ్దానముచేసినదైన నేమి నేనియ్యఁదలఁచుకొన్నదైన నేమి మనమొక్క యిల్లియ్యవలెనని నేను తలఁచితిని. అందుచేత రు. 2,000 లు నాకు తగులుబడియైన యిల్లు నేనిక్కడ కట్టితిని; ఈయిల్లు కట్టుసమయమునందు దీనితోచేరి పెద్దస్థలమున్నది. నేను కట్టుచున్న యీభాగములు రెండుకుటుం

బములకు తగియుండ నని నేను చెప్పియుంటిని. దానిలో నొక భాగమొయన కిచ్చెదననియు, రెండవభాగము నెవరైన వేఱొక వితంతువివాహ దంపతుల కుపయోగపడునట్లు చేసెదననియు, ఈవివాహ దంపతుల నిమిత్తము దొడ్డిలో నేను కట్టెదను లేక యిండ్లు కట్టఁబడుననియు, నేనీయనకు చెప్పితిని. అందు చేత ఈభాగము నీయనకిచ్చుటకు నేనిప్పుడిష్టపడుచున్నాను. ముందును ఇష్ట పడియెదను కాని యిల్లంతయు నేనీయనకియ్యజాలను. ఈయన కది యిష్టము లేనిపక్షమున, మీరు రు. 300 లిచ్చుటకు వాగ్దానముచేసినట్లు చెప్పుచున్నారు గనుక, ఆసొమ్ము నేనీయనకిచ్చెదను; ఆయన వేఱేయిల్లు కొనుకోవచ్చు ను. మామూలు షరతులతోననఁగా—తాకట్టు పెట్టుకొనుటకుఁగాని అమ్మ కొనుటకుఁగాని హక్కులేకుండ కుటుంబనిమిత్తమే యుపయోగపడునట్లు—ఈయన సరిగా యిల్లు కొన్నప్పుడు మాత్రమే మనమొసొమ్మొయన కియ్య వలెను. మనము మిక్కిలి యెక్కువ యుపకారముచేసి యున్నామనియు, ఈశ్వరానుగ్రహమువలన ఈయన ప్రతివిధముచేతను ఇతరులందఱికంటెను మంచిస్థితిలో నున్నాఁడనియు, మీరిప్పుడు చూతురని నేను కోరుచున్నాను. ఇప్పటిదానితో ఈయన తృప్తినొంది యుండవలెననియు, సంతుష్టి ధర్మములతో సమాధానపడవలెననియు, ప్రతివిధముచేతను వాగ్దానములన్నియు నెఱవేర్పఁబడినవనియు, వాగ్దానములకంటె నధికముగా నీతనికి చేయఁబడెననియు మన మిచ్చెదమన్న యింటిభాగమును పుచ్చుకొనుట కిష్టములేక వేఱుగా నొక యిల్లు కొనెడు పక్షమున నేను పైని చెప్పినట్లుగా నింటికొఱకు రు 800 రూపాయలు తప్ప సొమ్ముగాని యిల్లుగాని మీరియ్యవలసిన పనిలేదనియు, దయచేసి మీరీయనతో చెప్పఁడు. మనచేతనైనదంతయు చేసియున్నాము, మనచేత దానికంటె నెక్కువగా నీయనకు చేయఁబడినది. వారిక్కడకువచ్చి చెన్నపట్టణమునకును ఇతర స్థలములకును పోవునప్పుడుగాని యితర స్థలముల నుండి దీనిగుండపోవుట కిచ్చటికి వచ్చునప్పుడుగాని సామాజికుల కిక్కడ వేఱుగృహములు లభ్యములుకావు గనుక ఈసంఘమునొక్క సామాజికులకు

వసతిపడవలెనను కోరికతో నే నీయింటి నెంతో యనుకూలముగా కట్టించి యున్నాను. అట్లయియుండఁగా, ఈ పెద్ద సొత్తు నొక్క కుటుంబమునకు మాత్రమే యిచ్చి నా పెద్ద కోరిక నెట్లు నేను బలిపెట్టఁగలను? ఈప్రకారముగా నేను వస్తువుల నిచ్చివేయఁజాలను."

ఈ యుత్తరము వచ్చువఱకును రామకృష్ణయ్యగారింత సొమ్మాయన నిమిత్తము వ్యయపెట్టిరని నాకు తెలియదు. ఇక్కడ రాజమహేంద్రవరములో నొక్కొక్కరు వరుని విషయమున నింతింతసొమ్ము వ్యయపెట్టుటకు సమాజము వారియొద్ద ధనమును లేదు; ఉన్నను ధనమును విచ్చలవిడిగా వ్యయముచేయనుచేయరు. సమాజస్థాపనమయిన 1884-వ సంవత్సరమునం దిచ్చిన యిరువదిరూపాయలునుగాక, 1885-వ సంవత్సరమునందు సమాజమువారు కోదండరామయ్యగారికి భార్య నగల నిమిత్తము రు. 80-0-0లును, భార్య ప్రసవము నిమిత్తము రు 10-0-0లును, ఏప్రిల్ మెయి నెలలకు నెల కాఁబోసి రూపాయల చొప్పున రు. 12-0-0లును, నెలవుమీఁదనున్న ఆగస్టు, సెప్టెంబరు, ఆక్టోబరు, నవంబరు నెలలకు నెలకు పదేసి రూపాయల చొప్పున రు. 40-0-0లును మొత్తము నూటనలువదిరెండు రూపాయలు (రు. 142-0-0) సమాజము వారిచ్చిరి. ఈయన వివాహనిమిత్తము వ్యయపడిన రు. 454లలో రు. 110ల పయి చిల్లరనగలుమాత్రమే యీయనభార్య కప్పుడు పెట్టఁబడినవి. ఇన్నూఱు రూపాయల ప్రాప్తికి రావలసిన మిగత మొత్తము నగలనిమిత్తమియ్యఁబడినదిగాని యీయన నగలు చేయించి పెట్టినట్లు కనఁబడదు. భార్య యొక్క ప్రసవము నిమిత్తముపోయి కాకినాడలోనుండిన కాలములో నచ్చటి వ్యయములను రామకృష్ణయ్యగారు భరించిరి. కోదండరామయ్యగారికాలములో నిరువదిరూపాయలు జీతముగల యుపాధ్యాయపదమునం దుండిరి. ఈవఱకు నేను జెప్పినట్లు కొంచెము వైరకారణము కలుగఁగానే నాకు విరోధులుగానున్న పెద్దమనుష్యులు కొందఱు తమయొద్ద కాలోచనకు పోయిన యొకరిద్దఱు వరుల సాహాయ్యముతో తక్కినవరులను తమయొద్దకుఁ

బిలిపించుకొని నాపయిని దోషారోపణములు చేయుచు సమాజమువారికి విన్నపములు పంపునట్లు వారిని పురికొల్పఁజొచ్చిరి. రాజమహేంద్రవరములోనున్న వారిలో నొకరిద్దఱు మాత్రము బాల్యమగుటచే యుక్తాయుక్త వివేకము లేక వారిదురోభ్బధనలకు లోఁబడి వారు వ్రాయించియిచ్చిన యుత్తరములను సమాజమువారికిఁ బంపిరి. వారిలో నొక్కరైన తణుకు చెలపతిరావుగారు తన వివాహములో నియ్యఁబడిన కట్నములను తనకియ్యలేదు గనుక నాయొద్దనున్న బట్టలను తనకిప్పింపుమని సమాజమున కొక విన్నపమును బంపెను. సమాజమువా రావిన్నపమును వెంటనే నిరాకరించిరిగాని యటుతరువాత నతఁడు తన్ను ప్రోత్సాహపఱిచి విన్నప మిప్పించిన వారి పేరులుచెప్పి తుమార్పణముచేసిన మీఁదట నాయొద్ద నిలువయున్న నాలుగు బట్టలను అతనికిచ్చివేసితిని. ఆతని వివాహమునకు చెన్న పట్టణములో 17 బట్టలు కట్నములు చదివింపఁబడినవి. వధూవరులకు మధుపర్కములు మొదలయినవానికి పెండ్లిలో కావలసిన వస్త్రముల నన్నిటిని మేమే యక్కడకొనియిచ్చితిమి. కట్నములిచ్చిన 17 బట్టలలో కొన్ని చీరలు; కొన్ని పంచెలు; కొన్ని యెక్కువ వెలగలవి; కొన్ని తక్కువ వెలగలవి. వీనిలో మంచిబట్టలను రెంటిని చెన్న పట్టణములో వధూవరులకిచ్చితిని: ఒకచీర వరుని మఱదలికిచ్చితిని; ఒకచీర నాభార్యకిచ్చితిని; రెండువస్త్రములను వివాహమునకువచ్చిన రామారావుగారికిని ఆయన భార్యకును (మూడవ వివాహదంపతులు) ఇచ్చితిని; సామాన్యపు బట్టలు రెండు మావెంటవచ్చిన మునిసామికిని అతనిభార్యకును ఇచ్చితిని; ఒకబట్టను చెలపతిరావు మఱదలిని పెండ్లియాడు తలంపున మాతోవచ్చిన ప్రకాశరావుగారికిచ్చితిని; రెండుబట్టలు కాకినాడ వచ్చిన పిమ్మట బోడా శ్రీరాములకును అతనిభార్యకును (ఏడవ వివాహదంపతులు) ఇచ్చితిని; రెండు మంచి వస్త్రములను రాజమహేంద్రవరము వచ్చిన తరువాత గర్భాధానసమయమున వధూవరులకిచ్చితిని. ఇవి పోఁగా మిగిలియున్న నాలుగు బట్టలను సమయము వచ్చినప్పుడు వధూవరులకిచ్చుటకయి నాయొద్ద

నిలువయుంచితిని. ఈకట్నములలోని బట్టి యొకటిమైనను నేనుమాత్రము పుచ్చుకొనలేదు. ఈవ్రతనిని ప్రేరేచిన పెద్దమనుష్యులపేరు లిచ్చుట పేరొక్కనుటి యనావశ్యకము. నాకు రెండువిధములుగా శత్రువులనేకులేర్పడి నాకు కీడు వేఁడుచుండెడువారు. అందొక తెగవారు వితంతు వివాహ ప్రతిపక్షులుగానుండి నన్ను ద్వేషించువారు; ఇంకొకతెగవారు వివేకవర్ధనిలో నేను తమయకార్యములను బయలఁబెట్టుచు వచ్చుటచేత నంతస్తాపమునొంది ప్రేటు పడ్డ పాములవలె పగతీర్చుకొనుటకు సమయము ప్రతీక్షించుచుండెడివారు. ఈకడపటి తెగవారు మాసామాజికులలోని సహిత మొకరిద్దరుండిరి. వీరి చర్యలను సూచించుచు నాస్త్రీపునర్వివాహభూతవర్తమానస్థితులను గూర్చిన యుపన్యాసములో నిట్లు ప్రాసితిని.—

"ఉన్న యైకమత్యమును చెడఁగొట్టుట యెట్టివారికిని సులభముకాని చెడినదానిని మరల కూర్చుట సాధారణముగా సాధ్యముకాదు. అట్లు నాటఁబడిన వైరవిషబీజము మెల్ల మెల్లఁగా నంకురించి వివాహముచేసికొన్న వారికే కాక సామాజికులలోని నొకరిద్దటికిఁగూడ తన విషవాయువును బఱపి యీ మహాకార్యమునకు భంగకరమయిన దుష్ఫలములను కొంతవఱకుఁ గలుఁగజేసి నందునకయి యెంతయు చింతిల్లుచున్నాను. ఒక సత్కార్యమునకు విఘ్నము కలుగఁజేసెడి యవకాశము కొంచెము లభింపఁగానే దానిని సందుచేసికొని గోరంతలు కొండంతలుచేసి ద్వేషాగ్నిని ప్రజ్వలింపఁజేసి కార్యవిఘాతమయినప్పుడుచూచి సంతోషింపవలెనని కనిపెట్టుకొనియుండు మహానుభావులు లోకములో ననేకులుందురు. అట్టివారి దుర్బోధలు విని చెడిపోక బీటలు వాఱుచున్న యైకమత్య దుర్గమును స్వలాభముకొఱ కెల్లవారును శాంతిసుధతో సేవతికింపఁ జూతురని నమ్మచున్నాను. యుక్తకాలములో నట్లుచేయక పోయినయెడల కార్యము మించినతరువాత పశ్చాత్తాపపడిన ప్రయోజనము లేక స్వయంకృతదోషఫలము ననుభవింపవలసివచ్చును."

• • •

వివాహములయినవారిలో విద్యాధికులుకాని వారు తమకు కష్టములు కలుగుచున్నవని యితరులతో నంతగా చెప్పుకొనుచుండక పోయినను విద్యాధికులలో కొందరు తమకు కలిగిన యల్పకష్టములను కోటిగుణితముగా చాటుకొనుచు వీరివారియొద్దకు పోయి సదా మొఱ్ఱపెట్టుకొనుచుండెడివారు. వారు పడ్డ కష్టములు వారు ఘోషించుకొనుచుండినంత విశేషమైనవి కావని నేను చెప్పఁగలను. వారికేవిధమయిన కష్టములును కలుగకుండఁజేయుటకయి నేనును నామిత్రులును మూ చేతనైనదంతయుఁ జేయుచుంటిమి. ఈవివాహములు చేసికొన్న వారిలో నావఱకెవ్వరికిని సొంతయిండ్లులేవు. అట్టివారికందఱికిని కాపురముండుట కిండ్లియఁబడినవి; అందుచేత మాయిండ్లలోనుండి లేచిపొండని వీరికి తొందర యిచ్చువా రెవ్వరునులేరు; పనిచేయుటకయి సేవకులియ్యఁబడిరి: వారు ప్రతిదినమును మంచినీళ్లిచ్చుచుండుటయేకాక కావలసినప్పుడు వంటసహితముచేసి పెట్టుచుండిరి. భోజన వ్యయములుమాత్రమే కాక చదువుకొనువారికి పాఠశాలల జీతములును పుస్తకములును బట్టలును వేఱుగా నీయఁబడుచువచ్చినవి; వ్యాధులు వచ్చినప్పుడు వైద్యపుకర్చులను, శుభాశుభకార్యవ్యయములను, సమాజమువారే భరించుచుండిరి. ఎవ్వరికైనఁ గొంచెము కష్టము వచ్చిన పక్షమున నేనును గవర్రాజుగారును బోయి విచారించుచు కావలసిన సాయమునంతను జేయుచుంటిమి. అప్పుడు మాతో మాటాడనివారొక రిద్దఱుండినను వారికి కష్టము వచ్చినప్పుడు సహితము మేముపోయి తోడుపడకుండలేదు. ఆకాలమునందు పులవర్తి శేషయ్యగారు మాయింటికిరాక నాతో నంతగా మాటాడకుండిరి. నేనొకదినమున పనిమీఁద నెక్కడికోపోయి పగలు పదునొకండు గంటలకు భోజనము నిమిత్తము నడిచి యింటికిఁ బోవుచుంటిని. బజాఱులో నన్ను దూరమునుండిచూచి యతఁడు తానెక్కివచ్చుచుండిన బండిలోనుండి దిగివచ్చి నాపాదములఁబడి యేడువఁజొచ్చెను. నేనతనిని లేవఁదీసి యేల యేడ్చెదవని యడుగఁగా కొంచెముకాలము క్రిందట ప్రసవమయిన తనభార్యకు సూతిక కనఁబడి జబ్బుగా

నున్నదనియు తాను వైద్యని నిమిత్తము వెళ్లుచున్నాననియు, నతఁడు చెప్పెను. వైద్యని నేను తీసికొనివచ్చెదనని చెప్పి, భార్యవద్ద నుండుటకయి వచ్చిన బండిలోనే యతనిని మరల నింటికిఁ బంపివేసి, నేను మిక్కిలి బడలి యున్నను వెనుక తిరిగి వైద్యనియింటికి నడిచిపోయి, యాయనను వెంటఁ గొని తిన్నగా నిన్నీసుపేటకు శేషయ్యగారి యింటికిఁబోయి తగిన చికిత్సలు చేయించి, పిమ్మట నింటికి భోజనమునకుఁబోయితిని. నేను భోజనముచేయఁగానే గవర్రాజుగారి యింటికిఁబోయి యాయననుగూడఁ దీసికొని మరల నిన్నీసుపేటకుఁబోయితిమి. మేమిరువురమును రాత్రి యొనిమిది గంటలవఱకును శేషయ్యగారియింటియొద్ద నున్నపిమ్మట గవర్రాజుగారు నన్ను మాయింటికి తీసికొనివచ్చి, నాది దుర్బలశరీరమగుటచేత జబ్బుచేయునని భయపడి నన్ను రాత్రి మరల రాకుండునట్లు వేఁడుకొని యొప్పించి, తానింటికిఁబోయి భోజనముచేసి తిరిగి యిన్నీసుపేటకుఁ బోయెను. విధివశముచేత శేషయ్యభార్య కాలవశము నొందెను. అప్పుడు పుట్టిన యాపురుషశిశువును బహుసంవత్సరములకు తరువాత నాతఁడు తాను కాలధర్మము నొందునప్పుడు నాకొప్పగించెను. నేనాపిల్లవానిని నాయొద్ద నుంచుకొని పెంచి విద్యచెప్పించితిని. అతఁడిప్పుడు వివాహముచేసికొని తనకు కలిగిన పురుషశిశువుతో సుఖముగా మాతోటలోనే యున్నాఁడు.

మిత్ర సాహాయ్యముతో కృషిచేసి నేను రాజమహేంద్రవరసుక్షేత్రమున విత్తనమువేసి మొలిపించిన విశ్వస్తావివాహనవలతాంకురమునకు పట్టుకొమ్మయయి నానాముఖముల తీగలు సాగించిన శ్రీవైడా రామకృష్ణయ్యగారు బాలవితంతువుల యభాగ్యముచేత 1886-వ సంవత్సరము మార్చినెల 28-వ తేదిని ప్రాతఃకాలమున స్వర్గస్థులగుట తటస్థించెను. ఈయన మరణమునుగూర్చి నేను 1887-వ సంవత్సరారంభమున చెప్పినమాటలనే నిచ్చట మరలఁ జెప్పుచున్నాను. "స్త్రీ పునర్వివాహ ప్రయత్నమునకెల్లను రామకృష్ణయ్యగారు ప్రాణముగా నుండెడివారు: అటువంటివారు లోకాంతరగతు

లగటచేత మన సమాజము ప్రాణములేని బొందెవంటిదైనది." ఆయన తనమరణమునకు ముందు కొంచెముకాలము క్రిందట రాజమహేంద్రవరమునకు వచ్చినప్పుడు మొదటి రెండు వివాహములకును ప్రత్యేకముగాచేసిన వ్యయములును తరువాత నిచ్చిన పదివేలరూపాయలును కట్టించిన యిండ్లును స్త్రీ పునర్వివాహాభివృద్ధినిమిత్తము చేసిన యితర వ్యయములును కలుపుకొని యిరువదివేల రూపాయలయ్యెననియు, మొట్టమొదట నిచ్చెదనని వాగ్దానముచేసినముప్పది వేలరూపాయలలో నీయిరువదివేలరూపాయలును పోగా మిగిలిన పదివేల రూపాయలును వేగిరమే యిచ్చెదననియు, చెప్పినప్రకారముగా మరణమునకు వాలుగుదినములు ముందు తమ సమ్ముఖముననుండి తెటస్థించిన యాత్మూరి లక్ష్మీనరసింహముగారిని సమాజపక్షమున ధర్మకర్తను (Trustee)గా నేర్పఱచి యుద్దేశించుకొన్న పదివేలరూపాయలను మరణశాసన మూలమున సమాజమునకిచ్చి చేసినవాగ్దానమును పూర్ణముగా చెల్లించుకొనిరి. ఆయన వ్రాసిన మరణ శాసనములు రెండును నిందుక్రింద పొందుపఱుపఁబడుచున్నవి:—

I.

"I, Pyda Ramakrishniah of Cocanada, son of Pyda Chelamayya, do hereby entrust you with two Hundies executed by Rajah Venkatadri Apparow Bahadur Garu on the 3rd March 1886 to the value of Rs. 10,000 (Rupees ten thousand only) and request you to act as trustee for Widow Marriage Association so that you may use the interest to be realised from the above sum in the support of remarried widows and their husbands and their children and for bringing about widow marriages; but not a single pie should be spent from the principal. I further request that you should do this business to the best of your ability and discretion for the improvement of the widow marriage cause and that you should make such arrangements that the object might be carried on in perpetuity even after your demise.

18th March 1886,
Cocanada. } P. RAMAKRISHNAYYA."

(కాకినాడనివాసియు పైడా చెలమయ్యకు మారుఁడుపైన పైడా రామ కృష్ణయ్య అనెడి నేను 1886-వ సంవత్సరము మార్చి నెల 8-వ తేదిని రాజా వెంకటాద్రి అప్పారావు బహద్దరుగారివలన రు. 10,000 (పదివేలరూపాయలు మాత్రము)లకు వ్రాయఁబడిన రెండు హుండీలను మీవశముచేసి పయి మొత్త ముపలన వచ్చెడు వడ్డిని వివాహముచేసికొన్న వితంతువులయొక్కయు వారి భర్తలయొక్కయు వారి బిడ్డలయొక్కయు పోషణము నిమిత్తమును వితంతు వివాహములను జరుపు నిమిత్తమును మీరుపయోగించుటకయి వితంతు వివాహ సమాజమునకు ధర్మకర్త (Trustee)గా పనిచేయుటకు మిమ్మే వేఁడుచున్నాను; కాని అసలులోనుండి యొక్క దమ్మిడికూడ కర్చుచేయఁబడకూడదు. అంతేకాక వితంతువివాహపక్షాభివృద్ధి నిమిత్తమయి మీయావచ్ఛక్తిని బుద్ధిని వినియోగించి యీపనిచేయవలెననియు మీమరణానంతరము సహితము శాశ్వతముగా నాయుద్దేశము జరుగుటకయి తగినయేర్పాటులు చేయవలసినదనియు మిమ్మే వేఁడుచున్నాను.)

ఈమరణశాసనములో వితంతువివాహసమాజ మన్నచోట రాజమహేంద్రవరమనికాని, ధర్మకర్త యన్నచోట ఆతుర్మారి లక్ష్మీనరసింహము గారనికాని, వ్రాయఁబడలేదు. వితంతు వివాహసమాజ మొక్కటియే యుండుటచేత వేరుగ రాజమహేంద్రవరమనుట యనావశ్యకము; తమపేరు చేర్పవలసినదని లక్ష్మీనరసింహముగారు రామకృష్ణయ్యగారికి వ్రాసిరికాని లేఖ చేరులోపలనే యాయన మరణమునొందుట తటస్థించెను.

II.

"I, Pyda Ramakristniah, son of Chalamayya Garu, residing at Cocanada Godavery District, do hereby make a will as regards the property herein below described in the following way.

As I have various properties, I am obliged to make various wills but the wills will not contradict one another and each will have its force.

The houses together with sites herein after mentioned and situate at Cocanada and Rajahmundry will be given to the persons named herein in perpetuity to be enjoyed by them from generation to generation without the power of alienation either by sale, mortgage or otherwise and further that the occupants should be liable to be ejected if they behave improperly. The houses that are in my name, the houses and sites that are in the name of Kandukuri Veerasalingam Pantulu Garu, Kotikalapundi Rameswara Row Garu and any other, for the sake of the Widow Marriage Association will be transferred by the Widow Marriage Association to the several persons mentioned below with the conditions above stated.

18th March 1886. P. RAMAKRISTNIAH."

(చెలమయ్యగారి కుమారుఁడనై గోదావరిమండలములోని కాకినాడలో నివసించుచున్న వైడా రామకృష్ణయ్య అను నేను ఈక్రింద వివరింపఁబడిన సొత్తు విషయమయి యీక్రిందిరీతిగా నిందువలన మరణశాసనము చేయుచున్నాను.

" నాకు వేఱువేఱు సొత్తులున్నందున, వేఱుపఱు మరణశాసనములను చేయవలసిన వాఁడనగుచున్నాను, కాని మరణశాసనము లొకదాని నొకటి బాధింపక దేని కది తన బలమును కలదయి యుండును.

ఈక్రింద పేర్కొనబడినట్టియు కాకినాడలోను రాజమహేంద్ర వరములోను ఉన్నట్టి గృహములు స్థలములతోఁగూడ ఈక్రింద పేర్కొనఁబడిన వారికి విక్రయమువలనఁగాని తాకట్టువలనఁగాని యితర విధముగాఁ గాని యన్యాక్రాంతముచేయుట కధికారము లేకుండ ఒక తరమునుండి యొక తరమునకు శాశ్వతముగా వారనుభవించుటకు ఇయ్యఁబడును; అంతేకాక వార యోగ్యముగా ప్రవర్తించినయెడల వానియందున్న వాసు వెడలఁగొట్టఁబడుటకు

తగినవారుగా నుండవలెను. వితంతువివాహ సమాజమువారికొఱకు నాపేరిట నున్న యింట్లును, కందుకూరి వీరేశలింగము పంతులుగారు కొటికలపూడి రామేశ్వరరావుగారు మొదలైనవారి పేరిటనున్న యింట్లును స్థలములును వితంతువివాహ సమాజమువారిచేత ఈక్రింద చెప్పఁబడిన వేఱు వేఱు మనుష్యులకు పయిని చెప్పఁబడిన షరతులతో సంక్రమింపచేయఁబడును.)

ఈమరణశాసనముతో జత పఱుపఁబడిన 19-వ తేదిగల పట్టికలో నిక్కడ నున్నవారిలో మొదటి వివాహమును కడపటివివాహమునుచేసికొన్న వారిపేరులు తప్ప తక్కిన వివాహములు చేసికొన్నదంపతుల పేరు లుదాహరింపఁబడివారివారి వశములోనున్న యిల్లు వారికియ్యఁబడునట్లు వ్రాయఁబడెను. నల్లగొండ కోదండరామయ్యగారును చేబోలు వెంకయ్యగారును కాపురమున్న యిల్లు మూడుభాగములుగా భాగింపఁబడి దక్షిణభాగము కోదండరామయ్యగారి యధీనములోను, ఉత్తరభాగము వెంకయ్యగారి యధీనములోను, నడిమిభాగము పటూనేని వెంకయ్యగారి యధీనములోను, ఉండినవి. వారివారి కియ్యవలసిన భాగములను వివరించునప్పుడు రామకృష్ణయ్యగారు తమ మరణ శాసనాను బంధపట్టికలో" 7 Nallagonda Kodanda Ramiah Garu and his wife Subbamma Garu (నల్లగొండ కోదండరామయ్యగారు ఆయనభార్య సుబ్బమ్మగారు) నాసొమ్ములో కొటికలపూడి రామేశ్వరరావుగారి పేరిటకొన్న చెయినులుగారి సత్రములో దక్షిణవైపు భాగము దానికింద స్థలము అనగా యీ కోదండరామయ్యగారి భుక్తంలోవున్న యిల్లు స్థలము" " 8. Chebolu Venkiah Garu and his wife Venkamma Garu (చేబోలు వెంకయ్యగారు ఆయన భార్య వెంకమ్మగారు) సదరులోగిటిలో వుత్తరం వైపుభాగము స్థలము అనఁగా యీ వెంకయ్యగారి స్వాధీనములోవున్న ఇల్లు స్థలము." అని వ్రాసి, దానిక్రింద " 7, 8 Remarks ఈయిల్లుయావత్తూ రెండు సమభాగములువేసి వకభాగము కోదండరామయ్యగారికిన్ని, రెండవభాగము చేబోలు వెంకయ్యగారికిన్ని యివ్వవలసినది." అని

యొక యనుశాసనమును లిఖించిరి. ఇందువలన నిప్పుడు పదుమూడవ వివాహ ముచేసికొన్న పటూనేని వెంకయ్యగారికిని ఆయనభార్య సుబ్బమ్మగారికిని కాపురముండుట కిల్లు లేకుండపోయినది. ఈపటూనేని వెంకయ్యగారు ప్రాథమిక పరీక్షు (Primary Examination) యందు కృతార్థుడయి యెని మిదిమూపాయల జీతముగల యుపాధ్యాయ పదము నందుండెను

పూర్వోక్తానుబంధ పట్టికలో రామకృష్ణయ్యగారు తాడూరి రామారావుగారి యింటినిగూర్చి "3 Taduri Ramarow Puntulu Garu and his wife Seetamma Garu (తాడూరి రామరావుపంతులుగారు ఆయన భార్య సీతమ్మగారు) శ్రీపిఠాపురపు రాజాగారివద్ద సూర్యారావు పేటలో నేను కొన్నలోగిలి స్థలము అనగా యీరామారావుగారి స్వాధీనభుక్తంలో వున్న ఇల్లుస్థలంలో కొంతభాగం—యిందునుగురించి రిమార్కుచూచేది" అని వ్రాసి దానిక్రింద "సూర్యారావుపేటలో మేజరోడ్డున చేరివున్న వెంకటియిల్లు విజిటోమారేజిస్ కుటుంబములవారు కాపురములు వుండడముకు రెండు భాగములుగ విభజించడమైనది. ఁవుత్తరం వయిపువాటా వక భాగం. ఁదక్షణవయిపువాటా వకభాగం. ఁయీరెండు భాగములలో తాడూరి రామారావుగారికి ఆయనకు యిష్టమయిన వకభాగమున్ను, నడవానున్ను ఆయన కిందను యేర్పర్చడమైనది. ఇదివరలో ఆయనకు రు.౪౦౦-౦-౦ కిమ్మతుగల యిల్లు యిస్తానని వాగ్దత్తంచేసి వుండడమైనది. యెక్కువ కిమ్మతుగలదిన్ని నడవ కలుపుకుని యెక్కువభాగము అయినప్పటికిన్ని రామారావుగారికి వుండడముకు యేర్పర్చడమయినది.....

ఁపయిన వ్రాసినప్రకారం వకభాగము రామారావుగారు పుచ్చుకోవడముకు యిష్టము లేనియెడలనున్ను ఆయన వేరే యిల్లు కొనుక్కుంటానని కోరినయెడలనున్ను ఆయనయందు నాకు వుండే దయచేత ఆయన వేరే యిల్లు కొనుకోవడపు తరుణం తటస్థమయినప్పుడు నాకుమాళ్లు ఆయనకు

రు. 1100-0-0 అయిదువందలరూపాయాలు నగదుయిచ్చి ఆయనకు యిస్తా నన్న భాగముకూడా నాకుమాళ్లవశంలో వుండగలందులకు యేర్పర్చడ మైనది." అని యనుశాసనమును చేర్చిరి.

రామకృష్ణయ్యగారి మరణానంతరమున వారు వితంతువివాహసమా జమువారి పక్షమున ప్రాసియిచ్చిన మరణశాసనములను రెంటిని ఆత్మూరి లక్ష్మీ నరసింహముగారు తీసికొనివచ్చి సమాజమునకిచ్చిరి. ఆయన సమాజమువారి కోశాధ్యక్షుఁడయినందున తెచ్చిన మరణశాసనములు రెండును లక్ష్మీనరసిం హముగారియొద్దనే యుంచఁబడెను. 1886-వ సంవత్సరము ఏప్రిల్ నెల 8-వ తేదిని జరగిన సమాజముయొక్క కార్యనిర్వాహక సంఘమువారి సభలో నీ క్రిందినిర్ధారణము చేయఁబడినది.

"5. That the wills executed by late Ramakrishniah Garu in favour of the Association be registered.' (సమాజమున కను కూలముగా గతించిన రామకృష్ణయ్యగారిచే చేయఁబడిన మరణశాసనములు లేఖ్యారూఢములు చేయఁబడవలెను.)

ఈ నిర్ధారణముక్రింద నప్రాసనాసీనుఁడుగానుండిన మాకర్లసుబ్బారావు నాయఁడు బీ. ఏ., బీ. ఎల్., గారిచేతను, ఆత్మూరి లక్ష్మీనరసింహముగారి చేతను, బసవరాజుగవర్రాజుగారిచేతను, నాచేతను, న్యాపతిసుబ్బారావు పంతులుగారిచేతను, ప్రాళ్లుచేయఁబడెను. నాఁడు జరగిన యీకార్యనిర్వాహక సంఘసభలో పయినిప్రాళ్లుచేసినవారు మాత్రమేకాక సోమంచి భీమశంకరము గారును ఆచంట లింగరాజుగారునుకూడ నుండిరి.

మటియాఱుదినముల కనఁగా 1886-వ సంవత్సరము ఏప్రిల్ 9-వ తే దిని లక్ష్మీనరసింహముగా ప్రాసనాసీనులుగానుండి జరపిన కార్యనిర్వా హక సంఘ సభయం దీక్రింది నిర్ధారణములు చేయఁబడినవి.

"3. That as soon as funds permit a house be built in the vacant site bought at Innespeta at a cost of between two and

three hundred rupees for making provision for the residence of Pataneni Venkiah at Rajahmundry.'' (తగినంతసొమ్ము చేతికి రాఁగానే పటూనేని వెంకయ్య నివాసముకొఱకు రాజమహేంద్రవరములో ఇన్నీసుపేటలో కొన్న కాలీస్థలములో ఇన్నూఱు రూపాయలకును మున్నూఱు రూపాయలకును మధ్యగానున్న వ్యయముతో ఇల్లు కట్టించవలెను.)

''5. That Mr. B. Gavarraju be authorised to execute a rent deed on behalf of the Association to N. Kodandaramayya at a rent of 6 Rs. a year for his half share of the house in Old Taluq cutcherry street with a condition that the house should be under the control of the *Assn*, for one year at the least and the engagement should thereafter be terminated by two months' notice on either side.''

(ఇల్లు అధమ మొక సంవత్సరమువఱకును సమాజమువారి స్వాధీనము లోనుండి తరువాత నీయెడంబడిక యుభయపక్షములలో నెవ్వరిచేతనైనను రెండుమాసముల నివేదన పత్రికతో నంతమయ్యెడు షరతుతో పాతతాలూకాకచేరి వీధిలోనున్న యింటిలోని యాతని యర్ధభాగమునకు సంవత్సరమున కాఱురూపాయలిచ్చునట్లు ఎన్. కోదండరామయ్యగారికి సమాజమువారి పక్షమున అద్దె చీటివ్రాసి యిచ్చుటకు బీ. గవర్రాజుగారి కధికారమియ్యఁబడినది.)

''6. That after the execution of the rent deed, Mr. A. L. Narasimham be authorised to divide the above house according to the will of P. Ramakrishnayya.''

(అద్దె చీటివ్రాసిన తరువాత పీ. రామకృష్ణయ్యగారి మరణశాసన ప్రకారముగా పయియింటిని భాగించుటకు ఏ. ఎల్. నరసింహముగారి కధికారమియ్యఁబడినది.)

రామకృష్ణయ్యగారి మరణశాసనాను సారముగా నిల్లు రెండు భాగములుచేసి యిద్దఱికే యిచ్చినతరువాత వారు పటూనేని వెంకయ్యగారి కాపు

రమున కియ్యనిపక్షమున నతఁడిల్లు లేక చిక్కులుపడవలసివచ్చుననియు, ఇప్పుడే యిల్లద్దెకియ్య మనెడు పక్షమున మూడవ నిర్ధారణ ప్రకారముగా నతని కిల్లు కట్టించి యిచ్చువఱకును యథాప్రకారముగా నతనిని నడిమిభాగములోనే యుంచి గృహావిభాగము తరువాత చేయవచ్చు ననియు, ఇల్లిచ్చెదమనెడు పక్షమున సంవత్సరకాలమద్దెకు పుచ్చుకొని యతని నందులో కాపురము పెట్టి యీసంవత్సరములోపల నిల్లుకట్టించి యియ్యవచ్చుననియు, ఉద్దేశించి యీ కడపటి యయిదాఱు నిర్ధారణములు రెండును చేయఁబడినవి. వితంతువివాహ పక్షమునం దభిమానముగలవాఁడును పెద్దాపురములో ప్రొడ్వివాకుఁడు (Dt. Miff) గా నున్న వాఁడును అయిన మల్లారిరావు పంతులుగారు కోదండరామయ్య గారికి తనకార్యస్థానములో రు.15లు జీతముగల లేఖకోద్యోగము నిచ్చినందున ఆయన యక్కడకు పోవునప్పుడు పూర్వోక్త నిర్ధారణానుకూలముగా నిల్లద్దె కిచ్చుట కంగీకరింపఁగా నద్దె చీటిప్రాసిపుచ్చుకొని యథాపూర్వముగా పటా నేని వెంకయ్యగారి కుటుంబము నందుంచితిమి. పిమ్మట లక్ష్మీనరసింహము గారిల్లు రెండుభాగములుచేసి కోదండరామయ్యగారి కర్ధభాగమిచ్చిరి.

ఏప్రిల్ నెల 8-వ తేదిని చేయఁబడిన నిర్ధారణ ప్రకారముగా మరణ శాసనములను రెంటిని గొనిపోయి లేఖ్యారూఢము చేయించుటకయి సమాజ సహాయకార్యదర్శియైన సోమంచి భీమశంకరముగారు లక్ష్మీనరసింహము గారి యొద్దకుపోయి యడుగఁగా, పదివేలరూపాయల మరణశాసనమును తన యొద్దనే యుంచుకొని మిగిలిన మరణశాసనము నొక్కదానినే నరసింహము గారిచ్చినందున భీమశంకరముగా రొక్క మరణశాసనమును మాత్రమే 1886-వ సంవత్సరము మెయినెల 6-వ తేదిని సహాయలేఖ్యారూఢాధికారి (Sub Registrar) యెదుటఁ బెట్టవలసినవాఁడయ్యెను. లక్ష్మీనరసింహముగారు జూన్ నెల 26-వ తేదిని సహాయలేఖ్యారూఢాధికారి కార్యస్థానమునకుపోయి మరణశాసనము రామకృష్ణయ్యగారు ప్రాసియిచ్చినట్లు సాక్ష్యమిచ్చెను

ఆమఱునాఁడనఁగా 1886-వ సంవత్సరము జూన్ నెల 27-వ తేదిని జరగిన సమాజకార్యనిర్వాహకసంఘమువారి సభలో—

"4. That the secretary, N. Subbarau Pantulu, be authorized to present the will of P. Ramakrishniah Garu before the Sub Registrar of Rajahmundry." (పి. రామకృష్ణయ్యగారి మరణశాసనమును రాజమహేంద్రవర సహాయ లేఖ్యారూఢాధికారి ముందర్పించుటకు కార్యదర్శియైన ఎన్. సుబ్బారావు పంతులుగారి కధికారమియ్యఁబడినది.)

అని మిగిలియున్న రెండవ మరణశాసనమును లేఖ్యారూఢము చేయించుటకై నిర్ధారణము చేయఁబడినది. ఈనిర్ధారణముక్రింద న్యాపతి సుబ్బారావుపంతులుగారును, ఆతూఁర్తి లక్ష్మీనరసింహముగారును, నేనును, సోమంచి భీమశంకరముగారును, బసవరాజు గవర్రాజుగారును, మాకర్ల వెంకట సుబ్బారావు నాయఁడుగారును, ప్రాల్గుచేసితిమి. ఈసభలోనే పెద్దాపురము పోవుటకు ప్రయాణవ్యయముల నిమిత్తము కోదండరామయ్యగారు చేసిన విన్నపము నిరాకరింపఁబడెను. ఆతూఁర్తి-లక్ష్మీనరసింహముగారు రామకృష్ణయ్యగారి పదివేల రూపాయల మరణశాసనమును లేఖ్యారూఢార్థమియ్యక పోవుటకును, ఇయ్యక పోవలెనని నిశ్చయించుకొన్నను పైకి చెప్పక లేఖ్యారూఢము చేయింపవలసినదని కార్యనిర్వాహక సంఘమువారు చేసిన నిర్ధారణము క్రింద ప్రాలుచేయుటకును గల కారణము కొంత వివరింపవలసియున్నది. సత్య ప్రకటనారమయి నే నీవివరములు చెప్పవలసివచ్చినందున కెంతయు చింతిల్లుచున్నాఁడను. నేను శాలవ తరగతియందు చదువుకొనుచుండినప్పుడు రాజమహేంద్రవరమున దొరతనమువారి మండల పాఠశాలలో ద్వితీయోపాధ్యాయుఁడుగా నుండిన యాయనయొద్ద మాపాఠములు కొన్ని జరుగుచుండుట చేత నాకాయన గురువు; ప్రియశిష్యుఁడనగుటచేత నాకాయన బ్రహ్మసమాజ సిద్ధాంతములను బోధించుచు, నేను మాయింట చేసెడి విద్యార్థుల సభలకు వచ్చుచు, నన్ను ప్రోత్సాహపరుచుచుండెడివారు. నాయందాయన కప్పు

డుండిన సదభిప్రాయము తేటపడుటకయి నేను క్రొత్తగా నారంభించిన వివేక వర్ధనికి చందాను పంపుచు 1875-వ సంవత్సరము నవంబరు 14-వ తేదిని బరంపురమునుండి వ్రాసిన లేఖలోని మొదటి రెండు వాక్యముల నుదాహరించుచున్నాను.

" I am very glad that the sparcles of Public spirit which were found in you when I was at Rajahmundry have now taken a flame. Every one that looks to public interest must assist you to the best of his ability in the successful carrying out of your laudable object,"

(నేను రాజమహేంద్రవరములో నుండినప్పుడు మీయందు కనఁబడిన జనహితబుద్ధిజ్వలనకణము లిప్పుడు జ్వాలగా నయినందుకు నేనెంతయు సంతసించుచున్నాను. ప్రజాక్షేమమును గోరెడు ప్రతిమానవుఁడును మీ శ్లాఘ్యమయిన యుద్దేశమును జయప్రదముగా కొనసాగించుటకు తన యావచ్ఛక్తిని మీకు తోడుపడవలయును.)

ఎప్పటివో చిన్నతనమునాటి కథల నటుండ నిచ్చినను, ఈయన నాయందు బాల్యమునందుండిన వాత్సల్యమునే కనఁబఱుచుచు మరల తాను రాజమహేంద్రవరము వచ్చినతరువాతకూడ నేను పూనిన స్త్రీ పునర్వివాహదీక్షయందు నాకెన్ని విధములనో సాయపడుచుండెను. అయినను నాకు నెయ్యమునకంటె న్యాయము ప్రియతరమైనది. న్యాయమునకు గురువుతో గ్రుద్దులాడవలెనన్న న్యాయము ననుసరించి యిప్పుడాయనతో నేను ప్రతిఘటింపవలసివచ్చినది. నేనాకాలములో వితంతు వివాహ విషయమున విశేషముగా పాటుపడుచుండినను, పురపారిశుద్ధ్య విచారణసంఘకార్యముల లోను, పత్రికా నిర్వహణములోను, గ్రంథరచనలోను, దౌర్జన్య నివారణ ప్రయత్నములోను, ఉపన్యాసకరణములలోను, పూర్వగ్రంథ ప్రకటనములోను, కూడ సమానముగానే పాటుపడుచుండెడివాఁడను. నేను ప్రకటించుచుండిన వివేకవర్ధని పత్రిక దుష్టవర్తనముగల వారికందతీకిని గర్భనిర్భేద

కముగానుండెను. నేను చెన్నపురికి చందాలు పోగుచేయుటకై వెళ్లియుండి నప్పుడు నామిత్రులైన బసవరాజు గవర్రాజు గారు నరసాపురమునుండి 1885-వ సంవత్సరము మెయినెల 28-వ తేదిని వివేకవర్ధనినిగూర్చి నాకిట్లు వ్రాసిరి.

"I am doing my best for V. I am afraid we must employ a clerk to keep accounts & carry on correspondence. Without a clerk it is impossible for you or any body else to do this petty work. I think with a little system both the paper and the Press may be made to pay themselves at least. The paper is not very regular. But in course of time with another press it is quite possible to make the paper more regular." (వివేకవర్ధనినిగూర్చి నాచేతనైనంత చేయుచున్నాను. లెక్కలుంచుటకును ఉత్తర ప్రత్యుత్తరములను జరపుటకును మనమొక లేఖకుని పెట్టవలెనని నేను భయపడుచున్నాను. లేఖకుడు లేక యీచిన్న పనిని చేయుట మీకుఁగాని మటియే యితరునికిఁగాని సాధ్యముకాదు. కొంచెము క్రమపద్ధతితో పత్రికయు ముద్రాయంత్రమునుకూడ అధమము తమంత పొట్టపోసి కొనునట్లు చేయవచ్చు నని నేను తలఁచుచున్నాను. పత్రిక యంతక్రమముగాలేదు. కాని కొంత కాలములో నింకొక ముద్రాయంత్రముతో పత్రిక నిప్పటికంటె నెక్కువ క్రమముగా చేయుట మిక్కిలి సుసాధ్యమే."

ఇతర విషయములకయి ధనము కావలసి యుండుటచేత మితవ్యయము నపేక్షించి రాజమహేంద్రవరములో నున్నప్పుడు లెక్కల పనిని ఉత్తర ప్రత్యుత్తరముల పనినికూడ నేనే చేయుచుండెడివాఁడను. ఇంకొక ముద్రా యంత్రము కావలెనని యాయన వ్రాయఁగానే వెంటనే తగిన యేర్పాటుచేసి క్రొత్త ముద్రాయంత్రము నొకదానినికూడ నప్పుడే (1885-వసం॥) తెప్పించితిని. మా వివేకవర్ధని పేరు చెప్పిన లంచములు పుచ్చుకొనువారును, అక్రమములు చేయువారును, భయకంపితులగుచుండిరి. ఉన్నత న్యాయసభ వారొకసారి

యితర మండలములలో లంచములు పుచ్చుకొనుట కలవాటుపడి యాతీతేటిన యొక ప్రౌడ్వివాకుని మారాజమహేంద్రవరమునకుఁ బంపిరి. ఈయనలంచ ములు పుచ్చుకొనెడిరీతి పూర్వము పోలూరి శ్రీరాములుగారు పుచ్చుకొను చుండిన దానికంటె భిన్నమైనదిగా నుండెను. ఈయన సాక్ష్యము మొదలైన వానిని క్రమముగా పుచ్చుకొని, తీర్పు చెప్పఁబోవు సమయమున నుభయపక్ష ములవారినుండియు వారియ్యతగినంత మొత్తమును లంచముగా దెప్పించి తన యొద్ద నుంచుకొని, గ్రంథమునంతను న్యాయదృష్టితో చదివి, ఏదిన్యాయపక్ష మో కనుఁగొని యాపక్షమువాఁడు పడిరూపాయల నిచ్చినను దానితోనే తృప్తినొంది వానిపక్షమే తీర్పుచెప్పి, యన్యాయపక్షము వాఁడిన్నూఱు రూపాయలిచ్చినను ఆమొత్తమును తిరిగి యిచ్చివేసెడివాఁడు. అందుచేత నాతని తీర్పును చూచినవాఁడెవ్వఁడును న్యాయముతప్పిన తీర్పని చెప్పఁ జాలఁడు. అటువంటి ప్రౌఢుని లంచములను మాన్పవలెనని మావివేకవర్ధని పనిచేయఁ బూనెను. ఇతనివిషయమయి వ్రాయఁబడిన హాస్య సంజీవనిలోని సంభాషణలు చదివికొన్నాళ్లు లంచములుమానివేసి యాఱునెలలు సెలవుపుచ్చు కొని తనపని మఱియొకచోటికి మార్చుకొనఁ బ్రయత్నించెనుగాని యున్నత న్యాయసభవారాతని ప్రార్థన నంగీకరింపనందున మరల మాపట్టణమునకే రావలసినవాఁడయ్యెను. రెండవసారి వచ్చినపిమ్మట నల్పకాలము శుద్ధవర్తనుఁ డయియుండి తనయింటి కెవ్వరిని రాకుండఁజేయుటకయి భటులను కావలి యుంచెను. అయినను లంచములు మగిగి ధనార్జనమున కలవాటుపడిన హస్తము చిరకాలము రిక్తదశలో నుండఁజాలదు గనుక శీఘ్రకాలములోనే యతఁడు రహస్యముగా నధర్మధన స్వీకారమునకు చేయి చాప నారంభించెను. వెంటనే మావివేకవర్ధని విజృంభించి తనలేఖినీకృపాణోపేతమైన చేతిసిచాచి యన్యా పదేశముగా వ్రాయుచు లంచములకయి చాచెడి యాతనిచేతిని ముడిపింప పోరాడఁదొడఁగెను. వివేకవర్ధనిధాటికి తాళఁజాలక యతఁడు మరల సెలవు

గైకొనిపోయి యేమేమో ప్రయత్నములుచేసి మరల మాయూరికి రాకుండ తప్పించుకొనిపోయెను. ఇట్టి వివేకవర్ధని తొంటిలోకహితకార్యశూరత్వమును దౌష్ట్యనివారణదీక్షాపరత్వమును విడిచి శాంతమయి స్వపక్షరక్షణ పరాయణత్వమునకు మాత్రమే కడఁగుచున్నదని యిటీవల నపవాద మొకటి కొంచెము తలయెత్త నారంభించినది. వివేకవర్ధని స్వపక్షమువారి యక్రమములను వెల్లడింపక పక్షపాతము వహించుచున్నదని కొందఱు మిత్రులు నాతోనేయనిరి. మాపత్రిక స్వపక్షము వారన్న హేతువుచేత వారి దుష్కృత్యములను కప్పిపుచ్చుటకయి బుద్ధిపూర్వకముగా నెప్పుడును ప్రయత్నింపలేదుగాని బహు జనానర్థదాయకములుకాని యల్పదోషముల నుపేక్షించుచు వచ్చెను. ఒకానొకప్పుడు కొందఱియకార్యములను వెల్లడింపకపోవుట తటస్థించినను, ఆలోపమజ్ఞానముచేత నైనదేకాని మనఃపూర్వకమైనదికాదు. అల్ప దోషముల నుపేక్షించుచు వచ్చుటచేత నొకానొకరు నిర్భయులయి కొంతవఱకు యథేచ్ఛముగా సంచరించుచు వచ్చుటయుఁగలదు. అయినను భ్రమ ప్రమాదాదులు మనుష్య సామాన్యములగుటచేత మావివేకవర్ధని మాత్రము సర్వసామాన్యములైన మానుషదౌర్బల్యములు లేనిదనిచెప్ప నెవ్వరు సాహసింపఁగలరు? ఉండనిండు. దాని తాత్కాలిక విషమావస్థను దలఁచి యుదారచిత్తులగువారు తదపరాధములను క్షమింతురుగాక!

ఆత్మారి లక్ష్మీనరసింహముగారు లంచములు పుచ్చుకొనువారు కాకపోయినను, తమన్యాయసభలో పనియున్నవారి యొద్దనుండి న్యాయమైన వెలలకంటె మిక్కిలి తక్కువవెలలకు ధాన్యము మొదలైన తమకుఁ గావలసిన పదార్థములను గైకొనుచుండిరి; తాము పూనినకార్యముల నిమిత్తమయి చందాలువేయించి కక్షిదారులవలన ధనస్వీకారముచేయుచుండిరి; తమయింట పనిచేయు సేవకులకు తమ కార్యస్థానములో పనులిచ్చి వారిన్యాయమయినపని నితరులచేత చేయించుచుండిరి; తాము బంధుమిత్రాదులను చూడ



ఆత్మూరి లక్ష్మీనరసింహంగారు.

(ఈపటముమాకొసంగిన ఆంధ్రపత్రికా సంపాదకులకు మేము కృతజ్ఞులము.)

గ్రామాంతరము పోవలసివచ్చినప్పుడు దారిలోఁగాని తత్సమీపమునఁగాని యేదైన స్థలవివాదముగల వ్యాజ్యమున్న దేమో విచారించి దానిని స్వయముగా చూడవలెనని చెప్పి తమకును తమ కుటుంబమునకును పల్లకులమోఁద రాక పోకల కయ్యెడు కర్చులను వ్యాజ్యదారులవలన పుచ్చుకొనుచుండిరి. ఆయన మిత్రపక్షానురక్తియు, సత్కార్యసాహాయ్యకరణాసక్తియు, కార్యతంత్ర ప్రయోగశక్తియు, విశేషముగాఁ గలవారే యయినను దాంభిక వర్తనాపేక్షయు సర్వజన ప్రియాచరణకాంక్షయు వానియందు ముఖ్యలోపములు గానుండెను. 1886-వ సంవత్సరము మార్చి నెల 31-వ తేదిని ప్రకటింపఁబడిన వివేకవర్ధనిలో దంభాచార్య విలసనమను ప్రహసనముయొక్క ప్రథమ భాగము ప్రచురింపఁబడినది. దానిలోని ముఖ్యపాత్రములు దంభాచార్యులును, మిత్రుఁడు జంబుకేశ్వరశాస్త్రియు, స్వామిశాస్త్రియు. అందు వర్ణింపఁబడిన లక్షణముల వంటివిరెండుమూఁడీయనయందుండినవి. అందలిరెండు మూడుభాగముల నిందుఁ జూపుచున్నాను—

"స్వామి—ధాన్యము నాలుగురోజులలో వస్తవి. యిప్పుడు కొత్త ధాన్యము పుట్టి యిరవైరెండు రూపాయల కమ్మ్మతూవుంటే నేనుపుట్టి పదహారు రూపాయలుచొప్పున పదిగరిశెల ధాన్యముకు జట్టీయిచ్చినాను. వాళ్లకు మన ఆఫీసులో వ్యవహారంవుండబట్టి ఆధరకు యిచ్చినారు కానండి లేకపోతే యిరవైరెండురూపాయలకు చిల్లిగవ్వ తక్కువ యివ్వరు. మన ధాన్యం చేరే వరకూ మీరు వాళ్లవ్యవహారం ఫరిష్కరించకూడదు. వాళ్లజుట్టు మనచేతిలో నుంచి తప్పిపోతే మళ్లీ ధాన్యంరాదు. ధాన్యంవచ్చేదాకా మీరు పోస్టుపోను చేసి తిప్పుతూవుండవలెను. మీకన్ని ధాన్యము అక్కరలేకపోతే మనం బజారులో యిరవయిరెండు రూపాయలకాడికి యెవరిక్కైనా అమ్మివేయవచ్చును.

జంబు—స్వామిశాస్త్రిలుగారు సప్లయిలు మహా బాగా చేయిస్తారు. మాకుకూడా యీధరకు రెండుగరిశెల ధాన్యము యిప్పిస్తురూ.

• • •

దంభా—మాధాన్యములో మీరు కోరినచెండు గరిశలూ కొన్నధరకు నేను యిప్పిస్తాను లెండి. మాస్వంతవాడుకకు అన్ని ధాన్యం అక్కరలేదు. ఈస్వామి శాస్త్రుల్లగారు మనకన్ని వస్తువులూ యీప్రకారం చవకగా యిప్పిస్తారు. మనండబ్బుయిచ్చి కొంటాముగాని లంచాలు పుచ్చుకోము.

* * * * *

దంభా—యేమీపనిలేదండి మేమిప్పుడు వేదాలనుగురించి మాట్లాడుతూవున్నాము. మన వేదాలు దైవదత్తాలను దానికి సందేహములేదు. ఆదరించే ప్రభువులులేకను కిరస్తానీ విద్యచేతనూ వేదశాస్త్రాలు నశిస్తూవున్నవి. భీమరాజుగారూ! మనంవేదం వ్యాపించే ప్రయత్నం చేయవలెనండీ. మనవేదాలలో చెప్పిన వర్ణాశ్రమాచారాలు యేలాగునయినా నిలువపెట్టవలెను.

భీమ—చిత్తము అలాగేచేతాము. నావంతు చందా నేను యాభయి రూపాయలు యిస్తాను. అధికారులు మీరు తలపెడితే నాలుగు ఘడియలలో వెయ్యి రూపాయలు పోగవుతవి.

* * * * *

దంభా—(లేచి) రాఘవాచార్యులుగారూ! దయచెయ్యండి. అడియేందాసుణ్ని.—అయ్యా! మేము కొంచెము రహస్యము మాటాడుకోవలెను. లోపలికి వెళుదుమా?—ఆచార్యులుగారూ! లోపలికి దయచేస్తారా?

రాఘు—అక్కరలేదండి. తమరుచెప్పిన కార్యం మీరన్న ప్రకారం జాగ్రత పెట్టించినాను. ఈకాలములో పరమభాగవతాగ్రేసరులు అధికారంలో వున్నవారిలో మీరొక్కరు కనపడుతూ వున్నారు. మీదాస్యదశోర్ధ్వ పుండ్రాలు చూచినా తులసితావళాలు చూచినా నాకు బహు సంతోషమవుతున్నది. మీరు తిరుమణి మహత్యము విన్నారు కాదండీ?

* * * * *

దంభా—అవచ్చే ఆయన రివరెండుకారు దొరగారు. స్వాములవద్ద నేను యేలాగు ప్రవర్తిస్తానో తమరే చిత్తగిస్తారు—హూణుడు వస్తూన్నవు

న్నాఁడు. తమరంతా దయచెయ్యవచ్చును....(తనలో) ఈ ముండాకొడుకు కూడా నామాలు కడిగివేయక మునుపేవచ్చినాడే. వీళ్లనందరినీ సాగనంపి వీడి వద్ద యేదో మాయోపాయం పన్నవలెను.

కారు—(ప్రవేశించి) తహశ్శీల్దార్! వీరిని యెవరినీ పంపించవద్దు. వీరికి సత్యమతం కొంచెం బోధింతాము. మీవేదాలు సత్యమైనవి కావనిన్నీ బైబిలు వక్కటే సత్యవేదమనిన్నీ, కృష్ణుఁడు జారత్వమూ చోరత్వమూ చేసిన పాపి అనిన్నీ, రక్షకుడయిన యేసుక్రీస్తును కొలిస్తేనేకాని ముక్తిలేదనిన్నీ, జాతిబేధాలు పనికిమాలినవనిన్నీ, నిన్న మీరు మాయింట్లో చెప్పిన మాటలు వీరితో యెప్పుడయినా చెప్పినారా?"

ఆయన దీనిని చదివినతరువాతఁగూడ యథాప్రకారముగానే నాతో మాటాడుచుండిరి. రామకృష్ణయ్యగారి మరణశాసనములను నాకాయన చూపినప్పుడు మటి యిద్దఱు ముగ్గురు ట్రస్టీలనుకూడ తమతో చేర్చుకొని పని చేయుఁడని నేను చెప్పిన హితవచనముల కాయనయామోదించినట్లే మాటాడిరి. రామకృష్ణయ్యగారి మరణమునుగూర్చి యేప్రిల్ నెల 7-వ తేది ప్రకటింపఁబడిన వివేకవర్ధనిలోని వ్యాసములలో నే నాయనతో మాటాడిన మాటలయర్థమిచ్చెడు వాక్యములే యుండినవి. ఇవి ఇట్లుండఁగా మెయినెల మొదటి వారము తుదను సత్యకామియను పేరితో నొకరు వివేకవర్ధని కిట్లువ్రాసిరి—

"మహారాజశ్రీ వివేకవర్ధనీయెడిటరుగారికి.

అయ్యా, పైడా రామకృష్ణయ్యగారి చావునుగురించి వ్రాసిన వివేకవర్ధనిలో ఆయన కొత్తగాయిచ్చిన పదివేలరూపాయలనుగురించి యీమాటలు కనపడుతూవున్నవి.

"అంతేకాక కార్యాంతరముమీద మాడిస్టిక్టు మునసఫుగారయిన ఆతూర్మరి లక్ష్మినరసింహము గారక్కడకుపోయి యుండఁగా పదివేలరూపాయల ప్రామెస్సరీ నోట్లను వారిచేతికిచ్చి, ఆసొమ్మ వ్యయపెట్టక దానిమీది

వడ్డిని పునర్వివాహముల నిమిత్తమయి వినియోగ పఱుచుచుండ వలసినదని యేర్పఱిచినారు. అంత సొమ్మొక్కరి వశమున నుండుట క్షేమకరముకాదు గనుక లక్ష్మీనరసింహముగారు తగుమనుష్యులను మఱిముగ్గురు నలుగురినికూడ ట్రస్టీలనుగా తమతో చేర్చుకొని యాధనము స్థిరముగా దాతయుద్దేశప్రకారముగా వినియోగపడుటకు తగినమార్గమును సమాజమువారితోఁ గలిసి యాలోచించి యేర్పఱుతురని నమ్మచున్నాము. అట్లుచేయుట సమాజమువారికి మాత్రమేకాక లక్ష్మీనరసింహముగారికిని మిగుల క్షేమకరము. ఒక్కరెంత మంచియుద్దేశముతో ధనవృద్ధినిమిత్తమయి పనిచేసినను దైవవైపరీత్యము,వలన నష్టము సంభవించినయెడల దాతయొక్క మనోరథము విఫలమగుటయేకాక యాపనిచేసినవారికి నిందయువచ్చును. తాము మంచి యుద్దేశముకలవారయినను తమపుత్రులు మొదలైన వారట్టి సచ్చింతగలవారు కాకపోవచ్చును. కాఁబట్టి నిక్షేపధారులు పలువురయి యుండుట యుభయ పక్షములవారికి సర్వవిధముల శ్రేయస్కరము. విశేషధన మొక్కరి చిత్తవృత్తి ననుసరించి యుండుటకంటె పలువుర యాలోచనకు లోఁబడియుండుట క్షేమకరము కాకపోవునా? కాఁబట్టి బుద్ధిమంతులగు లక్ష్మీనరసింహముగారు మఱియొక విధముగా నాలోచింతురని మేము భావింపము."

అయితే యీవూళ్లోవున్న వక పెద్దమనిషి వీరేశలింగంగారు ఆసొమ్ము తమకు కావలెనంటూవున్నారని వాడుక చేస్తూవున్నాడు. ఆమాటలలో యే మయినా నిజం వున్నదేమో మీపత్రికద్వారా తెలియచెయ్య కోరుతాను. చిత్తగించవలెను.

మీవిధేయుడు, సత్యకామి."

ఈయుత్తరమును నేను దీనికిచ్చిన యీక్రింది ప్రత్యుత్తరమును మెయి 19-వ తేది వివేకవర్ధనిలో ప్రకటింపఁబడినవి.—

"సత్యకామిగారు చెప్పినమాటలను వాడుకచేయుచున్న పెద్దమనుష్యుఁడు కేవల స్వప్రయోజనపరుఁడయి యేదో దురుద్దేశముతో పయి ప్రవా

దమును వేయుచున్నాఁడేకాని, ఆపెద్దమనుష్యునిమాట లెంతమాత్రమును సత్యములుకావు. వివేకవర్ధనిలో ప్రకటింపఁబడిన అర్థమువచ్చెడు మాటలనే నేనొకసారి మహారాజశ్రీ ఆత్మూరి లక్ష్మీనరసింహముగారితో ఆయన క్షేమమును సమాజముయొక్క వృద్ధియు కోరి చెప్పియున్నాను. ఆయేగ్రంథిచెడు ట్రస్టీలలో నాపేరక్కఅలేదని కూడనేనప్పుడాయనతో చెప్పియున్నాను. ఈవిషయమయి యెవ్వరికయిన సందేహము కలిగియున్నపక్షమున, ఆలక్ష్మీనరసింహముగారినే అడిగి సత్యమును తెలిసికోవచ్చును. ఆయన యీవిషయమయి అసత్యమాడఁ బోరుగనుక, సత్యమందఱికిని వెల్లడికాక మానదు. ఈ విషయమయి నాయుద్దేశమేమో మాసమాజముయొక్క కార్యనిర్వాహక సభికులకందఱికిని తెలిసియున్నది. ఈధనము తనవశమునందుండవలెనని కోరుటవలన దానిని కాపాడుట మొదలయినదానియందు కష్టములును ఉత్తరవాదిత్వమును కలుగుటయేకాని యెవ్వరికి నేవిధమయిన లాభమును కలుగదు. ఎవ్వరయినను దాతయుద్దేశప్రకారము మూలధనమును ముట్టుకొనక భద్రముగా కాపాడి దాని వృద్ధిని సమాజమువారి కొప్పగింపవలసిన వారేకాని మనసువచ్చినట్లు వినియోగపఱుపవలసినవారుకారు. ఇంతకంటె నేనిప్పుడధికముగా తెలుపవలసినదిలేదు.

కందుకూరి - వీరేశలింగము."

పయి యుత్తరము వచ్చినతరువాతను, అది నాయభిప్రాయముతో పత్రికలో ప్రచురింపఁబడు లోపలను, 1886-వ సంవత్సరము మెయినెల 9-వ తేదిని ఒక చిత్రకథ నడచినది. లక్ష్మీనరసింహముగారిమిత్రుఁడు సభకుపోయినప్పుడెల్లతోడి న్యాయవాదులు మొదలైనవారాయనను "జంబుక శాస్త్రిగారు దయచేసినారా? జంబుకశాస్త్రిగారూ! విశేషములేమి?" అని పిలిచి హేళనముచేయ నారంభించిరఁట! ఆయనయు కలహప్రియులైన కొందఱు పెద్దమనుష్యులును లక్ష్మీనరసింహముగారి యొద్దకుపోయి దంభాచార్యవిలసనము

మిమ్మద్దేశించియే వ్రాయఁబడినదనియు, చేతకానివారివలె మీరూరకుండుట పౌరుషము కాదనియు, ఆయనను పురికొల్పి ప్రోత్సాహపఱిచిరఁట! వారి మాటలపైని కోపావేశము గలవాఁడయి నెలపైనెనిమిది దినము లూరకున్న తరువాత నాకస్మికముగా దంభాచార్య విలసనమును కలిగియుండిన వివేక వర్ధనిని బుద్ధిమంతులందఱును చేరి యాలోచించిన యద్భుతవిధమున లక్ష్మీ నరసింహాముగారు దగ్ధముచేయించిరి. రెండవనాఁడు నేను మాపత్రిక ప్రకటన కర్తచేత వ్రాయించిన లేఖనుబట్టి యాయద్భుతవిధము దీనిం జదువువారికి తేట పడవచ్చును—

"మహారాజశ్రీ ఆత్మూరి లక్ష్మీనరసింహం చెట్టియార్ గారికి. వివేక వర్ధని పత్రిక ప్రింటర్ అండు పబ్లిషరు కూరెళ్ల రామయ్య విన్నపములు.

యీనెల ది 9 తేదిని సాయంత్రము వివేకవర్ధని పత్రికను గడకుకట్టి దానికి పాతచెప్పున్న చీపురున్నకట్టి వివేకవర్ధనిలో ప్రచురంచేయించిన వాడినిన్ని చేసినవాడినిన్ని వివేకవర్థనినిన్ని బంగారయ్యమేడ అనే స్థలమందు తగులపెడుతామనిన్ని యిష్టం వున్నవారు వచ్చిచూడవలసినదనిన్నీ మీ కోర్టు ప్లెస్కాఫీసుల నవుకర్లు కొందరున్ను మీయిలాకా మనుష్యులున్నూ అనేకవిధములైన దూషణమాటలు వుపయోగిస్తూ పత్రికకున్ను పబ్లిషరుకున్ను పత్రికాధికారికిన్ని అవమానము (insult) పరుచునట్టము (defame)న్ను, చేయ డపు వుద్దేశ్యముతో యీబస్తీలో వీధులవెంట టముకు వేయిస్తూ ఆపనిమీవుత్త రువు ప్రకారము జరిగిస్తూవున్నట్టు ప్రచురంచేసినారు. యిందునుగురించి నేను న్యాయశాస్త్రప్రకారము చర్య జరగించతలచినాను గనుక యీవిషయములో మీకు యెంతవరకు యిలాకావున్నదిన్ని (నాలుగు) 4 రోజులలోగా తెలియ చేయగోరుతాను. చిత్తగించవలెను.

ది 11 మెయి 1886 సం.
రాజమండ్రి

కూరెళ్ల రామయ్య,
ప్రింటర్ అండు పబ్లిషరు."

దానికి లక్ష్మీనరసింహముగా రింగ్లీషున నీక్రింది ప్రత్యుత్తరమును బంపిరి.—

" Sir,

In reply to your registered letter dated 11th Inst and which reached me on the 12th inst, I have to say that on enquiring I find that what is stated in the letter is not true.

I have further to inform you that the letter under reply contains libellous and defamatory statement and I learn that yourself and one or two of your men have been making such disparaging statement, and that unless sufficient apology is made within a fortnight from this day, I shall be compelled to proceed against you and your men according to law.

Rajahmundry,
16th May 1886.

I have &c.,
A. L. NARASIMHAM."

(అయ్యా! 11-వ తేదిగలట్టియు 12-వ తేదిని నాకు చేరినట్టియు మీ రిజిష్టరు ఉత్తరమునకు బదులుగా ఆయుత్తరములో చెప్పఁబడినది నిజము కాదని నేను విచారణమీఁద కనుగొన్నట్టు నేను చెప్పవలసియున్నది. అంతేకాక నేను బదులిచ్చుచున్న (మీ) యుత్తర మపవాద గర్భితమయినట్టియు మాన నష్ట కరమయినట్టియు వచనమును కలిగియున్నదని నేను మీకు తెలుపవలసి యున్నది. మీరును మీమనుష్య లొకరిద్దఱును అట్టి పరిభవకరమైన మాటలను చెప్పుచున్నారని నేను వినుచున్నాను. ఈదినము మొదలుకొని పక్షములో పల చాలినంత క్షమార్పణము చేయనిపక్షమున, మీమీఁదను మీమనుష్యుల మీఁదను న్యాయశాస్త్రప్రకారము నేను చర్య జరపవలసిన వాఁడనగుదును. రాజమహేంద్రవరము. 16-వ మెయి 1886.

ఏ. ఎల్, నరసింహము.)

పైదాని కింగ్లీషునఁ యీక్రింది ప్రత్యుత్తరము పంపఁబడినది.—

"*To*

M. R. Ry, 'A. L. NARASIMHAM GARU,

Rajahmundry.

Sir,

In reply to your answer of the 16th instant I beg to inform you that I fail to see that my letter contains any 'libellous and defamatory statement' and that I am not aware, of any 'such disparaging statements' whatever it may mean and that the expression 'one or two of your men' conveys no idea to my mind and that I am not consequently prepared to make an apology and that you may 'proceed according to law' against whomsoever you may please.

I remain Sir,

Yours etc

K. RAMAYYA"

20th MAY 1886.

(అయ్యా, మీ 16-వ తేది ప్రత్యుత్తరమునకు బదులుగా నాయుత్తరములో 'అపవాదగర్భితమైనట్టియు మాన నష్టకరమయినట్టియు వచనము' ఏదియు నాకు కనఁబడలేదనియు, దాని యర్థమేమయినను 'అట్టి పరిభవకరమైనమాట' లేవియు నాకు తెలియరాకున్నవనియు, 'మీమనుష్యులొకరిద్ద' అన్నవచనమునకు నామనస్సున కర్థమగుచుండలేదనియు, మీకిష్టము వచ్చిన యెవరిమీఁదనైనను మీరు 'న్యాయశాస్త్ర ప్రకారము చర్యజరప' వచ్చునని యు, నేను మీకు తెలుపఁగోరుచున్నాను.

20-వ మెయి 1886.

కే. రామయ్య.)

మా పత్రికా ప్రకటనకర్త వివేకవర్ధనీదహన విషయమయి లక్ష్మీనరసింహముగారి కుత్తరమువ్రాసిన మఱునాఁడు వెలువడిన 12-వ మెయి 1886-వ సంవత్సరపు వివేక వర్ధనిలో దంభాచార్య విలసనముయొక్క ద్వితీయ భాగమును, ఆయన యద్భుతచర్య నొకదానిని తెలుపుచు వ్రాయఁబడిన

యొక చిన్న వ్యాసమును, ప్రకటింపఁబడినవి. అవ్యాసములోని మొదటి భాగము నిందుఁ బొందుపఱచుచున్నాను.—

"మా డిస్ట్రిక్టు మునసపుగారి అద్భుత చర్య—రాజమహేంద్రవరపు డిస్ట్రిక్టు మునసపుగారైన మహారాజశ్రీ ఆకుమ్మారి లక్ష్మీనరసింహముగారు తమ యింట పనిచేయుచున్న గోలకొండ-అమ్మన్న యనెడు చాకలివానికి వెనుక తమ కోర్టులో బంట్రోతు పనియిచ్చినారు. వాఁడువారియింట పనిపాటలుచేయు చుండి, గతసంవత్సరముమార్చి నెలలో ఒకనాఁడు లక్ష్మీనరసింహముగారి పడక గదిలో మంచముమీఁదనున్న వెండిమట్టెలజతను ఎత్తుకొనిపోయినాఁడు. అందు మీఁద లక్ష్మీనరసింహముగారు తమబంట్రోతయిన బొలిసెట్టివెంకన్న చేత వాని మీఁద ఫిర్యాదుచేయింపఁగా ఏప్రిల్ నెలలో రాజమహేంద్రవరము రెండవ క్లాసు మేజస్ట్రీటుగారువానికి నెలదినములు ఖయిదుశిక్షను విధించినారు. ఆ మఱునాఁడే మునసపుగారు వానినిపనినుండి తొలఁగించి బరతరపుచేసినారు. అటుతరువాతవాఁడు స్వగ్రామమయినబందరుకు వెళ్లి కొన్నిమాసములుండి మరలి వచ్చి లక్ష్మీనరసింహముగారి ననుసరించుచు మరలవారియింట పనిపాటలుచేయు చుండెను. ఈప్రకారముండఁగా లక్ష్మీనరసింహముగారు వానికిపూర్వపునామ ధేయమునుతీసివేసి వీరన్న యనునూతననామకరణముచేసి, ఈక్రొత్తపేరుతో బరతరపయిన అమ్మన్నకే యేప్రిల్ నెల మధ్యనుఆక్టింగుగా బంట్రోతుపనిని మరలనిచ్చినారు. అబదిలీపని యీమాసారంభముతోనయిపోయినందున వానికి మరలనొకబదిలీబంట్రోతుపనినిచ్చినారు. దొంగతనముచేసినందునకయి తానే శిక్షవేయించిపనితీసివేసి పయియధికారులకు తెలియఁజేయకుండ మరలపని నిచ్చుటయేకాక, ప్రజలకన్నులుగప్పుటకును పయియధికారులను భ్రమింపఁ జేయుటకును మునుపున్న పేరునుగూడ వీరన్న యనిమార్చివేసినారు. గొప్ప పరీక్షలయందుఁగృతార్థులయి దేశోపకారము నిమిత్తముపనిచేయు చున్నట్లుండ అటికిని తోచునట్లు ప్రవర్తించెడి యిటువంటివారే యిట్టియక్రమములు చేయు చుండఁగా తగినంతవిద్యలేక రాజకీయాధికారములను జేయువారెట్టియక్రమ ములకు లోఁబడరు?....."

పయిదానితోఁ బ్రకటింపఁబడిన రెండవదంభాచార్యవిలసనములోనుండి కూడరెండుభాగము లిందుఁబొందుపఱుపఁబడుచున్నవి.—

" జంబు—.....మొన్న మీయింటిలో జరిగినవివాహానికి భోగం వాళ్లకు యిరువైలూముప్పయిలూ వసూళ్లు వెయ్యమని నిర్బంధపెట్టివేయించి, ఆసామ్మలోపాయికారీని మీరుపుచ్చుకున్నారని కస్సైర్రగావున్నదిగనుక బెంచిమేజస్టీట్లువాళ్లు నేరస్థులనిచెప్పరు.

దంభా—వసూళ్లు వేయించినానుగాని నేను లంచాలుపుచ్చుకోలేదు-బంధువులయింటికి వెళుతూయేదోస్థలంచూస్తా ననిమిషపెట్టి తనకు వకసవారీ తనపెళ్లానికివకసవారీ తనవెంటసహాయంగావచ్చే బంధువుడికివకసవారీపెట్టి రానూ పోనూ వందేసిరూపాయలు ప్రయివేటుగా పుచ్చుకుంటూవున్నమున సభులను యేమిచేసినారు? వాళ్లుస్థలంచూడడమనేవంకలుపెట్టి ప్యాట్రీలవద్ద బోలెడేసిరూపాయలు రహస్యంగాపుచ్చుకుంటూవుంటే చూస్తూవూరుకున్నా రుకానినేనుబోగంవాళ్లకు వసూళ్లు వేయించినానని నామీదకక్షకడుతారా?"

* * * * *

దంభా—శాస్త్రుల్లుగారూ! నామనస్సులో వక్కసంశయంబాధిస్తూవున్నది. ఇంతాచేసినా ఆవైష్ణవులునన్ను ప్రాయశ్చిత్తముఅనేపేరులేకుండా తమలోచేర్చుకుంటారో లేదో!

జంబు—మహారాజులాగుచేర్చుకుంటారు. రాఘవాచార్యులకు మన కచేరీలో పనివున్నదిగదా? అతనివ్యవహారం ఫరిష్కరించకుండా తొక్కిపెడుతూవుందురూ. తరువాత నేనుమాటాడుతాను.

దంభా—రాఘవాచార్యులు మహాచెడ్డవాఁడు. ముందుగాతనకార్యం చేయించుకుని తరువాత వైష్ణవులు కలిసి రాలేదని చెప్పేటట్టుగా వున్నాడు. మనంకార్యంచెయ్యకపోతే దొరకుఅర్జీయిస్తాడేమో! మనంఆసెస్టుమ్యానులము కామనిదొరకు వకవేళసందేహంకలుగవచ్చును.

• • •

జంబు—మీరు హానెస్టుమ్యానులుకాక లంచాలు పుచ్చుకుంటారా యేమిటి? కక్షిదార్లవద్దపశువులకు గడ్డికూరలూ పాలనిమిత్తంకివులువంటి చెరుకూధాన్యాలూ అపరదినుస్సులూ యీలాగంటివి తెప్పించుకోవడం లంచంకాదుగదా? రొక్కంగాపుచ్చుకోవడం లంచంగాని వాడుకనిమిత్తం రెండుసుంచాలు పుచ్చుకున్నా పెట్టెలు పుచ్చుకున్నా లంచంకాదు."

ఈప్రకారముగా మావ్యవహారమంతకంతకు ముదురచొచ్చినది. లక్ష్మీనరసింహముగారావఱకు బ్రహ్మసమాజసిద్ధాంతములయందు సంపూర్ణవిశ్వాసము కలదనిచెప్పుచు మాప్రార్థనాసమాజమునకప్పుడప్పుడు వచ్చుచుండెడివారు. శంకరాచార్యస్వాములవారినిగూర్చి తాముతెచ్చినయభియోగముకొట్టుపడిపోయిన తరువాత స్మార్తులుతమయింటికికి కర్మలుచేయించుటకు రాకపోగా వైష్ణవులను చేరదీసి ప్రాయశ్చిత్తముచేయించుకొని తప్తముద్రాధారణమునొంది మధ్యవైష్ణవునకు వామములు మెండన్నట్లు ద్వాదశోర్ధ్వపుండ్రములను తులసిపూసల తావళములను గండభేరుండంచుబట్టలను ధరింపఁజొచ్చెను; ఈ నడుమనే జాతిభేదమువలని యనర్థములనుదెలుపుచు క్రైస్తవాచార్యప్రేరణమునొక యుపన్యాసమిచ్చెను; స్మార్తులనుకూడకూడఁగట్టుకొనివచ్చుటకయి యాక స్మికముగా వేదములయందపరిమిత విశ్వాసమునొంది వేదపాఠశాలనెట్టి వితంతువివాహప్రతిపక్షనాయకుల వేదపాఠశాలతో దానినిచేర్చిరి. వైదికముద్రాయంత్రమును వైదికపుస్తకభాండాగారమును స్థాపించుటకయిచందాలు సమకూర్చినవిధమును వివరింపక నీతిపరులుమెచ్చఁదగినది కాదనిమాత్రమిచ్చటచెప్పుటి చాలును. దంభాచార్యవిలసనములోనిందుఁబేర్కొనఁబడినదానిలో విశేషభాగము వాస్తవముగాజరిగినసంగతులే. ఉన్నమాటయన్నలుకు వేసికొని వచ్చునన్న సామెతనందఱు నెఱుఁగుదురుగద? వివేకవర్ధనీదహన సంస్కారవిషయమయి జరిగించినపనికభియోగము తెప్పించి తుదముట్టగ్రంథమునడపుటకు నేను నిశ్చయించుకొనిదానికిఁగావలసిన సాక్ష్యమునంతను సేకరించి సాధనసామగ్రితోసంసిద్ధుఁడనయియుంటిని. ఇంతలో మాయుభయుల మిత్రులును

స్వల్పవిషయములను గూర్చి మిత్రులుగానుండినవారు రచ్చకెక్కి తగవులాడుట ధర్మముకాదనియు, ఈయంతఃకలహములవలన ప్రతిపక్షులకు మటింతలోకువ అగుననియు, మేముపూనినమహాకార్యమునకు నష్టముకలుగుననియు, అనేక విధములమాకు హితబోధచేసినుమ్మసమాధానపఱుపపాటుపడిరి. తానుతొందర పడి చేసినపనికిక్షమార్పణముచేయుట కాయనయొప్పుకొనెను. మిత్రులందఱును నొకచోటసమావేశమయి మిత్రసమక్షమున లక్ష్మీనరసింహముగారిచేత వివేక వర్ధనీ దహనవిషయమయి జరిగినదానికి చింతిల్లుమన్నాననియు దాని నిమిత్తముక్షమార్పణము వేఁడుచున్నాననియు చెప్పించెదమనియు జరగినదానిని మఱచి పోయిదానినంగీకరించి మరల యథాపూర్వముగా మిత్రభావముకలిగి యుండవలసినదనియు మధ్యవర్తులయిన స్నేహితులునాతోఁజెప్పిరి. నేను మొదటినుండియు పట్టినపట్టువిడువని మూర్ఖస్వభావముకలవాఁడనగుటచే లిఖిత పూర్వకమైనక్షమార్పణముచేసినఁగాని సంధిపొసఁగనేరదని నేను స్పష్టముగాఁ జెప్పితిని. ఇట్లు మస్తుల నుభయులనుసమాధానపఱచి సంధిచేయఁబూనుటలో వారిలో ముఖ్యులు మహారాజశ్రీన్యాపతి సుబ్బారావుపంతులుగారు. కొంత కాలమిట్లావిధముగారాయబారములు జరగినపిమ్మట కడపట లక్ష్మీనరసింహము గారు 1886-వ సంవత్సరము 6-వ ఆగష్టుతేదిని ఈ క్రిందిక్షమార్పణలేఖను బంపిరి.—

"మహారాజశ్రీ శ్రీవివేకవర్ధని పత్రికాధిపతిగారికి.

అయ్యా!

మార్చినెల 11 తారీఖుగల వివేక వర్ధనిలోనిహాస్యసంజీవనియందునుండు సంగతులు ఒక్కరివిషయమయి ఉద్దేశించివ్రాయబడినట్లునాస్నేహితులు కొందఱునాతోచెప్పినమీఁదట ఆగ్రహముదెచ్చి మెయినెల 9 తారీఖున నీదరు వివేకవర్ధని దగ్ధవిషయమయి జరిగించినపనికి విచారిస్తూవున్నాను. మరిన్ని అప్పుడునానవుక్తులుకొందరు మిమ్మునదూషించినట్లు మీరుతెలియచేసినారు.

అట్లాచేయడంయంతమాత్రమూ నాఉద్దేశముకాదు. వారినిమందలించడమైనది. వారుకానిమరియితరులుకాని ఆసమయమునందు మిమ్మునగాని మీపత్రికనుగాని దూషించినయెడల అందుకు అపాలజీచేయుచున్నాను. మీవివేకవర్ధనిలో ఆదరిమిలాప్రచురింపబడిన హాస్యసంజీవనివలె సర్వసామాన్యముగా అందరికి వర్తించునట్టుల ఉన్నయడలయవరికి బాధకరముగానుండదు గనుక ఆప్రకార ముగా ముందునుండునని తలుస్తూవున్నాను.

6 ఆగష్టు 1886-వ సం॥ తమ విధేయుడు

ఆ. ల. నరసింహాము."

దంభాచార్యవిలసనములోని రెండవభాగమునందుండిన విషయము లెంతసర్వసామాన్యముగానుండినవో మొదటిభాగమునందలివియంత సర్వ సామాన్యముగానే యుండినవి. రెండుభాగములలోను దంభాచార్యుడు మనసబుగాగాక తహశీల్దారుగాజెప్పబడెను. మొదటి భాగములోని వన్నియు తహశీల్దారుచేసినట్టే చెప్పబడినవి; రెండవదానిలో కొన్ని యెవ్వరో డిప్టీస్టు మనసబుచేసినట్టు తహశీల్దారునినోట పలికింపబడినవి. ఈరెంటికిని గలవ్యత్యాసమింతే. ఈరెంటిలోను విషయములట్టిలోపములు గల వారు తమ్ముద్దేశించియే వ్రాయబడినవని భావింపవచ్చును. ఇక చేసిన క్షమా ర్పణను వివేకవర్ధని యంగీకరించి యీ విషయమయి తాను వ్రాయదలచు కొన్నదానిని వ్రాయవలసియున్నది. వివేకవర్ధని మరల తీవ్రముగా వ్రాయక సౌమ్యముగా వ్రాయవలసిన చిత్తును న్యాపతి సుబ్బారావు పంతులుగారే వ్రాసి దానిని లక్ష్మీనరసింహముగారికి చూపి యాయన సరియన్న మీదట మరలదెచ్చి నాకిచ్చిరి. ఇదియంతయు జరగుటకుగొంతకాల మాలస్యమయి నందున 1886-వ సంవత్సరము సెప్టెంబరునెల 8-వ తేదివఱకును క్షమార్పణ పత్రము స్వవ్యాఖ్యానముతో వివేకవర్ధనియందు ప్రకటింపబడలేదు. అందు చేత నీలోపల సెప్టెంబరునెల 6-వ తేదిని జరగిన స్త్రీపునర్వివాహ సమాజము

యొక్క కార్యనిర్వాహక సంఘమువారి సభయందు చేయబడిన యీక్రింది నిర్ధారణముల కేమియు నాక్షేపణ చెప్పక యామోదించి లక్ష్మీనరసింహముగారు వానిక్రింద తమ చేవ్రాలుచేసి సమాజమువారి యధికారము నొప్పుకొనిరి.

"2. That Mr. Pida Ramakrishnayya's allowance of Rs. 2 a month to Prabhala Mahalakshmi be continued to her out of his funds by Mr. A. L. Narasimham. (ప్రభల మహాలక్ష్మికి నెలకు 2 రూపాయలచొప్పున పైడా రామకృష్ణయ్యగారిచ్చుచుండిన జీతమాయన నిధిలోనుండి యీమెకు ఏ ఎల్. నరసింహముగారిచే నియ్యబడుచుండ వలెను.)

3. That an additional allowance of Rs. 4 a month as well as Medical charges be paid to Saladi Ramayya for August and September out of Pida Ramakrishnayya's funds. (నెలకు 4 రూపాయలచొప్పున నెక్కువ జీతమును వైద్యపు కర్చులను పైడా రామకృష్ణయ్యగారి నిధిలోనుండి శ్రావణ భాద్రపదమాసములకు సలాది రామయ్యకియ్యబడవలెను.)

5. That a grant of Rs. 15 be paid to S. Ramiah in lieu of certain jewels (girdle and vessel) due to him and other matters out of Pida Ramakrishnayya's funds. (అతనికియ్యవలసిన కొన్ని నగలకు (ఒడ్డాణముపాత్ర)ను ఇతర వస్తువులకును బదులుగా పైడా రామకృష్ణయ్యగారి నిధిలోనుండి రు. 15ల సహాయధనము సలాది రామయ్యకియ్యబడవలెను.)

6. That a grant not exceeding Rs. 200 be made to S. Ramiah for building a tiled house at Cocanada on the site given by Pida Ramakrishnayya out of his funds. (పైడా రామకృష్ణయ్యగారిచే కాకినాడలో నియ్యబడిన స్థలమునందు పెంకుటిల్లు కట్టించుకొనుట కాయననిధిలోనుండి సలాది రామయ్యకు రు. 200లకు మించకుండ సహాయద్రవ్య మియ్యబడవలెను.)"

పయి నిర్ధారణములన్నెల్ల నంగీకరించి క్రిందవ్రాలు చేయుటయేకాక లక్ష్మినరసింహముగారు వీనినెల్లను జరపిరి. తరువాత 1886-వ సంవత్సరము సెప్టెంబరునెల 8-వ తేదిని లక్ష్మినరసింహముగారి తుమార్పణ పత్రమును వివేకవర్ధని యీక్రింది తన వ్యాఖ్యానముతోను మొదటినుండియు జరగిన యుత్తర ప్రత్యుత్తరములతోను ప్రకటించినది.—

"మార్చి 31-వ తేదిని మెయినెల 12-వ తేదిని వివేకవర్ధనియందుఁ బ్రకటింపఁబడిన దంభాచార్యవిలసనమువలన కొందఱికి మనస్సునొచ్చినదని విని చాల విచారించుచున్నాము. హాస్య సంజీవని యుద్దేశమును పలుమాఱు మాపత్రికయందు వెల్లడించియున్నాము. హాస్యసంజీవనిలోనుండు పురుషులు కల్పితులు; అందులో నొక్కరియందారోపింపఁబడియుండు విషయములు కొందఱివి కొన్ని గాను, మఱికొన్ని మఱికొందఱివిగాను, కొన్ని కేవల కల్పితములుగాను, ఉండును. దానియొక్క యుద్దేశ మెవరియందైన నట్టి లోపములున్న పక్షమున, అట్టివానిని వారువారు దిద్దుకొనుటకేకాని మఱియొకందునకుఁ గాదు. కాఁబట్టి యెవ్వరును అందులో వ్రాయఁబడినవన్నియు తమ కొక్కరికే చెందుననికాని, తమరి నొక్కరినే యుద్దేశించి వ్రాయఁబడినవనికాని, యెంచ కుందురని నమ్మచున్నాము. ఆప్రకారముగానే మార్చి 31-వ తేదిని మెయి 12-వ తేదిని దంభాచార్యవిలసనమను పేరిట ప్రకటింపఁబడిన హాస్య సంజీవనిలో నొకొక్కపురుషునియం దారోపింపఁబడిన విషయములన్నియు వానియొక్క పురుషునకే చెందునని యెంచుటయు న్యాయముకాదు. అట్లువియన్నియు తమయొక్కరి విషయమే యుద్దేశింపఁబడినవని యెవ్వరును తలఁప కుందురనినమ్మచున్నాము."

ఈ ప్రకారముగా బహుమానములనుండి రాజుచున్న వివాదాగ్ని పూర్ణముగా చల్లాఱి పోయినందున లక్ష్మినరసింహముగారిఁక నిర్భయముగా తమ మనసు వచ్చినట్టు వ్యవహారము నడపవచ్చును. తమ తమ దౌర్జన్యములను వివేకవర్ధనిలో వెల్లడించుచు వచ్చుటచేత నాకు శత్రువులయిన వారంద

అను లక్ష్మీ నరసింహముగారి కాలోచనచెప్పట కిప్పుడు మంత్రులయిరి. ఈ యభినవ మిత్రులు కొందఱు వివేకవర్ధనీ దహనవిషయమయి మొట్టమొదట నేమియు నెఱుఁగనని చెప్పి తరువాత నొప్పుకొని క్షమార్పణము వేఁడుకొనుట యవమానకరమని యాయనను వరిహాసముచేసి, పగతీర్చుకోవలెనని పురికొల్పఁ జొచ్చిరి. రామకృష్ణయ్యగారిచ్చిన పదివేల రూపాయలలో నేభాగమును వివాహములకుపయోగపడకుండఁ జేసినపక్షమున ముందు వితంతు వివాహములు జరగవనియు, అట్లు చేయుటయే పగతీర్చుకొని నన్ను సాధించుటయనియు, లక్ష్మీనరసింహ ప్రభృతు లావఱకే యాలోచించిరి! ఆహా! ఇదియేమి యజ్ఞానము! వివాహములు నిజముగానే జరగక పోయినయెడల నాకేమి యవమానము? పగతీర్చుకోఁ దలఁచినయెడల నాకపకారము చేయఁజూడవలెనుగాని నేను పూని పనిచేయుచున్నానన్న హేతువుచేత లోకోపకారకమయిన యనాథరక్షణ కార్యమునకు హాని కలుగఁజేయఁ జూచుట యేమి న్యాయము? ఇది యవివేక విలసనమయినను స్వప్రయోజన పరత్వముచేత వితంతు వివాహములు చేసికొన్నవారు కొందఱీ యనాలోచిత వ్యవహారమునకు సహాయులయిరి. కర్తవ్య నిశ్చయము వివేకవర్ధనీ దహనకాలమునకు ముందే చేయఁబడినను తదనంతర వ్యవహారభీతిచేత నింతకాలము కార్యారంభము విలంబముచేయఁబడెను. పదివేలరూపాయలవలన వడ్డించువిడ్డినంతను మీకే పంచిపెట్టుచుండెదనని యాశపెట్టి లక్ష్మీనరసింహముగారు రాజమహేంద్రవరములోనున్న వితంతు వివాహవరులను తనలోఁ జేర్చుకొని, వారిని గుమికూర్చి, రామకృష్ణయ్యగారు వ్రాసియిచ్చిన మరణశాసనములో "వివాహములు చేసికొన్న వితంతువులయొక్కయు వారి భర్తలయొక్కయు వారి బిడ్డలయొక్కయు పోషణము నిమిత్త" మన్నదాని కీవఱకు వివాహములుచేసికొన్నవారికి మాత్రమేయని యొక నూతనార్థము కల్పించి,ఆవఱకు వివాహములు చేసికొన్నవారిలోఁగూడ దూరమునం దుండుటచేత బళ్లారిలోనున్న వారి విరువురను విడిచిపెట్టి, ఆవఱకు వివాహముకాని వారినికూడ నొకరినిం

దులో చేర్చుకొని, "వితంతు వివాహములను జరుపు నిమిత్త" మని వ్రాసిన కథనే బొత్తిగా నెత్తుకోక, ఈవఱకు వివాహములుచేసికొన్న వారి పోషణ మునకును చిల్లర వ్యయములకును మాత్రమే వడ్డిని ముఖ్యముగా వ్యయము చేయవలసినదని తనతో రామకృష్ణయ్యగారు రహస్యముగాచెప్పిరన్న నవ సృష్టి నొకదానిని బైలుదేఱదీసి, వారిచేత కొన్ని నిర్ధారణములు చేయించి, వానిని 5-వ అక్టోబరు తేదిగల తమ ప్రకటన పత్రముతో నితర స్థలముల యందుండిన వరులకు తరువాత్రం బంపిరి. ఈకూటమిలో నాకు ప్రతిపక్షు లయిన కోదండ రామయ్యగారును పులవర్తి శేషయ్యగారును చేరుట వింత కాదుగదా! లక్ష్మీనరసింహముగారి చేతిక్రింద పనిలో నుండిన వారగుటచే రాచర్ల రామచంద్రరావుగారును తణుకు వెంకటచలపతిరావుగారును తప్పక చేరవలసినవారే. బీదలగుటచే ధనాశచేత చేబోలు వెంకయ్యగారును పటా సేని వెంకయ్యగారునుచేరిరి. ఒక్క మంజులూరి గోపాలకృష్ణయ్యగారందు చేరకపోయిరికాని దానికి కారణము రామకృష్ణయ్యగారాఱు రూపాయలిచ్చు చుండఁగా నది తగ్గిపోవునని యే, కాని పారమార్థిక చింతకాదు. ఈకాగిత ములను మొదటి వివాహమాడిన గోగులపాటి శ్రీరాములుగారికి పంపినప్పు డాయన వ్రాసిన యుత్తరముతోడఁ గూడ నిందు ప్రకటించుచున్నాను.

NOTICE.

To

The ex-officio members of the Widow Marriage Association, Rajahmandry.

Late Mr. Pyda Ramakrishniah at the time of his death appointing me as Trustee for Rs. 10,000 which he left at the time for the benefit of the people married under the auspices of Widow Marriage Association at Rajahmundry clearly expressed in his words to me that the interest alone of the said sum should be spent primarily for the support and con-

tingencies of the already existing families. In order to carry out the original intention of the Testator, I now desire you all to give your opinion on the subject.

5th October, 1886,
RAJAHMUNDRY.

A. L. NARASIMHAM,
Trustee to Mr. P. Ramakrishnayya W. M. Fund.

To

Gogulapati Sriramulu Garu

మహారాజశ్రీ లేటు వైడా రామకృష్ణయ్యగారు తాను చనిపోవు సమయమున రాజమహేంద్రవరం స్త్రీ పునర్వివాహ సమాజములో చేరి వివాహములు చేసికున్న వారికి ఆయన్మారి లక్ష్మీ నరసింహముగారిని ట్రస్టీగాయేర్పర్చి యిచ్చిన పదివేలరూపాయలకు వచ్చేవడ్డీకర్చు పెట్టుటకు ముఖ్యమయినవిధులు.

(1) పదివేలరూపాయిల వడ్డి మాత్రము యిదివరలో వున్న పంద్రెండు కుటుంబములవారికి సమానముగా పంచి యియ్యవలసినది.

(2) ఆయా కుటుంబమువారికి వంశ పరంపరా యియ్యవలశినది.

(3) ప్రతి సంవత్సరముగాని అర్ధ సంవత్సరముకు వకసారిగాని యియ్యవలశినది.

(4) యీ కుటుంబములలో యేకుటుంబముగాని వకటి నిస్సంతు అయ్యే పక్షముకు ఆ కుటుంబము వంతుకు వచ్చే వడ్డి ధనము యీ పంద్రెండు కుటుంబముల వారిలో తక్కినవారు సమానముగా పంచుకోవలశినది గాని నిస్సంతు అయిన కుటుంబముయొక్క వారసులకు చెందకూడదు.

(5) చెరుకూరి నారాయణమూర్తి పురోహిత్యము జరుపుతూ మతవిషయమైన కర్మలు క్రమముగా అన్ని కుటుంబములవారికీ జరుపుతూ వున్నంతకాలము ఆయన జీవితకాలము యావత్తూ మేనేజింగు కమిటీ వారువారి ఫండులోనుంచి సహాయము చెయ్యనికాలము సంభవించిన

యెడల ఆకాలములో నెల 1-కి ఆరు రూపాయాలచొప్పున సదరు పంద్రెండు కుటుంబములవారి మీద సమానముగా యేర్పర్చి సదరు ఆరు రూపాయాలు యియ్యవలశినది.

(6) 1886-న సంవత్సరంకు వచ్చేవడ్డి ధనములో సలాది రామయ్యకు యిల్లు కట్టుకు నేనిమిత్తం రెండువందల రూపాయాలున్ను దేవాలయపు వాకుక్కు నిమిత్తం తణుకు వెంకటచలపతి తెచ్చిన అసలు వ్యాజ్యపు కర్చులకు మాత్రము అయిన ధనమున్ను మినహాయించి తక్కిన ధనము సమముగా పంద్రెండుభాగములుచేసి సదరు కుటుంబములలో యెవరికి అయినా కొంత సొమ్ము యీవర్కు కర్చుపడినయెడల సదరు సొమ్ము వారి భాగములో మినహాయించి తక్కినసొమ్ము యియ్యవలసినది. సదరు వ్యాజ్యం గెలిచినయెడల వచ్చే పరిహారము పంద్రెండు కుటుంబములవారూ సమానముగా పంచుకోవలయును.

(7) సదరు పంద్రెండు కుటుంబముల యజమానుల పేరులు (1) గోగులపాటి శ్రీరాములు, (2) రాచర్ల రామచంద్రరావు, (3) తాడూరి రామారావు పంతులు, (4) పులవర్తి శేషయ్య, (5) ముంజులూరి గోపాలకృష్ణయ్య, (6) సలాది రామయ్య, (7) బోడా శ్రీరాములు, (8) చేబోలు వెంకయ్య, (9) తణుకు వెంకట చలపతి, (10) నల్లగొండ కోదండరామయ్య, (11) పతానేని వెంకయ్య, (12) వల్లూరి ముత్తమ్మగారి కొమార్తె పున్నమ్మకాగల పెనిమిటి.

(8) యీదిగువ వ్రాళ్లుచేసినవారు పైవిధులకు సమ్మతించినారు.

(1) రాచర్ల రామచంద్రరావు.

(2) పులవర్తి శేషయ్య.

(3) తణుకు వెంకటచలపతిరావు.

(4) పున్నమ్మ సంరక్షకురాలు వల్లూరి ముత్తమ్మ.

(5) చేబోలు వెంకయ్య.

(6) నల్లగొండ కోదండ రామయ్య.

(7) పతానేని వెంకయ్య.

20—10—86

VIZAGAPATAM,

To

A. L. Narasimham Chetty Garu,

Trustee to the Widow Marriage Fund of Mr

Pyda Ramakrishnayya Garu who is now dead.

Sir,

It is with many thanks I received your notice and the Telugu enclosure yesterday at about 4 P. M, desiring my opinion as to the distribution of the interest that may arise from the principal of Rs. 10,000 left by the above mentioned revered well-wisher of the Widow Marriage movement of Rajahmundry at the time of his death, among the already existing married couples equally, in accordance with the original intention of the Testator,

From your notice it appears that there is no evidence between you and the testator when he clearly expressed his words to you to the above effect. It is also quite evident from the notice he has left no will in writing in order to carry out his intention. If you conscientiously say that his intention was such at his death and if you mean to do justice to his intentions bearing in your mind that the Almighty alone is a searcher of your heart and He is a sole witness between you and the testator, I see no reason why you have undertaken the task of collecting opinions from the ex-officio members of the Widow Marriage Association Rajahmundry.

If the intention of the testator was such as you honestly feel to be you should have carried out his intention whether the ex-officio members agree or not. Now that you have begun to collect the opinions and the conditions laid down in the Telugu enclosure regarding the equal distribution of interest among the 12 families seem to have been subsequently formed after mature consideration on the basis of pure selfishness, I doubt if the intention of the testator as you or the conditions say, was true. The conditions say that the portion remaining unclaimed by reason of the extinction of issue in any one of the twelve families must be distributed equally among the rest. For instance if half a dozen families are destitute of issue at any time which God in His boundless mercy may forbid, to claim the distribution of the ownerless portions among the rest is *a pure selfishness* in my opinion. What is it then if you do not call it selfishness? Granting that the opinion of the testator at his death was true, we as well-wishers of the movement are bound to consider whether he formed that opinion in a state of mental peace or agony. It is quite plain he formed the same just before his death when he was in great agony. If we formed that opinion in that painful state, can we give effect to his intention in such a way that the movement should suffer? We should also take into consideration how anxious he was in a state of good health for the welfare and progress of the movement. I hope I will not be contradicted if I say that there is not one at least at present so enthusiastic as he in the list of the so many members. As it is quite evident that he was a sincere well wisher of the movement (of course including the already married couples), we will have to consider whether the movement will suffer or not by carrying out his intention at his death. If the interest should be distributed only among the existing twelve families, can we celebrate any more

marriages in future ? I say decidedly no. Because in the first place we have got no funds at the disposal of the Association to perform the marriages. Supposing we get funds after a good deal of difficulty only for the celebration of the marriages don't we naturally expect that the future married couples would also raise questions as to the means supplied to the already married couples. If we say there are no such means for them how can we expect that they will embrace the movement in the face of so many social sufferings and in the absence of the so many facilities that are being enjoyed by the already married couples. You know that the country is not so far enlightened that the people will take up reform voluntarily. Therefore some means should be provided to all the married couples either before or in future in accordance with the requirements, so far as may be within the power of the association till the movement becomes a general one. Otherwise there is a chance of restricting the cause. The well-wishers of the cause should not depend on the present strength of the members alone. Ultimately these members may become extinct one by one. Therefore we should make our movement a living one and not a dead one.

In conclusion I say that the principal should be lodged in a safe bank in the name of more persons than one, that the interest should be added yearly or half yearly to the principal, that expenditure if necessary should be incurred from the interest and never from the principal. If necessary due help must be given from the interest alone to the married couples reasonably supposed to have been helpless. If there is sufficient interest accumilated due proportion after proper deduction of expenditure may be spent for marriages.

If extra fund may be secured for the purpose of the association from the outside of the enlightend public by means

of subscriptions and donations, it may be safely added to the accumilated principal of the late Mr. Pyda Ramakrishnayya Garu whose name will be borne in the minds of the future widows relieved from the misery of widowhood with great respect and love. If such a noble object as this were to be realised the movement will be kept continually moving on whether we all have the fortune of seeing the progress of the movement or not. Let our minds engage in the relief of so many helpless widows whose sufferings I cannot even imagine and let God make us all as unselfish as the late Mr. P. Ramakrishniah who spent away more than Rs. 30,000 for the cause. By this distribution as you propose in accordance with the the opinion of the testator as you say, I am sure laziness will be fostered in the married couples. By deprivation of this, they should look up to their own exertion and support. Of course if they reasonably fail due help must be given in time from the fund. I hope you or any one of the agreed members will not take offence for my sincere opinion as a well wisher of the movement. Let us all forget all difference of opinion if sprung up in our minds through our own fault and strive to do our best for the furtherance of the cause. I know how valuable services you and the signatories have rendered to the cause hitherto. Please push on the movement with the same spirit and drive away cheerfully selfishness and malice.

Yours truly,

G. SRIRAMULU.

గోగులపాటి శ్రీరాములుగారింగ్లీషులో వ్రాసినదానినంతను తెలుగులో భాషాంతరము చేయుటకంటె నందలి సారాంశమును మాత్రము సంక్షేపముగా చెప్పుట మన యిప్పటి కథకు చాలియుండునని యెంచి యట్లు చేయుచున్నాను—

'దాతయొక్క ప్రథమోద్దేశ ప్రకారముగా పదివేలరూపాయల మీఁది వడ్డిని ఈవఱకు వివాహముచేసికొన్న వారిలో సమానముగా పంచిపెట్టుటను గూర్చి నాయభిప్రాయమడుగుచు ప్రకటన పంపినందు కనేక వందనములు చేయుచున్నాను. మీప్రకటననుబట్టి దాత మీతో నెప్పుడట్లు స్పష్టముగా చెప్పెనో సాక్ష్యము కనఁబడదు. మరణకాలమునం దాయన యుద్దేశమదియే యని మీరు మనఃపూర్తిగాచెప్పి సర్వసాక్షియైన యీశ్వరుఁడు సాక్షిగా మీరాయుద్దేశమును నెఱవేర్పఁ దలఁచుకొన్న పక్షమున, మీరిప్పుడు వివాహములు చేసికొన్న వారి యభిప్రాయములను పోగుచేయుటకేల పూనుకొన్నారో నాకు కారణము కానరాకున్నది. దాతయొక్క యుద్దేశమదియని మీరాత్మ సాక్షికముగా నమ్మినయెడల, వివాహములు చేసికొన్న వారొప్పుకొన్నను ఒప్పుకొనకున్నను కూడ మీరాయన యుద్దేశమును నెఱవేర్చి యుండవలెను. వడ్డిని పండ్రెండు కుటుంబములలో సమానముగా పంచుకొనుటను గూర్చి నిబంధనలుగల తెలుఁగు లేఖ ననుసరించి మీరిప్పు డభిప్రాయములను పోగు చేయ నారంభించుటనుబట్టి యది స్వప్రయోజన పరత్వము నాధారము చేసి కొని దీర్ఘాలోచనమీఁద తరువాత నేర్పఱుచుకొన్నదైనట్టు కనఁబడుచున్నది; దాతయొక్క యుద్దేశమదియగునాకాదాయని నాకు సందేహము కలుగు చున్నది. ఈ పండ్రెండు కుటుంబములలో నేదైన నొకటి నష్టపడినయెడల దాని వంతుకూడ తక్కినవారు సముముగా పంచుకోవలెనని విధులు చెప్పు చున్నవి. ఎప్పుడైనను ఆఱు కుటుంబములు నష్టమగుట తటస్థించిన పక్షమున (సర్వదయాపరమూర్తియైన యీశ్వరుఁడట్టి వైపరీత్యము పుట్టకుండఁ జేయును గాక!), వారి భాగములన్నియు మిగిలినవారికి రావలెనఁటనా యభిప్రాయ ములో శుద్ధ స్వప్రయోజన పరత్వము.

వడ్డిని పండ్రెండు కుటుంబములలో మాత్రమే పంచిపెట్టుచువచ్చిన పక్షమున ముందు మనము వివాహములుచేయఁ గలుగుదుమా? వివాహములు చేయుటకు మాత్రము సొమ్ము పోగుచేయఁ గలిగినయెడల, క్రొత్తగా వివాహ

ములు చేసికొన్నవారు వెనుకటివారికున్న సదుపాయములు తమకు కావలెనని కోరరా? మీకు మాత్రము లేవనెడుపక్షమున, కష్టములకోర్చి సాయమేమియు లేకుండ వారు మనపక్ష మవలంబింతు రని యెట్లు ప్రతీక్షింపవచ్చును? ముందు పెండ్లి చేసికొన్నను వెనుక పెండ్లి చేసికొన్నను తమ శక్తిలో నున్నంత వఱకు సమాజము వారందఱికిని కష్టసమయమునందు సాయము చేయవలెను. ఈ పక్షముయొక్క క్షేమమునుగోరువారు దీని పురోవృద్ధిని చూడవలెనుగాని యిప్పటి సంఖ్యనుమాత్ర మే చూడఁగూడదు. ఇప్పుడున్న వారొకరితరువాత నొకరుగా నశించి పోవచ్చును. కాఁబట్టి మనమీ యుద్యమము జీవించునట్లు చేయవలెనుగాని చచ్చిపోవునట్లు చేయఁగూడదు.

సొమ్మొ నొక్కరికంటె నెక్కువమంది పేరిట సురక్షితమైన ధనాగారములోనుంచి, వచ్చినవడ్డి నాఱు నెలలకో సంవత్సరమునకో యొక్క పర్యాయమసలులో చేర్చుచు, ఆవశ్యకమయినప్పుడు నిజముగా రిక్తస్థితిలో నున్నవారికి మాత్రము వడ్డిలోనుండి కావలసిన సాయముచేయుచు, ఈవ్యయములు పోఁగా వడ్డిలో మిగిలినదానితో వివాహములు జరపుచుండవలెనని నాయభిప్రాయము.

రామకృష్ణయ్యగారి యభిమతాను సారమని మీరు చెప్పెడు ప్రకారముగా వడ్డిని పంచిపెట్టుటవలన వివాహములు చేసికొన్నవారిలో సోమరి తనము పెంపుచేయఁబడును. వారు స్వకాయకష్టమును నమ్మికొనియుండవలెను. స్వయంకృషిచేసినను శక్తులు కానప్పుడు మాత్రమే వారికి సాయముచేయవలెను. స్వప్రయోజన పరత్వమును మాత్సర్యమును సంతోషపూర్వకముగా మనస్సులనుండి పాఱఁదోలి, దయచేసి యీ యుద్యమమును వెనుకటి సచ్చింతతోనే ముందు నడిపింపుఁడు.'

ఈయనకును తరువాతి యిచ్చటి మా పెండ్లికొడుకులకును గల తార తమ్యము పైదానివలన తేట పడవచ్చును. తగిన యుద్యోగములలో నున్న కోదండరామయ్యగారు శేషయ్యగారు మొదలైనవారి నూతనపథక మేర్ప

తీచి వివాహములకు లేకుండ వడ్డినంతను తామే పంచుకొని క్రింగవలెనని విధులేర్పఱుచుకొనుట తాము చదువుకొన్న విద్యకును తాము ఘోషించు కొనుచుండిన స్వార్థ పరిత్యాగ కథనమునకును అవమానకరము. వివాహములు కాకుండఁజేసి నాకృషికంతరాయము కలిగింపవలెనన్న మహోదార చింత తోడనే యీపన్నుగడ పన్నిన మహానుభావులకు పయిరీతి హితవాక్యములు రుచించునా? ఇంతకు సాహసించినవారు మఱియెంతకు సాహసింపరు? అటు తరువాత లక్ష్మీనరసింహముగారు రామకృష్ణయ్యగారి మరణశాసనములో పేర్కొనఁబడిన వితంతువివాహ సమాజము రాజమహేంద్రవరసమాజమే కాదని చెప్పినంతటి సాహసమునకు కడంగిరి. ఆ మరణశాసనము యొక్క మూలము మాట యటుండఁగా దాని ప్రతిలేఖ (నకలు) సహితము సామాజికులలో నెవ్వరియొద్దను లేదు. అందుచేత కార్యనిర్వాహకసంఘము వారిచే లక్ష్మీనరసింహముగారు కూడ వచ్చి యుండిన డిసెంబరు 19-వ తేది సభలో

"4. That printed copies of P. Ramakrishnayya's Rs. 10,000 instrument be circulated among the members of the managing committee." (పైడా రామకృష్ణయ్యగారి పదివేల రూపాయల శేఖ్యముయొక్క యచ్చు ప్రతులను కార్య నిర్వాహకసంఘముయొక్క సామాజికులలో చూపఁబడవలెను.)

అని నిర్ధారణము చేయఁబడెను. ఈనిర్ధారణానుసారముగా లక్ష్మీనరసింహముగా రామరణశాసనమును తమ వైదిక ముద్రాశాలలోనే ముద్రింపించి సామాజికులకుఁ బంపిరి. ఆయనకూడ వచ్చియున్న 1887-వ సంవత్సరము జనేవరు 2-వ తేదిని జరగిన కార్యనిర్వాహక సంఘమువారి సభలో నీక్రింది నిర్ధారణములు చేయఁబడినవి.—

"4. That whether the W. M. Assn. referred to in Mr. Pida Ramakrishniah's wills is the Widow Marriage Association whose head quarters is at Rajahmundry be discussed

at a special meeting of the managing committee. (వితంతువివాహ సమాజమని పైడా రామకృష్ణయ్యగారి మరణశాసనములలో చెప్పఁబడినది రాజమహేంద్రవరము ప్రథానస్థానముగాఁగల వితంతువివాహ సమాజమగునాయని కార్యనిర్వాహక సంఘముయొక్క విశేష సభయందు చర్చింపఁబడవలెను.)

5. That a special meeting of the managing committee be convened to discuss the question "what is the best way of administering Mr. Pida Ramakrishniah's Widow Marriage Fund. (పైడా రామకృష్ణయ్యగారి వితంతువివాహ నిధి నుపయోగించుటకేదియుత్తమమార్గమన్న ప్రశ్నను చర్చించుటకయి కార్యనిర్వాహక సంఘముయొక్క విశేష సభను సమకూర్పవలెను.)

6. That a special meeting of the managing committee to consider the above two questions be convened at 4 P. M. on the 9th instant at the Innespeta School house, and the members of the Assn. residing in this town be requested to attend this meeting." (పయిరెండు ప్రశ్నలను చర్చించుటకయి 9-వ తేది సాయంకాలము 4 గంటలకు ఇన్నీసుపేట పాఠశాలలో కార్యనిర్వాహక సంఘముయొక్క విశేషసభ సమకూర్పఁబడి, ఈపట్టణములో వాసము చేయుచున్న సమాజము యొక్క సభ్యులు పూర్వోక్త సభకు వచ్చునట్లు ప్రార్థింపఁబడవలెను.)

పయి నిర్ధారణ ప్రకారముగా 9 తేదిని సభ సమకూర్పఁ బడెనుగాని నాటిదినము లక్ష్మీనరసింహముగారు రానందున సభ 18-వ తేదికి విలంబింపఁబడెను. ఆ 18-వ తేదిని సహితము లక్ష్మీనరసింహముగారు సభకు రాలేదు. నాఁడాయన లేకయే సభ జరపఁబడెను. ఆసభకు కార్యనిర్వాహక సంఘమువారుగాక మఱి 19 గురుసామాజికులువచ్చిరి. అందఱి యభిప్రాయములను గైకొన్నమీఁదట నీక్రింది నిర్ధారణలు చేయఁబడినవి—

Resolved,

1, that "Widow Marriage Association" referred to in Mr. Pida Ramakrishniah's will relating Rs. 10,000 fund is the Widow Marriage Association whose Head quarters is at Rajahmundry. (పదివేలరూపాయల నిధినిగూర్చి పైడా రామకృష్ణయ్య గారి మరణ శాసనములో చెప్పఁబడిన "వితంతు వివాహసమాజము" రాజమహేంద్రవరము ప్రధానస్థానముగాఁగల వితంతు వివాహ సమాజమే.)

2. That such portion of the interest accruing on the said Fund be spent in affording the already married people, the present priest, Valluri Punnamma, her future husband and children such help as they may severally need and the balance in bringing about and defraying cost of future marriages." (వారివారికి వేఱు వేఱుగాకావలసివచ్చెడు పూర్వోక్తనిధినుండివచ్చెడి వడ్డియొక్క యటువంటి భాగమును ఈవఱకువివాహములయినవారికిని, ఇప్పటిపురోహితునకును, వల్లూరిపున్నమ్మకును, ఆమెభావిభర్తకును, బిడ్డలకును, కర్చుపెట్టి మిగిలినదానిని ముందువివాహములునడపి వానివ్యయములకును కర్చుపెట్టి వలసినది.)

ఈ సభముగిసినతరువాత నాటిసాయంకాలమే మాపట్టణములోని వితంతువివాహసమాజమిత్రులును క్షేమకాంక్షులునుసభచేసి, దానికినన్నగ్రాసనాసీనునిగాఁజేసి, పాఠశాలలపరీక్షకులైన (Inspector of Schools) పీ. నాగోజిరావు పంతులుగారు కర్తవ్యనిర్దేశముచేయఁగా రాజమహేంద్రవరశాస్త్రిపాఠశాల ప్రథమోపన్యాసకులైన (First Lecturer, Rajahmundry College) సి. సుందరరావు పంతులుగారను మోదింపఁగా నైకకంఠ్యముతో పయినిర్ధారణలయర్థమిచ్చెడు నిర్ధారణలనేచేసిరి. ఆ సంవత్సరముజరగిన వితంతువివాహసమాజముయొక్క సామాన్యసభ యొక్కదినమునఁగాక 1887-వ శం॥ జనేవరు 15, 16, 22-వ తేదులను మూఁడు దినములుజగగినది. సకలజనాకర్షకమైన వితంతువివాహనిధిసంబంధవిషయతర్కమున్నందున, ఆసభ

లను పట్టణములోని ప్రముఖులందఱనుదయచేసిరి. మొదటి రెండు దినముల యందును లక్ష్మీనరసింహముగారే యధ్యాసనాసీనులుగాఁజేయఁబడిరి. ఆ సభలలో స్త్రీ పునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులనుగూర్చి నేనిచ్చినయుపన్యాసమును, ఇతరులిచ్చినయుపన్యాసములను, చదువఁబడిన పిమ్మట క్రొత్తసామాజికులనుచేర్చుకొనుటయు, కార్యనిర్వాహకసంఘమునేర్పఱుచుటయు, కార్యదర్శియొక్క సాంవత్సరిక వృత్తనివేదనమును వినుటయు, సమాజవిధులనుకొన్నిటిని మార్చుటయు, తప్పవిశేషవిషయము లేవియు చర్చింపఁబడలేదు. మూఁడవనాటిసభముఖ్యమైనది. అందు లక్ష్మీనరసింహముగారితో సంబంధించిన యంశములు చర్చింపఁబడవలసియున్నందున దానికి పారసీ-శ్రీనివాసరావు పంతులుగా రధ్యాసనాసీనులుగాచేయఁబడిరి. ఆ సభయందీక్రిందినిర్ధారణములుచేయఁబడినవి.—

Resolved,

"2. That the trustee Mr. A. L. Narasimham, be requested to associate with him two other trustees for the best administration of late Pida Ramakrishniah's Fund of Rs. 10,000. (కీర్తిశేషులయిన పైడా రామకృష్ణయ్యగారి పదివేలరూపాయల నిధియొక్క యుత్తమ కార్యనిర్వహణముకొఱకు తమతోఁగూడ మఱియిద్దఱు ధర్మకర్తలను జేర్చుకొనుటకు ధర్మకర్తయైన లక్ష్మీనరసింహముగారు కోరఁబడవలెను.)

3. That of the two trustees that are to be associated with him, one be elected by the ex-officio members from among themselves and the other be selected by the present trustee from among the members of the Widow Marriage Association, Rajahmundry, whether ex-officio or not. (ఆయనతో చేర్చుకోఁబడవలసిన యిద్దఱు ధర్మకర్తలలో నొకరు వివాహములు చేసికొన్నవారిచేత తమలోనుండి కోరుకొనఁబడవలెను: రెండవవాఁడు వివాహము చేసికొన్న

వాఁడయినను కాకపోయినను రాజమహేంద్రవర వితంతు వివాహ సమాజ సామాజికులలోనుండి ప్రస్తుతధర్మకర్తచేత నేర్పఱుపఁబడవలెను.)

4. That the trustees be requested to communicate their proceedings quarterly to the Secretary, Widow Marriage Association, Rajahmundry. (ధర్మకర్తలు తమ చర్యను మూడుమాసములకొక పర్యాయము రాజమహేంద్రవర వితంతు వివాహ సమాజకార్యదర్శికి తెలుపుచుండ కోరఁబడవలెను.)

5. That the phrase 'Widow Marriage Association' referred to in Mr. Pida Ramakrishniah's will relating to Rs. 10,000 is the Widow Marriage Association whose Head Quarters is at Rajahmundry. (పదివేలరూపాయల నిధినిగూర్చి పైడా రామకృష్ణయ్యగారి మరణశాసనములో చెప్పఁబడిన వితంతు వివాహసమాజమన్న పదము రాజమహేంద్రవరము ప్రధానస్థానముగాఁగల వితంతు వివాహ సమాజమే.)

6. That such portion of the interest accruing on the said fund as may be necessary in the opinion of the trustees be spent in affording already married couples, the present priest, Valluri Punnamma, her future husband and children such help as they may severally need and the balance if any in bringing about and defraying cost of future marriages. (ధర్మకర్తల యభిప్రాయమునుబట్టి యావశ్యకముగా కనఁబడిన పూర్వోక్తనిధినుండి వచ్చెడు వడ్డిలోనియంతభాగమును ఈవఱకు వివాహమయినవారికిని, ప్రస్తుత పురోహితునకును, వల్లూరి పున్నమ్మకును, ఆమెభవిష్యద్భర్తకును, బిడ్డలకును వేరువేరుగా కావలసివచ్చెడు సాయమును చేయుటయందు కర్చుపెట్టి, ఏమైన నున్నయెడల మిగిలినదానిని ముందు వివాహములను నడపి వాని వ్యయములకు కర్చుపెట్టవలెను.)

7. That the trustee or trustees be requested to take the advice of the Widow Marriage Association on all important matters in the disbursements they make out of the sums realiz. ed in the way of interest on Mr. Pida Ramakrishniah's Fund. (పైడా రామకృష్ణయ్యగారి నిధినుండి వడ్డి రూపమున వచ్చెడు సొమ్ములో నుండి వారు చేసెడు వ్యయములలో ముఖ్యమైనవాని విషయము నందెల్లను వితంతు వివాహ సమాజముయొక్క యాలోచన గైకొనుచుండుటకు ధర్మకర్త గాని ధర్మకర్తలుగాని కోరబడవలెను.)

8. That the Association record its sense of gratitude for and appreciation of the valuable services rendered by Mr. A. L. Narasimham (now leaving Rajahmundry for Gooty) to promote tbe widow marriage cause." (ఇప్పుడు గుత్తికి వెళ్లుటకయి రాజమహేంద్రవరమును విడుచుచున్న ఏ. ఎల్. నరసింహముగారు వితంతు వివాహోపక్షాభివృద్ధికయి చేసిన విలువయయిన సాహాయ్యమును గుర్తెఱిగి తన కృతజ్ఞతా భావమును సమాజము లిఖించుచున్నది.)

పైవానిలోని 1, 3, 4, 5, 6, 7, నిర్ధారణములకు తమయభిప్రాయము నియ్యక లక్ష్మీనరసింహముగారు గోపనముచేసికొనిరి. సభావసానమున లక్ష్మీనరసింహముగారులేచి "సామాజికులారా! నేను మీయాలోచన నడుగుమండెదను గాని దానిననుసరించినడుచుకొనుటకు నేనుబద్ధుడనుగాను." అని సెలవిచ్చిరి. ఆయనగుత్తికి వెళ్లునప్పుడు రాజమహేంద్రవర సాంగచతుర్వేదసభకని చందాలు చేర్చికొన్న వైదిక ముద్రాయంత్రమును విక్రయించి, రు-1500 లు చందాలు పోగుచేసి తన్ని మిత్తమయికొన్న వైదికపుస్తక భాండాగారమును పురజనులును చందాదారులును కొనిపోవలదని మొఱ్ఱపెట్టుచున్నను వినక తమవెంటఁ గొనిపోయిరి. మాసమాజము మరల క్రొత్తగానేర్పడిన తరువాత జరగిన మొదటి సంవత్సరసభయందే రామకృష్ణయ్యగారినిసమాజమునకు (President) అధ్యక్షునిగాను, నన్ను (Vice-President) ఉపాధ్యక్షునిగాను, యావజ్జీవము

నేర్పఱిచి, ప్రతి సంవత్సరసభయందును తక్కిన కార్యనిర్వాహకసభ్యులను కోరు కొనునట్లు నన్ను వేఱుగకోరనక్కఱలేకయే నేనుశాశ్వతముగా కార్యనిర్వాహకసంఘసభ్యుఁడుగానుండునట్లు నిర్ధారణముచేసిరి. నాకట్టిశాశ్వతాధికారి పదము లేకుండునట్లుచేయవలసినదని లక్ష్మీనరసింహముగారు గుర్తికిపోవుటకుముందు తా మొకవిజ్ఞాపనమును సమాజమునకుఁబంపిపోయిరికాని సమాజము వారాయనకోరికను నిరాకరించిరి. 1887-వ సంవత్సరము నవంబరు నెల 22-వ తేదిని తానుపులవర్తి శేషయ్యగారిని నల్లగొండ కోదండరామయ్యగారిని అధికధర్మకర్తలను (additional trustees) గా తనతోఁజేర్చుకొన్నట్లుతన నిర్ణయపత్రమునుబంపి, లక్ష్మీనరసింహముగారు రామకృష్ణయ్యగారినిధిధనమును సంవత్సరమునకు నూటికాఱురూపాయలవడ్డిచొప్పున నీలపల్లిగ్రామముమీఁద బదులిచ్చుటను గూర్చి సమాజమువారినాలోచన యడిగెను. కార్యనిర్వాహకసంఘమువాఱు 1888-సంవత్సరము జనేవరు నెల 19-వతేదిని జరగిన తమసభలో క్రిందినిర్ణయములుచేసిరి.

"2. That the proceedings of Mr. A. L. Narasimham Garu, trustee of Mr. P. R. W. M. fund, associating with him Messrs. Seshiah and Kothanda Ramiah as additional trustees be approved. (శేషయ్యగారిని కోదండరామయ్యగారిని అధికధర్మకర్తలనుగా తనతోఁ జేర్చుకొనుచు పైడా రామకృష్ణయ్యగారి వితంతు వివాహనిధి ధర్మకర్తయైన ఏ. ఎల్. నరసింహముగారు చేసినచర్య సమ్మతింపఁబడినది.)

3. That the committee think it is not desirable to invest P. R. W. M. Fund on Nilapalli at 6 p.c. they consider it safe it should remain in Govt, securities," (నూటికి ఱాఁబు వడ్డికి రామకృష్ణయ్యగారి వితంతు వివాహ నిధిని నీలపల్లిమీఁద పెట్టుట కరణీయముకాదని సంఘమువారు తలఁచుచున్నారు; దొరతనమువారి పత్రములలో నుండుటయే క్షేమకరమని వారెంచుచున్నారు.)

కొన్ని మాసములయిన తరువాత లక్ష్మీనరసింహముగారు నీలపల్లిమీఁద ఋణమిచ్చుటవలని లాభములను దెలుపుచు సమాజమువారికి మరల వ్రాసిరి. కార్య నిర్వాహక సంఘము వారావిషయమున 1888-వ సంవత్సరము జూన్ నెల 10-వ తేదిని జరగిన తమ సభలో మరల నీక్రిందినిర్ధారణముచేసి యీయ వకుఁ బంపిరి.—

"1, Read Mr. A. L. Narasimham Chettiar's proposal to invest the late Pida Ramakrishniah's fund on Nilapalli at 6 p.c—The committee re-affirm the resolution No. 3 passed in their meeting of the 29th January last. The committee do not consider it expedient to invest P. R. W. M. fund on immoveable property in preference to Govt. securities," (నూటి కాఱు రూపాయలవడ్డికి ఱతించిన పైడా రామకృష్ణయ్యగారి నిధిని నీలపల్లిమీఁదఁ బెట్టుటకయి ఏ. ఎల్. నరసింహముగారుచేసిన కర్తవ్య నిర్దేశము చదువఁబడి సంఘము వారు కడచిన జనెవరు 29-వ తేదిని తమసభయందుచేసినమూఁడవ నిర్ధారణమును మరల దృఢీకరించుచున్నారు. పైడా రామకృష్ణయ్యగారి నిధిని దొరతనమువారి పత్రములనుండి తీసి స్థిర ద్రవ్యమునీఁద పెట్టుట యుచితమని సంఘమువారు భావింపరు.)

లక్ష్మీనరసింహముగారు నీలపల్లిమీఁద నప్పిచ్చు ప్రయత్నము నందుమీఁద మానివేసిరిగాని 1890-వ సంవత్సరము ఫిబ్రవరి 5-వ తేదిని తద్ధనమును సభాపతి ప్రత్తి యంత్రములలో పెట్టుటనుగూర్చి మరల వ్రాసిరి. దానిపైని కార్యనిర్వాహక సంఘమువారు 1890-వ సంవత్సరము ఫిబ్రవరి 10-వ తేదిని జరగిన సభలో నిట్లు నిర్ధారణముచేసిరి.—

"1, Read Mr. A. L, Narasimham Garu's letter dated 5th Feb. about investing P. R's fund of Rs. 10,000 in Mills &c,, This committee in its resolutions dated 29th January and 10th June 1888 did not approve of the then proposal of Mr. A. L. Narasimham to invest Mr. Pida

Ramakrishniah's fund of 10,000 Rs. on the mortgage of Nilapalli Estate. The committee is of opinion that the present proposal of A. L. Narasimham to invest it in Mr. Sabhapathi Moodaliar's mills on his personal guarantee is less safe than the former and resolves that the investment should remain in government securities as at present.

The committee notes with regret the form in which Mr. A. L. Narasimham, trustee on behalf of the association and no other, seeks its advice. The committee wishes to be informed why Mr. A. L. Narasimham has chosen the mode of treating it in the face of the resolutions passed at the general meeting on the 22nd January 1887 at which he himself was present."

(వైడా రామకృష్ణయ్యగారి పదివేలరూపాయల నిధివి యంత్రములమీఁద పెట్టుటనుగూర్చిన 1890-వ సం॥ ఫిబ్రవరి 5-వ తేదిగల ఏ. ఎల్. నరసింహాము గారి యుత్తరము చదువఁబడినది.

ఈ సభవారు 1888-వ సం॥ జనేవరు 29-వ తేదియు జూన్ 10-వ తేదియుఁగల తమ నిర్ధారణములలో రామకృష్ణయ్యగారి రు. 10,000ల నిధిని నీలపల్లిసొత్తుయొక్క ఆధి (తనఖా) మీఁద బదులిచ్చెడి యప్పటి లక్ష్మీనరసింహముగారి కర్తవ్యనిర్దేశమునే సంఘము వారనుమతింపకపోయిరి. దానిని సభాపతి మొదల్యారిగారి స్వీయప్రాతిభవ్యముమీఁద నాతని యంత్రములలోఁ బెట్టుటనుగూర్చిన లక్ష్మీనరసింహముగారి యిప్పటికర్తవ్య నిర్దేశము పూర్వపు దానికంటెను తక్కువ క్షేమకరమని సంఘము వారభిప్రాయపడుచు, ఆనిధి ప్రస్తుతమున్నట్టుగా దొరతనమువారి పత్రములలోనే యట్టే యుండవలెనని నిశ్చయించుచున్నారు.

సమాజ పక్షమున ధర్మకర్తయయి యంతకంటె భిన్నుఁడుకాని ఏ. ఎల్. లక్ష్మీనరసింహముగారాలోచన యడిగిన రీతిని సంఘమువారు చింతతో

నిరూపించుచున్నారు. తానుగూడ స్వయముగానుండఁగా 1887-వ సం 22-వ జనేవరున జరగిన సామాన్య సభయందు చేయఁబడిన నిర్ధారణముల నసాదరించి లక్ష్మీనరసింహముగారు సమాజముపట్ల నిట్లు వ్యవహరించెడి పద్ధతి నేల చేకొన్నారో సంఘమువారు తెలిసికొనఁ గోరుచున్నారు.)

ఇది యిట్లుండఁగా కార్యనిర్వాహక సంఘమువారొక కోమటి వివాహము జరగ నున్నప్పుడు 1889-వ సంవత్సరము ఫిబ్రవరి 8-వ తేదిని జరగిన సభలోఁ జేయఁబడిన యీక్రింది నిర్ధారణమును,

"2. That the trustees of Mr. Pida Ramakrishniah's fund be requested to contribute Rs. 50 for the celebration of the proposed Banya Marriage." (ఉద్దేశింపఁబడిన కోమటి వివాహమును జరుపుటకు రు. 50 లు సాయముచేయుటకయి పైడా రామకృష్ణయ్యగారినిధిధర్మకర్తలు ప్రార్థింపఁబడుచున్నారు.)

ఆ సంవత్సరమే మెయినెల 25-వ తేదిని జరగిన తమ సభలో చేయఁబడిన యీక్రిందినిర్ధారణమును,

"5. That the trustees of the P. R. W. M. Fund be requested to pay from the first July the salaries of the priest and cook out of the interest of the said fund, as the association cannot find means to pay them." (వారిజీతము లిచ్చుటకు సమాజమువారు ధనమును బడయఁజాలకున్నారుగనుక, పురోహితునియొక్కయు వంటబ్రాహ్మణునియొక్కయు జీతములను పూర్వోక్తనిధియొక్క వడ్డిలోనుండి జూలయినెల మొదటి తేదినుండి యిచ్చుటకు పైడారామకృష్ణయ్య వితంతువివాహనిధిధర్మకర్తలు కోరఁబడుచున్నారు.)

ఇటువంటి వంటివే మఱికొన్ని నిర్ధారణములను, లక్ష్మీనరసింహముగారికి పంపిరిగాని యాయన దేనిని సమాదరింపలేదు. రామకృష్ణయ్యగారు తన మరణ

శాసనములో తాఖిచ్చిన ధనముయొక్క వడ్డిని వివాహముల నిమిత్తమయి కూడ వినియోగింపవలసినదని స్పష్టముగ విధించినను, ధర్మకర్తగారు నాలుగు సంవత్సరములనుండి వడ్డి నవ్యవస్థితముగా కలవారికిని లేనివారికిని పంచిపెట్టు చున్నను దానిలోనుండి యొక్క కాసునైనను వివాహముల నిమిత్తము వ్యయ పెట్ట నొల్లకపోయిరి; వివాహములు చేసికొన్నవారు తమ సమాఖ్య పత్ర ములో సమాజమువాగియ్యనప్పుడు పురోహితుని జీతమును తమ భాగములలో నుండి యిచ్చుకొనునట్లొడంబడిక వ్రాసికొన్నను దానిని సహితము ధర్మకర్త లియ్య నొల్లకుండిరి. సమాజమువారియొక్క ప్రార్థనలసెల్ల లక్ష్మీనరసింహము గారిట్లు గణనకు తేకపోవుచురాగా, 1891-వ సంవత్సరము జనేవరు 25-వ తేదిని జరగిన తమ సాంవత్సరిక సామాన్య సభయందు సమాజమువారీ క్రింది నిర్ధారణములను చేసిరి.—

"That this meeting records its regret that the resolutions No. 4, 5, 6, 7 of the General Committee at its annual meeting held on the 22nd January 1887 have not been respected and carried out by the trustee Mr. A. L. Narasimham Chettiar and regrets to find that he continues to distribute the interest of Pida Ramakrishniah's widow marriage fund *equally* among the remarried couples *in spite of* the above resolutions and that he has not contributed *anything* towards the celebration of marriages after the death of Mr. P. Ramakrishniah or towards the pay of the priest and cook. (1887-వ సంవత్సరము జనెవరు 22-వ తేదిని జరగిన సామాన్యసంఘసుయొక్క 4, 5, 6, 7 సంఖ్యల నిర్ధారణములు ధర్మకర్తయైన లక్ష్మీనరసింహముగారిచేత గౌరవింపఁబడి జరపఁబడనందుకు ఈ సభవారు తమ విచారమును తెలుపుచున్నారు; పైడారామకృష్ణయ్య వితంతువివాహనిధియొక్క వడ్డిని పయినిర్ధారణలకు విరోధము గా ఆయనయింకను పునర్వివాహదంపతులకు సమానముగాపంచిపెట్టు

చుసేవచ్చుచున్నట్టును రామకృష్ణయ్యగారిమరణానంతరమున వివాహ ములు జరపునిమిత్తముగాని పురోహితునియొక్కయు వంటబ్రాహ్మ ణునియొక్కయు జీతమునిమిత్తముగాని యేమియుసాయముచేయకున్న ట్టును కనుగొనుటకు చింతిల్లుచున్నారు.)

"5. That Mr. A. L. Narasimham Chettiar be addressed on the subject for the last time and further action in the matter be left to the decision of the managing committee." (ఈ విషయమయి కడపటిసారి లక్ష్మీనరసింహముగారికి వ్రాసి, యీవిషయములో ముందుజరిగింపవలసినచర్య కార్యనిర్వాహక సంఘమువారి నిర్ణయమునకు విడిచిపెట్టబడుచున్నది.)

ఈకడపటి నిర్ధారణప్రకారముగా కార్యనిర్వాహక సంఘమువారు న్యాయసభలవఁబోయి యేదోయొకవిధముగా వ్యవహారనిర్ణయమును పొంది యుందురుగాని ధనాభావముచేత నట్టిపనిజరగలేదు. సమాజముదుర్బలస్థితి యందుండుటను గనిపెట్టి లక్ష్మీనరసింహముగారు స్వతంత్రించియానిధిని దొర తనమువారి పత్రములనుండి తొలఁగించి, ముందుగా వాణిజ్యధనాగారమున (Commercial Bank) బెట్టి, తరువాత నాధనమునక్కడనుండి తీసిదానితో చిత్తూరుమండలము నందొకగ్రామమునుగొని, 'రాజా' యనుబిరుదునామముతో తన్నుఁబిలుచుకొనుచు తనమరణపర్యంతమును పదికుటుంబములకు సంవత్సరము నకు మున్నూఱు రూపాయలు పంపుచుండిరి. ప్రథమవివాహముచేసికొన్న గోగులపాటి శ్రీరాములుగారికి మొదటినుండియు భాగమునియ్యమానివేసిరి; ఫులవర్తి శేషయ్యగారు కాలముచేసినతరువాత నాతనివంతియ్యమానివేసిరి. శేషయ్యగారికుమారుని నేను చేరఁదీసి విద్యచెప్పించి పెంచుచుండుటను బట్టి యుతనిభాగమియ్యనక్కఱలేకపోయినది. ఒకవేళ లక్ష్మీనరసింహముగారాచిన్న వానిభాగమని నెలకు రు. 2-8-0 లు పంపుచుండియుందురనుకొన్నను, అంత చిన్నమొత్తముతో నెవ్వరాయేడేండ్ల శిశువునకన్న వస్త్రములిచ్చిపెంచి విద్య

చెప్పింపఁబూనుకొందురు? మరణకాలమునందు తామునదుద్దేశముతోనిచ్చిన పదివేలరూపాయల ధనము వివాహకార్యములకుఁగాని తల్లిదండ్రులను గోలు పోయి యగతికులయిన శిశువుల పోషణమునకుఁగాని యుపయోగపడక గడించు భర్తను పోగొట్టుకొని దుఃఖపడు రాచర్ల రత్నమ్మకువలెనే రాజమహేంద్ర వర పురపారిశుద్ధ్యవిచారణసంఘ కార్యనిర్వాహకుండయి నెలకు నలువది రూపాయలుగడించు, నల్లగొండ కోదండరామయ్యగారికిని నెలకు రు 2-8-0ల చొప్పున భరణముక్రింద నుపయోగపడునని రామకృష్ణయ్యగారు స్వప్నావస్థ యందైనను దలఁచియుందురా? వివాహములకయి కాసయిన నియ్యకవచ్చిన వడ్డినంతను దురాశచే తామే యనుభవింపవలెననుకొన్న పుణ్య పురుషులకా రు 2-8-0 లచొప్పున ననుభవించు భాగ్యము సహితము చిరకాలముండినది కాదు. లక్ష్మీనరసింహముగారి లోకాంతరగతితోనే వడ్డిమాత్రమేకాక యా నిధియంతయు సమూలముగా నంతరించి, యీనడుమను నష్టమయిన రెండు కుటుంబముల యంశములనుగూడ పాళ్లువేసి పంచుకొను శ్రమకూడ వారికి తప్పిపోయినది.

ఇక మన సమాజవృత్తాంతమునకు వత్తము. 1886,1887 సంవత్సర ములలో సమాజము వారొక్క వివాహమునైనను చేయఁగలిగినవారుకారు. 1887-వ సంవత్సరాంతమున కార్యనిర్వాహక సంఘమువారి కార్యదర్శి శ్రీ న్యాపతి సుబ్బారావుపంతులుగారు తమ కార్యనివేదన పత్రికలోని యాదాయ వ్యయపట్టికలోఁ జూపిన ప్రకారముగా నేను తిరిగి పోగుచేసికొని వచ్చిన రు 742-12-4 లును, సమాజమువారు నెల చందాలమూలమునను దాన ధన రూపమునను పోగుచేసిన రు 1585-4-0 లును, (మొత్తము 2328-0-4) నెల జీతములక్రిందను వివాహ దంపతులకిచ్చిన ధనదానములక్రిందను (1888 సం॥ 1-వ జనేవరున నిలువయుండిన రు 212-13-4లుగాక) వ్యయపడినవి. రామ కృష్ణయ్యగారు మరణము నొందునప్పటి కాయన మరణశాసనాను సారముగా నిద్దతీద్దతికి పంచిపెట్టవలసినవి రాజమహేంద్రవరములో రెండిండ్లుండినవి

ఆయిండ్లను పంచిపెట్టుటకు కార్యనిర్వాహక సంఘమువారు ఆత్మూరి లక్ష్మీ నరసింహముగారిని నియమించిరి. ఆవఱకే రెండుభాగములుగానున్న పులవర్తి శేషయ్యగారుండిన యిల్లు పంచిపెట్టవలసివచ్చినప్పుడు చావడి యరుగు తన భాగములోనిదని రాచర్ల రామచంద్రరావుగారును, తన భాగములోనిదని శేషయ్యగారును, తగవుపెట్టఁగా సమాజమువారే బదిరూపాయలు రామచంద్రరావుగారికిచ్చి యరుగు శేషయ్యగారికిప్పించిరి. ఆవఱకు మూడుభాగములుగానుండిన కోదండరామయ్యగారుండిన యిల్లు కోదండరామయ్యగారును చేబోలు వెంకయ్యగారును కాపురముండిన భాగము లాప్రకారముగానే యుంచఁబడి నడిమిభాగము రెండుగా విభాగింపఁబడి కోదండరామయ్యగారి యింటితోఁగలిసిన దక్షిణభాగము కోదండరామయ్యగారికిని, వెంకయ్యగారి యింటితోఁగలిసిన యుత్తరభాగము వెంకయ్యగారికిని, పంచియియ్యఁబడినవి.

ఈలోపల సమాజమునకు కొన్ని విపత్తులు సంభవించినవి. 1888-వ సంవత్సరము ఏప్రిల్ నెల 19-వ తేదిని ద్వితీయ వివాహవరుఁడైన రామచంద్రరావు లోకాంతరగతుఁడయ్యెను; ఆనెల 23-వ తేదిని చతుర్థవివాహవరుఁడైన శేషయ్య భార్య శేషమ్మ పరలోకగతురాలయ్యెను; ఆమాసమునందే ప్రథమ వివాహవరుఁడైన గోగులపాటి శ్రీరాములు క్రైస్తవమత ప్రవిష్టుఁడయ్యెను. శ్రీరాములుగారికిని భార్యకును పడక పోయినట్లును తన్నిమిత్తమయి 1882-వ సంవత్సరము సెప్టెంబరునెలలో గవర్రాజుగారిని విశాఖపట్టణము పంపినట్లును వెనుకనే చెప్పఁబడెను గదా! అప్పుడాయన చేసిన సంధి కొన్నిమాసములే నిలిచినది. శ్రీరాములుగారి భార్యను తీసికొని యామెతల్లి 1883-వ సంవత్సరము జనేవరు నెలలో తనయూరికి కొనిపోవలెనని రాజమహేంద్రవరమునకు వచ్చెను. నేను తల్లిని కూకలువేసి యామెను స్వగ్రామమునకుఁ బంపివేసి కూఁతును నాయొద్దనే యుంచుకొని శ్రీరాములకు వ్రాసి సమాధానపఱిచి యాచిన్నదానిని మరల గవర్రాజుగారి వెంట భర్తవద్దకు విశాఖపట్టణము పంపితిని. ఆయన కొంతకాల మక్కడనుండి వధూవరు లిద్ద

ను అనుకూలముగా నున్నట్లు కనఁబడినపిమ్మట తిరిగి రాజమహేంద్రవర మునకువచ్చెను. ఆతనిభార్య యావత్సరాంతమున భర్తనువిడిచి మగల రాజమహేంద్రవరమునకు వచ్చెను. నేనామెను కొంతకాలము నాయొద్ద నుంచుకొని బుద్ధులుచెప్పి యొప్పించి 1884-వ సంవత్సరము జనేవరి నెలలో మరల భర్తవద్దకు పంపితిని. ఇట్లెన్నివిధముల ప్రయత్నముచేసినను తుదకీదాంపత్యము పొసఁగుపాటునకు రాలేదు. భార్యా భర్తల కిరువురకును శీఘ్రకాలములోనే మరల స్థిరవియోగము తటస్థించెను. భార్య కడసారి పుట్టి నింటికిఁబోయి మరల రాకున్న తరువాత నాతఁడు విశాఖపట్టణములో నొంటిగానుండి వంటచేసికొని భుజించుచు వేళకు కార్యస్థానమునకుఁబోయి పని చేసి వచ్చుచుండెను. భార్య జీవించి యున్నవానికి మరల వివాహముచేయ వని నాప్రతిజ్ఞయగుటచేత నే నాతనికి పునర్వివాహ ప్రయత్నము చేయలేదు. విశాఖపట్టణములో వితంతు వివాహము చేసికొన్నవాఁ డితఁడొక్కఁడేకాని సాయము చేయుటకు వేరు కుటుంబములేదు. ఈతఁడీ ప్రకారముగా బహు సంవత్సరములొంటిగా కష్టపడి కడపట 1888-వ సంవత్సరమునందు క్రైస్తవ మత ప్రవిష్టుఁడయ్యెను.

1888-వ సంవత్సరము జూలయినెల 6-వ తేదిని కొమ్మరాజు గోపాల ముగారి వివాహము జరగినది. ఈతనికియ్యఁబడిన వధువు వల్లూరి పున్నమ్మ. వివాహము నిమిత్తమయి రామకృష్ణయ్యగారే మున్నూరు రూపాయలు తమ మరణమునకు ముందిచ్చియుండిరి. ఆ మున్నూరు రూపాయలలో నిన్నూరు రూపాయలు వధువు నగలక్రిందను, నూరురూపాయలు వివాహవ్యయముల క్రిందను, కర్చుపెట్టఁబడినవి. రామకృష్ణయ్యగారి మరణశాసన ప్రకారమిల్లా వఱకే యుండినది. నెల కెనిమిదేసి రూపాయలచొప్పున సంవత్సరకాల మిచ్చుట తప్ప మఱేమియు నియ్య వాగ్దానము చేయలేదనియు తాను మఱే మియు నడుగఁగలవాఁడను కాననియు వరునిచేత వ్రాయించి పుచ్చుకొని

దానిని సమాజమువారికి పంపినమీఁదటనే నేనీ వివాహముచేసితిని. రామ చంద్రయ్యరుగారు బెంగుళూరినుండి పంపిన నూఱురూపాయలును నెల కెనిమి దేసి చొప్పున నీవరునకీయఁబడినవి. పయి కష్టములు సంప్రాప్తమయిన తరువాత నేను వ్రాసిన యుత్తరమునకు లక్ష్మీనరసింహముగారు గుత్తినుండి 26-8-88-వ తేదిని నాకిట్లు బదులువ్రాసిరి.

"My dear friend,

Your tender and pathetic appeal to my conscience has almost put me out of my senses. I do not know what to do. Before I reply I ask our Heavenly Father to teach me and instruct me what I shall do in the matter. I am unable to solve the problem. I look up to Him for assistance and guidance. You know I have no interest. I should do what justice requires. But you have tied down my hands. I can only do what my colleagues advise me to do. Any split will lead to unnecessary unpleasantness. Can not you send for Seshayya and Kothandaramayya and make any arrangement? Speak to them gently. Show your earnestness. If you then come to any arrangement, I shall gladly accept it, provided it does not touch the principal. As to the management or spending of the interest I leave it to you three. Consider the best arrangement and I shall gladly follow it. To your suggestion I have some remarks to offer.

You say "Make an earnest appeal to your conscience and see whether it tells you to be giving Rs. 3 or 4 every month to those who are not in need of it and who get Rs. 15 or so monthly or expects you to support only those that are really in need of help and to relieve, as far as possible, those wretched creatures whose lives would be made of continued misery if we don't lend our helping hand?"

This touches me very much. But how to remedy the evil. It is only Ramayya that is paid Rs. 4-0-0 a month. I think that he deserves it. Now the others are paid at Rs. 2-8-0 a month. Can you draw a line to whom this should be paid and to whom this need not be continued. Take the other side of the question. No doubt some may not require assistance. But every one wants or pleads for assistance. Sreeramulu of Cocanada sends a telegram for immediate assistance. He sends letter for urgent necessity. How we to determine and who is to determine? He wanted Rs. 50 by wire. Of course I could now easily reply "No more than fifteen you can get." Chalapathi Row sends a number of letters for his wife's medical assistance. His letters, you will see, show that he is in great need and that he would otherwise severely suffer. What reply could I make if there is no rule or system? Now I can say "adjust, no more than Rs. 15-0-0. Venkayya sends letter, Money is required for his child, send more money. Kothandaramayya writes my house is uninhabitable. Unless send some hundred rupees, he says, it will fall down and cause irreparable loss. Dear friend how to reply. Place yourself in that position and see what answers you could make. If you want for one year I shall delegate my powers and see if you can make better arrangement. I do not like to be bothered by their various applications. I want to give my undivided attention to Vedam,...'

(నాప్రియమిత్రుఁడా! మృదువుగాను మనసు కరఁగునట్లుగాను నా యంత రాత్మకు చేసిన మీ ప్రార్థన నన్నించుమించుగా మతిలేనివానినిగా చేసినది. ఏమిచేయవలెనో నేనెఱుఁగను. ఈ విషయములో నే నేమిచేయవలెనో నాకు నేర్పి యుపదేశించుటకయి నేను ప్రత్యుత్తరమిచ్చుటకు ముందు మన స్వర్గ మునందున్న తండ్రిని (దేవుని) వేఁడుకొనుచున్నాను. ఈసందిగ్ధాంశము నిద

మిద్ధమని నిర్ణయించుటకు నేను శక్తుఁడనుగాకున్నాను. సాయముకొఱకును దారి చూపుటకొఱకును నేనాయనకయి చూచుచున్నాను. నాకిందులో లాభము లేదని మీరెఱుఁగుదురు. న్యాయమపేక్షించుదానిని నేను చేయవలెను. కాని మీరు నాచేతులను కట్టిపెట్టియున్నారు. నాసహకారులు చేయుమని చెప్పినదానిని మాత్రమే నేనుచేయఁగలను. మాలోని విభాగమనావశ్యకమయిన యప్రియమునకు కారణమగును. శేషయ్యను కోదండరామయ్యను పిలిపించి మీరేదైన నేర్పాటు చేయలేరా? వారితో శాంతముగా మాటాడుఁడు; మీయేకాగ్రతను కనఁబఱుపుఁడు. అప్పుడు మీరేదైన నేర్పాటునకు వచ్చిన పక్షమున, మూలధనమును ముట్టునది కాదేని నేను దానిని సంతోషపూర్వకముగా నంగీకరించెదను. కార్యనిర్వహణ విషయముగాని వడ్డిని వ్యయపెట్టు విషయముగాని నేను మీ ముగ్గురికి విడిచిపెట్టెదను. ఉత్తమమైన యేర్పాటు నాలోచింపుఁడు, నేను దానిని సంతోషముతో ననుసరించెదను. మీరు చేసిన సూచన విషయమయి నేను కొన్ని వ్యాఖ్యానములను చేయవలసియున్నది.

'మీ యంతరాత్మ కేకాగ్రమయిన విన్నపముచేసి, అది యావశ్యకము లేనట్టియు నెలకు పదునేను రూపాయలో యెంతో సంపాదించుకొనునట్టియు వారికి ప్రతిమాసమును మూడు నాలుగురూపాయ లిచ్చుచుండుమని చెప్పనో నిజముగా సాయము కావలసినవారికి మాత్రమే తోడుచూపి మనము సహాయ హస్తము నియ్యకపోయినయెడల నెవ్వరి జీవితములు నిరంతర ధుఃఖ భాజనములుగా చేయఁబడునో యటువంటి యగతికులను సాధ్యమైనంతవఱకు దుఃఖ విముక్తులనుగాఁ జేయుటకై మిమ్మెదురు చూచునో చూచుఁ'డని మీరు చెప్పుచున్నారు.

ఇది నామనస్సును మిక్కిలి విస్తారముగా తాఁకుచున్నది. కాని, యీయనర్థమునకు ప్రతిక్రియ చేయుటయెట్లు? నెలకు నాలుగురూపాయ లిచ్చుట యొక్కరామయ్యకు మాత్రమే. అతఁడు దాని కర్హుఁడని తలఁచుచున్నాను. ఇప్పుడు తక్కినవారికి నెలకు రు. 2-8-0 ల చొప్పున నియ్య

బడుచున్నది. ఇది యెవ్వరికియ్యఁబడవలెనో యెవ్వరికి ముందియ్యఁబడ నక్క-అలేదో మీరొకగీతను గీయఁగలరా? ఈప్రశ్నముయొక్క రెండవవైపు పుచ్చుకొనుఁడు. నిస్సంశయముగా కొందఱికి సాయమక్క-అలేక పోవచ్చును. కాని ప్రతిపురుషుఁడును సాయము కావలెనని కోరుచున్నాఁడు. వెంట నే సాయముకావలెనని కాకినాడలోని శ్రీరాములుతంత్రీవార్తపంపుచున్నాఁడు. అవిలంబ్యమైన యవశ్యకతకొఱ కతఁడుత్తరము పంపుచున్నాఁడు. మన మెట్లు నిర్ణయింపవలెను? నిర్ణయించువారెవరు? తంత్రీముఖమున నతఁ డేబదిరూపాయలు కావలెననెను. "నీకు రాఁగలిగిన 15 కంటె నెక్కువ రాదు" అని నేనిప్పుడు సులభముగా చెప్పఁగలిగితినిగదా! తన భార్య యొక్క వైద్యసాహాయ్యముకొఱకు చెలపతిరావెన్నో లేఖలు వ్రాయుచున్నాఁడు. అతఁడులేని స్థితిలో నున్నాఁడనియు మటియొక లాగైనచో నతఁడు మిక్కిలి బాధపడుననియు నతని యుత్తరములు చూపుట మీరు కనుఁగొన వచ్చును. విధిగాని పద్ధతిగాని లేనిపట్టున నే నేమి యుత్తరమియ్యఁ గలుగుదును? "15 రూపాయలకంటె నెక్కువలేదు. సరిపఱుచుకో" అని నేనిప్పుడు చెప్పఁగలను. తన బిడ్డ నిమిత్తము సొమ్ము కావలెను పంపుమని వెంకయ్య వ్రాయుచున్నాఁడు. 'నా యిల్లు వాసయోగ్యము కాకున్నది. నూఱురూపాయలు పంపనియెడల, అది పడిపోయి యప్రతికారమైన నష్టమును కలిగించును' అని కోదండరామయ్య వ్రాయుచున్నాఁడు. ప్రియ మిత్రుఁడా! ఎట్లు ప్రత్యుత్తరమియ్యవలెను? అస్థితియందు మీరుండి మీ రేమి ప్రత్యుత్తరము లియ్యఁగలుగుదురో చూడుఁడు. మీరు కోరినయెడల సంవత్సరకాలము నాయధికారములను మీకిచ్చెదను. మీరింతకంటె మంచి యేర్పాటుచేయఁ గలుగుదురేమో చూడుఁడు. వారి వివిధ ప్రార్థనలతో బాధింపఁబడుట నాకిష్టములేదు. నాయపిచ్చిన్నమైన యవధానమును వేద మున కియ్యఁ గోరెదను.)

• • •

లక్ష్మీనరసింహముగారు కోపమువచ్చినప్పుడు తొందరపడి యనాలో చితముగా పనిచేయువారయినను, స్వభావముచేత శాంత సమయమునందు న్యాయముచేయుటయందే దృష్టిగలవారు. ఇప్పుడాయన యెటుచేయుటకును పాలుపోని విషమావస్థయందు తగులుకొనియుండిరి. సమాజమువారి నిర్ధారణాను సారముగా తనతోడజేర్చుకొన్న ధర్మకర్తలకు వ్యతిరిక్తముగా న్యాయ మార్గమునకు మరలు నంతటి ధైర్యము కలవారు కాకుండిరి. ఈ యధిక ధర్మకర్తలన్నవో సామాన్య లాభము నిమిత్తము స్వలాభమును వదలుకొను నంతటి యవివేకులు కానందున వారు సూచింపబడిన యేర్పాటునకు వచ్చుట యసాధ్యము.

1888-వ సంవత్సరము అక్టోబరునెల 17-వ తేదిని కోదండరామయ్య గారి ద్వితీయ వివాహము జరిగినది. క్రొత్తగానియ్య నక్క-అలేక యీయన కిల్లీవఅకే యుండెను; నగలును ప్రథమభార్యవే యుండినవి. ఈయన సమాజముతోడిసంబంధము లేక తనవివాహమును తాను స్వతంత్రముగా చేసికొనెద నని చెప్పినను, కార్యదర్శియొద్ద బదులని పుచ్చుకొని మరల తీస్వని రు 75ల సమాజ ధనముతోనే వివాహవ్యయములు నడచినవి; సమాజమువారి వంట బ్రాహ్మణుడును పురోహితుడును వంటను వివాహతంత్రమును నడపిరి. తన వివాహమును తానే స్వతంత్రముగా చేసికొంటినని వ్రాసి లక్ష్మీనరసింహము గారి ద్వారమున సభాపతి మొదల్యారిగారు పెండ్లియొకటికి సమాజమున కిచ్చెదమని వాగ్దానముచేసిన నూఱురూపాయలును కోదండరామయ్యగారే తెప్పించుకొనెను; రామచంద్రయ్యరుగారిచ్చెడు నూఱు రూపాయలును తనకే పంపుమని వ్రాసెనుగాని యాయన తన సహాయధనమును సమాజమునకే యిచ్చెను.

తన యింటిలోని యొక భాగమునకు గోదావరివఱదచేత కొంత చెఱుపు కలిగిన తరువాత రామకృష్ణయ్యగారి మరణశాసనానుసారముగా మూడు భాగములుగానుండిన యింటిని రెండుభాగములుగా నతమ్మారి లక్ష్మీనరసింహము

గారు పంచియిచ్చినను పంచి యియ్యనేలేదనియు, గోదావరివఱదలవలన తనయింటి భాగమునకు నష్టము కలుగుటయు వెంకయ్య తన భాగమును వృద్ధి చేసికొనుటయు చూచి కోదండరామయ్యగారిల్లు క్రొత్తగా పంచిపెట్టుఁడని కోరనేకాని యిల్లు పంచియియ్యలేదనుట వాస్తవము కాదని కార్యనిర్వాహక సంఘమువారు నిర్ధారణము చేసినపిమ్మట తన వ్యవహారమును సామాన్య సంఘమువారి ముందు పెట్టవలసినదని దూషణోక్తులతో నుత్తరము వ్రాసియు, సామాన్య సంఘమువారు కార్యనిర్వాహక సంఘమువారి తీర్పునే స్థిరపఱచిన తరువాత న్యాయసభలకుఁ బోయెదనని బెదరించియు, తాను బదులు పుచ్చుకొన్న సొమ్ము తీర్పనక్రఁ అలేదని కారణము చెప్పకయే తగవు పెట్టియు, తనకు ధనమియ్యక పోయినయెడల పునర్వివాహ పత్రమును విడిచి ప్రాయశ్చిత్తముచేయించు కొనెదనని భయపెట్టియు, ఉన్న సమాజమునకు విరోధముగా నత్యల్పకాలములోనే నశించిన యింకొకసమాజమును స్థాపించియు, తనకు ధనసాహాయ్యము చేయనివారిని తన పత్రికలో మాటాడని వారిని దూషించుటకయి వార్తాపత్రిక నొకదానిని బైలుదేఱదీసియు, కోదండరామయ్యగారును, ప్రతిపక్షుల ప్రేరణముచేత నల్పాంశములనుబట్టి మఱియొకరిద్దఱును అవిచారమూలకములయిన తొందరపనులుచేసి నాకును సమాజమువారికిని కొంత శ్రమ కలుగఁజేయుచు వచ్చిరికాని యట్టివానినెల్ల నిచ్చట వివరించుట యనావశ్యకము. అంతేకాక యవి సువిచారపూర్వకములుకాని బాలవిచేష్టితములగుటచేను పేక్ష్యములును తుంతవ్యములునయియున్నవి. కొందఱు ధనాశచేతనే లబ్ధినికోరథులుకాక యిట్టి తొందరలను చూపుచువచ్చిరి. అట్టివారు తామే స్వార్థపరిత్యాగులయిన పరార్థపరులయినట్టు నటించుచు తామడిగినంత యియ్యకపోవుటచేత తమ నిమిత్తమయి చందాలిచ్చి పాటుపడుచుండిన పుణ్యపురుషులను సహానుభూతిలేనివారని నిందింపఁ దొడఁగిరి. ఇక్రఁడి యీవితంతునివాహ సమాజములో రాజమహేంద్రవరములో ప్రముఖులుగానుండినవారు ముక్కాలు ముప్వీసము చేరియుండిరి. ఈవైదు సంవత్సరము

లలో సామాజికులుగా నుండినవారిలో 27 గురు పట్టపరీక్ష (బీ.యే.) యందు కృతార్థులయిన వారుండిరి; ఇరువురు శాస్త్రోపాధ్యాయ (యమ్. ఏ.) పట్ట మునొందినవార. సామాజికులలో న్యాయవాదులు, రాజకీయోద్యోగులు, వ్యవసకులు మొదలయినవారుండిరి. ఇంతమంది ఘనులుండినను పూర్వోక్తము లైన రెండునుగాక యైదుసంవత్సరములకాలములో క్రొత్త వివాహమొక్క టియే జరగినది. వెనుకటివానికి వలెనే దీనికిని రామకృష్ణయ్య గారిచ్చిన యిల్లే శరణమయినది. 1889-వ సంవత్సరము మార్చి నెల 29-వ తేదిని జరగిన యీ కోమటివివాహదంపతులకు కాకినాడలోని (తాడూరి రామారావుగారి యింటితోఁజేరిన) రామకృష్ణయ్యగారిచ్చిన యిల్లియ్య నిశ్చయింపఁగా బ్రాహ్మ ణులున్న యింటిలో కోమటులుండుట యననుకూలమని తాడూరి రామారావు పంతులుగారు మొఱ్ఱపెట్టి సమాజమువారి యనుమతితో నూతనదంపతుల కాపురమునకయి యిల్లు కట్టించుకొనుటకు మున్నూఱు రూపాయలిచ్చి యీ యింటి భాగమును తాను స్వాధీనము చేసికొనెను. ఇఁకముందు నూతన దంపతుల కిచ్చుటకు సమాజమువారివద్ద నింట్లు లేవు; ఇండ్లు కట్టించి యిచ్చుట కయి ధనము లేమ. మాసమాసమునకు చందాలిచ్చి కూర్చినధనమును సేవకుల నెలజీతములకును వివాహము లాడినవారికిని నిచ్చుచుండుటవలనిఫల మత్యల్పి యు భూషణములును తప్ప వేఱులేదని కొందఱి మనస్సులకు తోఁచినందున వారు చందాలిచ్చుట మానుకొనిరి. అందుచేత సంవత్సరమున కాఱు రూపా యలిచ్చుట భారముగానుండునని సామాజికు లియ్యవలసిన చందాధన మాఱు రూపాయలనుండి మూఁడు రూపాయలకు తగ్గింపఁబడినది. ఆమూఁడురూపా యలిచ్చుట సహితము కష్టముగా కనఁబడినందున మూడొక్కటిగా చేయఁ బడినది. ఆయొక్క రూపాయ సహిత మసేకులు క్రమముగా నియ్యకుండిరి. అందుచేత సేవకుల నెలజీతము లిచ్చుటయే సమాజమువారికి దుర్భరమయి నందున, వారు పురోహితుని వంటబ్రాహ్మణుని తొలఁగించి వారిదారి వారిని చూచుకొండనిరి. దీనినిబట్టి సమాజమువారికి లెక్కలుంచవలసిన భారమును

తగవులు తీర్పవలసిన భారమును తప్పిపోయినందున, 1892-వ సంవత్సరము మొదలుకొని సమాజమువారు సంవత్సరమున కొక్క-పర్యాయము దేశీయ సంఘ సంస్కరణ సభకు ప్రతినిధుల నేర్పఱుచుటకయి చేయు సభలుతప్ప వేఱు సభలు లేక విశ్రాంతి సుఖము ననుభవింపఁజొచ్చిరి. వివాహములను నాసొంతసొమ్ముతో నామనసువచ్చినట్లు నేనే సమాజమువారి యాదరణము క్రింద చేయఁజొచ్చితిని. 1892-వ సంవత్సరములో రెండు వివాహములును 1893-వ సంవత్సరములో రెండు వివాహములును, ఈప్రకారముగా 1907-వ సంవత్సరమున నేను చెన్నపట్టణమునకు వెళ్లునప్పటికి పది వివాహములు చేసితిని. ఈవివాహదంపతుల కిండ్లిచ్చు పద్ధతినిగాని నగలుపెట్టు పద్ధతినిగాని నేను పెట్టుకోలేదు. మట్టెలు, మంగళ సూత్రములు, నూతనవస్త్రములు, తాంబూలాదులు, వాద్యములు, భోజనములు మొదలయినవానిక్రింద నూఱు రూపాయలకు మించకుండ వ్యయముచేయ నిశ్చయించుకొని యాప్రకారముగా చేయుచుంటిని. నాకు ధనము కావలసి వచ్చినప్పుడెల్లను నామిత్రులయిన న్యాపతి సుబ్బారావు పంతులుగారు ప్రీతి పూర్వకముగా నాకు బదులిచ్చి నేనిచ్చినప్పుడు వడ్డి గైకొనక యసలుమాత్రము పుచ్చుకొనుచుండెడివారు. ఇరువదియేడవ వివాహముచేసి నేనిక్కడనుండి చెన్న పురికిఁబోయితిని. అక్కడ ముప్పదియైదవ వివాహము జరగుచుండఁగా ఆత్మూరి లక్ష్మీనరసింహము సోమయాజులుగారు నన్ను చూడవచ్చిరి. అప్పుడు నేనాయనతో ప్రసంగవశమున ధనము లేకపోవుటచేత సత్కార్యములు సాగక నిలిచిపోవనియు, అప్పటికి రామకృష్ణయ్యగారి ధనముతో చేయఁబడినవానికంటె ద్విగుణముగా వారి ధన సాహాయ్యము లేకయే చేయఁబడినవనియు, ప్రస్తావించితిని. ఆయన వధూవరులకు కట్నము చదివించి సంతోషించిపోయెను. తేరగా ధనము వచ్చునన్న యాశ లేక పోవుటచేత నిప్పటివరుల కత్నప్తిలేదు. ధనార్థముగా నాకు వారివలన పీడలేదు. రాఁగారాఁగా వివాహవ్యయమును నూటినుండి యేఁబదికిని, ఏఁబది నుండి యిరువదింటికిని, దింపినాను. ఇప్పుడు చేయుచున్న కొన్ని వివాహములకు వ్యయములను వరులు తామే భరించుచున్నారు.

• • •

ప్రయాస దశయని చెప్పఁబడిన 1881కిని 1890కిని నడుమనుండిన యీ పది సంవత్సరములలోను నేనితర విషయములయందును చుఱుకుగా పని చేయుచునే యుండెడివాఁడను. ప్రతిదినమును పగలు పదిగంటలకు పాఠశాలకుఁ బోయి సాయంకాల మైదుగంటలవఱకును పనిచేసి వచ్చుచుండెడివాఁడను. నేను తీవ్రమైన యుబ్బసపు దగ్గుచేత బాధపడుచుండినను పాఠశాలకుపోయి బాలురకు బోధింపని దినము లత్యల్పముగానుండెను. విద్యార్థుల సంఘములకుఁ బోయి యుపన్యాసములిచ్చి వారిని సత్కార్యములకు పురికొల్పుచుండెడివాఁడను. ఇన్నీసుపేట పాఠశాలయొక్కయు పట్టణ పాఠశాలయొక్కయు కార్యనిర్వాహక సంఘములలో నొక్కఁడనుగానుండి పనిచేయుచుండెడివాఁడను. మహమ్మదీయ విద్యాసంఘమునకు సహితము మహమ్మదీయుల ప్రార్థన మీఁద నేనేకార్యదర్శిగానుండి వారి విద్యార్థుల భోజనగృహమును నడపుచుండెడివాఁడను. పురపారిశుద్ధ్య విచారణ సంఘములోను (Municipal Council), తాలూకా స్థలనిధి సంఘము (Taluq Board)లోను, మండల స్థలనిధి సంఘము (District Local Fund Board)లోను, సభ్యుఁడనుగానుండి పనిచేయుచుండెడివాఁడను. పురపారి శుద్ధ్యసంఘ సభ్యుఁడనుగానుండి యీకాలమునందా సంఘములోనుండిన యుత్తోఁచ గ్రహణాదిదౌష్ట్యముల నడఁచివేయుటకయి సర్వవిధముల ప్రయత్నముచేసితిని. సభ్యులలో లంచములు పుచ్చుకొనువారి నామముల పుటాక్షరములనే పాత్రముల పేరుల మొదటి పెట్టి పారిశుద్ధ్య సంఘప్రహసనమును వ్రాసి వివేకవర్ధనిలో బహు పత్రికల యందు ప్రకటించితిని. అప్పటి పారిశుద్ధ్యసంఘ సభ్యులలో కొందఱు వేఱు జీవనాధారము లేనివారయి లంచములవలననే సుఖజీవనము చేయుచుండిరి. ఆకాలములో పౌరులయొక్క ప్రతి విజ్ఞాపన పత్రమునకును సభ్యున కియ్యవలసినది యింత, కార్యస్థాన కార్యనిర్వాహకున కియ్యవలసినది యింత, ఆరోగ్య పరీక్షకున కియ్యవలసినదియింత, తుదకు త్తరువును దెచ్చెడి భటున కియ్యవలసినది యింత, అని మూల్యప్రమాణములే యేర్పడియుండెను. సభ్యులు

దీపస్తంభముల నుపయుక్తస్థలములయందుఁ గాక తమ యిండ్లముందఱనే వేయించుకొనుచుండిరి; దీపముల గుత్తదారుఁడు వీధులలోని దీపములలోనుండి తగ్గించి చమురును సభ్యుల కొండఱి యిండ్లలోని దీపములకు పోయవలసి వచ్చుచుండెను. బాటలు బాగుచేయుటకయి యేటేట నియ్యఁబడు ప్రజల సొమ్ములలో విశేషభాగ మీదుష్టుల సంచులలోనికే పోవుచుండెను. ప్రబలు లైన ప్రజలు నిర్భయముగా తమ వీధియరుగులను పెంచియు, ఇండ్లను ముందుకు జరపికట్టియు, స్థలము నాక్రమించుకొని వీధు లంతకంతకు సన్న మగునట్లు చేయుచుండిరి. పారిశుద్ధ్యశాసనవిధు లొక్క బీదలను మాత్రమే బాధించుచుండెనుగాని ధనికులు శాసన విధులనే బాధించుచుండిరి. పారి శుద్ధ్య విచారణ సంఘమువారి యధికారములోనున్న ధర్మ వైద్యశాలలో ధనము కావలసినంత వ్యయపడుచుండినను రోగులకు పథ్యపానములు తిన్నగా జరగక యాధనములో సగపాలు వైద్యశాలా సహాయులనఁబడెడి యల్పోద్యో గీయులపాలగుచుండెను. ఈయక్రమములన్నిటిని సాధ్యమైనంతవఱకు మాన్పు టకయి పాటుపడఁ జొచ్చితిని. ఈవిషయములలో జరగిన రెండుమూఁడు కార్యములను మాత్ర మిందుదాహరించెదను.

రోగుల కెట్లు పథ్యపానములు పెట్టుచుండిరో పరీక్షించుటకయి యాసమయమువందు నేనొకదినమున ధర్మవైద్యశాలకుపోయితిని. అప్పుడు రోగులకు లెక్కలలో చూపఁబడినట్లు పాలును రొట్టెయుఁగాక గంజియు మెతుకులును పెట్టఁబడుచుండెను. నేను పరీక్షించి రోగులను ప్రశ్నించు చుండుటచూచి యొక సేవకుఁడు పరుగెత్తుకొనిపోయి వైద్యశాలా ప్రధానసహా యుఁడైన రంగయ్యనాయనిని దీసికొనివచ్చెను. అతఁడువచ్చి తనగుట్టు బయలఁబడునని తలుపులుమూసి నన్ను లోపలకురాక వెలుపలనుండ వలసినదని నిషేధించెను. నేను వైద్యశాలను విడిచిపోయి యాతని చర్యను పురపారి శుద్ధ్యసంఘముమారికి తెలియఁబఱిచితిని. అందుచేత నతఁడు నాపైని ద్వేషముపూని యొకనాటిరాత్రి యొక పెద్దమనుష్యునియింట జరగిన సభలో

నావంక కన్ను లెట్టిచేసి చూచుచు నేదో దౌర్జన్యము జరగించుట కుద్యుక్తుఁడయి యుండినట్లు కనఁబడెను. ఆసంగతిని కనిపెట్టి మమ్మా తాంబూలము లకు పిలిచిన గృహస్థుని మనుష్యులాతనిని పట్టుకొని బలవంతముగా వెలుపలకు లాగుకొనిపోయిరి. అతఁడారాత్రి మద్యపానమువలని మత్తులోనుండి నట్లు నాకు కనఁబడినది. నాటిరాత్రి జరగిన వృత్తమును సహితము నేను పారిశుద్ధ్య సంఘమువారికి తెలియఁజేసితిని. అందుమీఁద వారా వైద్యశాలా సహాయుని మలదలించి మఱియొకచోటికి మార్పవలసినదని చెన్నపట్టణము వైద్యశాలా ముఖ్యాధికారికి వ్రాసిరి. మావైద్యశాలాధికారి (Civil Surgeon) తన క్రింది యుద్యోగస్థునికి తోడుపడి యతఁడు నన్ను లోపలికి రాకుండఁజేయుట యయుక్తముకాదని యతని వర్తనమును పోషించెను. అప్పుడు సీ. నాగోజీరావు పంతులుగారు పురపారిశుద్ధ్య సంఘమున కధ్యక్షుఁడుగా నుండెను. నేను చెన్నపట్టణమునకు వితంతువివాహ సమాజపక్షమున చందాలు పోగుచేయుట కయి పోయియుండినప్పుడు నాగోజీరావు పంతులుగారు 1885-వ సంవత్సరము మెయినెల 19-వ తేదిని నాకిట్లు వ్రాసిరి—

"19th May 1885.

RAJAHMUNDRY.

My dear Viresalingam Garu,

I am in receipt of your letter from Madras and I am glad to hear that you are all right now. I hope you will succeed in raising money in Madras for the Remarriage Association here with or without the help of big wigs in Madras,..... .....

Rangiah Naidu has tendered an unqualified apology now and though some were anxious that his apology should be accepted at once and that the Surgeon General should be requested not to transfer him from here, it was resolved at

my instance that the matter should be postponed till the apology was referred to you. A mahajarnama signed by about four hundred people was also presented to me requesting that Rangiah should be retained here. If you are willing to accept the apology tendered now, I shall not insist on his transfer as the man begs very hard to be saved. In reply to the Civil Surgeon's letter, the Surgeon General says you had every right to go and that Rangiah Naidu had no business to interfere with you in any way." (మీరు చెన్న పట్టణమునుండి వ్రాసిన యుత్తరము నాకందినది. మీరారోగ్యము కలిగియున్నారని విని సంతోషించుచున్నాను. చెన్న పట్టణములోని గొప్పవారియొక్క సాహాయ్యముతోగాని సాహాయ్యము లేకకాని యిక్కడి పునర్వివాహ సమాజముకొఱకు సొమ్మ్ సమకూర్చుటలో మీరు లబ్ధమనోరథులగుదురని నేను కోరుచున్నాను.....

రంగయ్యనాయఁడిప్పుడు నిర్ణియమమైన తుమార్పణమును చేసియున్నాఁడు; ఆతని తుమార్పణము వెంటనే యంగీకరింపఁ బడవలసినదనియు ఇక్కడినుండి యతనిని మార్పకుండునట్లు సర్జను జనరల్ ప్రార్థింపఁబడవలెననియు కొంద ఱుత్కంఠలయియుండినను, నాకోరికపైని తుమార్పణమును మీకు తెలిపెడు వఱకును ఈవిషయము నిలుపుచేయఁబడవలసినదని నిర్ధారణ చేయఁబడినది. రంగయ్య నిచ్చట నుంచవలసినదని కోరుచు సుమారు ననూ్నఱుగురు వ్రాళ్లుచేసిన సంఘ విజ్ఞాపన మొకటికూడ నాకు పంపఁబడినది. ఇప్పుడు చేయఁబడిన తుమార్పణము నంగీకరించుటకు మీరిష్టపడినపక్షమున, అతఁడు రక్షింపవలసినదని మిక్కిలి దీనముగా వేఁడుచున్నందున నేనతనిని మార్చు విషయమయి పట్టుపట్టను. సివిల్ సర్జనుయొక్క యుత్తరమునకు బదులుగా సర్జన్ జనరల్ వెళ్లుటకు మీకధికారము కలదనియు నిమ్మాటంక పెట్టుట కేవిధముచేతను రంగయ్యనాయనికి పనిలేదనియు చెప్పుచున్నాఁడు.)

ఈ రంగయ్యనాయఁడు రాజమహేంద్రవరములో నిల్లు కట్టుకొని కుటుంబముతో వాసముచేయుచుండెను. అతని నక్కడనుండి మూర్చినయెడల

క్రొత్తగా కట్టుకొన్న యిల్లువిడిచి క్రొత్త స్థలమునకు పోవలెను. నేనాతని తుమార్పణము నంగీకరించి యాతనిని రాజమహేంద్రవరములోనే యుంచ వచ్చునని ప్రాసితినిగాని రాజధానీ వైద్యశాలాధికారి యతని నన్యస్థలమునకు పంపివేసెను.

ఒకదినమున నేను భోజనముచేసి పగలుపదిగంటలవేళ పాఠశాలకు పోవు చుండగా పట్నాల వీరేశలింగమను స్వర్ణకారుడొకడు నాలుగయిదడుగులు రాజవీధిలోని స్థలమాక్రమించుకొని పునాదులు (అస్థిభారము) ముందుకు జరపి గోడ లేవదీయుచుండెను. ప్రాతగోడయానవాళ్లింకను స్పష్టముగా కనబడు చుండెను. నేనదిచూచి యక్కడనిలిచి లోపలనున్న గృహపతిని పిలిపించి యిట్లక్రమముగా స్థలము నాక్రమింపగూడదనియు, పని నిప్పుడు నిలుపుచేసి స్థలము నిమిత్తము పారిశుద్ధ్య విచారణ సంఘమువారికి విజ్ఞాపనపత్రిక పంపు కొని వారిచ్చినపత్రమున నిప్పుడు కట్టుచున్న రీతిగాను ఇయ్యని పత్రమున మునుపున్న రీతిగాను కట్టుకొనవలసినదనియు, చెప్పితిని. అతడు నామాట కొప్పుకొని పనిమానిపి పనివాండ్రనింటికి పంపివేసెను. నేను పాఠశాలలో పని చేసి సాయంకాల మయిదుగంటలకు మరల నాదారినే యింటికి పోవుచుండు నప్పటి కాయింటిపని మరల నారంభింపబడినది. ఇది యేమనియడుగగా నతడు తానుపోయి యావిభాగపుపారిశుద్ధ్యసంఘసభ్యుల నడుగగా నిది మీవిభాగములోనిదికానందున దీని నాపుటకు మీకధికారము లేదనియు తమ విభాగములోని దగుటచేత మనసువచ్చినట్లు చేయుటకు తమకే స్వాతంత్ర్య మున్నందున పెట్టుకోవచ్చునని సెలవిచ్చిరనియు చెప్పెను. నేనీవిషయమయి మఱునాడు సభవారికి జ్ఞాపిక పంపితిని. ఈజ్ఞాపిక సభలో విచారణకువచ్చు టకు లోపలనే యిల్లు కట్టించి పూర్వపుగుఱుతు లేవియు లేకుండజేసిరి. ప్రధానరథ్యలోనే యీవిధముగా నాక్రమణము జరగుటనుగూర్చి నేను సభ లో మాటాడునప్పు డాస్వర్ణకారుని కాలోచనచెప్పిన యా విభాగసభ్యులు మాటాడక మౌనముధరించి తామేమియు నెఱుగనట్టూరకుండిరి. ఆసభ్యులిరు

వూరిలో నొక్కరు మండలసభలో న్యాయవాది. ఆక్రమణము తీసి వేయించు టకు సభలో నిర్ధారణము చేయఁబడినది. ఆనిర్ధారణాను సారముగా సభవారి పక్షమున నేనుపోయి మనుష్యులచేత నాక్రమించుకొన్న వెణకను రంపముతో కోయించివేసి, వీధియరుగులను ఒక యరుగుమీఁదనున్న గదిని గడ్డపాఅలతో త్రవ్వించివేసితిని. స్థలము పోయినదానికంటెను ధననష్టికంటెను నెక్కువగా క్రొత్తగా కట్టించుకొన్న యింట గృహప్రవేశోత్సవము నడపఁబోవుచున్న ప్పుడు కట్టినయింటిని పడఁగొట్టించుట యశుభసూచకమని విలపించి, యతఁ డాసభ్యులనుతిట్టి మొదటనే నాహితబోధ వినినందుకు పశ్చాత్తాపపడెను. ఆ సభ్యులకు తానుముందుగా నిరువదిరూపాయలిచ్చితిననియు, నేనాటంక వెట్టినమీఁదట వారు మరల డెబ్బదిరూపాయలు కైకొనిరనియు, అతఁడప్పుడు నాతో చెప్పుకొని దుఃఖించెను. ఆర్తుల దుఃఖ నివారణచేయు విషయమున సాధారణముగా నాది జాలిగుండెయేయయినను, వారు దుర్నీతి పరులయినప్పుడు కఠినమయి దయమాలినదగును. అతని విలాపమును గృహము యొక్క దుస్థితియు చూచినప్పుడు మనస్సులో నాకు నిజముగానే విచా రము కలిగెను. ఇప్పుడు త్రవ్వి పడఁగొట్టుటచే నెగుడుదిగుడైన భాగమును తిన్నగా సమసూత్రముగా కట్టించుకొనుటకయి పౌరిశుద్ధ్య సంఘమువారికి విజ్ఞాపన పత్రమును వెట్టుకొమ్మని యతనితోఁజెప్పితిని. అతఁడు పంపుకొన్న విజ్ఞాపత్రముపైని వారాతని కోరిక నంగీకరించిరి.

ఆకాలమునందు పండామామయ్యయని రాజమహేంద్రవరములో నొక ప్రసిద్ధపురుషుఁడుండెను. అతఁడు పదుచుతనములో నెటువంటి సాహసిక కార్యములకును వెనుకతీయక యెల్ల వారల మనస్సులకును భీతి కొలుపువాఁ డయి యుండెనుగాని యిప్పుడు కాలముమాటినందునను గతవయస్కుఁడయి నందునను తొంటి దుడుకుతనమును మాని సాధువర్తనుఁడయి మునలి ప్రబలివలె నుండెను. అతనికి నంగళ్లవాడయైన ప్రధానరథ్యయందొక యిల్లును కొట్లును నుండెను. అతఁడు తనయింటి యరుగులను వెంచికట్టెను. అదియెటీఁగియు

కొందఱాతనికి వెఱచి యూరకుండిరి. అయింటి సమీపమునసే వానము చేయువారును పారిశుద్ధ్య సంఘములో సభ్యులునయిన నాళము కామరాజు గా రాయాక్రమణమును నాకుఁ జూపఁగా నే నాయాక్రమణమును తీసివేయిం చుటకయి జ్ఞాపిక పెట్టితిని. మాపట్టణములోని యొక గృహస్థుఁ డాయాక్రమ ణమును తీసివేయింపవలదని సభ్యులతో నసేకులతో చెప్పినందున వారాక్రమ ణమే జరగలేదని చెప్పఁ దొడఁగిరి. ఈవిషయ మొకనాఁటి ప్రాతఃకాలమున జరగిన సభలో విచారణకు వచ్చెను. నే నాదినమున సభకు కొంచె మాలస్య ముగాపోవుట తటస్థించెను. నాఁడధ్యక్షప్రతినిధి (Vice President) సభకు రానందున సభ్యులలో నొక్కరైన మెట్కాఫుదొర (శాస్త్రపాఠశాలా ప్ర ధానోపాధ్యాయులు)గా రధ్యాసీనత్వమును వహించిరి. నేను సభకుపోవునప్ప టికివిషయమే విచారింపఁబడి నిర్ధారణమునకు సిద్ధముగానుండెను. నేను పోవు చునే యప్పుడు చర్చింపఁబడుచున్న విషయమేమని యడుగఁగా, పండా మామయ్య యరుగువిషయమనియు సభ్యులలో నధిక సంఖ్యాకులాక్రమణము లేదనుచున్నా రనియు దొరగారు చెప్పిరి. నేను లేచి 'యీసభ్యులలో నాక్ర మణము లేదన్న వారెవ్వరు?' అని బిగ్గరగా నడిగితిని. సభ్యులెవ్వరును మాటా డక మూకీభావమును వహించిరి. "ఇది యాక్రమణమయినందుకు సందేహము లేదు. నేను స్పష్టముగా నెఱుఁగుదును. మీరేమిచెప్పెదరు?" అని ఆవఱకా క్రమణము లేదన్న వారి నడిగితిని. వారిలో కొందఱాక్రమణమున్న యెడల తీసివేయింపవచ్చుననిరి; కొంద ఱేమియు పలుకక మౌనముద్రధరించిరి. అం తట నరుగులు తీయించివేయవలసినదన్న నిర్ధారణమును వ్రాసి చదివి, నీతి లేక యన్యాయపక్షము వహించెడు సభ్యులను గర్హించుచు మెట్కాఫుగారు మాటాడిరి; ఆక్రమణమున్నట్టాయన యావఱకే నిశ్చయముగా నెఱుఁగును. వితంతు వివాహాది విషయములలో కొందఱు నాతో నేకీభవింపకపోయినను, లంచములు పుచ్చుకోక న్యాయపక్షావలంబులయిన సభ్యులందఱును నన్ను నాయకునిగా నంగీకరించిరి. ఆక్రమణము తీసివేయవలసినదని నిర్ధారణము జర

గినను, ఆయాక్రమణమును తీసివేయించుట గొప్ప కష్టముగానుండెను. ఆరోగ్యపరీక్షకుఁడు (Sanitary Inspector) మొదలైనపారిశుద్ధ్యసంఘమువారి సేవకులు తామా యాక్రమణమును తీయించివేయ లేమనియు తామా యరుగు ముట్టుకొన్నపక్షమున తల బద్దలు కొట్టెదనని మామయ్య దుడ్డుకఱ్ఱ చేతఁ బట్టుకొని యరుగుమీఁద కూరుచుండి దరిచేరనీయక పోయెననియు సభవారికి విన్నపము పంపుకొనిరి. దానిపైని సభవారా యాక్రమణమును తమ సేవకుల సాహాయ్యమున తీసి వేయించుటకు నన్ను నియమించిరి. నేను కొందఱి సేవకులతో గడ్డపాఱలు పాఱలు పట్టించుకొనిపోయి నేనెదుట నిలుచుండి యరుగు త్రవ్వించుట కారంభించితిని. మామయ్య లోపలినుండి వెలువలికివచ్చి నన్ను చూచి "యధికారులే యిట్లు నిలుచుండి యిల్లు త్రవ్వించుచుండఁగా బక్కవాండ్రము మే మేమిచేయఁగలము?" అని పలికి మరల లోపలికిపోయెను. నేనరుగు త్రవ్వించివేసి యింటికి పోయితిని.

ఈప్రథానరథ్యలో నే పడఁగొట్టఁబడిన యగసాలియింటి కెదుటివైపున కొంచెము దూరములో నొక స్థలమునుగొని దానిలో నిల్లుకట్టించుకొనుటకయి దానికిముందు రథ్యప్రక్కనున్న యేడడుగుల స్థలము తనకిమ్మని గుడిసేవ వెంకటరత్నముగారు పారిశుధ్య సంఘమువారికి విన్నపము పంపిరి. ఆయన ధనవంతుఁడును చెల్లుబడి గలవాఁడును నగటచేత నాయన విన్నపము విచారణకువచ్చినప్పుడు సభ్యులలో ననేకు లాస్థలము నియ్యఁదలఁచి యెంత స్థలమియ్యవచ్చునో తెలుపుటకు నన్ను మఱి యిద్దఱు సభ్యులను ఉపసంఘముగా నేర్పఱిచిరి. నేనా సభనుండియే వారి నిరువురను వెంటఁగొని యాస్థలమునకువచ్చి చూచి, స్థలము వంకరగానున్నందున వంకర తీరునట్లు దాని కొననుండి సమరేఖగీచినచో రెండవకొన నేర్పడెడి యడుగునరస్థలమును మాత్రమే యియ్యవచ్చుననియు, రథ్యల ప్రక్కల విశాలముగా స్థలముండుట యావశ్యకమనియు, ఈనడుమనే కొంచెముతావు కలుపుకొనెనన్న హేతువుచేత బీదవాఁడైన

కంసాలియిల్లు కోయించి యరుగులుత్రవ్వించిన మనము ధనికుఁడయిన యీయన కే న్యాయమునుబట్టి యిప్పు డధికస్థలము కలుపుకొన ననుజ్ఞ యియ్య వచ్చు ననియు, చెప్పఁగా నాతోడిసభ్యులు నాతో నేకీభవించి నేను వ్రాసిన నివేదన పత్రముమీఁద వ్రాళ్లుచేసిరి. అప్పుడు చెంతనున్న వెంకటరత్నము నాయఁడు గారు తాను ముందున్న స్థలము కలుపుకొని రథ్యాప్రక్కను మేడ కట్టుటకయి యేర్పాటుచేసికొని తదనుసారముగా నిల్లుకట్ట నారంభించితిననియు, ఆస్థల మియ్యకపోయినయెడల వేయఁబడిన పథకమంతయు చెడిపోయి విశేష నష్టము కలుగుననియు, ఏలాగునైన ననుగ్రహించి యాస్థలమిప్పింప వలసినదనియు ప్రార్థించిరి. ఆయన వేఁడికోలునకు మొగమోటపడి నాతోడివా రిరువురును కొంచెము మెత్తపడిరిగాని నేనుమాత్రము దృఢముగానుండి స్థలమియ్య వలను పడదనియు, మీస్థలములోనే మేడకట్టుకొనుట కేర్పాటుచేసికోక పైస్థలము నపేక్షించినందువలనఁగలిగెడు నష్టమును మీరుభరింపవలసినదేయనియు, మొగ మోటపడక చెప్పివేసితిని. అందుమీఁద నాయఁడుగారు పారిశుద్ధ్య సభా ధ్యక్షులయిన నాగోజీరావు పంతులుగారి యొద్దకుపోయి జరగిన సంగతి విన్న వించిరి. ఆయన సభనుండి యింటికిపోవుచుండఁగా మార్గమధ్యమున నెక్కిన బండి యొక్క చక్రము విఱిగిపోయినందున, ఇంటికాయన నాయఁడుగారి బండిలోనే యెక్కి పోవలసినవాఁడైరి. నాయఁడుగారి విన్నపమును విన్నమీఁదట దాక్షిణ్యపడి నాగోజీరావు పంతులుగారు నాటి సభవారి యుద్దేశ మా స్థలము నాయఁడుగారి కియ్యవలయుటయేయనియు మీ నివేదనపత్రము సభ వారిముందు పెట్టఁబడినప్పుడు వారిచ్చుటకంటె ముందుగా మీరే మాట దక్కించుకొనుట బాగుండుననియు, నాకుత్తరము వ్రాసిరి. సభవారెంత స్థల మియ్యవలెనో నిర్ణయించుటకు మాకధికారమిచ్చిరనియు, ఆనిర్ణయవిషయమున మాతీర్పే సునిశ్చితమైనదిగా నుండవలెననియు, మాతీర్పు సభవారెట్లు మార్చి దరో చూచెదననియు, నేను ప్రత్యుత్తరమిచ్చితిని. దానిపైని నాగోజీ రావు పంతులుగారిఁక పెనఁగులాడిన ప్రయోజనము లేదని నాయఁడుగారితో

చెప్పివేయఁగా, ఆయన వెనుకకు జరపి మేడను తమస్థలములోనే కట్టుకొనిరి. సభవారి యనుమతినిపొంది నాయఁడుగారిప్ప డాస్థలములో మేడముందు పందిరి వేసికొనియున్నారు. న్యాయవిషయమున మొగమోటపడక మిత్రుని మాటనైనను నేను నిరాకరించుచుండెడువాఁడను.

నాగోజీరావు పంతులుగారు పాఠశాలల పరీక్షకులయి రాజమహేంద్ర వరము విడిచి నప్పుడప్పటి యుపకర్గ్రాహి (Sub-Collector) యయిన హామ్మెట్టు దొరగారు పారిశుద్ధ్య సంఘాధ్యక్షత్వమునకై ప్రయత్నించిరి. మాశాస్త్రి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులైన మెట్కా.పు దొరగారును ద్వితీయోపాధ్యాయులైన సుందరరావుగారును, నేనును ముగ్గురము పారిశుద్ధ్య విచారణ సంఘములో సభ్యులముగా నుండెడివారము. కొంచెము కాలముక్రిందట నిన్నీసుపేట పాఠశాలలోనిచ్చిన యొక యుపన్యాసమునందు సుందరరావుగారు యూరపియనులను మిక్కిలి నిరసించుచు మాటాడిరి. అందుచేత నాతఁడు యూరపియనులను లక్ష్యముచేయని స్వతంత్ర బుద్ధిగలవాఁడని నేను భావించియుంటిని. ఒకనాఁడు మెట్కా.పు దొరగారు పారిశుద్ధ్య విచారణ సంఘాధ్యక్షత్వమునకు హామ్మెట్టుగారి పేరు నిర్దేశించుచు నొక కాగితమువ్రాసి దాని కనుమోదించి క్రింద వ్రాలుచేయుటకయి నాయొద్దకు తీసికొనివచ్చిరి. దొరతనమువారు స్థానిక స్వప్రభుత్వము నిచ్చుటవలని ప్రయోజనము సభ్యులు స్వతంత్రముగా పనిచేయుటకొఱకనియు, దండనాధికారము గలవా రధ్యక్షులయినప్పుడు సభ్యులు స్వతంత్రులయి నిర్భయముగా వర్తించుట పొసఁగదనియు, అందుచేత సభ్యులు దండనాధికారము లేనివారినె యధ్యక్షునిగా కోరుకొనుట నాయభిమతమనియు, కాఁబట్టి నేనిందులో వ్రాలుచేయక పోవుటయేకాక నియామక దినమునందు నేను వ్యతిరేకముగా మాటాడెదననియు, చెప్పితిని. నేనన్నమాట తిరుగువాఁడను కానని యెఱిఁగినవారయి నన్నువిడిచి దొరగారు కాగితమును సుందరరావుగారి యొద్దకు తీసికొనిపోఁగా, ఆయన తన స్వాతంత్ర్యమును విడనాడి మాటుమాటాడక వెంటనే దానిమీఁద వ్రాలుచేసెను. అధ్యక్షుని నియమించుకొను దినమువచ్చి

నప్పుడు సభలో దండవిధాయకుఁడైన హామ్మెట్టు దొరగారిని కోరుకొనక యధ్యక్షత్వమునకు వేఱొకనిని కోరుకొనవలసినదని నేను చెప్పితినిగాని సభ్యులుపకర్గ్రాహిగారి యభీష్టమునకు వ్యతిరేకముగా నడచునంతటి ధైర్యశాలులు కానందున వారినే యధ్యక్షునిగాఁ గోరుకొనిరి. కర్గ్రాహక కార్యములలోను దండనీతి ప్రయోగకార్యములలోను విశేషకాలము గడపవలసినందునను తఱుచుగా రాజకార్య విషయమున గ్రామాంతర సంచారము చేయవలసినందుననును పుర పారిశుద్ధ్య విచారణ సంఘకార్యములలో తగినంత శ్రద్ధచేయుట కవకాశములేనివారయి హామ్మెట్టుదొరగారు పారిశుద్ధ్యసంఘ వ్యవహారములను చక్కఁబెట్టుటకయి తమ పక్షమున నొక్క ప్రతినిధి నేర్పఱుపఁగోరి సభ్యులలో నట్టిపనికెవ్వరు సమర్థులని మెట్కాఫు దొరగారి నాలోచనయడిగిరి. వారు సుందరరావుగారిని పేర్కొనక నాపేరు చెప్పిరి. అందుమీఁద హామ్మెట్టు దొరగారు నన్నడుగఁగా నుద్యోగనియామకములు మొదలు గాఁగల సమస్తవిషయములలోను నాకు సర్వస్వాతంత్ర్యముల నిచ్చినఁగాని నేనాసని నంగీకరింపనంటిని. ఆయనయందున కొప్పుకొని సభ్యులయనుమతితో తమయధికారముల నన్నిటిని నాకు సంక్రమింపఁజేసెను. నేను యథాశక్తిని పని చేసి ముఖ్యవిషయములలో నెల్లదొరగారితో నాలోచించి యాయన యంగీకారమును బడయుచు లంచములు మాన్పుటకును కార్యస్థాన వ్యవహారము లవిలంబముగాను యథాక్రమముగాను జరుపుటకును పన్నులవిషయమున మార్పులుచేసి యాయమును వృద్ధిపఱుచుటకును పాటుపడితిని. అంతకు పూర్వమిండ్లపన్ను లెక్కువగానుండవలసినవారికి తక్కువగాను తక్కువగా నుండవలసిన వారికెక్కువగాను కట్టఁబడి యుండెను. నేను ప్రతిగృహమును తిరిగిచూచి తక్కువ పన్నులున్న కొందఱు ధనికులయిండ్లకు హెచ్చుచేసి యెక్కువపన్నులున్న కొందఱు బీదలయిండ్లకు తగ్గించి యంగడివీధినున్న కొట్లపైని న్యాయమైన పన్నులు విధించి మొత్తముమీఁద పారిశుద్ధ్య సంఘమునకుధనాగమ మెంతో హెచ్చునట్లుచేసితిని. సరిగా నెలకు పదేసిరూపాయలును అంతకంటె నెక్కువ

గాను అడ్డెలు వచ్చుచుండిన కొట్ల కావఱకు నెలకొనియిదణాలద్దె రాఁదగినట్లు నిర్ణయించి కట్టిన పన్నులను పెంపుచేయుటచేత ముఖ్యముగా నీధనాగమము హెచ్చినది. ఈపన్నుల విషయమయిన మార్పుచేసినతరువాత వితంతు వివాహవిషయమున నాకు ప్రతిపక్షులుగా నుండిన వైదికులు తమకు పన్నులు హెచ్చుచేయఁబడునని భయపడితిమనియు నట్లు జరగక కొన్ని విషయములలో తగ్గింపఁబడి న్యాయము జరిగెననియు తమతోఁ చెప్పి నన్ను శ్లాఘించిరని చల్లపల్లి రంగయ్యపంతులుగారు నాతోఁ జెప్పిరి. హోమ్మెట్టు దొరగారిచ్చట నుండి మార్పఁబడి వెళ్లనున్న సమయమునందు 1886 సంవత్సరము 17-వ సెప్టెంబరున నాకిట్లు వ్రాసిరి.—

"I must tender you my sincere thanks for the assistance you have given me and the untiring energy you have displayed in connection with the Municipality during the last few months. I am convinced that you are the best man to fill the post of Chairman, but you see a system of free election by ballot does not always result in the best men being returned." (కడచిన కొన్ని మాసములలోను పౌరశుద్ధ్య విచారణసంఘ సంబంధమున మీరు నాకుచేసిన సాహాయ్యమునకును మీరు కనఁబఱిచిన విరామములేని శక్తికిని నా హృదయపూర్వకములైన వందనములను మీకు సమర్పింపవలసియున్నది. అధ్యక్షపదమును పొందుటకు మీరు ప్రశస్తములని నేను జాతనిశ్చయుఁడనయియున్నాను కాని గుళికాపాతముచేత స్వతంత్రవరణము చేయుపద్ధతి యెల్లప్పుడు నుత్తమపురుషులే నియోగింపఁబడుటలో పర్యవసింప దని మీరు కనుఁగొనుచున్నారు.)

ఈప్రకారముగా దొరగారి శ్లాఘనను పడసినంతమాత్రముచేత నెల్ల విషయములయందును నేనాయన యిష్టానుసారముగా వర్తించు చుండినట్లు మీరు తలఁపఁగూడదు. కొన్ని సమయములయందాయన చెప్పినదానికి ప్రత్యక్షవిరుద్ధముగాచేసి, మీరు చెప్పినది తప్పని విర్భయముగా మొగముమీఁదనే

యనెడివాఁడను. నావర్తనమువలన ముందురాఁగల ఫలమును లేశమును విచారింపక స్వదేశీయుఁడైనను విదేశీయుఁడైనను హిందువైనను యూగపియనైనను లక్ష్యముచేయక నేను మంచిదనుకొన్న దానిని మొగము ముందఱ ననివేయు నట్టియు నిర్భయముగా చేయునట్టియు తొందర స్వభావము నాకుఁగల లోపములలో నొకటి. ఈవేగిరపాటువలన మనవారిలో కొందఱు నాకప్పుడప్పుడు ద్వేషులగుటయు సంభవించుచువచ్చెను. అధ్యక్షులను కోరుకొను స్వాతంత్ర్యమియ్యఁబడుటకు పూర్వము పురపారిశుద్ధ్య విచారణ సంఘములకు మండల కరగ్రాహు లధ్యక్షులుగాను, ఉపకరగ్రాహులు మొదలైనవారధ్యక్ష ప్రతినిధులుగాను, ఉండుచువచ్చిరి. రాజమహేంద్రపుర పరిపాలక సంఘమున కుపకరగ్రాహి యధ్యక్ష ప్రతినిధిగానుండిన కాలములో జరగిన యొక సభలో విచారణీయములైన ముఖ్యాంశము లనేకములుండెను. కొన్ని యంశములు చర్చింపఁబడి నిర్ధారణములు చేయఁబడినతరువాత నప్పటికే కాలాతీతమయినందున దొరగారు నిర్ధారణములపుస్తకములో వ్రాలుచేసి సభనువిడిచి వెడలిపోయిరి. అప్పుడు మిగిలియున్న కొన్ని యంశములను గూడ నీసభలోనే చర్చించి నిర్ధారణములుచేసి మఱి యిండ్లకు పోదమని నేను సభ్యులతోఁజెప్పితిని. కార్యస్థాన కార్య నిర్వాహకుఁడన్ని నిర్ధారణములను దొరగారు చేసియే పోయిరనిచెప్పెను. మాయభిప్రాయములను గైకొనక తమ మనసువచ్చినట్లు నిర్ధారణములు వ్రాసిపోవుటకు దొరగారికేమియధికారము కలదని నేను పలికితిని. సభ్యులందఱును నేనన్నది న్యాయమని తలఁచినను దొరగారు చేసిన దానిని మార్చుట కెవ్వరికిని చొరవలేకుండెను. సభవారి యనుమతితో నేను సాహసించి యగ్రాసనాసీనత్వము వహించి, దొరగారు కోపపడుదురని కార్య నిర్వాహకుఁడు మొఱ్ఱపెట్టుచున్నను వినక మార్పవలసిన నిర్ధారణములనుమార్చి వానిక్రింద నావ్రాలుచేసితిని. సభ ముగియఁగానే కార్యనిర్వాహకుఁడు నిర్ధారణముల పుస్తకమును తీసికొనిపోయి నేనుచేసిన దుండగమును దొరగారికి విన్నవించి పుస్తకమును జూపెను. దొరగా రామార్పులనుజూచి మంచిదనిపలికి

పుస్తకమును మరల నిచ్చివేసెను. ఆయన కాలవిలంబమున కోర్వక యావఱ కున్న యాచారమునుబట్టి తమకు తోఁచిన నిర్ధారణములను వ్రాసిపోయిరే కాని యట్లు చేయుటలో వారికి లాభమేదియు లేదు. సభ్యులలో ననేకులు దొరగారి యభిప్రాయ మేదో మాయభిప్రాయమదేయని తలయూఁచువారే కాని తమ స్వతంత్రతను చూపువారు కాకుండిరి. సభ్యులే యాలోచించి తమ స్వతంత్రాభిప్రాయము నిచ్చువారయిరేని, అధికారులు వారిసాయమును సంతోష పూర్వకముగా పొందుచుండెడివారే. స్వతంత్రించి నిర్భయముగా నధికారుల యభిప్రాయమునకు వ్యతిరేకముగా తమ యభిప్రాయమును తెలుపలేని లోపము మనవాగియండే విశేషముగానున్నది. దీనికి నిదర్శనముగా నొక్క సంగతిని చూపెదను.

నాదేహ మస్వస్థముగా నున్నందున రాజమహేంద్రవరములోనే జరగిన యొక తాలూకా సంఘ (Taluq Board) సభకు నేను పోలేక పోయితిని. సభ ముగిసినతరువాత కొందఱు సభ్యులు నన్ను చూడవచ్చిరి. ఏమేమి విశేషములు జరగినవని నేనడగినమీఁదట వారిలోని విద్యాధికులే యొకరు దొరగారు మమ్మడిగి మాయభిప్రాయములను గైకొన్నారా యేమేమి నిర్ధారణములుచేసిరో మాకు తెలియనిచ్చిరా యని నాకుత్తరమిచ్చెను. అట్లు జరగనిచ్చుట మీదేతప్పిదమనిపలికి నేనూరకుంటిని. ఆపయినెలలో జరగిన సభలో వారు మొట్టపెట్టిన మోబర్లీ దొరగారే యధ్యాసనాసీనులయియుండిరి. ఒక విషయమున దొరగారికిని నాకును నభిప్రాయభేదము కలిగి కొంత వివాదము నడచెను. దొరగారు తమ యభిప్రాయమును సభ్యులకు తెలుఁగులో వివరించి తెలుపవలసినదని సభలోనున్న తహశ్శీలుదార్లతో చెప్పిరి. వారట్లు చేసిన పిమ్మట దొరగారి యభిప్రాయముపైఁ గల యాక్షేపణలను తెలుఁగులో నేను సభ్యులకు తెలిపితిని. దొరగారు నేను చెప్పినదాని కుత్తరముచెప్పిరి; దానికి నేను ప్రత్యుత్తరముచెప్పితిని. ఈప్రకారముగా కొన్ని నిమిషములు నడచిన తరువాత దొరగారు తమపట్టునువిడిచి నాయభిప్రాయ ప్రకారముగానే నిర్ధార

ణముచేసిరి. అటుతరువాత సభ్యులయొక్కయు ముఖ్యముగా నాయొక్కయు నభిప్రాయమును గైకొనకుండ నొక్క నిర్ధారణమునైనను దొరగారు చేయులేదు. ఒక్క పురపారిశుద్ధ్యవిచారణసంఘ వ్యవహారములలోనే కాక తాలూకా సంఘ (Taluq Board) వ్యవహారములలోను మండల సంఘ (District Board) వ్యవహారములలోను కూడ తగినంత శ్రద్ధచేయుచునే యుండెడివాఁడను. సభాధ్యక్షుఁడుగాని యధ్యక్షప్రతినిధిగాని రానప్పుడు నేనధ్యాసనాసీనత్వము వహించుటయుఁగలదు. 1888-వ సంవత్సరము మెయినెల 29-వ తేదిని జరగిన గోదావరీ మండల సంఘ (District Board, Godavari) సభలో 15 గురు సభ్యులుండి వారిలో నిరువురు తహశ్శిలుదారులుండినను, ఆగ్రాసనాధిపత్యమునకు నన్ను నియమించిరి.

ఈసమయమునందు నేను రెండు పాఠశాలలకు కార్యనిర్వాహక సంఘ సభ్యుఁడనుగా నుండుటయేకాక యిన్నీసుపేట బాలికా పాఠశాలకు కార్య నిర్వాహకుఁడనుగా నుంటిని. బాలకుల పాఠశాలలోవలె బాలికల పాఠశాలలో బాలికలు జీతము లియ్యక పోవుటచేత దానిని భరించుట యెక్కువ కష్టముగా నుండెను. ఈపాఠశాలను నేను చందాలమూలమునను పురపారిశుద్ధ్యసంఘము వారును దొరతనమువారును వేఱువేఱుగానిచ్చు సహాయద్రవ్యము వలనను భరించుచుంటిని. ఇట్లుండఁగా 1885-వ సంవత్సరము మార్చినెల 6-వ తేదిని రాజమహేంద్రవర పురపరిపాలకాధ్యక్షుని యొద్దనుండి నాకీ క్రిందియుత్తరము వచ్చినది.—

"In their order No. 292 dated 19th February 1885 reviewing the budget of the Rajahmundry municipality for the year 1885.86, the Govt. have disallowed the payment of salary grant to your school for next year from the municipal funds and said that salary grant to Girls' Schools will, under G.O. No. 206 dated 31st January 1885, be paid in future from Provincial funds. I have therefore the honor to inform you

that no salary grants will be paid to your School from the commencement of the next official year out of the Municipal funds.' (1885-86, సంవత్సరమునకు రాజమహేంద్రపుర పరిపాలక సంఘము యొక్క యాయవ్యయ గణనపట్టికను విమర్శించుచు 1885-వ సం॥ 12-వ ఫిబ్రవరి 292-వ సంఖ్యగల తమ యుత్తరువులో దొరతనమువారు మీపాఠశాలకు నగర పారిశుద్ధ్య విచారణసంఘమువారి ధనములోనుండి జీతముల సహాయద్రవ్యమునిచ్చుటను నిషేధించి, బాలికాపాఠశాలలకు జీతముల సహాయధనము 1885-వ సం॥ జనవరు 31-వ తేది 206 సంఖ్యగల దొరతనమువారి యుత్తరువునుబట్టి యిఁకముందు రాష్ట్రీయ ధనములోనుండి యియ్యఁబడునని చెప్పియున్నారు. కాఁబట్టి పయి వ్యావహారిక సంవత్సరారంభమునుండి పుర పరిపాలకసంఘు ధనములలోనుండి మీపాఠశాలకు జీతముల సహాయద్రవ్య మియ్యఁబడదని నేను మీకు తెలియఁజేయుచున్నాను.)

ఈయుత్తరము వచ్చిన శీఘ్రకాలములోనే చెన్నపురి రాజధానీ విద్యావిచారణకర్తగారు రాజమహేంద్రవరమునకు వచ్చుట తటస్థింపఁగా, నేనాయనను కలిసికొని మాపాఠశాలవిషయమై మాటాడి యాయనచేత బలముగా మాబాలికాపాఠశాలకనుకూలముగా వ్రాయించిన మీఁదట దొరతనము వారు విశేషవిషయముగా మాపురపరిపాలక సంఘు ధనములోనుండి యథా పూర్వముగా సహాయధన మిచ్చునట్లుత్తరువుచేసిరి. నాకు మొదటినుండియు స్త్రీవిద్యయందధికాభిమానము. స్త్రీలస్థితి బాగుపడినఁగాని దేశము బాగు పడదని నానమ్మకము. ఇట్లు బాలికాపాఠశాల స్థిరపడిన పిమ్మట వారవార మును ప్రకటింపఁబడు వివేకవర్ధని తోడిపాటుగా సతీహితబోధినియను స్త్రీల కుపయోగించు మాసపత్రిక నొకదానిని మూడుసంవత్సరములు నడపి స్త్రీల నిమిత్తమయి సత్యవతీ చరిత్రము, చంద్రమతీ చరిత్రము, సత్యసంజీవని, పత్నీ హిత సూచని, దేహారోగ్య ధర్మబోధిని మొదలగు పుస్తకములను రచించి తిని. ఈసమయమునందు మాయూరి ప్రార్థన సమాజమునందు వారవారమును

జరగెడు సభలలో నేను తఱుచుగా ధర్మోపన్యాసములు చేయుచుండెడివాఁడను. 1881–90 సంవత్సరములకు నడుమను పయినిజెప్పిన పుస్తకములను గాక చమత్కార రత్నావళి, రాగమంజరి నాటకముల నింగ్లీషునుండియు రత్నావళీ మాళవికాగ్నిమిత్రనాటకములను సంస్కృతమునుండియు తెలిఁగించి, ప్రహ్లాదనాటకము దక్షిణగోగ్రహణము, సత్య హరిశ్చంద్రనాటకము అను రూపకములను, కొన్ని నాటక కథలను, ప్రహసనములను, ఆంధ్రికవుల చరిత్రమును రచించితిని. ఇవిగాక వితంతువివాహవిషయమునను, ఇతర విషయమునను, పెక్కుపన్యాసములు వ్రాసి ప్రచురించితిని; పూర్వకవిప్రణీత గ్రంథములను కొన్నిటిని సంస్కరించి ప్రకటించితిని.

ఆకాలమునందు మాపట్టణములో బాలురవిద్య యత్యధమస్థితియందుండెను. సునిర్మితములయిన సభలయొక్కపాలనముక్రిందనుండి చక్కగా నడపఁబడుచుండిన రెండు పాఠశాలలకును పోటీగా ధనార్జనాభిలాషచేతను కీర్తికాంక్షచేతను కొందఱు బుద్ధిమంతులు నీతిమతధర్మబోధన మొనర్చెదమనియు సద్విద్య గఱపెదమనియు సులభజ్ఞానదానముచే బీదల కుపకారముచేసెదమనియు పలుమిషలుపెట్టి యాస్తికపాఠశాలయనియు మహారాష్ట్రీపాఠశాలయనియు స్వదేశాభిమానిపాఠశాల యనియు పెద్ద పెద్ద పేరులుపెట్టి క్రొత్త క్రొత్త పాఠశాలలను పెట్టి మొదలుపెట్టిరి. ఇట్టి పాఠశాలలకెల్ల మొట్టమొదట దారి చూపినది నేతిబీరకాయవలె సార్థకనామము వహించిన యాస్తికపాఠశాల. ఈనూతన పాఠశాలలపోషణమునకయి నిధిలేదు, చందాలులేవు, దానధనములేదు. ఉపాధ్యాయులజీతములకు విద్యార్థులిచ్చెడు నెలజీతములే యాధారము. ఇతర సుస్థిరపాఠశాలలనుండి విద్యార్థులనుసాధ్యమైనంత యెక్కువమందిని తమపాఠశాలకాకర్షించుటకయి పన్నిన యుపాయములు విద్యార్థుల వలన తక్కువజీతములను గ్రహించుట, తోడి బాలుర నెక్కువమందిని తెచ్చినవారివలన జీతములు గైకొనకుండుట, బాలురను తగనితరగతులలోఁ జేర్చుకొనుట, మొదలైనవి. బాలురవలన గ్రహించెడివి క్రమముగాఁ గైకొనవలసిన వానిలో నర్ధాంశమునుచతుర్థాంశమును అష్టమాంశమును షోడశాంశమును మాత్రమేయుం

డినను ప్రకటితములగు లెక్కలలో నిండు మొత్తములను, గుప్తములగు లెక్కలలో నిజమైన మొత్తములను, వేసికొని, వచ్చినసొమ్ములో కార్యనిర్వాహకుని భాగము పోగా మిగిలిన దాని నుపాధ్యాయులు వంతులవరసను బంచుకొనుచుండిరి; ఉపాధ్యాయులకు ముట్టెడు మాసవేతనము లెనిమిదులును పదులును పదునైదులును మాత్రమే యయినను, ఇరువదులును ముప్పదులును నలువదులును ఏఁబదులునునైనట్టు లెక్కలలోచూపఁబడి వారివలన నా పెద్ద మొత్తములకాదానికలు గైకొనఁబడుచుండెను; ఈ పెద్ద పెద్దజీతముల నిచ్చుటకయి కార్యనిర్వాహకులు తమచేతి సొమ్మును వ్యయపెట్టుచున్నట్టు చూపి దొరతనమువారివలన సహాయ ద్రవ్యముగా విశేషవిత్తము గైకొనఁబడుచుండెను. ఇట్టి యనుచిత కార్యముల చేత నుపాధ్యాయులే నీతిమాలిన వారయినప్పుడు వారి శిష్యులైన విద్యార్థు లేమి నీతిమంతులగుదురు? ఇట్టికుతంత్ర ప్రయోగములవలన నీతినిమాత్రమే కాక విద్యను సహితము విద్యార్థులు కోలుపోవుచుండిరి. ఇవియన్నియు సర్వ జన విదితములైన బహిరంగ రహస్యములేయైనను వానిని స్థాపించుటమాత్రము దుర్ఘటము. ఈవిధమున విద్యకును నీతికిని నీళ్లు విడుచుచున్న విద్యార్థుల కంటె వారి సంరక్షకులలో నధిక సంఖ్యాకు లెక్కవవివేకులు కాకుండిరి. వారు తమ బాలురను క్రమ శిక్షగల పాఠశాలలకుఁ బంపక యెక్కడ తక్కువ జీతములు చేకొనఁబడునో యెక్కడ బాలురెక్కువ తరగతులలో చేర్చుకొనఁబడుదురో యక్కడికే తమ సంరక్ష్యులను బంపుచుండిరి. అందుచేత నప్పుడు మాపట్టణములోని విద్యయొక్కయు విద్యార్థులయొక్కయు స్థితి దుస్థితికి వచ్చి శోచనీయమైనదిగానుండెను. కాఁబట్టి విద్యాభివృద్ధిని గోరువారికిని దేశాభిమానముగలవారికిని బాలుర నీతిపరులఁగావింప కాంక్షించువారికిని విద్యమానదుస్థితిని తొలఁగించి సుస్థితిని నెలకొల్పఁబూనుట యనివార్య ధర్మమయియుండెను. అప్పటి విద్యావిషయకవిధు లిప్పటివలె కఠినములుగాక యవ్యవస్థితములై యుండినందున విగత ధార్మిక విద్యాలయములను లయము నొందించుట బుజూమార్గవర్తనులకు శక్యముకాకుండెను. అందుచేత పాఠశాలా కార్యనిర్వాహక సంఘమున కధ్యక్షులయిన మెట్కాఫు దొరగారును సంఘు

సభ్యులయిన యస్మదాదులును ఏవిధముచేతనైనను పాఠశాలలన్నిటి నొక్కటిగాఁజేర్చి యొక్క కార్యనిర్వాహక సంఘముయొక్క యధికారము క్రిందికిఁ దెచ్చి విద్యను బాగుచేయవలెనని నిశ్చయించుకొని, ప్రతిపక్ష పాఠశాలలవారు కోరిన నియమములనే యంగీకరించి, వారు చెప్పిన జీతములమీఁద వారి పాఠశాలలలోని యుపాధ్యాయులఁ దీసికొనుట కొప్పుకొని, వారి పాఠశాలాధికారియైన యేలూరి లక్ష్మీనరసింహముగారినే ప్రధానోపాధ్యాయ పదమునందు నిలిపి, పాఠశాలల నన్నిటి నొక్కటిగాఁ గలిపి యొక్క సభవారి కార్య నిర్వాహకత్వమునకు లోఁబఱుపఁ గలిగితిమి.

ఇట్లు కలుపఁబడిన యీనూతనోన్నత పాఠశాలనిమిత్తము మందిరము కట్టుటకై పట్టణమధ్యమునందొక విశాల స్థలమును బేరమాడి క్రయనిర్ణయము చేసికొనుటకు సంసిద్ధులమయి యుంటిమి. ఇటువంటి మంచిస్థలము సులభ క్రయమునకు పోవుచున్నదని తెలిసికొని, దానిని తాను సంపాదింపవలెనని నిశ్చయించుకొని, మాసీమకు తహశీల్దారుఁడుగానున్న బుద్ధిమంతుఁడు తక్షణమే యా క్షేత్ర స్వామిని తనయొద్దకు పిలిపించుకొని, ఆభూమిని తనవారి పేర వ్రాయించుకొనెను. ఆయన శక్తి సామర్థ్యాదుల నెఱిఁగిన మావారందఱును చేతఁజిక్కినస్థలము పోయినదని విచారించుచు నిరాశులయి, యటువంటి ప్రబుద్ధుని హస్తగతమైన భూమియొక్క పునరావాప్తి యసాధ్యమని భావించి, ఉత్తర కర్తవ్యమును నాకు విడిచిపెట్టి యూరకుండిరి. పోయిన భూమిని మరల రాఁబట్టుటకయి యుపాయము నాలోచించి నే నుపకర గ్రాహిగారి యొద్దకుపోయి మాటాడి యాయనచేత నొత్తుపుకలిగించి పులినోటఁ బడ్డ గోవును విడిపించితెచ్చిన ట్లాసేలను మరల పాఠశాలా కార్యనిర్వాహక సంఘమువారి యధీనమగునట్లు చేసితిని. ఇప్పుడు బోధనకళాశాలా భవనము కట్టఁబడి యున్న స్థలమిదియే.

దుర్బలశరీరుఁడనయ్యు వ్యాధిబాధితుఁడ నయ్యు నప్పుడిన్ని విధముల పాటుపడఁగలిగిన నేనిప్పుడు తొంటి జవసత్వములను గోలుపోయి కోరిక

లెప్పటివలెనే యున్నను కార్యములకు సమర్థముగాకయున్న నాప్రస్తుతావస్థను దలఁచుకోఁగా, పూర్వపు వీరేశలింగముగాక తచ్ఛాయావిగ్రహమాత్రమే నిలిచియున్నదేమో యన్నట్లు తోఁచుచున్నది. తొల్లిటి క్రియాశక్తిలో కొంతయయినను నాకీశ్వరుఁడు మరల ప్రసాదించునుగాక!

ఇన్ని విషయములలోనే నత్యంతోత్సాహముతో పని చేయుచుండిన కాలములో నాయుత్సాహమునకు భంగకరమైన వైపరీత్య మొకటి తటస్థించెను. మిత్రభావముతోనే కాక గురుభావముతోనేను చెప్పినదాని నెల్ల శిరసావహించి చేయుచు, నాకు కుడిభుజమయి యుండి నేను పూనిన సమస్త సత్కార్యములలోను తోడుపడుచు, స్వభావ దుర్బలుఁడనైన నన్ను శ్రమ పడకుండ సదాకంటిని రెప్పవలెఁ గాచుచు, వాగ్దానములుచేసినవారును ప్రతిజ్ఞలు పలికినవారును అందఱును విడిచినను తానుమాత్రము నన్ను విడువకుండిన బసవరాజు గవర్రాజు గా రాకస్మికముగా 1888-వ సంవత్సరము జూలయినెల 16-వతేదిని లోకాంతర గతులయిరి. అటువంటి సుగుణనిధియైన మిత్రరత్నము యొక్క మరణముతో నాకావఱకున్న కార్యోత్సాహము సగము తగ్గిపోయినది. సదారోగ పీడితుఁడనగుచుండిన నేను చిరకాలము జీవింపననియు, నేను పూనిన మహాకార్యమును నాయనంతరమునం దాయన ధైర్యోత్సాహములతో నిర్వహించుననియు, నేను దృఢముగా నమ్మియుంటిని. అట్టి నాయాశయకాలవినాశము నొందఁగా నేను విరక్తుఁడనయి, పురపరిపాలక సంఘములోను స్థానికనిధి సంఘములలోను నాసభ్యత్వములకు పరిత్యాగ పత్రికలను బంపి తదధ్యక్షులు నన్ను విడువ నొల్లకున్నను వలదని యాపనులనెల్ల నొక్కమాఱుగా మానుకొంటిని. గవర్రాజుగారు తనమరణమునకు నాలుగయిదు మాసములకు ముందొకనాఁడు నాయొద్దకువచ్చి నాజీవచరిత్రమును వ్రాయఁటకయి సాధనముల నిమ్మని నన్నడిగెను; నేనాయనను నిరుత్సాహపఱిచి యిప్పుడా ప్రయత్నమును మాని నామరణానంతరమున నేమయిన వ్రాయఁదగియుండిన చో వ్రాయవచ్చునని చెప్పితిని. ఈసంభాషణము జరగిన కొన్ని మాసములలోనే

నాజీవచరిత్రమును వ్రాయసెంచిన మిత్రుని జీవచరిత్రమును నేనే యాయన స్మృతిని శాశ్వతపఱుచుటకయి చేయఁబడిన పురమహాజనుల సభలో వ్రాసి చదువవలసినవాఁడనైతిని. నేను వ్రాసిన సంక్షేప చరిత్రమువలన నీమహాపురుషునిగుణసంపదకొంతవఱకు తేటపడవచ్చును.ఈయనస్మృతి స్థిరీకరణార్థమయి దాదాపుగా మున్నూఱురూపాయలు చందాలు వేయఁబడినవి; వేసినవారిలో కొందఱు తక్కు మిగిలిన వారందఱును తాము వేసిన చందాలను సంతోష పూర్వకముగా నిచ్చిరి. వచ్చిన సొమ్ముతో నాది కొంతచేర్చి మున్నూట యేబదిరూపాయలకు నిజరూపపరిమాణముగల చిత్రాకృతిని వ్రాయించి రాజ మహేంద్రపురమందిరమునందుఁ బెట్టించితిని. ఎవరివలన మదుద్దిష్ట కార్యనిరంతర వ్యాప్తియు లోకోపకారమును కలుగునని నేనాశపడియుంటినో యట్టి వారిలో నకాలమరణము నొందుట కీయన ప్రథములు ; ఈయనయనంతరము నాతరువాత నిరంతరాయముగా నత్యంతోత్సాహముతో లోకోపకారకార్యమును నడుపుదురని నేను ప్రతీక్షించిన రెండవవారయిన సత్తిరాజు మృత్యుంజయరావుగారును వీరివలెనే యకాలమరణమునొంది నాయాశకు భంగము కలిగించిరి; ఆరంభింపఁబడిన సత్కార్యము నవిచ్ఛిన్నముగా జరపి లోకమునకు మేలు చేయుదురని నేనాశపడిన,కడపటివారయిన దేశిరాజు పెద బాపయ్య గారును పయి యిరువురివలెనే యకాలమృత్యుదేవతవాతం బడిరి. వీరు మువ్వురును పట్టపరీక్షాసిద్ధులు; దేశాభిమాన మాననీయులు; సత్కార్యానుష్ఠాన దీక్షాపరులు ; స్వార్థపరిత్యాగులు ; పరోపకారరతులు ; తాము సత్యము లని నమ్మినవాని నాచరణమునకుఁ దెచ్చుటియం దుత్సాహమును ధైర్య సాహసములును కలిగిన కార్యశూరులు. వీరు మువ్వురును యౌవనమధ్యమున స్వకృత్యాచరణారంభదశలోనే స్వర్గస్థులయిరి. ఈలోకములో మంచిపదార్థములు చిరకాలముండవు కాఁబోలును! ఆహా! ఈశ్వరేచ్ఛా విచిత్ర ప్రభావముల నెవ్వరు గ్రహింపఁగలరు!

ప్రకటనలు.

ప్రకటన నియమములు.

1. మాకు 2800 మంది చందాదారులు కలరు. ప్రతిగ్రంథముయొక్క 4000 ప్రతులు అచ్చువేయించుచున్నాము. మాగ్రంథములు స్త్రీలు, పురుషులు చదువుదురు. మాపుస్తకములు కొన్ని యూనివర్సిటీ పరీక్షలకు నియమించియున్నారు. కొన్ని పాఠశాలలలో పఠనీయములుగా ఏర్పరచి చదివించుచున్నారు. ఈగ్రంథమాలకుగల వ్యాపకము మరి యేగ్రంథమునకును, ఏగ్రంథమాలకును లేదు. కావున దీనియందు ప్రకటనలు వేయువారికి అత్యంతలాభకారియని మేము వేరుగ వ్రాయనక్కరలేదు.

2. ప్రతిగ్రంథముయొక్క చివర కొన్ని ప్రకటనలువేయుదుము. ఈ ప్రకటనలు కేవలము భాషావిషయకములు మాత్రమే అయియుండును. మందులు మొదలగునవి మేము ప్రకటించము. ఆంధ్రభాషలోని స్మృతులు, కావ్యములు, నాటకములు, నవలలు, ప్రహసనములు, దేశచరిత్రములు, వారపత్రికలు, పక్షపత్రికలు, మాసపత్రికలు మొదలగు వానినిగురించి ఏమి తెలిసికోవలసివచ్చినను, ఒక్కచోట చప్పున గనుపడునటుల చేయఁదలచినారము. కావున గ్రంథకర్తలు, ప్రతికాధిపతులు తమ తమ గ్రంథములను, పత్రికలను, ఇందు ప్రకటించి ఎక్కువలాభమును బడయుదురని నమ్మచున్నాము.

3. మాప్రకటనముల తమ పత్రికలో వేయు ప్రతికాధిపతుల ప్రకటనలు మాపుస్తకముల చివరనుచితముగా వేయఁగలవారము.

4. ఇతరులు ఒకసారి ఒకపుట ప్రకటనవేయుటకు రు. 10-0-0 లు ఈయవలెను. అరపుటకు రు. 6-0-0 లు. ఒక్కసారి నాలుగుపుటలు వేయువారికి రేటు తగ్గించబడును. అరపుటకన్న తక్కువ ప్రకటన తీసికొనబడదు.

5. మాకు ప్రతిదినము క్రొత్తక్రొత్త చందాదారులు వచ్చుచున్నందును, మాగ్రంథములు ఆంధ్రభాషలో శాశ్వతముగ నుండునవి గనుకను ఇందొకసారి ప్రకటన వచ్చినయెడల అది భాషలో శాశ్వతముగ నుండును. వారపత్రికల, మాసపత్రికలవలె అప్పుడు మాత్రము చదివి ఆవలఁ బారవేయునట్టివి మాగ్రంథములుకావు. గనుక వీనియందు ప్రకటన వేయువారికి మిక్కిలి లాభముండు నని చెప్పవచ్చును.

మేనేజరు - విజ్ఞానచంద్రిక,
చింతాద్రిపేట, మదరాసు.

విజ్ఞానచంద్రికా బుక్కడిపో.

మా చందాదారులలో ననేకులును, చందాదారులు కానివారలలో నెక్కుమందియు తమకే గ్రంథము కావలసినను మాగ్రంథములతో పాటు పంపవలసినదిగా గోరుచు ఉత్తరములు వ్రాయుచున్నారు. మావద్ద 'లేవు' 'లేవు' అని వ్రాయుటకు విసుగుగానున్నది. కాబట్టి ఆంధ్రభాషా సేవకు సమకట్టిన మావిధి మేము నెరవేర్పవలెననియెంచి యితర గ్రంథము లేవయినను మేము పంపుటకు పూనుకొని "విజ్ఞాన చంద్రికా బుక్కడిపో" యను పేరుతో నొక పుస్తకాలయమును, విజ్ఞానచంద్రికా గ్రంథమాలకు ఉపాంగముగా స్థాపించినాము. సంస్కృతములోని స్మృతులు, పురాణములు, నాటకములు, కావ్యములు, ఆంధ్రములోని ప్రబంధములు, నాటకములు, నవలలు, వచనకావ్యములు చరిత్రలు మున్నగు ఎట్టి గ్రంథము కావలసినను మాకు వ్రాయునెడల మేము సప్లయి చేయుదుము. మంచి పుస్తకములు నిజమైన వెలలకే ఇయ్యబడును. గ్రంథములపేర్లు, చిరునామాలు పూర్తిగా విశదముగా తెలియులాగున వ్రాయవలెను. ఉత్తరములు ఇంగ్లీషున గాని తెలుగులోగాని వ్రాయవచ్చును.

చింతాద్రిపేట, మద్రాసు. } ఆ. లక్ష్మీపతి, బి.ఎ., ఎం.బి., సి.ఎం.,
మేనేజరు.

1911 సంవత్సరం

విజ్ఞానచంద్రికాపరిషత్.

పఠనీయగ్రంథములు.

		వెల.
1.	గజేంద్రమోక్షము (బమ్మెరపోతరాజకృత భాగవతములోనిది) ప్రతిపద టీకా తాత్పర్యములతో అచ్చువేయఁబడినది.	060
2.	హిందూమహాయుగము, ఇది హిందూదేశచరిత్రయొక్క ప్రథమభాగము. ఇందు మన పూర్వుల నిజమైన చరిత్ర వీరరసపూరితముగ వర్ణింపఁబడినది.	100
3.	ఈశ్వరచంద్ర విద్యాసాగరునిజీవితము.	080
4.	పదార్థవిజ్ఞానశాస్త్రము (Physics)	150
5.	కలరా. (Cholera)	060

☞ ఈ గ్రంథములు కావలసినను, పరిషత్ విషయమయి ఏమి తెలిసికొనవలసినను మాకు వ్రాసికొనవలెను. మొట్ట మొదట ప్రకటించిన నోటీసులో రాజశేఖర చరిత్రనుగూడ నియమించియుంటిమి. కాని గ్రంథములు లేనందున దానిని పరీక్షా గ్రంథములలోనుండి తీసివేసినాము. అచ్చు అయిన దర ఖాస్తుఫారములు గలవు. వలయువారికి పంపబడును.

సెక్రెటరీ - విజ్ఞానచంద్రికా పరిషత్,

చింతాద్రిపేట, మద్రాసు

హిందూసుందరి.

ఇది ప్రత్యేకము స్త్రీలకొఱకు ప్రచురింపఁబడు మాస పత్రిక. విదుషీమణియగు శ్రీమతి మొసలిగంటి రావూబా యమ్మగారు దీనికి సంపాదకురాలు. ఇందు పాతివ్రత్యము, దైవ భక్తి గృహిణీధర్మములు, శిశుపోషణము, గృహనిర్వాహక విధులు మొదలయిన స్త్రీల కత్యంతోపయుక్తములగు విష యములు పండితులగు నారీమణులచే వ్రాయఁబడుచుండును. పురాణకథలు, నవీనచరిత్రలు, ప్రహసనములు, పద్యములు, ఉపన్యాసములు, సాధ్వీమణుల జీవితములు ఇందు విశేషముగ నుండును. కుట్టుపనులు నేర్చుకొనువిధము, పూలచెట్లు పెంచు రీతి, ఉపాధ్యాయుఁడక్కరలేకుండ విషయము బోధపడునంత సరసముగా బొమ్మలతో వ్రాయఁబడును. మంగళహారతులు, కీర్త నలు, పాటలు మొదలగునవి యుండును. ఈవిషయ మావిష య మనఁగేల అతివలకత్యంతావశ్యకములగు పలువిషయము లిం దుండును. చదువనేర్చిన ప్రతి స్త్రీయొక్కచేత నుండఁదగినది.

☞ ఈకార్యాలయమునందు స్త్రీలవశ్యముగా పఠించ వలసిన అనేకగ్రంథములు సరసమైన వెలకు దొఱకును.

చిరునామా :—

S. SITARAMIAH Esq,
Kanteru, Krishna Dt.

స. శీతారామయ్యగారు
కంతేరుపోస్టు, కృష్ణాజిల్లా.

ఆంధ్రపత్రిక.

మంచికాగితము ! పెద్దయాకృతి !!

చక్కని అచ్చు !!! బహుచవుక !!!!

ఈ పత్రిక బొంబాయినుండి వెలువడుచున్నది. సకల దేశసమాచారములతోను, చిత్రపటములతోఁగూడిన దేశభక్తుల చరిత్రతోను నిండి చదువుటకు మహాయోగ్యముగానుండును. ఈపత్రిక నన్ని యాంధ్రపత్రికలకంటె చవుకయయి నన్నిటికంటెను పత్రబాహుళ్యమునందేగాక విషయబాహుళ్యమునందును సాటిలేనిదై, ఒకసారి చదివినవారి నెల్లప్పుడు నాకర్షించుచు ప్రతివారము తప్పక వెలువడుచు పెక్కండ్రు మహాపురుషుల మన్ననలను బొందుచున్నది. ప్రతి యాంధ్రుడు నాంధ్రపత్రికను తప్పక చదివి తీరవలయును.

చందా సం॥ ఁ-కి రూ. 2 2 0 లు మాత్రమే.

చిరునామా :—మేనేజరు, ఆంధ్రపత్రిక

ఫోర్టు, బొంబాయి.

బాపాభిమానులారా!

ఇప్పుడు సంపుటములుగా ముద్రింపఁబడియున్న రావుబహా దూరు కందుకూరి-వీరేశలింగము పంతులుగారి పుస్తకములు పది సంపుటములును విక్రయమునకు సిద్ధముగానున్నవి. 26 పౌసుల గ్లేజుకాగితముమీఁద ముద్రింపఁబడి కాలికోగుడ్డతో నిండుగా బైండుచేయఁబడిన సంపుటములు ప్రత్యేకముగా నీక్రింది వెలలకు దొరకును.

			రు.	అ.
1	సంపుటము.	ప్రహసనములు.	2	8
2	,,	నాటకములు.	2	8
3	,,	భాషాంతరీకృతనాటకములు.	3	0
4	,,	వచనప్రబంధములు, పద్యకావ్యములు.	3	0
5	,,	స్త్రీలకుపయోగించు కథలు.	3	0
6	,,	స్త్రీలకుపయోగించు పుస్తకములు.	3	0
7	,,	ఉపన్యాసములు.	2	0
8	,,	ఉపన్యాసములు, జీవనచరిత్రములు.	3	0
9	,,	సాహిత్యప్రకృతిశాస్త్రగ్రంథములు.	3	0
10	,,	కవిచరిత్రములు.	3	8

అంచెకూలి కొనువారే పెట్టుకొనవలయును. ఈసంపుటములపై గిల్టక్షరములు వేయబడియున్నవి. సంపుటములన్నియు మొత్తముగాఁ గొనువారికి సంపుటములు పదియు నిరువది (రు. 20-0-0) రూపాయలకే యియ్యఁబడును. విడిపుస్తకములుకూడ దొరకును. వలయువారు రావుబహదూరు కందుకూరి-వీరేశలింగము పంతులుగారు రాజమహేంద్రవరము అని వ్రాసికొనవలయును.

సావిత్రి.

హిందూదేశ స్త్రీలకు మహోపయోగమగునట్లుగా కాకినాడయందు శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబగారిచే ప్రకటింపబడుచున్న మాసపత్రిక. ఇందుదేశాభివృద్ధికొఱకుఁ బాటుపడు విద్వాంసుల జీవితములు, పటములు, పాతివ్రత్యము, సతీధర్మములు, గృహనిర్వాహకత్వము, శిశుపోషణము, చరిత్రాత్మకమైన స్త్రీలజీవితములు, పద్యగ్రంథములు, పరిహాసములు, ఉపన్యాసములు, పాటలు మున్నగు పలువిషయము లిందుఁ బ్రచురింపఁబడుచుండును. విద్వాధికులగు స్త్రీలు, పురుషులుగూడి నీపత్రిక కుపవిలేఖకులుగనున్నారు. విద్య నేర్చుకొనుచున్న చిన్న బాలికలకును, విద్వాంసులగు స్త్రీలకును తగినయెల్లరకు, నుపయోగించువిషయము లిందనేకములుండును. దీనిని ప్రతివారు చదువగోరి స్వల్పమగుచందా యేర్పరుపఁబడినది.

సంవత్సరమునకు పోస్టుఖర్చులతో రు. 1-0-0 మాత్రమే

ఆంధ్రకేసరి.

ఇది ప్రగమనశీలమైన యొకవార పత్రిక.

జనోపయోగకరములగు సంగతులు నిర్భయముగ బోధించును. ఆందలి వ్యాసముల లోకోపయోగశీలతయు, భాషారమ్యతయు ప్రశంసనీయములు. భాషాభివృద్ధియు దేశాభివృద్ధియుగోరువారు ఈసత్రిక తప్పక చదువవలయును

సంవత్సరమునకు చందా అంచెకూలితో రు. 3-0-0

యస్. గున్నేశ్వరరావు బ్రదర్స్, రాజమండ్రి.

దేశమాత.

ఇది యొక వారపత్రిక. సంవత్సరమునకు చందా మూడురూపాయలు. బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు యీ పత్రికకు అధిపతి. ఇందు విదేశ వృత్తాంతములు, స్వదేశవార్తలు, చిత్రకథలు, హాస్యములు, ప్రకృతి శాస్త్రవిషయములు మొదలగునవి ప్రకటింపబడుచుండును. కావలసినవారు రాజమహేంద్రవరము పత్రికాధిపతిగారికి వ్రాసికొనవలయును.

మనోరమ.

ఇది బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే బ్రచురింపఁబడు తెలుగు మాసపత్రిక. ఇందు వినోదములు దేశమునకు మతమునకు మహోపకారము చేసి కీర్తిశేషులయిన మహాపురుషుల జీవనచరిత్రలు సృష్టియందలి వైచిత్ర్యములను దెలియ జేయు మహాద్భుతములు, రసవంతములై మృదుపదసంయుక్తములై యొప్పునాటకములు నూతనకల్పనలతో నిండియుండి చదివిన కొలఁది చవులుగొల్పు చక్కనికథలు, చిత్రకల్పనలతో రచియించిన చిత్రవచన కావ్యములు (Novels) బ్రచురింపఁబడు చుండును. ఈమాసపత్రికను జదివిన వారందఱు దీనిని భాషాప్రౌఢిమగల పత్రికలలో నొకటియనియుఁ బండితులకుఁ బామరులకు స్త్రీలకు బాలురకు నత్యంతోపయుక్త మనియు నీతిదాయకమనియుఁ దలంపకపోరు. చందా సంవత్సరమునకు మూడు రూపాయలు, వలయువారు "మనోరమ పత్రికాధిపతిగారికి రాజమండ్రి" యని బ్రాసిన బడయగలరు.

ప్రచండపాండవము.

చదువఁదగినది! లేక బ్రదర్శింపఁదగినది!!

కర్ణపర్వము.

ఇది 'విమలాదేవి' గ్రంథకర్తలగు మహారాజశ్రీ బాలకవి, భోగరాజు నారాయణమూర్తిగారిచే రచింపఁబడిన మనోహరమైన యొక నాటకము. ఇందలి బ్రతిపద్యమును వీరరసస్ఫురితమై చదువరుల కత్యుత్సాహమును గలిగించును. శైలి మృదుమధుర శోభితమై దనరారుచుండును. కర్ణుని వీరాలాపములును, కర్ణాశ్వద్ధామల వివాదమును వర్ణనాతీతములు. ధర్మజ కృష్ణార్జునుల సంభాషణము యుక్తియుక్తమై కడుంగడు నాశ్చర్యమును గలిగించును. ఆయాఘట్టములను జదువునపుడు చదువరులకు మైమరపు గల్గించును. బాలురు సైతము బ్రదర్శింపవచ్చును. దీనివెల 0–8–0 లు మాత్రమే. ఆరు పుస్తకములఁ గొనువారి కొక గ్రంథము బహుమానము. వలయువారు, గ్రంథకర్త గారికి బరంపురము బ్రాసికొనవలెను.

ఈశ్వరవాదిని.

సంవత్సరపుచందా రూపాయన్నర మాత్రమే.

ఇయ్యది సంఘమత సంస్కరణైక వ్యాసములును, మహాపురుషుల జీవిత
ములును, ధర్మోపదేశములును, నీతివచనములును కలిగి మహావాక్యావళులతో
నొప్పుచు చెన్నపట్టణమునుండి వెలువడు యాంధ్రమానపత్రిక.

మ-రా-రా-శ్రీ, దుగ్గిరాల- వి. సూర్యప్రకాశరావుపంతులుగారు, బి. ఏ.
" గోటేటి - కనకరాజుపంతులుగారు, బి. ఏ., బి. యల్.
" రా - వెంకటశివుడుపంతులుగారు, బి. ఏ., యల్. టీ.
" తేకుమళ్ల - రాజగోపాలరావుపంతులుగారు, బి. ఏ.
" చిలుకూరి-వీరభద్రరావుపంతులుగారు, మున్నగుప్రసిద్ధయాం
ధ్రలేఖకులచే నిందలి వ్యాసములు వ్రాయబడుచుండును. ఉదారయధ్యాత్మిక
విశ్వజనీనధర్మమును లోకమున వ్యాపింపఁజేసి పరమేశ్వరుని పితృత్వమును,
మానవకోటియొక్క భ్రాతృత్వమును ఆంధ్రదేశమున నెలకొల్పప్రయత్నిం
చు పత్రిక యిది యొక్కటియే గావున సత్యమతాన్వేషణుల యొక్కయు.
సదాచారప్రతిష్ఠాపనా కాంక్షలులయొక్కయు, యాదరణమునునమ్మి పరమేశ్వ
రునిపై భారమునువైచి మేమీపనికి బూనితిమి. గావున దేశాభిమానులెల్లరును
మాపత్రికను పోషింతురని నమ్మచున్నాము.

ఉత్తరప్రత్యుత్తరములును, వ్యాసములును, పత్రికలును, విమర్శనమునకు
నంపబడుగ్రంథముల నీక్రింది విలాసమునకే పంపబడవలయును. అగ్రణా తపా
లచీటి నంపువారికి మాదిరిపత్రిక నుచితముగా పంపబడును.

ఇట్లు,

నెం. 8 అగ్బరుసాహెబు వీధి, ట్రిప్లికేన్. చెన్నపట్టణము.

☞ ఇ - సుబ్బకృష్ణయ్య్, 'ఈశ్వరవాదిని' పత్రికాధిపతి.

పత్రిక ! | చౌకపత్రిక ! ! | మంచిపత్రిక ! ! !

వసుంధర

చందా రు 1-4-0 | వి. పి. గా 1-6-0 | 2గ్రంథములుచితము.

చందాదార్లుగ జేరువారికి

రు 1-4-0 విలుగల గ్రంథము లుచితము !

ఇది మచిలీపట్నమునుంచి క్రమముగా పటములతోను ఉపయోగకర ములగు సంగతులతోను ప్రచురింపబడు పత్రిక !

ఇందుచిత్రకథలు, ప్రజలపత్రిమున వ్యాసములు, వినోదములు, విపరీత ములు, హైకోర్టుతీర్పులు, బజారుధరలు, వృత్తాంతములు. వ్యవసాయ, వర్తక, కృషి, కర్మవిద్యలనుగురించి అనుభవనీయులు వ్రాసిన వ్యాసములు, ప్రశ్నలు సమస్యలు, చిక్కు-ప్రశ్నలు, చిన్ననవలలు, ప్రహసనములు, పార్లమెంటు చర్చలు, గ్రామఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, వర్తకులకు, విద్యార్థులకు, వుపయోగించుచట్టములు, విధులు, యింకనానేక విషయములు తేట తెలుగు మాటలతో ప్రచురింపబడును. ఈపత్రికయొక్క యుపయోగమును కనిపెట్టి యనేకజమిందార్లు, ధనవంతులు పోషకులైరి. ఇందు మహాపురుషులు, గుళ్లు గోపురములు, కోటలు, నదీప్రవాహములు మున్నగు చిత్రపటములుకూడ ప్రచురింపబడును.

మిక్కిలి యుపయోగకరమగు పత్రికయని యనేకప్రముఖులు, పత్రి కలు వాక్రుచ్చియున్నారు.

మాపత్రికకు చందాదార్లుగా జేరు ప్రతివారికిని యీక్రింది గ్రంథములు బహుమతిగా పంపుటకు తీర్మానించితిమి.

1. సుజ్ఞానోదయము :—నాటకము. 1-కి రు 0-8-0
2. పంచాంగము :—28 సం॥ రములకు. 1-కి రు 0-1-0
3. సీతావసంతము :—16 ప్రకరణముల నవల 1-కి రు 0-12-0

ఈమూడును పోస్టుఖర్చులు మేముభరించిపత్రిక సం॥ రము పంపుపద్ధతిని రు 1-6-0లకు వి.పి.గా పంపెదము. లేదా రు 1-4-0 మనిఆర్డరుచేయవచ్చును.

చిరునామా :—

మేనేజరు, వసుంధరపత్రిక మచిలీపట్టణము.

శ శి లే ఖ.

16 సం॥ లనుండి వారమునకు రెండుసార్లు వంతున ముద్రింపబడు చుండు యీ తెనుగు వార్తాపత్రిక ౧౯౧౦ సం॥ అగస్టునుండి దినదినము, వార మునకు ముమ్మారు ప్రచురింపబడుచున్నది. చందావివరము.

దినపత్రికకు.

పోషకులకు సం॥ నకు	...	...	రు.	25_0_0.

చందాదారులకు.

సం॥ నకు పోస్టేజి సహా	...	...	రు.	14_0_0.
ఆరునెలలకు	...	...	రు.	7_0_0.
మూడునెలలకు	...	...	రు.	3_8_0.
ఒకనెలకు	...	...	రు.	1_4_0.

వారమునకు ముమ్మారు పత్రిక చందా.

సం॥ నకు	...	...	రు.	7_0_0.
6 నెలలకు	...	...	రు.	3_8_0.
3 నెలలకు	...	...	రు.	2_0_0.

ఇంతకుతక్కువ కాలమునకు చందా పుచ్చుకొనంబడదు. దీనిలో ఇండి యావిషయమై ఇంగ్లాండు పార్లమెంటులో జరుగు చర్యలు, కాంగ్రెస్, ప్రొవిన్షల్, జిల్లా, కన్సిలరేసులు, వైస్రాయి, గవర్నరుచేయు ఉప న్యాసములు, గొప్పవారి జీవితములు, కోర్టులలో విచారింపబడుచుండు సివిల్ క్రిమినల్ దావాల తీర్పులు, యుద్ధములు మొదలగు విశేషములు జరిగినపుడు తత్సంబంధములగు టెలిగ్రాములు జాబులు, దూది, బంగారము వెండి గవర న్మెంటు పత్రములు బాంకిషేర్లు మొదలగువాని ధరలు, నీతిమత విద్యావిషయ ములతో సంబంధించిన ఉపన్యాసములు, కాసన నిర్మాణసభలో జరుగు చర్చలు ప్రశ్నోత్తరములు వ్రాయబడు చుండును. దీని జదివిచూచినచో ఇట్టి తెనుగు పత్రిక యింకొకటిలేదని సారసజ్ఞులకు విశదమగును.

ఇట్లు

గట్టుపల్లి - శేషాచార్యులు,
శశిలేఖ ఆఫీసు, జార్జిటవున్, మదార్సు.

ప్రతులుతక్కు.న. త్వరపడుఁడు.

శ్రీ క లా భి లా ష క కా వ్య మా లి క.

ఇందు, భాషాభివృద్ధికి సాధనములగు కావ్యనాటకాదులు, నిఘంటు వ్యాకరణాదులు, శాస్త్రచరిత్రాదులు, ప్రకటితములగును.

ఇందలి పుస్తకములన్నియుం గొననొప్పుకొనువారు శాశ్వతపు చందా దారులు. పుస్తకములు పంపినపుడు వెలయిచ్చి పుచ్చుకొనుటయెకాని, ముందే చందా యియ్యనక్కఱలేదు. ప్రవేశరుసుము రు 0-4-0 ఇది దర ఖాస్తుతో పంపవలెను.

క్రొనుసైజు గ్రంథములు, అంచెకూలిగాక, ౧౦౦ పుటలకు 0-4-0 చొప్పునను, డెమీసైజువి ౧౦౦ పుటలకు 0-6-0 చొప్పునను, చందాదారుల కిచ్చెదము.

రు ౧౦౦ లకు తక్కువకాని ధనసాహాయ్యముచేయువారు నిత్యపోషకులు. రు ౫౦ లకు తక్కువకాని ధనసాహాయ్యముచేయువారు నిత్య సహాయకులు. వారికి మాకావ్యమాలికా పుస్తకములన్నియు నిచ్చుచు, వారిపేర్లు ప్రతిపుస్తకమందును ప్రచురపరుతుము.

బహుమానములు

౧౫౦ గురు చందాదారులను చేర్చువారికి మాకావ్యమాలికా పుస్తకములన్నియును, ర౫గురిని చేర్చినవారికి కోరిన పుస్తకమొకటియును, బహుమానముగా ఇచ్చెదము.

అచ్చుపడినపుస్తకములు.

అంచెకూలిగాక.	పైవారికి.	చందాదారులకు.
తెలుఁగుసంధ్యావందనము.	0-2-0.	0-1-6.
మానవవిధి. (సంవాదము.)	0-0-6.	0-0-3.
కన్యకాంబికావిజయము. (నాటకము.)	0-8-0.	0-6-0.
బిల్హణీయము. (నాటకము.)	0-8-0.	0-6-0.
పారిజాతాపహరణము. (నాటకము.)	0-8-0.	0-6-0.

విశాఖపట్టణము,
1910 సం॥

మాకేపల్లి రామచంద్రశాస్త్రి,
శ్రీకలాభిలాషకసమాజాధిపతి.

ఆంధ్ర వచనభాగవతము

శ్రీమన్నారాయణాంశ సంభూతుఁడైన వేదవ్యాసమహాముని సం
స్కృతభాషను రచించిన శ్రీమద్భాగవతమును బమ్మెరపోతనామాత్యుఁడు
గద్యపద్యాత్మకముగా రచియించుట లోకప్రసిద్ధంబుగదా. అయ్యది పద్య
బహుళము గావున నందఱకును దానియర్థము గోచరింపకుండుటవలనను,
మూలముకంటెఁ గొన్ని విషయము లధికముగాఁ జేర్పఁబడి యుండుటవలనను
సులభశైలిని దెనుఁగున వచనకావ్యముగ సంస్కృతానుసారముగా రచియింపఁ
జేసి ముద్రించి ప్రచురించుట యీకాలమున నవశ్యమని తలఁచి శ్రీకాళహస్తి
లోనుండు బ్రహ్మశ్రీ, శతఘంటము వేంకటరంగశాస్త్రులుగారిచే మూలము
నకుఁ గొంచెమేనియు భేదము లేకుండ సులభశైలిని వచనముగాఁ దెనిఁగింపఁ
జేసి ముద్రించి ప్రచురింపఁ బూనితిమి.

నవమస్కంధమువఱకు రెండుసంపుటములుగను, దశమైకాదశద్వాదశ
స్కంధము లొక్కసంపుటముగను మూడుసంపుటములుగా 1911 సంవత్సరము
జనవరి, మే, సెప్టంబరు నెలలకడపట మూడుపర్యాయములుగాఁ బ్రకటిం
చెదము. డెమ్మి 8 పుటలసైజున మేలైన కాగితములమీఁద మంచి యక్షర
ములతో ముద్రించి దృఢమగు కాలికోబైండు కట్టించి చందాదారులు మున్న
గువారికిఁ బంపుదుము.

చందానిబంధనలు.

పోషకులకు ... ... రు. 12-0-0

చందాదారులకు ... ... ,, 6-0-0

1910 సంవత్సరం డిశంబరులోపల మూల్యమంతయుఁ బంపువారు పోస్టేజి
ప్రత్యేక మియ్యనక్కఱలేదు. పుస్తకమంతయు ముద్రించినపిమ్మట వెల
సుమారు రు 7-8-0 కాఁగలదు.

నూతనముగ ముద్రింపఁబడ్డ గ్రంథములు.

రంగనాథరామాయణము.—వ్రాతప్రతులను ముద్రితప్రతులనుజూచి
బ్రహ్మశ్రీ, వైఖరి. సుందరరామయ్యగారు పరిష్కరించియున్నారు. బ్రహ్మశ్రీ

నాగపూడి. కుప్పుస్వామయ్య, బి. ఏ. గారిపీఠిక యిందుగలదు. చక్కనిప్రతి రు. 2-8-0.

రాఘవపాండవీయము.—ఇది టీకాదులతో అనేకములగు ప్రతుల జూచి ముద్రింపఁబడ్డది. బ్రహ్మశ్రీ, శతఘంటము. వేంకటరంగశాస్త్రిగారి పీఠిక యిందున్నది. ప్రతి 1-కి రు. 1-8-0.

కళాపూర్ణోదయము.—మంచికాగితములనిండ తప్పులసవరించి పెద్ద అక్షరములతో ముద్రించినారము. రాజశ్రీ, కట్టమంచి. రామలింగారెడ్డి, ఎం.ఏ. గారు విపులమగు పీఠికను వ్రాయుచున్నారు. 1-కి రు. 1-8-0.

వసుచరిత్రము.—అనేక ప్రాఁత ప్రతులఁజూచి చక్కగ బ్రహ్మశ్రీ శొంఠి. భద్రాద్రిరామశాస్త్రిగారు పరిష్కరించిరి. 1-కి రు. 2-8-0. శ్రేష్ఠమగు (అనగా పెదరైట్లు) కాకితము ప్రతి 1-కి రు. 4-0-0.

అప్పకవీయము.—తప్పులులేకుండ మంచికాగితములనిండ చక్కగ ప్రకటించినారము. 1-కి రు. 1-6-0.

రామకర్ణామృత—ఆంధ్రపద్య తాత్పర్యసహితము, చక్కనికూర్పు 1-కి రు. 1-4-0

భగవద్గీతలు.—ప్రతిపద టీకాతాత్పర్య విశేషార్థ సహితము, మేలు కాకితములు, చక్కనికూర్పు. 1-కి రు. 1-8-0.

వేమనపద్యములు, చక్కని కూర్పు.	...	...	1-కి 0-4-0.
రుక్మిణీకల్యాణము, సటీక.	,,	...	...	1-కి 0-6-0.
సుమతిశతకము,	,,	,,	...	...	1-కి 0-2-0.

ఇవి మొదలుగాగల సంస్కృతాంధ్రగ్రంథములు అనేకములు మాయొద్ద నున్నవి. గోరినచో కొత్త క్యాటలాగుల పంపుదుము. మా ముద్రాక్షరశాల యందితరుల అచ్చుపనులను అతివేగముగ సులువైన చార్జీలకు చేసియిచ్చెదము.

వావిళ్ల - రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

323, తండియార్‌పేట

బ్రాంచీ.—రాజమండ్రి. 192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

ఆయుర్వేదమార్తాండ, భిషఙ్మణి
పండిత డి. గోపాలాచార్లువారిచే ఆంధ్రీకరింపబడిన ఆయుర్వేద గ్రంథములు

మాధవనిదానము.

(అనేక వ్యాఖ్యాతల యభిప్రాయములతోడను, చరకసుశ్రుతవాగ్భటాదుల మతములతోడను వ్రాయబడినది.)

1. వైద్యుల సహాయములేకయే సులభముగ వ్యాధులను గుర్తించునటుల చేయుటయందు దీనినిమించిన గ్రంథమింకొకటి లేదు.

2. జ్వరము, అతిసారము, పాండు, నంజు, మొదలగు 100 ప్రధాన వ్యాధులయొక్కయు, వాని అంతర్భూతములగు 1000 రోగములయొక్కయు పుట్టుటకు కారణములను, అవి రాబోవు లక్షణములను, వాని నిజస్వరూపములను, విశేషముగ వ్యాపించు రీతులను, వానిసంఖ్యాభేదములను, సాధ్యాసాధ్య లక్షణములను, వ్యాధులు కుదరవనుటకు సూచించెడు ఉపద్రవములను, ఇట్టియనేక విషయములనన్నింటిని ఈగ్రంథము విపులముగ సూచించుచున్నది. ఈ గ్రంథము సంస్కృతమున గల మధుకోశ, ఆతంకదర్పణము, పంజిక, మొదలగు వ్యాఖ్యానముల ననుసరించియు భాషాంతరీకరింపబడినది. సామాన్యముగ వ్రాయబడిన ఆంధ్రటీకలవలెగాక అనేక విషయములతో నిమిడియున్నది. సంస్కృతమురానివారికిని, ఆంధ్రభాష సామాన్యముగవచ్చినవారికిని, వైద్యసామాన్యులకును మిక్కిలి యుపయోగము.

దీనివెల పోస్టుఖర్చులుగాక రు 3-0-0.

ఆయుర్వేదము.

ఆయుర్వేదవైద్యము ఏకాలమునుండి ఆరంభమైనది, అందు ఏయే విషయములు గలవు, వాని విభాగములు, శస్త్రవైద్యముయొక్క అభివృద్ధి, ప్రకృతకాలమున మనభరతఖండమున నాయుర్వేద మెట్లభివృద్ధియగుచున్నది, ముందుకెట్లు అభివృద్ధికి దెచ్చుకొనవలెనను విషయములు చక్కగచర్చించ బడియున్నవి. దీనివెల పోస్టుఖర్చులుగాక రు. 0-4-0.

ఆయుర్వేదమార్తాండ, భిషఙ్మణి
పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. యస్.,
ఆయుర్వేదాశ్రమం, 55, ఆచారప్పక వీధి, జార్జిటవున్, మదరాస్.

వీరేశలింగకవిచరిత్రము.

పెద్ద యక్షరములతో 359 పుటలుగలది. మంచి పద్యములుగలవు. అందఱును జదివి చూడఁదగినది. ఆర్టుగ్లేజు పేపరు మీఁద ముద్రింపఁబడిన 3 ప్రతిబింబము లిందుగలవు.

వెల వి.పి. కర్చులతో రు. 1-3-0 లు మాత్రమె.

అడ్రెసు :— త్రోలేటి-వెంకటసుబ్బారావు,

ఆర్యాపురము.

రాజమహేంద్రవరము.

నిత్యానుసంధాన గ్రంథము.

ఆంధ్రప్రతిపదార్థతాత్పర్యసహితమైనది.

ఇట్టి సంపూర్ణగ్రంథమును మేము ప్రఖ్యాతికెక్కిన పండితులతో విచారించి ఉపయుక్తములగు అనేక అంశములను చేర్చి ముద్రించినాము. ఇందు శ్రీజయంతిలోనగు తిరునక్షత్రాది విశేష దినములందనుసంధింపఁదగిన తిరుమొర్రులకును తిరుప్పావైస్వాప దేశార్థములతో నాలాయిరము నందలి కొన్ని ముఖ్యమగు తిరుమొర్రులును, వీనికన్నిటికిని పూర్వాచార్య వ్యాఖ్యానములను ఊరై మొదలగువానిని అనుసరించి రచింపఁబడినది. మంచి గ్లేజుకాగితములలో ముద్రించి ప్రకటింపబడియె. రంగురంగుల అంచులు (Marble dipping) గలిగి, కిత్తాను బైండు చేయఁబడినది 728 పుటలుగలవు. నిత్యతిరువారాధనమునకు మిగుల యనుకూలము. కొద్దిప్రతులే నిలవయున్నవి. వెల రూ 2-4-0 మాత్రమే

చరమోపాయ నిర్ణయం వెల రూ 0-4-0

చిరునామ :— రా. శ్రీనివాసరామానుజయ్య

7 మొదటి నారాయణ వీధి మింటుబిల్డింగ్సు పోస్టు, మద్రాసు.

ఆంధ్ర గ్రంథములు.

శ్రీప్రబంధరాజ వెంకటేశ్వరవిజయవిలాసము	...	...	2–0 –0
మిత్రవిందాపరిణయము (రసవత్తరమగుప్రబంధము)	...		1–0 –0
చంద్రాంగదచరిత్రము (ప్రౌఢకావ్యము)	...	...	1–0 –0
బిల్వేశ్వరీయకృతివిమర్శనము	...	...	0–4 –0
శృంగారనైషధము	...	...	0–10–0
విజయవిలాసము.	...	...	0–4 –0
వైజయంతీవిలాసము	...	...	0–6 –0
బిల్హణీయము	...	...	0–4 –0
ప్రియదర్శికనాటకము	...	...	0–6 –0
ఉషానాటకము	...	...	0–10–0
శాకుంతలనాటకము	...	...	0–12–0
సారంగధరచరిత్రము (చక్కనిప్రతి)	...	...	1–4 –0
ఆముద్రితగ్రంథచింతామణీ మయూఖము విద్యార్థులకు మిక్కిలి యుపయోగము.			7–0 –0
సటీకా హరిశ్చంద్ర నలోపాఖ్యానము	...	...	3–0 –0
భర్తృహరి నీతిశతకము (పుష్పగిరితిమ్మనది.)	...	...	0–4 –0
భర్తృహరి (సంస్కృతము, ఏనుగు లక్ష్మణకవి పద్యములు అగ్రతాత్పర్యములుగలవు. అందమగుబైండు.			2–0 –0
కుమారీశతకము చక్కనిఅచ్చు	...	...	0–2 –0
దాశరధీశతకము	...	...	0–4 –0
సుమతిశతకము	...	...	0–2 –0

☞ ఇంక ననేక గ్రంథములు గలవు.

విజ్ఞానచంద్రికా బుక్‌డిపో,
చింతాద్రిపేట, మద్రాసు.

మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

సచిత్రమాసపత్రిక.

రాజమహేంద్రవరము

పత్రికా సంపాదకులు :—కందుల శ్రీమన్నారాయణ. నాళము కృష్ణారావు.

భూమండలమున మన భరతఖండము తక్కఁ తక్కిన దేశములెల్ల నాగరికాగ్రగణ్యములై సమస్త సౌఖ్యములతోఁ దులతూగుచు భూలోక స్వర్గములో యన భాసిల్లుచున్నవి. నిన్న మొన్నటివఱకును గన్నులు దెరువని విదేశీయులు తమ గాఢనిద్రనుండి మేల్కాంచి యొక్కఁ పెట్టున మహోన్నతదశ నందుచున్నారు.

అనేక శతాబ్దములకు బూర్వమే లోకపూజ్యులగు మహర్షులచేతను, జగద్విఖ్యాతయశులగు చక్రవర్తులచేతను, దేశభక్తులగు ప్రజలచేతను ప్రకాశించుచు సకలలోకగురు పీఠము నధిష్ఠించిన మన భరతవర్ష ము నేఁడు కళావిహీనమై యథఃపతితమగుచున్నది.

అశేషశేముషీ దురంధర లహోరాత్రములు శ్రమపడి సముపార్జించిన జ్యోతిశ్శాస్త్రము గగన కుసుమమైనది. వైద్యశాస్త్రములు మందునకైన గానరాకున్నవి. శిల్పములు స్వల్పములైనవి. చేతిపనులు చేజారిపోయినవి.

అజ్ఞాన వ్యాధిగ్రస్తమై ప్రాణమాత్రావశిష్టమైయున్న మనదేశదేహమును సమయ సముచితోపాయ సిద్ధౌషధిసేవనంబున నారోగ్య భాగ్యయుక్తముగఁ జేయక కతిపయకాల ముపేక్షించితిమేని యపాయము సంభవించును. కావున మన యార్యసన్మతమును సముద్ధరింపవలయును. మనయాచారముల సంస్కరించు కొనవలయును. ప్రకృతి శాస్త్రముల బలపరచుకొనవలయును.

ఇవ్విధమున మానవసేవ సేయవలయుననియె యీ 'మానవసేవ'ను నెల కొల్పినారము. మానవసేవయె దేశసేవయు, దేశసేవయె, యీశ్వరసేవయు గావున దీనిం జేపట్టి మీపట్టివలెఁ బోషించుభారము మీపయిం బెట్టినారము.

64 పుటలను గలిగి, చిత్రపట శోభితమై విలసిల్లు నీపత్రిక సర్వజన సులభముగ నుండునట్లు సంవత్సరమునకు రు 3 లు మాత్రమె చందా నేర్పరచినారము. అభిమానులకు రు 5 లు ; పోషకులకు రు 10 లు ; రాజపోషకుల యాదరము వారి యనుగ్రహాధీనము.

విజ్ఞానచంద్రికామండలి.

గ్రంథవిమర్శనము.

ఈమండలి సంపాదకునిపేర గ్రంథకర్తలనేకులు తమ గ్రంథములను విమర్శనార్థమయి పంపుచున్నారు. అట్టివారికి సంపాదకుని యభిప్రాయములను ఉత్తరముల మూలకముగాఁ దెలియపఱచుచుంటిమి. ఇట్లు ప్రత్యేకముగాఁ దెలియఁబఱచుటకంటె మాగ్రంథాంతమునందు ప్రకటించుటఁ గ్రంథకర్తలకును భాషాభివృద్ధికిని అనుకూలమగునని యొంచి యింతటి నుండి ఈమండలివారు మూడుమాసముల కొకసారి తెలుఁగు గ్రంథములను విమర్శించి, తమగ్రంథముల చివరను బ్రకటించుటకు నిశ్చయించుకొని యున్నారు. కావున తమ గ్రంథముల విమర్శనకు పంపు గ్రంథకర్తలందఱును 'మానేజరు విజ్ఞాన చంద్రిక చింతాద్రిపేట, మద్రాసు.' అనువారికి పంపుకొనవలయును.

ఇట్లు,

ఆ. లక్ష్మీపతి, బి.ఏ, ఎం.బి., సి.ఎం.,

మేనేజరు.

చరిత్రగ్రంథములు.

హిందూమహాయుగము.

మన పూర్వుల రాజ్యవిస్తారంబును, అప్రతిమశౌర్యంబును, అకలంక స్వదేశ భక్తియు దెలిసికొనగోరు వారీ గ్రంథము తప్పక చదువవలయును. ఇట్టి గ్రంథము తెలుగున నెవ్వరు నింతవరకు రచించియుండలేదు.

చందాదారులకు అంచెకూలితో 0-11-0 ఇతరులకు అంచెకూలిగాక 1 రూ.

గ్రంథకర్త: కే. వి. లక్ష్మణరావుగారు, ఎం. ఏ.

మహమ్మదీయమహాయుగము.

కొందరు తలచినట్లు హిందూదేశము మహమ్మదీయులకు సులభముగా వశముకాలేదనియు, హిందువులు అభిమన్యునివలెనే యపరిమితపరాక్రమమును జూపి మోసమునకును, స్వామిద్రోహమునకును లోనైయోడిపోయిరనియు నీ గ్రంథమునందు సప్రమాణముగా జూపఁబడినది. చందాదారులకు అంచెకూలితో 1-4-0 ఇతరులకు అంచెకూలిగాక 1-12-0 లు.

గ్రంథకర్త: కే. వి. లక్ష్మణరావుగారు, ఎం. ఏ.

ఆంధ్రుల చరిత్రము.

(ప్రథమభాగము)

పౌరుషమునందును, పాండిత్యాతిశయమునందును, రాజ్యవిస్తారంబునందును పూర్వపు ఆంధ్రులు హిందూదేశములోని యితరదేశములవారికి దీసిపోవువారుకారని సిద్ధాంతీకరించుచున్నది! ఇందు ఐతరేయబ్రాహ్మణము మొదలుకొని 12-వశతాబ్దమువరకు గల ఆంధ్రులచరిత్ర వర్ణింపఁబడినది. చందాదారులకు అంచెకూలితో 1 రూ. ఇతరులకు అంచెకూలిగాక 1 రూ. 4 అ.

గ్రంథకర్త: శ్రీయుత, చిలుకూరి - వీరభద్రరావుగారు.

మానేజర్: విజ్ఞానచంద్రిక; చింతాద్రిపేట - మద్రాస్.

శాస్త్రీయగ్రంథములు.

పదార్థవిజ్ఞానశాస్త్రము.

ప్రకృతిశాస్త్రాభ్యాసమునకు రసాయనశాస్త్రమువలెనే యిది ముఖ్యమైనది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చాల ఉపయోగము. చందాదారులకు అంచెకూలితో **14** అ. ఇతరులకు అంచెకూలిగాక **1** రూ. **5** అ.

గ్రంథకర్త: శ్రీయుత; ఎమ్-సాంబశివరావుగారు, బి. ఏ. ఎల్. టి.

రసాయనశాస్త్రము.

ఇదియు వైద్యానివలెనే మిక్కిలి యుపయోగకరమైన గ్రంథము. రెండవ కూర్పు ఇప్పుడే సిద్ధమయినది. చందాదారులకు అంచెకూలితో **1**రూ. అ. ఇతరులకు అంచెకూలిగాక **1** రూ. **4** అ.

గ్రంథకర్త: శ్రీయుత; వి - విశ్వనాథశర్మగారు, బి. ఏ.

కలరా.

విషూచిబాధ్యమునుగూర్చి సమగ్రముగా బోధించుగ్రంథము. చందాదారులకు అంచెకూలితో **4** అ. ఇతరులకు అంచెకూలిగాక **6** అణాలు.

గ్రంథకర్త: శ్రీయుత; ఆ - లక్ష్మీపతిగారు, బి. ఏ. ఎం. బి. సి. ఎం.

ప్రకృతిశాస్త్రముల ప్రథమపాఠములు.

ఇందు జంతుశాస్త్రము, వృక్షశాస్త్రము, శారీరశాస్త్రమును గూర్చిన చిన్న అంశములు బాలురకు స్త్రీలకు బోధపడునటుల వ్రాయబడినది. చందాదారులకు పోస్టేజితో **1** రూ. **2** అ. ఇతరులకు పోస్టేజిగాక **1** రూ. **10** అ.

గ్రంథకర్త: శ్రీయుత; కే - శీతారామయ్యగారు. బి. ఏ. ఎల్. టి.

మానేజర్: విజ్ఞానచంద్రికా; చింతాద్రిపేట, మద్రాస్.

D.P.R.I. Acc. No. 2

ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పంపీణీవాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA101B111
పుస్తకం పేరు	స్వీయ చరిత్రము01
తారీఖు	31 December 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	427
పెద్ద సైజు పేజీలు	No VI VII 145
ఖాళీ పేజీలు	No
లేని పేజీలు	P. Jayalakshmi
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	MADHUMATI
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	good